మా అమ్మ

బదనపల్లి గంగారాం

గోలకొండ రాజ్యమును సుల్తానులు పరిపాలించే కాలమది. గోలకొండ సుల్తానులలో చాల వాసికెక్కినవారిలో 'తానేషా' మేటి. తానేషా మంచి స్ఫుర ద్రూపి, ఆజానుబాహుడు. 'పసిడికి తావి అబ్బినట్లు' బహు సుగుణనిధి. ఈతని ఆస్థానమునందే అక్కన్న మాదన్న లనెడి యిద్ద రన్నదమ్ములు మంత్రులుగా వుండెడివారు. వీరు తెలివితేటలందు ఏ మాత్రమును తానేషాకు తీసిపోయెడివారు కారు. సుల్తాను, తన సహజరాజ్యాంగ తంత్రజ్ఞతతో, తన అమాత్యుల అలహాలతో, గోలకొండ రాజ్యాన్ని సస్యైశ్వర్యములతో, తులదూగించినాడు. ఆనాటి తానేషా సుల్తాను ప్రభుత్వము 'రామరాజ్యమే' యని చెప్పవచ్చును.

తాను 'ముస్లిం' మతస్థుడు. కాని-సర్వమత - సహనుడగుటచేత 'హిందూ-ముస్లిం' అను రెండు మతములను తన రెండు నేత్రముల వలె భావించి, సమబుద్ధిని పరిపాలించెను. కావున ఈ ఏలికను ప్రజలు అందరును 'దక్కను అక్బర్' అని ముదముతో ప్రశంసించెడివారు.

ఒక సంవత్సరమున దసరా, మొహర్రము పండుగలు ఒకే రోజున కలసి వచ్చినవి. ఈ సందర్భమును గమనించిన సుల్తాను జనులలో ఐకమత్యాభివృద్ధికై, కొన్ని వినోదముల కూర్చి కల్పించెను. ఇందు ప్రజలు పరస్పరాను రాగములతో, స్నేహపూర్వముగా, సంతోషచిత్తులై ఆ వినోదములందు పాల్గొని, పోటీలు సలిపి, జయమొంది బహుసన్నిహితులగుటకు, ఉచితములగు బహుమతుల నేర్పాటు చేసెను. అన్నింటిలో చాల విలువగలది, బహు సున్నితమైనది, "బంగారు భరిణె" అను బహుమానము. ఇది చాల వ్యయప్రయాసల కోర్చి తయారు చేయబడినది. ఇది చాల విలువగల వజ్రవైఢూర్యములతో పొదగబడినది.

ఈ వినోదములలో ధనవంతులు, బీదలు, స్త్రీలు, పురుషులు, హిందువులు, మహమ్మదీయులు అందరు పాల్గొనుటకు అర్హులే.

బహు విలువగలిగిన "బంగారు భరిణె"ని పొందుటకు ఒకే ఒక ప్రశ్న మాత్రము అడుగబడినది: "ఈ బంగారు భరిణెలో నీవేమి దాచుకొందువు?" అని సుల్తాను దేశమంతటను దండోరా వేయించెను. ఆనాటినుండియే రాజోద్యోగులు, తమతమ చేతులందు దుబ్బుకలములను, చిన్న కాగితపు పుస్తకములన్ను, ఉంచుకొని ప్రతి వీధివీధికిని సంచరించుచు, ఇంటింటికి దిరుగుచు, అచ్చట పోటీదార్లిచ్చు జవాబులను, వానితోపాటు వారి పేర్లను వ్రాసికొనుచు, తమతమ పనులను నిర్వర్తించుకొనుచుండిరి.

ఈ "బంగారు భరిణె" బహుమానమునకు పోటీలో నిలచినవారు అసంఖ్యాకులు.

పండుగ వేడుకలు ముగిసినవి. తానేషా సుల్తాను ఒక పెద్ద సభను చేయించెను. ప్రజలు తండోపతండములుగా వచ్చిరి. సభాప్రారంభమున తానేషా తన సింహాసనమునుండి లేచి, ప్రజలను పరికించి, "బంగారు భరిణె బహుమాన ప్రశ్నకు దగిన సమాధానము 'మా అమ్మ' అని నిశ్చయించితిమి" అని కూర్చుండెను. 'అంత చిక్కు ప్రశ్నకు యింత సులువైన సమాధానమా!' యని ప్రజ లాశ్చర్యపడిరి. అంతట పోటీదారులు వ్రాసిన జవాబులు ఒక్కొక్కటిగా చదువబడెను. 'బంగారు భరిణె'లో బంగారము, వజ్రవైడూర్యములు మొదలగువాని నుంచుకొందు మని ధనవంతులు; వ్యాస, వాల్మీకి, కాళిదాసాది మహాకవుల గ్రంథము లందుంచుకొందుమని పండితులును; ఉపనిషత్తు లందుంచుకొందుమని వేదాంతులు; పాడిపంటలను మొదలగు వానిని అందుంచుకొందుమని కర్షక జనావళి; భారత, భాగవత, ఖురానాది ఉద్గ్రంథములనందుంచుకొందుమని భక్తులును తమతమ జవాబులుగా వ్రాసినవి చదువబడినవి. ఇవి అన్నియు సుల్తానునకు సంతుష్టి కలిగింపలేదు. కాని ఈ జవాబులు పోటీదారుల బుద్ధికుశలతను, మంచి

శీలమును, మంచి ఆశయములను లలో ఆశలు చాల ప్రబలినవి. చక్కగా స్ఫురింపజేసినవి. ప్రజ ఆ బహుమానము ఏగొప్ప అదృష్ట

మా అమ్మ

శాలి పాలపడునో యని ఏకాగ్రతతో నిశ్శబ్దముగా అంతయు చూచుచుండిరి. కాని ఆజవాబులందు సుల్తానునకు రెండు, మూడు తప్ప, దక్కినవన్నియు తనకు సంతుష్టిని గలిగించలేదని చెప్పెను.

తానేషా పిన్నప్రాయమందే తండ్రిని గోల్పోయెను. అప్పుడు తన తల్లి 'ఆయేషా' యతనిని అల్లారు ముద్దుగా బెంచినది. అతనిని సకల శాస్త్రములందు సర్వకళలందు విశారదుని చేసినది. కాని ఆమె ఈతని పదునాఱవ ఏట నే పరమపదించినది. అందుచేత తానేషా దుఃఖవిహ్వాలు డయ్యెను. కాని ఆమె యందు భక్తిశ్రద్ధలుంచి, ప్రొద్దున లేవగనే, తన పడకగదిలోని జనని చిత్రపటమును చూచినమీదటగాని యే దృశ్యమునూ చూడడు. కాని సుల్తానుకు మిక్కిలి ప్రియమైన విషయము, 'మాతృప్రేమ' యేనని తన అంగరక్షకుండగు 'అక్బరు ఖాను'నకు, ఆంతరంగిక మంత్రియైన మాదన్నకు దప్ప, మరి ఏ చిన్నపురుగుకైనను తెలియదు. అందువలన ఆ యిరువురుద్యోగులు వ్రాసిన కాగితములందు, ఒకటి అంగరక్షకునిది 'ఆయెషా' అని, రెండవది 'మాత' యని వ్రాసినట్లు చదువబడినది. వీరిద్దరు బహుమానమొంద యోగ్యులని ప్రజలు అభిప్రాయ పడుచుండిరి.

అంతట తానేషా తన సింహాసనమునుండి లేచి, 'మహాజనులారా!

ప్రపంచమంతటా సౌందర్యవతులు అనుసరించిన
ఈ పద్ధతిని నేడే అనుసరించి

మీ సౌందర్యమును రక్షించుకొనుడు

వడగాడ్పులు మరియు తీక్షణమగు ఎండ మీచర్మమునకు అపాయకరము. మీ ముఖమును నవనవగా, తేజోవంతంగా, మనోహరంగా ఉంచుటకు దానిని పాండ్స్ వ్యానిషింగ్ క్రీముతో రక్షించండి.

తేలికగా మంచువలెనుండు యీ క్రీమును చర్మముపై రాయగానే అది అదృశ్యమైపోతుంది . . . కాని రోజంతయు మీ సౌందర్యమును రక్షించుతునే యుంటుంది. దీనిని రాసినతరువాత పౌడరును రాస్తే అది చక్కగా అంటియుంటుంది కూడా!

పాండ్స్ వ్యానిషింగ్ క్రీమును నేడే వాడుడు . . . మరియు ప్రతిరోజూ

పాండ్స్

వ్యానిషింగ్ క్రీమ్

ప్రతి రాత్రి పాండ్స్ కోల్డ్ క్రీమ్‌తో మీ చర్మమును శుభ్రపరచి పోషించుడు . . . మీ ముఖము మృదువుగా, నున్నగా, రమ్యంగా ఉంటుంది. అసలు పాండ్స్ క్రీమ్‌లనే గమనించి కొనుడు.

P. 8746

ఈ శుభసమయంబున ఈ యిద్దరు మహనీయులు వ్రాసిన దానిలో కొంత సత్యముండకపోదు. కాని అవి నా ప్రశ్నకు సరియైన సమాధానములు గావని నాకు స్ఫురించుచున్నది. నాకు నా తల్లియైన 'ఆయేషా'యే చాల ప్రియమైనది, కాని ఈ సమాధానమును వ్రాసిన నా అంగరక్షకుడగు 'అక్బరు ఖాను'నకు మాత్రము జనని కాదు గదా? అట్లే నా ఆంతరంగిక మంత్రి యగు మాదన్నకు చాల ప్రేమాస్పదమైనది అతని మాతయే గాని, మఱియొక కాందిశీకునకుగాని లేక మరియొక ఆతని శత్రువునకు గాని జననిగాదు. కావున ఈ మహనీయుల సమాధానములు నాకు సంతృప్తి నిచ్చుటలేదు. ఒకే ఒక పత్రముపైని సమాధానము నన్ను పరమానందభరితుని జేసినది. ఇదియొక పల్లెటూరి ఆడపడుచు వ్రాసినది. 'మా అమ్మ ముమ్మడమ్మ' అనెడి యీ మృదుమధురమైన పలుకు నా హృదయమును కలిచివైచినది. ఈమె ప్రపంచములోనివస్తువులందు ప్రీతివహింపక తన మాతృదేవి యందు శ్రద్ధ, భక్తి, ప్రేమల నెక్కువగా గలిగినందున, ఈమెను మనము మన మాతృశ్రీగా నమ్మవచ్చును. ఈమెయే ఈ 'బంగారు భరిణె' బహుమానమునకు అర్హురాలు. కాని యిప్పుడు ఈమె యిక్కడకు హాజరుకాలేదు. కాన రేపు సభయందు ఆమెను 'బంగారు భరిణె'తో బహూకరింపనగును' అని సభను చాలించెను.

"బంగారు భరిణె" బహుమానము నందుకొను పల్లెపడుచు ఆంధ్రదేశము నందలి "కొండపల్లి" సమీపమునందున్న "రంగరాజు పాలెము" నివాసిని యని తెలిసినది. సుల్తానామెను "రంగరాజు పాలెము" నుండి తన రాజధానికి రప్పించెను. ఆనాఁడు సుల్తాను ఒక మహాసభను చేయించెను. అందామెకు 'బంగారు భరిణె' బహుమతిని సమర్పించెను. ఆమె సవినయముగా నా కానుకను గ్రహించి, "మహారాజా! మీ రెక్కడ? నే నెక్కడ? మీరు నాకు కానుకను బహూకరించుటయా? ఈ 'బంగారు భరిణె' నాకు కడు హానికరము; నిరుపయోగము. ఇది మహారాజుల కుండదగినది. మీరు చేసిన ఈ గౌరవమునకు కృతజ్ఞతా సూచకముగా స్వీకరించుచు మరల దమకే దీనినిసమర్పించుచున్నాను." అని పలికి యా కాంత తన దోసిలిలోని పూవులలో మెఱయుచున్న 'బంగారుభరిణె'ను సుల్తానునకు సమర్పించెను.

ఆమెలో కానవచ్చిన వినయ ఔదార్య సంపత్తికి సుల్తాను, సభాస్తారులందరు నిశ్చేష్టులైరి. 'బంగారు భరిణె' యను నెపమున తానానాడు ఒక 'బంగారు గని'ని గాంచ గలిగినందులకు తానేషా సంభ్రమాశ్చర్యచకితుడై ఆమెకు మంచి భూవసతిని కానుకగా నిచ్చెను. మరియు తన ముఖ్యమంత్రులలో నొకతెగా నియమించుకొనెను.

ఆమె ప్రజలకు చాల వసతిని, సుఖమును గలిగించి వారి ఆదరాభిమానముల నందుకొనెను.

"రంగరాజుపాలెము" నందలి గ్రామస్థులు వాకబుచేయగా తమయూరి భూముల ప్రాచీన లెక్కలలో 'బరణీమాన్యము' అను పేరుతో నొక ఖండిక యుండినదని, దాని నిప్పుడొక బ్రాహ్మణ కుటుంబము అనుభవించుచున్నదని, "ఆంధ్రదేశము" లోని 'ఏలూరు' పట్టణమునందు 'భరణె మాన్యము'ను అనుభవించుచున్నారని తెలియవచ్చినది. ★

వాణీ కాలేజి, రాజమండ్రి.
ఎస్. ఎస్. ఎల్. సి.. ఆంధ్రా. బనారస్, మెట్రిక్.
ఆంధ్రా. అజ్మీరు, బెనారస్, నాగిపూర్
ఇంటరు, ఆంధ్రా, గుజరాత్ బి. ఏ. పరీక్షలకు తక్కువ ఫీజులకు, ప్యాసుకు పూచీపై
పెర్సనల్ & పోస్టల్ ట్యూషన్ జరుపును.

దీపావళి అభినందనలు

రవి వెజిటబుల్ హేరాయిల్
శిరోజములను పెంపొందించి, తుమ్మెద నలుపుగ నుంచి, కేశ సౌందర్యమునకు తోడ్పడును.

రవి గ్లిసరిన్ సోపు, అన్ని కాలములలో వాడ దగినది. శరీరమును మృదువుగను కాంతిగలను ఉంచును.
సోల్ ఏజంట్లు: ది న్యూస్టార్ & కో.,
తండియార్పేట, 10, వైద్యనాద మొదలి వీధి, మద్రాసు-21.

"ప్రేక్షకుడు"

నా మట్టుకు నేను ప్రేక్షకుడిని. తత్త్వవేత్తలూ, వేదాంతులూ, మహా విజ్ఞానులూ అవతరిస్తూ యుగయుగాల మానవచరిత్రను శోధించి పరిశీలించి కొన్ని సిద్ధాంతాలను మానవాళికి ప్రతిపాదించటాన్ని తెలుసుకున్నానేమో! కాని, మనిషి వ్యక్తిగత జీవితానికి మార్గనిర్దేశన చేసిన వారిని నేనెరుగను. పోతే రచయితలు, అది కూడా జీవితాన్ని విమర్శనాత్మకంగా చూసేవారు మాత్రం తమకు తోచినవి చెపుతుంటారు. తరువాత గతంలోని కొన్ని కథలు వినిపి అనుభవాత్మకంగా చెప్పుకొన్న కొన్ని గుణపాఠాలు!

ప్రపంచ శాంతికై ప్రయత్నిస్తున్న ఈ మేధావులు ఒకవేళ విజయవంతులైతే శాశ్వతశాంతి, ఒక పామూ వ్యక్తి మానవుని ఆత్మకు లభించే ప్రశాంతి ఏమిటో నాకు తెలీదు.

చెప్పదలచుకున్న దేమిటంటే జీవితంలో శాంతిశాశ్వతమనుకుంటే ఎవరికి వారే ఒక మార్గం ఏర్పరచుకోవాలి. ఎవరి

కథానిక

శమగుణంగా వారు నియమ నిబంధన చేసుకోవాలి. ఇవి నా మాటలుకావు. గోవిందరావువి.

గోవిందరావు విద్యావంతుడైన మానవుగాని. వాడు ప్రారంభించిన ప్రతికార్యం క్రమబద్ధంగా ఉంటుంది. ఇంకొంచెం వాడిని పరిచయం చేయాలంటే వాడిప్పుడు వ్రాసిన ఉత్తరాన్ని చూపిస్తే సమంజసంగా ఉంటుంది.

"....నీకు తెలుసు. అనుకూలమైన ఉద్యోగంతో లోటు లేకుండా జీవిస్తున్నాను. జీవితం పరిపూర్ణక్రమంతో ప్రారంభం కావటానికి ఇంకో అంకం ఉంది. జీవితం విషాదాంతమో సుఖాంతమో తెలిపే ప్రధానాంకం "వివాహం" నాన్నగారు అడిగితే సరేనన్నాను. కాని మనం ఎందరియో సంసారజీవితాలను చదివాం. స్నేహితుల అనుభవాలు స్వయంగా చూశాం, ప్రతి వాడి జీవితంలో ఒక లోటు, ఒక అసంతృప్తి, ఒక విరాళ, ఒక వైరాగ్యం!

నా కావ్యత మయినంత ఇలా "నేనీ బ్రతుకు భావాలకు రాకుండా చూసుకోవటం. జీవితంలో ప్రయోగాలు చేస్తున్నానని ప్రమాదమని భయపడటం లేదు. అలాగని పూర్తిగా ధైర్యమూ లేదు. నీ సహాయం అవసరం కూడా. పెళ్ళిచూపులు నాలుగురోజుల్లో ఉన్నాయి. నీవు చూసుకొని రా!"

ఇది వాడి ఉత్తరం. కాని సత్యాలను వాడి ఆదర్శాలుగా కానివి. సామాన్యుడు అనలే పాటించడని తెలుసు, అన్న విశ్వాసం అనలేదు. ఏదో వాడికే తెలిసి నియమ వంటిమనం!

మిత్రధర్మంగా వెళ్లాను. అనుకున్నట్టుగా పెళ్లిచూపులు జరిగాయి. అమ్మాయితో తను మాట్లాడాలని ప్రశ్నించాలని పట్టుపట్టాడు గోవిందరావు. అమ్మా తెలివైన వాళ్ళే కనుక సరిపోయింది చెప్పేందుకేముంది వాడిగోలేదో వాడిగి నా ఆశయాల్ని పాటించాలి. సహనంతో నన్ను అనుసరించాలి!.... కష్టసుఖాల్లో గాఢంగా జీవితం! అనే విధంగా మాట్లాడాడు....కట్నం కూడా ఆదర్శంగా వేరేగా తీసుకున్నాడు లైబ్రరీ అనీ విజ్ఞానయాత్ర అనీ ఇలా ఇంకా ఏవేవో అడిగాడు.

నెలరోజులకే పెళ్లి కూడా అయిపోయింది. తరువాత మూడేళ్ళవరకూ శుభ సమాచారం వ్రాస్తూ వచ్చాడు గోవిందరావు. ఇక్కడ నా సంగతి కూడా చెప్పాలి. ఒకవిధంగా నేనుబలహీనుడిని జీవితంలో పరిస్థితులతో ఎన్ని తక్కువ పరుతులతో నా జీవది కే అంత తేలికవుతాను. అమ్మా నాన్నల అంగీకారంతో నాకొక్కతే మైన అమ్మాయినే పెళ్లిచేసుకున్నాను. కట్నం కూడా మామూలుగా తీసుకున్నాను!

తీరాజరిగింది మా శ్రీమతికి దృష్టి సరిగా ఆనదు. చదువు అంతంతే....బలహీనతకు మొదటి ఓటమి! "శ్రీహరి" అంటూ పడుకటాను. ముందుకు సాగాను. ఇద్దరు పిల్లలు. తరువాత రెండో ఓటమి ప్రారంభమైంది. భార్య పోయింది. గోవిందరావైతే ఏం చేసే వాడేమోకాని నేనైతే నిర్లిప్తుడినై ఉన్నాను. ఇదే ఓసారి వానికి వ్రాశాను వాడి వి జవాబు! గోవిందరావుని కనుక ఆశ్చర్యపోలేదు నేను.

కొన్ని నిబంధనలతో ప్రారంభించాను జీవితాన్ని క్రొత్తగా కట్టుకున్న ఇంటికి స్థావలాంటిదది పునాది గట్టిపడేందుకు ప్రథమాంకం పటిష్టంగా రచించాను. నా కలాంటిదే సంభవిస్తే నేను మళ్ళీ పెళ్ళిచేసుకోను.... రెండవ పెళ్ళి అంటే ఎదుటివాడికి లొంగిపోవటమే, మనను మనం ఉపసంహరించుకోవటమన్నమాట!

ఇంకా ఏమేమో వ్రాశాడు....నా కర్థంకాలేదు.... క్షమించాలి వాడికి హృదయంలేదు. ....ఆ మాట కొస్తే చట్టం నిబంధన నియమాలతో నడిచే ప్రపంచానికీ సమాజానికీ, హృదయం లేదనే, ఆ మనస్సుపడె ప్రతివానికీ అర్థం చేసుకొనే శక్తి తక్కువ గోవిందరావుకి నా బాధ, విషాదమూ ఎపుడూ వ్రాయలేదు. వ్రాసినా వాడు ఓదార్చడు సరికదా, అవహేళన చేసుకుంటాడు. జీవితం వంచించటానికి వీలులేదు. కను గోవిందరావునికాలేదు. గోవిందరావుని కావటంటే ఒక "లా" ఒక "ఆర్డర్" రావటమన్నమాట

మళ్ళీ పెళ్ళి చేసుకున్నాను. పెద్ద ఆశ్చర్యమేమీ కాదది....రాజ్యంలోంచే టెక్నిగాలమనిపి (పిల్లలం కోసమైనా గోవిందరావు జీవితంతో పోల్చుకుంటే నా బ్రతుకులో కొందరికి మంచిగానిపించేది. ఎక్కువమందికి మచ్చగా కన్పించేది రాజ్యం కులంచెడ్డవాళ్ళ కూతురు. నమచేసిన ఈ పని సాహసం అనేకంటే ధీరత్వంఅనటం నా దృష్టిలో మంచిది విధిలేక చేసుకున్నాము.

ఇలాంటి వారుకానికొచ్చిన చాలా రోజులకు గోవిందరావు ఉత్తరం వ్రాసాడు ఉండమంటూ, వాళ్ళింటికి వెళ్ళి చాలా గు గ జుల కుటుంబంతో సహా ఉండటం జరిగింది. భాగ్యవంతమైన వారి జీవితం మేలనిపించినా నాకేదో వెలితి అనిపించింది.... ప్రశాంతత సహజంగా లేక బంధించబడ్డట్టుగా తోచింది.

వాడికి సంతానం ఇద్దరు ఆడపిల్లలు. చెప్పినట్టుగా నడుచుకొనే భార్యఉంది. నాకేదో వెలితి అనిపించింది. గోవిందరావు పాతమాటలు నాకెప్పుడూ జ్ఞాపకంగా ఉంటాయి. జీవితం మన చేతిలో తడిమట్టి నీకేదైనా ఆకారం తెలుసుకుని దానికో ఆకారంలోకి మలచగలవు అదే లోకజ్ఞత. విధి అదృష్టమూ అనే పెస్సిమిజమ్‌లో బ్రతికినన్ని రోజులూ "పిట్టగానే" మిగిలిపోతాం "ఇంప్లిమెంటేషన్ (ప్రయోగించటం) అనేది "ఆర్డర్"తో కూడినది. తనెంత తెలివైనవాడో అంచనా వేసుకొని, జీవితాన్ని అంత అంతమకుతెచ్చుకున్నవాడు సంతృప్తి మిగులుతుంది.

పోతే ఇది ప్రపంచంలోని ప్రశాంతమూవాడు....జీవన వాదం! జీవితాన్ని మానవ దృక్పథంతో చూడటమే కాక మానవమార్గంలో నడిపించుకొనటం కూడా ఒక ప్రతిభ! అని వచ్చాడు. వాడిసప్పుల్లో ఏదో కొన్నత్యపుగర్వం కొట్టవచ్చినట్టు కనిపించింది ఆ గర్వం నన్ను చాలా భయపెట్టిందనే చెప్పాలి. నన్ను నేను సమర్థించుకోటానికైనా నేను కొద్దిగా మాట్లాడాలి

"ప్రతియావానికీ గమ్యముంటుంది. మానవమార్గంలో పోవటం ముఖ్యంకాదు గమ్యాన్ని చేరటాన్ని సాధించింది. అది

ముదిగొండ సాలగ్రామ

యుగాయుగానదుమ్మున్న మానవుడు చేసుకొన్నా నా అన్నది విశాదాలంకాదు. అది వ్యక్తిమీద ఆధారపడి ఉండొచ్చు. మనిషి నమ్మకంమీద ఉండొచ్చు. అదే మార్గంమీద నడవటం మనిషితో నిశ్చితమూ, నిశ్చయాన్ని మాత్రమిమ్మంది. తృప్తి మనోధర్మం! నీవంటావే ప్రేమ ఆదర్శం అలాంటివాటితో ప్రారంభమైన జీవితాల్లో అశాంతి వైరాగ్యం తప్పితే ఏమిమిగలవని గత చరిత్ర చూస్తే "ప్రేమ" లాంటివి, వర్ణాంతర వివాహాలూ క్రొత్తవి. ఒకవిధంగా ఇది ఒక క్రొత్త ఆచార్యం! నీది మాత్రం అనాకాదని గ్యారంటీ ఏమిటి!" ఈ మాటలు మాటాడిన తరువాత నన్ను నేను తిట్టుకున్నాను.... గోవిందరావు ఒకప్పుడు "ఎక్సెపెన్సువి" అన్న మాట కూడా జ్ఞాపకాన్కొచ్చింది నామాటలు గోవిందరావు వాదానికి తిట్టుకునేంత బలమైనవికావు కామటుకు నాకే అంత సమంజసంగా తోచలేదు

అందుకేనేమో గోవిందరావు నిర్లక్ష్యంగా నవ్వాడు. నువ్వొక ప్రేక్షకుడివి గానేయుండు.... నా జీవితాన్ని చూడు అని అన్నాడు.

నేను అంతకంటేమాత్రం మేంచేస్తాం. నాటకాన్ని చూస్తాంకాని, అచ్చంగా ఆ కథానాయకుడి లాగా ఎంత మంది నటిస్తారో ప్రయత్నించిన వారెంత వరకు కృతకృత్యులవుతారో నాకు తెలీదు.

రాజ్యంకీ. గోవిందరావు భార్య లక్ష్మీకి పరిచయం స్నేహంగా మారింది లక్ష్మీ కొంచెం ముభావంగా ఉండేమనిషి తనవరకేదో తను చూసుకుంటున్నట్లు తోస్తుంది చిత్రమేమిటంటే నా ఇద్దరు భార్యల్లో ఏ ఒకరితోనూ ఇలాంటిదేదో ఒక ఉద్దేశ్యాన్ని వెలిబుచ్చలేదు....లక్ష్మీని నేనెంతవరకూ అర్థం చేసుకున్నానో తెలీదు.

కాలంగడిచిపోయింది. నేను దౌర్భాగ్యుడన నేచెప్పాలి. ఆడపిల్లను ప్రసవిస్తూ రాజ్యం కూడా నిష్క్రమించింది. గోవిందరావు విశ్వతంగానవ్వుతాడేమో అనిపించింది

గోవిందరావుమీద నా అభిప్రాయం మారిపోయి అంధమూఢాన్ని కల్గించే ఒక తేలికతత్వం మాత్రం చెప్పి పోయింది రాజ్యం.

"గోవిందరావుతో మిమ్మల్ని పోల్చుకొని మీరు బాధపడకండి ఆయన కన్నీ నాసిగోడలు... అందుకే చిన్నచీకటి నీడలు. వెలుగులోరిండా కి అవకాశం లని వింతపలయమది.

మీకుతెలీదు.... లక్ష్మికి శాంతిలేదు గోవిందరావు శీలంమీద పట్టుదలగల మనిషి కావచ్చు కానీ అందుకని ఆమెను నిర్బంధాలపాలు చేయటం ఉచితంకాదు. పొరుగువారితో వాళ్ళింటికే రాకపోకడలుగాని ఇచ్చిపుచ్చుకోవాలుగాని లేవు అతని నియమానికి మాత్రానికి దూరమైన స్వతంత్ర భావ, క్రమాలేమీ ఉండవు అడుగడుక్కీ నిర్బంధం. నియమం ఓనీతి అనుకూలమైనంటే అబ్బ! ఉంటీనిచంటనాని నీలా సంకెళ్ళలో చిక్కుకున్నవారికి ఏలమైన ఆత్మ ఘాతం ... అని ఎంతటి ఆశించరాని పరిణామాలకు దారితిస్తుందో తెలీదు. పోతే ఈ చట్టాలూ, నియమాలూ మన స్వేచ్ఛకే విరుద్ధాలేం చేసేమీ చెప్పలేను. ఆయన యమునింతు సంకు ప్రతికూలఎదురుకొడుతుంది నేను కష్టాలబడ్డానేలని అతన్నిచూసి అనుకోవద్దనే మిమ్మల్ని నేను కోరుకొనేది"

రాజ్యంకోరినను ఎంతవరకు తీర్చానన్నది. నా జీవితంలో తిరిగి పెళ్ళి చేసుకోకుండా సాగటమే తెలుపుతుంది.

మరో రెండేళ్ళు గడిచాక గోవిందరావు భార్య లక్ష్మీమరణం వార్తాపాక్ తగిలించింది గోవిందరావు సుమతిత జీవితానికిదో ప్రతిఘాతమేమో అనిపించింది, మళ్ళీ మా జీవితాలు ఇంకో కోణంలోంచి సామ్యాన్ని కొన్నాయి. ఇందులో కూడా నేనే ఓడిపోయానేమో అనేభయం మరో పాఠ కాలేకపోలేదు" గోవిందరావు తిరిగి పెళ్ళి చేసుకోలేదు. వారి నిజమూ గుండ్లకు "ఆఫీసు. మరో "మార్కెట్"యింది.

ఇపుడయినావాడు జీవితంలో కొంత వడలి ఉంటేవాడు గుండెది. ఎంత చటమయినా కాలాన్ననుసరించి మారకే కదా!....కాని అలా జరగ లేదనే చెప్పాలి.

నేనువుకు ఉద్యోగంచేసే ఒక యువకుని తండ్రిని.అభాగ్యవశాత్తూమావాడు రామం, గోవిందరావు క్రిందే పని చేయాల్సి వచ్చింది. మొదట్లో నేను కొంత ఆశించాను. గోవిందరావు వ్యక్తిగతంగా ఎలాంటివాడయినా కావచ్చు. మిత్ర ధర్మాన్ననుసరించి "సహజమైన నేమైన త్వరగా...."

కాని ఇది తల్లక్రిందులవటమేగాక పెద్ద ప్రమాదమే జరిగింది. నేను ప్రతి మాటుతూ ఉత్తరాలు వ్రాసినా జవాబివ్వని గోవిందరావు రామాన్ని "సస్పెండ్" చేశాడు. మావాడి కథనం విన్న నాకు మతిపోయింది.

"నాన్నగారికి :

ఇక్కడి ఆఫీసరు ఒట్టి కర్కోటకుడు. మాటిమాటికి "లా" అంటాడు. ఈ రూల్సులోఅది తిరుగులేని కొరడు. చీమకు కూడా స్వేచ్ఛలేని ఆ ఆఫీసులోంచి నేను వెళ్ళడం వింతేమో కనుమే అయినా "సస్పెండ్" కానికా "ట్రాన్స్‌ఫర్" అయ్యింటే బాగుండేది. ఆయన మీ మిత్రుడని తెలిసింది. మీరైనా ప్రయత్నించి చూడండి" అని వ్రాశాడు.

ఏమేం చేయగలం. గోవిందరావు చాలా "సిన్సియర్" కనుక, ఏ పనిఐనా పనిచేయడు. గోవిందరావుని ఎంతమంది చాలాగా ఉత్త వ్యక్తిగత జీవితానికి ముడిపెట్ట చూడగలరు "ఎందుకేనా మంచిది నివక్కడ ఉండకుండా ఇక్కడికే వచ్చేసెయ్ మరేదైనా చూద్దామని" రామానికి వ్రాశాను. తిరుగు జవాబు గోవిందరావుది. "మీ వాడు ఆఫీసులో తరగతిలకుటమేగాక మరో ఘోరం చేసిపోయాడు.... నా కూతురు విమలను తెలివిముకుపోయాడు, ఈ వ్యధతో నాగలేదు. రామానికి విమల నిచ్చి, పెళ్ళిచేయాల్సిన అగత్యం కూడా నాకు లేదు.... పోలీసు రిపోర్టు ఇవ్వాలను కుంటున్నాము" అని.

రామ మపము లో ఓ పక్క బాంబు పేలినట్టు పుస్తకం, ఓ పక్క అయోమయం....మరేం పాలుపోలేదు క్షమించమనీ, ముందు మందలించి ఏమైనా వివాహం వాడితో జరిగేట్టు చూస్తానని అందుకు నీవొప్పుకోవటం సమంజసమనీ గోవిందరావుకి ఉత్తరం వ్రాశాను. అంత కన్నా చేయాల్సిందికూడా లేదు కాని నాకు రానుండేది విధ్వంసమే ఉంది. వాడు "పోలీస్"గా తిరుగుతాడు. కొంచెం అభ్యుదయ భావాలున్నవాడు. నిజం చెప్పాలంటే గోవిందరావు అధ్వాన్నం చరూ. వాళ్ళలో ... వాళ్లు రెండూ వాడిలో ఉన్నాయి. అనుకున్నట్టుగానే రామం ఉత్తరం వ్రాశాడు

"నాన్నగారి పాదాలకు,

కొండంతో సహా నమస్కారాలు నేనే తప్పు చేయలేదనే మీరు భావిస్తారని నా విశ్వాసం మీకు తెలియని కొత్తవిందర గోవిందరావుకథ క్లుప్తంగా ముగించి నా సంగతి తర్వాత వ్రాస్తాను.

విమల తల్లి అంటే లక్ష్మి చనిపోయే ముందు గోవిందరావుని కోరిందొకటి అది ఉన్న పిల్లలిద్దరికి ... పోయినా కొంతకాలం సిలోచెందేట్లు వీలుకాకమూ వ్రాయాలని ఏమూడలో ఉన్నాడో ఏమో గోవిందరావు అలాగే చేశాడు.

మాతృగురించిన జీవితంతో పైకి కన్పించే గోవిందరావు అలాగే లోపల తేలికవలెగా మారిపోయాడు. జీవితపు నిబంధనాయుత సంకుచితత్వం మీద విసుగుపుట్టింది అయినా ఓటమిఒప్పుకోలేని ఆయన పట్టుదలని మెచ్చుకోవాలి. అందుకే పైకి మారలేదు. లోపమాత్రం దుర్బలాలు ప్రారంభమయ్యాయి.... తాగుడు. వ్యభిచారం! విమలనూ, ఆమె చెల్లెల్ని అంటే ఇద్దరు బిడ్డల్ని మాత్రం "కస్టడీ"లో ఉంచాడు

కూతుళ్ళపట్ల మరచి చివరకి ఆయన పేర్వయసిన ఆస్తి ప్రాయాలని ప్రయత్నించాడు అక్కడే నేను విమలను రక్షించింది. వీలుకాకపోతే సహా పారిపోయాను అది ఒకవేళ ఉన్నప్పుడు విమలతో నేను ప్రసక్త పూర్వకంగా చేసుకున్న పరిచయం మూలంగా ఫలించిందవాలి....క్షమించాలి! మీ అనుమతిలేకుండా విమలను అంగీకారంమీదే నేను 'రిజిస్టర్' మ్యారేజి చేసుకున్నాను....అయితే క్రిందటి నెలకే విమలకు మైనారిటీ తీరింది.

మీకు తెలిని ఇంకో విచిత్ర రహస్య ముంది రాజ్యంపిన్ని విమల తల్లి అంటే 'లక్ష్మి' ఏమని కోరిందట తెలుసా! 'విమలని ... మీ రామానికే చేసుకోండి!' అని. రాజ్యంపిన్ని కన్న ఆదిశయించింది కూడా ఇదే సమయంతో అది ఫలించింది ఈ విమల కథనంలోనే అమ్మ "లక్ష్మి" చేయరాని పాపం చేసి హాయిగా మరణించింది అట. అందుకు నిర్బంధ పరిస్థితులమీద కసి కారణమట! ఇది ఎంతవరకు నిజమున్నది మనకు అనవసరం.

కొంచెం ఆలోచించుకున్న తరువాతి వీలుచాసుకొని తిరిగి గోవిందరావుకే పంపదలచుకున్నాను. చిట్టి అంటే విమల చెల్లెలికాదక అయితే మనమో కరించాలి! ఆయనలాగా మన జీవితానికి 'ఫార్ములా' లేదుకదా!

రెండు రోజులలో మీ దర్శనినిని ఉంటాము......"

ఉత్తరం ముగించేసరికి నలుమూలలనుంచి నాకు విన్పించింది ప్రపంచపు శాంతి. నీతి, నియమం, శీలం, చట్టాల, మా ఇద్దరి జీవితాల వికటమై నవ్వు!!

భూపాలరాగం

వేముగంటి నరసింహాచార్యులు

కృతక జాతి విభేద వాదములున్, కావేషముల్, క్షేమముల్
ప్రణాశించి, సమైక్యభావ మెసలారన్ భారతీయ ప్రజల్
అతిసమ్మోగు స్థైర్య ధైర్యములు, శౌర్యప్రాభవం బొప్పగన్
చీనా కంఠములన్ ధరింపవలె మాతృక్షోణి సార్థమై!

అనుమతించి, స్నేహము త్యజించి మనమ్ముసవించి, దుష్టతన్
రోషము పుక్కిలించుచు, విరోధము పెంచుచు, కక్కసించి వి
శ్వాసవిహీనులై పొరుగువారలు పావనభారతావనిన్
గాసి చేయుచుండ తగునా మగతీరము చూపకుండుటల్ ?

పొలిమేరలు లంఘించుచు
అలజడి గావించు శాత్రవానీకంబున్
కలగుండు పరచి శౌర్యో
జ్జ్వలతన్ ప్రకటించుమోయి భరతకుమారా!

మాసిపోలేదు కుంభ నికుంభహారిణి
కాళి కన్నుల కావిరంగు
అసురుల సమరుల బారించిన రాము
ముసుకుల వాడిమి తలగలేదు
పోరోకెత్తు సవ్యసాచి పార్థుని చేతి
గాండీవజ్యారవ తాండవమ్ము
నేటికిగూడ విన్పించు దారుణరోళ్ళు
దట్టు భీముని పాదఘట్టనములు
కరకలాడగ భరత పుత్రులుండమేలి
నరనరాలలో ప్రవహించి, సరువులెత్తు
వీరరక్తము వేడి చల్లారలేదు
లెండు. యువభారతీయ నచండవీరులారా

కొండముచ్చుల పిండిగొట్టగా ...
గొప్ప వజ్రాయుధకోటి లివుడు
ప్రతిపక్ష బలమునుద్ధతి మాన్ప గాండీవ
చాపము శనిఘాతకరము లివుడు
దుష్ట రాక్షస కుత్తుకల నెత్తురుపూత
పారించు హరిచక్ర ధారలివుడు
పరశ్వధ పరిభవోజ్జ్వల భార్గవ రాము
గండ్రగొడ్డలి మొండుతిండ్రలివుడు
కలిసి ఏకముఖముగా రెచ్చి, వాడిమి
పొడుచు ఘటించి పొలిచినట్లు
కణకణమ్ములోన ఘనముగా ఆవేశ
మూపరింప యువకులార లెండు!

నారీ హృదయం

(8వ పేజీ తరువాయి)

వాప్పించి. అక్కడ వున్న కుర్చీ మీద దుమ్ము కొంగుతో తుడిచి, 'కూర్చోండి' అన్నది.

"మరి నువ్వెక్కడ కూర్చుంటావు" అని అడిగాడు కిషోరు.

ఆమె నిలుచునే, "లేదు. నేను కూర్చొని మిమ్ముల రెండు మూడు సంగతుల అడుగుతాను. మీకెంతో సేపు వుండవలసిన పనిలేదు" మాధవి అంది.

"తథాస్తు. నేనా మంచంమీద కూర్చుంటాను. నువ్వు కుర్చీలో కూర్చో"

ఆమె కూర్చున్న తర్వాత "ఇక మొదలుపెట్టు" కిషోరు చేతిలోని ఆ కాగితం ప్రక్కన పెట్టుకుంటూ అన్నాడు.

"నాకు సరిగా తెలియదు యిటువంటి విషయాలు ఏమి ఏమ్మిలని అడగ కూడదు. ఆ అర్హత నాకు లేదుకూడా పెద్దలందరూ బలవంతంగా నన్ను ఒప్పించి మీతో చర్చించమని చెప్పారు" అని కొంచెంసేపు ఆగి తిరిగి అంది. "మధ్యాహ్నం మనమందరము పోయి, చూసి వచ్చిన అమ్మాయిపై మీ అభిప్రాయం చెప్పండి? మాటగా సమాధానం రావాలట!..."

కిషోరు క్షణంసేపు మౌనం వహించాడు. కారణం, ఆమె ఆ విధంగా ప్రశ్నిస్తుందని అనుకోలేదు. ఈ పెళ్ళి చూపుల తతంగం తనకు అసలు యిష్టం లేదు. పెద్దలు అందరూ ప్రోత్సాహం చేయడంతో తప్పకుండా అంగీకరించ వలసి వచ్చింది

మాధవి అలా అడగడం అతని నోట్లో వచ్చి వెలగకాయ పడ్డట్టయింది. నిజంగా తనకు ఆ అమ్మాయి నచ్చలేదు, ఒంగు ... బాగుంటే ఏం లాభం బక్క పంచగా, గాలికి ఎగిరేలా వుంది తన అభిప్రాయం బయటపెడితే బాగుంటుందా! మాధవికి చాలా ... చయమున్న వ్యక్తి పైగా బీరకాయ పీచు లాంటి చుట్టరికం కూడా వుంది తనకు మేలు జరగకపోయినా, ఎదుటివాళ్ళు బాధ పడటం తను సహించలేడు.

"మాట్లాడరేం, అడగకూడని ప్రశ్న వేశానా."

సూటిగా అన్నది మాధవి

అతను క్షణంసేపు ఆమె ముఖంలోనికి చూసి "అబ్బే! అలా అనుకోవడం నీదే పొరపాటు." కాసేపు ఆగి. తిరిగి" అయినా నా మనసులోని విషయం నీకెందుకు చెప్పాలి" ఎదురు ప్రశ్న వేసాడు కిషోర్

ఆమె ఒక నిట్టూర్పు విడిచింది. చివరికి అంది "ముందుగానే చెప్పానుగా నేను రాయబారిని అనుకోండి మిమ్ములను బలవంతపరచలేను. మీ మనసులోని ఆ అభిప్రాయం పెద్దలకు తెలుపవలసిన బాధ్యత నాపై మోపారు' నా సంగతి మీకు తెలుసు.

అటువంటప్పుడు మీ అభిప్రాయం తెలియజేయడానికి అభ్యంతరమేమిటి? నేనామాత్రం విని తెలుసుకోకూడదా"

తను అనే మాటలకు అర్థమేది లేక పోయినా, ఆమె హృదయాన్ని గాయం చేశాయి

మనస్సులోనే ఆందోళన చెందుతూ, జవాబు చెప్పకుండా ఆమెను చూస్తూ వూరుకున్నాడు కిషోర్.

ఆదినవిగా నన్నేం చూస్తారు. నా ప్రశ్నకు సమాధానం ఇయ్యరే." అని మాధవి తిరిగి అతనిని ప్రశ్నించింది.

"వెంటనే జవాబు చెప్పాలంటే ఎలా. ఆలోచించడానికి కొంత టయిము అనేది ఉండాలి"

జవాబుగా కిషోరు అన్నాడు మాధవితో

"టైం కావాలా! అయినా ఎంత సేపని? అదైనా చెబుతారా!

"ఈ సంగతి గురించి ఈవేళ యిప్పుడే ఏమని చెప్పను జవాబు దొరికిన వెంటనే నిన్ను పిలిచి చెబుతాను"

"సరేలెండి"అని లేచి నిశ్శబ్దంగా వెళ్ళిపోయింది మాధవి.

"మాధవీ! ఒకమాట విని వెళ్ళు" కిషోరు అన్నాడు. గుమ్మం వరకూ వెళ్ళిన మాధవి వస్తావనలేవచ్చికూర్చుని "ఏమిటి" అని అడిగింది

"అసలు నీ అభిప్రాయం చెప్పు?"

"నేనా" ఆశ్చర్యంగా అడిగింది మాధవి.

అవును, నువ్వే ఎందుకలా ఆశ్చర్యపోతావు" పెళ్ళి చేసుకునేది మీరా! నచ్చకుంటే నేనేం చెప్పగలను"

"అది కాదు మాధవీ! నా వుద్దేశం ఏమిటంటే అసలు ఆ అమ్మాయి విషయంలో నీ అభిప్రాయం కూడా వుంటుందిగా"

"అయినా నా అభిప్రాయం ఏమని చెప్పను, నాకు నచ్చిన వ్యక్తిని మీరు అంగీకరించక పోవచ్చును మీరు అభిమానించే వ్యక్తిపై నాకు అయిష్టత కలుగవచ్చు "పెళ్ళంటే నూరేళ్ళ పంట" వివాహ విషయంలో ఇతరుల అభిప్రాయం తీసుకోవటం అంటే నాకు యిష్టం వుండదు నాయిష్ట ప్రకారం నువ్వా మందరని వివాహమాడేవనుకో నీ సంసారంలో ఒడుదుడుకులు వస్తే నన్ను నిందించకుండా వుంటావా! వద్దు కిషోర్! ఈ విషయంలో నేనేమీ సలహా యివ్వలేకపోతున్నందులకు మన్నించు ఆలోచించే అవకాశం అధికంగా తీసుకుని, మనస్ఫూర్తిగా సరియైన ఉద్దేశం చెప్పండి"

మధ్య మధ్య పమిట చెంగు అంచు మెలివేస్తూ దానికి ఆకారం చేస్తున్నట్టుగా నాలు బొటనవ్రేలును చేరుతూ రాస్తూ గంభీరంగా పలికింది మాధవి

కిషోరు ఆమె మాటలను నెమరువేసుకుంటూ కొద్ది క్షణాల వరకు ఏమీ మాట్లాడలేకపోయాడు. పిదప మాధవితో అన్నాడు కిషోరు

నువ్వన్నది నిజమే మాధవీ! కాని నేనొక విచిత్ర వ్యక్తి, వ్యతిరేకంగా నువ్వనుకున్నంత తెలివిగలవాడిని కాను ఆలోచనా జ్ఞానం నాలో తక్కువగా వుంది ప్రపంచంలో మానవుని జీవితంలో ఎన్నో సంగతులు తెలియకుండా జరిగిపోతుంటాయి అలాగే పెళ్ళివిషయంలో ప్రత్యేక అభిప్రాయం ఏముంటుంది? మీ కందరకూ అంగీకారమైతే నేనెందుకు అభ్యంతరం చెబుతాను, నా బాటలో పోతుంటే, మెట్ట పల్లాలు తరుచుగా తగులుతుంటాయి.

స్వయంగా కాళ్ళమీద నిలబడేదాకా వచ్చే వరకూ వివాహప్రసక్తి పనికిరాదని తలచాను. ప్రస్తుతం నేను చేసే ఈ ఉద్యోగం నాకు తృప్తినివ్వ్వా వాళ్ళోయ ఆ శ్రీమతి తృప్తిపడదని గట్టిగా చెప్పగలను, చాలీచాలని ఈ జీతపు రాళ్ళతో సంసారయాత్ర చేయాలంటే ఎందుకో గుబులుగావుంది. వివాహమంటే చేదెందు కుంటుంది, శారీరకంగా గాని, మానసికంగా గాని, ఆర్థికంగా గాని స్త్రీ హృదయం దెబ్బతింటే. పురుషుడు అది భరించలేడు. మానవులం ఎన్ని ప్లానులు వేసుకుంటే నేంలాభం. గాలిమేడలు కూలిపోతుంటాయి. అప్పుడప్పుడు విధి వ్రాత తప్పించ ఎవరితరము కాబట్టీ కాలంలో ఈ రోజు చూసిన స్త్రీని పరిణయ మాడవలసివుంటే తప్పనిసరిగా చేసుకుంటా.

"భలేవారే కిషోర్! నన్ను అభిప్రాయం చెప్పమని అడిగానికేతుకుతున్నారె నన్ను మిమ్మల్ని మీరే కించపరచుకోవడం నేను సహించను మీవంటి సహృదయులను భర్తగా పొందిన స్త్రీ జీవితం ధన్యం. మీరింకా వుంటారుగా బాగా ఆలోచించుకొని చెప్పండి"

బయట ఎవరో కేకవేశారు. వెంటనే లేచి వాకిలిగా వేసిన తలుపు తెరచి ఒక ప్రక్కగా నిల్చున్నాడు కిషోర్ మాధవి బయటకు వెళ్ళిపోయింది.

* * *

తెల్లవారితే కిషోర్ వెళ్ళిపోతాడు. రామారావుగారు, మాధవితల్లి బయలుదేరి పనిమీద వూళ్ళోకి వెళ్ళారు వెంటనే కించ బయటకు వెళ్ళిన కిషోరు యింటికి తిరిగి వచ్చాడు.

మాధవి ఒక్కతే ఇంటిలో రాధారాణి మ్యాటినీనుంచి యింకా రాలేదు. గదిలో అడుగుపెట్టి ... మాధవిని చూసినిర్ఘాంతపోయాడు.

మంచంమీద బోర్లా పడుకునివుంది కంటివెంబడి అశ్రుధారలు ఏకధారగా ప్రవహిస్తున్నాయి కిషోర్ రాకను గమనించలేదు.

భుజంమీద చేయి వెయబోయాడు మొదటితప్పుగా అర్థం చేసుకుంటుందేమోననితలచి "మాధవీ"అని పిలిచాడు

పలుకలేదు. మరోసారి కేకవేశాడు. గభాలున లేచికూర్చుంది.

"మాధవీ? ఏమయింది. ఎందుకా కన్నీరు! ఎవరైనా ఏమయినా అన్నారా! చెప్పు" "ఏం చెప్పమంటావు కిషోర్! నా బ్రతుకు కొరగాకుండాపోయింది అత వాంటిలో ముఖమున్న దానికి నోచుకోకుండాపోయానని భర్త ఆదరాభిమానాలు కరువయ్యాయి నిన్ను నేను దక్కించుకోలేకపోయాను. ఈ బాధ అమ్మా, నాన్న కూడా బాధ పడుతున్నారు. విధి ప్రాతివాలను అలా వ్రాసింది

ఎప్పుడూ మిమ్మల్నిలా చూడాలని, మాటాడాలని అనిపిస్తుంటుంది. కాని నాకా అదృష్టం కరువయింది రేపు మీరువెళ్ళిపోతాను కాబోలు జీవితంలో తిరిగి కలుసుకోగలమో లేమో. మీ ప్రతిరూపాన్ని నిత్యం తలచుకుంటాము. నా జీవితాంతం వరకూ గుర్తుంచుకుంటాను. పాత సంగతులు గుర్తుకొచ్చాయి,ఆవేశం ఆపుకోలేక ఏడ్చాను"

మాధవి బాధతో పలికింది.

ఆమె హృదయంలోని బాధ కిషోరుకు తప్ప మరెవ్వరికీ తెలియదు.

అందుకే స్త్రీ జీవితం అసంపూర్ణం అర్థరహితం అని అన్నారు పెద్దలు.

అమెరికాలో క్రీడా వినోదాలు

అమెరికాలో వారానికి సగటున 40 గంటలపని చేయాలి

ఆటలాడి అమెరికన్లు ఆటలలో పాల్గొంటుంటారు. "స్కై" అట అనే దానికి సంవత్సర 86,00,000 దాకా ఉంటుంది గాల్ఫ్ 50,00 000 మందిదాకా ఆడతారు. దేశంలో 80 0000 బౌలింగ్ క్రీడా స్థలాలు ఉన్నవి. వీటిలో అన్ని రంగాల ప్రజలూ పిన్నలూ, పెద్దలూ 2 (0 00,000మందికి పైగా వచ్చి ఆడి వినోదం పొందుతారు. నావనికారి కేటా మరింత వృద్ధి అవుతున్నది ఇందుకు పనికివచ్చే అప్పటాల నావలు 55 00,000 ఉన్నవి 2,50 000,00 మంది దాకా ఈ వినోద క్రీడలో పాల్గొంటారు

క్లబ్బులు స్కూళ్ళు. విశ్వవిద్యాలయాలు మతసంస్థలు ఆటలను పోటీలకు పంపుతుంటవి ... అమెచూర అథ్లెటిక్ యూనియన్ వంటి సంస్థలు ఆటపోటీల కేక, అంతర్జాతీయ స్థాయిలలో పాన్ అమెరికన్ పోటీలు, ఒలింపిక్ పోటీలువంటివాటిని ఏర్పాటు చేసుంటవి

పోటీలుండని క్రీడా వినోదాలలో వేట, చేపలుపట్టటం. పెద్ద వి. 1,90,00 000 మంది చేపలుపట్టి వినోదం పొందుతారు. 1,40,00 000 మంది వేటకు లైసెన్సులు పొందినవారు వారు ఇంకా టెన్నిస్, సాఫ్ట్‌బాల్, వేలితంతి, స్కేటింగ్, ఫుట్ బాల్, ఐస్ హాకీ, ఈత. టోబొగానింగ్. వివిధ ... సైకిల్ పందెములు వంటివి కూడా చాలమందికి ఇష్టం: అమెరికా అంతటా ఆయా ప్రాంతాలలో స్థానిక ప్రభుత్వాలు ఆటస్థలాలు, క్రీడామందిరాలు, ఆటల కోర్టులు, ఈతకొలనులు నగర క్రీడాపోకర్యాలు ఏర్పాటు చేసుంటవి ఇటీవల కొత్తగా ఆటస్థలాలకు దీపాల ఏర్పాటు చేస్తున్నారు. అందువల్ల రాత్రివేళలందు ఆడుకోవటానికి అవకాశం లభిస్తున్నది. అనేక నగరాలలో విద్యుద్దీప కాంతులలో ఐస్ స్కేటింగ్ ప్రాంతాలున్నవి. బేస్ బాల్ కోర్టులు, ఈత కొలనులు పిక్ నిక్ వసతులూ రాత్రివేళ ఆటలకు వీలుగా దీపాలు పెట్టి ఉంటవి.

ఫుట్‌బాల్ అమెరికాలో బహు జనరంజకమైన ఆట. ఏటా 12 50 00 000 మంది ప్రేక్షకులు ఈ ఆట తిలకిస్తారు. ఆ తరువాత బాస్కెట్ బాల్ ఎక్కువమంది 11,50 000 00 మంది చూస్తారు. గుర్రపు పందెములు చూసేవారు ఏటా 5 00,00,000 మంది ఉంటారు. ఫుట్ బాల్ ఆట చూసే ప్రేక్షకుల సంఖ్య ఏటా 7,00,00,000 ఉంటుంది ఆటస్థలాలకి వెళ్ళి చూసేవారుగాక కొన్ని కోట్ల మంది ఇంటివద్ద ఉండి టెలివిజన్‌లో ఈ ఆటలు తిలకిస్తారు

ఈ సంఖ్యలలో స్థానికంగా పాఠశాల, ప్రాథమిక ... స్కూళ్ళలో జరిగే బేస్ బాల్, ఫుట్ బాల్, హార్స్ షూ పిచింగ్ వాలీబాల్ వంటి ఆటలపోటీలు చూసే ప్రేక్షకుల సంఖ్య చేరలేదు, వీరి సంఖ్య కొన్ని లక్షలు వుంటుంది.

ఫొటోగ్రాఫీ తపాలా బిళ్ళల సేకరణ, అల్లికపని. ఉద్యానకృషివంటి పరిచారకులు అనేకమందికి వినోద కారణమవుతున్నవి. వడ్రంగం, బొమ్మలు చేయటం, చిత్రలేఖనం, నమూనాలు తయారీవంటి అనేక చేతిపనులలో ఆనందం, సంతృప్తి పొందేవారెందరో ఉన్నారు. ఇవిగాక రేడియో వినటం, టెలివిజన్ తిలకించటం పుస్తకాలు చదవటం. దాదాపు అందరికీ వినోద కాలక్షేపాలు.

అమెరికన్ పరిశ్రమలలో జీవితం మీద రెండు వారాలు సెలవులు ఇచ్చే అలవాటు హెచ్చు సంస్థలలో ఉన్నది. అమెరికన్ కుటుంబాలు ప్రయాణం అంటే సరదా. 1958 లో దేశంలోని 29 నేషనల్ పార్కులను జాతీయ స్మారక మందిరాలను, చారిత్రక ప్రదేశాలను 6,00,00 000 మంది సందర్శించారు, నీరంగా ప్రభుత్వ ఏర్పాటు చేసిన సెలవులు, చేపలుపట్టే ఏర్పాటు ఈత కొలనులు, హైకింగ్ వంటి సదుపాయాలు ఈ యాత్రల సందర్భంలో ఉపయోగించుకొన్నారు. దేశంలోని వింతలలో గ్రాండ్ కాన్యాన్ యల్లోస్టోన్, గ్లేసియర్ నేషనల్ పార్కులు. నయాగరా జలపాతం, ప్రపంచప్రసిద్ధమైన రెడ్ వుడ్ అడవులు (కాలిఫోర్నియా ముఖ్యమైనవి దేశంలో గల 20,000 రాష్ట్ర, స్థానిక ప్రభుత్వ వినోదపార్కులను ఏటా 18 00 00 000 మంది ప్రజలు సందర్శిస్తారు.

యాత్రా విశేషాలలో జార్జి వాషింగ్టన్ నివసించిన గృహం వర్జీనియా రాష్ట్రంలో మౌంట్ వెర్నాన్‌లో ఉన్నది లింకన్ స్మారక మందిరం. వాషింగ్టన్ స్మారక మందిరం (వాషింగ్టన్ నగరంలో) వంటి జాతీయ స్మృతి చిహ్నాలు, న్యూయార్కు నగరంలో వున్న స్వేచ్ఛా ప్రతిమ, ఎంపైర్ స్టేట్ భవనం (న్యూయార్కు నగరంలో) కాలిఫోర్నియాలో శాన్ ఫ్రాన్సిస్కో అమూలం మీదివంతెన గె ఏవర్ ... అంతికలహారంగం (పెన్సిల్వేనియా. దక్షిణ డకోటాలో ఉన్న మౌంట్ రష్మోర్ ఈ కొండమీద ప్రెసిడెంట్ల శిలా ప్రతిమలు చెక్కి ఉన్నవి ముఖ్యమైనాయి

ఏటా 6,50 000 అమెరికను యూరప్, వెస్ట్ ఇండీస్ వెళ్ళి వస్తారు. 5 00,000 మందిదాకా ఏటా విదేశాలనందర్శిస్తుంటారు దక్షిణ అమెరికా వెళ్ళే యాత్రికుల సంఖ్య ఏటా 50,000 దాకా ఉంటుంది

అమెరికాలో ప్రతివ్యక్తికి మత స్వేచ్ఛవున్నది. అమెరికన్ రాజ్యాంగం ఈ స్వేచ్ఛను కాపాడుతున్నది. ప్రతిస్త్రీ పురుషుడు తనకు నచ్చిన మతం అవలంబించవచ్చును. ... రాజ్యాంగానికి తొలిసవరణలో ఒక మత సంస్థను గౌరవిస్తూ గాని, మత స్వేచ్ఛను అరికడుతూగాని శాసనాలు కాంగ్రెసు చేయరాదు "ఇటు వంటి రాజ్యాంగ నిబంధనల చేతను, న్యాయస్థానాల అభిప్రాయాలచేతను రాష్ట్ర శాసనసభలకు కూడా ఇటువంటి పరిమితులు ఏర్పాటై వున్నవి

అమెరికాలో చర్చిసభ్యుల సంఖ్య ఈ నాడు 10 40,00 000 కు పైగా ఉన్నది. అమెరికా జనాభాలో 61 శాతం ఆయా వయస్సులలోని వారు చర్చిలలోనో, లేదా యూదులమత సినాగాగ్, లోనో సభ్యులుగా వున్నారు. 258 మతశాఖలకు చెందిన 3,00,000 స్థానిక ప్రార్థన మందిరాలు ఉన్నవి.

దేశంలో మతసంబంధమైన సంస్థ అన్నిటికీ సహాయం ఐచ్ఛికమైనది ప్రభుత్వం ఏ చర్చికీ డబ్బుఇవ్వదు చర్చి ప్రభుత్వం వేరు వేరు వ్యవస్థలైంది అమెరికాలో ముఖ్యమూ తం అమెరికాలో (ప్రొటెస్టెంటు రోమన్ కేథలిక్ యూదు మతాలు ప్రధానమైనవి 1957 లో ప్రొటెస్టెంటు మతస్థుల సంఖ్య 6 33,00,000 రోమన్ కేథలిక్కుల 3 58 00 000 యూదు మతస్థుల సంఖ్య 52 55 000 ఉన్నది రోమన్ కేథలిక్ మతం ... మతంపుమ్య, కొన్ని కారణాలు దానిసభ్యులుగా ఆ మతం పరిగణిస్తుంది. కాగా ప్రొటెస్టెంటు చర్చిలో బాప్టిజము పొందినవారినే సభ్యులుగా పరిగణిస్తుంది ఈ పూర్తి సభ్యత్వం 18 సంవత్సరాలు, ఆపై వయస్సు వారికే లభిస్తుంది. ఇంకా రష్యా సనాతన మతం, గ్రీకు సనాతన మతం. పోలిష్ నేషనల్ కేథలిక్ మతం, సెర్బియన్ ప్రాచ్య సనాతనమతం, అమెరికన బౌద్ధం, యూనిటేరియన్ సనాతన మతం, ముస్లిం. ఇంకా ప్రపంచంలో గల అన్ని మతాలుకొద్దికొద్దిగా అమెరికాలో ఉన్నవి.

అమెరికాలో 148 మత పాఠశాలలు ఉన్నవి. వీటిలో 35:000 మంది విద్యార్థులు చదువుచున్నారు. ఇంకా దాదాపు అన్ని కళాశాలలు, విశ్వవిద్యాలయాలు మతవిషయాలు బోధిస్తుంటవి 77 మతశాఖలకు చెందిన 7,000 మందిదాకా స్త్రీ మతాధికారులు (మినిస్టర్లు) ఉన్నారు. అమెరికాలో ఉన్న పుస్తకాలలో కెల్లా హెచ్చుగా అమ్ముడు పోయేది బైబిల్ గ్రంథమే ఏటా 70,00 000 ప్రతులుదాకా అమ్ముడవుతుంటవి

వివిధ మతాల్లింపాటు పిన్నలకి పెద్దలకి

(మిగతా 8వ పేజీలో)

దురదృష్టవంతుడు

(8వ పేజీ తరువాయి)

బిడ్డ ఏడ్వడం మొదలెట్టాడు. ఆతని పరిస్థితి ఏమిటో అతనికి తెలుసు. సంకట దాంపత్య సుఖానికి దూరమవుతుందేమో నని భయంచే సుగుణ వియోగ వేదనను బయటకు కనపరచేవాడు కాదు. విప్పి చెప్పలేని తన ప్రేమ హృదయంలోని ఆవేదనాజ్వాలల్ని ఏకాంతంగా,బరువుగా శ్వాసల ద్వారా వదులుతూండేవాడు. అలాగా ఆమె ఖిన్నం. ఆతను భర్తగా ఆమెనుకోలేదు తల్లి లేని ఆ బిడ్డకు లోటు కూడా లేకుండా చేయమని. అయినా ఎప్పుడూ వచించలేదు; ఆమె అర్థం చేసుకోవానికి ప్రయత్నించనూలేదు. ప్రయోజనం మాత్రం పూజ్యమైంది.

పంకజ స్నేహితుడు కృష్ణమూర్తి. ఆమెలోని బలహీనతని బాగా వినియోగించుకొన్నాడు. సరదాగా మొదలై ఆమె గృహజీవితానికి ముఖావత.

మరోరోజు సాయంత్రం .... ఆవరణలో నిర్మలంగా పెరిగిన పచ్చికమీద మాధవరావు కూర్చొని, మోకాళ్ళలో తలని పెట్టుకొని, పచ్చిక వింతకావల్ని పీలుస్తున్నాడు.

ఆ పచ్చని మైదానంలో పాలపిట్ట దొర్లుకుంటూపోతున్నది. వాతావరణం నిశ్శబ్దంగావుంది. అది చెమ్మ స్వీయ తీయని రాగాలనువింటూ. తన్మయత్వం చెందుతూ "ఆ పిట్టబతుకే స్వర్గమనుకుంటాను" అని గొణుక్కున్నాడు.

ప్రకృతి ఆకాశాన మబ్బుగల్ని పరుపుతున్నది. అందరం నీలినీలాల వర్ణం కల్గి, ప్రపంచ స్వాసవాటికలో ప్రకృతిస్త్రీకి చక్కని పట్టుపరిళ్ళలా గోచరిస్తుంది. ఆకర్షింపబడ్డ నయనాలతో ఆకాశాన్ని చూస్తున్నాడు తన గత స్మృతుల్ని ఆకాశంలో మాటిమాటికి మారిపోతున్న మబ్బుతెరల చిహ్నాలతో పోల్చుకుంటున్నాడు. మనస్సు భారవంతమైంది.

అర్థరాత్రి కావచ్చింది. మాధవరావు అలాగే పచ్చికమీద కూర్చొనివున్నాడు. పంకజ తన దేహాన్నుండి ఉత్తరం కాన ... చిరంజీవి పడుకొనివున్న గదిలోకి పోయింది ఆమె వచ్చినప్పుడు ... మాధవరావు అనుసరించాడు. ముదులోలకే ఆ పనికందును క్రౌర్యంగాచూసిందామె బిడ్డ భయపడ్డాడు రోదన ప్రారంభించాడు మాధవరావు జోకొట్ట యత్నిస్తున్నాడు

కొన్ని క్షణాల అనంతరం అంతా అయిపోయిందనుకున్నాడు. బిడ్డ ఒళ్ళు బాగా వేడెక్కింది పరిస్థితి విషమించింది. ఐదంతా తలకిందులైనా పంకజ కాఠిన్యంగా నిలబడింది. కళ్ళెదుట చిన్న కున్న ఆమె పెదాలు ప్రియతను వెలిబుచ్చుతున్నాయి. పెదాలగుండా విష్కోణపు ధరించకుండా కొడుతున్నది చెరిగిపోయిన జుట్టు, సర్పంలా ప్రేలాడుతున్న ఆమె జడ పంకజకు వికృత అందాన్ని కూరాయి. పాలిపోయిన ఆమె ముఖ స్థలాన్ని తెల్లని బొట్టు ... హైదరాబాదులో తెల్లవారితే కారీ ముందర ఎలావుంటుందో. ఆమె వదనం అలావుంది.

"కృష్ణమూర్తి నన్ను రమ్మన్నాడు. ఎప్పటినుండో నేను నిర్ణయించుకున్నాను. బాధ్యతా వియోగంతో కుమిలిపోతున్న నీవు చిన్నదాన్నుండి నన్ను పట్టుకున్నందుకు మంచి ఫలితమే అనుభవించాను" అంటూ కూరపుమాటల పోటులతో ... వెళ్ళిపోయింది. ఆ ఒక్క ఆమెనా అంటుంది అనే దిగ్భ్రాంతిలో పడ్డాడు

ఇంటిబయట ఆగిపోయారు, పంకజ ఎక్కడికి బయలుదేరింది. అది చేసిన శబ్దం మాధవరావు దిగ్భ్రాంతి నుండి మేల్కొల్పింది ... పావంమాత్రం మిగిలింది. తన బిడ్డను హృదయానికి హత్తుకున్నాడు ప్రక్కనే తోటలో చెట్టు గూటిలో నేలకాపిరే ఆడపిట్టను పట్టుకొని పోవడంతో మగపక్షి ... రాలి తన పసిపిల్లను దీనంగా చూస్తున్నది ఆ పసిపిట్టకు దీనిలో అర్థం తెలియక దిగులుగా చూస్తుంది. అంతా విడిపోవాలనమని నిట్టూర్పు విడిచాడు మాధవరావు

ఆంధ్రభూమి వివిధవ్యాసావళి

ఆదివారం 17-7-1966

'మరు' మరీచికలు

"ఈ కాలాడు గులాబిపూవు పూసినా గులాబిమొక్క రేపూ గులాబి పూవే పూస్తుంది. కాని జీవితం అలా కాదు! అంటారు రచయితలు. తనకేమో అలాగే అనిపిస్తోంది. మరి అయినా మార్పు సత్యం లేదు. మార్పు చాలా దూరం... కాని మార్పు ఏమిటి?...... ఎలాంటిదది?...

పూలబాటను గిడచి ముళ్ళ దారిలో నడవాలని ఎవరికైనా ఉంటుందా?... నవ్వుల పువ్వుల్ని గురిపించిన దారికే కన్నీటిధారల బరిపించాలని ఎవరైనా కోరుకోరా?... ఏమో! ప్రొత్తదం కోసమని ఏ మూర్ఖులైనా చేసే వాళ్ళుంటే ఉండొచ్చు!... అయినా మూర్ఖత్వం ఒక్కొక్కసారి అవసరాన్నిస్తుందా!

నవ్వుతుంది సుమిత్ర నిర్మలాకాశంలో నక్షత్రాలు మినుకుమన్నట్లుగా తన జీవితం. ఆవేశ్యతిలేని జీవనరాగం! ఆనందానుభూతులు కలిసే మధుర స్మృతులు! ఆశయాదర్శాలు రూపు దాల్చుకొని మోహాన విలాసాన్ని

కథానిక

సౌందర్యలాస్యాన్ని వంతరించుకొన్నాయే ఇంకా తనలో "తన కింకా ఏం కావాలి?" అనే ప్రశ్న ఉదయించలేదు. అభ్యాలు పోగించిన మానవ జీవితం కర్కశరహితంగానే నిలిచిపోతుందా?

...ఎవరివో వెక్కిళ్ళు విని వెనుదిరిగింది సుమిత్ర.

ప్రక్కలో ముఖం దాచుకుని ఏడుస్తున్నాడతడు. మెత్తని సల్లని జుత్తు చెదరకుండదగా పడుతోంది ప్రక్కమీద. కఠినతరమైన దళికి వణికిపోతున్నట్లుగా ఊగుతోంది శరీరం. తెల్లని మాటు... [illegible] బాధ్యు...... సవ్య సంస్కారి కృత్రిమ సుఖ చిహ్నాలు!.

మెల్లగా వేళ మడచి ప్రక్కన బెట్టి "కర్చీఫ్"తో ముఖం తుడుచుకున్నాడు. నిబ్బరంగా ఉండాలని దుఃఖాన్ని బలవంతంగా అపుతూ శూన్యంలోకి చూస్తున్నాడు.

"పూనా" దాటిన తరువాత ఆ సెకెండుక్లాసు కంపార్టుమెంటులో నలుగురే మిగిలారు. సుమిత్ర, ఆ యువకుడు, మరో ఇద్దరు అరవ దంపతుల్లా ఉన్నారు. బొంబాయి చేరటానికి వెల్లటి చీకటి కరిగిపోయి, తెల్లటి వెలుగు పరచుకుపోవాలి. అరవ దంపతులు నిద్రపోతున్నట్లున్నారు. యువకుడు అంధ్రుడిలాగా కనపడ్డా తనంతగా పట్టించుకోలేదు. రెండు గంటలనించీ తదేకంగా ఏదో ఆలోచిస్తూ ఆకాశంలోంచి చూస్తోంది గతాల మధుర తలపుల చిత్రాల్ని.

అపుడే జీవితంలో కావన్నీ అనుభవించానమకొంటోంది. రత్నంలాంటి ఏడేళ్ళబ్బాయి. పుత్తడిబొమ్మలాంటి ఐదేళ్ళ అమ్మాయి. అన్నిటికీ అనుగుణమైన భర్త. సుఖవంతమైన సంసారం... జీవితంనుండి కావింకా పొందవలసిందేమున్నా ఉందా!" అంటే తనకేమీ కన్పించలేదు. కోరదగిన మార్పులు కూడా ఏమీ లేవు. గమ్యం చేరేవరకూ ఇలాగే సాగిపోవాలా?

ఆశలన్నీ తీరి ఏ వ్యాప్తి లేని జీవితంలో మానవుడు మళ్ళీ ఏదో మార్పును ఆశించి కల్లోలాన్ని తెచ్చుకుంటాడు. ఒడ్డుచేరిన తరువాత నావకు చుక్కాని ఉండాలా, లేదా? అన్నది సరిగా నిర్ణయించుకోలేదు. మానవుని ఆశలకు అంతంటూ ఉండదంటారు. సౌఖ్యవంతమైన జీవితంతోనూ సంతృప్తిపడి మానవుడు అకర్మణ్యుడు కాలేడు. నిరంతరంగా దేనికోసమో అన్వేషిస్తూనే ఉన్నాడు. సుమిత్రకపుడనిపించింది, తన హృదయం కూడా ఇంకా దేన్నో ఆశిస్తూ ఉండవచ్చునని. "తన అంతర్యపు లోతును తానే తెలుసుకోలేడు మానవుడ"న్నది సత్యమేమో!

యువకుని దుఃఖతీవ్రత తిరిగి వెక్కిళ్ళు తెప్పించింది. ఆలోచనలోంచి తేరుకొని అతన్ని జాలిగా చూసింది సుమిత్ర. ఇప్పటివరకూ ఇతరుల కష్టాల్నిగాని, ముఖాల్నిగాని ఎపుడూ ఆలోచించలేదు. అందుకని తను అర్థం చేసుకోలేదని కాదు! "మానవుని విరహం కామము పరిస్థితుల్ని ఉపేక్షించేట్టు చేస్తుంది" ఈ సత్యమే తన జీవితాన్ని లోకపు, సమాజపు హాయిల్ని కూడా కాకకుండా చేసింది. తనముందు తప్పితే సమాజంలో లోకంలో ఒకవిధంగా తనకు అస్తిత్వమంటూ లేదు.

కాంతికోల్పోయిన అందమైన యువకుడు! మాటిమాటికీ కన్నీటిని తుడుచుకుంటున్నాడు. అతనికిపుడు కన్పిస్తున్నదే ప్రయాణంలో తన బాధ తప్పితే ఇంకేమి కాదు. సుమిత్ర కాతని ఏడుపు తనవడెల్లరని ఏడ్పులాగే ఉంది! అతని కన్నుల్లో మిలమిలలాడె నీరు అత్యుష్టమైన ఆమె నవనీత హృదయాన్ని కరిగించివేసింది. ఆమె అంతరంగపు మాతృత్వాన్ని అతని వేదన కోమలంగా స్పృశించింది. విసురుగా వీచిన చిరుగాలి ఆమె కళ్ళల్లోని నీటిపొరల్ని కదిలించింది.

దగ్గరగానడచి అతని ప్రక్కగా కూర్చొని మెత్తని సిల్కు చీరె చెరగుతో కన్నీటిని ఒత్తింది. అశ్రుప్రవాహం చెలియలికట్టను చేరుకొంది! ఆమె ఒడిలో అతనితలం—ఆమె ఎదలో అతని దడదడ. ఆమె దేహం అతి మృదువుగా చలించింది! మృదుల మనోహర శాపానికి సుకుమార రూపచిత్రం! తన వక్షాన్ని అతని శరీరానికి గట్టిగా హత్తింది. ఏదో అపూర్వమైన మాధుర్యముతో—

"మీరు........"

లేచి ఆమె ముఖంలోకి అతి ప్రేమగా చూశాడు. ముఖంలోని తేజస్సును ద్విగుణీకృతంచేసే ఎర్రని కుంకుమ 'నీలాకాశపు ఆటలో' స్నిగ్ధజ్యోత్స్న ఎదిరచే చంద్రబింబంలాగా ప్రకాశిస్తోంది ఆమె మెడలోని మాంగల్యం. పవిత్రత అతని కన్నుల్ని మూసేట్టు చేస్తోంది. కాని...

ఆమె కన్నులు... అనురాగసిక్తమై, ప్రేమాసక్తమై కామాతురమై మత్తుగా మోహానంగా చాలుతున్నాయి. అరుణాధరాలు తళతళలాడూ మనోహరంగా కదులాడుతున్నాయ్! కపుదేరినబుగ్గలు నిగనిగలాడూ ఆకలిగొన్న వాడికి ఆపిల్ పళ్ళలా ఉన్నాయ్. కంపార్టుమెంటులోని ఫాన్ గాలికి ఎగురుతున్న ఆమె ముంగురులు ఆటవస్తువులైకి, చిన్నపిల్లగాన్ని కవ్విస్తున్నట్టుగా ఉన్నాయ్. ఆమె వేడినిట్టూర్పులు యవ్వనపు పాలకుండలు పొంగి పొర్లేట్టు చేస్తున్నాయ్! ఆమె వక్షంలోని కదలిక, మున్నని గులాబిరంగు అతన్ని ఉన్నట్టుండి ఉన్మత్తున్ని చేశాయ్!

పిచ్చివాడిలాగా అతి తమకంతో ఆమెను హృదయానికి హత్తుకొని, పెదవులను గాఢంగా చుంబించాడు. బాహువుల్లో కదలకుండా బంధించి చెంపల్ని కొరికేసినంత పనిచేశాడు. చిన్నపిల్లాడి చిలిపితనం చూసినట్లుగా పకపకానవ్వి విడిపించుకొంది సుమిత్ర.

చెంపలు తుడుచుకొని కోపం నటిస్తూ "ఏయ్!.........సిగ్గులేదూ!......... ఎవరనుకున్నావ్ నన్ను?" అంది. ఇంతదాకా మతి మరపుతో పారిపోయిన సిగ్గు ఇపుడతని తలని క్రిందకి దించింది.

కిలకిలా నవ్వింది సుమిత్ర. చటుక్కున అతని ముఖాన్ని తన వక్షానికదిమి శిరస్సాన్ని ముద్దిడుకొంది. వెంటనే వెనక్కి నెట్టి కంపార్టుమెంటు కిటికీదగ్గర మంచొని బయటకు చూస్తోంది. నరాలలో తీవ్రతరమైన ఏదో ప్రకంపన, ట్రెయిన్ అతివేగంగా, నిశ్చలంగా సాగిపోతోంది, ప్రతిక్రియగా గాలి రివ్వున వీస్తూనేఉంది. టెలిఫోను స్తంభాలు, చెట్లూ చాటుకు పోతూనే ఉన్నాయ్! మానవుడు మాత్రం ఎన్నడూ తన ఆశను తృప్తిపరచలేక పోతున్నాడు. కోరికల్ని దాటలేక పోతున్నాడు. ఎన్ని దాటిపోయినా ఏమో! ఈ స్తంభాలు ఇంకా ఎన్నో! ముష్కుందు.

కలియని ఇనుపదారిమీదే రైలు ప్రయాణం మనిషి జీవితయానమూ అంతే! స్త్రీ పురుషుల మనసులూ మనస్తత్వాలూ ఎన్నడూ కలియవు. శాశ్వతంగా కలిస్తే ప్రమాదం వారిని బంధించేది ఈ జీవితమనే రైలే అది లేనినాడు వారికి సంబంధమే లేదు.

సుమిత్ర కిపుడు జరిగినదంతా చిన్నపిల్లల ఆటలా గనిపించింది. ఆ ప్రవర్తన జ్ఞప్తికివచ్చి తనలో తానే నవ్వుకొంది. వెనుదిరిగి అతన్ని చూడాలనుకొంది. కాని... అతని రెండు చేతులు తన చెంపల్ని మృదువుగా నిమురుతూనే ఉన్నాయ్! సుమిత్ర మనస్ఫూర్తిగా ఆనందంగా నవ్వింది. ఈ స్పర్శలోనే శాశ్వతంగా కన్నుమూయాలనేంత వైభాగ్యం కల్గింది. వెనుతిరిగి, అతని చెవి నిముదుతూ ఏదో మధురామృతాన్ని అతనిలో పెకలించి తనూ అనుభవించింది. వికసించిన అతని కళ్ళలో ఏదో కాంతి! ముకుళించిన తన కళ్ళల్లో ఏదో కాంతి అయినా ఈ భ్రాంతి విడువలేని మనిషిని చూసి తనసేదుకో విభ్రాంతి అందులోనే ఏదో [illegible]

రైలు సాగింది అతనితో [illegible] విడుస్తూ [illegible] కాదలా సామాను సర్దుకొని [illegible] లోనే దిగిపోయాడు. కాఫీ త్రాగుతూ [illegible] ...ట్రెయిన్ తిరిగి సాగింది ......జీవితంల్లా ఎప్పటివో చాటివేస్తూ సాగిపోతోంది ఎక్కడెక్కడో ఆగుతూ పోతోంది...

సుమిత్రకు తెలీకుండానే గమ్యం వచ్చింది...... ట్రెయిన్ మూగవోయి నిలిచింది. [illegible] ఆ జనంలో కలిసిపోయి ఎవరిపనుల్లో వారు [illegible] బొమ్మలాగా అతడు చెప్పిన ట్లల్లా చేసింది సుమిత్ర ధ్యేయంలేని మానవజీవితం [illegible] దేనికైనా లొంగుతుందేమో!

ఆమె అనుమతి లేకుండానే అతడు తన ఇంటికి తీసుకుపోయాడు. పట్టణంలోని వింతలూ విశేషాలన్నీ వారం రోజులదాకా చూపాడు. ఒకనాటి రాత్రి.........

ముదిగొండ సాలగ్రామ

"సుమిత్రా!.......... నీకు తెలుసు. నా పేరు మోహనకృష్ణ. చెన్నపట్టణంలో ధనవంతులమే...... నా వివాహానికి ప్రయత్నాలు చేస్తూ, విజయవాడలో ఒక జమీందారు కూతురుందని చూసి రమ్మనిపంపాడు ... స్టేషన్లో అడుగు పెట్టగానే ఆంధ్రమిదఉన్న అభిమానమంతా చచ్చిపోయింది ఆంధ్ర నిజంగా మరిపోయింది నైతిక విలువలు నశించి పోయినాయనిపించింది ......

ఎవరో ఓ అమ్మాయి రైలుస్టేషనులోనే నన్నుకలుసుకొంది...... అందంగా ఉంది. ఆకర్షణనించి తప్పుకోలేక పోయాను... వెంట తిరిగాను... ఏదో పెద్ద హోటల్లో ఉంచింది ......ఉన్నడబ్బు మా వుంగరాలు మాదోచుకొని మాయమయింది......మూడు రోజులు ఏడ్పించింది...... నాను తిరిగి కాకుండానే వాటిని పంపించింది ....వాటితో పాటు ఓ ఉత్తరం "మీలాంటి రోడ్డుసైడ్ రోమియోలను ఏడ్పించడం నా లావరదా!" అని. ......సుమిత్రా! నేను నిజంగా ఆమెను ప్రేమించాను........ ఆమె కన్పిస్తే పెళ్ళి చేసుకుందామనిపించింది...... అందుకే. ఇక జమీందారుగారింటికి వెళ్ళలేదు. తిరిగి బొంబాయికి వస్తున్నాను.........మీరు కన్పించారు...... మిమ్మల్ని ప్రేమించాననిపించింది...... దాంతో "ప్రేమభ్రమ" అనిపించింది......అయినా మిమ్మల్ని నేను విడవలేను......విడిచి జీవించలేను నిశ్చితంగా ఆగింది మోహన్ కంఠం.

ఇంతవరకూ ఈ కథ (కల్పితం/నిజం!?) వింటోంది కాని సుమిత్ర నిర్లక్ష్యంగా, నిర్భయంగా, జాలిగా చూస్తూ "పిచ్చి!" అంటూ ఇటు తిరిగింది.

సుమిత్రా! నీవు నాకు కావాలి... నా కన్నీటిని తుడిచే దిక్కైనా కావాలి! నన్ను విడిచి వెళ్ళవుకదూ!...... వెళ్ళద్దు... నేను భరించలేను... చస్తాను! దీనంగా తడిచిన కళ్ళతో వేడుకున్నాడు మోహన్.

"ఏయ్! ఊర్కో అబ్బాయ్ అరవకు ...... నిన్ను విడిచిపెట్టి వెళ్ళనుగాని ఇలారా!" అంది మోహన్ ఆమె ప్రక్కన భయం భయంగా కూర్చున్నాడు. సుమిత్ర మత్తుగా అతన్ని దగ్గరగా లాక్కుంది. అతన్ని గట్టిగా హత్తుకుంటూ చెవిలో "నాకు నీవి లేదనుకున్నావా? లేదనుకున్నావా? నేను నీ కన్నా రెండు మూడేళ్ళు పెద్దదాన్ని... నా కప్పుడే ఇద్దరు పిల్లలు... కాన్వెంటులో చదువుకుంటున్నారు... నా భర్త నీ కన్నా అందగాడు ధనవంతుడు. పెద్ద ఆఫీసర్ తెలుసా! ... చప్పున ఎవరైనా నా పెళ్ళిచేసుకో! బుద్ధిమంతుడిలాగా బ్రతుకు...... నేను రేపు వెళ్ళిపోతాను ...... ఇక్కడ నాకో స్నేహితురాలుంది. కలుసుకుంటాను, అంతే రేపటి దాకా నీకెంకా నాలో చెప్పు చేసిస్తాను." అంది అతని చెంపని పెదవుల్తో రాస్తూ!

"సుమిత్రా! నా కదేమీ తెలియదు నాకు రేపటిదాకా కాదు, ఎల్లప్పటికీ నీవే కావాలి! నిన్ను విడవను. వెళ్ళనీను తెలుసా!" గట్టిగా బంధించాడు.

"అబ్బ! వదులు! ...... వదులో, మా అబ్బాయి కదూ!" అంటూ సుమిత్ర అతన్ని జోకొడ్తూ కళ్ళు మూసింది. చిన్నపిల్లాన్ని ఓదారుస్తున్నట్టుగా ఉంది... మోహన్ వదలలేదు.....

సుమిత్ర ఆలోచిస్తోంది "నిజానికి నీతి, నిజాయితీల ప్రసక్తి తనకింతవరకు రాలేదు. తనిలా మోహన్‌తో ప్రవర్తించినట్లు తెలిస్తే, సంఘం తనను పతిత కులట అంటుంది ...

(మిగతా 8వ పేజీలో)

కథానిక

అమ్మాయి పుట్టింది

"అయ్యో అయ్యో ఆడపిల్లే ఎత్తుకమ్మా దీపు దీపు" అత్తగారు కేక పెట్టింది. ఎత్తుతున్న బిందె క్రింద పెట్టింది కోడలు. కడుపులోని పాపాయి చిరునవ్వు నవ్వుకున్నాడు.

ఒకే అమ్మాయి, ఇంకా నే పెద్దదాన్ని బతుకున్నాగా? నిండు నెలల దానివి ఆ పనేమిటమ్మా. ఎవరన్నా చూశారంటే ఈ అత్తగారికేం పోయె కాలమొచ్చింది. ఆ కోడలుతో బిందెలు మోయిస్తోంది అనుకుంటారు"

అత్తగారి ప్రేమకు ముగ్ధురాలయింది సరోజ కోడలు దింపిన బిందెను తీసుకుని లోపలికి వెళ్ళిపోయింది సీతమ్మ.

కోడల్ని కాగానే గారాబం చేస్తున్నావే? రామం చిన్నగా నవ్వుతూ అన్నాడు.

సరోజ చిరుకోపంగా చూసింది భర్త వేపు

"గారాబమేమిటా? ఇంకా కోడలిని పుట్టింటికి పంపడం మానేసి గారాబం చేస్తున్నామంటే ఏం బాగుంటుంది. వాళ్ళ అమ్మే అయితే ఇట్లా నిలబడనిస్తుందిటరా"

అవునవును నిజమే వాళ్ళమ్మాయితే పట్టు పాన్పులమీద పడుకోబెట్టి, పల్లకీ మీద షికార్లు కొట్టిస్తుందికదూ!

ముసిముసిగా నవ్వింది సీతమ్మ పెళ్ళి కాడు కూతురు అల్లుడూ పల్లకీలో ఊరేగాలని ఉబలాటపడింది పాపం సరోజ తల్లి మధ్య మధ్య రామం వెక్కిరించడానికి ఉపయోగిస్తూ ఉంటాడు

భర్తవేపు చురచురా చూసింది సరోజ "ఊ మరే రేపు మీ అమ్మాయికి మీ రెలా చూస్తారో చూస్తాముగా! మా వాళ్ళను అన్నట్లుకాదు" భర్తకి వినపడేటట్లుగా అంది సరోజ.

"ఎవరికోసం రా! రేపు మనవాడు పుట్టి మన వంశాన్ని ఉద్ధరించక్కర్లేదు. ఆయనగారిని ఇప్పటినుంచే కాస్త మంచి చేసుకోవద్దు" సీతమ్మ అందుకుంది.

"అయితే నీకు మనవడు కావాలా అమ్మా మనవరాలు అక్కర్లేదన్నమాట?

కొడుకు ప్రశ్నకు సమాధానంగా చిన్నగా నవ్వింది సీతమ్మ కాగుంది మనం పెదముకుంటే అది జరుగుతే కావలసింది ఏముంది? ఏడుకొండలవాడిదయ ఎట్లా ఉందో?

చూశావా అమ్మ ఆ దేవుడిదయ అంటోంది అది నీదయ అని అమ్మకు తెలీదు. మరి అబ్బాయిగారినో, అమ్మాయిగారినో ఎవరిని ప్రసాదిస్తుందో" రహస్యంగా గుడిగాడు

"ఛీ ఛీ మరిను ఎప్పుడూ అధ్వాన్నపేనా ఎవరో ఒకరు పుట్టక సంచేస్తారు? మీతో వాగడానికి నాకు ఓపికలేదు బాబు" లోపలికి వెళ్ళిపోయింది సరోజ.

ఉషారుగా ఈల వేసుకుంటూ ఆఫీసుకి వెళ్ళడానికి రెడీ అయ్యాడు. రాబోయే కొడుకు స్మృతి పథంలో చిన్నారి చేతులు పెనవేస్తూ కదిలాడాడు.

సరోజ కావరానికి వచ్చి ఐదు వేళ్ళయినా ఒక్కనెలు నెలా కలగక పోవడం సీతమ్మకి కాధాకరంగానే ఉంది

"ఏవమ్మా మీ కోడలు ఉత్తమని పేనా? మొన్న చూసి నీళ్ళు పోసుకుందనుకున్నాను" ఎదురింటావిడ పరామర్శతో కుంగి పోయేది సీతమ్మ.

ఇంట్లో కలకలలాడుతూ తిరిగే చిన్న పిల్లలు తిరగాలని కలలు కనేది. ఇంటికి వచ్చిన జోస్యుల్ని ఊరు కెపోనిచ్చేది కాదు. ఊళ్ళోకి ఎవరు వచ్చినా ప్రత్యేకంగా పిల్చుకు వచ్చేది. కాయొత్తులు కట్టించేది. గుళ్ళ చుట్టూ ప్రదక్షిణాలు చేయించేది.

"ఏమిటమ్మా ఈ చాదస్తం. పాత చింతకాయ పచ్చళ్ళన్నీ అమలులోకి తిసుకు వస్తావంటా వేమిటి? పోనీద్దూ పెదవ గొడవలు" విసుక్కునే కాడు రామం.

సీతమ్మ మనస్సు చివుక్కుమంది. అదేమిట్రా అట్లా అంటావు? ఏ పుట్టలో ఏ పాముందో? నీకేం కష్టంగా ఉంది? ఆడవాళ్ళు ఆడవాళ్ళూ ఏదో చేసుకుంటారు నీకెందుకు? అనేది.

మొత్తానికి ఏమయితే నేం? రామం కూడా ఓ తండ్రి కాబోతున్నాడు; ఇవాళో రేపో కోడలు నీళ్ళు పోసుకుందని తెలిసిన రోజున సీతమ్మ ఆనందం వర్ణనాతీతం. ఇంటింటికి ప్రత్యేకంగా చెప్పివచ్చింది, ఆ రోజునుంచి సరోజ మంచమ్మా తప్పే. కాస్త నడిచినా తప్పే

"అసలు అటువంటి వాళ్ళు పని ఎక్కువ చేయాలమ్మా. ఊరికే అట్లా కూర్చొంటే తిండైనా అరగాలా? వద్దా? రామం విసుక్కునేవాడు.

పాపం! దానికి ఓపిక ఎక్కడుందిరా? నీరసంగా ఉండదూ? కాస్త కాళ్ళు రోజులు చేస్తే తరువాత అదే చేసుకుంటుంది" సీతమ్మ సమర్థించేది.

"ఊళ్ళో ఎవరికీ పిల్లలు పుట్టడం లేదు పెరగడం లేదు. ఒక్క నీ కోడలే ఓపలేనిది. చేయలేనిదిను."

కొడుకుతో మరి వాదించలేక వెళ్ళిపోయేది సీతమ్మ. సరోజకి ఏడో నెల వచ్చింది. పుట్టింటికి పంపడానికే నిశ్చయించుకుంది సీతమ్మ.

"పోనీలే తొలిచూలు కదరా? దానికి పుట్టింటికి వెళ్ళాలని ఉంటుందిగా. నేను కావాలంటే పురిటికి వెళ్తాను" అంటూ కొడుక్కి చెప్పింది.

కాని సరోజ తల్లికి బయల్దేరదామనుకుంటుండగానే పెద్ద జబ్బు చేసింది రామం మావగారే వచ్చి వసువుకుంకుమ ఇచ్చి వెళ్ళారు. సీతమ్మ తనే పేరంటం చేసింది.

తల్లి ఎట్లాగో లేవడంలేదుగదా ఎందుకు వెళ్ళడం" అంటూ అత్యంతిరంగా చెప్పింది సీతమ్మ. చామనఛాయగా ఉన్న సరోజ శరీరం తెలుపు వన్నె తిరిగింది. కొద్ది గా లావయింది కూడాను. మూడు నెలలు గిర్రున తిరిగి వచ్చాయి. సరోజకి నెలలు నిండాయి. ఈరోజు కారోజు సరోజ ప్రసవిస్తుందనే ఎదురు చూస్తోంది సీతమ్మ.

సరోజ అక్కయ్య అమధ్యఒకమాటు వచ్చి మొగపిల్లల చొక్కాలు వాళ్ళ పిల్లలకి ఉంటే ఇచ్చి వెళ్ళింది. సరోజ స్నేహితురాలు ప్రత్యేకంగా ఒక ఉత్తరం వ్రాస్తూ అందులో చక్కని రెడీమేడ్ చొక్కా పంపించింది.

బలెబలె చూశావా? అందరికీ అబ్బాయి పుట్టాలనే కోరికగా ఉంది. ఇంకా పుట్టి పుట్టకుండానే చొక్కాలన్నీ సంపాదిస్తున్నాడు. మనకి ఖర్చు తప్పుతుంది. కదూ సరోజ స్నేహితురాలు పంపించిన చొక్కాని చూస్తూ అన్నాడు రామం.

ఆహా అటువంటి వేషాలు వెంకుదావు బాబూ, నీకు తప్పకుండా అమ్మాయే పుడుతుంది. నీకు మరింత ఖర్చవక పోతే నా పేరు లలితే కాదు. పందెం వేస్తున్నట్లుగా అందివరో [illegible]

"అయితే పందెం కాయి. అబ్బాయి పుడ్తాడని నేను, అమ్మాయి పుడుతుందని నువ్వూ" ఎవరు పందెం ఓడిపోతే వాళ్లు ఒకరోజున మిగిలిన అందరికీ సినిమాకి తీసికెళ్ళాలి మరి ఆ తరవాత ఇంకా ఎక్కువ పెట్టడానికి నీ దగ్గర ఎక్కువ డబ్బు ఉండదుగా? మరి నువ్వేమంటావు? సరోజ వేపు చూశాడు.

"మేం ఆ పందానికి రెడీయే బావా. అక్కయ్యకూడా కావేసే మరి అత్తయ్య ఏమంటుందో" లలిత అంది

మీ అక్కయ్య నీకంత సపోర్టు ఇవ్వగా లేంది. మా అమ్మవాళ్ళు సపోర్టు ఎందుకు ఇవ్వరూ? ఏమమ్మా ఏమంటావు?

"అనేదుకేం ముందిరా అబ్బాయి. ఈ పారి మనకు అబ్బాయే పుడ్తాడు. మొన్న మంత్రపూరం శాస్త్రులుగారిని అడిగాను. అబ్బాయేపుడ్తాడు. మన పందెమే నెగ్గుతుంది" సీతమ్మకూడా వరదాకోవాళ్ళ పోట్లాటలో దిగింది.

"ఆ! నాకూ తెలుసు. అక్కయ్యకి అమ్మాయ్ పుడుంది. శాస్త్రులుగారూ గ్రీష్ములుగారు జాతకాలై గుర్తుంచుకో బావా" బడాలు చేసింది లలిత.

అడవదడవ ఈ చిలిపి కజ్జాలు సాగుతూనే ఉండేవి? అమ్మాయా? అబ్బాయా తెగని సమస్య.

చూడటానికి వచ్చిన వాళ్ళందరూ "వంటింటి కొడుకు పుడ్తాడంటే మంది పడేది లలిత.

"ఛీ ఛీ ఊళ్ళో వాళ్ళందరికీ మన సంగతే కావాలి అబ్బాయి పుడితే వాళ్ళకేందుకు? అమ్మాయి పుడితే

పులిపాక రాజేశ్వరి

ఎందుకు? అబ్బాయి వీళ్ళకు పోయేటప్పుడు మూటలు కట్టకెళ్తారేమో." లలిత కోపానికి నవ్వేది సీతమ్మ.

మన్నొక్క దానివే కాదంటే ఎట్లా గమ్మ అదిఉన్నపత్యమే ఆడపిల్లపుట్టిందంటే మరొకళ్ళింటికి వెళ్తుందనే లెక్క. నేను పోవాలి వంశాన్ని ఉద్ధరించాలంటే మగపిల్లాడే పుటాలి. అడపిల్లకి ఆ హక్కు ఎక్కడఉంది" అనేది.

"అయ్యో, పాపం చూశావా? మీ జాతి ఆడవాళ్ళే కొడుకు పుట్టాలని దీవిస్తున్నారు. ఆడపిల్లలంటే నీ లాంటి గయ్యాళిలు ఉద్భవిస్తారనే భయం కాబోలు" మరింత ఉడికిస్తూ అనేవాడు రామం.

ఛీ జాత్యభిమానమైనా లేకుండా అంటారు. వాళ్ళు ఆడవాళ్ళు కాదూ? ఆడపిల్ల అంటే ఏమిటంత వాళ్ళ బాధ? వీళ్ళందరూ ఆడవాళ్ళు కాకమరేమిటి

అందులో నేటిదోయ్ ట్రిక్ ఆడపిల్లని పెంచాలంటే ఎంతకష్టం? మొగపిల్లాడికి రెండు చొక్కాలు కుట్టించామంటే సరిపోతుంది. అదే ఈ ఆడదెయ్యాలకి సరి కుట్టించినా లేవని గోలే నాయన ఇక కాస్త పెద్దయితే అమ్మాయిగారికి చెవి ముక్కు అ దగ్గిరనుంచీ అన్ని దిగెయ్యాలి. అలంకారాలు పొమ్ములు చీరలు ఫాషన్లు. ఒకటేమిటి? మొఖం కోతి అయినా ఫాషన్లలో సినీతారలను మించుతూ ఉంటారు ఇంకా అయిందనకో చూస్తూచూస్తూ ఉండగానే ఎదిగికూర్చుంటారు ఇక పెళ్ళిగొడవ. వరుడిని వెతుక్కురాలేక వాళ్ళు బలిపాలుకడతారు. ఇక నేను కొంప్లాక కట్నాలగొడవ ఇంతమూట ఇచ్చి పంపాలి. మధ్యమధ్య అల్లుళ్ళకి స్వాగతపత్రాలు పీడుకోట్సూను" కొద్దిపాటి లెక్చరిచ్చాడు రామం.

నిజమే బావా! నీలాంటి అల్లుళ్ళుంటే మరి ఇన్ని బాధలు ఉండకపేమవుతాయి? ప్రబుద్ధులు దొరుకుతుంటారు. ఆడపిల్లకి కట్నాలంగారు కాని మొగాళ్ళ చదువుకి లేదు. నేలు పోయడంలా? లలిత పాయింట్ ఒకటి లాగింది.

అదికాదండీ మరదలుగారూ! అబ్బాయికి వేలుపోసి చదివించినా తరువాత సంపాదించి పెడతాడు. మళ్ళీ పెళ్ళికి కట్నం దానంతట అదే తన్నుకుంటూ వస్తుంది. ఏదీ మీ ఆడవాళ్ళను అదితేరి చూపమను. ఇప్పుడు మీరూ చదువులంటూ బయల్దేరుతున్నారుగా? పోనీ చదివించామా అంటే వెంటనే పెళ్ళో అని గోలపెడతారాయెను. ఈ ఆడదాని అఘాయిత్యం ఇంతంతకాదయా అన్నారు పెద్దలు. ఏమంటావు? తగ్గి వస్తేకా?

ఆహా ఏమైనా సంపాదించి పెడ్తారు. రేపిపాటికి పెళ్లవగానే సంసారంఅంటూ వెళ్ళిపోతారు. పెడ్తాడని విరుచేరాలి ఆ లెక్కేచూసే ఇంకా కొడుక్కుతేని ప్రేమాభిమానాలు కూతురి కేకంటాయి కూతురింటికి వెళ్తే నాలుగు రోజులు ప్రేమగా అన్నమయినా అభిస్తుంది మరి అదే కొడుకుఇంటికి పోతే చీదరింపులు ఎక్కడోగాని అంతభిమ్యంగా ఏ తల్లి కొడుకు తలిని ఉంటారో చెప్పుబావా!

ఆ! అదీ మంచి ప్రశ్నేవేశావు?

ఈ కొడుకు నేనుకునేదికూడా అడజాతికేకదా! చూశావా? అక్కడ కూడా మీ జాతిలతనం గయ్యాళితనం పోగొట్టుకోకుండా మగాడ్ని కొంగుకు కట్టుకు తిరిగేరే. మొత్తానికి అడది అపాధ్యులాలు అందుకనే అడదెయ్యం అన్నారు. కాని మొగదెయ్యం అనలేదు మరి ఇంకా నువ్వేమంటావు? మీ జాతి గొప్పదనం మిగిలి ఉందా?

లలితకి కోపం కట్టలు తెచ్చుకుంది. ఓడిపోతున్నందుకు మరే అడది లేకపోతే మవెక్కడినుంచి పుట్టావయ్యా? పెద్ద బోడిగొప్పలు పోతారు. ఎట్లాగైనా అడది అడదే మొగవాడు మొగవాడ్డే కాకపోతే ఈ

(మిగతా 4వ పేజీలో)

కన్నీళ్ళ సమృద్ధిలో ప్రగతి

సైకిలు తొక్కుకుంటూ పోతున్నారు పరశురామయ్యపంతులుగారు. ఆయన మనసంతా రకరకాల చింతలతో, వాటివల్ల కలిగేవ్యథతో సతమతమైపోతోంది ఆయన మస్తిష్కంలో అనేక ఆలోచనలు సముద్రంలోని అలల్లా లేచి ముందుకు నెట్టుకు వస్తున్నాయి. ఆ ఆలోచనల అలలపై నుంచి పుంఖాను పుంఖాలుగా అనేక ప్రశ్నలు బుద్బుదాల్లా పుట్టుకొస్తున్నాయి.

"ఏమిటో నేటి సంఘంలో సామాన్యుల బ్రతుకు మరింత భారంగా తయారౌతోంది. అందులోనూ ఉపాధ్యాయుల బ్రతుకు మరింత అధ్వాన్నంగా తయారైంది చేతికొచ్చే జీతం చాలదు. మరో ట్యూషను ఎక్కువ చెబుదామా పిల్లేడు. కలవారి సంపాదనకు కళ్ళెమైనా వేయలేక పోతున్నారు. గాని, వంతుల్లపై సంపాదనకు మాత్రం పగ్గాలు మహా కాగా బిగించి పెట్టారు ప్రతి వస్తువుధరా విపరీతమైన విధంగా పెరిగిపోతుంది. మంచి నూనె ధర ఒక్క సంవత్సరంలో మూడు రెట్లయింది. ఇహా కొబ్బరినూనె ధర అత్తరు ధరను అందుకుంటోంది. కిలో చింతపండు ఎప్పుడో రెండురూపాయల్ని మించింది. బియ్యంధర రూపాయి వద్దకు చేరుకుంటోంది. చివరకు సామాన్యులు చింతపండు కొనుక్కోడానికి నోచుకోని పరిస్థితులు వస్తున్నాయి.

ఈ అధిక ధరల పుణ్యమా అంటూ యింట్లో పోట్లాటలుకూడా ఎక్కువౌతున్నాయి. మొన్న పొరుగింటి పై స్కూలు పుల్లయ్య జారుకాలింపులో కాస్త మంచి నూనె ఎక్కువ వేసినందుకు పెళ్లాన్ని చావ చితక్కొట్టాడట! పక్కింటి కాంతయ్య గుమాస్తా మంచినూనె లేకుండా కూరల్ని వండమని ఆజ్ఞాపించాడట అర్ధాంగిని! అదెలా సాధ్యమౌతుందని ఆమెగారు ఎదురు ప్రశ్న వేస్తే మొండిగా హఠాణం చేసి వేశాడట ఆ ప్రబుద్ధుడు. అత్తమీదకోపం దుత్తమీద చూపించినట్లుగా ఉంది అంతా అసలైన వాళ్ళను వదిలి పెట్టి అనాయకుల్ని పీడిస్తున్నారు. ఈ దేశంలో యిలా బాధపడే కుటుంబాలు ఎన్నో!

ఏదేలా వున్నా యీ దేశంలో నినాదాలకి మాత్రం కొదవ లేదు. దేశభక్తులతో బాటు, దేశద్రోహులుకూడా అందరికంటే అతి మిన్నగా వాటిని పదే పదే వల్లిస్తూ యుంటారు. మరి ఆచరణ విషయమంటారా? ఉల్లిపాయల్ని వాడవద్దని భక్తులకు ఉపదేశించి పప్పుచారులో ఉల్లిపాయలెందుకు వేయలేదని పెళ్లాన్ని కాదిన వారిదామష్టి అడగండి చెబుతాడు ఆచరణ అనేది ఎంత అసాధ్యమైందో!

ఆ మధ్య తన మిల్లులోని కార్మికుల్ని సమ్మెకై ప్రోత్సహించినందుకుగాను, సోషలిస్టు నాయకుల్ని జైల్లో పెట్టించిన సుబ్బయ్యశెట్టి కూడా యీనాడు తాను కూడా సోషలిజాన్నే కోరుకున్నానని ఢంకా మీద దెబ్బ కొట్టి చెప్పినట్టుగా చెబుతున్నాడు. ఎప్పుడూ ఏ సభకు పిలిచినా రానివాడు, యీనాడు పిలవక పోయినా ప్రతిసభకు హాజరౌతున్నాడు ఫోటో స్టూడియోకు ప్రారంభోత్సవం

కె.ఆదినారాయణమూర్తి

జరిపినా, పువ్వుల దుకాణం తెరిచినా యీయన గారి నోట్లో నుంచి "సోషలిజం" అన్న పదం ఓ వెయ్యి సార్లైనా వెలువడుతుంది. ఇంతకూ యీయన గారు వచ్చే ఎన్నికల్లో నిలబడబోతున్నాడు కాబోలు! ఏమిటో అంతా మాయ! మాయను కూడా మురిపించి, మోసం చేయగల మనుషులూను! విస్మయం కాండవిస్తూన్న మోహంతో ముందుకు సాగిపోతున్నాడు పరశురామయ్య పంతులుగారు.

గత ఎన్నికలలోని వింతలను తలచుకుంటూ పంతులుగారు తమలో తామే నవ్వుకుంటున్నారు. ఆ నాటి రోజులు ఇంద్రజాలంలా యిప్పటికీ ఆయన కళ్ళల్లో మెరుస్తున్నాయి. ఆ రోజుల్లో జరిగిన బహిరంగ సభలు, సభల్లో అతి మాటుగా ఉపన్యసించే నాయకులు, ఓట్లకు వేస్తూ వారి ఉపన్యాసాల్ని విని, ఆనందించే అమాయక ప్రజలు యిప్పటికీ ఆయన కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తున్నారు. మాకు ఓటేస్తే దేశాన్నంతా స్వర్గంగా చేసివేస్తామని ఒకరంటే మరొకరు దేశాన్నంతా సరిక్రమంలో ముందుకి దేశంలోనుంచి నిరుద్యోగ పిశాచిని తరిమి వేస్తామన్నారు. కాని అప్పుడో! అన్ని పరిస్థితులూ ఒక్కసారిగా తారుమారైయ్యాయి. అమెరికా పుణ్యమా అంటూ ఆ గోధుమలే గనుక వస్లాయి కాకపోతే, యీ దేశంలో బెంగాలు కరువులాంటివి ఎన్ని సంభవించియుండేవో

ఇన్ని మిడిమాలాయిలావుంటే పిడుగులాపడ్డది రూపాయి విలువ తగ్గింపు సామ్రాజ్యాలపై విదేశాల్లో మాత్రమే మన రూపాయి విలువ తగ్గింపు జరిగింది. గాని, దేశంలో మాత్రం దాని విలువ అలాగే వుందని ప్రభుత్వ ప్రచారకాలు వారు ఎలుగెత్తి అరచినా, గుంటూర్లో గోంగూరలమ్మే అవ్వ దాని ధరను పెంచనే పెంచేసింది. గోంగూర అమ్మే అవ్వే ధర పెంచగా లేంది, మనం మాత్రం చేతులు ముడుచుకొని కూర్చొవాలా అంటూ సందుదొరికితే అందిలం ఎక్క ప్రయత్నించే మన వర్తక ప్రముఖులంతా ముందడుగు వేశారు. తత్ఫలితంగా అన్ని వస్తువులధరలూ పెరిగాయి యింకా పెరుగుతున్నాయి. ఎవరెలా వున్నా వీధిచివర డాకాకొట్టుకుంటూన్న కోటయ్యశెట్టిమాత్రం రూపాయివిలువ తగ్గిన రోజున మహానందంతో ఎగిరిగంతేశాడు. తనవద్దనున్న నైలాన్ లెప్‌స్టిక్ సరుకంతా ఆరోజున అమ్మినా అధమం రెండు లక్షల రూపాయిల లాభం అదనంగా వస్తుందట! స్వాతంత్ర్యం వచ్చిన పద్దెనిమిది సంవత్సరాల తరువాతకూడా పేదవాళ్లు మరింత పేదవాళ్లైనారని, ధనికులు మరింత ధనవంతులైనారని నిరంతరం చెబుతూ కాలక్షేపం చేస్తూండే మన నాయకుల నినాదానికిది చక్కటి ఉదాహరణ కాబోలు!

ఏదేలావున్నా యీనాడు సామాన్యులకు అన్నీ బాధలే! అన్నీ పీడలే! అన్నిటికీ క్యూలు, కంట్రోళ్ళు! ముగ్గురుపిల్లల కంటే ఎక్కువగా కంటే మెటర్నిటీ లీవు యివ్వనన్నారట కేరళ పరిపాలకులు తమ ఉద్యోగినులకు ఆ మధ్య! ఇలాంటి నిర్వాకాలు మరింకెన్ని పుట్టుకొస్తాయో మరి!

ఎవరో చిన్నపిల్లవాడు చెప్పినకేక వేశాడు. ఆ కేకకు పరధ్యాన్నంగా పోతున్న పరశురామయ్యపంతులుగారి గుండె దడదడా కొట్టుకుంది. కళ్ళద్దాలలోనుంచి తొంగిచూస్తూన్న ఆయన కళ్ళు రోడ్డుమీద ఒక హృదయవిదారకమైన దృశ్యాన్ని చూశాయి.

(మిగతా 8వ పేజీలో)

కొత్త చీటీలు

10000 నెలకు రూ 200 50 నెలలు	1000 నెలకు రూ 20 50 నెలలు
5000 నెలకు రూ 100 50 నెలలు	1250 నెలకు రూ 50 25 నెలలు
2500 నెలకు రూ 50 50 నెలలు	750 నెలకు రూ 30 25 నెలలు
1500 నెలకు రూ 30 50 నెలలు	500 నెలకు రూ 20 25 నెలలు

మార్గదర్శి
చిట్ ఫండ్ ప్రయివేట్ లిమిటెడ్
అబిడ్ సెంటర్ హైదరాబాద్
ఫోన్: 46225

హనుమకొండలో 144వ సెక్షన్

ఇరువర్గాలమధ్య తగాదా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 15

వరంగల్ జిల్లా హనుమకొండలో నేడు 144 వ సెక్షనును అమలుచేశారు. పట్టణంలో ఏర్పడిన క్లిష్ట పరిస్థితిని నివారించడానికి ఈ చర్య తీసుకొన్నట్లు నేడిక్కడికి చేరిన ఒక వార్తవల్ల తెలిసింది

ఒక స్మశాన వాటికలోని ఒక శిల్ప ప్రతిమను సాంప్రదాయ సిద్ధంగా పూజ చేయడానికి ఒక వర్గంవారు వచ్చినప్పుడు మరో వర్గం వారు దీనిని తమకు అవమానంగా భావించారని అందువల్ల తగాదా ప్రారంభమైందని ఈ వార్త ద్వారా తెలుస్తోంది. సమయానికి పోలీసులు వచ్చి అవాంఛనీయ సంఘటన లేవీ జరగకుండా అదుపు చేశారు. 144వ సెక్షన్ జూలై 15 నుండి 29వ తేదీవరకు అమలులో ఉంటుంది. అవాంఛనీయ సంఘటనలేవీ జరగకుండా చూడడానికి పట్టణంలోని అన్ని కీలక ప్రాంతాలలోనూ పోలీసులను కాపలా పెట్టారు.

'మరు' మరీచికలు

(8వ పేజీ తరువాయి)

తనకిందులో కన్పించని పాతం సంఘానికెలా కన్పిస్తుందో!......తనకు సిచ్చ మన్పించని ఈ కార్యం సమాజాన్నెలా కల్మషపరుస్తుందో!.........వ్యక్తికిలేని కల్మషం సంఘాన్నెలా అంటుకుంటుంది.

తనిప్పుడు మోహన్ కిశరీరాన్నర్పించినందుకు చెడిపోయినానని అన్పించటం లేదు......ఉహూం! తనకు ఆత్మహత్య చేసుకోవాల్సినంత అగత్యమూ కన్పించటంలేదు. లోకం, సంఘం వైరిణి. తమ సిద్ధాంతాలన్నీ మరొకమీద రుద్దాలను కుంటాయి......

పెళ్ళికి, భార్యకు, శీలానికి సంఘమిచ్చిన పవిత్రార్థం తనకు తెలియదు. తనకు తెలిసిందల్లా తను చేసింది, చేస్తున్నది (తనకిష్టమైంది. అంతే. భార్తని నేనిప్పుడు ఎప్పటిలాగే ప్రేమించగలను. అసలు ప్రేమించటమేమిటి మునుపటిలాగే ప్రవర్తించగలను......ఏమిటో. ఇవన్నీ నాకెందుకు?" ఆలోచిస్తూనే నిద్రపోయింది

అరుణ కిరణాలు ముఖాన్ని...

కాన్నాడు. సిరంతరం స్త్రీని జయించా ననుకొని ఓడిపోతూనే ఉన్నాడు. ఇక జయించలేడేమో!

ఆ నాటి సాయంత్రం సుమిత్ర మాలినిని కలుసుకొంది. సుమిత్ర అక్కడే ఉందనుకొని ప్రకాశం, ఆమె...

మాస్కో నగర విస్తరణ పథకం

ప్రధాని ఇందిరకు మేయర్ ప్రొమిస్లావ్ వివరణ

మాస్కో, జూలై 16

ప్రధాని ఇందిరాగాంధీ నేడు మాస్కో నగర మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. నగర మేయర్ వ్లాదిమిర్ ప్రొమిస్లావ్ భారత ప్రధానికి మాస్కో విస్తరణ పథకాన్ని వివరించారు. "మాస్కో నగరాన్ని నేడు గృహ నిర్మాణ స్థలంగా చెప్పవచ్చు" అని ఆయన అన్నారు.

మాస్కో నగర జనాభా ప్రస్తుతం 65 లక్షలు. దాని స్థాయిలోనే కొన సాగించటం జరుగుతుందనీ, జనాభా పెరిగితే సదుపాయాలు కల్పించటం కష్టసాధ్యమని మేయర్ వివరించారు.

బోల్షివిక్ విప్లవానంతరం మాస్కో నగర పౌరులను సంబోధిస్తూ లెనిన్ ప్రసంగించిన బాల్కనీని ప్రధాని ఇందిరాగాంధీ సందర్శించారు. ఆ బాల్కనీ మంచి మాస్కో నగర సంస్థాపకుడైన యూరి డాల్గొరూకి విగ్రహాన్ని ఆమె తిలకించారు. మాస్కో నగరం నిర్మించి ఇప్పటికి 850 సంవత్సరాలు గడిచింది.

గవర్నర్‌తో ముఖ్యమంత్రి సమావేశం

హైదరాబాద్, జూలై 15 (యు.ఎన్.ఐ)

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు గవర్నర్‌ను కలుసుకొన్నారు.

రాష్ట్ర మంత్రివర్గంలోని మంత్రుల శాఖల మార్పు త్వరలో సంభవమని వదంతులు వ్యాపించిన విషయం పాఠకులకు విదితమే.

ఈ విషయంలో ఏ నిమిషంలోనైనా ప్రకటన వెలువడవచ్చునని అభిజ్ఞవర్గాల...

కొసిగిన్‌తో చర్చల పట్ల ప్రధాని సంతృప్తి

నాలుగవ ప్రణాళికకు రష్యా ఇచ్చే సహాయం గురించి నేడు ప్రకటన సంభవం

మాస్కో, జూలై 16 (ఎ.పి)

సోవియట్ ప్రధాని అలెక్సీ కొసిగిన్‌తో తమ చర్చలు ప్రయోజనకరమైనవని ప్రధాని ఇందిరాగాంధీ మాస్కో రేడియో టెలివిజన్‌లో ప్రసంగిస్తూ అన్నారు

ఈ ప్రసంగంలో కూడా శ్రీమతి ఇందిరాగాంధీ వియత్నామ్ యుద్ధాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కోరారు. కాని జెనీవా సభ మఏర్పాటు చేయడానికి సహాధ్యక్ష దేశాలైన రష్యా, బ్రిటన్ లు యత్నించాలన్న సూచనను విరమించారు.

కొసిగిన్‌తో తాము జరిపిన చర్చలలో అధిక భాగం భారత-రష్యా సంబంధాల గురించేనని ఆమె అన్నారు.

ఇండియా నాలుగవ ప్రణాళికకు రష్యా ఎంత సహాయమిచ్చేది రేపు ఆమె పర్యటన పూర్తయినప్పుడు అధికారికంగా ప్రకటించగలరని భావిస్తున్నారు

సెషన్స్ విచారణకు ఇద్దరు పాకిస్తానీయుల పంపివేత

శ్రీనగర్, జూలై 16 (పి.టి.ఐ)

కాశ్మీర్ ముఖ్యమంత్రిని హత్యచేయడానికి కుట్ర పన్నారనే నేరంపై గులామ్‌నబీ అలీమహమ్మద్ అనే ఇద్దరు పాకిస్తాని జాతీయులను అదనపు జిల్లా మేజిస్ట్రేట్ మిర్జా సైఫుద్దీన్ నేడు సెషన్స్ విచారణకు పంపారు.

కేంద్ర మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనకు నోటీసు

త్రివేండ్రం జూలై 15 యుఎన్ఐ

లోక్‌సభ వచ్చే సమావేశంలో కేంద్ర మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించ దలచినట్లు శ్రీయుతులు ఎ. కె. గోపాలన్, త్రిదిబ్ కుమార్ చౌదరి, ఎన్. శ్రీకంఠన్ నాయర్ స్పీకర్‌కు నోటీసు పంపారు.

డిటెన్షన్ చట్టం సవరణకు ప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ, జూలై 15 (యుఎన్ఐ)

డిటెన్యూలను సలహా మండలి ఆమోదంతో నిమిత్తం లేకుండా ఎక్కువ కాలం నిర్బంధంలో ఉంచడానికి వీలుగా ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని సవరించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

రష్యాపై అమెరికా ప్రచారం ఖండన

మాస్కో, జూలై 16 (ఎ.ఎఫ్.పి)

హనోయ్ హైఫాంగ్ పరిసరాలపై బాంబులు వేయటాన్ని గూర్చి అమెరికా రష్యా ప్రభుత్వానికి ముందుగా తెలియచేసినదనే వార్తలను ఖండించటానికి సోవియట్ ప్రభుత్వం తనకు అధికారమిచ్చినదని "టాస్" వార్తా సంస్థ నిన్న ప్రచురించినది.

కొంతమంది అమెరికా అధికారులు యీ వార్తలను ప్రచారం చేశారని "టాస్" వివరించినది.

పెకింగ్‌లో ప్రచారానికై యీ అబద్ధాలను వాషింగ్టన్‌లో కల్పించారని అమెరికా ప్రచారాన్ని ఆధారం చేసుకొని అనవసరపు విమర్శలు చేసే చైనా విదేశాంగ మంత్రి చెన్ యీ ఒక విధంగా అమెరికాకు తోడ్పడుతున్నారని అవార్తా సంస్థ ప్రచారం చేసారు.

నేడే చూడండి! నేడే చూడండి!!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సువర్ణ పతక విజేత

భారత ప్రభుత్వ రజిత పతక విజేత

అన్నపూర్ణా వారి

* డాక్టర్ చక్రవర్తి *

నాగేశ్వరరావు, జగ్గయ్య, సావిత్రి, గుమ్మడి, జానకి

నిర్మాత: డి. మధుసూదనరావు బి.ఎ. దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

అలంకార్ - సికిందరాబాద్

రోజు 3 ఆటలు: 3-00, 6-30, 9-30

—నవయుగ—

మీరు పెట్టగల ధరలకు అత్యుత్తమమైన వస్త్రాలు— అవే ట్విన్ టస్కర్: గట్టివి, ఎక్కువకాలం మన్నిక. కొత్తదనం పోకుండా అలాగే వుండగలవు. ఎన్ని ఉతుకులు పడినా మృదుత్వం సడలదు.

మధురై మిల్స్ కంపెనీ లిమిటెడ్ మధురై.

మేనేజింగ్ ఏజెంట్లు ఎ. & యఫ్. హార్వే లిమిటెడ్

మధురకు చేరిన హార్వేస

హార్వే

ట్విన్ టస్కర్

పాప్లిన్ — డ్రిల్ — కేంబ్రిక్

ఆకాశవాణి

సోమవారం 18-7-1966

9-00 వాతావరణ సూచన, ప్రసారం సమాప్తి.

జోళ్ల ధరలు

Bata

రూపాయి విలువ తగ్గింపు మూలంగా

Bata బాటా

మరియు

BSC బియస్‌సి

జోళ్ల ధరలు ఏవీ పెరగలేదని మా ఖాతాదార్లు గమనించ ప్రార్థన

జోళ్ల అమ్మకపు ధర ముద్ర ప్రతి జోడుపైనీ వుంది

బాటా షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

WESTEND

శ్రీ చంద్ అండ్ బ్రదర్స్.

71, కానింగ్ వీధి, కలకత్తా-1

235, జాంజికర్‌వీధి, బొంబాయి-2

ఆంధ్రా మెట్రిక్ '67

బోధనా భాష: తెలుగు-ఇంగ్లీషు-ఉర్దూ

సబ్జక్టులు: 6-అప్షనల్సు 3, కంపల్సరీ 3.

కంపల్సరీ: 1) ఇంగ్లీషు 2) తెలుగు, హిందీ లేక ఉర్దూ 3) ఎలిమెంటరీ మేథమేటిక్స్

అప్షనల్సు: గ్రూపు "ఎ", లేక "బి"లలో ఏదైనా రెండు

గ్రూపు "ఎ": 1) లెక్కలు(అడ్వాన్స్ ఆల్జీబ్రా జామెట్రీ) 2) కెమిస్ట్రీ 3) ఫిజిక్సు

గ్రూపు "బి": 1) లెక్కలు (అడ్వాన్స్ ఆల్జీబ్రా, జామెట్రీ) 2) ఇండియన్ హిస్టరీ, 3) సివిక్సు

అర్హత: 16 ఏండ్లపైన వయస్సువున్న మగపిల్లలు. ఆడపిల్లలకు మాత్రమే అర్హతవున్నది విద్యార్హతలతో నిమిత్తంలేదు

సమయాలు: సా, 6 నుంచి రాత్రి 9 గంటల వరకు

తరగతులు చురుకుగా సాగుతున్నాయి. వెంటనే చేరండి.

పోస్టల్ ట్యూషను, ఎఫిలియేషను లభిస్తాయి.

వివరాలకు స్వయంగా విచ్చేయండి లేదా ఒకరూపాయి ఎమ్ ఓ ద్వారా పంపండి

ఎమ్. ఏ. బాసిత్

బి కామ్, ఎల్.ఎల్.బి, ఎఫ్.సి.బి.ఐ (లండన్)

ప్రిన్సిపాల్

ఎ. బి. ట్యుటోరియల్ కాలేజ్

ట్రూప్ బజార్, హైదరాబాద్-1

(B.A.P.)

అన్వరుల్-ఉలూమ్ సాయంకళాశాల

కొత్త మల్లేపల్లి, హైదరాబాద్

ఆంధ్రభూమి వివిధవ్యాసావళి

ఆదివారం 1-8-1965

కథాగాన ప్రకాశిక

(క్రిందటివారం తరువాయి)

(11)

తాళ ప్రయుక్తి

సూర్యోదయాస్తమయములచే గుర్తింపబడు రాత్రిందివములలో భాగములుగా ప్రహరముహూర్తఘటికాది మేషలవాదికములు తెలియబడుచున్నవి. కనురెప్పపాటు కాల సంజ్ఞమండి సంవత్సర యుగకల్పాంతము కాలము విచ్ఛిన్నము గానున్నది. కాలమునకు సూర్యచంద్రాదుల సంచారము ననుసరించి చేయబడిన కాలమానములో సంవత్సరము 365 దినముల 15 గడియల 31 పలముల 34 విపలములు కాలమానము కలదిగా సూర్య సిద్ధాంతముననుసరించి చెప్పబడినది. ఇట్లే స్వల్పభేదముతో చాంద్రమాన ముఖ్య సిద్ధాంతములును చెప్పినవి. ఈవిధముగా నియమిత సమయములకాగా [illegible] సూత్న సంవత్సరము ఆరంభమగును. ఇట్లే ముప్పది దినముల మాసముతో మాసము, అయనసమయమానముతో పక్ష, దిన, ముహూర్తఘటికాది మేషకాష్టా కళాసంజ్ఞలు పర్వడినవి, ఇట్టి సంజ్ఞా కాలము యొక్క సగుణరూపము ఈ సంజ్ఞలేనిచో కాలమే అనంతము నిర్గుణమై పరమ బ్రహ్మగా శాస్త్రముచే చెప్పబడెను. ఉపాసక దృష్టిలో అట్టి అనాద్యనంత కాలస్వరూపతో నుండునదే కాళీదేవియనియు, పర్వరూపములును కరులును కాలమునందు గర్భితములై యుండును కనుక కాళియే మహాశక్తియనియు, పుంభావోపాసక దృష్టిలో అట్టి కాలస్వరూప పరమేశ్వర తత్త్వమే మహాకాళేశ్వరుడనియు శాస్త్రములచే అనేక విధములుగా నిర్వచింపబడెను.

గాన శాస్త్రమునందును అన్ని శాస్త్రములవలెనే పరమేశ్వర ప్రాప్తి. ఫలముగా నిర్వచింపబడుటయేగాక కాలమానములనుచూపు తాళ క్రియలకు ప్రాధాన్యము చెప్పబడినది. కనుకనే.

"తకారః శివః లకారః శివా" తతః సంబంధాద్గేణి తాళః" 'త' కారము శివుడును 'ల' కారము శివ దేవియును

ఈ రెండింటియొక్క సంబంధము చెప్పు అర్థమునందు 'అణ్' ప్రత్యయము వచ్చి 'తాళః' అనుశబ్దము నిష్పన్నమయ్యెనని శాండిల్య మహాముని వచించెను.

"ఆదిబ్రహ్మావా స్తతలం 'తల' మిత్యుచ్యతే తస్మాత్ తేన నిర్వృత్త మిత్యణ్ణేడి తాళః"

మొట్టమొదట బ్రహ్మయొక్క హస్తతలము 'తలము' అనబడును, కనుక ఆ హస్తతలమునుండి వెలువడినదియను అర్థమున 'అణ్' ప్రత్యయమువచ్చి 'తాళః' అనుశబ్దము పుట్టెనని దత్తిలుడు పల్కెను.

'త' కారః సంగీతే పరిశ్రమః తస్య అళః పర్యాప్తిర్యస్మాదసౌ తాళః'

'త' కారము సంగీతమునందు సల్పబడు సాధనక్రియ. దానియొక్క అళః అనగా విడువని పొందిక యుండునది కనుక త—అళః—తాళము అనబడునని కోహళుడు వాక్రుచ్చెను.

'తాళ శ్రేన తాన ఉచ్చ శేతం అలతి భూషయతీతి తాళః'

తా అనగా తానముమ దెల్పునట్టి శబ్దము అట్టి తానము (స్వరప్రయోగ విశేషము)నకు అలంకారమునుకూర్చునది కనక తాళము అనబడెనని మతంగముని బోధించెను.

'త'కారః శివః ల కారః శక్తిః తతః సంభూత ఇత్యణ్ణేడి వా తాళః', తలశబ్దస్య అధః స్వరూప వాచిత్వాచ్చిప స్యాధోవయవ భూతాం బ్రహ్మద్భవ ఇతి వా తాళః। సుబ్రహ్మణ్యాయాం కిల గౌరావస్కందిన్ ఇతి పదస్య తవల్కార బ్రాహ్మణేన గౌరావస్కందిన్నితి వ్యాకృత్య గౌతమదార పదయోరాద్యంత వర్ణగ్రహణేన గౌరావస్కందిన్ ఇతి యథానిరుక్తి, తథైవ శివ దేవాదివర్ణగ్రహణాత్ తవనః శబ్దేన అంతవర్ణగ్రహణాత్ విమలశ్చంద్రః తయోః సంబంధీతివా తళశ్శేన తాండవం లళ లేనలయః తయోస్సంబంధీతివా తాళః.

'త' అనగా శివుడు 'ల' అనగా శక్తి శివశక్తుల వలన సంభవించినదను అర్థమున దీర్ఘ అకారముకలిగి 'తాళము' అయ్యెను. సృష్టియు, తలముఅన అతల వితల సుతల ఇత్యాది శబ్దములకు క్రింది భాగమును చెప్పునది కనుక శివుని యొక్క క్రింది అవయవముయిన కాలియందు పుట్టినది కనుక తాళము అయ్యెను. ఇంకను, సుబ్రహ్మణ్య శ్రుతినందు గౌరావస్కందిన్ అనుపదమునకు తవల్కార బ్రాహ్మణము చెప్పినట్లు గౌరావస్కందిన్ అని చెప్పినపుడు ఇంద్రుడని అర్థము చెప్పవలెను. గౌతమదారా శబ్దములలో మొదటియు చివరదియు అక్షరములుకలిపి గౌరా అగును అనగా గౌతమదార అనియు అవస్కందిన్ అనగా దానిని ఆక్రమించినవాడనియు అర్థము. అట్లే 'త' అనగా తవమ్ముచే వ్యాప్తింపబడిన మొదటిమూర్తి అకారవాచ్య మూర్త్యుడును, 'ళ' అనగా చివర వర్ణము గ్రహించుటచే చంద్రుడనియు తాళశబ్దమునకు అర్థము మఱియు 'త' అనగా తాండవము అనియు 'ల' అనగా లయము అనియు తాండవలయకు సంబంధించినది కనుక తాళము అనబడెనని అంటవేయుడు ఇట్లే పెక్కు విధముల విశదీకరించెను.

"తాళః కాలక్రియామానం"

తాళమనగా కాలమును గుర్తించు నాస్తాళంచన ప్రచారాది క్రియలను కొలుచునది యగునని అమరకోశకారుడు చెప్పెను. మఱియు అనేకమంది విద్వాంసులు ఈ భావమునే ఆధారముగ గైకొని అనేక రీతులగా తాళశబ్దమునకు అర్థమును నిర్వచించిరి.

వేదకాలమునతపస్యలు మంత్రోచ్చారణము యొక్క అనేక అవ్యక్తములు హస్తాంగుళీ సంకోచ వికోచములతో తెలిసికొని నియమిత సంఖ్యాపూర్తిగా జపించుట కలదు. మంత్రమును ఉద్దిష్ట సంఖ్యాకముగ ఉచ్చరించుటను మహాద్భుతగానముగా భావించిరి. కనుకనే మంత్రాధిష్ఠాన దేవతను 'గాయంతం త్రాతి'

"కథాగాన కళాప్రపూర్ణ"
"పండిత హరిదాస హంస"

సాతూరి మధుసూదనరావు

గానము చేయువారిని రక్షించునదియను అర్థమున 'గాయత్రి' యని స్తుతించిరి.

'గై = శబ్దే' యను వ్యుత్పత్తిచే గానమనగా శబ్దముచేయుట. అది దేవతాస్తుతి విషయమున రూఢమైనది. క్రమముగా స్వరనియమ విశేషముచే ఛందోబద్ధమగు గీతికలను తాళలయానుసార నృత్యవాద్యములతో ప్రయోగించుటచే సంగీతము అనబడెను. గేయములను స్వరకల్పనల రీతులతో లయానుబద్ధముగ నుచ్చరించుట గానమనియు, గీతమనియు అనబడును. 'సం' అను ఉపసర్గముతోకూడి సంగీతము అను నామమునే స్వరవాద్య నృత్త సమైకభాగారూపము విశిష్టమైనది. గానము నుకూడ్చునగాని శిల్పగాని చేయవచ్చును సంగీతము శిల్పనపుడే సాధ్యము.

గానవృత్య వాద్యములు సమముగా ముగియుట సమముగా ఆరంభమగుటయను విధానమునకు మూలమైన కాలమానినియతిని లయయందురు. ఇట్టి లయను చూపించు సాధనముగా కంచు లోహములతో చేయబడిన రెండు ప్రమితములను వాడుచుండుట సంప్రదాయముగ నుండెను.

అయిను ఆలిపిడిచేయు సాధనము తాళమనియు కాలమానము లయ యనియు ఇప్పటికి తెలిసికొంటిమి

కాచతాళ ప్రమితము నొకదానిని పైనను ఒకదానిని క్రిందమంచి మ్రోయించుటకు వీలుగా తాళమాత్రములను కుడిచేతను ఎడమచేతను పట్టుకొనుట ఆచారము. ఒక తడవ కొట్టి పైదానిని పైకెత్తుచో ధ్వనితరంగము ఉద్భవించును. మఱల ఘాతవేయులోపల ఆధ్వనితరంగములన్నియు విరమించు కాలము విలంబ కాలమగును. ద్విమాత్ర కాలమాగి మరల ఘాతవేయుచో అది మధ్యమ కాలమగును ఒకే మాత్రకాలమాగి ఘాతవేయుచో అది ద్రుతకాలము అనబడును. తాళములను మొదట ఎంతవరకెత్తి ఘాతవేయునో రెండవ పర్యాయమును? అట్లేఅనేకపర్యాయములును ఎత్తి తాళ ఘాతవేయుచో అది కాలఘామ్యముచే ఏకతాళ మనబడును.

ఏకతాళమున తాళఘాతకునుఘాతకును మధ్యనుండు మాత్రకాలమునుబట్టి జాతులు అను పేరున అయిదు విధములుగా లయ తెలియబడుచున్నది। పాత ఒక మాత్రకాలము. ఇదిగాక రెండు మాత్రలకాలమాగిమరల ఘాతవేయుచో మొదము మూడు మాత్రలకాలమై అదిత్రిశ్ర జాతి ఏకతాళము అనబడును. తాళఘాత పిదప మూడు మాత్రకాలమాగి మఱల ఘాతవేయుచున్నచో అది చతురశ్ర జాతి లఘువు అనబడును. అట్లే పాతతో అయిదు మాత్రల మఱల ఘాతవేయులోపల ఇమిడియున్నచో దానిని ఖండజాతి లఘువందురు. ఇట్లనుటకు కారణమేమన సమముగానుండు నాలుగు మాత్రల కాలముతో మఱియొక మాత్రకాలము అధికముగ ఖండమై అతికినట్లుండుటచే ఖండజాతియయ్యెను. ఇక తాళఘాతల ఏడు మాత్రల కాలము గర్భితముగానున్నచో అది మిశ్రజాతి లఘువు అనబడును. త్రిశ్రజాతి మూడు మాత్రలును చతురశ్రజాతి నాలుగు మాత్రలును మిశ్రితమై వెలసినది కనుక మిశ్రజాతియనుట అన్వర్థము. ఇట్లే నాలుగు మాత్రలు కలిగిన చతురశ్రజాతియు అయిదు మాత్రలు కలిగిన ఖండజాతియుకలిసి మొత్తము తొమ్మిది మాత్రలు గర్భితమైనకాలము సంకీర్ణజాతి లఘువు అనబడును। ఇందు మూడు త్రిశ్రజాతుల కాలము కూడ గర్భితము కనుక సంకీర్ణజాతియనుట సార్థకము।

ఇట్లు అయిదు జాతుల లయలు ఏకతాళమునందే యుద్భవించుటచేతను ఏకమాత్రకాలముగానిద్విమాత్రకాలముగాని కలిగిన ఏకతాళయే ఇతరములగు ధ్రువ, మఠ్య, రూపక ఝంపా, త్రిపుటాట తాళంబులందు ఇమిడియుండుటచేతను ఏకతాళము నాలుగుమాత్రల కాలమునకు [illegible] అందు ఒకటిగాని, రెండు మాత్రలుగాని గర్భితములై అవిచ్ఛిన్నముగ నుండుటవల్ల 'ఏకతాళమునకే ఆదితాళమనియు మఱియొక పేరు। ఇట్టి జాతి విశేషములతోగూడిన తాళములను సప్తవిధములుగా శాస్త్రజ్ఞులు నిర్ణయించిరి.

1 ధ్రువతాళము :—

1 లఘువు 1 ద్రుతము 11 రెండు లఘువు వేయుట ఈ తాళమునకు సంజ్ఞలు లఘువనగా 3, 4 5 7 9 మాత్రలలో ఏదో ఒక సంఖ్యను నియమముతో సమముగా దెల్పుకాలము. ఉదాహరణమునకు ఘాతవేసికాల సామ్యముగా మూడుమాత్రలు కనిష్ఠ, అనామిక మధ్యమ మాంగుళులతో అంగుష్ఠముతో యోగింపచేసిగాని. అట్లే కాచతాళము పైన తద్యోగముతోగాని లెక్కించుచో అది చతురశ్రజాతి లఘువగును. ధ్రువతాళమున లఘువునకు పిమ్మట ద్రుతమున్నది. ద్రుతము రెండు మాత్రల కాలముకంది ఘాతవేసి హస్తమును విప్పి ఆతాళమున విడుచుట (విక్షేపము) మఱల నాలుగు మాత్రల కాలము గుర్తించువిధమున పైనచెప్పినట్లు రెండు తడవలు లఘువు ఉపయోగించుటవలన ధ్రువతాళము ఒక అవ్యక్తమైనట్లు తెలియవలెను. ఇట్లు గేయమునందు ఎన్నియో తాళావృత్తము లుండును జాతి భేదముచే ఈ తాళము 5 విధములు. భరత, దత్తిల ఆంజనేయులు ఈ తాళమును గుర్తించిరి.

ఏతాళమునందు లఘువు ఎన్ని మాత్రలు కలదిగానుండునో ఆతాళము ఆ జాతికి సంబంధించిన తాళమగును ఏతాళమునగాని మొదటి లఘువు "ఏ జాతిలో నుండునో తక్కినవియు అట్లే"

మఠ్యతాళము;—(101) ఒకలఘువు ఒక ద్రుతము మఱల నొక లఘువు అంగ సంజ్ఞలుగా కలిగి యున్నది। జాతిభేదముచే ఇది 5విధములు మతంగ అర్జున కోహళులు ఆచార్యులు. రూపక తాళము:—(01)ఒకద్రుతము ఒకలఘువు అంగములుగా కలిగినది, మొదటరెండు మాత్రల కాలమును దెల్పు అంగసంజ్ఞతో ఆరంభమయి లఘువుతో అంతమగును। జాతిభేదముచే ఇదియు 5 విధములుగ నుండును।

లఘువుగాని ద్రుతముగాని మరేదిగాని ఘాతతో ఆరంభింపబడును, ఆంజనేయ, అగస్త్య. యాజ్ఞవల్క్యులు ఆచార్యులు.

ఝంపాతాళము:—(1౦0) ఒకలఘువు ఒక అనుద్రుతము (ఒక మాత్రకాలము) మఱియును ఒక ద్రుతము అంగసంజ్ఞలుగా వెలయుతాళము, తాళఘాతతో ఆరంభించి లఘుమాత్రకాలమునుచూపి మఱల ఘాత వేసి వెంటనే ఘాతతో ఆరంభించి ద్రుతకాలము చూపుటయని తాత్పర్యము, ఇదియు జాతిభేదముచే 5 విధముగా నుండును నందికేశ్వర భరతశానకులు దీనిని ప్రయోగించిన ఆచార్యులయిరి।

కాలసామ్యముగ జాతి తాళంగా ప్రయోగము అభ్యాస పాటవముచే సులభమగును. అప్పుడు ఆతాళలయ స్థిరమైనదగును

త్రిపుట తాళము:—(100) ఒక లఘువు రెండు ద్రుతములు అంగసంజ్ఞలచే గుర్తింపబడినది, ఇది చతురశ్రజాతి త్రిపుటయగునేని ఆది తాళము యొక్క లయతో సమాన భావముతోనుండును, ఇదియు జాతిభేదముచే 5 విధములుగ నుండును. రావణ, చతుర్ముఖ, శంఖపాణులు ఈ తాళమునకు ఆచార్యులు

తాళమును అనేకమంది వేయునప్పుడు ఆగకుండ వేయుటకే సరియైనదని నిర్ణయించుటకు సంగీతానుభవము కలిగినవాడే అధికారము కలవాడు.

అట తాళము:—(1100) రెండులఘువులును రెండు ద్రుతములు గల తాళము ఇదియు జాతిభేదముచే 5 విధములుగా నుండును. బలి, దేవేంద్రకుమారస్వాములు ఈ తాళమునకు ఆచార్యులు.

ఇట్లు సప్త (7) తాళములు పంచ (5) జాతిభేదములచే 35విధములయ్యెను.

ఉదాహరణము :— చతురశ్ర జాతి త్రిపుట తాళమునకు ఒక లఘువు రెండు ద్రుతములుండి ఆ లఘువు నాలుగు మాత్రలు కలిగియుండును కనుకను రెండు ద్రుతములు నాలుగు మాత్రలు కలిగినది కనుకను మొత్తము 8మాత్రల కాలమానముగల తాళమగును.

త్రిశ్రజాతి త్రిపుటకు 3మాత్రలుకల లఘువు 4 మాత్రల ద్రుతములు కలిసి 7మాత్రల కాలమానముగల తాళము అగును ఇట్లే సంకీర్ణ జాతిధ్రువ (1011) అంగసంజ్ఞలుకలదికనుక ల9 + దు2 + ల9 + ల9 = 29 మాత్రలుగల తాళమగును.

త్రి	త్రిపుట	7	మాత్రలు
చ	,,	8	,,
ఖం	,,	9	,,
మి	,,	11	,,
సం	,,	13	,,
త్రి	అట	10	,,
చ	,,	12	,,
ఖం	,,	14	,,
మి	,,	18	,,
సం	,,	22	,,
త్రి	ఝంపా	6	,,
చ	,,	7	,,
ఖం	,,	8	,,
మి	,,	10	,,
సం	,,	12	,,
త్రి	రూపక	5	,,
చ	,,	6	,,
ఖం	,,	7	,,
మి	,,	9	,,
సం	,,	11	,,
త్రి	మఠ్య	8	మాత్రలు
చ	,,	10	,,
ఖం	,,	12	,,
మి	,,	16	,,
సం	,,	20	,,
త్రి	ధ్రువ	11	,,
చ	,,	14	,,
ఖం	,,	17	,,
మి	,,	23	,,
సం	,,	29	,,
త్రి	ఏక	3	
చ	,,	4	
ఖం	,,	5	
మి	,,	7	
సం	,,	9	

ఇట్లు 35 భేదములు కలిగిన తాళములు కర్ణాటక సంగీత శాస్త్ర

(మిగతా 5వ పేజీలో)

కలలో దొంగలు

నిలిచి పోవాలనుకున్న సుందరదృశ్యాలన్నిటినీ దాటేస్తూ పరిగిడుతోంది బస్సు రోడ్డు అంతా పోతూ లేని కాలమనుకుంటే—కాలినడక జీవుని అనుభవాలూ,—కార్లలోని సుఖపుల అనుభూతులూ,—టిక్కెట్టుతో ప్రయాణించే బస్సు ప్రయాణీకుని ముందు దర్శనమాత్రంగా నిలిచి దాటిపోయే ప్రదేశాలు కల్గించే ఆలోచనలూ— ఏవి జీవిత సత్యాల్ని చాటుతాయో ఏవి సృష్టి రహస్యాన్ని విపులీకరిస్తాయో సుజాత నిర్ణయించుకో లేక పోయింది.... 'జాహ్నవి' అయితే....! చిన్నగా నవ్వుకుంది సుజాత తన ఈ యావానికి గమ్యం జాహ్నవి....

జాహ్నవి భావసాగరంలో కళాత్మకంగా. విహారమాత్రంగా సంచరించే ఒక అందమైన నావ ప్రభాకర్ అయితే తాను నావలాగియై స్వప్నాల దీవికి దారి తీయాలట!

ఏమిటో, జాహ్నవే లేకుంటే....

తన మనస్సులో ఈ పచ్చని విశాలమైన మైదానాల్లాంటి అనుభూతులూ, దూరాన కన్పించే ఆ ఎత్తైన కొండల్లాంటి ఆదర్శాలూ. వాటిమీద నుండి జారే సెలయేళ్ళలాంటి ఆశలూ లోతుగా, నిండుగాఉన్న ఆ నదిలాంటి అంతరంగమూ అంతెందుకూ తనకో అస్తిత్వమూ విలువా ఉండేవి కావు....

పరుగిడుతున్న బస్సులో కన్పిస్తున్న కమనీయ ప్రదేశాలన్నీ నిలిచి పోవాలనే కోరికా ఉండేది కాదు....

తనూ జాహ్నవిలాగా పెద్ద రచయిత్రినయి పోతే.... నవ్వుకుందిసుజాత. రెండేళ్ళ క్రిందటి జాహ్నవి ఎలాగుంటుందో? భర్త పెద్ద ఇంజనీరు, ఆవిడకు కావలసినంత విశ్రాంతి, కథలూ నవలూ వ్రాయకేం చేస్తుంది.... పెద్ద భవనమూ చక్కని తోటా, కాంతిపేక పెద జల్లుతున్నాయా అనిపించే కాంతివంతమైన లైట్లూ....ఎంత అందమైన జీవితం! జీవితాన్ని గూర్చి ఆలోచించటంలో ఎంత హాయి, ఎంత తృప్తి! బస్సు ఆగింది.

* * *

మైంచూసుకుంది ఇంకాపాయంత్రం సంపూర్తిగా సాంధ్యారుణ కాంతిని వెదరించుకోలేదు ఇంకొద్ది క్షణాల్లో [illegible] వచ్చే జంటల కోసం కిరణాలు రోడ్లను ప్రకాశింప చేస్తున్నాయ్! చెట్ల ఆకులకు బంగారంపూత పూస్తున్నాయ్!

జాహ్నవి ఏంచేస్తూ ఉంటుంది?— చూడబోతూ ఇదేమిటి అనుకొంది మళ్ళీ.

గడ్డా దిగుతున్న సుజాతను టాయ్‌లెట్ అవుతున్న జాహ్నవి కిటికీలో నుండే చూసి 'సుజీ!' అంటూ పరిగెత్తింది, పరిసరాల్ని గమనించకుండా. సుజాత వీపుచుట్టూ చేతులువేసి చనువుగా, గారాబంగా కళకిరాన్నంతా నవ్వుతున్న కళ్ళతో చూసి పకపకా నవ్వింది

"సుజా! అబ్బ ఎంత అందంగా తయారయ్యావే. రెండేళ్ళకే ఈ అందమైన భుజాలూ. గుండ్రంగా శంఖంలాంటి మెడా ఆపిల్ పళ్ళలాంటి బుగ్గలూ. నీలోత్పల నయనాలూ ఇంకా —అట్! ఈ ఎత్తైన....అంటూ సుజాతను గట్టిగా కౌగలించుకొంది జాహ్నవి

"అబ్బ! సిగ్గులేదే ఆదీబజార్లో అపుడే కవయిత్రి తెలివంతా నా మీదే వెళ్ళబోస్తున్నవ్! పద" అంటూసామానుతో లోపలికి దారితీసింది. 'నీ రెండు పెట్టెల్నా—వెంకయ్యా' అని కేకవేయగానే పని మనిషి వెంకడు సామాను అందుకొని లోపలికెళ్ళాడు.

'సుజా! స్నానం అదీ ముగించురా! ఈ లోగా టిఫిన్ వగైరా చూస్తాను— అంటూ సుజాతను పంపించి తాను ఏర్పాట్లు చేయడానికి వెళ్ళింది జాహ్నవి.

స్నానంచేసి విశ్రాంతిగాటిఫిన్ తింటూ కూర్చున్నారు. జాహ్నవి కొత్తగా పబ్లిష్ అయిన తన నవలగురించి. మధ్య మధ్య శ్రీ వారి క్యాంపుల గురించీ గబగబా చెపుతోంది సంతోషంగా—

సుజాతా ఏదో ఆలోచిస్తూ గదినంతా పరికిస్తోంది... సారీ! అది డైనింగ్ హాల్. తళతళలాడుతున్న రెండు పళ్లాలూ ఖరీదైన సోఫాకంటే మఖా[illegible]న్నిచ్చే కుర్చీలూ, ముందు మెరిసిపోయే స్టీల్ ప్లేటు ఇడ్లీ వగైరా టిఫినుటుందనుకుంటే బ్రెడ్డూ, బటర్, ఇంకో గిన్నెలో తేనె కోసుకు తినేందుకు నైఫు, ఫోర్కూ.... చూడటానికీ, ఆలోచించటానికీ కావలసినంత సామగ్రి

'సుజా! పెళ్ళెపుడు చేసుకుంటావ్' నవ్వుతూ జాహ్నవి అడిగే సరికి సుజాత ఒక్కసారిగా ఉలిక్కిపడి తేరుకొంది

'ఓహో! పెళ్ళా? జా! కొంచెం ఓ మొగుణ్ణి చూపెట్టూ కట్టుకుంటాను' అంది నవ్వుతూనే, సుజాతకు జాహ్నవిని తేలిగ్గా 'జా!' అని పిలవటమే ఇష్టం.

"చూపెట్టటమేమిటే రేపే స్వయంవరం చాటింపిస్తా. ఇక చూసుకో. దేశదేశాల యువరాజుల మధ్యనుంచి.... ఖా జూకుగా, హంసలా, జలతారు కుచ్చెళ్ళు పొరాడుతుండగా. కనుకొనల్లోంచి దొంగచూపులు చూస్తూ...." అని ఇంకా ఏమో అనబోతూన్న జాహ్నవిని మధ్యలోనే ఆపి 'జా! నిజంగా నీకు పట్టిన అలాంటి అదృష్టం నాకెప్పుడేనా పట్టుందా....' ఆశగా అంది సుజాత

"సుజా! నేను మాత్రం స్వయంవరంలోని రాజకుమారుడిని చేసుకున్నానా అయినా ప్రేమించిం తర్వాతే అనుకో పెళ్ళి చేసుకున్నాను.... నీవేమో ఆగ్రాలో అమర ప్రేమికుల దివ్య చిహ్నం తాజ్ మహల్‌ను చూస్తూ తిన్నయ రాలిపై ...."

"జా! నన్ను చంపకే.... పెళ్ళయిన తరువాత అవకాశం దొరకదనీ, అది గాక అంతమంది ఫ్రెండ్సు మధ్య ఎక్స్‌కర్షన్ మళ్ళీ మళ్ళీ రాదనీ...."

'పోనే! నీవు మరీ సీరియస్ మనిషివి....సరే! ఈరోజు సినిమానున్నావని పిక్చర్ ప్రోగ్రాం వేశాం... శ్రీవారు ప్రభాకర్ గారింట్లో మన కోసం వెయిట్ చేస్తుంటారు' అంటూ లేచి లోపలికెళ్ళి ఈసారి బ్యాగ్ తెచ్చుకొంది ఇంతవరకూ ఆలోచన్లో సతమతమవుతూ సరిగా చూడని సుజాత జాహ్నవిని పరీక్షగా చూసింది.

చంద్రబింబంలా వెలిగిపోయే ముఖం మీద నీలాల కుంతలాల విలాస వాట్యం

ముదిగొండ సాలగ్రామ

కోసిన వజ్రంలా వెలిగే నొసటిమీద నయాపైసంత ఎర్రని బొట్టు వాలుగ్గా ఉన్న పొడుగాటి జడ, నిండుగా ఉన్న బుగ్గలు, మోచేతులవరకూ ఉన్న జరీ అంచుల జాకెట్టు, అంచులేని నైలాన్ చీరలో దేవతలాగా వెలిగిపోతోంది. ఆమెలో కన్పించే అ[illegible] కాంతత 'కా[illegible] యుగాలుగా [illegible]రిక్షిస్తున్నది దీని కారణమేమో' అని ప్రతి యువకుని చేతా అనిపింప చేస్తుంది

సుజాత అపుకోలేక పోయింది ఆనందోద్వేగాన్ని.

'జా.' ఈసారి నిన్ను...., అంటూ జాహ్నవిని గట్టిగా విడవకుండా కౌగలించు కుంది

'ఛీ' ఏమిటే మోటు సరసం.... అంటూనే పురుషస్పర్శలేని సుజాత చెక్కిళ్ళను తనూ గబగబా ముద్దు పెట్టుకొంది.

"అమ్మాయ్! ఇది బాగానే ఉంది.... ఇంక ఒకటే తక్కువ...." అంటూ చెంపల్ని తుడుచుకుంది సుజాత.

"బ్యూటిఫుల్!.... ఎలిగెంట్!" అనే మాటలలో పాటు పకపకానవ్వులు విప్పించాయి ఇద్దరూ వెనక్కు తిరిగారు.

"హలో ప్రభా! ఏ హాపీ అండ్ జాయ్‌ఫుల్ కంపెనీ.... కమాన్!" అంటూ జాహ్నవి పొడుగ్గా బలంగా ఉన్న ఓ యువకుడితో కరచాలనం చేసింది.... ప్రక్కనున్న యువకుడు తదేకంగా సుజాతనే చూస్తున్నాడు

"అట్! మరచిపోయాను ఈమె నిక్. సుజాత ఎం. ఎస్సీ సుజా' వీరు శ్రీవారు సుధాకర్ .... ఈ లాంగ్ ఫెలో నేటాక్టర్ ప్రభాకర్!"అంటూ పరిచయం ముగిస్తే సుజాత నమస్తే!' అని ముక్తసరిగా ముగించింది, ఆ అంకాన్ని

సుజాతనే చూస్తున్న మగాళ్ళిద్దర్నీ 'వెళ్దామా!' అంటూ కదిలించింది జాహ్నవి.

"నా కారు...." అంటూ ఆగిపోయాడు ప్రభాకర్.

"అలా అయితే జంటలుగా విడిపోదాం... ఏం సుజా! నీకభ్యంతరమా!" అంది జాహ్నవి.

'జాహ్నవీ! అలా అడుగుతే ఏం చెప్తుంది! నీ వర్ధం చేసుకోవాలి గానీ. నేనూ ఆమే కలిసి వస్తాం ప్రభాకర్ నీవూ వాగుడు కాయలు కలవండి.... మాకూ కొంచెం క్రొత్త వాళ్ళం కనుక మాట్లాడుకోవటానికి అవకాశముంటుంది!" అన్నాడు సుధాకర్.

సుజాత ఎపుడో ఉక్కిరిబిక్కిరి అయిపోయింది. తేరుకొనేలోగా ప్రభాకర్, జాహ్నవి వెళ్ళిపోయారు.

ఫ్రంట్ డోర్ తెరచి 'కమాన్!' అంటున్నాడు సుధాకర్ ఇక తప్పదన్నట్టు తెరగ్గా కూర్చుంది.

ఇద్దరూ విద్యావంతులే కనుకమాటలు కలిశాయి హృదయపూర్వకమైన సంభాషణలెప్పుడూ ఒకరొకరు అర్థం చేసుకునేందుకు తోడ్పడతాయి సుజాత పరి

కథానిక

మిత ప్రవర్తన, సహజమైన సౌందర్యం సుధాకర్ను బాగా ఆకర్షించాయి.

"సుజాతా వాగురించి కొంచెం చెప్పవా? జాహ్నవి మనిద్దరమిలా పోవటానికి అనుమతించటంలో ఉద్దేశం, నేను మీలాంటి స్త్రీలను గౌరవించటం నేర్చుకోవాలని. ఏదెలాఉన్నా నాలో స్త్రీ అంటే అంతులేని ప్రేమా. జాలీ కల్గించింది.... నాకిపుడు ఆడవాళ్ళంటే పూజ్యభావం. సుజాతా! త్వరగాపెళ్ళిచేసుకోండి పుష్పం పూజకు సకాలంలో అందాలి!" అన్నాడు కుడిచేత్తో స్టీరింగ్ పట్టుకొని ఎడంచేత్తో సిగరెట్ పొగ రింగులుగా విడుస్తూ.

సుధాకర్ మాటల్లో ఏదో కొన్ని తత్వమూ నిగూఢతా కన్పించాయి, సూటిగా, పరీక్షగాచూసింది అతన్ని.

జాహ్నవి తనపుస్తకాల్లో మగవాళ్లని అంతఅందంగా ఎలాచిత్రించగల్గిందో అర్థమయింది "సుధాకర్ నిజంగా ఎంతఅందగాడు.... జాహ్నవి అదృష్టవంతురాలు!, అనుకొంది ఎందుకో అమాటే పైకి అనాలనిపించి, అనేసింది.

సిగరెట్‌ను విడిచిన పెదవులపైన దరహాసరేఖ మెరిసింది..........

"స్త్రీ ప్రేమించిన ప్రతిమగవాడూ అదృష్టవంతుడే....అలాగే స్త్రీలూ అని మాత్రం నేననుకోను."

"ఏం? ఎందుకని?"

"జాహ్నవి నడిగితే చెప్పగల్గుతుందేమో!"

కారు ఆగింది. "....మరి.... జీవితంలో అనుభవాలు కరువైనవారు ఒక్కసుస్తి తానుభూతికోసం ఒక్క మధురస్మృతి కోసం సర్వస్వాన్నే వెచ్చించి అదేఅదృష్టమని తృప్తిపడేవాళ్ళు...."

"....మానసిక జీవులు.... భౌతికంగా విరక్తి కలిగినవారు.... ఇంక చాలు పదండి" అంటూ జాహ్నవి ప్రభాకర్ లతో హాల్లోకి దారితీశాడు.

చిత్రం చూస్తున్నంత సేపూ జాహ్నవి దాంపత్యాన్ని గూర్చి సుధాకర్ మాటల గురించీ ఆలోచిస్తోంది సుజాత....ఇంటర్వల్ లో జాహ్నవివేపు చూసింది

సుధాకర్ ఆమె భుజానికి తలానించి నిద్ర పోతున్నాడు జాహ్నవి కూడా ఇంచుమించు అదేస్థితిలో ఉంటోంది ఆ దృశ్యం సుజాత మనస్సును పూర్తిగా కలచివేసింది. ఆస్థితిలో ప్రభాకర్ ఉనికి కూడా గుర్తుకురాలేదు సుజాతకు.

రాత్రి పడుకునేముందు "జాహ్నవీ! మీవారిని ప్రేమిస్తానేమోనని భయంగా ఉంది!" అంది సుజాత అది సీరియస్‌గానూ కాదూ హాస్యంగానూ అంతకంటే కాదు తరువాత అలా ఎందుకన్నానా, ఎలా అనగలిగానా అని ఆశ్చర్యపోయింది

(మిగతా 6వ పేజీలో)

విప్లవ వీరుడు బటుకేశ్వర దత్

శ్రీ విజయకుమార్ సిన్హా భగత్ సింగ్ సహానిందితుడు. ఒక కుట్రకు నాయకుడుగా ఆరోపించబడి శ్రీ సిన్హా అండమాన్ కారాగార శిక్షకు గురియైనవారు. చిన్ననాటి నుండి దత్తాతో సహవాసం చేసిన శ్రీ సిన్హా స్వర్గీయ బటుకేశ్వర్ జీవిత విశేషాలను యీ వ్యాసంలో వివరిస్తున్నారు.

దీర్ఘకాల అనారోగ్యం కారణంగా బటుకేశ్వర్ దత్తా యీ వారం ఢిల్లీలో స్వర్గస్థులైనారు. హైదరాబాదులో నివాసమేర్పరచుకోవడానికి ఢిల్లీని వదులుతూ ఆముందు రోజే నేను దత్తాను హాస్పిటల్ లో కలువడంజరిగింది మేము మాపూర్వపు రోజులను గురించి స్వాతంత్ర్య సంగ్రామ కాలంనాటి పవిత్రమైన రోజులు గురించి మాట్లాడుకున్నాము, ఆతరువాత దత్తా అంతిమ సమయం ఇంత దగ్గరలో ఉందని నేను ఎంత మాత్రం ఊహించలేదు.

ఆయన మరణంవల్ల ప్రజల్లో పెల్లుబికిన దుఃఖం హృదయాన్ని కలచివేసింది అన్ని వర్గాల రాజకీయ నాయకులు అన్ని పక్షాలు, అందరికన్న మిన్నగా సామాన్య ప్రజలు ఆయనకు జోహారు అర్పించారు.

అంతిమ కోరిక

జన్మస్థలమైన కాన్పూరులోను మొన, మొన్నటిదాకా నివసించిన పాట్నాలోనుకాక, ఫిరోజ్‌పూర్ లో సట్లెజ్ నదీతీరాన, స్నేహితుడైన సర్దార్ భగత్ సింగ్ యొక్క శాశ్వత విశ్రాంతి స్థలానికి దగ్గరగా తన మృతదేహాన్ని సమాధిచేయవలెనని దత్తా అంతిమకోరిక లాహోరు కుట్రకేసులో నిందితులుగా ఉరిశిక్ష విధింపబడిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల మృతదేహాలకు యిదే స్థలంలో 1931 వ. సంవత్సరం మార్చి 24 వ. తేదీన కిరోసిన్ నూనెతో నిప్పంటించబడింది. ఆ వీరులకు ప్రజలు ఉచితమైన నివాళులను అర్పించుకొనే అవకాశం కలుగకుండా చేయడానికి సగంగూడా కాలీకాలని వారి మృత దేహాలను ఆ చీకటి రాత్రి పోలీసులు నీళ్ళలోనికి త్రోసివేశారు.

పోయిన బుధవారం దత్తా మృతకాయమును యిక్కడ సమాధిచేయబడినప్పుడు యిక్కడ ఉన్న ఆల్ ఇండియా రేడియో ప్రత్యేక విలేఖరి నాటికి నేటికి గలిగిన భేదాన్ని మార్పును స్పష్టంగా గమనించారు. ఈ సారి విచారగ్రస్తులైన ప్రజలు వేలసంఖ్యలో గుమిగూడుటను, ఫిరోజ్‌పూర్ దుకాణాలన్నీ మూసివేయబడుటను. జిందాబాద్ నినా

విజయకుమార్ సిన్హా

దాలు గాలిలో ప్రతిధ్వనించటాన్ని ఆల్ ఇండియారేడియో విలేఖరి గుర్తించారు. అదృశ్యాలు, వాతావరణము పరదేశ పరిపాలనకు విరుద్ధంగా కొనసాగిన స్వాతంత్ర్య పోరాటాన్ని జ్ఞాపకం చేసినవని ఆయన వ్యాఖ్యానించారు. ఆ విలేఖరి మాటల ప్రకారం దత్తా అంతిమయాత్ర దృశ్యం అపూర్వమైనది. దత్తాకంటె ఎన్నో సంవత్సరాలుముందు గతించిపోయిన ముగ్గురి మిత్రులతో పునర్మిలనం గావడానికి యిది మరొక అవకాశాన్ని గలిగించింది.

ఇదంతా విన్న తరువాత దత్తా విద్యార్థిగా ఉన్నప్పుడే విప్లవంలో ప్రవేశించడం, భగత్‌సింగ్‌తో కలిసి ఆయన అసెంబ్లీలో పిడుగులు కురిపించడం ఆయన నిరాహారదీక్షలు అండమాన్ జైలు యింకా ఎన్నో విషయాలు దత్తా జీవితంలోని మరెన్నో సంఘటనలు నా జ్ఞాపకానికి రాసాగినవి, నా మనస్సు జ్ఞాపకాలలో నిండిపోయింది.

బాల్య జీవితం

దత్తా చిన్నప్పుడే రాజకీయాలలో ప్రవేశించాడు. ఆ రోజుల్లోని రాజకీయాలు అధికారాన్ని డబ్బును కీర్తి ప్రతిష్ఠలను తెచ్చేవి కావు. అనాటి రాజకీయాల మార్గము కంటకావృతమై ఉండేది. విప్లవ దినాలలో అది మరింత ఘోరంగా ఉండేది. అప్పటివారు ఫలితం కొరకు ప్రాణాలుగూడా అర్పించవలసి వచ్చేది.

దత్తా, తరువాత కమ్యూనిస్టుపార్టీకి కార్యదర్శిగా పనిచేసిన అజయ్ కుమార్ ఘోష్ మరియు నేను కాన్పూరు నగరానికి, బెంగాలీ ప్రాంతానికి చెందిన వారము. ఆ రోజుల్లో ఉత్తర హిందూస్థాన్‌లోని విప్లవ సమరానికి కాన్పూరు ముఖ్య కేంద్రం మేమంతా యిందులోనే ప్రవేశించాము. ఇరువదవశతాబ్దపు ప్రారంభంలో గాంధీజీ "ప్రజా ఉద్యమం" మొదలైనది పద్ధతి ప్రకారం మొదటిరోజుల్లో మా సీనియర్స్ మమ్మల్ని మనదేశ ఆర్థిక, చారిత్రక సాంస్కృతిక గ్రంథాలు మరియు భిన్న దేశాల విప్లవ చరిత్రలు చదువ ప్రోత్సహించారు. మాకు శిక్షణ రూపంలో రివాల్వర్స్, పిస్టల్స్ ఉపయోగించే అవకాశాలేన్నో కల్పించబడ్డాయి. రామ్ ప్రసాద్ బిస్మిల్, రాజన్‌లాహరి, సచీన్ సన్యాల్ వంటి ప్రముఖ విప్లవ వీరులతోను, ఆ తరువాత ఉరిశిక్షకు దీర్ఘకాల కారాగార వాసానికి గురియైన మరికొందరితోను మాకు వ్యక్తిగత పరిచయం యేర్పడింది.

కాకోరి కుట్ర

దత్తా మధ్య తరగతి కుటుంబానికి చెందినవాడు ఆయన తండ్రి స్థానిక తపాలాశాఖ విభాగములో ప్రభుత్వోద్యోగిగా ఉండేవాడు. మా తల్లిదండ్రులకు పెద్దలకు మా పనులగురించి తెలియదు. అది 1925వ సంవత్సరం, బనారస్ హిందూ విశ్వవిద్యాలయములో విద్యార్థిగా ఉన్న మా అన్నయడి కాకోరి కుట్రకేసులో అరెస్టు చేయ్యబడ్డ పదేళ్ల జైలు శిక్షకు గురియైనాడు నిందితులలో నలుగురు ఉరితీయబడ్డారు. మరికొంత మంది దేశ అభిమానులై వారు. మా కుటుంబపు పెద్దలందరు యిప్పుడు మా పనులు పసిగట్టి మమ్మల్ని అడ్డగించ దలిచారు. కాని మా ఆలోచనలు మాత్రం పూర్తిగా విభిన్నమైన మార్గంలోనే పోగుమండేవి చాలమంది ప్రముఖ సభ్యులను అరెస్టు చేయడం వలన ఆ లోపాన్ని తీర్చడం, మా ఆర్గనైజేషన్‌ను శక్తివంతం చేయడం మా కర్తవ్యంగా గ్రహించాము. ఇంతలో భగత్‌సింగ్ లాహోరు నుండి కాన్పూరువచ్చి మాతో కలిసాడు. ఇక్కడే మొదటిసారిగా భగత్‌సింగ్ దత్తాను కలుసుకున్నాడు. స్వాతంత్ర్య సాధనకై దత్తా భగత్‌సింగ్‌ను అనుసరించాడు. వేర్వేరు జిల్లాలనుండి సభ్యులు మా సంస్థలో చేరారు.

సాండర్స్ హత్య

1921లో గాంధీజీ ఉద్యమ ఉపసంహరణ తరువాత ప్రజల్లో జీవమే లేనట్లు కనిపించింది. చాలా స్థలాల్లో మత కలహాలు చెలరేగినవి. ప్రజలను ఉత్తేజపరచడానికి బ్రిటిష్ ప్రభుత్వంతో జగడం పెట్టుకోవడం. అల్లర్లు లేవదీయడం మా పార్టీకి అవసరమని అలాటి చర్యలు తీసుకోవాలని ప్రజలలో విప్లవ భావాలను రేకెత్తించాలని వారి హృదయాలలో ధైర్యాన్ని, విశ్వాసాన్ని నింపాలని విప్లవ కారుల్లాగే మేమూ భావించాము. ఈ ఉద్దేశంతోనే లాలాలజపతి రాయ్‌ని లాఠీతోకొట్టి వారి మరణానికి కారకుడైన బ్రిటిష్ పోలీసు అధికారి సాండర్స్‌ను పట్టపగలు లాహోరు పోలీసు హెడ్‌క్వార్టర్సుఎదురుగా హత్య చేయడం జరిగింది. మర్నాడే నగరంలో మా పార్టీని ప్రకటించాం. ఒకానొక సామాన్య పోలీసు ఉద్యోగి జె.పి. సాండర్స్‌వంటి వాని చేతుల్లో లక్షలాది ప్రజలు గౌరవించే ఒక నాయకుని చావు సంభవించడం-నిజంగా యావద్భారతానికే తలవంపు ఈ పరాభవానికి తగిన ప్రతీకారం చేయడం ప్రతి భారత యువకుని కర్తవ్యం,

అసెంబ్లీలో బాంబు

రెండు కార్మిక వ్యతిరేక బిల్లులను ప్రవేశపెడుతున్నందుకు నిరసనగా సెంట్రల్ అసెంబ్లీలో బాంబుల్ని విసి

(మిగతా 6వ పేజీలో)

ఈవారం గ్రహబలం

1-8-1965 నుండి 7-8-1965 వరకు

రచన: ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ చిక్కడపల్లి మెయిన్ రోడ్, హైదరాబాద్ -20

మేషం

(అశ్విని, భరణి కృత్తిక 1)

ఈ వారం అత్యధిక భాగం మీకు అనుకూలంగా ఉండగలదని చెప్పవచ్చు. ఆర్థిక వ్యవహారాలలో ఎలాంటి ఇబ్బందులు లేక మనశ్శాంతిగా గడపగలరు. మీ వృత్తి, ఉద్యోగ వ్యాపారాలు పురోభివృద్ధి పొంది ప్రయోజనాన్ని పొందగలవని చెప్పే వీలున్నది. మీ కుటుంబంలోని వ్యక్తులతో అనుకూలత గలిగి గురువారం వరకు ఆనందంగా కాలం గడపగల వీలున్నది. మీ మిత్రులూ, బంధువులూ మీ కార్యకలాపాలలో ప్రోత్సాహాన్నిచ్చి, అవసర సమయాలలో సహాయం అందజేసి మీకు విజయాన్ని చేకూర్చి సంతోష పరచగలరు. అయితే వారాంత్యభాగం మీ కేమాత్రం అనుకూలంగా ఉండగల అవకాశం లేదు. సర్వ వ్యవహారాలలోనూ ఈ రోజుల్లో కడుజాగ్రత్తగా మెలగటం చాలా అవసరం. లేనిచో ఇబ్బందుల పాలు కావలసి రావచ్చు. మీ ఆరోగ్యం పరంగా ఈ వారం అంతాగూడా శ్రద్ధ చూపటంమేలు. వారాంత్య భాగంలో మీ కుటుంబంలోని వ్యక్తుల ఆరోగ్యం చెడకుండా కాపాడుకోటం అవసరం. స్పెక్యులేషను, కోర్టు వ్యవహారాలు తలపెట్టక పోవటం మంచిది.

వృషభం

... ఉంది మీ గృహ వాతావరణం సమస్యా పూరితమై మీరు సుఖంగా గడపగల అవకాశం లేదు మీ ముఖ్య బంధు మిత్రులు గూడా వేళకు సహాయం అందజేయ లేకపోవటం మూలాన మీ సమ్య కొంత బాధపడవచ్చు. మీ కార్యకలాపాల్లో ... పొందే శ్రమ వల్ల మీ ఆరోగ్యం దెబ్బతినవచ్చు కాన జాగ్రత్త తీసికోటం మంచిది. మీ పిల్లల ఆరోగ్యం పరంగాకూడా తగు శ్రద్ధ చూపటం మేలు.

సింహం

(మఖ పుబ్బ, ఉత్తర 1)

త్వరపడి సాధించగలిగిందేమీలేదు కాలమాన పరిస్థితులను అవగాహన చేసికొని ఆలోచించి ముందుకు సాగిపొండి మంగళ, బుధవారాలు మీకు అనుకూలంగా ఉండి కొంత ప్రయోజనాన్ని పొందజేయగలవు ఆర్థిక వ్యవహారాలలో వృథా ఖర్చులకు గురికాకుండా సాధ్యమైనంత పొదుపుతనం అవలంభించటం మంచిది, ఆర్థిక లోపంవల్లనే మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాల గూడా చిక్కులు పొంది,మీకు చికాకు కలిగించ అవకాశాలున్నాయి. స్పెక్యులేషను, కోర్టు వ్యవహారాలు తలపెట్టక పోవటంమేలు మీ గృహ సంబంధ విషయాలలో మీ కుటుంబ వ్యక్తులతో కొన్ని అభిప్రాయ భేదాలు కలిగినప్పటికిన్ని, ఎదో విధంగా ...

ధనుస్సు

మకరం

కుంభం

... మీ కత్యంత అనుకూల ప్రదము. గానీ ముఖ్య కార్యాలను మరో వారానికి వాయిదా వేసికొని నిత్యకృత్యాలలో నిమగ్నులై కాలం వెళ్ళబుచ్చటం మంచిది ఖర్చులను సాధ్యమైనంత వరకు తగ్గించుకొని జాగ్రత్తగా వాడుకోటం అవసరం లేనిచో మీ గృహావసరాలకు సహితం ఇబ్బంది పడవలసి రావచ్చు మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలుగూడా కొన్ని అడ్డంకులవల్ల అభివృద్ధి పొందజాలక వ్యధకలుగ జేయవచ్చు స్పెక్యులేషను కోర్టు వ్యవహారాలు ఏమాత్రం ప్రయోజనకారి కాజాలవు. గృహసంబంధంగా ఏదో సమస్యలు ఎదురై కుటుంబ వ్యక్తులతో పొత్తు కుదరక సుఖపడలేక పోవచ్చు. బంధుమిత్రుల నుండి సహాయాన్ని ఈ వారం అపేక్షించకపోవటం మంచిది మీ కుటుంబ వ్యక్తుల ఆరోగ్యం సంతృప్తికరంగా ఉండగలదు కాని మీ ఆరోగ్య విషయంలో వారం మొత్తం శ్రద్ధచూపటం అవసరం.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

బాగుగా ఆలోచించి ఏ పనినైనా ఆరంభించటం మంచిది. పరిస్థితులను పరిసరాలను అవగాహన చేసికొని ముందంజ వేయండి. వారారంభంలో రెండు రోజులు మాత్రమే మీ కనుకూలము.

... విషయాలపై అభిప్రాయభేదాలు కలుగటంవల్లగాని, అపోహాలవల్లగాని మీ కుటుంబ వ్యక్తుల సామరస్యం కుదరక సుఖపడలేకపోవచ్చు. బంధుమిత్రుల యొక్క సహాయంపై ఆశపెట్టుకోక పోవటంమంచిది. వారమధ్యంలో మీ కుటుంబవ్యక్తుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపటం అవసరం కాగలదు.

మీ ప్రశ్నకు జవాబు

1. బి. వేం. గుప్త – సదాశివపేట – అగుపు
2. కె ఉమాబాల-ఇమామ్‌బావిడి-1966 లో
3. కె రమేశ్ – ఇమామ్‌బావిడి – చదవగలడు.
4. కె పి. కమలాదేవి-శివాజీనగర్ – 1978 లో
5. రేణుబాయి – సికిందరాబాద్ – ఉన్నది
6. వి. రామస్వామి – హైకబాదు- అవకాశముంది
7. యం. మార్కండయ్య-ధనవాడ-అగుదుపు.
8. వి. బాలప్ప-ధనవాడ-అగుదుపు.
9. కె. శ్రీనివాసులు – ధనవాడ – అవకాశముంది.
10. ఎ.సత్యనారాయణశాస్త్రి-ఖమ్మం-పోవును.

కూపను

పేరు	....	....	....	....
జననస్థలము, సమయము. తేదీ	....	....	....	....
ప్రశ్న వ్రాయుచున్న సమయము, తేదీ	....	....	....	....
ప్రస్తుతపు వృత్తి, మరియు చిరునామా	....	....	....	....
ప్రశ్న.	....	....	....	....

(మీ జాతక చక్రము ఉన్న యెడల దీనితో జతపరచండి)

కథాగాన ప్రకాశిక

(4వ పేజీ తరువాయి)

పోక్తములు వాడబడుచున్నవి తాళము యొక్క ప్రయోగమునందు అతర సంబంధితమైన కాలమునందుఅద్రుత అనుద్రుతాదులను సూచించుట యందును ఏ స్వల్పమైన వ్యత్యాసము లేనట్లు ప్రయోగించుట లయయనియు అటుల ప్రయోగించువాడు లయకాడనియు అనబడును।

లయః సామ్యం అని నిఘంటువు చెప్పుటచే సమానార్థకములు। లయను అనుకూలించియే గాన నృత్య వాద్యములు ప్రవర్తించును. ఈ మూడును అరంభించుట ముగియుట లయననుసరించియె గుగుటచే "లియం తే నృత్య; గీతయో – స్మిన్నితి లయః" అని శాస్త్రకారులు నిరూపించిరి।

తాళలయను గూర్చి వరాహపురాణమునందు

"తాళాదికాంప్య నినదం కుర్వన్ విష్ణు గృహే నరః
యత్ఫలం లభతే రాజన్ శృణుష్వ గదతో మమ
సర్వపాప వినిర్ముక్తో విమానశత సంకులః
గేయ మానశ్చ గంధర్వైః ఋష్ణునా సహ మోదతే"

రాజా! తాళము మొదలగు కంచుతో చేయబడు వాద్యము విష్ణు మందిరమున ప్రయోగించుటవలన కలుగు ఫలమును గూర్చి చెప్పుచున్నాను। అతడు ఈ జన్మలో చేసిన పాపములన్నియు పోయి అనేక విమానములు తన చుట్టును ఉండగా గంధర్వులు పాడగా విష్ణులోకమును పొంది అచట మహావిష్ణువుతో కూడి ఆనందము పొందును।

వాడు స్వేచ్ఛగా జన్మించి కంపాతాళము మొదలైన తాళములను వాయించి వాని యొక్క లోకమున చేరును.

కథాగానమున తాళలయానుసరణము విధివిహితము. వాద్యతాళ ప్రయోగములు, నృత్యము, గానము సహిమాన్వితమైనవి.

వాద్యమును గూర్చి

"వాదిత్రస్య ... ... వసుంధరే
ప్రాప్తవాన్ మానవో యేన దేవేభ్య నమతాం స్వయం"

వసుంధరా! వాద్యము యొక్క ఫలమును చెప్పెదను వినుము? మనుష్యుడు దీనిచే దేవతలతో సమస్థితిగతులు కలవాడగును.

ఇక కథాగానము గూర్చి

"యస్యగీత్రస్య శబ్దేన తరేత్సంసార సాగరం"

"భగవద్గుణాను వర్ణనా పరమైన గానముచే సంసారమనే సముద్రమును తరించును ఇట్లనచే జన్మరాహిత్యము కలుగునని భావము

అనుకూల వాద్యధ్వనులతో నృత్యమొనరించుచు చేయు కథాగానము వైదికముగా ఇప్పటికి గుర్తించితిమి

పురాణములయందు వాక్యము లన్నియు వేదబోధ ననుసరించి ప్రమాణముగా స్వీకరింపతగినవే కాని కేవల కల్పితములు కావు. అనంతమైన ఆమ్నాయమును శాఖలుగా విభజించిన వేదవ్యాసమహర్షియే ఆమ్నాయార్థ బోధకములుగా పదునెనిమిది పురాణముల ఉపపురాణములను వ్రాసినాడు. పురాణ వచనములు కొన్నింటిని యథాతథముగానే ఉంచినట్లుమా వ్యాసవచనము ...

వాద్యము ప్రాముఖ్యము

కలలో దొంగలు

(4వ పేజీ తరువాయి)

కాని జాహ్నవి సమాధానం ఇంకా అర్థం కాలేదు ...

"సుజా భ్రమ.... నేనే ప్రేమించలేకపోతున్నాను.... సదలో! వెళ్ళిపోయింది

సుజాత కలా అయోమయంగా ఉంది వాడు అలోచనలకు తనమీదే విసుక్కొని నిదపోవటానికి ప్రయత్నించింది.

"సుజా! డాక్టర్ ప్రభాకర్ పై కేతాం కల్పించింది నీలాంటి స్త్రీ భర్తగా తగిన వాడేనా?" అడిగింది జాహ్నవి, మల్లాడు.

సుజాతకేం చెప్పాలో తోచలేదు జవాబివ్వాలనీ అనిపించలేదు

"నిన్న పెళ్ళి చేసుకున్నావన్నాడు ... పెళ్ళి చేసుకోవటానా?" అంటూ పక పకా నవ్వింది తిరిగి జాహ్నవి

సుజాత బిత్తరపోయింది "ఏం? ఒక్క రోజులో నీవు సుధాకర్‌ను ప్రేమించగలిగినపుడు ప్రభాకర్ మాత్రం ...." తిరిగి నవ్వుతూ అంది

"జాహ్నవీ! నీకు జీవితంపై పేమపైగల విలువంతా ఇంతేనా?.... నీ రచనల దారా నాలో ఉన్నతమైన ఆదర్శ శిఖరాలను సృష్టించి ఈ మాటతో కూలదోస్తావా? అపాధం జాహ్నవీ!" వ్యథాభరితంగా అంది సుజాత

జాహ్నవి ముఖం గంభీరంగా నయ యింది కొద్ది క్షణాలు బాధా ఛాయలు కనిపించి మాయమయినాయ్

సుజా! .... అదే నా జీవితం... దానికే నేనిచ్చే విలువంతా! ఇజమే జీవితంలో ఎవరూ సహజంగా జీవించ ...

... వ్యానికి దూరం చేయలేను... సుజాతా! నాకు తెలుసు పువ్వులా కాంచిస్తావని... కాని ముందు ముందు జీవితపు తుఫానులో నాకు నీకు ఎంతగా ... ఉండగా ... ప్రభాకర్, అతనితో నీ జీవిత సుఖమే నా అశీర్వదిస్తున్నా." అది సుధాకర్ ప్రేమో జాహ్నవి ప్రభావమో ... సుజాత అప్పుడే నిద పోని, రాకనూ అనుభవిస్తున్నానమె. కొంత ఒక్క మధుర స్మృతి కోసం జీవితమంతా, పశాశ హీనంగా నిరానందంగా గడుపుతుంది నైతికంగా దానికున్న విలువ జీవితంలో ఎంతటి పరిణామం తెనుందో.... శోభనం గది ప్రభాకర్ ముందు తన కళ్ళలో నీళ్ళు తెల్చాయి ఒక్క సారి సుధాకర్ ఎదపై తను గాఢంగా శయనించి యున్నట్లయితే గోపికలకు కృష్ణుని స్మృతిలాగా, జీవితమంతా హాయిగా, శాంతిగా....

అబ్బ! తంతగా దిగజారిపోయింది ... ఈ అసంతృప్తి ఎందరి హృదయాల్ని వేధిస్తుందో.... తను ప్రభాకర్ భార్య.... అయినా.... "ప్రభూ" అంటూ చేతులు జాపింది....

బస్సు కుదుపుతో ఉలిక్కిపడి కళ్ళు తెరచింది సుజాత ప్రభాకర్ కోసం ముందుకు పోయిన చేతు ... ముందు సీట్ రాడ్‌ను బలంగా పట్టుకున్నాయి.... ఒకొక్కరే దిగుతున్నారు ప్రయాణీకులు.

తనూ సూట్ కేస్ అనుకొని దిగుతూ "ఎంత కమ్మని కల ... కల.... నవ్వించే కల.. కలగానిలచిపోయేకల!" అనుకొంది

ఈ కలకూ ... ఎంతవరకు సామ్యముంటుందోచూద్దామనుకొంది

ఉమాపతి
పద్మనా

వసుంధర కోపానికి తట్టుకోలేక పోయాడు చివరికి కలలోకూడా కన్పించేసరికి హాడలిపోయాడు

సమయం ఒక శనివారపు మధ్యాహ్నం సందర్భం కాలేజీ బెల్లు మ్రోగింది బిలబిలమంటూ కళకళ లాడుతూ విద్యార్థులూ విద్యార్థినులూ గేటుదాటి బయటికొస్తున్నారు

అందులో ఓ జంటజడల అమ్మాయిలజత నడుస్తూవుంది వెనకాలే ఓ అందమైన అబ్బాయిలజతా నడుస్తోంది కేవలం కాకతాళీయంగానే —రెండుజతలమధ్యా అట్టే దూరం లేదు. అంటే రెంటిలోనూ ఉద్భవించే ధ్వనితరంగాలు అటువి ఇటూ, ఇటువి అటూ రవాణాకాగలిగి నంత దూరముంది.

అమ్మాయిల్లో ఒకామె పేరు మెరుపుతునక!

అబ్బాయిల్లో ఒకతని పేరు వరదరాజు.

ఇతఃపూర్వం ఆ ఇద్దరిమధ్యా ఎలాటి పరిచయమూ లేదు కాని ప్రస్తుతం అలాటి అవకాశమేర్పడే సూచన ఉంది

అకస్మాత్తుగా మెరుపుతునక గిరుక్కున వెనక్కి తిరిగి "ఏయ్ మిస్టర్!" అంది

అహాయితంగా కబుర్లాడుకుంటూ నడుస్తున్న ఇద్దరు కుర్రాళ్లూ రాళ్లలా నుంచుండి పోయారు

"పిచ్చిపిచ్చిగా ప్రవర్తించారంటే ప్రిన్సి



కాలేకు రిపోర్టివ్వగలను ఇది మొదటిసారి—జాగ్రత్త! మళ్లీ సభ్యతా సంస్కృతీ అంటూ డంబంగా ఉపన్యాసాలిస్తారు—ఛీ!"

చెంపకుచేరెడు నూదంటురాళ్లలాటి కళ్లు లావుగా తెరచి, భ్రుకుటి ముడివెట్టి, అబ్బకో రకంలాటి తర్జనిని గాలిలో ఊపుతూ ఏదో చెప్ప లేని పరిమళంతోసహా, గుక్కతిప్పుకోకుండా, సగం ప్రకాశంగా, సగం స్వగతంలాగా ఆ నాల్గు ముక్కలూ అనేసింది

వరదరాజు ఒకరవ్వ తిప్పవడి, మరికొంచెం ఉలిక్కిపడి, ఎగిరిపోనున్న మతిని నొక్కిపట్టి, చేష్టలుదక్కి తాపీగా స్తంభించిపోయాడు తేరుకో డానికి ప్రయత్నంచేస్తూ, భూమి తనచుట్టు తాను తిరుగుతోందనే భౌగోళిక సత్యాన్ని అనుభవ పూర్వకంగా గ్రహించినవాడై, సహచరుడైన జగ న్నాధం చేతితాలూకు దెబ్బ జబ్బమీద పడ్డ తర్వాత, కళ్లనమూసి, తల విదలించి, స్మృతలో కొచ్చాడు

అప్పుడు రాజులో కోపం రాజుకుంది అరకాలు మంట తలదాకా ప్రాకేవరకూ ఆలస్యం కాగలదని వేరుగా తల్లోనే కోపజ్వాల రగిలింది కాని ఆమె ఒక అందమైన అమ్మాయి కావడమూ, ఆ జ్వాల విలిగేలోగానే ఆమె అక్కణ్నుంచి వెళ్లిపోవడమూ వల్ల అతడు శాంతించక తప్పలేదు బుద్ధి యధా ప్రకారంగా పనిచేయడం మొదలెట్టింది

"ఒరే వయస్యా! ఏమిటేరా ఈ సరికొత్త సమస్య! పొరపాటులేకుండా ఉత్తిపుణ్యానికే అదరిపోయేలా బెదరించడం, క్షమించిపారేయడం ఆమెకు అల వాటా? మన గ్రహపాటా? ఎవర్రా ఈ లావణ్య వతి?"

జగన్నాధం సీరియస్ ముఖం పెట్టి "ఏమోరా! నాకుమాత్రమేం తెలుసూ? కాని ముఖంలో రాజచిహ్నాలు కనిపిస్తున్నాయి రుద్రమాంబ అవ తారంతాలూకు కాదుకదా అనిపిస్తోందిరా" అన్నాడు

"ఏ అలంకారానికి సంతోషంగాని ఆమె ఆగ్రహా నికి మనమెందుకు గురికావాల్సొచ్చిందీ అని— మనము అంటే 'నేను' అనే మాటకి గౌరవార్థకంలే —నన్ను చూస్తూనే ఆమాట లందికదూ!"

"అందుకు సందేహమెందుకు?"

"ఎందుకో చెప్పేడవరా బాబూ!"

"నాకు తెలిసేడుస్తేగదా!"

"ప్రేమించుమని అర్థించితిమా? వెన్నంటి వేటాడితిమా?"

"అందుకే అందమైన ఆడవాళ్లకి ఆమడ దూరంలో ఉండాలన్నారు పెద్దలు జరిగిందేదో జరిగిపోయిందిగానీ మళ్లీ ఆమె ఛాయలకు పోనని లెంపలు వాయించుకుంటే మంచిది"

"యవ్వడేనూ! మగజాతికే అప్రతిష్ట తెస్తా వంటావు?"

"ఆ కారణమేమిటో అప్పుడే అడిగేస్తే పోయేదిగా!"

"ఓరి బభ్రాజమానమా! ఒక అబల—అందు లోనూ కినుకవహించిందికనుక ఊర్కుకున్నాంగానీ"

"వెధవ టెక్కు! బుర్ర ఆగిపోయిందని ఆఘో రించరాదూ!"

"ఎదెల్లాగైనా చక్కనిదిరా! పాటలా మాట్లా డ్డమంలా వడక్కా తూపులా చూపూ—ఛీ!"

వరదరాజీయం

జగన్నాధానికి నిజంగా కోప మొచ్చింది

"ఓవేపు ఆమె తిడుతోంటే సిగ్గులేదురా ఇంకా మెచ్చుకుంటావ్?"

"ఛస్! మనసుగల మనిషిని, సౌందర్యాన్ని దూషించడమా?"

"ఏడిశావ్‌గాని ఈసంగతి విను! మన కాలేజీ స్టూడెంటొకడు కవిత్వం రాయడానికి పూను కున్నాట్ట—వాడి కది చేతకాలేదు నిజమైన కవి కావాలంటే—ఈ అమ్మాయినే గావును—లవ్ చేయమని ఎవరో సలహా యిచ్చారుట నిజం గానమ్మామకుని ఆమెని ప్రేమించి, ఆమె వద్దంటిన వానాచీవాట్లూ భోంచేసి ఆ విరహానందంలోనే నిఖార్సయిన కవియై కూచున్నాట్ట! ఇప్పుడు చక్కగా రాస్తున్నాడని వినికిడి—ఈ ఉదంతాన్ని నాకు మన సోమశేఖరం చెప్పాడు!"

"ఇంత గ్రంధం తెలుసన్నమాట నీకు—ఎవడ్రా మవ్వా—మనకాలేజీలో ఇలాటి కోపభూష, తీవ్రభాష ఉందని ముందే మాటమాత్రంగానైనా నివేదించుకోలేదు?"

ఒకడు- ప్రేమంటే ఏమిటో
నీకు తెలుసా?
మరొకడు తెలీకేం? బాగా
తెలుసు—మొన్న నేను ప్రేమిం
చిన అమ్మాయి నాకు చెప్పింది!
ఇదిగో, చూడు—ఈ చెంప
ఎలా వుందో.

అచ్చి రఘురామరెడ్డి (మద్రాసు)

"నీకూ కవి కావాలనుందేమిటి?"

"సరేకాని ఒరే జగన్నాధం! ఇప్పుడు నేను చేసిన తప్పేమిటో నీకేమైనా అర్థమైందిరా?"

"ఏదైతేనేం? ఆమె మంచిదిగాబట్టి ఈసారికి వదిలేసింది—సంతోషించరాదూ?"

"ఓరి వెంగళాయీ! భర్తృహరిని స్టడీ చేయుమిమాట చెప్పావు—ఆఖరుకు మిస్పమ్మ సినిమా అయినా చూడని అజ్ఞానివి"

"అదేమిట్రోయ్! కొత్త సర్టిఫికేటు"

"ఒకసారి వదిలేయడమంటే ఇంకోసారికి అవ కాశ మివ్వడమన్నమాటరా వెర్రినాన్నా!"

"అయితే మళ్లీ చేద్దమనా?"

"ఎగ్జాక్ట్లీ! కాని ఆ చేయవల్సిందేమిటో తెలిసేదాకనుగా అవస్థ?"

"ఏదేమైనా ఆమె పూసు మరచిపోవడమే శ్రేయస్కరం"

"నువ్వలా చెయ్—నేనుమాత్రం ఈవిషయం పరిశోధించక తప్పదు"

"తథాస్తు! త్వరలోనే నీకు పి హెచ్ డి డిగ్రీ వచ్చుగాక!"

"నీ ఆశీస్సు ఫలించుగాక—వస్తామరి"

జగన్నాథం రథచక్రంలా దొర్లిపోతూ సందు మలుపులిరిగి హాస్టలువైపు వెళ్లాడు—వరదరాజేమో ప్రవాహంలా రూముకేసి దూసుకుపోయాడు

* * *

రేడియోచెంత పడకకుర్చీలో ఏకాంతంగా కూచుని ఆ కాంత వింత కోపాన్నిగురించి తీవ్రంగా ఆలోచించడం మొదలెట్టాడు రాజు—కాని ఎంత ఆలోచించినా అంతు చిక్కడంలేదు

సేమ్యాపాయసం తాగుతూ మధ్యమధ్య ఘాటైన కొత్తావకాయ నంజుకున్నట్టుగా మధుర మనోహరమైన ఆమె ముఖమండలంలో ఆ కోపం ఎంత ఇదిగా ఉంది—అబ్బ! రుచికరమైన ఉపమ తోచిందేమిటి చెప్మా! వాడు చెప్పింది నిజమే గావాల్సు—కవులు కావాలంటే ఈ హాయులు తిల కించాలి

ఛీఛీ—తానేం చేస్తున్నాడు? ఆమె కోపానికి హేతువు కనుక్కోబోతూ మధ్య ఈ సాహిత్య సేవేమిటి?

ఆమె తనయెడ పెడసరంగా ఎందుకు మాటాడింది? కాగితాల విమానాల నమూనాలను ఆమె కేశపాశంమీదకు రువ్వాడా? ఈలవేసిగోలచేశాడా? కపటంతో అపహాసంచాడా? సభ్యతలేక పదును మాడెనా? లేదే? ముమ్మాటికీ తాను నిర్దోషి—ఇదేదో మిస్టరీలా ఉంది—

దేముడా! ప్రపంచంలో అర్థంకానిది స్త్రీ హృదయ మొక్కటేగదూ! ఏమైనా తాని పరాభ వాన్ని సహించలేడు—ఆమె కోపాన్ని రూపుమాప కుండా తాను నిద్రపోగూడదు—ఔరా! చెట్టంత మనిషిని ఒక మామూలు కాలేజీవిద్యార్థిని నడి రోడ్డుమీద దుయ్యబట్టడమా!

ఆమె ఆడపులయాళాని కంతటికీ నేతృత్వం వహించుగాక! రంభాద్యప్సరోభామినుల మించిన అందగత్తె కాగాక! ఈ వరదరాజు నాజమ్మ అను కుంది గాబోలు—మగవాడి ముగురాడు వేసి దాగుడు మూతలాడించెద! ప్రేమపాశంతో బంధించి వేసెద!

వరదరాజు ఎదలో ధైర్యం పొంగులువారింది

* * *

జిలుగుంయ్యెద గాలి కల్లలనాడగా, మెడ కిరువేపులా జడలు వ్రేళ్లాడుతుండగా, మేను అర వంచి, చిగురాకువ్రేళ్లతో లైబ్రరీ బీరువాలోని ఉద్గ్రంధాల్ని సవరిస్తున్న 'ఆమె'ను కిటికీలోంచి చూచాడు రాజు—

"అయం ముహూర్తస్సుముహూర్తోఽస్తు" అనుకుని లోపలికు గెంతాడు—

"గుడ్‌మార్నింగ్!" అన్నాడు ప్రతీ అక్ష రానికీ నాగరకతను పులుముతూ—ఆమె కర్ణకుహరాలు వినిచేస్తున్న జాడలేదు మళ్లీ అన్నాడు కాస్త బిగ్గరగా—చెవులు శ్రీకారాలనుబోలిఉన్న మాట వాస్తవమే అయినా చెముడు ఉండకూడదనే గ్యారంటీ యేమిటి?

రాజుకి చిర్రెత్తుకొచ్చింది—

మహా అయితే రిపోర్టు చేస్తుంది—ఆయన ప్రిన్సిపాలే గాని తన హృదయపాలుడు కాడుగా—'తనకోపమే తన శత్రువు' అన్నారు ఆమె శత్రువైన కోపాన్ని ధ్వంసంచేయడం ఓ ఘనకార్యమే అవ్వాలి మరి—అలా చేస్తే అటు ఆమెకూ ఇటు తనబోటి విరహవ్యాధులకూ ఎంతో మేలు కలుగుతుంది—

తనలో ఉన్న సంస్కారాన్నంతా బలవంతంగా జేబురుమాల్లో మూటకట్టి జేబులో నిక్షేపించాడు

"అలుక మాని పలుకవేలనో చిలుకా !" అనేశాడు నాటక ఫక్కీలో—ఆమె ఓరగా చూచింది—ఆ చూపులో సొంపైన కెంపుదనం, పట్టరాని ఉక్రోషం వరదరాజుకు సరదా వేసింది

"షటప్" అంది తీక్షణంగా

"ఆంగ్లభాషలో ఎంఫసిస్ బాగుంటుందిసుమా!"

"ఎవరు మీరు ? ఎందు కొచ్చారు ?"

"తెలియదా చెలియా ! లోకకళ్యాణంకోసం వేంచేసిన శ్రీ శ్రీ వరదరాజులం"

"గెట్ అవుట్"

"హడలిపోయి వెడలిపోవడ వికి రాలేదు మేడం!"

"మర్యాదగా వెళ్తారా లేక "

"మీకు శ్రమకల్గడం చూస్తూ చూస్తూ భరించగలమా ? ఎబ్బే!" ఆమె క్రోధమూ, రాజు మొండితనమూ ప్రవర్ధనేటుగా పెరుగుతున్నాయి

"వెళ్ళండి" తారస్థాయి గాంధారశృతిలో అంది—

"వచ్చిన పని కాకుండా వెళ్లడం మా ఆచారానికి విరుద్ధం" మంద్రస్థాయి పంచమంలో అన్నాడు

ముచ్చటైన ముక్కుక్రిందుగా రౌద్రరసం తాలూకు చెమటబొట్లు పొటమరించాయి—కోపాన్ని వెడలగ్రక్కే మార్గం తెలీక ఉరగాంగనభంగి బుసలు కొడ్తోంది—భూకంపంవల్ల ఒణికిపోతోంది—వర్షించబోయే మేఘాల్లా కళ్ళు, ఆ కళ్లలో తళుక్కు మీనుతున్న ఎరుపుజీరలు, సాక్షాత్తూ క్రోధం రూపుదిద్దుకొన్నట్టుగా ఉంది

అట్నుంచి నరుక్కు రమ్మన్నట్టుగా తానే వెళ్ళడాని కుపక్రమించిన ఆమె ఉద్దేశ్యాన్ని పసిగట్టిన రాజు గభాల్న వెళ్ళి గుమ్మానికడ్డంగా నుంచున్నాడు—

నీకు కష్టం కల్గించడం మాకుమాత్రం ఇష్టమా లేమా ! శాంతించు—నీ మృణాళమృదు హస్తాల్నంటి నిజం చెబుతున్నాను దేవీ—ఈ రాజు నిన్ను తలవనిరోజు లేదు—నా అపచారమేమిటో తెలిస్తే సునాయాసంగా వెళ్తాను—ఈ దీనుణ్ణి కరుణించి ఒక్క ముక్కలోనైనా నగే మా సందేహం తీర్చాలని మనవి"

వరదరాజు చెక్కిలికీ, ఆమె చేతికీ ఎన్ని జన్మాల అనుబంధమోగాని అవి రెండూ కలసి శ్రవణపేయంగా మృదంగవాద్యం వినిపించాలనుకున్నాయి—

సుకుమారమైన ఆమెచేయి కందిపోగలదేమో అని భయంవేసింది రాజుకు—ఇక అక్కణ్ణుంచి కథ సాగించలేక తన ఊహలకి ఫుల్‌స్టాప్ పెట్టాడు రాజు—ఇంతాచేసి ఇదంతా ఊహాప్రపంచ మన్నమాట—ఛఛ తానెంత మొరటుగా ఆలోచిస్తున్నాడు ఇంతకంటే నాజుగ్గా ఆలోచించలేని తన మెదడు మీద విసుక్కున్నాడు కాస్సేపు.

* * *

రాత్రి రెండో ఆట సినిమాచూచిన భాపతు నిద్ర ముంచుకొచ్చింది రాజుకు—ఆ నిద్రలో ఉగాది పచ్చడిలాటి హో కలొచ్చింది

రంగు రంగులుగా అలంకరింపబడిన రంగస్థలం భవనమో, వనమో తెలీకుండా ఉంది—రాజు, రాజులా ఆభరణాలూ అవీ ధరించి హోసాదరింటి వారగా నుంచున్నాడు—

నేపథ్యంనుంచి 'రెఝ్ఝుం' మని తంత్రీనాదం, దాన్లో లీనమై ఓ వలపుపిలుపుల మధుర సంగీతం వినిపించింది—తానూ గొంతు విప్పాడు—రాజు కబ్బురమనిపించింది తానూ పాడ్తున్నందుకు తనకు సంగీతం అంత బాగా రాదనే ఇలలోనిసత్యం కలలోనూ జ్ఞాపక మున్నట్టుంది—ఎవరో ప్లేబాక్ పాడుతూంటే తా మారకే పెదాలు కదలిస్తున్నట్టు గ్రహించాడు—పాట కాగానే ఎదురుగుండా ప్రత్యక్షమైన లతాంగిని పరకాయించి చూచాడు—

"ఆమె !"

రాజుకు భయమూ, భక్తీ రెండూ కలిగాయి—ముకుళితహస్తుడై ఆమెను స్తోత్రం చేయడం ప్రారంభించాడు

"ఓం, హ్రీం, కలహప్రియాయైనమః, కోపాలంకృతనాసికాగ్రాయైనమః, అకారణద్వేష్యైనమః" సహస్రనామావళి లిస్టు చదవడంమొదలెట్టాడు "

"ఆపండి" అని ఉరిమి "కోపమా!" అని

మా ఆవిడ ఎప్పుడు హార్మోనియం వాయిస్తూ ఉండేది. కాని, మా కొమారుడు పుట్టినప్పటి నుంచి ఆవిడ తీరిక లేక, మానేసింది

"చూశావా పిల్లలవల్ల ఎంత ఆనందము, సుఖం ఉందో !"

బి రాంమోహన్ (సికింద్రాబాదు)

మృదువుగా అంది—భయంగా పులకించిపోయాడు

"అబ్బే లేదు" అన్నాడు

ఆకాశంకేసి చూపిస్తూ "కనువిందుచేసే అందమైన చందమామ, పసందైన మందమారుతం—బావున్నాయికదూ" అంటూ ముందుకు దారి తీసిం దా మందయాన

"ప్రొద్దున్న రిపోర్టు చేస్తానన్నావుకదా?"

"అబ్బే—అదంతా ఉట్టిదే— మరచిపొండి"

వరదరాజు స్వగతంలో "హు ! స్లేటు ఫిరాయించిందిరా తస్సాదియ్యా—సందర్భోచిత్యం ఆడవాళ్ళకే చెల్లును" అనుకున్నాడు—

ఇట్టి రసకందాయ ఘట్టంలో

"తెల్లవారెను కోడి గూసెను " భూపాలరాగం పాడుతూ జగన్నాథం తట్టి లేపేసరికి కల చెదరిపోయింది—

"ఆగరా వెధవా ! కల పూర్తయాక లేస్తాను" అని అటుతిరిగి పడుకున్నాడు మళ్లీ—

"మిగతా కథ వెండి తెరమీద చూద్దుగానిలే" అంటూ లేపి నుంచుండబెట్టాడు జగన్నాథం

"హా నాథా ! ఎట్లు సైతు నీ బాధ" అంటూ ఆవులించి, చిటికె వేశాడు రాజు

"టైమైపోతోందిగాని ముఖం కడుక్కొని త్వరగా రెడీ అవ్వు !"

"ఎవడ్రా నువ్వు—రసాభాసచేసే కొసరుగా తొందరపెడ్తావు ?" అని లోనికెళ్ళి పేస్టూ, బ్రష్షూ తెచ్చుకున్నాడు రాజు

"ఓరి మందమతీ ! ఇది ఉదయం కాదు—సాయంకాలం నాలుగున్నరరా బాబూ' అంటూ ఘొల్లుమన్నాడు జగన్నాథం—

* * *

కలా, ఊహా కాని వాస్తవప్రపంచంలో, కాలేజీ గార్డెన్సు గులాబితోటలో, మహాకవి కాళిద మత్తేభంలా నడుస్తూవుంది 'ఆమె'—

"యదిసా రమణీ రమయే హృదయం" రాజు మనస్సు గంతులువేసింది

"పేరలుకం జెందిన కాంత !" అబ్బో ! వెనక్కి తగ్గింది

అంతలోనే "వసుంధరా ! నువ్విక్కడున్నావా ! నీకోసం కాలేజీ అంతా గాలించాను" అంటూ రెండవ రెండుజడల అమ్మాయీ, ఆ వెనకే హో ఒంటిజడమ్మాయీ ప్రవేశించారు

ఆపేరు విని రాజు హఠాత్తుగా ఉలిక్కిపడ్డాడు—అంతక్రితమే జగన్నాథం ఇచ్చిపోయిన చేతిలోని పుస్తకాన్ని గుడ్లు పెద్దవిచేసుకుని చూచాడు మాంత్రికుని అద్దంలో లాగా, తెర మీది బొమ్మల్లాగా గతించిన సంఘటనకూ, అమ్మాయి కోపానికీ చేతిలోని పుస్తకానికీ, తన సాహిత్య ప్రశంసకూ సమన్వయం కళ్లకు కట్టినట్టయింది

ఐదుజడల ముగ్గురమ్మాయిలూ పచ్చికమీద కూర్చున్నారు—రాజు తిన్నగా వాళ్ళ దగ్గర కెళ్లాడు

"క్షమించండి మిమ్మల్ని డిస్టర్బ్ చేస్తున్నాను" అన్నాడు సవినయంగా

"ఫరవాలేదు, కూర్చోండి" అని ఏమి టన్నట్టు వింతగా చూచింది వసుంధర

"ఈ పుస్తకం ఓమాటు చూడండి దీని పేరూ వసుంధరే మా మిత్రుడు రాసిన ఒక నవల" అంటూ పుస్తకాన్నామె చేతి కిచ్చాడు

"ఎంత బాగుంది చూచావురా ఈ వసుంధరా? నాదేలే మా మిత్రుడు ప్రెజెంట్ చేశాడు" అని మా జగన్నాథంతో చెబుతున్న వాక్యాల్లో పూర్వభాగం మాత్రమే మీకు విన్పించి ఉంటుంది ఇది ఎవరి తప్పో నాకు తెలీకుండా ఉంది" అన్నాడు

ముగ్గురూ విస్తుపోయారు

తన తొందరపాటుకు పశ్చాత్తాప పడింది వసుంధర

"నన్ను క్షమించండి పూర్వాపరాలు తెలీకుండా నేనే తొందరపడి మిమ్మల్ని అనరాని మాటలన్నాను" అంది నొచ్చుకుంటూ

అని "మీవసుంధరని భద్రంగా కాపాడుకోండి నాకూ నవలలంటే మహా ఇష్టం చదువుతూంటే పుస్తకమూ నేనూ ఒకటైపోతాం" అంటూ ఆపుస్తకాన్ని రాజుచేతి కిచ్చింది

ఆమె మాటలలోని వ్యంగ్యం, రాజులో గిలిగింత కలిగించింది. ★

మరపురాని వసంత

కృష్ణమూర్తి వరండాలోని పడకకుర్చీలో కూర్చుని ఏదో పుస్తకం చూస్తున్నాడు. సాయంత్రం 5 గంటల ప్రాంతం. మబ్బు పట్టటంచేత ఎండ అప్పుడప్పుడు వస్తూపోతూ ఉంది. చల్లని గాలి వీస్తూంది. వాతావరణం, ఎంతవయస్సు మళ్ళినవాళ్ళకైనా గిలిగింతలు పెట్టగలిగేంత ఆహ్లాదకరంగా వుంది. ఆసమయంలో ఎంతవాడికైనా వినువీధిలో విహరిద్దామని మనస్సు ఉరకలు వేస్తుంది. ఇంతలో 'గలగల'మని మువ్వలచప్పుడూ, డమరుకనాదమూ, పిల్లవాళ్ళ అల్లరి కృష్ణమూర్తి చదువుకు అంతరాయం కలిగించినయ్.

"బాబుగారికి దండాలు. అంబాపలుకు, జగదంబాపలుకు—అయ్యగారికి రాజయోగముంది! బాబూ, భవిష్యత్తు చెప్తాం." అంటూ ఓ బుడబుక్కలవాడు ప్రవేశించాడు. కృష్ణమూర్తికి చికాకు వేసింది. ఈ జ్యోతిషాలూ, మంత్రాలూ అంటే అసలే నమ్మకం లేకపోగా ఇటువంటివాళ్ళనిచూస్తే ఒళ్ళు మండుతుంది. ఒళ్ళువంచి పనిచేయలేని సోమరిపోతులందరూ ఇలా వేషాలు వేస్తూంటారు.

"ఏయ్! ఏమీఅక్కర్లేదు గాని ఈఅణా పుచ్చుకుని బయటికినడు." విసుగ్గా అణా ఇవ్వబోయాడు.

"బాబూ! ఉన్నదున్నట్టుగా నిజం చెప్తాం! జోస్యం చెప్పించుకోండి." అని ఎంతవద్దన్నా వినకుండా బలవంతం చేయసాగాడు.

"సరే! లేనిపోనితలు కూశావంటే నాలుగు తగిల్చి బయటికి గెంటేస్తాను. చెప్పేదేమిటో చెప్పు" అంటూ కుర్చీలో కూర్చున్నాడు మళ్ళీ. కృష్ణమూర్తిచెయ్యిని పట్టుకుని ఓసారి పైకీ క్రిందకీ త్రిప్పి "అంబాపలుకవే!" అంటూ ప్రారంభించి, మరోసారి జగ్గు వాయించి "అయ్యగారికి రాజయోగముంది!" అన్నాడు.

"భవిష్యత్తులానుంచి గతంలోకి దిగు. సరిగా ఉంటే నేనీబహుమానం. లేకుంటే.." అన్నాడు మూర్తి.

"అంబాపలుకు. నిజంపలుకు! అయ్యగారి వయస్సిప్పుడు 35 సంవత్సరాలు." "ఇంత వరకునిజమే. ఈవిషయం వీడేచెప్పాలా! లౌకికం తెలిసిన ప్రతివాడూ ముఖంచూసి అట్టేచెప్పేస్తాడు" అనుకున్నాడు. "అయ్యగారికిసరిగా 23 సంవత్సరాల వయస్సున్నప్పుడు ఒక పెద్దజలగండం తప్పింది" నిజమే. తనోసారి షికారువెళ్తుండగా కాలుజారి మోటబావిలో పడ్డాడు. శంకరావులేకపోతే తను ఈవరకు ఏస్వర్గలోకంలోనో ఉండేవాడు. తనకింతవరకూ ఈతరాకపోవటం సిగ్గనిపించింది. "ఊఁ! తర్వాత?" అన్నాడు ఈవిషయం కాకతాళీయంగా నిజంకావచ్చు గదా అనుకుని.

"బాబుగారు ఒకసారి"అని ఆలోచిస్తూ "సరిగా పన్నెండుసంవత్సరాల క్రితం ఒక ఊరినుంచి కాలినడకను వస్తూంటే దారిలో నాగుకరచి చచ్చిబ్రతికారు."

"ఘటికుడిలా వున్నాడే! ఉన్నదున్నట్టు తేదీలతోసహా చెప్పేస్తున్నాడు," అనుకున్నాడు-అయినా ఈజోస్యాన్ని నమ్మితే

ఉమాపతి పద్మనాభశర్మ

తన M.Sc కి నామోషీ అనుకుని వినోదంగా వాడు చెప్పేది వింటున్నాడు-

"నిజమేనా బాబుగారు?" అని గద్దిస్తున్న ధోరణిలో గుడ్లులావుగా తెరచి జగ్గు వాయించాడువాడు. బాబుగారు ఉలిక్కిపడి నిజమేనని ఒప్పుకున్నారు. "ఇంకా చెప్తాను. అంబా పలుకవే! జగదాంబ చెప్పవే! బాబుగారికి కోపం రాదంటే ఇంకో నిజం చెప్తాను."

కోపమెందుకొస్తుంది? కొంపదీసి నేడో రేపో చచ్చిపోతానని చెప్పడుగదా" అని భయపడ్డాడు. కాని వెంటనే తనకు పట్టబోయే 'రాజయోగం' సంగతి జ్ఞాపకమొచ్చి చెప్పమన్నాడు. అయినా వీడింత పచ్చి నిజాన్ని ఎలా చెప్తున్నాడా?నమ్మక తప్పేట్టు లేదే! ఉత్సాహంగా "చెప్పేసెయ్-కోపమేమీ రాదులే" అన్నాడు. "అయ్యగారికి కోపం రావద్దు. జగదాంబ పలుకు..." అంటూ ఇంకా ఏమేమో వాగుతూ రెండు మూడు నిమిషాలు గడిపాడు. "వెనవసస్పెన్సులో పెట్టక అదేమిటో త్వరగా చెప్పేసేవయ్యా!" అదేమిటో తెలిసికోవాలన్న పట్టుదల రెట్టింపయింది మూర్తికి, "జగదాంబ చెప్తుంది. అయ్యగారు నేటికి సరిగా" అంటూ తలపైకెత్తి ఆలోచించసాగాడు వాడు. "ఎంతకాలానికి చని పోతానంటాడో?" అనుకుని, అయినా నిశ్శబ్దంగా వింటున్నాడు. "నేటికి సరిగా 11 సంవత్సరాల 4 మాసాలక్రితం ఒక అమాయకురాలైన ఇల్లాలిని నిలువునా చెరచారు. ఆమె ఊరు వాయవ్యదిశ. పేరూ, ఇంకా వివరాలు చెప్పాలంటే యంత్రం వేయాలి." అంటూ డమరుక వాయించాడు. ఈ విషయం చెప్పేసరికి మూర్తిగుండె ఒక్కసారి ఆగిపోయినంత పనయింది. ముఖం వివర్ణమై శాగా చెమటపోసింది. "అసాధ్యుడల్లే ఉన్నాడే!" అనుకున్నాడు.

* * *

జీవితంలో మహోల్లాసం

కాల్గేట్
బొరేటెడ్
బేబీపౌడర్ వాడకంతో

...అందుచేతనే, విజ్ఞులైన తల్లులు తమ పిల్లల అతి సుకుమార శరీరాన్ని బాధాకరమైన చర్మవ్యాధులు సోకకుండా రక్షించడానికిగాను కాల్గేట్ బొరేటెడ్ బేబీ పౌడర్ వాడతారు. అతి సున్నితమైన శరీరాలను మృదువుగా, లాలిత్యంగా వుంచడానికి శాస్త్రీయ పద్ధతులపై తయారుచేయబడింది. తాపమెక్కి, ఎండ వేడిమికి చర్మం పెట్లకుండా కాపాడుతుంది – ...రోజంతా చల్లదనమిచ్చి, పిల్లలు సుఖంగా వుండడానికి ఉపకరిస్తుంది. దాని కమ్మని వాసన మిమ్ము, మీ పిల్లలను సమ్మోహితులను చేస్తుంది.

ఆదాకు జెయింట్ సైజు కొనండి

★ మరపురాని వసంత ★

అవి హైదరాబాదులో MSc చదువుకునే శుభదివసాలు. చదువు పూర్తికాకముందే ఒక బి. యే. గారితో సలక్షణంగా వివాహమై పోయింది తనకు. అమ్మ బలవంతంవల్ల పెళ్ళి చేసికొనక తప్పలేదు. మనవణ్ని ఎత్తుకోవాలని ఆమెకు మహాయిష్టంగా వుండేది. అందుచేత శ్రీమతిగారితో సహా పట్టణంలో ఓ ఇల్లు అద్దెకు కుదుర్చుకుని ఇటు సంసారం, అటు చదువూ వెలిగించేవాడు. "వివాహో విద్యనాశాయ" అంటారుకాని అది తనవిషయంలో పూర్తిగా విలోమంగా ఉండేది. చదువుకు ఎలాటివిఘ్నమూ రాకుండా శ్రీమతిగారు [బి. యే. కాబట్టి] తాను సక్రమ పద్ధతిలో చదువుకునేట్టు చూచేది. తోటి విద్యార్థులందరికీ సంసారంలో ఉండే సుఖం తెలియదు; సంసారులందరికీ యూనివర్శిటీలో విద్యార్థిగావుండే ఆనందం తెలియదు. అవిరెండూ తనకు ఏకకాలమందే లభ్యమయ్యే మహాభాగ్యం కలిగింది. ఇంటికి రాగానే స్వర్గంలో కొచ్చినట్టనిపించేది. యూనివర్శిటీ కెళ్లితే ఇంద్రసభకు వెళ్ళినట్టుగా వుండేది. ఇలా దినాలు క్షణాలుగా గడిచిపోతుండేది. నిజంగా అటువంటి మహదానందం మళ్ళీ ఎన్నటికీ రాదు.

ఇంతలో శ్రీమతి పురిటికని వెళ్ళటమేమిటి, ఇక MSc పరీక్షలు నెల పదిపూటల్లో జరుగనున్నవని తెలియటమేమిటి, - ఒకేసారి జరిగాయి. శ్రీమతిగారు 'తాను రెండుమాసాల్లో బిడ్డనెత్తుకుని వస్తాననీ, పరీక్షకోసం చదువును విస్మరించరాదనీ, తననీ రెండు నెలలూ స్మరించకూడదనీ... ఈ విధముగా మరేవో కొన్ని షరతులుపెట్టి, ఎంత వద్దన్నా తండ్రిగారి బలవంతంమీద వెళ్ళిపోయింది. తన అమ్మకోరిక తీరే సుసమయం వచ్చిందని చాలా సంతోషపడ్డాడు.

పోయినతరువాత ఒకరోజు, రెండురోజుల వరకూ మామూలుగానే ఉన్నాడు. కాని రానురాను పరిస్థితంతా అయోమయంగా తయారైంది. చదువుకోడానికి వెళ్ళటం పూజ్యమయింది. వాతావరణంలోని మార్పులవల్ల ఒళ్ళుగూడ కొంచెం బద్ధకించింది. రోజులు గడచిపోతున్నాయి. గడచినకొద్దీ ఆరోగ్యం-ముఖ్యంగా మానసికారోగ్యం చెడిపోతూవచ్చింది. మనస్సు ఒకదానియందు లగ్నంకాకుండా, పరిస్థితి విషమించిపోతూవుంది. శ్రీమతిని త్వరగా పంపించమని మామగారికి రెండు మూడు కార్డులు వ్రాసినా వాళ్లు నవ్వులాటగా భావించి, "బిడ్డతోసహా వస్తుందనీ, ఎలాగో ఈ కాస్త రోజులు ఓపికపట్టమనీ జవాబు వ్రాశారు. అది చూసినప్పట్నుంచీ మరీ దిగులు పట్టుకుంది. ఇంకా కొన్నిరోజులా? అధమంగా ఇంకో నెల! ఒక్కడూ ఎలా ఉండటం? వెళ్ళినా శ్రీమతిని పంపించరు. అందులో తీరా పరీక్షల సమయం. చదువుదామని పుస్తకం తెరిస్తే మనస్సు ఢిల్లీవైపుపోతుంది; పుస్తకం బంగాళాఖాతంలో పడుతుంది. యూనివర్శిటీకా వెళ్లడంలేదు, ఇంకో ఉద్యోగమా? నాస్తి. ఉన్నా చేసే ఓపికెక్కడిది? శరీరమాస్తే అలా వుంది. హోటలు మెతుకులు నాలుగు మ్రింగటం - అదీ ఒకోనాడు లేనే లేదు—అస్తమానూ ఇంట్లో పచార్లు కొంతసేపూ, పడక కొంతసేపూనూ. దినమొగండంలా వుంది. ఇప్పుడు నిజమనిపిస్తూవుంది "సర్వం నాశాయ శోభనం" అనే సూక్తి. శ్రీమతి ఇంట్లో తిరుగుతున్నట్టే అనిపించేది. ఒక్కొక్కప్పుడు నిద్రలోనుండి పలవరిస్తూ హఠాత్తుగా మధ్యరాత్రప్పుడు మేల్కొనేవాడు. యథాప్రకారంగా ఆరిపోయినలైటు అగుపడేది. అంతా పిచ్చిపిచ్చిగా వుండేది వ్యవహారం. జీవితమింకెన్నాళ్లిలా గడపడం? ఒక్కొక్కరోజు గడవటమే మహాయాతనగా వుంది. అనుభవమైతేతప్ప ఒకరికి చెప్తే అర్థంగాదు. అయినా తనగోడు విని సానుభూతిచూపించే ఆపత్కాలబంధువుడెవ్వడూ లేడు తనకు. ఒకసారి ఇంటవ్వ వచ్చి అడిగింది. "ఏం నాయనా! శశి వెళ్ళినప్పట్నుంచీ ఎలాగోవుంటున్నావు?" అని. "ఏం లేదవ్వా! పరీక్షలకోసం రాత్రింబవళ్ళు చదువుతూ ఉంటటంచేత కొంచెం సుస్తీ అయిందంతే" అని పేలవంగా నవ్వాడు. ఇక లాభంలేదు. పరీక్ష పోతే పోయింది. కాని శ్రీమతిని చూడకుండా వుండటం వల్లగాదు. బయల్దేరాలి. తప్పకుండా రేపే బయల్దేరాలి, అని దృఢంగా నిశ్చయించుకున్నాడు.

అక్షరాలా వాతావరణం ఆరోజునకూడా ఇలాగే మబ్బుపట్టి చల్లని గాలితెరలు వస్తున్నాయి. ఇదే 8 గంటల సమయం. ఆకాశంలో వర్షసూచన అగపడుతూ వుంది. చల్లని గాలికోసం తలుపులు తెరచుకుని ద్వారాని కెదురుగుండా ఉండే పడకకుర్చీలో కూర్చుని ఏదో వ్రాసుకుంటున్నాడు. తనగది కెదురుగా ఇంకోగది వుంది. దాన్లో ఇల్లుగలవాళ్ళ సామాన్లవీ ఉంటాయి. అప్పుడప్పుడూ దాన్లోకి వెళుతూ తనను పలకరిస్తూ వుండేది అవ్వ.

ఇంతలో వీనులవిందుగా ఏదో కంకణక్వణనం వినబడి, సువ్యక్తమైన మధురానుభూతిని కలిగించింది. వ్రాతనాపివేసి ఎదురుగుండా చూచాడు. ఎవరో జవ్వని ఆ గది తాళం తీస్తూవుంది ఓరగా చూస్తూ. బహుశః వసంతేమో! తానెన్నడూ ఆవిడను చూళ్లేదుగాని అవ్వ పిలుస్తూన్నప్పుడు ఆ పేరును చాలాసార్లు విన్నాడు. నిజంగా వసంతంలో వికసిస్తూన్న గులాబి మొగ్గలా వుంది వసంత. కాని పాపం! ఆమె అందానికి తగినట్టుగా రామప్రసాదు నల్లగా యమకింకరునిమల్లే వుంటాడు. లోనికి వెళ్ళి సామాన్లేవో సర్దేసి బయటికొస్తున్నప్పుడు ఆమెముఖం కనిపించింది. అబ్బ! నిజంగా బ్రహ్మదేవుడు ఒకసారి తన స్వహస్తాలతో, బంగారుతో ఆమెను తయారుచేసి దానికి సౌరభ్యాన్ని కూడా అమర్చినట్టున్నాడు. ఎంత అందం! వర్ణిస్తే, విని ఊరుకుంటారు గాని ఆమెను చూస్తే ఎంత నిగ్రహం గలవాడయినా గుటకలు మ్రింగక మానడు. కుర్చీలోంచి లేచి తన లాంగ్ కోటును సవరించుకున్నాడు మూర్తి ఆమెను చూస్తూనే. తలుపు తాళంవేసి తనవైపు ఓసారి లేడికళ్ళతో చూచి భయంతో కూడిన చిరునవ్వు నవ్వింది. ఆ వసంతి దరహాసం, ఎండి మోడైపోయిన తన జీవితాన్ని వసంత ఋతువులాగా ఒక్కసారే చిగురింపజేసింది. అది చిరునవ్వు కాదేమో! ఆమె సహజమైన ముఖకాంతిలో తానే ఆనవ్వును ఆపాదించుకున్నాడేమో! అనుకుని ఊరుకున్నాడు.

ఓ పదినిమిషాల తర్వాత మళ్ళీ వచ్చి గది తలుపులు తెరచి లోనికిపోయి వెంటనే వెనుదిరిగి ప్రత్యేకంగా మరోసారి నవ్వింది. ఆ లేవెలుగులో, మేఘాల చాటునుండి తొంగి చూచే చందమామలా వుంది వసంత ముఖం. ఏదో ప్రబంధంలోని వాతావరణం గోచరమయింది. ఈసారి నిజమనుకోక తప్పలేదు. ఆమె తన్ను చూచి చిరునవ్వు నవ్వటంలో ఆశ్చర్యం లేదు. ఆమె అందానికి—అనకూడదు గాని—తనలాటి వాడు భర్తయినా లోటే. అలాంటిది రామప్రసాదు—పాపం—ఆలోచిస్తే గుండె తరుక్కుపోతుంది. ఆమె వెళ్ళిపోయింది. తనలో ఎందుకో ఆ క్షణం నుంచీ ఉత్సాహం పెల్లుబికింది. పురుషులు అల్పసంతోషులుగదా! కొళాయివద్దకి పోయి శుభ్రంగా స్నానంచేసి స్వచ్ఛందమైన దుస్తులు వేసికొని 6 దాటక ముందే హోటలుకని బయలుదేరాడు. చల్లనిగాలి. ఆ గాలిలో ఏదో అవ్యక్తమయిన సువాసన ఇమిడి హృద్యమంగావుంది. ముంగురులు ఫాలభాగంలో దోబూచులాడుతున్నాయి.



వెళ్ళి భోంచేశాడు. శ్రీమతి వెళ్ళినప్పటినుంచీ కడుపునిండా భోంచేసిం దాపూటే. — ఇంటికొచ్చేసరికి ఏడయింది. ఆకాశంలో మేఘాలు దట్టంగా పరుగిడుతున్నాయి. లైటు వెలిగించి అదే కుర్చీలో కూర్చుని ఏదో వ్రాస్తున్నాడు. కలం నడుస్తూనే వుంది. కాని హృదయాన్ని మాత్రం వసంత లాక్కుపోతూంది. ఎనిమిదయింది. అలాగే కూర్చున్నాడు. "మా చెదవేలనో ప్రణయసుందరి" పద్యం జ్ఞాపకమొస్తూంది. ఆ చిరునవ్వులోని అంతరార్థమేమిటో? అయినా అది నిజమో, భ్రమో? ఒకవేళ నిజమైతే తన పరిస్థితిని చూచి హేళనగా నవ్విందో-ఇలా సాగుతూంది ఆలోచన. వెంటనే శ్రీమతి జ్ఞాపకమొచ్చి తనవైపు నిశితంగా చూస్తున్నట్టనిపించింది. 'ఛీ! పరకాంతల తలచుకోవడం మహాపాప' మనుకుని ఊరట కల్గించుకో జూచాడు-గడియారం చూచాడు-తొమ్మిది-కాని వసంత అయస్కాంతంలా లాగుతూ వుంది. శశికళను వసంతలో మనోనేత్రంతో చూడసాగాడు. తనకు తెలియకుండానే ఉద్రేకం హెచ్చింది. అందులో ఇంకో విషయం వెంటనే జ్ఞప్తికొచ్చింది. రామప్రసాదు నిన్ననే వ్యాపారంకోసం బొంబే వెళ్ళాడు. 8 రోజులకుగాని తిరిగిరాడు. ఉద్రేకం రెట్టింపయింది. గాలి జోరుగా వీస్తూంది. కిటికీ తలుపులు మూశాడు. వీధి లైట్లన్నీ వెలుగుతున్నాయి. ఉన్నట్టుండి కుంభవోతగా వర్షం ప్రారంభమయింది. పదకొండుగంటల సమయం. విశ్వమంతా నిద్రాదేవిఒళ్ళోకి పోతోంది. గదిబయట కొచ్చి తలుపు వేశాడు. మనస్సు వారించినా కాళ్ళు వాటంతటవే ముందుకు సాగిపోతున్నాయి. అవ్వగది దాటి, వసంత పడక గది వద్దకు ప్రవేశించాడు. ఇంట్లో లైట్లన్నీ ఆర్పిచేయబడటంచేత కన్ను పొడుచుకున్నా కానరాని కటికచీకటి. గుడ్డివాడిలా తడుముకుంటూ వెళ్ళాడు. గది తల్పులు ఓరగా వేసివున్నాయి. కామానికి కళ్ళులేవు. అది ఎంతి వివేకవంతుల్నయినా నీచానికీ, క్షమించరాని మహాపరాధానికీ గురిచేస్తుంది. లోపల బెడ్ లైటేమో, ఉండీ లేని సమానంగా మసకమసకగా వెలుగుతూన్నట్టుంది. వర్షం జోరుగా కురుస్తూ వుండటంచేత రేకులు డబడబా చప్పుడు చేస్తున్నాయి. తనకాళ్ళు గజగజా వణుకుతున్నాయి. అంతవానలోగూడ ఉక్కగా వుంది. 'ఒకవేళ వసంత దొంగ దొంగ అని అరవటమో లేక అల్లరిచేయటమో అలాంటిదేదైనా జరుగుతే అమ్మో! ఇంకేమైనా వుందా? కొంప నిలువునా మునుగుతుంది. ఆడవాళ్ళు నాలుగుగోడల మధ్య ఒంటరిగా వున్నప్పుడు అబలలుగా వుండరు. నమ్మరాదు. ఈ వర్షంలో ఎవరికీ వినబడకున్నా, రేపు ఎలాగా బ్రహ్మాండం బ్రద్దలయి తీరుతుంది. మనస్సు, సంస్కారం వెనక్కు లాగాయి. కాని అప్పటి చిరునవ్వు శరీరాన్ని బలవంతంగా పురోగమింపజేస్తూ వుంది. ఉద్రేకం, అవకాశం, దానికి దోహదం చేస్తున్నాయి. అంతటి సాహసం తన జన్మలో ఇంతవరకూ చేయలేదు. ఇకముందు కూడా చేయడు. "ధైర్యసాహసేలక్ష్మి" అనుకుని తలుపులు త్రోశాడు-"వసంతా" అని పిలిచాడు. ఆ పిలుపు అగాధంలోంచి వచ్చింది. గుండె వేగంగా కొట్టుకుంటూ వుంది వలలో చిక్కిన పక్షిలా. అంత చప్పుడులో ఎలా వినిపించుకుందో?-ఆప్యాయంగా ఆహ్వానించింది. సహృదయంగా ఆదరించింది. బెడ్ లైటు ఆర్పివేసింది. అంతే! ఆనాడుస్వర్గం-అన్నాతక్కువే!

ఇక తెల్లవారింది. ఎంచేతో ఇక ఆ యింట్లో ఒక్క నిమిషమైనా నిలువ బుద్ధి పుట్టలేదు. స్వర్గం, నరకంగా మారటానికి ఎంతోసేపు పట్టదు. తన పరువూ, ప్రతిష్ఠా, పలుకుబడీ, చదువూ, సంస్కారమూ, అన్నీ నాశనమవటానికి గూడ ఎంతో కాలం పట్టదు. ఆంతరంగిక జీవితంలో అవన్నీ నశించిపోయినట్టే. కాని ప్రపంచంలో ఉన్న నాలుగు నాళ్ళూ తలెత్తుకుని తిరగటంకోసం, పెద్దమనిషిగా బ్రతకటంకోసం ఆ యిల్లు విడవక తప్పలేదు. ఆరోజే అవ్వకు ఏదో కారణం చెప్పి, ఆనెల అద్దె చెల్లించి, ఇల్లు ఖాళీచేసి, శ్రీమతి వచ్చేవరకూ 'వసంత్ విహార్'లో గడిపాడు. పరీక్షపోలేదు. సరి కదా! ఏమీ చదవకుండానే ప్రథముడుగా వచ్చాడని తోటివాళ్ళందరూ తన్నభినందించారు. అదంతా వసంతచలవవల్ల అని తనకుదప్ప ఈ సువిశాల ప్రపంచంలో మరే ప్రాణికీ తెలియదు. ఇదీకథ. నేటికి సరిగా పదకొండు నిండువసంతాలూ, నాలుగు పూర్ణశశికళలూ గడిచాయి. ఈ విషయం బ్రహ్మకుగూడా తెలియలేదు. కాని ఈ జోస్యం తన్ను వెర్రివాణ్ణిచేసింది.

కృష్ణమూర్తి ముఖం కళావిహీనమైపోయింది. శరీరమంతా బలహీనమయిపోయింది.

* * *

"అంబా పలుకు, జగదాంబ పలుకు" అంటూ డమరుక వాయించాడు వాడు. "...నిలువునా చెరచారు" అని వాడన్నమాట తిరిగీ అంతరంగంలో ధ్వనించింది. "ఆమెను చెరచటమేగాదు. నేనూ చెడిపోయాను" అని అతని మూగగొంతుక ప్రతిధ్వనించింది.

ఓ రెండు రూపాయల కాగితం తీసి వాడి చేతిలో పెట్టి వాణ్ణి సాగనంపాడు. జోస్యమన్నా, మంత్రాలన్నా ఆ రోజునుంచీ బలంగా నమ్ముతున్నాడు-నమ్మక తప్పదు.

* * *

కాని, రెండు సంవత్సరాలకు గాని, ఆరోజు వసంతగదిలోనికి వెళుతున్నప్పుడు కూడా తన డైరీని పట్టుకెళ్ళాననీ, వచ్చే అప్పుడు అది తీసికొనిరావటం మరచాననీ, వచ్చిన బుడబుడక్కలవాడు వివేకంగల రామప్రసాదే అనీ, తెలియలేదు కృష్ణమూర్తికి.

కాని ఒక్క సందేహం మాత్రం ఇప్పటికీ అలానే మిగిలిపోయింది. "పదకొండు సంవత్సరాల వరకూ తన డైరీ ఎక్కడ దాక్కొని వుందే?" అని.

తనకు వసంత ఊరుపేరూ అలా వుంచి. ముక్కూ, ముఖమూ గూడా సరిగా తెలియదు. అలాంటి వసంతయొక్క శేష జీవితాన్ని గురించి, తనుతప్ప ఎవరూ ఆలోచించి, నిజమైన సానుభూతిని పొందలేరు. ★

జియోఫ్రీ మేనర్స్ & కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్, రిజిస్టర్డ్ యూసర్.

చంక్రమణం

ఉమాపతి పద్మనాభశర్మ

ప్రేమానురాగాలు వాయనాలు. నిరంతరమూ చేతులు మారుతుంటవి. ఈ ఇచ్చిపుచ్చుకోవడాలకు ఒక మితి అంటూ ఉండాలని శాసిస్తుంది సమాజ ధర్మం. వ్యక్తి మననూ దానినే బలపరుస్తుంది. మితలేకపోతే: పరిశీలించ దగిన పరిణామం మాత్రం అవును.

అర్థరాత్రి దాటింది.

కలల బరువుతో అలసిపోయిందేమో గాఢంగా నిద్రిస్తున్నది మంజుల. హేమంత సీమంతిని వెన్నెల చీర కట్టుకుని, తెలిమబ్బుల విరిదండ తురుముకుని, చల్లగాలి మేలిముసుగు వేసికొని వయ్యారం ఒలకబోస్తున్నది. కిటికీ పక్కని చెట్ల గుబుర్లలో ఉండీ ఉండీ రెక్కలు విదిలిస్తున్నాయి పక్షులు.

"......శిక్షితం యువతి నైపుణంతయా, యత్తదేవ గురుదక్షిణీకృతం." నిద్రిస్తున్న ఆమె హృదయంలో ఆ శ్లోకం మేలుకొని, ఊపిరి సలపనీయకుండా అనేక భంగిమల్లో నాట్యం చేస్తున్నది.

శివుడు నేర్పిన అనురాగాన్ని తిరిగి ఆయనకే గురుదక్షిణగా సమర్పించుకుందిట పార్వతి. ఎంత ధన్యురాలు! ఎన్ని యుగాలవరకు మధిస్తూపోయినా ఆ భావానికి హద్దెక్కడ?

సత్యమూర్తి రోజు రోజుకు ఓ సమస్యగా మారిపోతున్నాడు తనకు. ఎదురుగుండా ముద్ద బంతి పూవులా కూర్చున్న తనకుగాక ఇంత విసవత్తరమైన పాతాన్ని ఏ గోడకో, ఏ కిటికీకో, ఏ పటానికో చెబుతా డేమిటి? ఏమిటో మరి, తన సౌందర్యంమీద తన కెనలేని నమ్మక ముంది. అలా అని అతడు జడుడూ కాదు. తన వాక్చాతుర్యంతో ఒళ్ళు మరిపిస్తాడు. సున్నితంగా హాస్యం చేస్తాడు. వ్యంగ్యంగా మాటాడతాడు. అప్పుడే ఓ లిప్త కాలంపాటు చిన్నగా నవ్వి, ఓ అర సెకనుకాలంతన కళ్ళల్లోకి చూస్తాడు. ఆ చూపులోనే ఓ విలువైన జలదరింపూ, మన స్సును పెనవేసుకునే ఓ అనుభూతీ— ఇవీ తనను కలవరపెడతాయి.

కిటికీగుండా ఓ గాలితెర దుందుడుకుగా ప్రవే శించి ఆమె ముంగురులను చెదరగొట్టింది. రగ్గును దగ్గరగా కప్పుకుని అటు తిరిగి పడు కుంది మంజుల.

ఎన్నో ఊహా సామ్రాజ్యాలు లోన దాచుకుని అతి సామాన్యుడుగా బ్రతుకుతున్న సత్యమూర్తిని లోకం అంతస్సుల పెనుభూతద్దంలోంచి చూస్తుంది. పెరిగిన గడ్డం, లోతుకుపోయిన కళ్ళూ, చెదరిపోయిన జుట్టూ—ఇవీ అతనిలో లోకం చూచే అలంకారాలు. సంస్కారం ఉట్టి పడే నిశితమైన చూపూ, గంభీరమైన మాట తీరూ, ఏదో అర్థంకాని వైరాగ్యం—ఇవీ అత నిలో తాను చూచే ఆభరణాలు.

దిక్కూ, మొక్కూ, సిరీ సంపదాలేని అతను!

లక్షాధికారి కూతురు తాను!!

ఏమిటీ ఉత్కంఠ? ఎందుకీ కౌతుకం?? ఎంత ప్రయత్నించినా అతనో ట్యూషన్ మేస్టారుగా పరిపెట్టుకోలేకపోతున్న దేం? తనను ధిక్కరించి తన హృదయం అతనికి విలువ విస్తుందా? ఏమిటీ సాహసం? ఈ మనసు చలాయించే నిరంకుశత్వానికి తాను బానిస..

కిటికీగుండా ప్రసరిస్తున్న వెన్నెలతో పోటీ పడాలని వృథా ప్రయత్నం చేస్తున్నది బెడ్‌లైటు. తలుపు రెక్క కిర్రుమని చప్పుడైంది.

'మంజులగారూ!' అని పిలుస్తాడు తనను. ఈ నాగరకత వ్యక్తులమధ్య సృష్టించే అగా థంలా, కలిమిలేములమధ్య కట్టిన ఇనుప గోడలా ఆ పిలుపు తనను బాధ పెడుతుంది.

అతనికోసమైనా తానొక బీద కుటుంబంలో పుట్టి ఉంటే? ఏమిటీ పిచ్చి ఆలోచన? తాను తలుచుకుంటే అతన్ని ధనవంతుడుగా చెయ్య లేదూ?

తలుపు రెక్క మళ్ళీ కిర్రుమని చప్పుడైంది. మంజుల గాఢంగా నిద్రపోతున్నది.

ఇక కృష్ణమూర్తి బావకు తానంటే ఎక్కడా లేని మక్కువ. తాను పుట్టగానే బంధువులంతా కలిసి తనమీద ఓ ముద్రవేశారు 'కృష్ణ మూర్తి పెళ్ళాం' అని. మేనరికపు హక్కు నంతా ఉపయోగించుకుని, 'మంజూ' అని పిలుస్తాడు. తాను చిరునవ్వు నవ్వుతుంది.

చంక్రమణం

గులాబి రంగు ఒళ్ళూ, వంకీల జుట్టూ, నవ్వు ముఖం, యోధుడులా అంగ సౌష్ఠవం—అతనిలో ప్రత్యేకమైన ఆకర్షణలు.

ఒక తనలాటి చదువుకున్న యువతిని వెర్రు లెత్తించే వ్యక్తిత్వం అతనిలో ఉంది.

అందుకే....

* * * *

ఆ సాయంకాలం—

రివ్వున గాలి వీస్తున్నది. సముద్రపు కెర టాలు ఉవ్వెత్తుగా లేచిపడుతున్నాయి. జీవితానికి వ్యాఖ్యానంలా హోరుమని అర్థంలేని శబ్దం. ఇసుకలో ఒంటరిగా కూర్చున్నాడు కృష్ణమూర్తి. ఎడమకున్న పాపిట గాలితాకిడితో కుడికివూరింది. 'కుడి ఎడమైతే' పాట జ్ఞాపకం వచ్చి నవ్వు కున్నాడు. మనసు మంజుల చుట్టూ పరి భ్రమిస్తూంటే, ఆలోచనలు వినువీధిలో ఉరకలు వేస్తూంటే ఓ కారు చప్పుడు అతన్ని బాహ్య స్మృతిలోకి లాక్కువచ్చింది.

మెరుపు తీగలాంటి రేఖ కారుదిగి వయ్యా రంగా అతనివంక వడిచింది. ఆమెకు తెలుసు —తన ప్రణయమూర్తి, కృష్ణ మూర్తి, ఆవేళప్పుడు ఎక్కడుంటాడో. అందుకే వెతు క్కుంటూ వచ్చింది. అతని భావ సమాధికి అంత రాయం కలిగింది. అందమైన పాలరాతి విగ్ర హంలా అతని ఎదురుగుండా కూర్చుంది రేఖ. ఎవరో పిల్లలు కట్టుకున్న పిట్టగూడు చెదర గొట్టాడు కృష్ణమూర్తి.

"మూర్తీ!" అని పిలిచింది ప్రేమకు శబ్ద రూపమిస్తూ. జవాబుగా అతను నిర్లిప్తంగా నవ్వాడు. ఎప్పటికి మల్లేనే ఆమె ఆశగా చూసింది. విగ్రహాన్ని కొనగోటితో కూల్చి

పండిన కోపం

చిత్రం—సాగి జానకిరామరాజు (తంగేడు)

వేయగల చూపు.

సభ్యత, సంస్కారంగల స్త్రీ తన భావాలకు అంతకన్నా చక్కని రూపం ఇవ్వగలదు. మూర్తి గ్రహించాడు. కాని చలించలేదు. ఈనాడు కాదు. ఏనాడైనా అంతే.

ఆమెమీద జాలీ, తనమీద కోపమూ కలి గాయి మూర్తికి.

"మూర్తీ! ఇంకా ఇక్కడే కూర్చున్నావా? మరిచిపోలేదుకదా!"

"ఏమిటీ?"

"హయ్యో రాత! అప్పుడే ప్రొఫెసర్ లక్షణా లన్నీ అలవాటు చేసికుంటున్నావు గదూ?"

"ఏమిటో చెప్పు, రేఖా!"

"సినిమా!"

అతను మరిచిపోయాడు నిజంగానే. తన మౌనం ఆమె అంగీకారంగా అర్థం చేసుకు ముంటుంది. ఎందుకు తన కీ దౌర్బల్యం? నిష్క ర్షగా ఎందుకు చెప్పలేకపోతాడు? ఆమెలో ఏ తప్పూ లేదు.

తన మెత్తని మనసే ఆమెలో కోరికల్ని పెంచింది.

పాపం! అమృతభాండం లాంటి నిశ్చలతను ఎలా కల్లోలితం చేయడం? నిజంలోని చేదును ఆమె కెలా రుచి చూపించడం?

ఓ సిగరెట్టు వెలిగించి దీర్ఘంగా ఆలో చించాడు మూర్తి. ఈ ఆలోచనలు కలవాడి కంటే నిజంగా మూర్ఖుడు సంతోషంగా ఉండగలడు. తాను ఆమెలో ఆశలను రగు ల్కొల్పితే క్షంతవ్యుడు. అదీ తాను చెప్పలేని, ఆమె గ్రహించలేని బాధ.

ఆమెవంక చూచాడు మూర్తి. ఆమె అందం భాష కందదు. ఒక విధంగా మంజులలో లేని లావణ్యం రేఖలో ఉంది. దాన్ని తాను కేవలం అభినందించి ఆనందించగలడు.

మూర్తి సిగరెట్టు పొగ వదిలాడు. సందేహం లేదు. రేఖను పెళ్ళి చేసికున్న యువకుడు స్వర్గ సౌఖ్యా న్ననుభవిస్తాడు. సౌఖ్యానికి నిర్వచనమూ, ఆనందానికి పరమావధీ తెలిస్తే తానూ, రేఖా కలిసి ఇవాళ సినిమాకు వెళ్ళాలి. కానీ, తన హృద యం కుంచించుకుపోతున్నది. చుట్టూ గిరి గీసు కుంది.

రేఖ అమాయికంగా నవ్వింది, మూర్తి కళ్ళ ల్లోకి చూస్తూ. అభ్యంతరంగా సిగరెట్టు పొగతో ఇద్దరి మధ్యగల శూన్యంలో తెరవేశాడు మూర్తి. ఆమెమీది సానుభూతిని భరించలేక తల పక్కకు తిప్పుకున్నాడు.

"అరె! ఫైవ్ థర్టీ! మూర్తీ, హరీయప్!"

తాను జవాబు చెప్పలేదు. ఈ అసమర్థతను ఎప్పుడూ పాజిటివ్ కోణంలోనుంచి చూస్తుంది రేఖ.

'నేను రాలేను, రేఖా' అనడంకంటే ఆమెను ఓ కత్తితో పొడిచి చంపితే ఆమె హాయిగా ప్రాణం వదలగలదు. ఎన్నడైనా అలా అనక తప్పదు. తన జీవితంలో ఒక్కసారి మొహమాటాన్ని మరిచి

ఆ మాట అనేశాడు.

రేఖలో ఉప్పెనలా ముంచుకువచ్చింది దుఃఖం. అయినా నిబ్బరంగా తన హృదయాన్ని విప్పి అతనిముందు పెట్టింది.

ఆమె తనను ప్రేమిస్తున్నది అందుకే...

* * * *

ఆ సాయంకాలం—

ఓ వంక చంద్రోదయం. ఓ వంక సూర్యాస్తమయం. రెంటికీమధ్య అనంతమైన ఆకాశం ఓ కళాఖండంలా చెప్పలేనన్ని వర్ణాలతో ప్రకాశిస్తున్నది. రేఖ ఒంటి కాంతిలా, ప్రకృతి ఎరుపో, పసుపో నిర్ణయించరాని రంగును పులుముకుంది.

డాబా పిట్టగోడమీద మోచేతులానించి చెక్కిళ్ళను అరచేతుల్లో దాచుకుని, నెన్నొసట దోబూచులాడే నీలాలకాల్ని మునువేళ్ళతో సవరించుకుంటూంది రేఖ. ఆమెలో పరువులు తీసే భావాలను ఎవరైనా ఓ మహాకవి చూడగలిగితే మహా కావ్యాన్ని సృష్టిస్తాడు. ఉన్నతమైన వక్షం ఉచ్ఛ్వాస నిశ్వాసాల బరువుతో ఊగిపడుతున్నది.

కృష్ణమూర్తిని తలుచుకుంటేచాలు. ఆమెలో వేయి వేణువులు కలిసి మధురసంగీతాన్ని ధ్వనింపజేస్తాయి. ఎందుకో? కారణం చెప్పమంటే ఆమె ఊహకందదు.

ఈ విశాల ప్రపంచంలో ఎందరు అందగాళ్ళు? ఎందరు కోటీశ్వరులు? ఎందరు సహృదయులు? కాని...

గుంపులు గుంపులుగా పక్షు లెగిరిపోతున్నాయి.

రేఖ అర్ధనిమీలితంగా వాటివంక చూస్తున్నది.

ఆమాటకు వస్తే మధుమూర్తికేం తక్కువ? యువతులను పులకరింపజేసే రూపం, రాజ్యాలేలగల సంపద, దానికి తగ్గ ధీరోదాత్తత.

సృష్టిలో అన్నిటికంటే విచిత్రమైన వస్తువేదీ? అని ఎవరేనా ప్రశ్నిస్తే నిస్సంకోచంగా జవాబు చెబుతుంది రేఖ—'హృదయం' అని. మధుమూర్తికి ఈ సిద్ధాంతం మాత్రం అర్థం కాలేదు. కాదు కూడానేమో! అది అతని పి. హెచ్. డి. జ్ఞానంకన్నా అతీతమైంది.

'జీవితం నీడైనప్పుడు ఆనందంగా ఉండు; మృత్యువునుంచి ఎవరూ తప్పించుకోలేరు' అని ఓ ఇంగ్లీషు కవి చెప్పిన వాక్యాలను తనమేరకు సవరించుకున్నాడు మధుమూర్తి—'రేఖ నీడైనప్పుడు.....' అని. అతని దృష్టిలో జీవితమంటే రేఖ!

పశువులు తమ బసలకు చేరుకుంటున్నాయి.

వాటి బ్రతు కెంత హాయి ! అనుకుంది రేఖ. ఆశలూ, ఆదర్శాలూ, అభిరుచులూ మనిషి చుట్టూ పాతుకుపోయిన కటకటాలు. వాటి నుంచి తప్పించుకున్ననాడు అతడు విముక్తుడు. అడుగుల సవ్వడి విని వెనుదిరిగి చూచింది రేఖ—మధుమూర్తి! చిరునవ్వు చిందిస్తూ, ఠీవిగా నడిచివచ్చి సోఫా నలంకరించాడు. రావడంలో అతని తప్పేమీలేదు. ప్రతి వ్యక్తి తన పరిధుల్లోనే ఆలోచించకుండా ఎదుటి వ్యక్తి దృష్ట్యా ఆలోచించడం నేర్చుకుంటే ప్రపంచంలో ఇన్ని సమస్య లుండేవి కావేమో! ఆత్మలకు కళ్ళున్నా, కళ్ళకు మనసున్నా ఎంత బావుణ్ను! అలా ఉంటే మధుమూర్తి ఇలా వచ్చేవాడా?

కోటుకు అమర్చబడ్డ గులాబీని ఊడదీసి అలవోకగా వాసన చూస్తూ అన్నాడు—"రేఖా! రేపే ప్రయాణం"—అని.

ఎక్కడికీ, ఎందుకూ, ఎవరూ అని ప్రశ్నల పరంపర కురిపించి, కుతూహలపడాలని అతని ఆశయం. ఈ చిన్న విషయంలో అతన్ని నిరుత్సాహపరచడం ఆమె కిష్టంలేదు. అడిగింది.

"చెప్పుకో చూద్దాం."

ఇలా మాటల్ని పెంచడం ఉత్సాహంగల వాళ్ళ లక్షణం. జవాబు చెప్పకుండా "రంగయ్యా! కాఫీ తీసుకురా" అంటూ కేక వేసింది. మనసుకు ఏ విషయాన్నైనా ఊహించే స్వాతంత్ర్యముంది. కాని బహిర్గతంచేసే అధికార మెక్కడిది? 'నీవూ, నేనూ కలిసి, మనం' అని సమాధానం చెప్పి కిసుక్కున నవ్వి చిరుసిగ్గుతో అతనివంక చూస్తే అత నెంత సంతోషిస్తాడో తనకు తెలుసు. కాని.... ఈ కాని అనే శబ్దం భాషలో ఎంత సందిగ్ధాన్ని సృష్టిస్తూంటుందో కదా! 'చెప్పుకో చూద్దాం'కు జవాబు చెప్పవలసిన బాధ్యత తనమీా దుంది. ఆమెలోని సహన శక్తి, మొహమాటమూ కలిసి మధుమూర్తిలాంటి యువకుడు ప్రయాణం చేయదగిన ప్రదేశం కోసం గాలించాయి.

"హంపీ!" అంది చివరికి.

"కాదు—కాశ్మీర్‌కి" అన్నాడు ఆమె ఓటమిని ఎత్తిచూపుతూ.

కూరడాలకీ, తీరడాలకీ మధ్య ఎన్ని తరాల నుంచి వస్తున్నదో ఈ శత్రుత్వం? పేద వాళ్ళు దురభిప్రాయపడతారు— 'ధనవంతులకు తీరని కోరికలంటూ వుండ'వని. అదెంత పొరపాటో రేఖ చక్కగా నిరూపిస్తుంది.

'క్షమించు, మధూ! నేను రాలేను ' అంటే అత నెంత బాధపడతాడు! ఎంత కుమిలిపోతాడు! కాని నిస్సహాయంగా అలా అనాలి. అనక తప్పదు. అందుకే అనేసింది కూడా.

ఆడవాళ్ళకు ఎన్ని బాధలు వచ్చినా కన్నీటితో వాటినుంచి విముక్తిని సాధిస్తారు. కాని, మధుమూర్తి దురదృష్టవంతుడు. మనసారా ఏడుద్దామనుకున్నాడు. సాధ్యంకాక ఆ పనిని మనసు కప్పగించాడు.

అత నెదురుగుండా ఉన్న రేఖ ఎంత బావుందో అతని మదుటమున్న రేఖ అంత చెడుగా ఉంది.

* * *

మంజుల గాఢంగా నిద్రపోతున్నది.
బయట వెన్నెల కాస్తూనే ఉంది.
తలుపు కిర్రుమని చప్పుడైంది.



ఆక్టర్ లానీ మాన్యుమెంట్
(కలకత్తా)
ఫోటో—జి. వి. నాగేశ్వరరావు (కలకత్తా-43)

బెడ్‌లైటు వెలుగుతూనే ఉంది.

ఈ నిర్భాగ్యుల కథంతా తనకు తెలుసు. అయినా సత్యమూర్తి తన హృదయాన్ని చదవగలడు. ఆ నమ్మకం తనకుంది.

కాని, కృష్ణమూర్తి?

మధును కాదన్న రేఖ, రేఖను ధిక్కరించిన కృష్ణమూర్తి—అంటే అతనికి ఇద్దరి వ్యక్తుల విలువచేసే డిమాండుంది. రక్త బాంధవ్యాన్నలా ఉంచి, అతనిపై తనకో అభిమానమూ ఉంది. అలాటి కృష్ణమూర్తికీ, బికారి సత్యమూర్తికీ ఎక్కడి సామ్యం? సంస్కృతం చెప్పడానికి సత్యమూర్తి వస్తాడో, సత్యమూర్తి కోసమే తాను సంస్కృతం చదువుకుంటున్నదో తనకు తెలీదు.

పక్షులు రెక్కలు విదిలించాయి.

ఈ సృష్టి వైచిత్రిని తా నెలా అర్థం చేసుకుంటుంది? మానవజాతి అంతా ఒకటే. కాని మనిషికీ, మనిషికీ మధ్య ఎంత భిన్నత? తనను భార్యగా ఆరాధించే ఏ మూర్తయితే తన కేమిటి? కాని తా నంగీకరిస్తుందా?

పెళ్ళి అనేది సాంఘిక బంధం. సత్యమూర్తి మానసిక బంధం. సమాజం తనకు కృష్ణమూర్తిని 'ఆఫర్' చేస్తున్నది, తన కొక మనసూ, ప్రత్యేక వ్యక్తిత్వమూ ఉన్నా. తాను సంఘంలో నివసిస్తున్నది. తాను ఎంత సంఘంలో నివసించినా, తనకు ప్రత్యేకమైన అభిరుచులుఉన్నాయి. దేనికి ప్రాధాన్యం? ఈ మూర్తిద్వయం ఘర్షణ పడడానికి తన హృదయం ఓ రణరంగంగా మారిపోయిందేం?

గుండెబలం పుంజుకుని కచ్చితంగా ఓ నిర్ణయానికి రాక తప్పదు. దేవుడు సుఖ దుఃఖాల్లో ఓ సమానత్వాన్ని నెలకొల్పాడు. ఆ పద్ధతిని ఒకడు దుఃఖిస్తేనే ఇంకొకడికి సుఖం దక్కుతుంది. అబ్బ! ప్రేమ అనే పదార్థంలో ఇంత



చంక్రమణం

సంకుచితత్వమూ, స్వార్థపరత్వమూ ఉన్నాయన్నమాట. మరి అంతకంటే ఉత్కృష్టమైంది లేదని చెబుతారే!

గాలిలో చల్లదనం హెచ్చింది.

మంజుల గాఢంగా నిద్రిస్తున్నది.

పక్షులు రెక్కలు విదిలించడం మానుకున్నాయి.

వెన్నెల ప్రసరిస్తూనే ఉంది.

తలుపు రెక్క కిర్రుమని చప్పుడైంది.

'టక్'మని బెడ్‌లైటు ఆరిపోయింది.

'ఖంగు'న మంచినీళ్ళ గ్లాసు కిందపడింది.

మంజుల కళ్ళు తెరిచింది.

చీకటి!

కళ్ళు నులుముకుంది.

టేబుల్‌మీది పుస్తకాలు ధడేల్‌మని క్రింద పడ్డాయి.

కిటికీగుండా ప్రసరిస్తున్న వెన్నెల నలు పెక్కింది.

ఆ నలుపును తేరిపార చూసింది మంజుల.

ఓ 'మనిషి'గా పోల్చుకుంది.

ఆమె గుండె జల్లుమంది.

కేక వేయబోయింది. గుండె పెగల్లేదు.

ధైర్యాన్ని పుంజుకుని నిశ్శబ్దంగా లేచింది.

లైట్ స్విచ్ వేసింది.

ఆ మనిషి చేతిలో నగల పెట్టె!

అతను సత్యమూర్తి!!

అదే గంభీరమైన రూపం, సంస్కారం ఉట్టిపడే చూపు. తనకళ్ళను తానే నమ్మలేకపోయింది, మంజుల. ఆశ్చర్యమూ, కోపమూ, దుఃఖమూ, అవమానమూ, ఉక్రోషమూ అన్నీ కలిసి ఆమెలో సుళ్ళు తిరగడం ప్రారంభించాయి. ఒక క్షణం సేపు కళ్ళు చూచే జ్ఞానాన్నీ, మెదడు ఆలోచించే శక్తినీ కోల్పోయాయి.

'సత్యమూర్తీ!' అనబోయింది.

'ఛీ!' అని ఆమె హృదయం మూగగా ధ్వనించింది. న్యాయస్థానం ముందు అపరాధిలా తల వంచుకుని నించున్నాడు సత్యమూర్తి. ఆమెలో అగ్నిపర్వతంలా ఉబికింది దుఃఖం.

"ఏ..మి...టి... ది ....మే...స్టా...రూ...?" ఒక్కొక్క అక్షరమూ పాతాళంనుంచి పెకలిస్తున్నట్టుగా, గుండె పగిలేలా, గద్గదంగా అనేసింది.

"నన్ను పరీక్షించడానికి వచ్చారా?"

సత్యమూర్తి దీనంగా చూచాడు.

"ఈ దోషిని క్షమించండి, మంజులాదేవీ!" గంభీరంగా అన్నాడు.

ఎంత సులువు, క్షమించమనడం!

అందరిలా తానూ పుట్టాడు. కాని అందరిలా జీవించే భాగ్యం తన కెందు కుండగూడదు? అందరిలా సుఖపడే హక్కు తన కెందుకు లేదు?

మంజుల కోపం పట్టలేకపోయింది. "ఇంత నీచానికి దిగజారతా రనుకోలేదు మేస్టారూ?" అన్నది బాధగా.

"నాకు దొంగతనం చేయడమే ధ్యేయం కాదు, మంజులగారూ. జరిగేదీ, జరిగిందీ, జరగాల్సిందీ విధి రాసిన పుస్తకంలోని సిద్ధాంతాలు. వాటిల్లో ఇదో అచ్చుతప్పు. దానికి నా బాధ్యత ఏమీలేదు. అయినా నన్ను క్షమించండి."

"మీకు కావాలంటే ఈ నగలే కాదు, నా సర్వస్వాన్నీ అర్పించేద్దునుగా?"

"అడగడానికి స్వాభిమానం అడ్డొస్తుందని మీకు తెలీదు."

"ఐతే ఈ గౌరవప్రదమైన దొంగతనాన్నే ఎన్నుకున్నా రన్నమాట."

"నన్నుమాటలతో ఖూనీ చేయకండి,మంజులాదేవి! నగలు దక్కడం, లేదా జెయిలుకి వెళ్ళడం. ఈ రెండు ప్రయోజనాల్లో ఏ ఒక్కటి సఫలమైనా నేను ధన్యుణ్ణే."

"రెండూ కాకపోతే?"

"మిగిలేది నిరాశ."

"అంటే?"

"మీదగ్గర దాపరిక మెందుకు?" అంటూ కిటికీగుండా అవలికి చూస్తూ చెప్పడం సాగించాడు సత్యమూర్తి.

"ఆమెని — అంటే మాధురిని—ప్రాణప్రదంగా ప్రేమించాను. ఎన్నో కలలు కన్నాను. కాని ఆమె మీలాగా కలవారి బిడ్డ, మంజులాదేవీ. డబ్బులేదనీ, నేనో బికారిననీ కసిరికొట్టింది."

ఆ మాటల్లోని ప్రతి అక్షరమూ బల్లెమై ఆమెను చీల్చివేస్తున్నాయి. మనసుపడ్డ మగవాడు దొంగైనా ఆడది క్షమించగలదు. కాని...

"అంతకంటే ఏం చేయను? ఆమెకోసం ధనవంతుణ్ణి కావాలని ఓ రిత్త కోరిక కోరాను. ఆమెకోసం, ఎలాటి కష్టాన్నైనా, ఆనందంగా, సహృదయంగా స్వీకరించడానికే నేను బ్రతుకుతాను."

మంజులలో చైతన్యం నశించిపోయింది.

"ఆమె నాకు దక్కుతుం దంటారా, మంజులగారూ?" బాధగా పెకలించా డా మాటలను గుండె లోతుల్లోంచి.

చెట్టుమీది పక్షి రెక్కలు విదిలిస్తూ మరో చెట్టుమీదకు ఎగిరిపోయింది.

రివ్వున గాలి వీచింది.

వెన్నెల ప్రసరిస్తూనే ఉంది.

లైటు వెలుగుతున్నది.

మంజుల నిద్రలాంటి మెలకువలో పీడకల కంటూంది.

ఈ కథ ఎలా అంతమవ్వాలి!!

మాధురి, మధుమూర్తిని ప్రేమిస్తేగాని ఈ కథకు విముక్తి లేదేమో! ★

నిరీక్షణ

చిత్రం-వీరశెట్టి అచ్యుతరావు (పుష్పేటిక్కుట)

అనాధ

...తప్పు, నిప్పు సమానమంటారు. చూసి తాకినా, చూడక తాకినా, నిప్పు కాల్చుతుంది. అలాగే తెలిసి చేసినా, తెలియక చేసినా, తప్పు తప్పే దానికి మనమేర్పరుచుకొన్న "శిక్షాస్మృతి"లో అతి ప్రాధాన్యం. ప్రతిజీవికి నేరం చేయకూడదనే భావం ఒకటియుంది. కాని అదిచేయడానికి హేతువులైన పరిస్థితుల ప్రభావాలు, వాని ప్రాబల్యం లోకదృష్టికి అనవసరం. మనిషిలోని మంచితనం తరిగిపోవడానికి కారణం ఎదుటివారి అసహనమే. ఈ కారణ జాతాలు, ఎంతటి చేయరాని కార్యమైనా చేయిస్తుంది......

శారదా ఆక్టు అమలులోకి వచ్చిం తర్వాతే సుధారాణి పెళ్ళి జరిగిపోయింది. అయినా దైవం ప్రతికూలించింది. సుధారాణి, బాలవితంతువు. ఆమెకు భర్త రూపం కలా మాత్రంగానైనా తెలియదు. పరికిణీలలో ఉన్న సుధమనస్సు నొవ్వకూడదని సుమంగళి చిహ్నాలు ధరించినా, యింట్లో ఎవరూ ఏమీ పట్టించుకోలేదు. కానీ, యిప్పటి పరిస్థితి వేరు. తల్లి మరణించడంతో, పిన్ని యింట్లో కాలు పెట్టింది. తన ఎత్తుబిడ్డను చూస్తూనే పిన్ని సాధించడం మొదలెట్టింది. అయినా, సుధ సహనం కోల్పోలేదు. ఒకనాడు సుధ, మొహం కడుక్కుని [illegible] తిలకాన్ని ధరించి, తనకిష్టమైన మల్లెపూల దండను జడలో పెట్టుకుంటోంది. అటుగా వచ్చిన పిన్ని వింతగా తన్ను చూస్తూ "అదేమిటే! బొత్తిగా చెడిపోతున్నావ్. ఆ పూలు, బొట్టు పెట్టుకోమని ఎవరు చెప్పారు నీకు? తీసి అవతల పారేయ్. మొగుడు పోయిందానికి ఈసొగసేమిటి?" అంటూ ఆదరాబాదరాగా పిన్నే బొట్టుచెరిపి పూలు తీసిపారేసింది. ఈ సంఘటన సుధారాణి హృదయంలో కెలికింది. నోటమ్మట మాటరాక అలానే నుంచుండిపోయింది. కట్టలు తెంచుకుని కన్నీరు ప్రవహిస్తూంటే చరచరా గదిలోకి వెళ్ళి దిండులో తలదూర్చి ఏడ్చింది.

సుధారాణి స్కూలుకు వెళ్ళడం మానుకుంది. గడప దాటకూడదని పిన్ని శాసనం. ఇంట్లోనే తులసిచెట్టు దగ్గర కూర్చొని పూజలు చేయాలి. ఏ రామాయణమో? భాగవతమో?

గొల్లపల్లి పట్టాభిరామశర్మ

నిత్యం పారాయణ చేయాలి. ఇంట్లోని నవలలను పొయ్యిరాజెయ్యడానికి ఉపయోగించుకుంది పిన్ని. భగవంతుడిచ్చిన కవితాకళను ఉపసంహరించుకొని, కలాన్ని గూటిలో పెట్టడం సుధారాణికి విసుగుజనించింది. కూతురి అవస్థను చూడలేక ఇంట్లోనే చదువు చెప్పడానికి మేష్టారును కుదిర్చాడు తండ్రి. ఈ అవకాశాన్ని పిన్ని జార విడుచుకోలేదు. పొద్దస్తమానుతమనే చెక్ చేయడం, మధ్య మధ్య సాధించడం పరిపాటయింది.

ఒకనాడు సుధారాణి వంటింట్లో అన్నీ సర్ది పెట్టి, తన గదిలోకి వెళ్తుంటే వెన్నెల గదిలోంచి గుసగుసలు వినిపించినయి. సుధ తల్లి పున్నామకొని కుతూహలంతో వింటోంది.

"ఏమండీ! ....మిమ్మల్నే!... అలా చూస్తారేం? దిష్టిబొమ్మలా!". ఇది విన్నారా! మీ సుధారాణిగారు ఏం చేస్తున్నారో? చదువు చెప్పడానికి వచ్చే ఆ పోకిల్లాగాడితో సినిమాకి వెళ్ళిందిట. బాల్కనీలోంచి దిగుతూంటే సుందరమ్మత్త చూసిందట. పేరంటానికి వెళ్ళవచ్చిలోగా యింత చేసింది. లేకుంటేనా!" ఉల్లుక్కొరికింది కసిగా. "నీకెంత కోపం దేనికీ దానిమీద. మురళి వెళ్తే, వెళ్ళింది." అన్నాడు నాన్న. "ఏమో! బాబూ అది ఏ వాగులో పోతే నాకేం? ఇంటికి వచ్చే అప్రతిష్ట ఎలాగూ వస్తుంది" ఇక వినలేకపోయింది సుధారాణి.

......నా జీవితమే నాకు భారమనిపిస్తోంది. ఈ బరువు బాధ్యతను నెత్తిన పెట్టుకొని ఎంతదూరం వెళ్ళగలను. ఆ దూరము ఎక్కడ అంతమౌతుంది. అంతవరకూ నేను సహనంతో ఉండగలనా? కర్తవ్యం మృగ్యమైంది. శూన్యనృత్యాలతో ఎలా ఎంతసేపు గడిపానో?........."సుధా" అన్నయ్య పిలుపుతో ఉలికిపడి చూసింది. "ఏమిటే ఆ వెర్రి చూపు క్రింద కూర్చునావేం? ఏడుస్తున్నావా పిచ్చిపిల్ల. ఎందుకా ఏడుపు?" తడిసిన చెక్కిళ్ళను అరచేత్తో తుడుస్తూ అన్నాడు మురళి. ఇక ఆపుకోలేకపోయింది "అన్నయ్యా!" అని గుండెల్లో వాలిపోయింది.........

"ఈ స్వార్థ ప్రపంచంలో ఈ నిరర్థక నిరస జీవితాన్ని లాగలేనన్నయ్యా! శ్రమించాను. నాకు విశ్రాంతి అవసరము శాశ్వతంగా విశ్రమించదలచుకొన్నాను" "సుధా!... ఏమిటా మాటలు" గద్దింపుగా అన్నాడు. కానీ, మురళి గొంతు బొంగురుపోయింది. "సుధా! రచనలవల్ల ఒకరికి బుద్ధిచెప్పగలిగే నీవేనా జీవిత భారాన్ని మోయలేనంటున్నది? ఇదిగో చూడు! నీవు రాసిన కథకు ఎ. శ్రీధర పాఠకుని లేఖ 'నిజానికి జీవితంలో పోగొట్టుకునేది ఏదీ ఉండదు ఏదో పోగొట్టుకున్నామనే భావనతో జీవితాంతం కృంగి కృశించి నశించడం బుద్ధితెలివితక్కువ. మనిషి విలువలను బట్టి, మంచితనం బట్టి రాణింపు పొందుతాడు. మనిషి మనిషిగా బ్రతకడం నేర్చుకోవాలి. జీవితం నిండుగా చేసుకోవాలి? తను అనుభవించే బాధలన్నీ తనకొరకే సృష్టించి పెట్టుకోవద్దు. ఆ బాధలను మధుర అనుభూతిగా అనుభవిస్తే జీవితం తేలిక అవుతుంది — మీరు వ్రాసిన ఈ వాక్యాలు నా జీర్ణ జీవితాన్ని అంతమొందించి రమ్య

జీవితాన్నే ప్రసాదించాయి. మీకు నా ధన్యవాదములు' ఆ ఉత్తరాన్ని చదివిన సుధారాణికి ఏదో నూర్పు కన్పించింది.

"అన్నయ్యా! నిజంగా నాకీ ఉత్తరం కనువిప్పింది ప్రతిజీవికి తన ప్రాణాల మీద తీపి ఉంటుంది. నేనెలాంటి

అఘాయిత్యాన్ని తలపెట్టను అది నాలోని బలహీనత, అంత ధైర్యం నాలో లేదుకూడా.

* * *

మురళి కనులు అశ్రువులతో ఆర్ద్రమయాయి. చెల్లాయి ఫోటోను తదేకంగా చూస్తూ శాంతితో యిలా అన్నాడు. "ఒకనాటి రాత్రి సుధ అదృశ్యమైంది. అనుకోని ఈ అవాంతర సంఘటనకు నాన్న బెంగతో మంచం పట్టాడు. రోజులు భారంగా గడుస్తున్నాయి. ఒకనాడు హఠాత్తుగా పేపర్లో, చెల్లాయి ఫోటోతోసహా రైలు ప్రమాదంలో చనిపోయినట్టు ప్రకటించబడింది. తరువాత కొన్ని మాసాలే బ్రతికాడు నాన్న. తరువాత నేను మద్రాసుకు వెళ్ళి డాక్టర్ వృత్తిలో జీవితం గడుపుతూన్నా అనుకోకుండా ఆరేళ్ళు గడిచాయి. ఇంచుమించు సుధను మర్చిపోయాను. తిరిగి ఈనాడు నిన్ను చూసిన నుండీ, అవ్యక్తంగా ఉన్న సోదరిప్రేమ నాలో ప్రవహించింది. నిన్ను చూస్తూంటే మా సుధను చూస్తున్నట్టే ఏదో అనుభూతిని పొందుతున్నాను. ఇకనుండి నీవు నా చెల్లాయివే!" శాంతి ఆ నిశ్చల ప్రేమ వారిధిలో ఓలలాడింది. అకస్మాత్తుగా, శాంతి కళ్ళుకూడా చెమర్చాయి. మనసులోని వ్యధను మంచివారితో చెప్పుకుంటే కొంత భారం తగ్గినట్టనిపిస్తుంది శాంతికూడా తనజీవిత చరిత్రను క్లుప్తంగా చెప్పింది.

2

హృదయం విప్పి మాట్లాడకునే వారిని, వారి మంచితనాన్ని గ్రహించకుండా, లేనివి కల్పించి, అపార్థం చేసుకుని అవమానించే ప్రబుద్ధులు అక్కడక్కడా తారసిస్తారు ఎదుటివారి మనస్సు గాయపరచడమే వారి ధ్యేయం. ఈర్ష్యాసూయలు వారి కందుబాటులో ఉంటవి. ఈ కోవకు చెందినదే మేట్రన్ మంగమ్మ. తనకున్న అధికారాన్ని తనక్రింది వారిమీద చెలాయిస్తుంటారు—ఇంట్లో అత్తగారు కోడలిమీద సాధించినట్టు ఆడబడుచులు వదినెలమీద అలిగినట్టు, శానిటోరియంలో కూడా తన గయ్యాళి పాత్రను పోషిస్తుంది మంగమ్మ

వార్డులోని రోగులను ఓసారి పరామర్శించి, గదిలోకి వెళ్తున్న శాంతికి మేట్రన్ నుంచి కాల్ వచ్చింది. తత్తరపడుతూనే శాంతి, మేట్రన్ గదిలోకి అడుగు పెట్టింది. ఎదురుగా, బొద్దుగా, మహంకాళి విగ్రహంలా కూర్చొంది మేట్రన్. ఇంకా నలుగురైదుగురు సిస్టర్లు కూడా కూర్చొని ఉన్నారు. అంతా తనవైపే ఆత్రంతో చూడడం గమనించింది శాంతి. మేట్రన్ గంభీరంగా ఏదో వ్రాస్తోంది.

"గుడ్ మార్నింగ్ మేడమ్" అంది మేట్రన్ శాంతి కళ్ళలోకి గుచ్చి చూస్తూ, "ఈ మార్నింగ్ లేటెం గానీ, వార్డు నెంబర్ ఫైవ్‌లోకి వెళ్ళావా ?
"లేదు" "అయ్యో! ఎందుకు వెళ్ళ లేదూ! ఆ బెడ్ పేషంట్ నీకోసం కన్నులు కాచేలా చూస్తుంటాడు.'' ఓ సిస్టర్ వెటకారంగా నవ్వుతూ అంది. శాంతికి కోపం వచ్చింది కానీ, అది సమయం కాదనుకుని నిగ్రహించుకుంది.
శాంతి "అతను మీ..." మధ్యలోనే ఆపేసింది ఓ నర్స్ "భర్త కాదు లేవే 'పప' అని తలిలించుకుంటే బాగుం టుంది" ఎత్తుపళ్ళన్నీ కనిపించేలా నవ్వుతూ అందో సిస్టర్. మిగతా వాళ్లు యథాశక్తి హాస్యాన్ని ప్రకటించారు. శాంతి కన్నుల్లో నీరు తిరిగింది. ఆమె శరీరం కోపంతో కంపించింది. అయినా తమాయించుకుని, "ఎక్స్క్యూజ్ మీ మేడమ్" అని గిరుక్కున తిరిగి గది లోకి వెళ్ళిపోయింది.

సాటి వ్యక్తిపై సానుభూతి చూప డం తన నేరమా ? మరి, వీళ్ళంతా, దానిని, అతినీచంగా గణించి రంకు కడతారేం ? అసలు నర్స్ జీవితమే అంతగదా ! ప్రతి రోగిని ఆప్యా యంతో పల్కరించి, వారిని సాధ్య మైనంతవరకు మానసిక బాధలనుంచి విముక్తి చేయాలి. ఆ వ్యథ మాను కుంటేనే రోగం నయమవుతుంది. మరి తను ఆ విధంగా ప్రవర్తిస్తే వీళ్ళంతా

ఛీ సంకుచితులు. వార్డు మధ్యలోని గడియారం 12 గం॥ సూచించింది. శాంతి, బెడ్ షెల్ఫ్‌లోని, ఓ బ్రెడ్ తీసుకొని, దానిపై కొంచెం వెన్న కూడా పెట్టుకొని పదమూడో నంబర్ బెడ్ వద్దకు వెళ్ళింది. ఆ పేషంట్ ముసలివాడు వేదాంతి. కళ్ళుమూసు కొని ఏదో కీర్తన పాడుకుంటున్నాడు. శాంతి ముగ్ధురాలై అలాగే నుంచొని వింటోంది అప్రయత్నంగా ఆ మూసిన కళ్ళనుంచి వెచ్చని నీటి బొట్లు చెంపల మీదికి జారాయి.

"తాతా!" శాంతి సౌమ్యంగా పిలిచింది కళ్లు తెరచిన తాతకు ఎదురుగా శాంతి, రొట్టెతో అన్న పూర్ణలా కనిపించింది. తాత, ఊచ ల్లాంటి తన చేతులు రెండూ పైకెత్తి నమస్కరించాడు. శాంతి ప్రతి నమస్కారం చేస్తూనే రొట్టెఅందించి, పదహారో నెంబర్ బెడ్ వైపుకి వెళ్ళింది తాత, శాంతి దిక్కు చూస్తూ మరో సారి నమస్కరించి, "కృపామయివి నీకు శుభం కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. మనసులో అనుకు న్నాడు

పదహారో నెంబర్ బెడ్ పేషెంటు మధుమూర్తి శాంతిని చూస్తూనే "గుడ్ నైట్" మేడమ్ డాక్టరేమ న్నాడు? డిస్‌ఛార్జ్ ఎప్పుడు చేస్తా

కుట?" అతని కంఠంలో ఆతురత ధ్వనించింది. శాంతి అతనికేసి చూసి, నిర్లిప్తంగా "ఎల్లుండి" అంది. అతడు తృప్తిగా కళ్ళు మూసుకొని ఏదో ఆలోచించుకుంటున్నాడు. శాంతి భారంగా అడుగులు వేసుకుంటూ తనగదిలోకి వెళ్ళిపోయింది. ఆనాటి రాత్రి శాంతి తన జీవిత చరిత్రను సింహావలోకనం చేసుకుంది.

* * *

.......ఆనాటి సంఘటన తనకింకా జ్ఞాపకముంది. బహుశః శాంతి తన జీవితాంతం కూడా మరవలేదేమో! తన కప్పుడు పదేళ్ళుండొచ్చు. మధు, సుగుణ, తను కలసి ప్రక్క వీధిలో ఆడుకునేవాళ్ళు. కలిసే బడికి రోజూ వెళ్ళేవాళ్ళు. ఆనాడు ఆదివారము .... తనపుట్టినరోజు ఇంట్లో అంతా కోలాహలంగా ఉంది. పెందరాళే లేచి తలంటుపోసుకొని, క్రొత్త బట్టలు వేసుకొని వీధిలోకి వెళ్ళింది. అమ్మవారి గుడి ముందు మధు, సుగుణ, కనిపించారు. ఆ గుడే ఆటస్థలము. తమలో ఎవ్వరు ముందు వచ్చినా, అక్కడే వెయిట్ చెయ్యాలి. కాని. తన యింటికి వాళ్ళెప్పుడూ రారు. తను వాళ్ళింటికి వెళ్ళ లేదు. తాము ముగ్గురూ గుడిప్రక్కనే వేపచెట్టుకింద కూర్చున్నారు. మధు. సుగుణ, నా వైపే ఆశ్చర్యంతో కళ్ళప్పగించి చూస్తున్నారు. "ఎలా చూస్తారేం! యివ్వాళ్ళ నా పుట్టిన రోజు మా యింట్లో పండుగ చేసుకుంటున్నాము. మా యింటికి మీరు విందుకి రావాలి." అని చెపుతూ జేబులోని మైసూర్ పాక్ పొట్లం తీసి వారికిచ్చింది వారు తప్పకుండా వస్తామని సంతోషంతో కేరుతూ యిళ్ళకి పరుగెత్తారు. కానీ:.....

వెనుకనుంచే వస్తూన్న మధు తండ్రి మధును కేకేసి పిల్చాడు. తను అక్కడే నుంచొని బిక్కుతూ చూస్తూంది. మధు భయపడుతూనే వచ్చాడు చేతిలోని పొట్లం చూసి "అది అవతల పారెయ్" అని గర్జించాడు. కాని మధు పారేయలేదు. మధు తండ్రి కోపంతో, "వెధవా! చెప్పేది నీక్కాదూ" అని మధు వీపు చిల్లేట్లు కొట్టాడు తరువాత తన వైపు అసహ్యంతో చూస్తూ "అన్నీ పాడు సావాసాలే.. నివు చెడిపోయింది చాలక మాపిల్లల్ని చెడగొడుతావా? ఛీ మళ్ళీ మా వాడితో కన్పిస్తే డొక్క చీల్చేస్తా" నంటూ గుడ్లురిమాడు.

తరువాత నాన్నతో చెప్పుకొని తను ఏడ్చింది. నాన్న ఈ విషయం వినడంతో అచేతనుడయ్యాడు. తనెంతవరకైతే రహస్యంగా దాచుకుంటూ వచ్చాడో అది కాస్త వెల్లడవబోతూందని తెలుసుకునేసరికి ఆయన

హృదయం నొచ్చు

తన నెలాగో అనునయించాడు అది యిప్పుడర్థమైంది కులమర్యాద నతిక్రమించి, నాన్న ఓ హరిజనుల పిల్లను వివాహమాడడంతో సంఘం బహిష్కరించింది కులం నుండి వెలివేశారు. నాటి సంఘటనతో తనతో ఏ పిల్లలూ ఆడుకునే వాళ్ళు కాదు. బడిలో ఓ మూలగా తనొక్కతే కూరు నేది

విధి వేసిన గాలంలో మానవుడు చిక్కుకొని నిస్సహాయుడై ఒడ్డున పడ్డ చేపలా కొట్టుకొని ప్రాణాలు వదిలుతాడు. ఒకనాడు తను స్కూలునుండి యింటికి వచ్చేసరికి ఇంట్లో చాలా [illegible]టు. ఏమిటా అని? తను ఆశ్చర్యంతో దారిచేసుకొని లోపలికి వెళ్ళేసరికి నాన్నను నిండుగా కప్పి, పడుకోబెట్టారు.. నాన్న స్నేహితులు ప్రక్కనే విచారంతో కూర్చున్నారు. అప్పుడు తనకర్థమైంది నాన్న చనిపోయినట్టు. నాన్న శవంపైబడి ఏడ్చింది తను.

దహన క్రియలు యథావిధిగా జరిగిపోయాయి. నాన్న స్నేహితుడు తన్ను అనాథ శరణాలయంలో చేర్పించాడు. నాన్న పోయింతరువాత ఈ ఉత్తరం తన కిమ్మన్నాడని ఓ ఉత్తరం రామనాథం తనచేతికిచ్చాడు. చేతులు

చేశాను. ఆ వివరాలను ...
రామనాథం వలన తెలుసుకో. నీ జీవితాన్ని నడి సముద్రంలో ముంచివేసి ఈ లోకంనుండి శాశ్వతంగా మీ అమ్మ దగ్గరకు వెళుతున్నా ...

నీ.

నాన్న"

ఈ విధంగా తన జీవితమార్గంలో యింకో మలుపు తిరిగింది. అనాథ శరణాలయంలో నాకు శాంతి లభించలేదు అయినా, ఇంటర్ వరకు అక్కడే ఉండి చదువుకున్నా. మధు, తనూ ఒకే కాలేజీలో చదువుకునే వాళ్ళు యంలో పూర్తిగా రూపుదిద్దుకుంది. రామనాథం నర్స్ ట్రెయినింగ్‌లో చేరడానికి వలయు సన్నాహాలు పూర్తి చేశాడు. తరువాత తను ట్రయినింగులో చేరింది. తనకు చెందాల్సిన ఆస్తిని రామనాథం కాజేశాడు.

తను ఏకాకి ..అనాథ. ఏమీ చేయలేని అసమర్థురాలు ... గణగణ అలారం మ్రోగడంతో శాంతి ఆలోచనలకు అంతరాయం కలిగింది

3

సంధ్యా సమయం ఆకాశం అరుణ రాగరంజితమైంది. కొండ అవతలికి



"లిల్లీ జాగ్రత్తగా కూచో. నేను కొంచెం స్పీడు పెంచబోతున్నా."

వెళ్ళిపోతూన్న సూర్యుడు, అరవిచ్చిన గులాబీపొట్టవలె కన్పిస్తున్నాడు. హాస్పిటల్ మేడమీద నుంచొని చూస్తూన్న శాంతికి ఆ దృశ్యం ఏదో తెలియని ఆనందాన్ని ప్రసాదిస్తోంది

ఒక్కొక్క వ్యక్తిని చూసినప్పుడు అతన్ని ఇంతవరకెప్పుడో చూసినట్టు అనుభూతి కల్గుతుంది నిజానికి అతన్ని ఎక్కడా, చూడకపోయినా, ఎదుటివారికి మాత్రం తాత్కాలి కానందాన్ని చేకూరుస్తారు. దీనినే పూర్వ జన్మ బంధం అంటారు మన వాళ్ళు. ఈ బంధం ఎంత చిత్రంగా రూపు దిద్దుకుంటుందో చెప్పలేము.

మొట్ట మొదట డాక్టర్ మురళీ కృష్ణ, శాంతిని చూసినప్పుడు తన చెల్లాయిని చూస్తున్నట్లె అనుభూతిని పొందాడు. తన మనశ్శాంతి కొరకు శాంతిని యింట్లో ఉండమని కోరాడు.

ప్రేమించే వ్యక్తి సుగుణాలు, మంచితనం విశేషంగా ఎదుటి వారిని ఆకర్షిస్తుంది. ఈ ఆకర్షణ ఫలితమే ఆత్మీయతకు దారితీయటం.

తన వలన మురళికి మనశ్శాంతి లభిస్తుంది. తనకు మధు కావాలి. అయితేనేం తనకు శాంతి. ఇంటర్ వరకు కలిసి చదువుకొన్న మధు, శాంతితో రియంలోని మధుకాదు ఆ మధుకు ఈ మధుకు మధ్య అగాధం. తనను మధు గుర్తించలేదు కనీసం ఎక్కడో చూచినట్టు కూడా అనుకోడు. ఎలా అనుకుంటాడు? తను విధివంచిత కాల

చీకట్ల భ్రమణంలో నాలుగేళ్ళు నలిగి, నలిగి, కుమిలిపోయి శేష జీవితాన్ని గడుపుతుంది తను. అతనో? మాంచి ఉద్యోగం. అందమైన భార్య ..... ఇక ఆలోచించలేకపోయింది శాంతి. ఇదంతా రామనాధం చేసిన మోసం, వేసిన ఎత్తుగడ, అల్లిన వలలో చిక్కుకుంది. తను కట్టుకున్న యింట్లో తనే బందీ అయినట్టు!.. ఛీ! మిత్రద్రోహి! ఆస్తినంతా, తనపేర వ్రాయించుకోవడమే కాక, తన జీవితాన్నే బలిచేసిన కసాయి. స్వార్థుడు.......మధుకు తన బిడ్డనిచ్చి పెళ్ళిచేద్దామనే అభిప్రాయంతో కుత్సిత బుద్ధితో మధునుండి తన్ను వేరు చేశాడు వానికి తగ్గట్టు దైవం కూడా అనుకూలించలేదు......మధు ఆ పెళ్ళిని తిరస్కరించాడు

క్రింద కారు చప్పుడైంది శాంతి మేడదిగి క్రిందకి వచ్చింది. బయట మునిసిపాలిటీ దీపాలు భారంగా వెలుతున్నాయి. ఆ మసక వెలుతురులో మనుష్యుల నీడలు వికృతంగా కన్పిస్తున్నాయి.

...మధు వెళ్ళి కారులో కూర్చున్నాడు. అతని వెనకే ఓ యువతి డ్రైవింగ్ సీటులో కూర్చొంది. ఆవిడ అతని భార్య కావొచ్చు అనుకుంది శాంతి. కారు వెళ్ళిన దిక్కే చూస్తూ నుంచొంది.

ఆ సమయంలో స్త్రీ సహజమైన రాగ ద్వేషాలు శాంతిని ఆవరించి కలత పెట్టాయి అలా ఎంత సేపు నుంచుందో? ఏమో!! డాక్టరు మురళి పల్కరించడంతో ఈ లోకానికి వచ్చింది శాంతి

ఒంట్లో బాగా లేదని హాస్పటల్‌కు వారం రోజులు సెలవు పెట్టింది.

ఈ వారం రోజులు మధును గురించే ఆలోచనలు. అతడు వ్రాసిన లేఖలను చదువుతూ కాలం గడిపింది వయస్సు మళ్ళిన ఊరవతల కాలం రంగులు మార్చుకుంటుంది మానసికంగా వృద్ధురాలైంది శాంతి చిన్నప్పుడే మాతృహీన అయిన శాంతి హృదయానికి పుట్టుమని పదేళ్లు నిండకుండానే అశని ఘాతంలా వర్ణసాంకర్యం గుచ్చుకొంది. ఆ మానని గాయం అప్పుడప్పుడు మనసును కెలుకుతున్నా. ధైర్యంగా జీవితంలో ఎదురు నిలవాలని ప్రయత్నించింది. కాని, విధి వక్రించింది, పరిస్థితులు పరిహసించాయి.

"పరిస్థితులకు తల ఒగ్గకూడదనీ పురోగమనమే జీవిత లక్ష్యమనీ", ప్రోత్సహించిన, మధు యం. బి. చదవడానికి వెళ్లిపోతూ రాసిన ఆఖరి ఉత్తరం శాంతి యింకా మర్చిపోలేదు. ఆ



ఉత్తరమే శాంతి జీవితానికి ఊరట కల్గించేది

*　　*　　*

చల్లని సముద్రపుగాలికి నుదుటిమీద పడుతున్న ముంగురులను పైకి తోస్తూ చిట్లిపోతున్న తరంగాలను తదేకంగా చూస్తూ కూర్చొంది సుధారాణి

"సుధా!" యిసుకతో పిచ్చిక గూళ్లు కడుతున్న మధు లాలనగా పల్కరించేడు. ఏమిటన్నట్టు మధు వైపు తల త్రిప్పి చూచింది సుధ

"ఒకటడుగుతా, చెప్తావా?" అన్నాడు మధు.

"బలేవారే! సంభాషణ సస్పెన్స్‌లో సాగుతుందే! మీరు అడగడము– నేను కాదనడమూనా! అడగండి." అంది సుధారాణి.

"ఒకదిక్కు ఒక స్త్రీని మూర్ఖాచారాలనుండి ఉద్ధరించి పెళ్ళి చేసుకోవాలని, ఓ యువకుని సంస్కారయుక్తమైన ఆశయం. ఆదర్శమూను: ఇంకోదిక్కు జాతిభ్రష్టయై ఉన్నత కుటుంబాల ఉక్కు పాదాలక్రింద నలిగి నశించే అమాయక స్త్రీని, తన ప్రేమమూర్తిని హృదయంలో నిల్పుకొని, సదా ఆరాధించే ప్రేయసిని పెళ్ళి చేసుకోవాలని; లేక, ఈ రెండు ఆదర్శాల మధ్య నలిగిపోయి చివరికి తన జీవితాన్నే ఆ యువకుడు త్యాగం చేసుకోవాలా? ..." మధు ఆవేశంగా ప్రశ్నించాడు

"అయితే నా కథకు ప్లాటు దొరికినట్టే?" సుధారాణి నవ్వుతూ అంది. సుధ కొద్దిసేపు ఆలోచించి ఈలా అంది.

7

"ఈ రెంటిలో ఏ స్త్రీ అయినా సరే పెళ్ళి చేసుకోకుండా త్యాగం చేస్తున్నానుకదా అని జీవితం నుండి నిష్క్రమించడం. పరిస్థితులకు భయపడి పారిపోయినవాణ్ణిగా లోకం జమకడుతుంది. అసమర్థుడుగా కళంకాన్ని ఆపాదించుకుంటాడు. అలా చేయడం శుద్ధ తెలివితక్కువ.

"ఇక మొదటిది. ఒక స్త్రీని సంస్కారహృదయంతో ఉద్ధరించాలనీ, ఆ స్త్రీ కూడా, జీవితాంతం పసుపు కుంకుమలతో తోటి ముత్తైదువుల్లా సుఖసంతోషాలతో కళకళలాడాలనీ, ఆదర్శ జీవితం గడపాలనీ, సాహసించి ముందడుగు వేస్తే మంచిదే కానీ........ దీనికి చిత్తసంస్కారం పూర్ణంగా ఉండాలి.

"రెండవది: జాత్యైక్యతకు సంబంధించినది. మానవులంతా ఏకకులంగా పరిణమించాలనే సిద్ధాంతానికి అనువర్తిస్తుంది. ఈ రెండూ, సాంఘిక కట్టుబాట్లలోనివే అయినా, మనోబలం వల్ల స్వయం నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ఈ రెండింటికీ అవినాభావ సంబంధమే. నిస్వార్థ త్యాగమే మూలాధారము. ఇదంతా వ్యక్తుల అనుభావాన్ని అనుసరించి ఉంటుంది."

"సుధా! ఎంత చక్కగా విశదీకరించావ్. ఎంతైనా, కవయిత్రివిగదా!"

మధు కనులు ఆనందంతో విస్ఫారితమయ్యాయి.

4

ఎదురుగా భయంకర మృత్యువులా పరుగెత్తుకొస్తూన్నదో కారు. అన్యమనస్కంగా, వడి వడిగా నడుస్తూన్న శాంతి హెడ్ లైట్స్ కాంతికి కళ్ళు మూసుకుంటూ అలాగే స్తంభించిపోయింది. వెంటనే "అమ్మో!" అని కేక... కారు బ్రేకులు కీచుమన్నాయి.

మధు వేగంగా కారు దిగేడు. ఫ్రంట్ మడ్ గార్డ్ శాంతి నొసటను చిట్లించింది. 'శాంతీ' ఆత్రంగా అరిచాడు మధు. బరువుగా కనులు తెరిచింది శాంతి. ఎదురుగా మధును చూస్తూనే నీరసంతో మూల్గుతూ కళ్ళు మూసింది. మధు, శాంతి పర్సులోని అడ్రస్ చూసి, డాక్టర్ మురళీకృష్ణకు ఫోన్ చేశాడు. మురళి చూసి వెళ్ళేడు. కొద్దిరోజుల్లోనే శాంతికి గాయం మాని కొంచెం నెమ్మది చేకూరింది.

ఒకనాడు శాంతి మధు లైబ్రరీలో ఏదో పుస్తకం వెతుకుతుంటే సుధారాణి డైరీ కనబడింది. వద్దనుకుంటూనే డైరీ విప్పి చదువసాగింది

1 పేజి......

"చిన్నప్పుడే పసుపుకుంకుమలకు కరవైన నాకు తిరిగి ఆ మహాభాగ్యాన్ని

ప్రసాదించిన మధుకు నే నెప్పుడూ కృతజ్ఞురాలినే!

ఇట్లు—

సుధారాణి"

2 వ పేజీ......

"రైలు ప్రమాదానంతరం మేమిద్దరం ఒకే వార్డులో కలుసుకోవడం విధి విలాసం అప్పుడే వారు నాకు పరిచయ మయ్యారు.

నా దీనస్థితిని విని, జాలిపడి తను ప్రేమించిన స్త్రీనిగూడా పరిత్యజించి, నన్ను చేపట్టారు. వారు పెట్టిన భిక్షే, నేటి నా స్థితి."

4 వ పేజీ......

"రైలు ప్రమాదంలో నేను మరణించినట్టు ప్రకటించారు. ఇదీ నా మేలుకోరకే జరిగినట్టు తలంచుతాను.

......పోలీసు వాళ్ళు గాయపడిన వాళ్ళను ఆసుపత్రికి పంపుతూ, జేబులు వెతుకుతూ ఎడ్రస్‌లు వాకబు చేస్తున్నారు. నా పర్సు నా ప్రక్కనే పడివున్న శవందగ్గర పడిపోయింది అందులో ఫోటో ఉండడమువల్ల — ఆ అడ్రస్ ఆ శవందే అనుకుని ఫోటోతో సహా చచ్చినవారి జాబితాలో ప్రకటించారు."

8 వ పేజీ......

"పిన్ని పోరుకు తాళలేక ఇంట్లో ఎవరితో చెప్పకుండా వచ్చాను మురళన్నయ్యతో కూడా చెప్పలేక పోయాను. అలాంటి సహృదయునికి నేను చెల్లెలయే భాగ్యాన్ని అనుభవించ లేకపోయాను. బహుశా ఈపాటికి నన్ను మర్చేఉంటాడు."

* * *

శాంతి యిక చదవలేక పోయింది. డాక్టర్ మురళీకృష్ణ చెల్లెలే ఈ సుధారాణి... ఛీ...సుధారాణికి ఎంత ద్రోహం తలపెట్టాను. పచ్చని వారి దాంపత్యంలోకి చిచ్చులా ప్రవేశించ దలుచుకున్నాను. మధుని నేను ప్రేమించినమాట వాస్తవమే. అతన్ని ఎప్పటికీ ప్రేమిస్తా. కానీ.........!.

'మురళీ! నీ చెల్లాయికి ద్రోహం చెయ్యలేను. సుధారాణి నాకు సోదరి లాంటిది. మధువంటి సంస్కారహృదయుడ్ని కట్టుకుని కలకాలం సుఖంగా వర్థిల్లాలని భగవంతుని ప్రార్థిస్తాను. నీ సుధారాణికి అడ్డు తగలను. నా మధూకు దూరం కాలేను.' శాంతి తన నిశ్చయాన్ని ఓ ఉత్తరంలో వ్రాసి బెడ్‌మీద ఉంచి ఎటో వెళ్ళిపోయింది.

......"శాంతీ!" వణుకుతున్న చేతులతో మురళి ఉత్తరం విప్పేడు. గాలికి రెపరెపలాడుతున్న ఆ ఉత్తరాన్ని మురళి తన గుండెల్లోకి హత్తుకున్నాడు.

అన్నయ్యా!

తప్పు చేసిందొకరైతే, అనుభవించే దొకరు. అమ్మా, నాన్నల వర్ణాతిక్రమణ ఫలితమే నేను. కరడు గట్టిన హృదయంతో ఈ లోకంలోని కాకులను ఎదిరించి, నిల్చిఉన్నంత కాలం, వారి జీవితం సుఖంగానే గడిచింది. వాళ్ళ వియోగంతో అసహాయనైన నామీద లోకం కసి తీర్చుకోవాలని విజృంభించింది

అనాథను - ఏకాకిని. ఏవగించుకొన్నది ధనికలోకం.

జీవితం చివరిఘట్టంలో 'చెల్లీ' అని ఆప్యాయంగా పిలిచి ఆత్మీయతామృతాన్ని చిలికించి మోడు వారిన నా హృదయాన్ని చిగిర్చిన నీ ఋణం తీర్చుకోలేను అన్నయ్యా!!

మనిషిలోని మానవతను ఎత్తి చూపి, మనిషిగా బ్రతకడం నేర్పిన మన యీ విచిత్ర అనుబంధం ఎన్ని జన్మాలదో!! ఊహాతీతం.''

నేను సార్థక నామధేయను గాదు. తిరిగి పునర్జన్మ అనేదే ఉంటే నీకు చెల్లాయిగా పుట్టాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. నీ సుధారాణి చనిపోలేదు. ఆమెకు నేను ద్రోహం చేయలేను. మధుతో మన చెల్లికాపురం చిరకాలం సాగాలని ఆశీర్వదిస్తూ నిష్క్రమిస్తున్నా.

నీ చెల్లి
శాంతి"

మురళి కళ్ళనుంచి ఒక కన్నీటి కణం రాలింది. ఆకాశంలోని నక్షత్రం నేల కురికింది

ఆంధ్రభూమి వివిధవ్యాసావళి
ఆదివారం 19-12-1965

స్కెచ్ :

గృహోపాసోపనిషత్ ...

ప్రస్తావన:-

ఇష్టదేవతా ప్రార్థన—శ్రీ ఓం... క్షీర సముద్రరాజతనయాం......

ఒరేయ్ శాస్త్రీ! నీకు పుణ్యముంటుందిగానీ...త్వరగా తెముల్చరా...! నాకు నిద్దరోస్తోంది. ఉచ్ఛారణాతీతమైన ఆవలింతలను క్వొసిస్టంతో ప్రవేశపెడుతోన్న ఆచార్యులు తీవ్రమైన నిద్రాదేవి ఒడిలోకి దిగజారిపోతూ... గోడకి చేరగిలబడ్డాడు. దాంతో... శాస్త్రిగారు: నాయనా...! మీలాంటి బద్ధకాగ్రేసర దద్దమ్మల నుద్ధరించుటకే... ఆ దేవెమ్మలుకూడాఅనంతకోటి అవతారములను ఎత్తవలసొచ్చింది. అయినా... మీధాదస్తంగానీ ... దేవతా ప్రార్థనలేని ఉపనిషత్ కథాకాలక్షేపమేమిట్రా! "మంగళాదాని...మంగళ మధ్యాని...మంగళాంతాని. శాస్త్రాణి ప్రథంతే..." అంటూపురాణాలు గ్రటా ఘోషించడంలేదూ...! పైగా... నవేపాక్కమారే...చేశాను.నాదీ బద్ధకమే ననుకోండి! అయినా...మీకన్న త్వరగానే... ఆ ఊబిలోంచి, బయటకు గెంతెయ్యాలనే...తత్వం కలవాన్ని గనక... అందునా . ఇంతోఇంతో... సంకల్పమాత్ర సిద్ధిపురుషున్ని గనక, ఈ ఒక్కసారైనా . బద్ధకం వదలించుకోడానికి వీలిచ్చినందుకు .. ధన్యోస్మి.

ఇంకా... ఈ సదవకాశాన్ని మీరంతా నాకే కల్పిస్తున్నారు గనక, (ఇందులోకూడా అపోజిట్ ఉందిమరి) మీ...అందరికీ బహూత్ షుక్రియా. ఇతి(ప్రస్తావన) అథ కథాప్రారంభః..!

కంచుఘంటలా గీపెడుతోన్న శాస్త్రిగారి టంకఘోషకు దోషిల్లి పడిపోయిన (నిద్రించిన) అల్ప జీవులు. పేలిన శాంబులోని, అణుముక్కలు, రాతిముక్కలు, సీసపుపక్కల్లాగ చిందరవందరగా, ఆదరాబాదరగా... లేచిపడిపోయారు.

కానీ..అంతటి మహాప్రళయానికీ తట్టుకొని, బ్రతికిబయటపడి, బట్టకట్టుకొని విశ్రాంతగా..గుక్కతిప్పుకోకుండా గురకపెట్టుతూ...బ్రహ్మీభూతుడైన... (పెర్మినెంట్ కాదులెండి!) ఆ ఆచార్యుల వారి పాదపద్మములు... సరస్వతీ పీఠాన్ని లలితలలితంగా... స్పృశిస్తూంటే.. అ.. బృహదోపనిషత్ గ్రంథంపు పత్రంబులు (తాళపత్రాలు కావులెండి! వాళీళ్ళవారిదే! అల్లనల్లన లేచిపడ్డూంటే.. హేతువాదియైనశాస్త్రిగారి నేత్రంబులు, ఈషన్ని మీలితంబులై అంతరంగంబున కార్యకారణ తర్కంబు నుపలక్షింప దొడంగిరి. కానీ... శ్రమంబునా అడివోప. ఫాలంబున స్వేదాంబువులు, నాసికాపుటంబుల నిళి షేకింపుచుండ, డెందంబు కరంబుకల గుండువడ నెట్టకేలకు వర్తమానంబుపై దృష్టి నిగిడించి...తద్దయు మనంబు పదిలంబువరచుకొని... పూర్వోక్త ప్రకారమ్ముగా... పురాణపఠనంబు నుపక్రమించి,... సూతమహర్షి శౌనకాదుల జూచుచు నిట్లనియె.

ఒరేయ్...శాస్త్రీ! అవేరా...పురాణం! ముయ్యరా......ముందునోరు!! అయితే......నువ్వు సూతమర్షివీ ... మేమంతా ... శునకాలమూ...నా...? అగ్నిహోత్రగుడై ......క్రోధమూర్తిత ధూమ్ర శ్మశ్రుమేతుబంధైన శ్రోతుల వారు ప్రజ్వలైన అగ్నిపర్వతంలోని లావాలా శాస్త్రిగారిపైన విరుచుకపడినంత...నా గజేంద్రుని రక్షించు దేవదేవునిమాద్రి.. లావొక్కింతయులేని నా శాస్త్రిగారి......మహాప్రాణంబు అల్ప ప్రాణంబులై పోవ, ఆరోహణ, అవరోహణక్రమానుగతమ్ముగా హీనస్వరంబున శాంభోజీరాగమ్ము మేళగించు నవసరంబున...చయ్యన శాస్త్రిగారి కుయ్యాలించి...శిరంబు వంకించియు శిరస్త్రాణంబు (హీట్) విడువక. కరంబులు ఝళిపించియు...కరదీపిక (సిగరెట్) నుజ్జగింపక...... భక్తత్రాణపరాయణంబున...అర నిమిషంబు స్తంభించి... హస్తలాఘవంబున శిరంబు నొంచుచు ఆచార్యులు సంరంభించి...శాస్త్రిగారిని శాపాదేవరికల్లా...పునర్జన్మ ప్రత్తినంత పనైంది.

ఆ తరువాత...ఆచార్యులు తక్కిన శౌనకాదులనుద్దేశించి...ఒరేయ్... మనమంతా... ఈ విశాలమైన భాగ్యనగరానికి ఎందుకొచ్చినట్టు? ఏదీ...మీఆత్మలను ఒకసారి పరీక్షించుకోండి! గుండెతేలా గుబగుబలాడితుందా చూడండో! నత్తుకెట్టా కుతికుతి ఉడికిపోతోందో! కాస్త చూసుకోండి! హృదయము ప్రదమైనప్పుడు ఆశయాలు ఆ ఊబిలో ఇరుక్కుపోయి, [illegible]

"తేళ్ళచ్చాయం పిండాల్లా నీరుకారిపోవడందేనికి???

కనుక...వెంటనే కర్తవ్యవ్యగ్రులమై చదువు సంధ్యలు వెలగబెట్టుకోవాలి! "కోవాలి" అంటే...ఓ చక్కనిగృహంబు ఎంతేని అవసరంబు. దేర్ ఫోర్ మనమంతా...గృహాణ్వేషకై నడుము బిగించాలి. అనాటి పురాణాన్ని ఇలా ఉదహరించుకున్నారు.

* * *

పదకొండు గంటలకు కొళాయిలు కట్టేస్తారుగనక గబగబా హుసేన్ సాగర్ లో...స్నానాదులుపూర్తిచేసికొ) ఓ...శ్వశుర గృహంమీదికి (హోటల్ ని దాడి చేశారిమిత్రబృందం. నేటి అత్యవసర ఆర్థికపరిస్థితిదృష్ట్యా...మధ్యాహ్నాని కల్లా ఒకేపూట సుష్టుగా భోంచేసి... రాత్రిళ్లూ దుకాణాల మడిగెలమీదచలికి అఘోరించటం అలవాటు చేసుకున్నారు.

మన ప్రధానిగారు ఆత్యయిక పరిస్థితిలో ప్రకటించిన విధంగా...వారాని

గొల్లపల్లి పట్టాభిరామశర్మ

కోపూట భోజనం మానెయ్యమంటే... ఊమిత్రపంచకం రోజుకోపూటమాత్రమే తింటున్నారు. ఇట్లా అనన్య దేశభక్తిని ప్రకటిస్తున్నందుకు...ఆంధ్రుల తరపున ఇవే...నా హార్దికమైన శుభాభినందనలు అర్పించుకొంటున్నాను.

హార్దికం ఏమిటాని? నీ అభీకం కాక పోతే...? అదిగో అలాచూడు. పాపం! వాళ్ళంతా......పళ్ళెంమీదపడి భోజన యుద్ధం ఎలా చేస్తున్నారో! రాత్రిదీ, ఇప్పటిదీనూ ఒకేమారు దంచేస్తున్నారు. ఆ విజృంభణకు తట్టుకోలేని సర్వారాయళ్ళంతా...సర్వ్ చేయలేక భస్తున్నారనుకో?

అదిగో హోటల్ మేనేజర్ కూడా ... ఇటే చూస్తున్నట్టున్నాడులా! దుంపతెంచి, డబుల్ బిల్లు వేయడుకదా...!

...ఒరేయ్‌శర్మా! "తివిరి యిసుమున తైలంబు తీయవచ్చు" తిక్కన్నగారి భీమునిలా..."నేలయు నింగియు తాళముల్‌గా జేసి యేపునరేగి వాయించవచ్చు". కానీ...ఆంధ్ర రాజధానిలో మనలాంటి దౌర్భాగ్య దామోదరులకు అందాల రాజసౌధంబులు విడిచిపెట్టి, అద్దికి పాలుగోడలు కూడా లభించడం లేదుకదా...! తిరిగి తిరిగి కాళ్లు అరిగి, గుండెలు కరిగి, నెత్తురు మరిగి, డొక్క వెనక్కి అతుక్కుపోతోంటే ... దాహంతో...నాలుక పిడచగట్టి, నాలికతోంటే...దిక్కుమాలిన ఫ్రెండ్సంతా... నక్కితప్పించుకుంటూ, విధిలేనిపతంలో.. కరన్నృంఖలు చేస్తూ......ఉడాయిస్తున్నారే...కానీ...ఒక్కడూ ... కడుపు తరుక్కుపోయేలా ... డెందము దేలిరించేలా...ప్రేమతో ... నిండుకుండల్లాంటి గుండెలు తొణికిసలాడేలా...పరామర్శ చేస్తే...ప్రక్క హోటల్లోకి...వద్దన్నా లాక్కుపోయి అమృతంలాంటి కాఫీ పోయిస్తే...ఎంత ఇదైతుందో...అంత కంటె డబుల్, ట్రిబుల్ ఫీలయ్యేవాణ్ణి గదా! తోటకూర కాడలా వేలాడిపోతూ అన్నాడు అవధాని.

ఒరేయ్...మనకిచాలాఅన్యాయంజరిగిపోతోందిరా! దీన్ని ఆ దేవుడుకూడా క్షమించడనుకో! అం... దేముడైతే క్షమిచడు కానీ...మనం...మనుసంభవులం. మానవోత్తములము. పురుష వ్యాఘ్రూలం. మనకామాత్రం క్షమ ఉందిలేరా! అప్పుడే వచ్చిన ఆచార్యులు "గద్గద నదద్గోదావరి హోరి"లా డబుల్ టాకింగ్ (నస) చేస్తోంటే......ఎదుటనుంచున్న ముఖాలు రుద్రాభిషేకం చేసుకుంటున్నాయి.

ఏమిటోరా...! మనవాళ్ళ డెమొక్రసిజం!! అంతుపట్టడం లేదనుకో...? అవధాన్లు నిర్లిప్తతను వ్యక్తంచేశారు. అలా వాగితే ... నసేమిరా నే వప్పుకోను? చీటికి మాటికి వాళ్ళని ఆడిపోయడం దేనికిరా? వాళ్లుమాత్రం ఊరకేకూర్చుంటున్నారా! అంతో ఇంతో యథాశక్తి సౌకర్యం కల్పిస్తూనే ఉన్నారు. కొంత మనలోకూడా ఉందిరా! దాన్ని మనం ఒప్పుకోవాలి! కానీ...ఒప్పుకోం? రెంట్ కంట్రోలింగ్ అనీ, హౌజింగ్ బోర్డ్ అనీ ఉన్నాయి. వాటినిమనం అతురాలాన ద్విని యోగం చేసుకుంటున్నామా! సానుభూతి తత్పరుడైన శాస్త్రిగారు అవకాశం దొరికినప్పుడల్లా...చిట్కాలు చెబుతూనే ఉంటాడు.

ఇంతట్లోనే...వాయువేగ మనోవేగాలను సవాల్ చేస్తో...ఓ ద్విచక్ర శకటారోహకుడు "రయ్" మంటూ దూసుకవచ్చి మరుక్షణంలో ఉన్నఫళంగా... మిత్రచతుష్కాన్నీ ఢీకొన్నంత ఇదిగా ఫిల్ అప్పీల్ చేసినవాడై ..."పదపాదంబున అవనీతలంబు సాలంబనంబు చేసినవాడై , డైరక్టర్ వాళ్ల మేరకు ఉమత్ ప్రఫుల్లవదనాంబుజంబున కల్పిత దరహాసరోచిరుదంచితంబులైన దంతంబులభినయస్ఫూర్తిజూపట్టుచుండ "హీరో" చందంబున ధూమ్రఖండంబు లఖండమేఘంబుల సృజించుచుండ దర్పంబు ప్రతిబింబించు చొప్పున శ్రోతులవారు నిలువంబడె". వెంటనే...నా మిత్రచతుష్కంబు శుష్కహాసంబులతో...

"మిత్రుడుదయించె నీ వస్త్ర మింఛి తెటకో?
మిత్రమా! గేహాభార్తలేమేని కలవె??"

సంతోషించాగానీ... తగ్గరాబాబూ! ఆకుకవిత్వమూ... నువ్వును. పావం శర్మ బిక్కుబిక్కుమంటూ చూశాడు.

వెంటనే... ఆచార్యులు అందుకొని "ఆకుకవిత్వాడంబరంబన్న నల్లేరుపై బండినడకమాకు" ఒరేయ్...హోరినీ... దుంపతెంచ! అది నువ్వురాసిన పద్యమటాని? అవధాన్లు ...పొలికేక పెట్టాడు. అబ్బబ్బ! మీదుశాస్త్ర నిలువండరా,... ఒరేయ్ శాస్త్రీ! ఇంతకా గృహోపాఖ్యానం చెప్పనేలేదే! కథా... కమామిషూ...అంటే శాస్త్రిగారికి కిష్‌మిష్ తింటున్నంతగా ఊకొడతాడు.

ఇక్కడికి... ఎనిమిది ఫర్లాంగుల దూరంలో... ఓ చక్కటి రాచబాట ఆ రాచబాట కించుకదూరంబున... ఓ సౌధరాజము ఆ రాజముపొంతనే ఒక లఘుకుటీరము దానిచెంతనే వేరొక గురుకుటీరము. ఇదేమరోయ్...కాశీ మజిలీ కథల్లోని మాంత్రికుడి ప్రాణాలుండేదారిని చెబుతున్నట్టుందే...!

నెంబర్ 7 డబుల్ డెక్కు నెక్కి ఎలాగైతేనేం... ఆ ఇంటాయనను కలుసుకొన్నారు. అద్దె పాతిక రూపా

(మిగతా 4వ పేజీలో)

చదరంగం

మాకు వివాహం అయిన కొత్తలో ఇది జరిగింది నేను మంచం మీద కూర్చుని సిగరెట్టు కాలుస్తూ ఒక వర్ణచిత్రంపై నున్న దుమ్మును దులిపే నా భార్యకేసి చూస్తున్నాను అంతచిన్న పనినికూడా ఆమె ఎంతో ఒయ్యారంగా చేస్తోంది. ఆ సమయంలో ఆ ఓయ్యారాన్ని చూస్తే ఏ నర్తకి అయినాసరే ఈర్ష్యపడక మానదు.

సిగరెట్టు కాలుస్తూ కూర్చున్ననాకు అప్పుడొక ఆలోచన వచ్చింది. ఈప్రపంచంలో నా భార్యకంటె నాకు బాగా తెలిసిన వారెవరూ లేరు పెళ్లికిమూడేళ్ళ ముందు నుంచే మా ఇద్దరికీ పరిచయం వుంది ఇప్పుడు పెళ్లయి మూడు నెలలు అయింది అవిడకున్న అలవాట్లను, అభిరుచులను అయిష్టాలనూ నేను బాగ్రతగా పరిశీలించాను నేను ఏదైనా చెబితే ఆమె దాని నెలాతీసుకుంటుందో నాకు తెలును అవన్నీ నాకుబాగా తెలుసును కనుకనే నేను ఆమెను మరింత ఎక్కువగా మెచ్చుకుంటాను.

ఆపని అయన తరువాత నా భార్య వచ్చి నాపక్కన కూర్చుని తనతలను నా భుజం మీద ఆన్చి "ఇప్పుడింకపంచేద్దాము అని గోముగా అడిగింది.

ఆప్రశ్నతో నా హృదయం ద్రవీభూతమై పోయింది "నీవు కొంతసేపు

ఎమ్. గ్రిష్కేవిచ్

విశ్రాంతి తీసుకోవాలి ఒకచదరంగపు ఆటవేద్దామా? నీకు ఆ ఆటవచ్చునా?" అని అడిగాను అతి మృదువుగా.

"ఓ రాకేం"

అంటూ మంచమీదనుంచి లేచింది నేనుకూడా లేచి, చదరంగం బల్లను తెచ్చి పావులను సిద్ధంచేశాను. లాటరీ వేసే తెల్లపావులు ఆమెకేవచ్చాయి. అది 'బిగినర్స్‌లక్' అనుకున్నాను.

చదరంగంలో నేను మంచి ఆటగాడ్నికాక పోయినప్పటికీ, నాభార్యకు ఆటరాదని వెంటనే గ్రహించాను, మొదటి ఎత్తునుంచే ఆమెదీర్ఘాలోచనలో పడింది.

ఆమె తరువాత ఎత్తువేసే లోపల నేను సిగరెట్టు కాల్చుకుంటూ గదిలో పచార్లు చేయడం మొదలుపెట్టాను గోడమీది వర్ణ చిత్రాన్ని పరికించాను, పత్రిక పేజీలు తిరగవేశాను. వున్నట్టుండి నా భార్య తన పావులను కదలించి ఒక ఎత్తువేసింది. ఆదెబ్బకు నేను నా శకటునైనా బలి ఇవ్వాలి లేదా వరుసగా మూడు ఇతర పావులనైనా పోగొట్టుకోవలసిన స్థితి ఏర్పడింది.

"ఓహో! ఈవిడ ప్రమాదకరమైన మనిషే!" అనుకున్నాను. బుర్రగోక్కుంటూ మనసును ఆటమీద కేంద్రీకరించాను. ఒకటి, రెండు క్షణాలలో ఎదురెత్తు వేశాను. దానితో అవిడ మళ్లీ ఆలోచనలో పడింది. కాని ఎంతోసేపు కాదు, మరుక్షణంలోనే ఆమె నాగుర్రాలలో ఒకదానిని చంపేసింది.

మా ఆవిడ, చదరంగంలో సన్నింత అవస్థపెడుతుందని నేను వూహించలేదు పొరుగువారి పిల్లలను పడిపించడంనాకు వచ్చిన ఉత్తరాలు చదవడం మొదలైన పనులుచేసి చికాకు కలిగిస్తుందనిమాత్రమే తెలుసు. అదికూడ ఎంతో చక్కగా చిరునవ్వు లొలికిస్తూ చేస్తుంది. ఆవిడ అలాంటి పనులు చెపేటప్పుడు నాకు కష్టంగానే వుంటుంది. అయినా దిగమింగుకుని వూరుకుంటున్నాను. ఇప్పుడు చదరంగంలో కూడా నన్నే కష్టపెడుతోంది.

ఇలా ఆలోచిస్తూ మరొక ఎత్తు వేశాను. చిరునవ్వులలోనే ఆవిడ మళ్ళీ ఒక పెద్ద దెబ్బతీసింది. నాపావులలో ఒక దానిని చంపి "తోసి రాజు" అంది, "అరె ఎలాచేశావీ పని?" అని అరిచాను. ఏముంది? ఇంతకు ముందు మీరువేసిన ఎత్తు తెలివైనదికాదు" అంటూ నాబుగ్గ మీద చిన్న ముద్దు పెట్టింది.

ఆ ముద్దువాలో ఆమె పై అమరాగాన్ని కలిగించడానికిబదులు ఈర్ష్యను, అనుమానాన్ని కలిగించింది", ఇంతకు ముందు ఆవిడ పెట్టిన ముద్దులలో ఏదీకూడ ఇంత పేలవంగా లేదు. ఆడవాళ్లు నవ్వుతూనే ఎంతపనైనా చేయగలరు. చాలా ప్రమాదకరమైన వాళ్లు పురుషులకు శత్రువులు...ఇలా ఏమేమో పిచ్చి తలపులు వచ్చేశాయి.

అతికష్టంమీద వాటిమంచి బైటపడి ఆటకొనసాగించాను. నారాజునుఎలాగో కాపాడుకున్నాను. కాని మరికొంత సేపటికి నాపక్షంలో, రాజు మరి రెండు పావులు తప్ప ఇంకేమీలేవు.

నాకు ఎక్కడలేని ఉక్రోషం వచ్చింది. ఆట ఇకచాలు, నాకుచాలాఆకలిగా వుంది. నువ్వేమో రాణిగారిలాగ ఇక్కడ ఆటలాడుతూ కూర్చున్నావు. లేచివెళ్ళి వంటచెయ్యి అన్నాను కటువుగా.

"ఎందుకండీ అంత కఠినంగావుంటారు" అంటూ దీనంగా లేచినిలబడింది. ఆమె కళ్ళలో నీళ్లు తిరిగాయి.

మోహం చెల్లక, పక్కగదిలోకి వెళ్ళిపోయాను.

"చదరంగం మంచి ఆటే. కానీ భార్యతో ఆడేటప్పుడు మాత్రం ఆమె ఆటరానిదై వుండాలి" అనుకున్నాను మనస్సులో.

వింతముచ్చటలు

(మాస్కోలోని "మోస్కొ విస్కి రబోచి" అనే ప్రచురణాలయం ఎ. కలినావ్ సేకరించిన"వింతముచ్చటలు" అనే చమత్కార గ్రంథాన్ని ప్రచురించుతోంది. దానిలోని కొన్ని ముచ్చటలను ఈ దిగువ ఉదహరిస్తున్నాము)

పోయినటోపీ

పరధ్యాన్నపు పెద్దమనిషిలా పేరందిన ఆచార్య అలెగ్జాండర్ బలబనోవ్ అనే బల్గేరియా దేశస్థుడు ఒకసారి సోఫియాలోని రష్యన్ బౌలేవార్డ్ గుండా నడిచిపోతున్నాడు, అకస్మాత్తుగా పెద్ద గాలివచ్చి ఆయన నెత్తిమీదవున్న టోపీ ఎగిరిపోయింది. ఆటోపీ పట్టుకోడానికి ఆయన పరుగెత్తాడు. చివరకు ఒకచోట దాన్ని పట్టుకొని, ఒక వార్తాపత్రికలో చుట్టి, ఒక పత్రికా కార్యాలయానికి వెళ్ళి యీ దిగువ ప్రకటనను వారి పత్రికలో ప్రకటించవలసినదిగాకోరాడు. "ఆచార్య బలబనోవ్ కు రష్యన్ బౌలేవార్డ్ లో ఒక టోపీ దొరికింది. దాని యజమాని అయినవారు మా కార్యాలయానికివచ్చితీసుకొనిపోవచ్చు"

తమకు "దొరికిన"టోపీని ఆ పత్రికా కార్యాలయంలో వుంచి, ప్రకటనకయ్యే ఖర్చు ఎంతో వారికిచ్చి ఆయన వెళ్ళిపోయారు. కొన్ని రోజుల తరువాత ఆ ప్రకటనపడిన పత్రికను చేత బట్టుకుని ఆయనే ఆ కార్యాలయానికి వెళ్ళి, తన టోపీ తనకు ఇమ్మని అడిగారు.

మనం ముగ్గురం

ఒకసారి హిపోక్రేట్స్, తనవద్దకు వచ్చిన ఒక రోగితో ఇలా అన్నారు: "చూడు" ఇప్పుడు మనం ముగ్గురం వున్నాము. నీవు నేను, నీ రోగమూ అందుచేత, నీవు నా పక్షంవహిస్తే మనం ఇద్దరమై, ఒంటరి అయ్యే నీవ్యాధిని తేలికగా జయించగల్గుతాము. అలా కాకుండా, నీవు, నీరోగం పక్షమే వహిస్తే నేను ఒంటరిగాడనై పోతాను. మీ ఇద్దరితోనూ పోరాడలేను.

"కుక్కనే అడగండి

ఒకసారి జార్జి బెర్నార్డ్ షాకు ఒక యువతి ఆరాధకురాలివద్ద నుంచి ఒక జాబు వచ్చింది. అందులో ఆమె తన కుక్కకు బెర్నార్డ్ షా పేరు పెట్టుకోడానికి అనుమతి ఇవ్వవలసిందని కోరింది.

బెర్నార్డ్ షా ఇలా సమాధానం వ్రాసారు.

"ప్రియ మిత్రమా నీజాబు చూసి నేనెంతో సంతోషించాను. కాని ఆ విషయాన్ని ముందుగా నువ్వు నీ కుక్కనే అడిగి తెల్సుకోవడం మంచిది."

దూరవార్తా ప్రసార సౌకర్యాలు-శాస్త్ర పరిశోధనలు

సాంకేతిక విజ్ఞానం త్వరితగతిని అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచంలో ఏ రంగంలోనైనా స్వయం సమృద్ధిని సాధించాలంటే, శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలి. వ్యవసాయ రంగంలో నైతం ఆధునిక సాంకేతిక విజ్ఞానం ప్రసాధించిన యాంత్రిక పనిముట్లనూ, ఎరువులనూ వాడనిదే దిగుబడి పెంపుదల సాధ్యంకాదు. వార్తా ప్రసార సౌకర్యాల విస్తరణ అభివృద్ధి రంగంలో కూడా శాస్త్ర విజ్ఞానం ప్రముఖ పాత్ర వహిస్తోంది. దూర

ఎల్. సి. జైన్
(తంతి, తపాలా మండలి అధ్యక్షులు)

వార్తా ప్రసార సౌకర్యాల కల్పనకు సంబంధించిన సాంకేతిక విజ్ఞానం యిటీవలి సంవత్సరాలలో నానాటికీ అభివృద్ధి చెందుతోంది.

ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా దూరవార్తా ప్రసార రంగంలో ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకుగాను 1955 లో తంతి, తపాలా శాఖ టెలి కమ్యూనికేషన్ పరిశోధనా కేంద్రం నెలకొల్పబడింది. గత పది సంవత్సరాలలోనూ యీ కేంద్రం ఎంతో ఫలప్రదమైన కృషి సాగించింది. ఈ కేంద్రంలో సాగుతున్న కృషిని సమీక్షించేందుకు రక్షణ మంత్రిత్వ శాఖకు శాస్త్ర విషయాలు సలహాదారుగా పనిచేస్తున్న డాక్టర్ సూరి భగవంతం అధ్యక్షత క్రింద భారత ప్రభుత్వం యిటీవల ఒక సంఘాన్ని నియమించింది. శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనా సమితిడైరెక్టరు జనరల్‌గా పని చేస్తూన్న మరో సుప్రసిద్ధ విజ్ఞాని, డాక్టర్ ఎస్. హుస్సేన్ జహీర్ యీ సంఘ సభ్యులలో ఒకరు.

దూర వార్తా ప్రసార సౌకర్యాల కల్పనకు అవసరమైన సాధన సామగ్రులను ఉత్పత్తి చేయడంలో స్వయం సమృద్ధినిసాధించేందుకుయీ కేంద్రంలో ఎంతో ఉపయోగకరమైన కృషి సాగుతోందని ఆ సంఘం కొనియాడింది. ఈ కేంద్రంలో సాగిన వైజ్ఞానిక పరిశోధనా ఫలితాలను వినియోగించుకుని స్వదేశంలోనే కొన్ని రకాల సాధన సామగ్రులను ఉత్పత్తి చేసుకోవడంద్వారా దిగుమతులను తగ్గించ వీలయింది. ఫలితంగా, విదేశ మారకద్రవ్యం గణనీయంగా ఆదాచేయవీలయింది. అలాఆదాఅయిన మొత్తం తంతి, తపాలాశాఖ యితర కార్యకలాపాల విస్తరణకు ఉపయోగపడింది అని కూడా ఆ సంఘం తమ నివేదికలలో పేర్కొన్నది.

కొన్ని రకాల సాధన సామగ్రులకూ పరికరాలకూ మౌలికమైన నమూనాలను రూపొందించడంలో యీ కేంద్రం సాగించిన కృషి ప్రశంసనీయమైనదని కూడా యీ సంఘం అభిప్రాయపడింది. ఈ కేంద్రంలో సాగిన పరిశోధనల ఫలితంగా బెంగుళూరులోని భారత టెలిఫోను పారిశ్రామిక సంస్థ ఆధునిక సున్నిత పరికరాలను ఉత్పత్తిచేస్తూ, విదేశ మారకద్రవ్యాన్ని ఆదాచేయగలుగుతోంది. ఈ మధ్య యీ ఫ్యాక్టరీ పెంటా కోండ్ క్రాస్ బార్ సాధనసామగ్రి అనేపేరుతో వ్యవహరించబడుతున్న స్విచింగ్ సాధన సామగ్రిని కూడా ఉత్పత్తి చేస్తోంది.

వర్తమాన సంవత్సరంలో, యీ సాధన సామగ్రి ఆధారంగా దాదాపు 27,300 ఎక్స్ఛేంజిలైనులు ఉత్పత్తి అవుతాయి. 1964-65లో భారత టెలిఫోను పారిశ్రామికసంస్థలో ఉత్పత్తిఅయిన పరికరాలను అమ్మగా రూ. 10.92 కోట్లు వచ్చింది. దాదాపు రు. 7.42 కోట్ల విలువైన సాధన సామగ్రులు కొన్ని ఆసియా, ఆఫ్రికా దేశాలకు కూడా ఎగుమతిచేయబడ్డాయి

హిందుస్థాన్ టెలిప్రింటర్ల సంస్థ కూడా గణనీయమైనప్రగతిని సాధించింది. 1962లో నెలకొల్పబడిన యీ

(మిగతా 4 వ పేజీలో)

స్పుత్నిక్‌ల ఉపయోగం ఏమిటి?

గత కొలది సంవత్సరాలలోనూ సోవియట్ యూనియన్, కాస్మోస్ వరుసలో దాదాపు 100 స్పుత్నిక్‌లను, ఇతర రోదసీ నౌకలను ఎగురవేసింది. రోదసీ పరిశోధనలో యీ స్పుత్నిక్‌లు విజ్ఞానశాస్త్రానికి చాలా సహాయం చేశాయి. అదే సమయంలో కేవలం భూగోళానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో అమూల్యమైన సహాయం చేశాయి. ఒక్కొక్కప్పుడు స్పుత్నిక్‌లను "బాలచంద్రుడు" అని పిలుస్తూ వుంటారు. ఈ స్పుత్నిక్‌లను ఎగురవేయడం మూలంగా భూగోళపు ఆకారాన్ని గురించి, దాని గురుత్వాకర్షణ శక్తిని గురించి, గత 200 సంవత్సరాల కంటే ఎక్కువ సమాచారాన్ని తెలుసుకోగలిగామని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. ఉదాహరణకు శాస్త్రజ్ఞులు భూమి యొక్క పరిమాణాన్ని 10 మీటర్ల హెచ్చుతగ్గులలో సరిగా నిర్ణయించ గలిగారు. దీని మూలంగా కెప్టెనులు, విమానచోదకులు ఇదివరకటి కంటె ఎక్కువ ఖచ్చితమైన పటాలను ఉపయోగించు కోగల్గుతారు.

శాస్త్రజ్ఞులు, వేలకొలది సంవత్సరాలుగా, భూగోళపు పైతొడుగు క్రింద ఏముందో పూర్తిగా తెలుసుకోవాలని ప్రయత్నిస్తున్నారు. కాని యీ పైతొడుగు చాలా దళసరిగావుండ, అయినప్పటికి యీ పొరలో అనేక ఖనిజాలు, ఉష్ణ విద్యుచ్ఛక్తినిచ్చే మూలపదార్థాలు చాలా వున్నాయి వాటిని ఉపయోగించుకోగల్గినట్లయితే మనకి అద్భుతమైన లాభాలు కలుగుతాయి. సోవియట్ యూనియన్ ఎగురవేసిన మానవనిర్మిత స్పుత్నిక్‌ల సహాయంతో శాస్త్రజ్ఞులు యీ పొర యొక్క నిర్మాణాన్నిగురించి తెలుసుకోగలారు. భూగోళపు గురుత్వాకర్షణశక్తి. యీ పొర కున్న వైజాత్య ధర్మాలు, స్పుత్నిక్‌ల కక్ష్యలపై తమ ప్రభావాన్ని చూపుతూ వుంటాయి. ఎగురుతూన్న స్పుత్నిక్ ఎంత ఎత్తునవుంటే దానిని భూమిపై పొరల యొక్క నిర్మాణాన్ని గురించి తెలుసుకోడానికి శాస్త్రజ్ఞులీ అంశాన్ని ఉపయోగించుకున్నారు.

స్పుత్నిక్‌లు మరి యొక పనిని కూడా చేస్తాయి. టెలివిజన్ ప్రసారాలకు అవి రిలే కేంద్రాలుగా ఉపయోగపడతాయి. సోవియట్ యూనియన్ ఎగురవేసిన మోల్నియా-1 అనే ఉపగ్రహం, ఎంతో ఎత్తున ఎగురుతూ మాస్కోనగరానికి 10వేల కిలోమీటర్ల దూరాన వున్న వ్లాడివోస్టాక్ నుండి ప్రసారమయ్యే టెలివిజన్ చిత్రాలను మాస్కో పౌరులకు కనబడేటట్లుచేసింది. అదే సమయంలో ఆ స్పుత్నిక్ నుండి టెలిఫోన్ సంభాషణలను కూడా జరుపడానికి వీలయింది,

వాతావరణ సూచనలను ఇవ్వడంలో కూడా యీ స్పుత్నిక్‌లు శాస్త్రజ్ఞులకు సహాయపడుతున్నాయి. ఈ నాడు ప్రపంచంలో దాదాపు 10 వేల వాతావరణ పరిశోధక కేంద్రాలు పనిచేస్తున్నాయి. అయినప్పటికీ కూడా వాతావరణాన్ని గురించి సంపూర్ణ చిత్రాన్ని అవి ఇవ్వలేక పోతున్నాయి. దాదాపు 88 వేల కిలోమీటర్ల ఎత్తునకు ఎగురవేయబడిన స్పుత్నిక్ ప్రపంచంలో అన్ని భాగాలలోని వాతావరణాన్ని గురించి సమగ్రమైన సమాచారాన్ని అందజేస్తుంది. వాటి సహాయంతో ఒక వారం తరువాత లేదా ఒక నెలరోజులు తరువాత, వాతావరణంఎలావుంటుందో రాబోయే ఋతువులో వాతావరణం ఎలా వుంటుందో ముందుగానే జోస్యం చెప్పవచ్చు. భూభాగాలలోనే గాక, సముద్రాలలోనూ, దుర్గమమ ట్రాపికల్ అడవులలోనూ కూడా వాతావరణం ఎలా వుంటుందో జోస్యం చెప్పవచ్చు. అలాంటి అడవులలో మామూలు వాతావరణ పరిశోధక కేంద్రాలను నెలకొల్పడం సాధ్యపడదు. భూగోళానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించిడంలో ప్రథమ దశలో మాత్రమే ఇంతవరకు స్పుత్నిక్‌లను లేదా "బాలచంద్రుల"ను ఉపయోగించడం జరుగుతోంది. భవిష్యత్తులో యీ "బాల చంద్రుల"సహాయంతో ప్రపంచానికంతకూ టెలివిజన్‌చిత్రాలను ప్రసారం చేయడం రేడియో కమ్యూనికేషన్లు నెలకొల్పడం, చంద్రుడు సూర్యుడు మొదలైన ఇతర గ్రహాలను పరిశీలించడానికి శక్తివంతమైన దూరదర్శినులను ఆ స్పుత్నిక్‌ల లోనే నెలకొల్పడం లాంటి పనులెన్నో జరుగుతాయి.



ప్రజలు ఇష్టపడుటకు కారణాలు
ఏ విధంగా చూసినా షాలిమర్ బిస్కట్లు అద్వితీయమైనవి.



ఉత్తర, దక్షిణము, తూర్పు, పడమర ఈ నాలుగు దిక్కులు అయస్కాంతపు సూది వలన తెలుస్తాయి. ఈ నలువైపులా షాలిమర్ బిస్కట్లు వున్నాయి. అవి ఎంత ఉత్తమమైనవో మీరే తెలుసుకోండి మీదు టీ త్రాగినప్పుడల్లా వాటిని తిని, రుచి చూస్తే వాటి ఉత్కృష్టత మీకు విశదమవుతుంది. నిస్సందేహంగా షాలిమర్ బిస్కట్లు శ్రేష్ఠమైనవి

షాలిమర్ బిస్కట్లు

షాలిమర్ బిస్కట్స్ ప్రయివేట్ లిమిటెడ్, సన్‌మిల్ కాంపౌండ్, సన్‌మిల్ రోడ్, బొంబాయి-13.

Telstar SB 26 A Tel

యువజనులు ఎదుర్కొంటున్న సమస్యలు

యువకులను ఎలా తర్ఫీదు చేస్తాము అనేదానిమీద దేశ సమాజపు భవిష్యత్తు ఆధారపడి వుంటుందని అందరూ గుర్తిస్తారు. అయినప్పటికీ, ఆ పనిని సక్రమంగా నెరవేర్చాలంటే మనం యువకులను గురించి బాగా అర్థం చేసుకోవాలి అది తేలిక అయిన పనేమీ కాదు.

కొంతమంది తల్లిదండ్రులు యువకులను స్వేచ్ఛగా వదిలేస్తారు. వారికి ఏది ఇష్టమైతే అదిచేయనిస్తారు. కాలక్రమేణా వారే దారిలోకి వస్తారని అంటారు. ఇది నిజంగా యువజనుల అభిలాషలనుగురించి తీవ్రంగా ఆలోచించడానికి నిరాకరించడమే అవుతోంది.

మరొకవైపున కొందరు తల్లిదండ్రులు యువకులు చేసిన ప్రతిపనికీ తప్పు తెన్నుతూ వుంటారు. యువజనులకు నిజమైన ఆశయాలేవీ వుండవని, వాళ్ళ అభిరుచులన్నీ చెడుగానూ వికారంగానూ వుంటాయని ఆపాదిస్తారు. తమ చిన్నతనంలో తాము పూర్తిగా వేరువిధంగా ప్రవర్తించేవారమని అంటారు. ఈమాదిరి సణుగుడు కూడా పొరపాటూ, అప్రస్తుతమూ. యువజన శక్తిలో విశ్వాసం లేని వారికి భవిష్యత్తుపైనే విశ్వాసం లేదని చెప్పాలి.

సాంఘిక సమస్యలు

యువజనులకు కొన్ని సాంఘిక సమస్యలున్నాయి. ఈ విషయంపై తీవ్రమైన పరిశోధన అవసరం. వాటినన్నిటినీ వివరించడం ఇక్కడ సాధ్యంకాదు. అందుచేత ముఖ్యమైన కొన్నిటిని గురించే చర్చిస్తాను.

యౌవనమనేది ఒక పరిణామదశ. చీకూ చింతాలేని బాల్యదశనుండి పరిపక్వమైన వయస్సులోకి, బాధ్యతలను గుర్తించే చైతన్యంగల వయస్సులోకి, పరిణామంచెందే దశ. దాని పరిహద్దులు సులభంగా మార్పు దగినంత మృదువుగా వుంటాయి, అవిఅనేక సాంఘిక విషయాలమీద, వ్యక్తిగత లక్షణాలమీద ఆధారపడి వుంటాయి. అందులో మొదటి సరిహద్దు యుక్త వయస్సు రావడం. "యుక్త వయస్సు" అని మనం అంటున్నప్పటికీ సాంఘికంగా అది వచ్చినట్టు ఇమకాదు. అప్పటికి వారికింకా పనిలో చేర్పు, పెద్దవారిలాగ స్వతంత్ర జీవితాన్ని ప్రారంభించడానికి కావలసిన విజ్ఞానము, ప్రమాణాలూ, బాధ్యతలూ అలవడవు వాస్తవానికి యౌవనదశ అనేది, శారీరక యుక్తవయస్సు నుండి సాంఘిక యుక్త వయస్సునకు పరిణామం చెందే దశ. ఈ దశలో ప్రధానంగా జీవితంలో ప్రవేశించడం, సమాజంలో మనుష్యుల ప్రవర్తనను గురించీ, సాంఘిక కార్యకలాపాలను గురించీ అవగాహన చేసుకోడం జరుగుతుంది.

శారీరక యుక్తవయస్సుకీ సాంఘిక

జూపిటర్



రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్

1-7-678 చిక్కడపల్లి హైదరాబాద్

ఫ్యాక్టరీ సి. 28 సనత్‌నగర్

(ఫోన్లు: 35942—39039)

శస్త్రచికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు



ఒకవేళ మీరు చిన్న తనములో చెడుగా తిరిగినను లేక వయస్సు దాటిన కారణంగా బలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులను తీసుకొనుట వలన రోగము నయము కాక విసుగు చెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతి గాంచిన డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) చాలా విధములైన గుప్త రోగములను నయముచేసిన వారిని కలుసుకొని పోగొట్టుకొన్న శక్తిని ఆరోగ్యమును యౌవనమును మరల 24 గంటలలో పొంది తమ జీవితమును సుఖవంతము చేసుకొనుడు.

నరముల యొక్క బలహీనతకు మందులవల్లనేకాక విద్యుచ్ఛక్తి యంత్రములవలన కూడా బాగుచేయబడును. దీనివలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము:

ఉ॥ 8 గం॥ 1 గం॥ సా॥ 4 గం॥ 9 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు, సెంట్ మేరిస్ రోడ్,

మనోహర్ టాకీసు సమీపమున

సికిందరాబాద్

వ్యాసకర్త లెనిన్‌గ్రాడ్ విశ్వవిద్యాలయంలో తత్వశాస్త్ర ఆచార్యులుగా పని చేస్తున్నారు. విజ్ఞాన శాస్త్రంలో డాక్టరేటు డిగ్రీ పొందిన ఈయన, యువజనుల సాంఘిక సమస్యలను గురించి ప్రత్యేక పరిశోధన జరుపుతున్నారు.

యుక్త వయస్సుకీ మధ్య ఒక ఖాళీ వుంది. వైద్య శాస్త్రజ్ఞులు సేకరించిన స్థితివివరణ లెక్కల ప్రకారం అభివృద్ధి చెందిన దేశాలన్నిటిలోనూ శారీరక యుక్తవయస్సు 19వ శతాబ్దంలో కంటె రెండు మూడు సంవత్సరాలు ముందుగానే వస్తోంది. కాని, సాంఘిక యుక్త వయస్సు ఇదివరకటికంటె ఆలస్యంగా వస్తోంది. ఎందుచేతనంటె సరియైన విజ్ఞానం పొందడానికి ఎక్కువ కాలం అవసరమవుతోంది.

ఈ ఖాళీలోనే యువతరంలో పెక్కు సమస్యలు ఉద్భవిస్తోంది. కేవలం నిషేధాలను పెట్టడం మూలంగా యీ సమస్యను పరిష్కరించజాలము. అది అసాధ్యం మనం నిజంగా ఆసమస్యను పరిష్కరించాలంటే, నిషేధాలనుగురించి ఆలోచించకుండా, వారిలోని శక్తిసామర్థ్యాలను మరొకందుకు ఉపయోగించే మార్గాలను గురించి ఆలోచించాలి.

మన సత్వరీత్యా యువకులలో స్వయం నిర్ణయశక్తిని కలిగించడమనేదే కీలక సమస్య. వ్యక్తిత్వం ఏర్పడటంలో అది సహజం, మనలో ప్రతివారి వ్యక్తిత్వమూ వారు నిర్వహించే సాంఘిక పాత్రతో సన్నిహితమైన సంబంధం కలిగి

ఐగోర్ కోన్

వుంటుంది, ఈపాత్ర బహుముఖమైనది. అనంతమైనది. సరకులను ఉత్పత్తి చేయడం కుటుంబ వ్యవహారాలను చూడటం, ఇతరులతో వ్యక్తిగత సంబంధాలను పెట్టుకోడం, పరువుప్రతిష్ఠలను సంపాదించడం మొదలైన పనులెన్నో నిర్వర్తించవలసి వుంటుంది.

సమాజంలో స్థానం

ప్రతి యువకుడుకూడా తానేమిటో తెలుసుకోవాలని కోరుతాడు. అంటే దానిఅర్థం ఏమిటి? వున్నట్టుగానే వుంటే ఎవరూ అభివృద్ధి చెందలేరు. తానెటువంటివాడు? తనకున్న శక్తి సామర్థ్యాలు, అవకాశాలు ఏమిటి? అంతకు ముందు సాధించని వాటిని తానెలా సాధించాలి? అనే వాటిని తెలుసుకోవడమే అందులోవున్న భావం. అలా చేయడమంటే సాంఘిక జీవితంలో తన స్థానం ఏమిటో, తన వ్యక్తిగత లక్షణాలకు, కోరికలకు తగిన వృత్తి ఏదో తెలుసుకోవడం అన్నమాట.

జీవితంలోని ప్రతి విషయంలోనూ యువకుడు ఏదో ఒకదానిని ఎన్నిక చేసుకోవాలి. తాను ఏ ఉద్యోగం చేయాలో ఎన్నుకోవాలి. ఏ ఆశయాన్ని చేపట్టాలో ఏ విధంగా జీవించాలో నిర్ణయించుకోవాలి. వాస్తవానికి ఆ నిర్ణయాలు, అతడెలా పెంచబడ్డాడు, పరిసరాల ప్రభావం అతనిమీద ఎంతవుంది అనే విషయాలమీద ఎక్కువ ఆధారపడి వుంటాయి. అయినప్పటికీకూడా అది క్లిష్టమైన సమస్యే. అందులో అనేక సందేహాలు, తటపటాయింపులు రావచ్చు. అది జీవిత ఆశయానికి సంబంధించిన సమస్య గనుక అవి రావడం సహజమే. తన జీవితాశయం ఏమిటో, సమాజానికి ముందు ముందున్న అవకాశాలేమిటో తెలియజెప్పే సూత్రంకోసం యువకుడు ఆతృతతో వెతకుతాడు. కాని అతనికా సూత్రం ఎక్కడ లభిస్తుంది?

సామాజిక ప్రయోజనాల దృష్ట్యా మానవ జీవితాన్ని గురించీ, కార్యకలాపాలను గురించీ మదింపు వేయడానికి కావలసిన సూత్రాలను మార్క్సిస్టు–లెనినిస్టు తత్వశాస్త్రమూ, నీతిశాస్త్రమూ నిర్దేశిస్తాయి. సమాజాభివృద్ధికోసం ఒక వ్యక్తి ఎంత ఎక్కువ పనిచేస్తున్నాడు అనే విషయంపై అతని సాంఘిక విలువ ఆధారపడివుంటుంది. మానవుడు ఒక సాంఘిక జీవి గనుక, అతని వ్యక్తిగత సౌఖ్యం కూడా, అతడు సమాజానికి చేసే సహాయం మీద ఆధారపడివుంటుంది. నిజానికి ఒకమనిషి ఇవ్వ్యకుల ఎంత సహాయపడతాడో అతని తంత ఆరుఅంత గొప్పదవుతుంది.

అయినప్పటికీ యీసామాన్యసూత్రం నుండి, వ్యక్తిగత ప్రవర్తన యొక్క ప్రమాణాలు ఇలా వుండాలని ఎవరూ ఒకనిర్ణయానికిరాలేరు. జీవిత ఆశయం ఏమిటని ఆలోచించేటప్పుడు ఆ వ్యక్తి సామాన్య సూత్రాన్ని గురించేగాక, వాస్తవంగా తన జీవితం ఎలా వుంటుంది అనే విషయం కూడా ఆలోచిస్తాడు సమష్టి కృషిలో తన స్థానం ఏమిటో, ఏ రంగంలో అయితే తన శక్తి సామర్థ్యాలు ఎక్కువ రాణిస్తాయో, బాగా అభివృద్ధి అవుతాయో అతడు తెలుసుకొన గోరుతాడు. ఈ ప్రశ్నకు ఒకే సమాధానం వుండదు. వుండజాలదు. అనుభవంద్వారా, ఆచరణద్వారాఎవరికి వారు ఆ సమాధానమేమిటో తెలుసుకోవలసి వుంటుంది.

వ్యక్తిత్వాలు

సాంఘికంగా ఉపయోగకరమైన కార్యకలాపాలలో అనేక రంగాలున్నాయి. ఏ వ్యక్తి ఏటువంటి వాడో ముందుగానే తెలియకుండా, ఏరంగంలో అతడు ఎక్కువ పని చేయగలడో చెప్పజాలము నిజానికి మనిషి జీవితం బహుముఖమైనది. ఒకే పనికి దానిని పరిమితం చేయజాలము. సాంఘికంగా లాభకరమైనపనికి అదిచాల

నప్పుడు అది ఆ వ్యక్తిని సంతృప్తి పరచాలి. పూర్తిగాకాకపోయినా కొంత వరకైనా అది అతని ఆశయానికి తగినట్లుగావుండాలి. ఈవిధంగా వారి వ్యక్తిత్వాన్ని వారే ప్రతిఫలింపజేయడమనేది జీవితాశయం అవుతుంది. ఒక పనిలో పూర్తిగా నిమగ్నమైనవ్యక్తి దానికి నిజంగా ఒక లక్ష్యంవుందా అని ఆలోచించడు. ఒక విరామంవచ్చినప్పుడు కార్యకలాపాలలోగాని, ఇతరులతో గలసంబంధాలలోగాని తూన్యత లేక నిస్పృహత ఏర్పడినప్పుడు ఈ పర్యాలోచనలు ఆరంభమవుతాయి. పని విలువలను మానవ విలువలను గురించి విమర్శనాత్మక పునరాలోచన వస్తుంది. వాటిని తిరిగి అంచనావేయడం మొదలు పెడతాయి. అదే జీవితాశయం ఏమిటనే ప్రశ్న. ఇది కార్యాచరణకు సంబంధించిన సమస్య అవడంవల్ల ఆచరణయే దానికి సంతృప్తికరమైన సమాధానాన్ని ఇవ్వగలదు.

కమ్యూనిస్టు విజ్ఞానబోధ యొక్క ఆశయమంతా, యువకులు సాంఘికంగా లాభదాయకమైన కార్యకలాపాలలో పాల్గొనేటట్లుచేయడమే. ఈవిజ్ఞాన బోధనా విధానంనిరంతరం మెరుగుపర్చబడుతూ వుంటుంది.

తన చుట్టూవున్న ప్రపంచంపట్ల యువకుని దృక్పథం చాలావరకు వ్యక్తిగతమైనదిగానే వుంటుంది. పెద్దవారికి తమ పరిసరాలతో వున్నన్ని గాఢమైన సంబంధాలు అతనికుండవు. ఈ పరిసరాలతో చైతన్యయుతమైన సంబంధాలను నెలకొల్పుకోవడం అతడప్పుడే ప్రారంభిస్తాడు. అందుచేతనే అతడు తరచుగా, పరిసరాలపై తాను ఆధారపడివున్నాననే విషయాన్ని గుర్తించలేకపోతారు. అవి తన "స్వతంత్రాని"కి అవరోధాలని అనుకుంటాడు. అతడు తరచుగా అహంభావియై వుంటాడు. తన శక్తి సామర్థ్యాలను గురించి పనిచేయడం ద్వారాగాకుండా ఆత్మపరిశీలనద్వారా తెలుసుకోడానికి ప్రయత్నిస్తాడు. విమర్శనాత్మకమైన ఆత్మ పరిశీలన అనేది చిన్న మోతాదులలో ఉపయోగకరమే. కాని దానికున్న పరిమితి తక్కువ.

ఆత్మ చింతన సాధారణంగా ఎక్కువ వ్యక్తిగతమై వుంటుంది. ఎవరైనా, తాము సాధించిన ఫలితాలనుబట్టి మాత్రమే తనను గురించి అంచనా వేసుకోగల్గుతారు. కొన్ని చిక్కులను అధిగమించగల్గితే తాము ఏదికేవారము కామని అనుకోగల్గుతారు. ప్రత్యక్ష కార్యాచరణే ఒక వ్యక్తిని పరీక్షిస్తుంది. అతనిలో వ్యక్తిగత లక్షణాలకు రూపురేఖలు దిద్దుతుంది. దైనిక కార్యకలాపాలనుంచి వేరైతాను ఏమి చేయగలనో నిర్ణయించడానికి చేసే ప్రయత్నం భ్రమలను మాత్రమే కలిగిస్తుంది. యువకులకు జీవితంలో అనుభవం తక్కువగావుంటుంది గనుక, వారికి వాస్తవంగా తమను గురించి పూర్తిగా తెలియదు. అలాంటి ఆత్మ పరిశీలనలో వారు ఎంత ఎక్కువగా నిమగ్నులైతే, తమను గురించి వారు వేసుకునే అంచనాలో అంత అనిశ్చయంగానూ వుంటారు ఆ వయస్సులో వారికి గడుసరి తనం, కొంతవరకు దురుసుతనం, అంతరంగికమైన దోషపు తలపులతోనూ విన్నతా భావంతోనూ నిమ్నతా భావంతోమూ కలిసివుంటాయి. నమ్మకమైన నిర్మలమైన నైతిక స్వభావంతో పాటు, సందేహ తత్వము, విరక్తిధోరణి కూడా కలిసివుంటాయి.

దూరవార్తా ప్రసార సౌకర్యాలు

(8వ పేజీ తరువాయి)

ఫ్యాక్టరీ యిప్పుడు సాలీనా దాదాపు 2500 టెలిప్రింటర్లను ఉత్పత్తిచేస్తోంది, టెలిప్రింటర ఉత్పత్తి సామాన్యమైన పనికాదు, ప్రపంచంలో టెలిప్రింటర్లను ఉత్పత్తిచేస్తున్న బహు కొద్ది దేశాలలో భారతదేశం ఒకటి.

రూపనారాయణపూర్‌లోని హిందుస్తాన్ కేబుల్ల ఫ్యాక్టరీకూడ విశేషాభివృద్ధిని సాధించింది కేబుళ్ళ సాలీనా ఉత్పత్తి 1928 కిలోమీటర్ల నుంచి 3200కిలోమీటర్లకు పెరిగింది. దీనిని 8000కిలోమీటర్లకుపెంపొందించేఆలోచన పరిశీలనలో వుంది. వచ్చే ఐదేళ్ళలో ఈ ఫ్యాక్టరీ రూ 41.75 కోట్ల రూపాయల విలువగల సరుకును తయారు చేయగలదని ప్రస్తుత అంచనా. సాలుకు 8,000 కిలోమీటర్ల కేబుళ్లను తయారు చేయగల మరొక యూనిటును నెలకొల్పాలన్న ప్రతిపాదనకూడ ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఈ ఫ్యాక్టరీలోని ఇంజినీర్లు సాంకేతికసిబ్బంది అందరూభారతీయులే ఆస్పాంసోచి దేశంలోని యితర ప్రాంతాలకు తొలిసారిగా ఏర్పాటు చేసిన మైక్రోవేవు లింకును ఈ శాఖ ఇంజనీర్లే నిర్మించారు. 1965 డిసెంబరు మొదటి వారంలో కలకత్తా, అసన్‌సోల్ లమధ్య యిది పనిచేయడం ప్రారంభించింది.

ఇతర దేశాలతో కమ్యూనికేషన్సు సౌకర్యాల విస్తరణ కృషి ప్రశంసనీయంగా ముందుకు సాగుతోంది. ఇపుడు యితర దేశాలతో మన దేశానికిగల సరాసరి టెలికమ్యూనికేషన్సు సర్వీస్ల సంఖ్య 6 నుంచి 69కు పెరిగింది. భారతీయ ఇంజనీర్లే యీ అభివృద్ధి సాధనకు కారకులు, ప్రపంచ వార్తా ప్రసారాలకు వుపయోగించే ఉపగ్రహాల అంతర్జాతీయ వ్యవస్థలో భారతదేశం సభ్యత్వాన్ని పొంది, 1967 నాటికి ఒక భూకేంద్రాన్ని నెలకొల్పడానికి నిర్ణయించింది. తపాలును ఒక చోటనుంచి మరొక చోటుకు అతిత్వరగా చేరవేయడానికి ఆధునిక శాస్త్రీయ పద్ధతులు అనుసరించ బడుతున్నాయి. ఒకనాడు ఉత్తరాలను దూతలు తీసుకు వెళ్లేవారు ఈ నాడు తపాలు కార్లలోనూ, రైళ్ళలోనూ, నౌకలలోనూ, విమానాలలోనూ పంపుతున్నారు. పెద్ద పెద్ద పోస్టాఫీసులలో తపాలా సంచులు కన్వేయర్ బెల్టులద్వారా రవాణా అవుతున్నాయి తపాలా సంచులను కడిగికుభ్రం చేయడానికి న్యూఢిల్లీ పోస్టాఫీసులో ఒక కొత్త యంత్రం నెలకొల్పబడింది. ఆ యంత్రం భారత దేశంలోనే తయారైంది.

దేశీయ యంత్రాలను వుపయోగించి టెలిఫోను, టెలిగ్రాపు స్తంభాలను తయారు చేయనున్నారు. విదేశమారక ద్రవ్యం కొరతవల్ల రిజిస్టర్డు కవరుల కొరత ఏర్పడింది. చేతయారీ కాగితంతో ఈ కవర్లు తయారు చేయడానికి తలపెట్టారు. మన సాంకేతిక సిబ్బందికి యిచ్చిన స్వేచ్ఛ, వారి చొరవ ఫలితంగా ఈ శాఖ త్వరలోనే స్వయం సమృద్ధిని సాధించగలదు.

ఒక పెద్ద పుస్తకాల షాపులో జనం కిటకిట లాడుతున్నారు. వాళ్ళ మధ్యకు వెళ్ళితే నలిపేస్తారన్న భయం కొద్ది ధైర్యం చేసి వెళ్లలేకపోయాను.

న్యూయార్కులో మేసీ డిపార్టుమెంట్ స్టోరులో 1926లో ఒక దృశ్యం గురించి పెర్మెంట్ గ్రామీణ స్త్రీ ఒకరు వ్రాసిన వర్ణన అది. ఆమెను అమెరికన్ నవలా రచయిత్రి డరోతీ కెన్‌ఫీల్డు ఫిషర్. కెన్ ఫీల్డ్ అక్కడి నుంచి ఫిఫ్తు ఎవెన్యూలోని ఒక పుస్తకాల దుకాణానికి వెళ్ళింది.

"ఇక్కడ నాకు ఎంతో ప్రశాంతత లభించింది. మారుమూల గ్రామంలోని చర్చి ఆవరణలో వేసవి సాయంత్రంఎంత ప్రశాంతంగా ఉంటుందో ఆ పుస్తకాల షాపులో కూడా అంత ప్రశాంతంగా ఉంది, కౌంటర్లలో అందమైన కొత్త పుస్తకాలు కుప్పలు, వాటి వెనుక ప్రశాంత వదనంతో అమ్మకందారు—అప్పుడు నేనొక్కదాన్నే కొనుగోలు దారుని" అని ఆమె వ్రాసింది.

మేసీ డిపార్టుమెంటుకి, హారీషెర్మన్ ఆహ్వానంపై ఆమె వెళ్ళిన పుస్తకాల షాపుకీ మధ్య వ్యత్యాసాన్ని మిస్ కెన్ ఫీల్డు బాగాగమనించింది. బుక్ ఆఫ్–ది–మంత్" (ఈ నెల ఉత్తమ గ్రంథం) అనే కార్యక్రమం ప్రారంభించటంలో తోడ్పడవలసిందిగా షెర్మన్ పంపినఆహ్వానాన్ని పురస్కరించుకుని ఆ రచయిత్రి అస్టోరుకు వెళ్ళింది. పుస్తకాల షాపులో, "కొనేవాళ్లెవ్వరూ లేరంటే" ప్రచురణకర్త పాఠకుని మధ్య ప్రామాణిక ఆర్థిక సంబంధం సక్రమంగా లేదన్నమాట.

పోస్టుద్వారా పుస్తకాలుఅమ్మాలన్న సూచన చేశాడు. షెర్మన్. అది మంచి పద్ధతేనని రచయిత్రి కెన్‌ఫీల్డు అంగీకరించింది. ఈ క్లబ్బు తరఫున మాసవారీగా పుస్తకాలు నిర్ణయించే అయిదుగురు "జడ్జీల"లో ఒక నియామకానికి ఆమె అంగీకరించింది.

ఆ విధంగా అమెరికన్ ప్రజల పఠనావసరాలను తీర్చటానికి ప్రముఖ అమెరికన్ రచయితల బృందం ఒకటి ఏర్పడింది. దేశ వ్యాప్తంగా ఉన్న పబ్లిక్ లైబ్రెరీలు సాంకేతిక గ్రంథాలు, మహాకవుల కావ్యాలు వంటివి విద్యార్థులకు తదితరులకు అందజేయటం ద్వారా పాఠకుల అవసరాలను చాలావరకు తీరుస్తున్నప్పటికీ తాజా ప్రచురణలను, ప్రజాభిప్రాయాలను బాగా చూరగొన్న పుస్తకాలను ఎప్పటికప్పుడు ఈ గ్రంథాలయాలు అందించలేకపోతున్నాయి.

ఈ అవసరం తీర్చటానికి హారిషెర్మన్ బుక్–అఫ్–ది మంత్ క్లబ్బు ప్రారంభించాడు. తొలిసారిగా చేసిన ఆ ప్రయత్నం విజయవంతమైంది. గత 38–సంవత్సరాలలో ఈ క్లబ్బు ద్వారా అమెరికన్ కుటుంబాలకు 18,80,00,000 పుస్తకాలు పంపిణీ అయినాయి. ఇది దేశంలోని అన్ని యూనివర్సిటీ గ్రంథాలయాలు, పబ్లిక్ లైబ్రరీ (ప్రపంచంలో కెల్లా పెద్దదైన కాంగ్రెసు లైబ్రరీసహా) లలో ఉన్న పుస్తకాలసంఖ్య కంటెజాస్తి ఇంకా దేశంలో ఇలాంటివి 93 దాకా క్లబ్బులు పని చేస్తున్నాయి. ఇలాంటి క్లబ్బులు అన్ని కలిసి పంపిణీ చేసిన పెుస్తకాలలో ఈ ఒక్కక్లబ్బు పంచిన పుస్తకాలు 15 శాతం ఉన్నాయి.

బుక్ క్లబ్బులు ఎట్లా పేరు సంపాదించడానికి కారణక ఏమిటి? అవి ఎలా పని చేస్తాయి? పాఠకులకు అవి ఎలా ఉపయోగపడతాయి?

బుక్‌క్లబ్బువల్ల రెండు ముఖ్య సదుపాయాలున్నాయి. పాఠకునకు కావలసిన పుస్తకాన్ని ఈక్లబ్బులుతక్కువధరకు

అమెరికాలో పుస్తకాల క్లబ్బులు

పోస్టులో పంపుతాయి మామూలుగా షాపులో ఈచ్చే ధరకంటె 20–38 శాతం తక్కువ ఉంటుంది. ఇది ఎలా సాధ్యం.

మాసంమాసం ప్రచురించబడే వందల కొలది కొత్త పుస్తకాలనుంచి సాహిత్య విమర్శకుల బోర్డువారు ఉత్తమ పుస్తకాలను ఎన్నిక చేస్తారు. ఇట్లా ఎన్నిక చేసే వాటిలో ఒక కథా సాహిత్య గ్రంథం, ఒక మామూలు సాహిత్య గ్రంథం ఉంటాయి. ఈ పుస్తకాలను గురించి ఒక బ్రోషర్ వేస్తారు. అందులో ఈ పుస్తకాల సమీక్ష ప్రకటిస్తారు. దీన్ని క్లబ్బు

విలియమ్ జె. పేరెంట్

సభ్యులకు పంపుతారు. ఈ పుస్తకాల అవసరంలేని సభ్యులు ఆ సంగతి క్లబ్బుకు తెలుపుతూ ఒక రిజెక్షన్ నోటీసు పంపుతారు. ఇట్లా నోటీసు పంపనివారందరికీ క్లబ్బువారు ఈ పుస్తకాలను పోస్టు ద్వారా పంపుతారు. సాధారణంగా 40–50 శాతందాకా సభ్యులు పుస్తకాలను ఆమోదిస్తుంటారు. ఈ క్లబ్బులో సభ్యులు అనేక వేలు మొదలు అయిదు లక్షల దాకా ఉంటారు. కాబట్టి పెద్ద మొత్తాలలో పుస్తకాలను అచ్చు వేయించవచ్చు. అందువలన తక్కువ వెలకు పుస్తకాలను సభ్యులకు అందజేయవచ్చు.

బుక్ క్లబ్బు విజయవంతం కావాలంటే అది హెచ్చుమంది సభ్యులను సంపాదించుకోవాలి. ఇందుకుగాను "శాటర్‌డే రివ్యూ" "అట్లాంటిక్ మంత్లీ", "టైమ్" "న్యూస్ వీక్"వంటి పెద్ద పెద్ద పత్రికలలో, పేజీ, రెండు పేజీల ప్రకటనలు చేస్తారు. నెలసరిపుస్తకాలలో కనీసం నాల్గు కొన్నట్లయితే, మూడు, నాల్గు పుస్తకాలు ఉచితంగా మఇస్తాని ప్రకటనలు చేస్తారు.

ఇట్టి ప్రోత్సాహంతో కొత్త సభ్యులు ఒక్క సంవత్సరంలో నాల్గుకంటే హెచ్చు పుస్తకాలే కొంటూ ఉంటారు. ఈ విధంగా బుక్‌క్లబ్బు నష్టాలను భర్తీ చేసుకొంటుంది. పుస్తక రంగంలో ఉన్న పోటీ దృష్ట్యా బుక్ క్లబ్బు రకరకాల పుస్తకాలను—వివిధాంశాలపై ప్రచురించి వాటిలో ఎంచుకొనే స్వేచ్ఛను సభ్యులకే వదలివేస్తుంది.

ప్రతి పాఠకుని అభిరుచికి పనికివచ్చే పుస్తకాలు ఈ బుక్ క్లబ్బులలో లభిస్తాయి. శామ్యూల్ షెలిబెర్గర్. ఫ్రాంక్ వెర్బివంటి వారు వ్రాసిన నిరాశా వాదముతో కూడిన పుస్తకాలను సైతం ఈ సాహిత్య మండలి ఎన్నికచేస్తుంది. ఇంకా హామింగ్వే, జేమ్సుగూడ్‌కజిన్స్ వంటి వారి నవలల్లు విన్‌స్టన్ చర్చిల్ వంటి ప్రపంచ నాయకుల జీవిత చరిత్రలు కూడా ఉంటాయి. రాజకీయ శాస్త్రం మనస్తత్వ శాస్త్రం వగైరా అంశాలకు సంబంధించిన గ్రంథాలను కూడా బుక్ క్లబ్బు పంపిణీ చేస్తుంది. కళలపై ఆసక్తిగల కుటుంబాలు సెవిన్ ఆర్ట్సు బుక్ సొసైటీలో సభ్యులుగా చేరవచ్చు.

మత సంస్థలవారు నిర్వహించే బుక్ క్లబ్బులలో పెద్దది కాథలిక్ బుక్ క్లబ్బు ఈ క్లబ్బు ప్రచురించే పుస్తకాలలో "వేదాంతం" "జాతి సంబంధాలు" మొదలు పులిట్జర్ బహుమతి గ్రహీత పాల్ హార్గన్ బాల్య జీవిత విశేషాలు దాకా రకరకాలు ఉన్నాయి.

అధ్యాపకులకు విద్యార్థులకు పనికి వచ్చే గ్రంథాలు పంపిణీ చేసే విజయవంతమైన క్లబ్బులలో ఒకటి హిస్టరీ క్లబ్ ఈ క్లబ్బు ప్రచురించే గ్రంథాలలో అమెరికా పశ్చిమ ప్రాంతపు ఐతిహాసికుడు బెర్నార్డ్ డివోటో చరిత్ర పుస్తకాలు వాల్టర్ జెయిర్లిట్జ్ వ్రాసిన జర్మన్ జనరల్ స్టాఫ్ చరిత్ర, లూయీ ఫిషర్ వ్రాసిన లెనిన్ జీవితం వంటివి ఉన్నాయి.

బుక్ క్లబ్బులు పంపిణీచేసేపుస్తకాలు ఉత్తమ శ్రేణికి చెందినవి కావటానికి ముఖ్య కారణం వాటికి జడ్జీలుగా వ్యవహరించే సాహిత్య కోవిదులే. ప్రముఖ అమెరికన్ గ్రంథకర్తలు ఈ క్లబ్బులకు జడ్జీలుగా ఉంటున్నారు.

బుక్‌క్లబ్బుల కార్యక్రమాలు విజయవంతం కావటానికి మరొక కారణం పాఠకుల అభిరుచులు బాగా గ్రహించిన రచయితలు పుస్తకాలను ఎన్నిక చేయటం. అన్నిటికంటె ప్రధానమైన కారణం పాఠకులలోని పఠనాసక్తి, కోరిన పుస్తకాలు పుస్తకాల దుకాణాలలో లభించకపోవటం.

గృహోవాసోపనిషత్

(8వ పేజీ తరువాయి)

యలకి తక్కువలేదు. బనాథరవాలే దనుకున్నారు. తలో కుళ్ళపంచకము (ఐదురూ) ఓస్... ఇంతేకద! కొంపను చూసిచూడ్డంతోనే వదలబుద్ధవలేదు. శాస్త్రిగారికి తనకూ – దానికీ పూర్వజన్మ సంబంధమేదైనా ... ఉండితీరాలి లేకపోతే ... చూడ్డంతోనే ... అంత మమత ఎలావుట్టుకొస్తుంది. ఇక అవధాన్ల ఆనందానికి హద్దేలేదు. శర్మ కొంప ను వర్ణించడంలో మునిగిపోయాడు. ఆచార్యులు చింపాంజీలా గంతులేస్తున్నాడు. ఆహా! ఏమికుటీరంబు!! ఇటుప్రక్క డాక్టర్‌గారిల్లు—అటువైపు ప్లీడర్‌గారి గృహము. ఎదిరింటిలో పోలీసాయన ఉంటున్నాడ! దాని కవతలిపోర్షన్‌లో మార్వాడిసేటు ఇంకేం... ఇంతచక్కటి లోకాలీ...అంతకంటే చక్కటికుటీరమూ... మరెచ్చటనైనా ... ఈ పాతికకి దొరకదు. దొరకబోదు.

ఒరేయ్... ఆచారీ... సూర్యనమ్కారాలకీ... పెరట్లో బావిదగ్గర ఎంతజాగా వుందనుకున్నావ్! బావిదగ్గర నేలంతా అచ్చమైనగచ్చుమయమనుకో! ఇంకా... చూశావ్! ఇదిట చార్‌మినారుకు వాడిన గచ్చేనట! నిజాంనవాబుల కాలంనాటిదన్నమాట. ఇప్పటికీ ఒక్క బిచ్చు కూడా పెగల్చలేమనుకో...! ఇంకా. చూశావూ...! బావిలోనినీరు అచ్చు వడబోసిన అమృతధార ... ఒరేయ్... పళ్లతోముకోడానికి వేపచెట్టుకూడా ఉంద్యోయ్! అబ్బ!! పుట్టాడురోయ్ కలియుగభీముడు. ఈ ఛాంపియన్స్ శాండల్యా సింగ్సూఎందుకర్రా పూటకి బుడ్డెడు కూడుదండగా. అందునా... ఇది ఎమర్జెన్సీకైమూను. ఆహా...! గదిలో ఎన్నిచిలక్కొయ్యలనీ!! ఎన్ని బట్టలైనా ఆరేసుకోవచ్చు.

* * *

అర్ధరాత్రి – పున్నమినాటి చందురుడు చలికి గుజగుజలు పోతున్నాడు. ఆషాఢ గౌతమిలాంటి ఓమేఘంఒకతెల్లని పాల్సిపోయిన ముఖ్యుతునకని చప్పరించబోతోంది. నడవలో పడుకొనీ ఆకాశంకేసి నిశితంగా చూస్తోన్న శర్మకు విరహంతో తపించే కాళిదాసుని యక్షిణి, పెద్దన్నవరూథిని కనిపిస్తూ... షేడిగా ఉన్న తనను ఇంకా ఉడికిస్తున్నారు. వచ్చి ఓపతుం తిరక్కముందే... ఆ ఇంటాయిన కూతురు ప్రణయకాబోలు పంచప్రాణాలల్లో ఓ ప్రాణమై నిరంతరం వేధిస్తూ... అరప్రాణంగా మారింది.

అనుకున్న దే తడవు... ప్రణయ తన కళ్ళ ముందు నిల్చిపోయింది. తనివి దీరా...ఆమెపైపే ... చూస్తున్నాడు. శర్మ వణికం ఆమెచినస్గం కనుమరుగైంది. ప్రక్కనేపడుకొన్న ఆచార్యులు [illegible] నలవరిస్తున్నాడు. [illegible] అవధాన్లు [illegible] మధ్య టి. బి. పేషెంటులా [illegible] తున్నాడు.

అట్టె నిద్రపట్టింది శర్మకు.

వాస్తవాన్ని కప్పిపుచ్చే చిత్రజగత్తు లాంటి స్వప్నజగత్తు...శర్మకెటో వెళ్లి పోతున్నట్లనిపించింది.

ప్రణయం! నిన్ను ఎంత ఇదిగా ప్రణయిస్తున్నానో! అబ్బ! నీకేం తెలుసు. ఈ యాత్రై యారుపేల అపరాలు చాలటంలేదు. చదివేస్తే...వున్నమతి పోతుందన్నట్టు ఈపై యాకరణులకు అప్పుడప్పుడు బుద్ధి మందగిస్తోంది [illegible] ఇకో మాటపదార్థు [illegible] ఎందుకు తీసుకోలేదో?

"ప్రణయ ... సుధా ..." ఆచారి పలవరింత. ఛీ ... ఛీ .. వీడెవ్వడ్రా! సినిమా విలన్‌లా వెంటవడ్డాడే! హుం... తొక్కచిల్చి డోలుకట్టి కాయిస్తామందు.

ఒరేయ్ ... శర్మా! మేమెల్లాగైనా... తంటాలుపడి ఆ ప్రణయానికి నీకు మూడుముళ్లు వేయిస్తాంలే! కానీ... ఒక్క షరతు. అయ్యో...ఒక్కటేమిటి వందైనా సరే...ఇదిగో...నా అంతఃకరణత్రయముల సాక్షిగా నా ప్రణయం మీద ఒట్టు. మీ షరతులను నేను ఏకగ్రీవంగా ఆమోదముద్ర వేస్తున్నాను.

ఏమీ...లేదు. నిన్ను ఓ ఇంటాయన్ని చేస్తున్నాంగనక. పెళ్లి అయింతర్వాత... మమ్మల్ని మిగతా చతుష్కాన్నిగతంలో వలెనే ఆదరాభిమానాలతో చూసుకుంటూ......సమయానికింత ముద్ద వేయిస్తూ...మా చదువులు గట్టెక్కే వరకూ ... ఫ్రీగా ... ఇంట్లో వుండనివ్వాలి, ఓస్! ఇదేనట్రా!! ఇటు మూర్యుండటువక్క వచ్చినురానీ...నా ప్రతిజ్ఞను పాలించెదను.

తెల్లవారింది. పెరట్లో ... వేపచెట్టు క్రింద పళ్లుతోముకుంటూ ... రాత్రి వచ్చిన సుఖస్వప్న వృత్తాంతాన్ని నెమరువేసుకొంటూ ఆనందిస్తున్నాడు శర్మ. ఇంతలో ఇంటాయనగారి ఇంటినౌఖరు నేరుగా పెరట్లోకివచ్చి...అయ్యగోరు... రమ్మన్నారండి! ఆహ్వానం విన్న దే తడవు...ఆయింటి వరాండాలో అటు యిటు తచ్చాడుతున్నాడు శర్మ.లోపల ఎవరో చాలామంది మాటాడుతున్నారు మెల్లిగా తెరతొలగించుకుంటూ లోనికి వెళ్లేసరికి మా ఇంటాయనగారు, ప్రక్కింటి ప్లీడరూ, డాక్టరూ ఎదిరింటి పోలీసాయన అవతలిప్రక్క మార్వాడీకి సేటు వుల్లాసంగా మాటాడుతూ కూర్చోవడం ఇదే మొదటిసారి.

కుర్రాళ్లు చాలా బుద్ధిమంతులండీ! వచ్చి అప్పుడే సంవత్సరం గడిచినా.. ఏపేచీ లేకుండా తల్లోనినాలుకలా మెదలుకుంటున్నారు. మరీ శర్మ అయితే... ఆహా...! వాడే ఇంటిల్లిజెంట్!!

మిగతా నలుగురుమిత్రులు తాంబూలాలు సేవిస్తూ అవతలికి వచ్చేరు. శర్మ కంతా అయోమయంగా ఉంది. ఏమయ్యా...! అల్లాచూస్తావ్? ఈ రోజు అమ్మాయి పుట్టినపండిగలే...! శర్మ స్వర్గానికి జానెడుదూరంలో ఊగిసలాడుతున్నాడు.

ఒరేయ్ శర్మ! నీకుపెళ్ళికుదిరిందిరా ఎవ్వరితో?...అదే ... ప్రణయ... సుధా... మధురం

ఆనాడు కలవరించినందుకు కోపగించుకున్నాడు కానీ ... ఇవ్వాళ్ళయితే...ఒరేయ్ ... చారి .. ఏదా మరొకసారిపాడరా! నీడబుల్ టాకింగ్ వినాలనిఉందిరా ... అందరూ గొల్లుమన్నవ్వుతూంటే...చారీ...కూడా డబుల్ లాఫింగ్ చేశాడు.

సోషలిస్టుదేశాలూ, సంఘీభావ ఉద్యమమూ

ఆసియా – ఆఫ్రికా సంఘీభావ సంస్థ నెలకొల్పబడినప్పటి నుంచీ కూడా, అది, అంతర్జాతీయ ప్రజాస్వామిక సంస్థలతోనే – ఉదాహరణకు, శాంతిఉద్యమంతోనే – గాక, యూరపియన్ దేశాలలోని సామ్రాజ్యవాద వ్యతిరేక సంస్థలతోనూ, ముఖ్యంగా, యూరప్‌లోని ప్రజాస్వామిక దేశాలతోనూ సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకుంది.

యూరపియన్ సోషలిస్టు దేశాల కమిటీల కార్యకలాపాలు

1960 లోనే, చాలా యూరపియన్ సోషలిస్టు దేశాలలో ఆసియా–ఆఫ్రికా సంఘీభావ కమిటీలు నెలకొల్పబడ్డాయి 1961లో గాజా (పాలస్తీనా)లో జరిగిన సంఘీభావ సంస్థ కార్యనిర్వాహకవర్గ సమావేశంలో, జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్, చెకోస్లోవేకియా, బల్గేరియా, హంగేరీ, దేశాలలోని ఆసియా–ఆఫ్రికా సంఘీభావ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు. 1963లో టాంగనీకాలో జరిగిన ఆసియా, ఆఫ్రికా సంఘీభావ మూడవ మహాసభలోనూ, 1964 లో అల్జీరియాలో జరిగిన కౌన్సిలు సమావేశంలోనూ, పైన పేర్కొన్న దేశాల ప్రతినిధులు పరిశీలకులుగాపాల్గొన్నారు. 1965 మే నెలలో ఘనాలో జరిగిన నాల్గవ సంఘీభావ మహాసభవారు, ఆసియా–ఆఫ్రికా సంఘీభావ ఉద్యమం జరిపే గోష్ఠులన్నిటిలోనూ, యూరపియన్ సోషలిస్టు దేశాల ప్రతినిధులు పరిశీలకులుగా హాజరులయ్యే వాక్కునిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

ప్రస్తుతం, యూరపియన్ సోషలిస్టు దేశాలలో నెలకొల్పబడిన సంఘీభావ కమిటీలు తమ తమ దేశాలలోని ప్రజలకు, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలో ప్రజలలోవున్న సంఘీభావాన్ని మరింత పటిష్టం చేయడానికి చాలా కృషిచేస్తున్నాయి. ఇంకా వాని సత్వంలోవున్న దేశాల ప్రజలు కొనసాగించే జాతీయ విమోచనోద్యమాలకు అన్ని విధాలా తోడ్పడటానికి. ఆసియా ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలోని రాజకీయ పరిస్థితిని గురించి తమ ప్రజలకు తెలియజేయడానికి, వారి జాతీయ విమోచన పోరాట చరిత్రను గురించి, వారి సంస్కృతినిగురించీ నిత్యజీవితాన్ని గురించీ తమ ప్రజలకు పరిచయం చేయడానికీ యీ సంఘాలు కృషిచేస్తున్నాయి.

యూరపియన్ సోషలిస్టు దేశాలలోని యీ సంఘీభావ కమిటీలు. ఆసి

పలిద్ అతమాలి

యా – ఆఫ్రికా సంఘీభావ కమిటీ చేబట్టిన ప్రతి కార్యక్రమానికీ చేయూతనిస్తూ, స్వాతంత్ర్యంకోసం పోరాడే దేశాలకు ప్రోత్సాహకరంగా, తమదేశాలలో రాజకీయ ప్రజా ఉద్యమాలను నడుపుతున్నాయి. జాతీయ విమోచనోద్యమాన్ని అణచివేయడానికి సామ్రాజ్యవాద దేశాలు అనుసరించే దురాక్రమణ విధానానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించుతున్నాయి.

పోరాడే ప్రజలకు సహాయం

విముక్తికోసం పోరాడే ఆసియా–ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల ప్రజలకు యూరపియన్ సోషలిస్టు దేశాలలోని సంఘీభావ కమిటీలుచేసే సహాయం నైతిక రాజకీయ రంగాలకు మాత్రమే పరిమితమైలేదు. ధన రూపంలోనూ, ఇతర సరకుల రూపంలోనూ, పరికరాల రూపంలోనూ కూడా సహాయం చేస్తున్నాయి.

1961లో ఆసియా, ఆఫ్రికా సంఘీభావ సంస్థ కార్యదర్శివర్గ ఆధ్వర్యం క్రింద అల్జీరియా, కాంగోలసహాయార్థం నెలకొల్పబడిన అంతర్జాతీయ సహాయ కమిటీ, అల్జీరియా, కాంగో దేశాల స్వాతంత్ర్య యోధులకు సహాయపడవలసిందని విజ్ఞప్తి చేసినప్పుడు, జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్, చెకోస్లోవేకియా బల్గేరియా, దేశాలలోని సంఘీభావ కమిటీలు ముందు వచ్చాయి. తమ దేశాలలోవున్న శానిటోరియంల లోను, విశ్రాంతి గృహాలలోనూ అల్జీరియన్ కాంగోలీస్ స్వాతంత్ర్య యోధులకు సదుపాయాలు కల్పిస్తామని చెప్పాయి. కాంగోలోని ప్రఖ్యాత స్వాతంత్ర్య వీరుడైన అంతోని గిజెంగాపై కుట్రకేసు బనాయింపబడినప్పుడు, యూరపియన్ సోషలిస్టు దేశాలలోని సంఘీభావ కమిటీలు ధనసహాయం చేశాయి. గిజెంగా డిఫెన్సుకోసం నెలకొల్పబడిన అంతర్జాతీయ న్యాయవాదుల నిధికి ఆ కమిటీలు ఎక్కువ ధనాన్ని ఇచ్చాయి.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల విద్యార్థులకు, ఆ కమిటీలు స్కాలర్‌షిప్‌లనిచ్చాయి. తమ జాతీయ విమోచనకోసం పోరాటం సాగించే ప్రజలకు ఆ కమిటీలు చేస్తోన్న సహాయంలో ఇది కూడ ముఖ్యమైనదే.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలో జాతీయ విమోచన పోరాటాలను నడిపే సంస్థలకు, యూరపియన్ సోషలిస్టు దేశాలలోని సంఘీభావ కమిటీలు ధనరూపంలోను వస్తురూపంలోను చేసే సహాయం స్వచ్ఛందమైనది. ప్రజలు తమంతట తామిచ్చిన చందాల రూపంలోనే అది సేకరించబడుతోంది. మన భూగోళంమీద నివసించే ప్రజలందరూ శాంతి, స్వాతంత్ర్యము, అభ్యుదయము గల వాతావరణంలో జీవించేటందుకు వీలుగా, వలస వాదిసిత్వాన్ని త్వరగా నిర్మూలించడంలో సోషలిస్టు దేశాల ప్రజలు చేస్తున్న హృదయపూర్వక కృషికి అది నిదర్శనం.

ఆర్మీనియన్ ప్రజాకవి అవెతిక్ ఇసాక్యాన్

ఆర్మీనియాను సందర్శించిన వారికి అక్కడి ఆచారం ఒకటి జ్ఞాపకముంటుంది. అదేమిటంటే, కొండలలో నీటి బుగ్గలున్న చోట, వాటిపైన, యుద్ధవీరులకు, తమ బంధువులకు స్మారక చిహ్నాలను నిర్మించడం. ఎడతెగకుండా ప్రవహించే ఆ నీట ప్రవాహం మరణించిన వీరుల స్మృతిని జీవితంతో మేళవించుతుంది. వారు మనలను వీడిపోయినప్పటికీ ఆ జల ప్రవాహంద్వారా మనకు సేవ చేస్తూనే వుంటారు. పొలాలలో పనిచేసే శ్రామికులకు, అలసిపోయిన బాటసారులకు, ఒక్కమాటలో చెప్పాలంటే ఆ బుగ్గవద్దకు వచ్చిన ప్రతివారికీ సేదతీర్చే తియ్యని నీరు దొరుకుతుంది.

ఆర్మీనియన్ ప్రజాకవి అవెతిక్ ఇసాక్యాన్ కవిత్వం అటువంటి నిర్ఝర ప్రవాహమే. అది ఆర్మీనియా [illegible] నుంచి ఉద్భవించింది. ఆర్మీనియా [illegible] ప్రజా జీవితాన్ని ప్రతిబింబిస్తుంది. [illegible] పోరాటం ... మాతృభూమిపట్ల, ప్రజలపట్ల ఆయనకున్న ప్రేమలో వాలుపు చుకోకుండా వుండజాలరు.

ఆయన కవిత్వంలోవున్న ఉన్నత భావాలు [illegible] జీవితాన్ని గురించిన ఉద్వేగమైన సంకేతలను వాస్తవమైన అనుభవం మూలలను అక్షరాలస్తాయి. ఆయన రాసిన గేయాలకు స్వరాలుకట్టి ప్రజలు విరివిగా పాడుకుంటూ వుంటారు అవి జానపద గేయాలయ్యాయి. అంతేకాక అలెగ్జాండర్ బ్లోక్, వాలెరి బ్రూసొవ్ వంటి ప్రఖ్యాత కవులు ఆయన రాసిన గేయాలను రష్యన్ భాషలోకి అనువదించారు కూడా.

ఇరవై శతాబ్దంలో పేరు పొందిన గొప్ప ప్రతిభావంతులైన కవులలాంటిదే ఇసాక్యాన్ జీవితం కూడ. రష్యన్ జారుచక్రవర్తులు, విధవి జాతుల ప్రజలను అతికౄరంగా అణచివేస్తున్నరోజుల్లో ఆయన పుట్టిపెరిగారు. ఇప్పటి లెనినాకాన్ పట్టణానికి సమీపంలోనున్న ఒక కొండ గ్రామంలో ఆయన బాల్యాన్ని గడిపారు. ఇంట్లో పెద్దవాళ్లు చెప్పే గాధల నుంచి, తమ దేశాన్ని గురించి తెలుసుకున్నారు. కొన్ని శతాబ్దాలుగా బాధలు పడుతూ తమ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూన్న ప్రజలను గురించి మనస్సులో చిత్రించుకున్నారు. ఆయన బాల్యంలో

వెరా స్విర్నోవా

ప్రవాస శిక్షననుభవిస్తున్న వారిని గురించి వినేవారు. అవిఆయనకెప్పుడూ జ్ఞాపకం వుండేవి. పెద్దవారయ్యాక ఆయన కూడ ఆ శిక్షననుభవి చవలసి వచ్చింది.

అక్టోబరు విప్లవానంతరమే ఆయన తన మాతృభూమికి తిరిగి వచ్చారు. సోవియట్ రిపబ్లిక్ [illegible] నూతన జీవిత పట్ల విశ్వాసంతో తిరిగి వచ్చారు. అప్పటికే కవిగా ఆయన ఒక స్థానాన్ని సంపాదించారు. ఎంతో ప్రేమతో ఆర్మీనియన్ ప్రజలు ఆయనకు స్వాగతం ఇచ్చారు తన మాతృభూమికి తిరిగి వచ్చిన సంవత్సరం ఆయన రచించిన ఒక గేయంలో ఇలా వుంది:

"నా పూర్వులు [illegible] ఒక [illegible] ... ... చేకూర్చారు."

ఇసాక్యాన్ [illegible] వాగ్గేయ కారుడు [illegible] పాటలు [illegible] చక్కని పాట [illegible] "[illegible] పాటలు" అనే పాటకథ చాలా

(మిగతా 8వ పేజీలో)

ఈవారం గ్రహబలం

27-6-1965 నుండి 3-7-1965 వరకు

రచన: ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రాలజీ, చిక్కడపల్లి మెయిన్ రోడ్, హైదరాబాద్-20

మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1)

ఈ వార మధ్యాంతర భాగము మినహా మిగతా రోజులు మీకేమంత అనుకూలంగా ఉండగల అవకాశము లేదు. మీరుచేసే ప్రయత్నాలలో ఏవో కొన్ని ఆటంకాలు గలిగి చికాకుపడటం ఆర్థిక వ్యవహారాలలో వ్యయభారంవల్ల యిబ్బంది పడటం ఈవారం అత్యంత భాగాలలో తప్పవరిగావచ్చు. మంగళ బుధవారాలు మీకు చాలా అనుకూల ప్రదంగా యుండగలవు. మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలు యథాతథ కొనసాగిపోగలవు వారారంభంలో మీరు చేసే ప్రతి పనిలోను జాగ్రత్తగలిగి. కలహ కారణాలలోనికి దిగకుండాను మీ గౌరవ ప్రతిష్ఠలకు భంగంకలుగకుండా మసలుకోటం చాలా అవసరం, వారాంతాన భాగంలో మీగృహసంబంధ విషయాలపై మీ కుటుంబంలోని వ్యక్తులతో భేదాభిప్రాయాలుగలిగి మీ సుఖ శాంతులకు భంగంగలుగగల సూచనలున్నాయి. మీఆరోగ్యం, మీ కుటుంబ వ్యక్తుల ఆరోగ్యం మామూలుగానే యుండగలదు. స్పెక్యులేషను కోర్టు వ్యవహారాలు చెప్పుకోదగ్గంత లాభాలను పొందగల సావకాశంలేదు.

వృషభం
(కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2,)

ఈ వారం చాలా భాగం మీ ప్రయత్నాలలో సుముఖతగలిగి విజయంపొంది సుఖపడగల సూచనలున్నాయి. అయితే వారమధ్య భాగం మాత్రం మీకు అనుకూలంగా యుండనేరదు. అధిక ధన వ్యయం, యత్నాలలో ఆటంకాలు తప్పకపోవచ్చు మిగతా రోజుల్లో మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలు కొంత అభివృద్ధిని సూచించి ప్రయోజనాన్ని పొందగలరని చెప్పవచ్చును. ఆర్థిక వ్యవహారాల్లో సహితం ఆదాయంతృప్తికరంగానే యుండి యిబ్బందిపడవలసిన అవసరంలేకుండానే గడచిపోగలదు. స్పెక్యులేషను కోర్టు వ్యవహారాలు ఈ వారం ప్రయోజనాన్ని కలుగజేయగలవని చెప్పటకు వీలులేదు. మీ కుటుంబ వాతావరణం ప్రశాంతంగా యుండి సుఖాన్నివ్వగలదిగానే యుంటుందని చెప్పవచ్చును, మీ ఆరోగ్యం తృప్తికరంగానే యుండగలదు. కాని మీ పిల్లల ఆరోగ్యంలో కొంత శ్రద్ధచూపటం అవసరమే కాగలదు. వారారంభంలో మాతమిత్ర లాభంపొంది వారి సాంగత్యంలో కులాసాగా కాలక్షేపం చేయగలవీలున్నది మీ బంధువులు. మీ కుటుంబవ్యక్తులు మీ కార్యాలన్నిటిలోను తగుసహకారాన్నిచ్చి, మీకులాభం చేకూర్చి, ఆనందం పొందజేయగలరు.

మిథునం
(మృగశిర 3 4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3)

మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలు ఈ వారం పురోభివృద్ధి పొంది ప్రయోజనాన్ని పొందజేయగలననటానికి సావకాశం లేదు. ఆర్థిక విషయాలు గూడా కొంత సమస్యాకరంగనేయుండగలవు రావలసిన పైకంరావలసినంతయున్నప్పటికీ వేళకు అందకపోవటంవల్ల గాని వృథాఖర్చులు కలుగటం వల్లగాని సర్దుబాటుకుదరక మీ కుటుంబావసరాలకు సహితం యిబ్బంది పడవలసిరావచ్చును అయినా వారమధ్యభాగం మాత్రం మీకు అన్ని విధాలా అనుకూల దాయకమై సుఖసంతోషాలను కలుగజేయగలవని దృఢంగా చెప్పవచ్చును, వారారంభంలో యంత్ర వాహనాల వల్లగానీ, వాహనాల వల్లగానీ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తపడటం అవసరం కాగలదు వారాంత్య భాగంలో మీపై అధికారులతోగానీ. తోడివారితో గాని వ్యవహరించేటప్పుడు అభిప్రాయ భేదాలు కలుగకుండా జాగ్రత్తగా యుండటం శ్రేయస్కరం. స్పెక్యులేషను కోర్టు వ్యవహారాలు ఈ వారం తలపెట్టకపోవటమేమంచిది. మీ కుటుంబ వ్యక్తులు. మిత్రులు మీ కార్యాలన్నిటిలోను సహాయంచేసి లాభం పొందజేయగలరు. మీ ఆరోగ్యం. మీ కుటుంబ వ్యక్తుల ఆరోగ్యం విషయంలో కొంత శ్రద్ధచూపటం అవసరమే కాగలదు.

కర్కాటకం
(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

సాధారణంగా ఈ వార మధ్యాంతర భాగము రెండు రోజులు మినహా మిగతా రోజుల్లో మీ ప్రయత్నాలన్నీ నిర్విఘ్నంగా కొనసాగిపోగలవని చెప్పవచ్చును. మీ వృత్తి వ్యాపారములు సత్వర పురోభివృద్ధిని పొంది లాభాలను కలుగజేయగలవు. ఆదాయం సమృద్ధిగా యుండటంచేత అధికవ్యవహారాలలో నిశ్చింతగా గడపగలరు. వారారంభంలో క్రొత్త వారితో స్నేహ సంబంధాలు ఏర్పడగల అవకాశాలున్నాయి. మీ గృహ సంబంధంగా కూడా మీకుటుంబ వ్యక్తుల సహకారాన్ని పొంది సుఖసంతోషాలలో గడపగలరని చెప్పవచ్చును. వారం మధ్య భాగంలో మాత్రం మీరన్ని విధాలకు జాగ్రత్తగలిగి యుండటం అవసరం. ప్రయాణాలలోనూ, యంత్ర పరికరాల వల్లా ప్రమాదాలను పొందకుండా కాపాడుకోటం బంధుమిత్రులతో అభిప్రాయభేదాలు కలుగకుండా జాగ్రత్తపడటం చాలా అవసరమే కాగలదు కోర్టు వ్యవహారాలు స్పెక్యులేషను స్వల్ప ప్రయోజనాన్ని మాత్రమే పొందజేయగలవీలున్నది, మీఆరోగ్యం మీకుటుంబ వ్యక్తుల ఆరోగ్యం సక్రమంగా ఉండగలందులకై శ్రద్ధచూపటం అవసరం.

సింహం
(మఖ. పుబ్బ, ఉత్తర 1)

మీ ప్రయత్నాలు ఈ వారం అధిక భాగం ఫలప్రదములు కాగలవు. గాని వారాంత్యభాగం శుభఫలితాలను యివ్వజాలదు మిగతా రోజుల్లో మీ వృత్తి వ్యాపారోద్యోగాలు అభివృద్ధి మార్గములై తగినంత లాభాన్ని ప్రసాదించగలవు. ఆర్థిక సంబంధంగా ఏలాంటి కొరత లేకుండా సక్రమంగా,సుఖాయాసంగా గడచిపోగలదు. మీ కుటుంబ సంబంధ విషయాలలో లోటులేకుండా ఉండటం వల్లాను,కుటుంబంలోనివ్యక్తులు ఎప్పటికప్పుడు మీ ఉద్దేశ్యాలకు అనుగుణ్యంగా అనుసరించినడచి అన్నివిధాల అండదండగానిలచికార్యసాధనకు తోడ్పడటం వల్లాను ఉత్సాహంగాను, ఆనందంగాను కాలం వెళ్ళబుచ్చగలరని చెప్పవచ్చును. స్పెక్యులేషను, కోర్టు వ్యవహారాలు కొంత వరకు లాభాన్ని చేకూర్చగల అవకాశంఉంది. వారాంత్య భాగంలో రెండు రోజులు తప్పమిగతా రోజుల్లో ఆరోగ్యం, మీ కుటుంబ వ్యక్తుల ఆరోగ్యం సంతృప్తికరంగా యుండగలదు.

కన్య
(ఉత్తర 2,3,4. హస్త. చిత్త 1, 2)

విధివిరామం లేకుండా ఈ వారం శ్రమపడవలసిరావటం తప్పని సరియైనప్పటికీ మీ ఆశయాలన్ని చాలాభాగం నెరవేరగలవని గట్టిగా చెప్పవచ్చును. బంధుమిత్రుల సహకారం మీ కార్యకలాపాలన్నిటిలోను ఉండి మీకు సర్వత్ర విజయాన్ని సంతోషాన్ని కలుగజేయగలదు. మీ వృత్తి వ్యాపారోద్యోగాలు విస్తృతం పొంది పెద్ద మొత్తంలో లాభం తెచ్చిపెట్టగల అవకాశాలున్నాయి. సంసారపరంగా గాని, వ్యాపారపరంగాగాని ఆర్థిక సంబంధ విషయాలలో ఏలాంటి చిక్కులు తటస్థపడవలసిన అవసరంలేకుండా సాఫీగా సాగిపోగలదు. స్పెక్యులేషను కోర్టు వ్యవహారాలు మీకుతగినంతగా ప్రయోజనాన్ని చేకూర్చజాలకపోవచ్చు. మీ ఆరోగ్య విషయంలో మాత్రము చాలా జాగ్రత్త చూపుతూ ఉండటం మంచిది. వారారంభంలో రెండు రోజులు అన్ని విషయాలలోనూ ప్రతికూల వాతావరణం నెలకొని మానసిక, శారీరక బాధకు గురిచేయగల అవకాశాలున్నాయి, కాబట్టి కాలానుగుణంగా సహించి ధైర్యంతో, నిపుణతతో ప్రవర్తించటం చాలా అవసరం. మీ కుటుంబ వ్యక్తుల ఆరోగ్యం సాధారణంగానే యుండగలదు.

తుల
(చిత్త 3 4. స్వాతి. విశాఖ 1 2,3)

మీ ఆశయసిద్ధికై మీరుచేసే ప్రతి పనిలోను ఏదో ఒకరకంగా ఆటంకాలు ఎదురు కావటం తమ్మాలంగా నిరుత్సాహపడటం విచారపడడం సంభవించగల అవకాశాలు ఆఖరి రెండు రోజులుమినహా ఈవారం అంతాయున్నవనే చెప్పాల్సివస్తుంది తలవని తలంపుగా సంఘటనలు వారారంభంలో కలిగిమీరు ఎదుర్కోవలసిరావచ్చు. వారమధ్యంలో మీ ఆరోగ్య విషయమై శ్రద్ధచేయటం అవసరం మీ శత్రువులు గూడా మిమ్ము ఏను ఏదో విధంగా ఓడించాలని మీ కార్యాలకు విఘ్నం చేయాలని ప్రయత్నించవచ్చు. కాని వారాంత్య భాగానికల్లా మీకుకలిగిన యిబ్బందులన్నీ తొలగి సర్వసౌఖ్యప్రదమైన వాతావరణంకలిగి అన్ని విధాలా ఆనందం అనుభవించగలరని నమ్మకంగా చెప్పగలవీలున్నది. వృత్తి వ్యాపారోద్యోగాలు వారాంత్యానికి అభివృద్ధి పథంలో పయనించగలవు. ప్రయోజనాన్ని గూడా పొందగలవు. ఆర్థిక విషయాలలో చిక్కులు తప్పకపోయినప్పటికీ గృహావసరాలకు మాత్రం చింతచేయవలసిన అవసరం లేకుండా గడచిపోగలదు. బంధుమిత్రులు ఈ వారం మీకేమాత్రం సహాయం చేయజాలకపోవచ్చు. కుటుంబ వాతావరణ సహితం మిమ్ములను ప్రశాంతంగా యుండనివ్వగలదని చెప్పే అవకాశములేదు. కోర్టు వ్యవహారాలు స్పెక్యులేషను తలపెట్టకపోవటం శ్రేయస్కరం.

వృశ్చికం
(విశాఖ 4. అనూరాధ, జ్యేష్ఠ)

మొత్తము మీద ఈ వారం మీరాశించినంత శుభఫలితాలను పొందగల అవకాశంలేదనే చెప్పాల్సివస్తుంది. మీవృత్తి వ్యాపారోద్యోగాలు యథాస్థితి సాగిపోగల స్థితిలో నేయుండగలవు. ఆర్థికంగా సంసారావసరాలకు సహితం యిబ్బంది పడకతప్పదనే చెప్పాలి. మీరుచేసే ప్రతి ప్రయత్నంలోను విధివిరామంలేకుండా శ్రమపడవలసిరావటం, తుదకు ఫలము దక్కక బాధకుగురికావటం జరగవచ్చు. అకస్మాత్సంఘటనలుకొన్ని మీమనశ్శాంతిని భంగపరచగలవీలున్నది ఏదిఏమైనప్పటికీన్ని మీరీవారం క్రొత్త పనులేవి తలపెట్టకుండా మీవిధ్యుక్తధర్మంలోనే నిమగ్నులై కాలంవెళ్ళబుచ్చటంమంచిది అయితే వారారంభం మీకుఅత్యంతశుభ సమయము మీవృత్తి వ్యాపారాదులలో గాని, ఆర్థికవ్యవహారాల్లోగాని,సంసార సంబంధవిషయాల్లోగాని ఎలాంటి లోటు పడవలసిన అవసరం లేకుండా చాలా సౌఖ్యంగా గడపగలరు. స్పెక్యులేషను కోర్టు వ్యవహారాలకు ఈవారం దూరం ఉండడం మంచిది, మీ శరీరారోగ్య విషయమై తగుజాగ్రత్తతీసుకోటంఎంతైనా అవసరం కుటుంబ వ్యక్తుల ఆరోగ్యం సహితం మీశ్రద్ధను పెంచవచ్చు.

ధనస్సు
(మూల, పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1)

మీరీవారం విరామం లేకుండా శ్రమ చేయవలసి వచ్చినప్పటికీ ఆశయ సిద్ధి పొందగలరని నిస్సంశయంగా చెప్పవచ్చు. వారాంతంలో రెండు రోజులు మాత్రం మీకంతఅనుకూలంగా ఉండలేకపోవచ్చు, మిగతా రోజుల్లో మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలు సత్వర పురోభివృద్ధి పొంది మీకత్యంత ప్రయోజనం కలుగజేయగలవు. ఆర్థిక వ్యవహారాలు సహితం ఎప్పటికప్పుడు ఏదో విధంగా మీచేతికి డబ్బు అందటం మూలంగా ఆలోచించుకోవలసిన అవసరంలేకుండానే ఆనంద దాయకంగా గడచిపోగలవీలున్నది. మీ గృహ సంబంధ విషయాలలో ఏవో కొన్ని అభిప్రాయభేదాలు మీ కుటుంబ వ్యక్తులతో గలిగినప్పటికిన్ని వాటంతట వేసమసిపోయి మీ ఆనందానికి లోటు కలుగనీయకుండా అనుభవింపజేయ గలవు కోర్టు వ్యవహారాలు. స్పెక్యులేషను మీకు ప్రయోజనకారికావు. మీ కుటుంబ వ్యక్తుల ఆరోగ్య విషయంలోను మీ ఆరోగ్య విషయంలోను లోటు పడకుండా జాగ్రత్త పడటం ఈ వారాంత్య భాగంలో అవసరం కాగలదు. మీ బంధువులు, మిత్రులు మీ కార్యావసరాలలో తోడ్పడి మీకు విజయాన్ని సంతోషాన్ని కలుగజేయగలరు.

మకరం
(ఉత్తరాషాఢ. 2 3 4. శ్రవణం, ధనిష్ఠ 1 2)

వారారంభంలో రెండు రోజులు మినహా మిగతా రోజులు మీకు అత్యంత శుభప్రదమైన కాలము. మీరు చేపట్టే కార్యాలలో అపజయమంటూ ఉండబోదు మీ వృత్తి వ్యాపారోద్యోగాలు సర్వ విధాల పురోగమించి ప్రయోజనాన్ని గలుగజేసి ఉత్సాహాన్ని ఆనందాన్ని పొందజేయగలవు ఆర్థికంగా రాబడి సమృద్ధిగాఉండటంచేత ఏ విధంగాను విచారించవలసిన అవసరం లేకుండా గడపగలుగుతారు. స్పెక్యులేషను,కోర్టువ్యవహారాలుఈ వారంలో విజయము చేకూర్చగలుగుతాయి. వారారంభంలో రెండు రోజులు మాత్రం మీ ఆరోగ్య విషయమై శ్రద్ధ తీసికోటం అవసరంకాగలదు. గృహ వాతావరణంప్రశాంతంగా యుండి మీ కుటుంబ వ్యక్తులు మీకు అన్ని విధాల, అన్ని పనులలోను చేదోడు వాదోడుగా యుండి మీకు సంతోషాన్ని కలుగజేయగలరు. బంధువులు మిత్రులు కూడా మీకు మీ అవసర కార్యాలలో సహాయ సహకారా లందజేయగలరు.

కుంభం
(ధనిష్ఠ 3. 4, శతభిషం, పూర్వాభాద్ర 1 2,3)

ఆర్థిక సంబంధ విషయాలలో యీ వారం చాలా భాగం మీకు ప్రతికూల వాతావరణమే ఏర్పడియుండగల వీలున్నది కాబట్టి జాగరూకులై మితవ్యయం గలిగి యుండటం చాలా అవసరం అనవసరంగా ఒకరి కార్యక్రమాల్లో జోక్యం కలుగజేసికోకుండా యుండటం చాలా మంచిది మీ పై అధికారులతోగాని, తోడి వారితోగాని వ్యవహరించేటప్పుడు ఉద్రిక్తతకులోను గాకుండా అభిప్రాయభేదాలకు తావివ్వకుండా మెలకువతో మెలగగలగటం యెంతైనా అవసరం మీ శరీరారోగ్యం కూడా కొంత లోటు పడగల సూచనలున్నవి కావున శ్రద్ధ తీసికోటం మంచిది. స్పెక్యులేషను, కోర్టు వ్యవహారాలు వారాంత్య భాగంలో లాభం చేకూర్చగల అవకాశాలున్నాయి. మొత్తంమీద శుక్ర, శనివారాలు మీకు మీ కార్యక్రమాలన్నింటిలోనూ అనుకూల ప్రదంగాను యుండి విజయాన్నిపొందజేయగలవని నమ్మవచ్చును. గృహ వాతావరణం ఈ వారం ఏవో కొన్ని సమస్యలకాలవాలమై మీకు తగు సౌఖ్యాన్ని ప్రసాదించజాలదనే చెప్పాలి, ఉంటుంది మీ ముఖ్య బంధుమిత్రులు సహితం మీకు మీ అవసరకార్యాల్లో సహాయం అందజేయజాలకపోవచ్చును.

మీనం
(పూర్వాభాద్ర 1. ఉత్తరాభాద్ర, రేవతి)

మొదటి రెండు రోజులు మినహా మిగతా రోజులు ప్రతికూలంగా యుండగలవు. మీరుచేసే ప్రతి ప్రయత్నంలోను ఆటంకాలు తప్పకపోవచ్చు వృథా ప్రయాస పొంది శారీరక మానసిక ఆందోళనకు గురికావలసి రావచ్చు మీరు చేసే ప్రతి పనిలోనూ మీరు వ్యవహరించే ప్రతివ్యక్తితోనూ నోరు జారకుండా సందర్భోచితంగా ప్రవర్తించటం చాలా శ్రేయోదాయకం. లేనిచో వృథా మన స్పర్ధలకు గురియై విచారించవలసి రావచ్చు, మీ గృహ సంబంధంగా కూడా మీ కుటుంబ వ్యక్తులతో ముఖ్య విషయాలపై ఏకాభిప్రాయం కుదరక వారి సహకారం పొందలేక మనోవ్యథ పొంది ఆనందం అనుభవించజాలక పోవచ్చు. మీ వృత్తి వ్యాపారోద్యోగాలు సక్రమంగా సాఫీగా సాగిపోతాయనటానికి వీల్లేదు. ఆర్థిక సంబంధంగా కూడా రావలసిన పైకం చేతికందకపోవటం మూలంగానో, ఖర్చుల భారం పెరిగి సర్దుబాటు కుదరకపోవటం మూలంగానో చిక్కుల పడవలసి రావచ్చు. స్పెక్యులేషను కోర్టు వ్యవహారాలు వారానికి రెండు రోజులు అనుకూలంగా యుండగలందులకై శ్రద్ధ చూపటం అవసరం కాగలదు.

మీ ప్రశ్నకు జవాబు

1. కె మాణయ్య జోగిపేట 1969లో
2. ఎ.సి. హెచ్. ప్రకాశ్ అనంతపురం సందేహము
3. యు. వీరప్ప ధన్నారం, పెగురును
4. బి, నరసింహాచారి జోగిపేట అగుడువు
5. యు. సుధాకర్ జోగిపేట 1972లో
6. సి. మల్లేశం జోగిపేట 1972లో
7. జి కానప్ప సిరిపూరం 1971లో
8. జి. వీరేశ్వర్ జోగిపేట అగుడువు,
9. ఎం. ఎస్ పి రావు కామారెడ్డి ఉన్నది,
10. కె. శంకరయ్య పరకాల అగుడువు
11. కె. రామారావు హైద్రాబాదు జులైలో.

కూపను

పేరు ....
జనన స్థలము, సమయము. తేదీ ....
ప్రశ్న వ్రాయుచున్న ....
సమయము. తేదీ ....
ప్రస్తుతపు వృత్తి, మరియు ....
చిరునామా ....
ప్రశ్న ....
(మీ జాతక చక్రము ఉన్నయెడల దీనితో జతపరచండి)

మణియార గ్రామంలోని గుంటలో ధవళధర్ కొండ ప్రతిబింబం ప్రపంచపు వింతలలో ఎనిమిదవది.

ప్రపంచంలో ఎనిమిదవ వింత

డా॥ ఎం.ఎస్.రన్‌ధావా

“ప్రపంచంలోని ఏడు వింతల తర్వాతది మణియారుగ్రామంలోవుంది. ఎపుడన్నా చూశారా?” అని అడిగాడు పరమేశ్వరీదాస్. “ఇక్కడనుండి జీపులో వెడితే గంట పడుతుంది” అన్నాడు. పాలంపూర్ నుండి మండికి బయలు దేరుతున్నాము నేను. మంచు ముసుగు తొడుక్కున్న శిఖరాలను, పాలంలోయలోని పచ్చటి గోధుమ పైరునూ చూశామకదా అంతకన్న గొప్ప దృశ్యం మరేమి వుండగలదు అనుకుంటూనే వాని సూచనను అంగీకరించాను.

పాలంపూర్ విడిచిన కాస్సేపటికి మా రోడ్డు ఎడమ ప్రక్కకు మలుపు తిరిగింది. బనూరి గ్రామం తర్వాత కచ్చా రోడ్డు మొదలయింది. ఈయాత్ర ఎందుకు ఒప్పుకున్నానా అనుకున్నాను.

రోడ్డు చిన్న లోయవంటి దానిలోకి దిగపోగింది. అక్కడి నుండి ధవళధర్ అన్న హిమాలయ శిఖరం చక్కగా కన్పడ సాగింది. ఆ కొండల వాళ్ళలో ముదురు ఆకుపచ్చ, పాలిపోయిన ఆకుపచ్చ రంగుల గోధుమ పైర్లు కానవచ్చినవి. ముదురు ఆకుపచ్చ రంగు గోధుమ పైరుకు కేల్షియం అమ్మోనియం, నైట్రేట్, సూపర్ ఫాస్ఫేట్ ఎరువులు వేయబడినవి. ఆ పైరు దిగుబడి కూడా హెచ్చుగా వుండగలదు.

ఆ ప్రక్కనేవున్న పాలిపోయిన ఆకుపచ్చ గోధుమ పైరుకు ఎరువులందలేదు దానికంకులన్నీ చిన్నవి. దాని ఆ రంగు చూస్తే ఆనేలలో నత్రజని ఎంత లోపించిందో బోధపడుతూంది. కానిఇటువంటి తక్కువ రకం పైర్లనే సాంప్రదాయికంగా పండిస్తున్నారు. ఆ నేలకే గనుక నత్రజని అందిస్తే ...

రూపాన్ని నత్రజని మార్చివేస్తున్నది ఆ నీటికు రంగేశాదు అక్కడి రైతుకు అధికాదాయమూ ఇస్తున్నది నత్రజని. ఇంతకుముందు ఒక కంకి పెరిగిన చోట ఇపుడు నాలుగు — పెద్దవి పెరుగుతున్నాయి.

జర్మనులో ఒక సామెత వుంది, గోధుమ కంకెలో ఒక వరుసలో 11గింజలుంటే ఆ రైతు ఒక్కడూ ఉల్లాస యాత్రకు వెళ్ళవచ్చును. 12 గింజలుంటే ఆ రైతు అతడి శ్రీమతితో వెళ్ళవచ్చును. 13 గింజలే గనుక వుంటే రైతు తన ప్రేయసితో ఉల్లాసయాత్రకు వెళ్ళవచ్చును-అని. ఇదే ప్రమాణమయితే నేడు ప్రేయసితో ఉల్లాసయాత్రకు వెళ్ళే అర్హతగలరైతులు కాంగ్రాలోయలోను, పాలంపూర్ సాంద్రవ్యవసాయ పథక ప్రాంతంలోనూ చాలమంది వున్నారు.

ప్యాకేజి సూత్రాలన్నిటినీ తు.చ. తప్పక ఎవరయితే పాటించారో ఆ రైతుకు దండిగా తిండిగింజలేకాక అధిక ఆదాయానికి అవకాశంవుంది. ఆరాబడితో అతడు ప్రభుత్వం వారిచ్చిన ఎరువుల ఖరీదును ఇచ్చివేయవచ్చును. ఇదేనేమిటి ఆ ఎనిమిదవ వింత అనుకున్నాను.

మన ఆహార సమస్యకు కారణం పెరుగుతున్న మన జనాభా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన జనాభా 11 కోట్ల మేరకు పెరిగింది ఇందుకు మరణాన్ని నివారించే మందులు చాల వరకు కారణం.

ఒక కిలో నత్రజని వందిస్తే ఆభూమి నుండి 15 కిలోల అదనపు తిండిగింజలు లభిస్తాయి. కావలసిన మోతాదులో పొటాషియమూ భాస్వరమూ వేస్తే దిగుబడి మరింత హెచ్చుతుంది. పది లక్షల టన్నుల నత్రజని గనుక మన ఆహార ధాన్యాల పైరుల కందచేసే మన తిండిగింజల సమస్య పూర్తిగా తీరిపోగలదు! వేల కొలది సంవత్సరాల నుండి సాగు చేయబడిన మన భూములు ఇంతగా నత్రజనికి వాచిపోయాయి. అయినా ఎన్ పి కె (నత్రజని, పొటాషియం భాస్వరము) వేస్తే ఇటువంటి భూమి కూడా నాలుగయిదింతలు ఎక్కువ దిగుబడినిస్తుంది.

ఇది ప్యాకేజి కార్యక్రమం నేర్పిన పాఠం. కాంగ్రాలోయలో మామూలుగా ఎకరాకు 6 మణుగుల గోధుమలు పండిస్తారు. మేలురకం విత్తనాలకు మందు పట్టించి చల్లి, ఎరువులు వేసి ప్యాకేజి సూత్రాలను పాటించగా ఎకరాకు 30 మణుగులు దిగుబడి అయింది. లూధియానా, పంజాబు సమతల ప్రాంతాలలో నయితే ఎకరాకు 40 మణుగులు కూడా లభించాయి!

మాట్లాడితేచాలు జపానులోనూ వరో దేశంలోనూ ఎకరాకి మనకన్నా ఎక్కువ దిగుబడి వస్తుందంటుంటారు. జపాను రైతు మన రైతుకన్న తెలివయినవాడు గాని కష్టజీవిగాని కాదు. జపానులో 15 లక్షల టన్నుల నత్రజని ఎరువు ఉత్పత్తి అవుతున్నది. అంటే ప్రతిమనిషికీ 15 కిలో అవుతుంది లెక్క. మన దేశవాసులందరికీ తలసరి 15 కి. ల చొప్పున నత్రజని ఉత్పత్తిచేస్తే మన రైతులుకూడా ఇతర దేశాలలో వలె ఫలితాలు సాధించగలరు. ఈ సమస్యకు పరిష్కారం ఎన్ పి కెలో వున్నది. మనపైరుల కవసరమయినంత పరిమితిలో ఆ ఎరువు ఎంతత్వరగా లభ్యమయితే దేశానికంత మంచిది.

సరే మా యాత్ర చివరికి వద్దాము ధవళభూమిపై వున్న మణియారా గ్రామం చేరాము. కాంగ్రా చిత్రాల నుండి దిగివచ్చినవా వలెవున్న సుందర నారీమణులూ, రకరకాల వాయిద్యాలను మ్రోగిస్తున్నమగవారు అందరూకలిసి మఱ్ఱిచెట్టుదగ్గర స్వాగతం పలికారు మాకు.

ఆ సమీపంలో నీటిగుంట ఒకటి వున్నది. దానిలోకి కేడికేవర్చి తెచ్చి విడిచిపెట్టారు. మిలమిలలాడే ఆ నీటి ఉపరితలంమీద ఎత్తుగా తెల్లగా నిలిచిన ధవళగిరి శిఖరం ప్రతిఫలించింది. అల్మోరానుండి శ్రీనగర్ దాక హిమాలయాలవెంబడి తిరిగాము కాని నేను ఎన్నడూ ఇంతటి గంభీరమైన మనోహార దృశ్యం చూడలేదు. అదృశ్యంలో ఒక-అలౌకిక సౌందర్యమున్నది గాలిలో పూలవాసన తెలుస్తున్నది. ఆ కొండ చరియలపై పనిచేసున్న స్త్రీల రంగు రంగులవస్త్రాలు-ఆకొండకోన పువ్వుల మాలగా కన్పిస్తున్నది దృశ్యం. ఆఘ్రాణ శ్రవణేంద్రియాలన్నింటికి అపారమయిన సంతృప్తినివ్వగల ఇటువంటి మనోజ్ఞ దృశ్యంమరెక్కడవుండగలదు!



ఎకరానికి ఎనిమిది మణుగుల గోధుమలనిచ్చే పొలం నత్రజని ఎరువు వేస్తే నాలుగింతలు ఎక్కువ ఫలితం ఇచ్చింది. ఇది కాంగ్రా లోయలో నత్రజని సాధించిన అద్భుత ఫలితం.

ఆ వూరి సర్పంచ్ (గ్రామపెద్ద) చెట్టుక్రింద ఒక వేదికపై నిలుచి మమ్మల్ని ఉద్దేశించి చెబుతున్నాడు “మేము హిమాలయాల ఒడిలో బ్రతికేవాళ్ళం. అయినా వాటి-అందం గమనించే తీరిక లేదు. మాకు కడుపునిండితే కదా కన్నులకు పండుగ చేయడం. సాంద్ర వ్యవసాయ పథకం ఇందులో మాకు తోడ్పడుతూంది. ఎరువుల వాడకం మా ఆకలి తోడ్పడుతుందో తెలుసుకున్నాము నత్రజని ఎరువు మా గోధుమ పంటను నాలుగుతో గుణించింది. మాకు రోడ్డువద్దు, ఆస్పత్రి వద్దు. ఈ ఎరువు ధర తగ్గించండి. మేము దానిని కొనగలిగేలా చేయండి. మేము లేనివాళ్ళం తమబోటి పెద్దలకు ఏమీ ఇవ్వగలం ఎట్లా సత్కరించగలం. అయితే మేమివ్వగల బహుమతి ఒకటున్నది - మీరు గనక స్వీకరించేటట్లయితే-అదిగో ప్రపంచంలో కెల్లా పరమోత్కృష్టము, సౌందర్యానికీ పరాకాష్ఠ అయిన ఆ దృశ్యమే-అది” అని ముగించి అతడా గుంటలో ప్రతిఫలించిన మంచుకొండ వేపు వేలు చూపించాడు.

“మానవుడు నిర్మించాడు తాజ్ మహాలును. మీధవళధరను దేవుడే తయారు చేశాడు. ఆ పర్వత రాజు తనందం కాతే యాచకు పేందుకు వీలుగా ఆ గుంట నేర్పరచాడు. ఈ మీ బహుమతిని నిండు మనసుతో స్వీకరిస్తున్నాము. మిత్రమా!”-అన్నాను నేను.

ఆ వూరు విడిచి వస్తుంటే ఓ సందేహం వచ్చింది నాకు-పైర్ల మీద నత్రజని చేసే ఇంద్రజాలమా. ఆ మణియారా గుంటలో ధవళధర్ ప్రతిబింబ కురిపించే అందాల వర్షమా దేనికి నా మనసున ఎక్కువ చోటివ్వడం అని!

స్కెచ్

పంచాయతనం

గొల్లపల్లి పట్టాభి రామశర్మ

“ఓకేయ్....పంచాయతరీ....!”

నిన్నేరా....! ....ఇంకా ఎంతసేపురా ....? ఆ మొద్దునిద్దుర. నీక్కాస్తపుణ్యం ఉంటుంది కానీ....అవరా....బాబూ.... ! అవతలబండికి టైమయిపోతోంది పాపం! పాంచజన్యం రుస రుసలాడుతూ పంచాయతరిని అటుయిటు దొర్లించాడు.

పాంచజన్యమంటే .... అదేదో........ వైకుంఠ వాసుని చేతిలోని శంఖం అనుకుంటున్నారా ....? కాదు, అలా భ్రమ పడకండే!

మరి. కురుక్షేత్రయుద్ధంలో .... ఆయుధంపట్టను, యుద్ధంచేయను. అన్న శ్రీకృష్ణులవారు.. ఏమూలాకు అలా చేతిలో పట్టుకొని. చెవిటి వాళ్ళ........ గూబలదరగొట్టే....పిచ్చి పిచ్చి పనులు చేస్తోన్న శంఖమనుకున్నారా! అదోహ పడకండేం....? అదికూడా....కాదు

“పూర్వం పంచజనుడనే రాక్షసాధముడు ఆ తెల్లని మల్లె పువ్వులాంటి శంఖాన్ని .... అదేదో .... విలువైన హారంలా .... మెడకు తగిలించుకుని. మిశాలుచేస్తోంటే....విష్ణువులవారువాడిని ఖూనీచేసి, తీసుకున్నాట్ట!” ఇదీ .... పాంచజన్యం పూర్వకథను .... ఇలా అహాంతరంగా....సందర్భాన్నిబట్టి చెప్పవలసొచ్చింది కనుక .... చెప్పాను. ఓం స్వస్తి ఇతి ప్రస్తావన.

అయితే... నా చెప్పేబూనిన స్కెచ్ లోని ఉపనాయకుడు....అంటే....సెకండ్ హీరో....తద్భక్తి తాబూకు అవకాశంగల పాంచజన్య నామధేయుడై పంచాయతరాల్కు మిత్ర రత్నానికి పరిచయుడై మన స్కెచ్‌ను (లోక్ కొట్టింత వాన్ని....ఎక్స్యూజ్‌మీ! వివరంచేయడానికి వరగుచుండె. సెన్సార్ కట్ లా.. ఎడిటర్జీ గారి కటింగ్ అయితే ....నాదేం....పూచీ....లేదుస్మీ....!

నాటకంలో....అంతర్నాటకంలా .... కథలో అంతర్కథ ఇలా అశాంతరంగా .... చెప్పి. ఓ రెండు మూడు లాంప్స్ పెంచి పెద్దచేసి .... మీ చెవుల్లో పెడుతున్నందుకు కోపగించుకోక .... స్వీకరించగలరని....రెక్వెస్ట్ అంతే....!

ఇహ లోకులోకి దిగి అంకు తేల్చేద్దాం?

....అయినా .... లేచి వారడు కదా ....! అంటాటి కుంభకర్ణుని పూర్ణావతారం సంచి. వేరు పది. ఆ పదంలో స్వరూపుండై తెలిసిన పంచాయతరంగాడు కాస్త....హాయాగిడిచేస్తే లేగాలి.... లేచేట్టు కన్పించలేదు.

పంచాయతరం + పాంచజన్యం = ప్రపంచ పంచరీత, పాంచ భౌతిక భూత మిత్ర ద్వయం. ఇదేమిటి .... సాహిత్యాన్ని. ఆల్ జీబ్రాలో అనువదిస్తున్నావా .... నాయనా....!

ప్లీజ్....నన్ను వేధించకు, అదిసాల్వ్ చేయమంటే .... నావల్ల కాదు తండ్రీ! నా....ఆప్షనల్ ఏమిటో....నీకు తెలీదా ....నాదం హల్వా....గుమ్మడి హల్వా....చివర్న, యూజ్‌వాని ఆర్యం... హల్వా నైతం....సాల్వ్ చేస్తాను కానీ.... ! ....

ఇది ఇలా ఉండగా.... “ఇద్దరు మిత్ర రత్నంబులై .... రత్నంబుల వాన్.... ప్రయత్నరహిత. ప్రకాశ. ప్రభావ మూర్తి మంతులై .... నిత్య నిరుద్యోగ సమ్మాన్ ఆరోగ్యవంతులై. శాశ్వ లోకన, కల్పనా శిల్ప పరిగల్పజల్ప ప్రయోగ పారంగతులై ....ఉద్యోగాన్వేషణార్ధమై, అహూయమాన. ఇంటర్వ్యూం ప్రతి గంతుం. సంభ్రమూరంభ పరకథనం ప్రదర్శయంతి ”

వాడు కుంభకర్ణుని చెవుల్లో, లల లల కాచిన మాసె కుండతో. తారెతి పోశారట! ముక్కుల్లో....ఫస్ట్ క్లాస్ నశ్యం మిరప్పొడిని గొంతుల్లో భద్రవాయంచున్నాటు, నిండుగా నింపేశారుట!

కానీ....మన పంచాయతరంగాడికి .... ఇలాంటి ఉపచర్యలు. అంతో యింతో యథాశక్తి ఉద్ధానమకుంటే.. !

“హమ్మయ్యో్య్!” ఇంకేమైనా.... ఉందా....?

అమాంతం మూడు వరకూ ఎగిరి పడ్డాడు పాంచజన్యం తల కొప్పి కట్టింది. ఎందు కనుకుంటూరూ....!

“నేటి పరమైన ధర వరలను తల్చుకుంటూంటే....!” ఎంతటి వాక్శైలి మా ....ప్పేద ప్రాణం చేయకతప్పదు.

“రెండు రూకలకు కిలో గ్రామ్ అయినా....మా ని జా దే.... ? మూటకి తక్కువగల విశాల్యయిన భారం లెక్కడ లభ్యంబగు?” వృథా... ప్రయాస ఏదో ....“పత్రం. పుష్పం, ఫలం. తోయ” మన్నట్టు కాచినవి కావు గాని కూజా లోని నిన్నటి కాజా చలటి పన్నీటి నీటిని....ధారా పూర్తిగా కాకపోయినా .... బిందువుల వారిగా .... చెవుల్లో. ముక్కుల్లో. “హర హర నమసో మా యచ రుద్రాయచ” అంటూ ప్రోక్షిస్తే ....గభాల్న, లేచి కూర్చున్నాడు మన శివాయచ.

అగ్ర హోదగ్ర ఉగ్ర నారసింహుడైన. పంచాయతరిని చూస్తూన్నే .... పది గజాలు వెనక్కి జరిగి “సర్వమూర్తి ఘటిత పటుతర ప్రస్తుత ప్రసవన కదళీ ఫలంబుల నైవేద్యం ఇదిగో ....” మేల్కొల్పిన కారణం తెలిసింగించిన....

అబ్బ! ఏమి దారుణం ఏమి ఘోరం ఎంతపాడమైన “క్యూ” తయారై ఇది కొండవీటి చాంతాడు ! ఛట్ .... ! అది కూడా కాదు

మాతిలో లేదవెప్పే .... న్యూయార్కులో ట్రాక్కి లేలేంత పొడవు ! ఛేప్....ఎవడు కనిపెట్టాడో ఈ ఉపమ.

నిర్వచించలేం వాడి ఘనతను హాతాతుగా ఆ స్వాములవారు గనక ప్రత్యక్షమైతే ....! ఓ ప్లేట్ ఉప్మా, పెసలెంబెసన్ తేద్దును కదా....! కుదూ..!ఒక ఉప్మాతో సరిపోదు అయితే ... ఆమ్లెట్ తో సహా ! అదిగో.... వాడెవడో....ఆమ్లెట్ అనగానే.. శివ పులు తడుపుకుంటూ... ఇటు పై ప చూస్తున్నాడు

కొంపతీసి వాడేనా .. ఏమిటీ ...! ఈ పాడుజన్మను కనిపెటింది. తీరా .... మారాంగుస్తూ... కలిమి ... కేబులో చిల్లర కూడా గతిలేక.

నో........ నో! వాడి మొహాన్కితోడి గుడ్డూనా....?

లేక....గాడిదగుడ్డు ఇస్తారా .... వం చమసరంలో పక్లిరిలి వాడు పొంచ జన్నా..

ఒరే! వెర్రిమొహామా... !ఈ మాత్రం తెలీదుటా ? గాడిద గుడ్డు పెడుతుం దేమిటి .. ?

“అదికాదు , ఫెండ్ ... ”

ఊర్కోరా.... జెండ!! ఫెండుట ఫెండు... వంగదా ల లిఘూపి చల్లపులి చేసినట్టుననుకున్నావా....? పులిహోర తిన్నట్టు మనుకున్నావా....!

హో....రా....!దద్ధోజనం.

వన్ మినిట్ ప్లీజ్....! అబ్బ!! చల్లపులిం పే.... వైష్ణవుల దేవుండి కంపేశాకు.... కొత్తిమిర్రి, అబ్బ!! దంత కాల్వోష్ఠ జిహ్వేంద్రి యంబెల్ల యుగపత్పమేళనంబున కల్లు పింత ధ్వనులను ప్రసారంచేస్తూ....చల్లపులి రుచిని ఒక నూరు సెకను చేసుకున్నారు. పంచాయతనంలోని....రెండు. ఉత్సవ విగ్రహాలు.

హోఁ....ఆ” అయర్లండ్ చేతి కాంపు కంపుదనము ఆంధ్ర దేశాన ఘుమఘుమ వరిమెట్టెరి?”

ఓకేయ్ ఐడుద్ధాయ్....! ముందు పనిచూడు. ఇంటర్వ్యూలో మన వాస్త....లెక్క్ అవంపోతే....! ఆ. అయ్యర్ల చేతిక్రింది కెళ్ళొచ్చుతే! ఎందుకూ....! పంకయిస్తూ.... అదిగాదు తిన్న పరమాణువు

ఎందుకా....చల్లపులి తర్పణిస్తూ.... తంటబేయటానికి!

కటకటా....! ఎంతటి అక్కటకము!! పూలమ్మిన చోట కట్టెలమ్మడమా....?? లేకపోతే.... పూలమ్మి దగ్గర కూర్చుంటూనా?

అయినా....మనం పుడుమ బ్రహ్మత్యాం అంతటి నీచపు కర్మలునకియ్యో లేవంగదా... !

“పంచాయతనస్మరణ మాత్రేణ యావత్కష్టాః పలాయితః ఇక పొంచ ఐదు ప్రభావమా? అబ్బే! దానిని ఉత్తినే.... ఖరు పెట్టడం కాకిష్టంలేదు.

ఓరి నిర్భాగ్య దామోదరా....! దరిద్రనారాయణ!!హాయ్....చిటికెలతో పహో.... అవులింతకు విరుచ్చుకొని ద్యాడు పాంచజన్యం

చిత్రం....చిత్రం.... హోరిరథా....! సుమిత్రా! అంతాకు తారేశా! ఓహో, ఇంటర్వ్యూకి వస్తా....? మరి చెప్ప లేదేం....! అవును.... ఓహో.... ఇంటర్వ్యూకి వస్తా....? మరి చెప్ప లేదేం....! అవునవును.... ఓ....ఓ....కే.... ఐసీ....! నో సెన్స్....! ఛీ.... ఇదేం ప్రపంచమోరా....! ఎక్కడ చూసినా కాళీ కుర్చుటలేదనకో—!

అ....! అన్నట్టు. వీరెవరు....? నన్ను చూపిస్తూ.... అడిగాడా వ్యక్తి ఓహో.... నారా.... మూంచార్యపీఠం. నాకన్నివిధాలా సహాయ. సానుభూతు లందించే...గురుభూతంగారు. ఓ కే....! నమస్కారం అ.... నమస్కారం—!! ఇహం.... వీరు సంభామృతంగారని.... ఆ.... సుద్ధలో తాతుశలద్దాడులే....!

ఇదేమిరా.... సంభామృతం! క్రొత్త పేరు.... ఎన్నడూ విన్లేదే! అ.... ఏమీలేదు. ఠంచనుగా కషాయమన్న మాట!

....అ.... కషాయమంటే.... జ్ఞాపకమొచ్చింది అజ్ఞాత స్వాములవారు మీకు తెలుసా....? పంచామృతం పాలోచనగా... ప్రశ్నించాడు నన్ను ఎవరప్పా....! బుర్రకాస్త వేడెక్కింది. అరే.... అప్పుడప్పుడు.... పత్రికల్లో రచనలు సడుతూంటారా.... ఆ... వారికే .!

హో.... హో.. .!వారేనా...! ఎవరో ననుకున్నాను

ముఖాముఖి పరిచయం లేదనుకోండి ... గనక ఉన్నట్టయితే.. వారికి వీరికి .. ముష్టాముష్టి .. కాహోదాహి జరుగునేమో!

మాటలు పాటలు మాత్రమేలే .. అమాంతంగా తనకి మాటలు తోచివం

(మిగతా 8వ పేజీలో)

ఇతర గ్రహాలలో జీవరాశి

(4వ పేజీ తరువాయి)

తెలిసింది ధనుస్సు రాసి (ఎస్. టి. ఎ-102) నుండి వచ్చే రేడియో తరంగాలను పరిశీలిస్తూ సోవియట్ రేడియో ఖగోళ శాస్త్రజ్ఞుడు గెన్నడి షోలోమిక్సీకి.. ఆ రేడియో తరంగాలలో నియమిత కాలవ్యవధానం మార్పులు సంభవిస్తున్నట్లు కనుగొన్నారు.

ఆ మార్పులకు గల కారణం ఏమిటో ఇంకా తెలియడం లేదు. ఏ ఇతర రాసుల నుంచి వచ్చే రేడియో తరంగాలలో యీ రకమైన మార్పులు కనిపించడం లేదు. అంతేకాక, యీ రాశిని గురించే పరిశోధనలు జరుపుతున్న బ్రిటన్ లోని జోడ్రెల్ బాంక్ ఖగోళ పరిశోధన కేంద్రంలోని వారు, కూడ సోవియట్ శాస్త్రజ్ఞుల అభిప్రాయాన్ని ధ్రువపరచారు. ఏ ఇతర రేడియో ఆధారాలకన్న యీ ఆధారం చిన్నదని కూడా వారంటున్నారు. దీనిని గురించి మరకొంత పరిశీలన అవసరం. కొత్తగా కనిపెట్టబడిన యీ సమాచారాన్నిబట్టి విశ్వంలో కొన్ని గోళాలను లేదామనకు తెలిసిన గోళాలకున్న కొత్త లక్షణాలను తెలుసుకోగలుగుతాము. ఏమైనప్పటికీ అవి ఇతర గ్రహాలలోని నాగరిక జీవులనుండి వస్తున్న సంకేతాలు కావచ్చుననే సిద్ధాంతాన్ని మనం తోసిపుచ్చకూడదు. దీనిపై ఇంకా విపులమైన పరిశోధనలు జరగాలి

ఈ సమస్య చాలా ముఖ్యమైనది. దాన్ని పరిష్కరించడానికి మానవుడు చేసే ప్రయత్నం కూడా గొప్పదే. ఇతర గ్రహాలలోవున్న సోదర బుద్ధి జీవులను గురించి మానవుడు ఇంకా ఎక్కువ సమాచారాన్ని తెలుసుకోగలుగుతాడు.

"ప్రేమించిచూడు"లో కోటీశ్వరుడు శ్రీనివాస భూపతిగా జగ్గయ్య, లజారికారి బుచ్చబ్బాయిగా రేలంగి

వినోదం విందు "ప్రేమించి చూడు"

తెలుగులో కేవలం వినోదంకోసం తీసిన చిత్రాల సంఖ్య చాలా తక్కువ. ప్రయోజనాత్మక సాంఘిక చిత్రాలంటూ తీసి దానిలో హాస్యాన్ని పోషించే సన్నివేశాలను ప్రవేశపెట్టి అవి మ్యూల కథతో కలవక చిత్రం అతుకులబొంతగా తయారై తుదకు సాంఘికం కాస్తా జానపద చిత్రంగా మారిపోవడం మనం తరచుగా చూస్తూ ఉన్నాము. హాస్యం, సాంఘిక ప్రయోజనం రెండూ విడదీయరాని విధంగా కలిసిపోయి రక్తి కట్టిన చిత్రాలుకూడా కొన్నేళ్ళ క్రితం తెలుగులో రాకపోలేదు. అయినా వాటి సంఖ్యకూడా చాలా స్వల్పమనే చెప్పాలి. అందుకే పద్మశ్రీ పిక్చర్స్ వారి "ప్రేమించి చూడు"కు ప్రత్యేకత ఉంది.

తమిళంలో "కాదలిక్క నేరమిల్లై" అనే పేరుతో రంగులలో శ్రీధర్ నిర్మించిన విజయవంతమైన చిత్రం ఆధారంగా తెలుగులో నిర్మించిన ఈ చిత్రం ప్రేక్షకులను మూడు గంటలపాటు వినోదం విందు చేయాలన్న ఏకైక లక్ష్యంతోనే నిర్మించినది. ఆ లక్ష్యసాధనలో దర్శకుడు, రచయిత, నటీనటులంతా కలిసి ఘనవిజయాన్నే సాధించారని చెప్పాలి. పొట్ట కూటికి ఉద్యోగం తప్ప మరో ఆదాయమార్గంలేని యువకుడు అకారాయిచేష్టలకు పాల్పడి, జీవనోపాధి కోల్పోయి, ఉద్యోగాన్వేషణగురించి ఆలోచనైనా చేయకుండా పూర్తిగా ప్రేమాయణంలో పడటమన్నది అసహజం, అసంభవం. కథలో ఈ ఒక్క లోపం తప్ప తెలుగుచిత్రాలలో అసభ్యంగా ఉండే అసహజపు సన్నివేశాలు కాని, సంఘటనలు కాని ఈ చిత్రంలో ఇంకేవీలేవు. దర్శకుని (ఒరిజినల్) పటిష్ఠ సంభాషణల (ముళ్ళపూడి) బలం సహజ హాసుపాత్రైన నటనకలిసి సన్నివేశాలు చకచకా సాగిపోయేటట్టు చేశాయి. ఉద్యోగం ఊడిపోయిన చతురంగారావు పనిలో తిరిగి నియమించాలని కోరుతూ నిరాహారదీక్షలు, నినాదాలతో కూడిన ప్రదర్శనలకు పూనకండా యజమాని ఇంటిముందు డేరా వేసి "బుచ్చబ్బాయ్ పని కావాలోయ్" అని రాక్ అండ్ రోల్ నృత్యంచేస్తూ ప్రదర్శనలు జరప డంలో వైవిధ్యముంది. ప్రదర్శకులను చెదరగొట్టడానికి బకెట్లతో వారిపై నీరుపోస్తున్న కథానాయికలలో రత్న మాల చేతినుండి బకెట్ జారి చతురంగారావుపైనే పడటం దానితో ఆయన మూర్ఛపోయినట్టు నటించడం రాక్ అండ్ రోల్ కాస్త లాస్ట్ పోస్‌గా నూరి నాయక బృందం రంగంనుంచి నిష్క్రమించిన ఘట్టం ప్రేక్షకులకు చిరస్మరణీయంగా ఉంటుంది. చతురంగారావుగా అక్కినేని, ఓడల యజమాని పారిశ్రామిక వేత్తగా మారురూపంలో తన మిత్రుని పెళ్ళి చేయించడానికి వచ్చిన కాముగా జగ్గయ్య కొత్తనటన ప్రదర్శించారు. చతురంగారావు పాత్రను అక్కినేని సమర్థవంతంగా నిర్వహించారు సినిమా ప్రొడ్యూసర్ కావాలన్న ఏకైక కోర్కెకల వరిపోలరాజుగా చలం నటన హీరోయిన్ అయిపోవాలని తహతహలాడేటైలాగాగిరి నటనసినీప్రొడ్యూసర్లు హీరోయిన్లపై చక్కని వ్యంగ్యం ఈ చిత్రంలో జంట కథానాయికలైన రాజశ్రీ కాంచన తెలుగుతెరకు సుపరిచితులు. కాకున్నా తమిళంలో పేరెన్నికగన్నవారే. వీరి నటనలో ఎక్కడ అరవపోకడలు కాని, సంభాషణలు చెప్పడంలో యాసకాని లేకపోవడమే కాక తమిళ చిత్రంలో ఈపాత్రలే నిర్వహించిన కారణంగా ఈచిత్రంలో తమనటనకు కొత్త మెరుగులు దిద్దుకున్నారనే చెప్పాలి.

కథాసంవిధానం, చిత్రీకరణ మాదిరిగానే మాస్టర్ వేణు సంగీతం కూడా కొత్త పంథా తొక్కినది చిత్రంలోని ఎనిమిది పాటలూ ప్రజాదరణ పొందుతాయి. శ్రీశ్రీ ఆరుద్ర, ఆత్రేయ దాశరథి సి. నారాయణరెడ్డి ముళ్ళపూడి వ్రాసిన ఈ పాటలు బాగున్నాయి. "బుచ్చబ్బాయ్ పని కావాలోయ్" అని ముళ్ళపూడి వ్రాసినపాట "కళకళ లాడే కన్నులు" అనే ఆరుద్ర వ్రాసిన పాట ప్రత్యేకంగా చెప్పుకోదగినవి. వేయి కన్నులతో కన్నులు కాయలు కాచే విధంగా ఎదురు చూడగా కన్నుల పండువైనదనే భావాన్ని ఆరుద్ర "కనులు వేయి ఎదురుచూచి కాయకాచి పండేనూ" అని సంక్షిప్తీకరించిచక్కగా చెప్పారు ఇలాటివే ఇంకా ఎన్నో.

పి. యల్. రాయ్ ఛాయాగ్రహణ ప్రత్యేకించి ఔట్ డోర్ దృశ్యాల చిత్రీకరణ శ్రేష్ఠ పర్వంగా ఉన్నది కులాసాగా మూడు గంటల కాలక్షేపానికి చక్కని అవకాశం.

* * *

కచ్‌పై పాకిస్తాన్ దురాక్రమణ గురించి డాక్యుమెంటరీ

"రాణ్ ఆఫ్ కచ్‌లో పాకిస్తాన్ దురాక్రమణ" అన్న శీర్షికతో ఫిల్మ్స్ డివిజను తయారుచేసిన డాక్యుమెంటరీ చిత్రం ఈనెల 24వ దేశవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.

కచ్‌లో పాకిస్థాన్ దురాక్రమణను వివరాలు. 1965 ఏప్రిల్ 9వ తేదీన కచ్‌పై పాకిస్తాన్ తొలిదాడి జరిగినప్పటి నుంచి జరిగిన సంఘటనలన్నీ యిందులో సమగ్రంగా వివరించబడ్డాయి. మన సరిహద్దు రక్షణకు భారత సైన్యంతీసుకున్న చర్యలుకూడ యిందులో వివరించడం జరిగింది.

కొత్త వార్తా చిత్రం

ప్రధానమంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి కెనడా పర్యటన ఉప రాష్ట్రపతి గ్రీస్ పర్యటనల విశేషాల దృశ్యాలు ఈనెల 25వ తేదీన విడుదలకానున్న భారత వార్తాచిత్రంలో చూడవచ్చును.

బొంబాయిలో మరణించిన ప్రముఖ ఫిల్మ్ నటుడు మోతీలాల్ అంత్య క్రియలు విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ తూర్పు ఆఫ్రికా దేశాల పర్యటన శ్రీమతి హన్సా మెహతాచే పీడ్స్ విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేటు బిరుదం స్వీకరణ అమెరికన్ అంతరిక్ష నౌక నుంచి అంతరిక్షంలో దిగడం మొదలైన వాటి కాలూకు దృశ్యాలు కూడ యిందులో పొందుపరచబడ్డాయి.

* * *

సినిమా డైరీ

తెలుగు

దీపక్	-	ప్రేమించి చూడు
నటరాజ్	-	ప్రేమించిచూడు
రాజేశ్వర్	-	పెళ్ళినాటి ప్రమాణాలు
అంజలి	-	చండీరాణి
కమల్	-	ఆరాధన
ప్యారడైజ్	-	ప్రమీలార్జునీయం
సాగర్	-	ప్రమీలార్జునీయం
రాహత్ మహల్	-	తోడూనీడా
బసంత్	-	అంతస్తులు
అలంకార్	-	అంతస్తులు
రీగల్	-	మంగమ్మశపథం

హిందీ

నవరంగ్	-	జిందగీ ఔర్ మౌత్
మనోహర్	-	జిందగీ ఔర్ మౌత్
రాయల్	-	ఆధీరాత్ కె బాద్
మినర్వా	-	ఆధీరాత్ కె బాద్
లిబర్టీ	-	తీన్ దేవియా
దిల్షాద్	-	జాన్వర్
జమ్రుద్	-	ఖాందాన్
ప్యాలెస్	-	హిమాలయాకీగోద్ మే
అశోక్	-	నమస్తేజీ
అజంతా	-	ధూల్ కా ఫూల్
ప్రభాత్	-	గంగాకీలహార

మనుషులు-మమతలు

పి.ఎ.పి. వారి ఆరవ సాంఘిక చిత్రానికి "మనుషులు-మమతలు" అని నామకరణం చేశారు. ఈ చిత్రంలో నాగేశ్వరరావు, సావిత్రి, జగ్గయ్య చక్కని నటన ప్రదర్శించారని తెలుస్తున్నది. గుమ్మడి, ప్రభాకరరెడ్డి, జయలలిత, రాజశ్రీ సహాయనటులుగా చిత్రానికి నిండుతనం తెచ్చారని చెబుతున్నారు. దాశరథి, ఆత్రేయ సి. నారాయణ రెడ్డి కొసరాజు వ్రాసిన పాటలకు శ్రీ టి. చలపతిరావు కుదిర్చిన వరవలు చిత్రానికొక ప్రత్యేకఆకర్షణ. దర్శకుడు ప్రత్యగాత్మ దీనిని ఒక అసాధారణమైన పంథాలో మలచినారు.

శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి కథ ఆధారంగా నిర్మించిన ఈ చిత్రానికి ఆత్రేయ డైలాగులు వ్రాశారు. పి. సుశీల. ఘంటసాల, ఎస్. జానకి, టి. ఆర్. జయదేవ్ పాటలు పాడారు. నవయుగద్వారా ఈ చిత్రం విడుదలవుతుంది.

* * *

మద్రాసు ఆంధ్రా ఫిలిం జర్నలిస్టుల సంఘం

మద్రాసులోని ఆంధ్రా ఫిలిం జర్నలిస్టుల అసోసియేషన్ మాతృ కార్యవర్గానికి శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావు అధ్యక్షుడుగాను, శ్రీ జి. వి. జి. కృష్ణ ఉపాధ్యక్షుడుగాను శ్రీ గౌతమ్‌శాస్త్రి దర్శిగాను శ్రీ పి.వి. రమణమూర్తి కోశాధికారిగాను. శ్రీయుతులు జి. వి. రామారావు జి ఎన్. భూషణరావు బొమ్మకంటి సుబ్బారావు. గోటేటి శ్రీ రామారావు వి కుటుంబరావు శ్రీ కృష్ణ మైత్రి శ్రీ సభ్యులుగాను ఎన్నికైనారు.

రాష్ట్రపతి కోసం "ప్రేమించిచూడు" ప్రత్యేక ప్రదర్శనం

పద్మశ్రీ వారి "ప్రేమించిచూడు" చిత్రాన్ని గత సోమవారం నాడు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు బొలారంలోని రాష్ట్రపతి నిలయంలో ప్రత్యేకంగా చూపించారు.

చిత్రభూమి

నగరంలో తొలి 70 ఎమ్. ఎమ్. థియేటర్ సంక్రాంతికి సిద్ధం

నగరంలో తొలి 70 ఎమ్. ఎమ్ థియేటర్ నిర్మాణం మోజంజాహి మార్కెట్ వద్ద శరవేగంతో సాగిపోతున్నది. ఎయిర్ కండిషనింగ్ సౌకర్యం కలిగి 1400 మందికిపైగా కూర్చొనడానికి వీలుగా నిర్మాణమవుతున్న ఈ థియేటర్ సంక్రాంతినాటికి సిద్ధం అవుతుంది. సుప్రసిద్ధ సినీనటుడు ఎన్. టి. రామారావు దీని నిర్మిస్తున్న విషయం "చిత్ర భూమి" పాఠకులకు విదితమే. 1964 డిసెంబర్ 14వ తేదీ నాడు దీనికి చాలా నిరాడంబరంగా శంకుస్థాపన జరిగినది.

భారతీయ శిల్పంతో ఈ థియేటర్‌ను సర్వాంగ సుందరంగా రూపొందించాలని నిర్మాతల ఆకాంక్ష.

* * *

ప్రత్యగాత్మ స్వంత చిత్రానికి వచ్చేనెలలో నగరంలో షూటింగ్

అన్నపూర్ణ బ్యానర్ క్రింద ప్రత్యగాత్మ నిర్మిస్తున్న తొలి సాంఘిక చిత్రం షూటింగ్ జూలైలో సారథిలో ప్రారంభమవుతుంది ఈ చిత్రానికి ప్రత్యగాత్మ దర్శకత్వం వహిస్తారు. కృష్ణంరాజు అనే కొత్తనటుడు దీనిలో ముఖ్యభూమిక నిర్వహిస్తారు. కృష్ణకుమారి, శాంతకుమారి, ఎస్ వి రంగారావు, రమణారెడ్డి ముక్కామల ఇతరపాత్రధారులు. రచయిత పినిసెట్టి దీనిలో ఒకపాత్ర నిర్వహించడం మరో విశేషం. ఇంకా కొందరు నటీనటుల నిర్ణయం జరగవలసి ఉంది.

ఆచార్య ఆత్రేయ సంభాషణలు వ్రాశారు.

హిందీ చిత్రానికి ప్రత్యగాత్మ దర్శకత్వం

వీనస్ పిక్చర్ వారు నిర్మించనున్న హిందీ చిత్రానికి ప్రత్యగాత్మ దర్శకత్వం వహిస్తారు. కొద్ది నెలలో ఈ చిత్రం షూటింగ్ ప్రారంభమవుతుంది. త్వరలోనే ప్రత్యగాత్మ నటీనటులను నిర్ణయించడానికి బొంబాయి వెడుతున్నారు. లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీత దర్శకత్వం వహిస్తారు.

ఇతనెవరో చెప్పగలరా? ఆ—
మీరనుకున్న అక్కినేని నాగేశ్వరరావు కాదు. డాక్టర్ సుందర్.

"ప్రతిజ్ఞాపాలన" 30న విడుదల

సురేష్ సినీ క్రాఫ్ట్స్ తొలి జానపద చిత్రం "ప్రతిజ్ఞాపాలన" ఈ నెల 30వ తేదీన జంట నగరాలలోని కమల్, అంజలి థియేటర్లలో విడుదలవుతున్నది. డి. రామానాయుడు నిర్మించిన ఈ చిత్రానికి సి. ఎస్. రావు దర్శకత్వం వహించారు. కాంతారావు రాజశ్రీ, రాజనాల. ఎల్. విజయలక్ష్మి పద్మనాభం, బాలసరస్వతి, బాలకృష్ణ, వాణిశ్రీ, కె వి. ఎస్ శర్మ, శోభన్ బాబు, త్యాగరాజు. శ్యామలరావు. రంగస్థల నటుడు వృథ్వి వెంకటేశ్వర్లు నటించారు.

పి. సుశీల ఘంటసాల పాడినయుగళ గీతం "ఆడపిల్ల మగవాడు" సుశీల పాడిన మరో గీతం "రామచిలుకా" విశేష ప్రజాదరణ పొందగలవని విన్నవారు అంటున్నారు. ఈ పాటలు ఆరుద్ర వ్రాశారు. వేణు సంగీత దర్శకత్వం వహించారు. అయితే ఇదే చిత్రంలో ఒక పాటకు పెండ్యాల సంగీత దర్శకత్వం వహించారు. "తలచుకుంటేనే మేను పులకరించేను" అని పల్లవి ఆరుద్ర జూనియర్ సముద్రాల, దాశరథి సినారె కొసరాజు పాటలువ్రాయగా ఎస్. జానకి ఎల్. ఆర్. ఈశ్వరి, డి. వెంకటరావు, పిఠాపురం, మాధవపెద్ది ఘంటసాల. సుశీల పాడారు. కథా సంభాషణలు జూనియర్ సముద్రాల, కెమెరా అన్నయ్య కళ రాజేంద్రకుమార్ తెలంగాణాలో శాంతి విడుదల.

కొత్తనిర్మాణసంస్థ "పసి మనసులు"

ఠాకూర్ వి. హరిప్రసాద్, గుమ్మరాజు డాక్టర్ హెచ్ సి సుందర్ కలిసి తెలుగులో "పసి మనసులు" అనే చిత్రాన్ని నిర్మించడానికి ఒక కొత్త సంస్థను ఏర్పరచారు. ఈ చిత్రంలో సినీ ఫక్కీ ప్రణయసన్నివేశాలుఅసలేఉండవని, ఇదిపూర్తిగా కొత్తతరహాలో సాగుతుందని చెబుతున్నారు. దీనిలో ఒకటో రెండో పాటలుమాత్రమే ఉంటాయి.

బాల ప్రపంచం అనే స్వచ్ఛంద సాంఘిక సంక్షేమసంస్థాపక డైరెక్టర్ అయిన డాక్టర్ సుందర్ ఈ చిత్రాన్ని గురించిచెబుతూ సంఘసేవాసక్తిగల ఒక యువకుడు డాక్టరయి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంలో నగరానికి వస్తాడు. నగరంలోని అధునాతననాగరకత ఆకర్షణలు ఒకవంక. గ్రామంలోని పసిపిల్లల అమాయకపు ప్రేమాభిమానాలు మరోవంక లాగగా చివరకు పసిపాపల ఆరోగ్యాన్ని కాపాడటం వారి మనస్సులను తీర్చిదిద్దడమే తన కర్తవ్యమని గుర్తించడం ఈ చిత్రంలో ఇతివృత్తం.

ఈ చిత్రంలో ముఖ్యభూమిక కను డాక్టర్ సుందర్ స్వయంగా నిర్వహిస్తారు. పూర్తిగాఅక్కినేని నాగేశ్వరరావును పోలిఉన్న డాక్టర్ సుందర్‌కు వైద్యంలో నేకాక నృత్యం, రంగస్థలనటన, చిత్రలేఖనంలో కూడా ప్రవేశంఉన్నది. ఇతరనటీనటులలోపాత కారిని వతువురిని తీసుకుంటారు.

బళ్ళారిలో రాఘవ స్మారక నాటక పోటీలు

"రాజకీయ నాయకులు సృష్టించిన భాషా వివాదాలనే అడ్డుగోడలను కూల్చివేసిన ఘనత కళాకారులకు దక్కడం హర్షదాయకం" అని జూన్ 16వ తేదీన జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో శ్రీ డి. వేణుగోపాలాచారి అన్నారు.

స్వర్గీయ బళ్లారి రాఘవగారిఅల్లుడైన శ్రీ వేణుగోపాలాచారి నాటక నాటిక, ఏకపాత్రాభినయ పోటీలలో గెలుపొందిన సమాజాలకు కళాకారులకు బహుమతులు పంచి పెట్టారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ వై. మహాబలేశ్వరప్ప కన్నడంలో కూడా నాటక పోటీలను ఏర్పాటుచేసిన ఆంధ్ర కళాసమితి వారిని అభినందించారు. ప్రతిభాశాలి రచయిత శ్రీ చేకూరు కృష్ణమూర్తి కళాప్రపూర్ణుని నటనా చమత్కృతిని వివరించారు. హైదరాబాద్ రాఘవకళా కేంద్రంకార్యదర్శి శ్రీ కె.వి. సుబ్బారావు మాట్లాడుతూ బళ్లారి రాఘవ ఆశయాలను సందేశాన్ని నేటి నటలోకం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఊరూరా నాటక మందిరాలు వెలయాలనీ, రాఘవను మించిన నటుడు ఉద్భవించాలని ఆనాడే రాఘవ సందేశాన్ని నేటి కళాకారులు ఆచరించిన నాడే సార్థకమని అన్నారు.

జూన్ 8వ తేదీన రాఘవస్మారక నాటకోత్సవాలు రాఘవ కళామందిర్‌లో లక్ష్మీపూజతో ప్రారంభమైంది. ఆంధ్ర కళాసమితి యాజమాన్యాన తెలుగు, కన్నడ, భాషలలో నాటక నాటిక ఏకపాత్రాభినయ పోటీలు పది రోజులపాటు నిర్విరామంగా జరిగాయి

పదవ తేదీ రాత్రి సినీ నాట్యతార శ్రీమతి రాజసులోచన బృందంవారిచే శ్రీనివాస కళ్యాణం, అనే నృత్య నాటకం ప్రదర్శించబడింది.

ఎనిమిదవ తేదీన రాఘవ కళాపరిషత్ రాయంపల్లి వారు "మహారథికర్ణ" తెలుగు నాటిక నవకేతన్ కళా విదరు. బళ్లారివారు "హుచ్చ" కన్నడ నాటికలు ప్రదర్శించారు.

తొమ్మిదవ తేదీన వెంకటేశ్వర నాటక కళాసమితి గార్లదిన్నెవారు "దేశంకోసం" తెలుగు నాటిక ప్రదర్శించారు. యువజన సంఘం కుడితినివారు "అన్న తమ్మ" అనే కన్నడ నాటకం కూడా ప్రదర్శించారు.

పదవ తేదీన వాణీ నాట్య కళా నికేతన్, గుంతకల్లువారు "పాలెగూడు" అనే నాటికను, రైల్వే ఇన్‌స్టిట్యూట్ రాయచూరు వారు "దేవదాసి" అనే కన్నడ నాటకాన్నిప్రదర్శించారు.

పదకొండవ తేదీన నటరాజ నాట్య కళాసంఘం, హొస్పేటవారు "హృదయ దేగుల అనే కన్నడ నాటికను" కర్ణాటక కళా సంఘ గుంతకల్లువారు "హుచ్చ" అనే కన్నడ నాటకాన్ని ప్రదర్శించారు. ఆ తర్వాత రైల్వే ఇన్‌స్టిట్యూట్ రాయచూరువారు పంజరంలో పక్షులు నాటకాన్ని కన్నులపండువగా ప్రదర్శించారు.

పన్నెండవ తేదీన "అతివృష్టి" అనే కన్నడ నాటికను కర్ణాటక కళాసంఘ గుంతకల్లు వారు ప్రదర్శించారు. తరువాత కర్నూలు ప్రభాత్ అమెచ్యూర్స్ వారు "పంజరం" నాటకాన్ని హుషారుగ ప్రదర్శించారు. శ్రీ రాం పాత్రధారి నటన ప్రేక్షకులను బాగా ఆకర్షించింది ఇతర పాత్రధారులు కూడ సమర్థులై ఉంటే నాటకం మరింత రక్తికట్టిఉండేది.

పదమూడవ తేదీన హుబ్లి రైల్వే స్కూలు పాత విద్యార్థుల సంఘం "కళాకారులు" అనేనాటిక ప్రదర్శించారు. తరువాత కర్నూలు ప్రభాత్ ఎమెచ్యూర్స్ అసోసియేషన్ వారు "చీకటి తెరలు" నాటికను ప్రదర్శించారు.

తరువాత రాఘవ కళానిధి, కొడుమూరు వారు "వాన వెలిసింది" నాటికను నిరాడంబరంగా చక్కగా ప్రదర్శించారు తరువాత కల్పనా ఆర్ట్ థియేటర్స్ ప్రొద్దుటూరు వారు రంగస్థలం అనే నాటకాన్ని ముగ్గురు నటీమణులతో పదముగ్గురు నటులతో అట్టహాసంగా ప్రదర్శించారు. ఒక ఆదర్శ రంగస్థలం నటుని జీవితం యీ నాటకానికి మూలం.

పద్నాల్గవ తేదీన కళానిధి, రాజమండ్రి వారు "పావకోసం" అనే నాటకను చక్కగా ప్రదర్శించారు. దీ ఫ్రెండ్స్ అసోసియేషన్ కంపిలివారు "శారద" అనే నాటకాన్ని ప్రదర్శించారు.

"రంగూన్ రౌడి" ఏకపాత్రాభినయ పోటీలో పన్నెండుమంది పాల్గొన్నారు.

పోటీల ఫలితాలు

తెలుగు నాటకం: ఉత్తమ ప్రదర్శన రైల్వే ఇన్‌స్టిట్యూట్, రాయచూర్ వారి "పంజరంలో పక్షులు".

ఉత్తమ నటుడు:- కర్నూలు ప్రభాత్ ఎమెచ్యూర్స్ వారి పంజరంలో శ్రీరాం పాత్రధారి శ్రీ అమరప్రసాద్.

ఉత్తమ నటి:-రైల్వే ఇన్‌స్టిట్యూట్ రాయచూర్ వారి "పంజరంలో పక్షులు" లో సీత పాత్ర ధారిణి శ్రీమతి జానకి

ఉత్తమ హాస్యనటుడు:- పంజరంలో పక్షులు'లో పాపయ్య పాత్రధారి శ్రీ డి. ఆనందరావు

ఉత్తమ రచన:- కీ॥ శే॥ అవసరాల సూర్యారావుగారి 'పంజరం'.

ఉత్తమ రంగాలంకరణ -'పంజరంలో పక్షులు (రైల్వే ఇన్‌స్టిట్యూట్ రాయచూర్.)

ప్రదర్శన ద్వితీయ బహుమతి కర్నూలు (ప్రభాత్ ఎమెచ్యూర్ వారి 'పంజరం'

ప్రత్యేక బహుమతి: "రంగస్థలం" నాటకంలో అప్పమ్మ పాత్రధారిణి శ్రీమతి పద్మ ప్రకాశిని.

తెలుగు నాటిక

ఉత్తమ ప్రదర్శన: కోడుమూరు రాఘవ కళాసమితివారి 'వాన వెలిసింది'

ఉత్తమనటుడు: రాజమండ్రి కళానిధి వారి పావకోసంలో గోపాల్ పాత్రధారి శ్రీ ఎన్. కృష్ణమూర్తి.

ఉత్తమనటి: పావకోసంలో జయ పాత్రధారిణి శ్రీమతి యం. జయశ్రీ.

ఉత్తమహాస్యనటుడు:-వాన వెలిసిందిలో రామస్వామి పాత్రధారి శ్రీ ఎన్. రోషప్ప.

ఉత్తమరచన:-శ్రీ వాణి నాట్య కళానికేతన్, గుంతకల్లువారి పాలెగూడు.

ప్రదర్శన ద్వితీయబహుమతి:-రాజమండ్రి కళానిధివారి పావకోసం.

కన్నడ నాటకం

ఉత్తమ ప్రదర్శన -కుడితిని యువజన సంఘంవారి 'అణ్ణతమ్మ.'

ఉత్తమనటుడు: 'అణ్ణతమ్మ'లో శ్రీ వై. రాఘవేంద్ర

ఉత్తమనటి: అణ్ణతమ్మ లో శ్రీమతి యం. సుమతీ దేవి.

ఉత్తమహాస్యనటుడు: 'అణ్ణతమ్మ'లో శ్రీ ఎస్. వి కోదండరాం

ఉత్తమ రంగాలంకరణ: రైల్వే ఇన్‌స్టిట్యూట్ రాయచూరువారి 'దేవదాసి'

ఉత్తమ రచన: శ్రీ హెచ్. టి మహాంతేశశాస్త్రి రచించిన 'అణ్ణతమ్మ'

ప్రదర్శన ద్వితీయబహుమతి: రైల్వే ఇన్‌స్టిట్యూట్, రాయచూరువారి దేవదాసి

కన్నడ నాటిక

ఉత్తమ ప్రదర్శన: కర్ణాటక కళా సంఘం. గుంతకల్లువారి 'అతివృష్టి'

ఉత్తమనటుడు: 'అతివృష్టి' లో శ్రీ కె.ఎల్. ఆహోబలశాస్త్రి

ఉత్తమనటి... అతివృష్టిలో శ్రీమతి హెచ్. ఎస్. అనసూయదేవి

రంగూన్ రౌడి ఏకపాత్రాభినయం.

ప్రథమ బహుమతి:- శ్రీ ఎన్. జి జనార్దన్ గుంతకల్లు.

ద్వితీయ బహుమతి:- శ్రీ పి. పుల్లారెడ్డి, గుంతకల్లు

ప్రత్యేక బహుమతి - శ్రీ పి. పద్మనాభశాస్త్రి.

అనంతపురం

తెలుగు ప్రదర్శనలకు హైదరాబాద్ రాఘవ కళా కేంద్రం కార్యదర్శి శ్రీ కె వి సుబ్బారావు: స్థానిక రైల్వే అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ ఎమ్. డేవిడ్ కన్నడ ప్రదర్శనలకు శ్రీ ఎస్. కె. శాస్త్రి (బళ్లారి) న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

(5వ పేజీ తరువాయి)

దుకు... తన ఋగ్రచన అభినందించుకున్నాడు పాంచజన్యం!

ఆ... అజ్ఞానానంద స్వాములవారు. ఇప్పుడు ఎవరూ ఛేదించలేని... రహస్యాలను, పాతాళ సర్వస్వం పేరిట వారిప్పుడు బహిరంగ చేస్తున్నారు.

ఛీ. ఈడియెట్! వాడికెందుకీ శ్రమ అన్నా! అయ్యో! బాబోయ్! నా పాద మర్రోయ్..!

పచ్చడి అయిపోతోంది. ఎందుకు రాసెట్టుకుంటారూ..! తోసుకునిపోయి రం? వెలగబెడతారనీ!

........చూను దగ్గానే ..నావంతూ వచ్చింది. ఇంటర్వ్యూ హాల్లోంచి వచ్చిన వారి ముఖాలు చూస్తూంటే బాగా మాడిపోయిన, పెసరట్లలోని ఉల్లిపాయ ముక్కల్లాగున్నాయి నాగుండెలు పీచు పీచు మంటున్నాయి. అక్కడెల్లాంటి యక్షప్రశ్నలో...మరి. ఆ సమాధానాల మీద.. తన ఉద్యోగంమాట ఆధారపడి ఉంది

నీకాయోగం లేదు ఫో...? అంటే. రామ రామ! ఎంతమాట తను ఎలాంటి వాడు. తన తెలివి తేటలు సర్వజ్ఞత్వము ఎలాంటిది! తన విజ్ఞానం, తన ఈ

పంచాయతనం

మహోన్నత భావుకతతో వాళ్ల కేం పని?

భా .. పెదబాలాచన! "కామునది ఈ కపోదు కాచౌడప్పా!" అంతే కానీ...ఆ చౌడప్పలకు ..తన మొర విన్పించదు. ఏ చేయాలి ఏమండోయ్ జహామీరే ..! భావనాదం కాస్త దిగిరండి! అంతరాత్మ ఆదేశం!!

పింజెలు పింజెలుగా నడత వేసి కట్టుకొన్న విళ్ల గోచీని ఓమారు సర్దుకుని ఆ స్త్రీ రేఖలను మరోమారు గోళ్ళతో గీకుని, మరీ . లోనికి ప్రవేశించాడు పంచాక్షరి

"పేరేమిటి? ఊరేయ్యది? ఎందుకొచ్చావ్?" గబగబా ప్రశ్నించాడు పరీక్షకుడు తెలుస్తూనే ఉందన్నట్టుగా... తెలుగు పండితుని రూపురేఖల తీరిని ఎగాదిగా చూస్తూ ..!

గోష్పాదమంత పిలకముడిలేదు కానీ... అశ్వకేశాల్లా ముందుకు ఊగిసలాడే. జుట్టుకొనలను పైకి ఎగదోసుకుంటూ "దరఖాస్తులో లేదటయ్యా!

పనాలకు సవాళ్లకు, దేడ్‌లాఖ్ సమాధానాలు ఈ ఎమర్జెన్సీ కాలంలో ఖర్చుచేయడానికి ఇష్టం లేదన్నట్టుగా... అన్నాడు పంచాక్షరి.

అబ్బో! వీడెవడో...జంఘాల శాస్త్రి లాగున్నాడే..? పుల్లవిరుపు మాటలూ. వీడూనూ. అనుకున్నదో గిరీశకంఠం లోలోపల్నే!

ఇక మీరు దయచేయవచ్చు. కాగితం మీద కలంతో...గీస్తూ అంది తిరిగి అదే కంఠం.

చిత్తమంటూ తోక జాడించాడు. పంచాక్షరి.

ఈ వేసుకుంటూ అనుసరించాడు పాంచజన్యం.

* * *

శాస్త్రిగారూ...!

అర్ధికొంగది ఇప్పిస్తారా...!! చేతులు నలుపుకుంటూ, అతి వినయంగా...నవ్వుతూ అన్నాడు పంచాక్షరి.

విద్యార్థులా ..!

కాదు.

పాపం! శాస్త్రుల కిరోసెంగ, అద్దికి వచ్చిన వారిని విద్యార్థులా ..వివాహితులా. ! అని మరీ మరీ తెలుసుకొని కాని ..ఆ. ఇవ్వ బాలుగ్గోడలు ఇవ్వరు.

మరి. ఈ బ్రహ్మచారి మర్కటాలు సామాన్యమైనవా ..?? మొదటనే..... నా వి వరసలు కల్పించుకొని నయ వినయాలు. మోతాదుకుమించి ప్రదర్శిస్తూ అయోమయంలో పడేస్తారు.

అందుకనే...ఈ ఆస్త్రోయషట్ లు అతి శ్రద్ధతో. రాబోయే అద్దె భాగ్లను, రాబోయే అల్లుళ్ల స్థితిగతులను తెలుసుకున్నట్టు తరచి తరచి అవలోడిస్తారు.

అమ్మాయిలను చూడగానే.. సాక్షాత్తూ సోదరులై పోతారు. విశ్వ సత్యం కనిపిస్తే. అతివినయశీలురై బుద్ధిమంతులై కూర్చుంటారు. ఊసరవెల్లిలా రంగులుమార్చుకునే ఈ ముదిరిన బెండకాయలు ఎవ్వరో అలవరుకుంటాయి

పోనీ.. వివాహితులా...!

ఉహుం...ఇంకా పెళ్ళే కాలేదు!

మరయితే .చేసే నిర్వాకం?

చటుక్కున పాంచజన్యాన్ని వెక్కిరించి "ఉన్నత పాఠశాలలో ఉద్యోగం" గబుక్కున అందుకున్నాడు పంచాక్షరి

వేసిన మూడింట్లో, రెండు చెప్పలేదు గావున ఫేయిలయ్యాయి. దేర్ ఫోర్ ... గది దొరకడం సాధ్యంకాదు. తేలిగ్గా తేల్చేసింది గంభీర

ఓ మైగాడ్! వాట్ షల్ ఐ డూ..! సిగ్గుకారుతూ దిగజారుతోన్న సిరసాన్ని మార్చలేని. .గూర్ఖాలా ... ముఖాలు వెలవెలబోతుంటే అబౌట్ టర్న్ అనే తలో "ఎవరది" కంచు కంఠం చెవులను బ్రద్దలుచేస్తూ గీపెట్టింది ఓబదారుకిమిషాల ఫలన్యఫలితంగా. షేక్ అబ్దుల్లాను మరపించేటంత నిలువెత్తు . కాషాయ లాంటి అంగరఖా .. స్వాములవారు దర్శనమిచ్చారు అప్పుడే వచ్చిన పంచామృతం వారికి సాగిలబడి... ఇద్దరిమధ్యా పరిచయ వారధి నిర్మించి పుణ్యం కట్టుకున్నాడ. అయితేవిరేవన్నమాట మనం తల్చుకున్న అజ్ఞానానందస్వాములవారు. ఇంకేం.ధన్యోస్మి.అనుకున్నారుముప్పురు

పాయంత్రం నాలుగ్గంటలైందంటే... సమీపంలోని శివాలయానికి వెళ్లి చతుర్ముఖ పారాయణం మొదలెట్టేవారు మన పంచపాము చతుష్టయం. పంచాక్షరం తెలుగు పండితుడు గావున, అభిమానం కొద్దీ... ప్రతి దాని మీద నానా రకసా చేస్తూ. కవిత్వ మల్లేవారు కవిత్వమంటే . గిట్టని లెక్కల మాస్టారు పంచామృతం ఏదో- ఎప్పటికప్పుడు. . కొత్త సిద్ధాంతాలను తయారుచేస్తూ ఏవేవో లెక్కలు కడుతూండే వాడు. ఇక మిగిలింది . పాంచ జన్యం... పంచపాళీయా ..! అజ్ఞాన స్వాములవారి అజ్ఞాత బామమది.

దేశభాషలందు తెలుగు లెస్స. అని ఊరకే అన్నారా..! ఆ , ! అన్నవాడూ. . పరివాడుకాదే . ఒకప్పుడు మన దక్షిణ భారతానికంతటికి .. సార్వభౌమతుల్యుడు, అలాంటి వాడు చెలవిచ్చిన మాటయే...!

ఇంతకూ చెప్పలో యెదేమిటంటే... ఈనాడు మనల్నందర్నీ దేశాన్ని పట్టుకపీడిస్తోన్న .. భాషా సమస్య గురించి ఇంతలేసి గొడవలు హంగామాలు ఎందుకు సామట్టుకు వాక్కైతే. భారత దేశానికంతటికీ అధికార భాష తెలుగు చేస్తేనే బావుంటుంది

ఇవాపోతే.... భాష మాటూదేవారి సంఖ్యల విషయమంటావా....?? అయితే....హిందీ మాటాడేవాళ్లు ఎక్కువంటావుకదూ....ఇంకో దశాబ్దం పోతే....ముక్కోటి ఆంధ్రులవుతాయి. ఏ ఐదారు కోట్లకో పెరుగుతాము. దేవుడిచ్చావిలకాని. .కనలేకపోతామా....!

ఇదిగో....ఇలాంటి ప్రాంతీయ అభిమానాలతోనే.... దేశం చీలికైపోడెపోతుంది, ఏ రాష్ట్రం వాడికి ఆరాష్ట్రభాష అధికారంలోకిరావాలని ఉంటుంది.

ఉన్నంత మాత్రంలో వస్తుందా....! అది అందరి అందుబాటులో ఉండాలి. దానిలోని గొప్ప తనాన్ని....నలుగురు ఉగ్గడించాలి. పంచామృతం కలుగచేసుకొని అన్నాడు

నలుగురికి త స్తోత్రం చేయబడి.... బహ్మాండమైన గొప్పదనం కావలసినంత ఉండికూడా తెలుగుకు తెగులు వడుతోంది, మరి దానిమాటేమిటి? కాస్త ఈసడింపుగా అన్నాడు పంచాక్షరి.

"స్వస్థానవేష భాషాభిమతాః సంతః రసప్రలబ్ధియః" అని ఆదికవి నన్నయ భట్టారకులు ఊరకే అన్నారా....?

"The italian of the east"— అని పాశ్చాత్య శిఖామణులే పెలవిచ్చారు వీటి అంతరార్థాలు....ఇప్పట్లో మీ తలకెక్కేట్టు లేదు. ఇంకా....ప్రొఫెసర్ హాల్డేన్ వంటి వైజ్ఞానికులు,రస్సెల్ ప్రౌమవంటి, పండిత ప్రకాండులు మెచ్చినది తెలుగు భాషనే....కాళ్ళే.... భారత దేశానికంతటికీ అధికారభాష కాదగినదియని ఉగ్గడించారు. ఆవేశంతో .... ముఖం కందగడ్డలా ....అయిపోతోంటే....ఏ కథాటిగా....ఓ చిన్న ఉపన్యాసాన్ని దంచాడు పంచాక్షరం.

దీపారాధనతో....సమావేశాన్ని .... ముగించి ఇళ్ళకు వచ్చారు. పంచాక్షరం వాదించిన తీరు తెన్నులనుబట్టి, తెలుగంటే .... అతనికెంత ప్రియత్వమో తెలుసుకొన్న .... పంచపాళిగారు .... చాలా ముచ్చటపడ్డాడు.

పంచపాళిగారికి .... స్కూల్ ఫైనలు చదువుతోన్న .... ఓ కూతురు....ఇప్పుడు మెడమీద కూర్చొంది. ఆ అమ్మాయి పేరు పంచకళ్యాణి ఈ కాలంలో ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేయాలంటే...."శిరిరి యనుమున తైలంబు దీయవచ్చు" ఇలాంటివెన్నో చేయొచ్చుకానీ....కట్నం విషయంలో....వరుడిని గాని, వరుని తండ్రిమంచిగానీ...ఇసుమంత ... దయ, జాలిని ... ప్రకటించచేయలేక పోతున్నాము.

కానుకలు, వందన, మర్యాదల విషయంలో అడబడుచుల హృదయాలను రవ్వంతకూడా కరగించలేము,

ఓ చిన్నని ఊహ తట్టింది. పంచపాళిగారికి. పంచకళ్యాణిని పంచాక్షరానికిచ్చి పెళ్ళిచేస్తే...! బహు చక్కటి ఆలోచన.

కుర్రాడు తనకు బాగా పరిచయమే నాయే! అతని అభిరుచులు అతడు ఎలాంటి వాడో! అన్నీ సవ్యంగా తనకు తెలుసు.

పైగా ... అతనికి కూడా ... వెనక ఎవ్వరూ పెద్ద మనుషులు లేనట్టున్నారు ఈ అవకాశాన్ని జారవిడుచుకోవద్దనుకున్నాడు.

మెల్లిగా . కూతురికి ..ఆయన దగ్గర ... తెలుగు పాఠాలు చెప్పుకోమని ...! ప్రస్తుతం .. వారిద్దరి మధ్యా ... అనురాగాన్ని ప్రోదిచేస్తే ... తన పూచీ ఏమిటో తేలిపోతుంది అనుకున్నట్టుగానే . తన కూతుర్ని ఒప్పించి ... ట్యూషన్‌కు తోలించేవాడు.

"మన దాంపత్యము సత్యమో, ప్రణయ సామ్రాజ్యమ్ములో" శ్రావ్యమైన గొంతు, గది అవతలినుంచి. వినిపించి.. పరవశం చెందుతూ... కిటికీ గుండా... అవతలికి చూశాడు పంచాక్షరి

తలదువ్వుకుంటూ... కమ్మగా పాడుకుంటోన్న కళ్యాణిని... మెల్లిగా ఈల వేస్తూ పిల్చాడు పంచాక్షరి.

అపిల . మెల్లిగా దగ్గుతూ... ఏమీ టన్నట్టు సైగచేసింది. కిటికీ వరకు గమ్మున తిరిగి తనూ సైగచేశాడు పంచాక్షరి.

కళ్యాణి వచ్చింది పంచాక్షరి చువ్వల సందుగుండా రెండు చేతులు పోనిచ్చి, ఆమె బుగ్గలను తాకుతూ... ఏమిటి హడావిడి కళ్యాణీ! ఇల్లంతా అలంకరిస్తున్నారే. ? ఏమిటి విశేషం!! ఏమీ తెలియనట్టు అడిగాడు.

"కళాణం ..!"

"ఎవరిది...?"

"దెవుడిది ..!"

"పీజ్!.. కిసిగించక చెబుదూ...!"

"ఉహుం... చెప్పను!"

ఆమెచెవి మెల్లిగా మెలివడింది. సిగ్గుతో బుగ్గలు కందాయి. "గోరంత కెందుకో కొండంత అలుక" అప్పుడే ప్రసారమౌతోన్న రేడియోపాట!

"అమ్మ దొంగ. .! నీవు చెప్పకుంటే నేం? తెలిసిందిలే కళ్యాణి. కళ్యాణం" పంచాక్షరి కేకుండావా...? ఆమె కళ్లు ప్రశ్నార్థకంతో మిలమిల కొట్టుకున్నాయి.

కిలకిల నవ్వుకున్నారిద్దరూను ఆ సాయంకాలపు నీరెండ?. అనురాగ సుమాల మీది ఆశాబిందువులు తళతళ మెరిసిపోతున్నాయి.

ఎరోయ్ .ట్యూషన్ చెబుతున్నావా పాంచజన్యం... పంచామృతం ఒకే సారిగా అంటూ అక్కడికి వచ్చాడు

ఊరొక్కండ్రా!"మీరూ..!పంచాక్షరి బోర్ను ప్రకటించేంతలో .అమ్మాయ్.. ఇక్కడున్నావా.. నీవు ..!

హోరినీ .. భడవల్లారా..! మీరంతా ఇక్కడే చేరారూ . ? వెంటనే కొవచ్చిన పంచపాళితో సహా .అప్పుడేఅవతరించిన ఉత్సవ విగ్రహాలా...పంచాయతన స్వామిసార్థకం చేశారు...

ఆంధ్రభూమి వివిధవ్యాసావళి

ఆదివారం 20-10-1968

కథానిక

మరీచిక

—గొల్లపల్లి పట్టాభిరామశర్మ

(మిగతా 4వ పేజీలో)

(గతవారం తరువాయి)

మత సామరస్యం మన కర్తవ్యం

రామమనోహర్ లోహియా

అనువాదం: సురమౌళి

గత చరిత్ర గతుకులు

హైదరాబాదు షహరుకు మధ్య బేగంబజారు అనే బస్తీ యొకటి యున్నది అందులో సాహుకార్ల కొఠీలు కలవు. అది షహరు కంటే వాసయోగ్యము అక్కడికి కొసెడు దూరములో కారువానా అనే బస్తీ యొకటియున్నది. అది రత్నాలు వగయిరా అమ్మేవర్తకులుండే స్థలము ఆ బేగంబజారు చేరినట్టు యింగిలీషు రెసిడెంటు వారి ఖర్చు క్రింద విచిత్రముగానున్న అలంకారముగానున్న ఒక హవేలి కట్టించుకొని నిజాముకు బాడిగె యిచ్చును కాపురమున్నారు. హవేలి చుట్టున్ను లోపలను వర్తకులున్ను ఇండ్లు కట్టుకొని యుండుటచేత నొక పెద్ద బస్తీ అయినది. ఆ స్థలము పేరు చంద్రఘాటు అనుచున్నారు.

[శ్రీ ఏనుగుల వీరాస్వామయ్యగారు 1780 సంవత్సరంలో జనించి 1836లో మరణించారు. అప్పటి చెన్నపట్టణం సుప్రీంకోర్టులో "దుబాసీ"గా ఉండేవారు. జీవిత చరమకాలంలో కాశీయాత్ర కమ్మ దాముడుండి చలకీల బయల్దేరి. ఆన ఆకథన వాలకు ప్రాశారు. అందులో హైదరాబాద్ గురించి ఆయన వరసలో చిన్నభాగం పైన ఉదహరించ బడింది]

సాహిత్యంలో సాంప్రదాయికత, నవ్యకల్పన

హర్షప్రసాద్ ఎల్ దిన్

(మిగతా 6వ పేజీలో)

మరీచిక

(కవ పేజీ తరువాయి)

కొ. టూ... వాతావరం చెమకుంటుంది.

గత స్మృతుల శాలూకు వంటలు మస్తిష్కాన్ని గజిబిజి చేస్తున్నాయి

జరుకలో వెల్లకిలపడుకుని...మబ్బుల్లోకి చూస్తున్నాడు. ఎందుకీ పరుగులు? ఎక్కడికీ పయనం! గమ్యంలేనిఅగమ్యం. అంతేనాలని ఎక్కడో ఆపేస్తేవు నిల్చుంటూ యిపోవు!! బాధలు భరించలేని మూగ యెదలు వేదనతో...వర్షాశ్రువులు రాలుస్తాయి. వాటి అంతరార్థం మనకు అర్థం కాదు. కనీసం అర్థంచేసుకో దానికి కూడా ప్రయత్నించం. అవో పెద్ద మబ్బుతునకలు...అంతే మనకుతెలిసింది! ఇంకా... భూమాతో ఎంతిష్యం పమ్మేకవమత!

క్షమించం! మీ ఏకాగ్రతకు భంగం కలిగించాను, అమె విచారాన్ని వెలిబుచ్చినా...అతన్ని మాటాడించాలనే తపన ద్యోతకమైంది.

శేదమ్మా...!ఆప్యాయంగా అన్నాడు సుధాంశుడు. ఆమెకనులు ఆనందంతో మెరిసిపోతున్నాయి. సుధాంశుడు అమె వేపే తదేకంగా చూస్తున్నాడు. నిమిషం కనులోమలు ముడివడ్డాయి. కౌముదీ.! ఎక్కడో అంతరాంతరంలోని పన్నని ఆక్రందన. "కౌ ము దీ...!!" స్మృతి పథంలో "అమె పోలికలు"...కౌముది లాగే ఉందే...? అ ది ఉపమానమో! భ్రాంతిమదమో! అర్ధ్రతతో కనులు చెమర్చాయి.

నీ పేరేమిటమ్మా! ఆ ద ర మై న... వాత్సల్యంతొణికిసలాడింది. శా ర ద, మళ్ళీ ఉచ్చరించుకున్నాడు సుధాంశుడు మలిసంజ చీకటిముసుగును కప్పుకుంటోంది. మందిరంలోని...జ్యోతులు... దివ్యజ్యోతిస్సులై ... వెలుగుతున్నాయి ఆరాధనను సూచించే ఘంటిక గణగణ మ్రోగుతోంది. సుధాంశుడులేచి, శారదతోబాటు మందిరానికి అహ్వానించాడు.

దీపికావిలసితాలైన ఆ మందిరంలోకి అడుగిడగానే...శారద హృదయం ఒక అనిర్వచనీయమైన ప్రవిత్రతతో నిండిపోయింది. నటరాజ శేఖరునిముందు అరగన్నులతో నమస్కరించి. "కళామయి" విగ్రహంలోని కళాభిజ్ఞతకు ఆశ్చర్యపడుతూ...నిల్చిపోయిందిశారద సుధాంశుడు ఒకటొకటే...ఆ మె కు చూపిస్తున్నాడు.

ఇది నా...హృదయశారద కౌముది! అంటూ ఒక గోడకు వ్రేలాడదీసిన చిన్న రువురుచూపిస్తూ...గా ఢం గా నిట్టూర్చాడు అతడు. మునిముఖ్రేళ్ళతో... పిలా తంత్రుల్ని వరిశేస్తూన్న ఆ చిత్రం పొజా త్తు పరవశిస్తోలాఉంది. అప్రయత్నంగానే...ఆమె చేతులు అంజలి ఘటించాయి.

శారద ఆపూరికి క్రొత్తగా వచ్చిన ఉద్యోగిని. సాయంకాలం అలా షికారుగా వెళ్లుతూ...ఆ మందిరంగూర్చి స్థానికులు చెప్పుతూంటే...చూచిపోదామనే. అభిప్రాయంతో అక్కడికివచ్చి చాత్రి కక్కడే...ఉండిపోయింది.

నిమీలిత నేత్రాలతో...భక్తిపరవశుడైన సుధాంశుడు, తదేకచిత్తంతో "కళామయి"నిస్తుతిస్తున్నాడు.

మొదుకడ్డీల వాసనతో ... కుంకుమ పంకశోభితమైన పాదపద్మములతో... దివ్యాంబరంలో తళతళ మెరిసిపోతున్న కళామయి శారదాదేవిని చూస్తుంటే... ఎన్ని జన్మలైనా...ఇలాగే...గడపవచ్చునిపిస్తుంది.

"మాణిక్యవీణాముపలాలయంతీం.." కమనీయగాత్రమాధుర్యంతో ఆ దేవిని స్తుతిస్తూంటే...శ్రోతలు నమ్రులై ... పరవశించి పోతున్నారు. సుధాంశుడు పాడడం అవగానే...శారద...అపార పారవశ్యంతో...శా సమందుకువచ్చి.. దేవి పాదపద్మ కలికకు కుంకుమ తిలకముగా దిద్దుకొని...పుష్పాంజలితో... దేవుని భజిస్తూ...

"త్రివేదకృతవిగ్రహే...త్రివిధకృత్యసంధాయినీ..." చర్మచక్షువుల కతీతమైన...అ క ళా మ యి పారతత్విక రూపాన్ని ముకుళితలోచనయై...దివ్యనేత్రాలతో దర్శిస్తుంది శారద... అమెలోని ధ్యానపరాకాష్టతకు సుధాంశుడుకూడా అబ్బురపడాడు.

కృతిచేసినవిబాతంత్రిలా...అవశృతికి పహించనివారదశాదాత్మ్యంలో...శారద గానంచేస్తూ ఓలలాడిపోతోంది. నర్తులకు ప్రశాంతత అతిలోకపావనత్వమూ పమకూర్చిన...అపన్ని వేళం ఎన్నడూ మరవరానిది. సుధాంశుడు ఆనందంలో కనులు చె మ ర్చ గా...మనస్సులోనే అనుకున్నాడు.

శారద అలా పాడుతోంటే...కృష్ణుని కై అలమటించిన, మీరా...రాధల్లా అతనికి అనిపించింది

శారదా...! నీలో...ఈఅమృతగానం ఈ అకలంక ధ్యాననిష్ఠ, ఆరాధనా తత్పరత ఇంత ఉత్తమంగా అణగి ఉండటంతో శేదమ్మా!

అన్నయ్యా!!

ప్రేమతో శాగదక ర తడబడింది నేటి నీ దర్శన భాగ్యమే అన్నయ్యా! ఆ నాన్నగారు ప్రశాంతతనందించిన ఈ వాతావరణ ప్రభావం ఎన్నడూ మర్చిపోలేను అ నా...అ కళామయి కృపాకటాక్షమే

కౌముదీ...!నీస్మృతిచిహ్నానికై వెలకొల్పిన ఈ కళామందిరం ఇ వి పాన్నకత నందుతుందనుకోలేదు. ఎ క్క డో... సుధాంశుని హృదయ కుహరంలో అంతక్షిణియమైనటి చి మీటినట్లయింది.

శారదా...! తృప్తితో అతని ముఖం వింత తేజస్సుతో వెంతరించుకొంది.

ప్రశాంత మందవాయువులు కళామందిరప్రాంగణాన్ని పరికరిస్తున్నట్లుగా... వ్యాపిస్తున్నాయి. కళామయి విగ్రహానికి ఎదురుగా కూర్చొని వీణ వాయిస్తుంటుంది శారద సుధాంశుడు ప్రక్కనే

ఆసీనుడై శారదవేపే తదేకంగా చూస్తున్నాడు.

అవును...అమె శారదయేనా...?ఆతని కం అతని మనస్సు గింజుకుంది. కాదు. ఆమె...నా కౌముది! కౌముదీ...!!

...అవాడు...వీణాతంత్రులను పవరించుకొంటూన్న కౌముదిని తను వెనకపాటుగావచ్చి...ఆమె కనులమూసిన పంఘటనలు మస్తిష్కంలో గిరగిరతిరుగుతున్నాయి. అనాటి తను చాంచల్యాన్ని చూసి ఓర్వలేక శాలోలు విరిగి తన జీవితంలో నిల్పువుపోసింది. నిర్దాక్షిణ్యంగా.. తనను ఏకాకిగాచేసింది. అన్నా! వేదనతో అతని హృదయం మూలిగింది.

"అనాడు...ఎన్నడూ మరవలేని... భయంకరమైనదుర్దినం దూదిపింజల్లా... హి మ వ తి చరియల్లా...పరుచుకున్న తెల్లని మేఘపంక్తులు...నిరవంగా... కదలలేని స్థితిలో...మూముందు నిలబడి నట్లున్నాయి.

ఆ సుందరతర ప్రకృతిరామణీయకతను చూస్తూ...అలా ఎన్నిగంటలు గడిపామో...అలా ఎన్నిరోజులు...ప్రకృతి సౌందర్యంలో నిమగ్నమైపోయామో! అనాటికి నాకు—కౌముదికి జీవితపుబంధన మేమో! అది పుటుక్కున తెగిపోవడానికి ఇంకా... ఎన్ని నిమిషాలు సెకన్లు... త్వరత్వరగా గడచిపోతున్నాయో!!

అమాంతంగా...కౌముది వీణియపై ఒరిగిపోయింది పే మ కంగారుగా... ఆ మె ను లేవనెత్తి చూతుముగదా... కౌముది... మెలికల్లా తిరిగిపోతోంది... కాళ్ళు... చేతులు నేలకేసికొట్టుకుంటోంది నా హృదయమొక్కసారిగా... స్తంభించిపోయింది. కౌముదికి ఫిట్స్ వస్తున్నాయి గబగబా ఇంటికిచేర్చాను. కానీ...కానీ ఎలాంటి వైద్యసహాయం లేకండానే... ఆమె అరమోడ్పుకన్నులు ఒక్కసారిగా తెరచుకుని నాకేసి దైన్యంగా ఏమిటో... అర్థిస్తున్నట్టుగా...అనిపించిం ది. అంతే... ఆ కన్నులు మూతలుపడ్డాయి అని ఇక తెరచుకోలేవు......శాశ్వతంగా మహాకాళంగా ఉన్న అకాశం దుర్దినపు వికటాట్టహాసం చేసింది..."

ఆ సుధాంశుని కన్నులు పజలపూరితాలైనాయి, శారద అతని కేసిచిత్రంగా చూసింది. వి ణ ఆగిపోవడంతో... సుధాంశుడు ఇహలోకంలో పడ్డాడు. ఎదురుగా శారద తనకేసి సూటిగా చూస్తుండడం గమనించిన సుధాంశుడు ఏమీ తెలియనట్లే...మెల్లగా నవ్వాడు.

ప్రాయముడిగిన వృద్ధ వేదాంతిలా జీవనగమనం. కన్నులు అలసటతో అరమూసుకుంటున్నాయి.

"గత జీవితపు మహోదధంలోకి తొంగి చూడాల్సి వచ్చేది పదంటావ్?" అనాసక్తుగా...తనకు తెలియనట్టుగా...అడిగాడు సుధాంశుడు.

"పూర్వస్మృతుల పన్నివేశాలను అనుకరించే...వ ర్తమానంలోని విచిత్ర సంఘటనలు స్ఫురింపజేసాయి." ఉదిలకంఠంతో చించి అంది శారద.

"మీరేమీ అనుకోనంటే... నేనొకటి అడుగునా...! శారద ప్రసన్నంగా వేఅడిగింది."

మృదువుగలో యేది నాకు తెలుసు. నాగురించేకదూ...? సూటిగా చూస్తూ అన్నాడు సుధాంశుడు.

"జీవితమే క థ గా మారినప్పుడు. అందులోని పంఘటనలు ఇతరులకు అర్థంచేసి పన్నిహితం చేసుకోవచ్చునేమో! బ్రతుకు బరువులుమదించి. ఊరటకల్గించేద కి, కలుసుకోవంతో కె...అనించిన అత్మీయానుబంధమునైన జీవనఘటనలు ఇతరులకు చెప్పడమునేదే...పరివేదకుని జీవనగాధకు పరితప్తమైన తృప్తి.

తృష్ణ తీరక... ఇం కా తృప్తిని పెంచుకోవే...అశాశ్వత మిగిలే ఫలితం మరీచికలను వెంబడించడమే అవను తృష్ణలనేనే లేకపోయిం తరువాత మరీచికలున్నా లేకపోయిన.. వాటితో నిమిత్తంలేదు. పది పంవత్సరాల క్రితం జరిగిన నా పవిత జీవనగాధ. స్మృతిలోంచి తీసివేయనంతవరకూ... అది జీవితమే... లేకపోతే... అం ద రూ కాలక్షేపానికి చదివి వినోదించే... కథ మాత్రమే అవుతుంది.

సుధాంశుని వి వ ర ణ కు... శారద నివ్వెరపోయి మౌనంగా ఉండిపోయింది, మందిరం ముందు జట్కాబండి ఆగిన చప్పుడైంది. అందరి దృ ష్టు లు... అటే పే గమనిస్తున్నాయి. ఆ బండిలోంచి...ఓ పాతిక పంవత్సరాలయువతి ...హ్యాండ్ బ్యాగ్ ను ఊపుకు టూ... దిగింది.

ఎవరూ...ఉలికిం పే తుడు గా అలోచించాడు. ఎవరూ ఆమె కాదంబిని ... అం... కాదంబినియా ...!

ఆమె వయ్యారంగా నడుచుకుంటూ వస్తోంది. కాదంబిని ...! అప్రయత్నంగా శ...అతని కంఠం పెగిలింది.

బావా...! వెనుకటి ఆప్యాయత గాని... ప్రేమపూరిత అదరణగానీ... అ కంఠంలో ధ్వనించలేదు.

కాదంబినీ... !

అమె అవహేళనంగా ... అదోరకంగా శారదకేసి గుచ్చిచూసింది. బాగుండదని కాలోలు కుళలాడులు ప ర స్ప రం తెలుసుకున్నారు.

కాదంబిని...ప్రక్కన సీటులోని హాస్పిటల్ లో నర్సుగా పనిచేస్తోంది. అనాడు వెళ్ళిపోయి. ఈ పది పంవత్సరాలలో సాధించిన ఘనకార్యం, ఓసారి సుధాంశుని చూచి, తన ఉచ్చస్థితిని ... అతని ద్రోహతకి... అంతరాలన ఊహించుకుంటు... కథగా అన్ని నిరూపిద్దామనే ...ఉద్దేశ్యంతో అక్కడకు వచ్చింది రావడమే అలస్యం శారదకు-సుధాంశునికి ఏదో ఘోరమైన అనుబంధాన్ని

ముడిపెట్టుకుని అవిహితమోపాగింది,

కానీ...ఔన్నత్యంలోనున్న సుధాంశుని... తను అందుకోలేని నిస్సహాయస్థితిని తెల్సుకుని ఆ వే ద న ప డిం ది. అక్కయ్యవలెనే ... తనకు కూడా ఓ దేవతలా... అరాధిసాతనకొంది. కానీ ...తన ప్రదర్శన అతనికి అనుకూలించలేదేమో! ఫలం ప్రతిస్పర్ధ ప్రబలమైపోతోంది.

రాజశేఖరానికి రెండు మూడు రోజుల నుంచి చలిజ్వరం వస్తోంది. సౌదామినినిచూడక ఇంచుమించుమవారం పదిరోజులైంది. సౌదామినికి పెళ్ళి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ విషయాలేమీ రాజశేఖరానికి అసలే తెలియవు, అతడు జ్వరంలో కూడా... సౌదామినిని విపరీతంగా ... పలవరిస్తున్నాడు.

ఆ రోజు పొద్దున్నే ... సౌదామిని తలంటుపోసికొని, శుభలేఖ తీసుకుని శేఖరం దగ్గరికివచ్చింది. వ్యాహాలెక్కడా మంచంమీద పడుకున్న శేఖరాన్ని మెల్లగా చేతితో నిమిరింది. విపరీతమైన జ్వరం వేడి... కూర్చోవడానికి కూడా సహించరాని సెగలు అమె భరించలేకపోయింది.

రాజా...! అమె ఆప్యాయంగా... పిల్చింది అతను మెల్లగా ... నిరవంగా అటుయిటు దొర్లాడు. కనులు మెల్లగా విచ్చి, అస్పష్టంగా... అమెనుచూశాడు

సౌదా ...! నిరసంగా అన్నాడు రాజశేఖరం, సౌదా...! పెళ్ళిచేసుకోబోతున్నావా...! తనది అనుకున్న వస్తువ చేతిలోంచి జారిపోతున్నట్టుగా... వ్యక్తమైంది అయినా... శిక్షాయించుకుంటూ "నీ వివాహానికి నాశుభాకాంక్షలు సౌదా...!"

అమె కూడా చాలా బాధపడింది. రాజా...నావల్ల నీకేమైనా బాధ కలిగితే... క్షమించమని ప్రాధేయపడుతున్నాను

నీ మనసులోని కోరికను ఇదివరకే ...నాతో వెల్లడించి ఉంటే... అమె మధ్యలోనే ఆపేసింది. నిజంగా... నేనెప్పుడు కూడా...నిన్ను అదృష్టితో చూడలేదు. పవిత్రమైన స్నేహభావంతో చూశాను. కానీ... న న్ను గూ ర్చి నీవెన్నో ఆశలను పెంచుకున్నట్లు తెలిసింది. అయితే నీకు నాభావాలు తెలుసుకోకుండా... నిన్ను రెచ్చగొట్టే విధంగా నేను అవకాశాలు క ల్పి స్తూ... అతి సన్నిహితంగా నీతో కలిసితిరిగానంటే బహుశః నీవుఅపోహపడొచ్చు. అయినా ... నేను దానికి బాధ్యురాలను మాత్రం కాను.

త్రికరణశుద్ధిగా ... నేను మా(త్రం మైత్రినే వాంఛించాను. అంటే... నీవు నాజీవిత భాగస్వామివిగా ... అర్హుడవు కాదనికాదు. కానీ ... నేనా భావంగా ఎప్పుడూ ఊహించుకోలేదు. ఇప్పుడేమీ చేయరాదు. ముహూ ర్తం కూడా నిశ్చయించారు.

కానీ... తలవని తలంపుగా నేను నీజీవితంలోకి నీ హృదయంలోకి ప్రవేశించి నిన్ను కల్లోలపరచినందుకు క్షమించు రాజా ...! ఈ అభాగ్య వివాహానికి వస్తే ... పంతోషిస్తాను. నేనెక్కడున్నా... మన ఈ రచనాపూర్వకమైనఅనుబంధం...మైత్రినిగా... అభిమానంగా, అరాధనగా పరిణమించడం ఎన్ని జన్మలకైనా...విస్మృతి చెందరానిది.

సౌదామిని తలవేటకు వంచుకుని గబగబా వెళ్ళిపోయింది.

సౌ దా మి ని ని బాధపెట్టినందుకు శేఖరం హృదయం ద్రవించిపోయింది. అతని కనుకొలకుల నుంచి కన్నీళ్ళు ధారకట్టాయి.

అప్రయత్నంగానే... నిరవంగా లేచి పోతున్నాడు శేఖరం.

సౌదామిని పెళ్ళి జరుగుతోంది. ఎందరో బంధువుల అతిధులతోఅకల్యాణ మంటపం కిటకిటలాడుతోంది. నిండుగా శాలువ కప్పుకొని ఓ స్తంభాన్ని అనుకొని నిలబడ్డాడు శేఖరం. పెరిగిన గడంతో... మాసినబట్టలతో ... కళాహీనమైన ముఖం, గుంటలుపడి పెక్కుపోయిన కనుగుడ్లతో... ఎవ్వ శేఖరాన్ని...ఎవరు గుర్తించలేదు. పురోహితుడు చేతిలో పెట్టిన అక్షతలను ... వధూవరుల తలంపై ... నిరవంగా చల్లాడు.

అందరూ... కట్నాలు, కానుకలు చదివిస్తున్నారు. శేఖరం అందరినీ త్రోసుకుంటు వధూవరుల ముందుకెళ్ళి ...వారిద్దరికీ నొసట తిలకంపెట్టి ... ఈ నిర్భాగ్యుడు ... దరిద్రుడూ ... అయిన స్నేహితునికి... కానుకలు ఇవ్వడానికి ఏముంది? అయినా... పావిత్రమైన స్నేహమే...సౌదామినికి కానుక అయినా... నాతో చిరకొద్ది అ టూ... జేబులోని కాగితాన్ని ము డ త వి ప్పి అశీః పద్యరత్నాలను చదివివినిపించాడు

శేఖరం దైన్యస్థితికి అవిద్యాలలో తొణికిసలాడే... గం భీ ర మై న... సహృదయతయే వధూవరులకు కాను కగా అర్పించుకుంటున్నాననే భావాలు కల పద్యాలు చదువుతూంటే... సౌదామిని కనులు అర్ద్రమై పజలనయనా లయినాయి.

* * *

ప్రశాంతంగావచ్చిన కాదంబిని అతని పాదాలు కు రి పి స్తూ ... భయంకర గర్జలు చేస్తు అతని మ న స్సా పా లు వృష్టించి తిరిగితిరిగి వెళ్ళిపోయింది. వర్షం వెలిసిందికానీ, దాని కాలూకు భీకరమైన పరిణామం ఘో ర మై న వాతావరణం చూపరులకు భీతికల్గించక మానదు.

నిజంగా ... సుధాంశుని మనస్సు అల్లకల్లోలమైంది. కాదంబిని కర్కశమైన మాటలకు మోపిన నిందలకు అతని హృదయం గాయపడింది, అతని మనస్సులో అందోళన హృదయంలో అరనిముసం. గుండెలో పహించరాని పోట్లు. సుధాంశునికి గుండె నొప్పి వచ్చింది. అహ్వాదోగ్రంతో ... మనిషి చిక్కిపోయాడు. ముఖపటి ఉత్సాహం ...కళ. కాంతులిపుడు లేవు.

స్థానిక వైద్య సహాయం అతనిహొప్పి శమింపచేయలేకపోయింది సుధాంశున్ని పట్నంలో... ఆసుపత్రిలో చేర్పించారు.

నర్స్... కావని మంచినీళ్ళు అమె కళ్ళలోకి జాలిగాచూస్తు అన్నాడు సుధాంశుడు కనాయిను కట్టేశారు, అయినా... నాగరిలో ఉండొచ్చు చూస్తామంటండి!

అతనికి దప్పికతో... నాలుక పిడచగట్టిందిఊరకే... పెదవులను తడుపుకుంటూ ... అమెరాకకోసం చూస్తున్నాడు.

ఏమిటో ఆలోచనలు... అమె ... కాదంబిని కాదుకదా! అతడుభయంతో కంపించిపోయాడు. అంత చలిలో మూ ...చెమటలు పోశాయి. అతనికి నీరసంగా... బెడ్ మీద ఒరిగాడు.

ఇంద, మంచినీళ్ళు అమెతెచ్చింది. బలహీనంగా లేవలేకపోయాడు. అమె సాయపట్టి కూచోబెట్టింది. మెల్లిగా రెండు గ్రాములనీరు త్రాగాడు. పరమయానికి అదుకున్నావమ్మా! అతడు తన కృతజ్ఞతలు తెలుపుకున్నాడు.

అతను లేచి మెల్లిగా... నాక్ రూం కేసి పోయాడు కాదంబిని సుధాంశుని బెడ్ మీద పెట్టిన డైరీని...తిరగబడ పేజీలు తిర్గుతోంది. గీదగ్గర తన అక్కయ్య ఫొటో ... దానిక్రింద సుధాంశుని హస్తాక్షరి నాహృదయ శారద కౌముది! కౌముదిఅతడువనూవన్న అడుగులవవ్వడి అమెతన గౌను జేబులో డైరీని దాచుకుంది,

వార్డు మధ్యలోని గడియారం 2 గంటలు కొట్టింది. అందరూ...హాయిగా నిద్రపోతున్నారు.

కాదంబిని పేజీలు తిప్పుతోంది, శారదకు నాకు విచిత్రమైన పరిచయం కలిగింది, కాదంబిని అపోహపడినట్టుగా నామధ్య అమె మధ్య ఏలాంటి నీచ సంబంధ లేదు. మాదిపవిత్రమైన సోదర సోదరీ సంబంధం.

"కాదంబినీ... ఎంత మూర్ఖురాలైపోయింది. కౌముది చనిపోయింతరువాత తనను ఆమె బలవంతంచేసినా ... నేనొప్పుకో లేనిఎన్ని కౌముదిమీద ప్రేమ చేసానో లేక విరహంచేతనో ... ఒక విధమైన విరక్తితోనో ...నాజీవితం అలాగే వెళ్ళిపోవాలనే నేను కోరుకున్నాను.

అలాంటప్పుడు కాదంబిని వెర్రిగా ...శారదకు నాకు సంబంధమున్నదనడం, హాస్యాస్పదమే!" —

కాదంబిని హృదయం పశ్చాత్తాపంతో నిండిపోయింది. అమె కనులనుంచి ... నీరు కారిపోతున్నది.

నర్స్...! నర్స్...!! ఎవరో తలుపు తట్టిన చప్పుడు. లేచి తలుపు తీసింది. ఎవరూ...? సుధాంశుడు.

సుధా...!!

కాదంబినీ...!!! ఆకళిస్తోంది.గబగబ వళ్ళ తెరచి ఓ బెడ్ మీద ఇంత వెన్న వేసుకుని తెచ్చి యిచ్చింది.

బావా...! నన్ను క్షమించవూ...? ఆమె కంఠం బాధతో...ధ్వనించింది. హుం...పిచ్చిపిల్లా! నీవేంతప్పు చేశావని... క్షమించటానికి అంతా విధికృతం అంటూ... ఆమె తలను ఆప్యాయంగా నిమిరాడు.

తెల్లవారింది. రాత్రి నిద్ర లేకపోవటం వాన్న అలవాటుగానే లేచింది కాదంబిని త్వరగా తెముల్చుకుని డ్యూటీలోకి వచ్చింది. కాని 12 నెం. బెడ్ ఖాళీగా ఉంది, అమెలో ఒక్కసారిగా తుఫాన్ వచ్చినట్లయింది. అయ్యో! సుధాంశుడు ఏడీ...? బావా...! రుద్ధమైన కంఠంతో... ఆక్రోశం...అదిలోనే అంతరించింది.

సుధాంశుణ్ణి చూడడానికి వచ్చిన శారద...విషయం తెలుసుకుని కంగారుపడింది. కాదంబిని శారదను కలుసుకొని గబగబా... మందిరానికి వచ్చారు...

కుటంలో మందిరమంతా... అయోమయంతో... తెలుపరాని వేదనతోనిండిపోయింది ఎక్కడ చూచినా...సుధాంశుని గూర్చే...!

బావా...!! కౌముదిచిత్తరువు కెదురుగా...పడిఉన్న సుధాంశుణ్ణి సమీపించేరు శారద—కాదంబిని.

సుధాంశునినోటినుండి రక్తంకారుతుంది. గుండెపోటుతో......పాపం! ఎంతబాధ అనుభవించాడో...ఏమో? బావా...! అన్నయ్యా!! అంటూ భోరునఏడ్చారు

ఈ గంగా—యమునల సంగమంలో అంతర్లీనంగా ప్రవహించిన తను, తనకు తెలియకుండానే గమ్యాన్ని చేరుకొని సముద్రలో కలిశాను.

* * *

సౌదామిని తిరిగి పుట్టింటికి పచ్చింది వచ్చీ రావడంతోనే ఆతురతగా శేఖరమింటికి వెళ్ళింది,

అడుగుల చప్పుడికి మంచంమీంచి లేచి తనవైపే తడుముకుంటూ వస్తున్నాడు శేఖరం. సౌ దా మి ని కనులతిరిగిపోయాయి. వళ్ళంతా చెమటలు క్రమ్మాయి. తను చూస్తున్నది ఎవరిని. గ్రుడ్డి శేఖరాన్నా? భగవాన్! ఏకళ్ళలోని కాంతుల్ని గంటల తరబడిచూస్తూ కూర్చున్నతనేనా? నేడు అరిపోయిన ఆశాజ్యోతి...ఇంకా సౌదామినిపట్టుకో లేకపోయింది.

రాజా...!

సౌదా...!!

వెలుగులులేని కనులనుండి నీళ్ళు జారుతుంటే......హృదయం చుమ్మలు చుట్టింది. ముఖంనిండా ప్పోటకపు మచ్చలు. అందమైనముఖం తో హుషారుగాఉండే శేఖరం నేడు ఎగుడుదిగుళ్ళ ముఖంతో సర్వవికారంగాఉన్నాడు.

కృతిచేసిన వీణలోని తీగ పుటుక్కున తెగింది. రాజా...నిమరీచిక కథలో... పరోక్షంగా నిజీవితమే అవ్యక్తమైంది.

అసమర్థతతోహృదయదౌర్బల్యంతో వెలువరించలేని కోరికలు ఒక్కొసారి ఎలా విషంగేస్తాయో!ఇప్పుడు తెలిసింది.

ఇదివరకే తృప్తార్థుడవై ......మరీచికలను వెంబడించలేక విహరించావ్? లోటివ్యక్తిహృదయా ప్పెరగలేని నేను నిపాలిట మృగతృష్ణనయ్యాను, ఇక తృష్ణేలేని నీకు మరీచికలతో నిమిత్తం లేదు.

తెచిపెళ్ళ లైట్ వెసింది సౌదామిని. అరిపోయిన కన్నీటిధారలు కలియటానికి ప్రయత్నిస్తూ లైట్ కాంతిప్రతిఫలించాయి.

ఈవారం గ్రహబలం

20-10-1968 నుండి 26-10-1968 వరకు

రచన:- ప్రొఫెసర్ మూర్తి ఎం. ఎ., మేనేజింగ్ డైరెక్టర్, ది ఇన్స్టిట్యూట్ అఫ్ అస్ట్రాలజీ (రిజిస్టర్డ్), చిక్కడపల్లి మెయిన్ రోడ్, హైదరాబాద్-20.

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1)

ఈవారంలోని ఎక్కువ భాగంలో మీరు ఉత్సాహవంతులుగా కనుపించగల్గుతారు. మీరీ వారంలో తలపెట్టిన కార్యకలాపాలు చాలావరకు విజయవంతం కాగల్గుతాయి. కాని మీరు కార్యసిద్ధికోసం తీవ్రమైనప్రయత్నంమాత్రం చేయవలసి యుండవచ్చు. వారాంతంలో ఆరోగ్యంలో కొంచెం లోపంకలిగే సూచనలున్నాయి. అందువల్ల ఈవిషయంలో మీరు ముందు జాగ్రత్తలు తీసుకోవటం మంచిది. మీ కుటుంబవాతావరణం అన్ని విధాలా మీకు ఆనందోత్సాహాలను అందజేయగలదిగా ఉంటుంది ఈ వారపు ప్రథమార్ధభాగంలో మీగృహానికి బంధుమిత్రులు విచ్చేయుటను, మీరు వారిని ఎంతగానో ఆదరించి వారి మన్ననలకు పాత్రులు కాగల్గటము సూచింపబడుతున్నాయి. మీ ఆర్థిక పరిస్థితి ఈవారంలో మీకు తప్పక సంతృప్తినీయగలుగుతుంది. ఈ వారపు ప్రథమార్ధభాగంలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందగల్గుతుంది. అందువలన మీరు ఇతరులకు చెల్లించవలసిన బాకీలు చెల్లించుమే కాక కొంత డబ్బుకు విలువ చేసుకోవటం కూడా జరుగగలదు, మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయములూ, స్పెక్యులేషనూ ప్రథమార్థంలో విజయవంతం కాగలదు

వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి మృగశిర1,2)

ఈ వారంలో మీరు మీచేతికి తప్పక అందుతుందని ఎదురుచూచినడబ్బు సకాలంలో అందకపోవచ్చును కానిదానికాయన కారణంగా మీరు మీ కార్యక్రమాలను నిలుపుదల చేసుకోవలసిన పనిలేదు. బుధవారం నుంచి మీకు మంచి ధనలాభం సూచింపబడుతోంది. మీవృత్తివ్యాపార ఉద్యోగాలు త్వరితమైన అభివృద్ధినే సూచిస్తాయి కోరుకునంబంధించిన విషయాలు. స్పెక్యులేషనూ ఈ వారంలో అంతగా ప్రయోజనకరం కాకపోవచ్చును, మీరీ వారారంభంలో తలపెట్టుకున్న కార్యకలాపాలకు ఏవో ఆటంకాలు ఏర్పడుతాయి. కాని మీరేమీ నిరాశ చెందవలసిన పనిలేదు క్రమక్రమ గా పరిస్థితులు మీకు అనుకూలమై మీ కార్యక్రమాలు విజయవంతం కాగల్గుతాయి. మీరివారంలో చేసే ప్రోగ్రాములు వెంటనే కాకపోయినా ముందుముందు మీకు అనేక విధాలుగా లాభదాయకం కాగల్గుతాయి. మీ కుటుంబ వాతావరణం పర్వసాధారణంగా మీకు మనశ్శాంతి నీయగలదిగానే ఉంటుంది. కాని ఏవో కొన్ని ముఖ్యవిషయాలపై మీ కుటుంబసభ్యులమధ్య ఏవో భేదాభిప్రాయాలు ఏర్పడగల అవకాశం ఉంది. వారాంతంలో మాత్రం మీకు అన్నివిధాలా మనశ్శాంతి లభిస్తుంది.

మిథునం

(మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు1,2,3)

ఈవారమంతా మీ చేతికి ఏదో రీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది కాని అది పెద్ద మొత్తాలలోఉండకపోవటం తమాఖర్చులుఅధికంగా ఉండటంచేతనూ మీరు ఆశాజనకంగా కొంత డబ్బు దీని ఎదుర్కొనవలసి యుండవచ్చు. వారాంతంలో మాత్రమే మీరు మీ ఆర్థిక పరిస్థితిని గూర్చి పంతృప్తి పొందగల్గుతారు మీ వృత్తివ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలు, స్పెక్యులేషనూ వారాంతంలో మాత్రమే అనుకూల ఫలితాల నీయగల్గుతాయి. మీ కుటుంబసభ్యుల ఆరోగ్యంలో లోపంవల్ల గాని, వేరే ఏ యితర కారణాలవల్లగాని ఈ వారపు ప్రథమార్థభాగంలో మీ కుటుంబ వాతావరణం మీకంతగా మనశ్శాంతి నీయలేకపోవచ్చును, వారాంతంలో మీ కోసైనా శుభవార్త అందగల వీలున్నది. ఈవారపు ప్రథమార్థభాగంలో మీరుచదే క్రమకు తగినంత ఫలితం లభించదు. అయినా మీరు నిస్పృహచెంది నిష్క్రియులు కానవసరం లేదు. వారాంతానికి పరిస్థితులు అనుకూలమై మీరు అన్ని విషయాల లోనూ విజయం లభించగలుగుతుంది. తోటివారితో తగాదాలు రాకుండా తగు ముందు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష)

ఈవారంలో మీరు నిర్ణయించుకున్న ముఖ్యమైన పనులన్నింటిని సాధ్యమైనంతవరకూ అది, సోమవారాలలోనే ముగించివేయ ప్రయత్నించండి. ఈ రెండు రోజులలో మీకు అనుకూలమైన విగానే ఉంటాయి. మిగిలిన రోజులలో మీరు శ్రమపడటమేగాని ఫలితంమాత్రం ఎక్కువ ఉండదు, మీరివారపు ద్వితీయార్థ భాగంలో ఎక్కువ ప్రయోజనం లేకుండానే ఏవో ప్రయాణాలు చేయవలసి యుండచ్చు మీ ఆర్థిక పరిస్థితి ఈవారంలోసామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది ఈవారపు ప్రథమార్ధ భాగలో మీ చేతికి డబ్బు అందగల్గుతుంది. కాని ద్వితీయార్థంలో ఖర్చులు చాలా అధికంగా ఉండటంవల్ల [illegible]కాలంలో మీ కవసరమైనంత డబ్బు లభించక యిబ్బంది కలుగవచ్చు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో సామాన్యమైన అభివృద్ధి మాత్రమే సాధించబడగల్గుతుంది కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ, స్పెక్యులేషన్ లోనూ తగు జాగ్రత్త అవసరం. మీ కుటుంబ వాతావరణం ఈ వారపు ప్రథమార్థ భాగంలో మాత్రమే మీకు ఆనందోత్సాహాలను అందజేయగల్గుతుంది. ద్వితీయార్థంలో మీ కుటుంబసభ్యుల ఆరోగ్యంలో లోపం వల్ల మీరు కొంత ఆందోళన చెందటం జరగవచ్చు.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1)

మీ ఆర్థిక పరిస్థితిమీకు తప్పక సంతృప్తి నీయగల్గుతుంది. ఈ వారపు అద్యంతాలలో మాత్రం మీరు తప్పక మీ చేతికి అందుతుందని ఎదురుచూచిన డబ్బు సకాలంలో లభించక పోవచ్చును. మంగళ బుధవారాలలో మీకు మంచి ధనలాభం కలుగుతుందని విశ్వసించవచ్చును. ఏది ఏలాగున్నా ధనాభావకారణంగా మీ కార్యకలాపాలను నిలుపుదల చేయడం మాత్రం జరుగదు. మీ వృత్తివ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధి సాధించబడగల్గుతుంది. కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ స్పెక్యులేషన్ లోనూ వార మధ్యంలో మీకు తప్పక విజయం కల్గుతుంది. మీకుటుంబ వాతావరణంమీకీవారం ఎంతో ఆనందోత్సాహాలను అందజేయగల్గుతుందని చెప్పటంలో సందేహంలేదు. వార మధ్యలో మీరు మీ బంధుమిత్రులతోనూ మీ కుటుంబసభ్యులతోనూ కలసి ఏ దగ్గరి ప్రదేశానికైనా విహారయాత్రగా వెళ్ళేసూచనలున్నాయి. మీరీవారంలో తలపెట్టిన కార్యకలాపాలన్నీ విజయవంతమే కాగల్గుతాయని విశ్వసించవచ్చును. కాని వార మధ్యభాగం మీకు అన్ని విధాలా అనుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయగల్గుతుంది, మీ ఆరోగ్యం చాలాపంతృప్తినీయగలదిగానే ఉంటుంది.

కన్య

(ఉత్తర 2, 3, 4 హస్త చిత్త 1.2)

ఈ వారం గడచినవారం కంటె ఎంతో కొంతయినా మెరుగుగా ఉంటుందని తప్పక విశ్వసించవచ్చు. మీ మిత్రులు సరియైన సమయంలో మీతో సహకరించటంవల్ల అనేక విధాలుగా మీరు ఎదురౌతున్న ఆటంకాలనుఎదుర్కొని మీరు ముందుకు పోగల్గుతారు. మీ ఆశయసిద్ధికోసం మీరు నిర్విరామకృషి చేయవలసియున్నప్పటికీ, దానివల్ల మీకు వెంటవెంటనే సత్ఫలితాలు కలుగుతూ ఉండటంవల్ల మీకేమీ బాధ అనిపించదు. మీ ఆరోగ్యాన్ని గూర్చి మాత్రం శ్రద్ధ వహించడం అవసరమే అవుతుంది. మీ కుటుంబసభ్యుల ఆరోగ్యం విషయంలో మీరు సగుముందు జాగ్రత్తలు తీసుకోవలసియుంటుందివారాంతంలో మీ గృహానికి అతిథులు విచ్చేయుటమూ వారిని మీరు ఎ తగానో ఆదరించి వారి అభిమానాన్ని చూరగొనటము సూచింపబడుతున్నాయి. మీ ఆర్థిక పరిస్థితి ఈ వారంలో సామాన్యమైన తృప్తిని మాత్రమే యివ్వగల్గుతుంది ఈ వారమంతా ఏదో రీతిగా మీ చేతికి డబ్బు అందుతూనే ఉంటుంది. కాని ఖర్చులు అధికంగా ఉండటం వల్ల మీరీవారంలో ఏమీ నిలువ చేసుకోనలేక పోతారు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో సామాన్యమైన అభివృద్ధి మాత్రమే సాధించబడగల్గుతుంది. కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ, స్పెక్యులేషన్ లోనూ జాగ్రత్త అవసరం.

తుల

(చిత్త 3,4 స్వాతి. విశాఖ 1,2,3)

మీకుటుంబ వాతావరణం పర్వసాధారణంగా మీకు మనశ్శాంతి నీయగలదిగానే ఉంటుంది, మీ కుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యం అంతగా సంతృప్తికరంగా ఉండకపోయినప్పటికీ వారికెంతో అన్నివిధాలా సహకరిస్తూ ఉండటంచేత మీకు ఏలోపమూ కనిపించదు. మీఆర్థిక పరిస్థితినిగూర్చి మీరీవారంలో ఏమాత్రమూ చింతించవలసిన పనిలేదు. ఈవారపు అద్యంతాలలో మీరు ఎదురు చూచినడబ్బు సకాలంలో అందకపోయినప్పటికి వారమధ్యంలో మీచేతికి అధికమైన మొత్తంలో ధనలాభం కల్గటవల్ల మీకేయిబ్బందులూ కలగవని చెప్పాల్సి ఉంది మీవృత్తివ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ ఈవారంలో అంతగా లాభించకపోవచ్చు. మీరీవారంలో ఏ ముఖ్యకార్యక్రమాలు తలపెట్టినా వాటిని మంగళ,బుధవారాలలో పూర్తి చేయుటం మంచిది, మిగిలిన దినాలకంటే ఈ రెండురోజులూ ఈవారంలో మీకు అనుకూలంగా ఉండగలుగుతాయి. మిగిలిన దినాలలో మీరు మీఆశయసిద్ధికోసం నిర్విరామంగా కృషి చేయవలసియుంటుంది. వారాంతంలో మీఆరోగ్యంలో లోపం కలగకుండా జాగ్రత్తపడటం అవసరం.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారం అనేకవిధాలా అనుకూల వాతావరణాన్ని ఏర్పాటుచేయగల్గుతుందని చెప్పగల వీలున్నది. మీరు మీకు సంబంధించిన అన్నిరంగాలలోనూ అభివృద్ధిసాధిస్తూ ముందుకు పోగల్గుతారు ఉన్నతస్థాయిగలవ్యక్తుల కొందరు మీకు అనేకవిధాలుగా సహాయపడి మీ కార్యక్రమాలలో మీకు ఘనవిజయాన్ని చేకూర్చగల్గుతారు. మీఆరోగ్యం చాలా సంతృప్తి నీయగల్గుతుంది మీఆర్థిక పరిస్థితి యిదివరలోకంటె యిప్పుడు చాలా మెరుగుగా ఉంటుందనిచెప్పగలవీలున్నది ఈవారమంతా మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతూఉంటుంది. అ దువల్ల మీరివారం కావలసినంత ఎక్కువమొత్తాన్నే నిలువచేసుకోనగల్గుతారని చెప్పవచ్చు. మీవృత్తి వ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధి సాధింపబడగల్గుతుంది. కోర్టుకు సంబంధించిన విషయంలోనూ, స్పెక్యులేషన్ లోనూ విజయమే సూచింపబడుతున్నది. మీకుటుంబ వాతావరణం మీకీవారంలో తప్పక ఆనందోత్సాహాలను అందజేయగల్గుతుంది వారాంతంలో మీరు మీబంధుమిత్రులతోకలసి పదగ్గరిప్రదేశానికైనా విహారయాత్రగా వెళ్ళగల అవకాశం ఉంది.

ధనస్సు

(మూల, పూర్వాషాఢ. ఉత్తరాషాఢ1)

ఈవారంలోని ఎక్కువభాగం మీకు అనుకూలమైనవాతావరణాన్ని ఏర్పాటు చేయగల్గుతుందని చెప్పవచ్చు. మీరీవారంలో తలపెట్టిన కార్యక్రమాలన్నీ ఈవారపు ప్రథమార్థభాగంలోనే విజయవంతం కాగల అవకాశం ఉంది. ఈవారమంతా మీరు ఉన్నతస్థాయిగల వ్యక్తులతోనే కలసిమెలసితిరుగుతూ పమాజంలో మీస్థాయినికూడా ఉన్నతం చేసుకోనగల్గుతారు. ఈవారంలో మీ ఆరోగ్యం ఎంతో సంతృప్తి నీయగలదిగానేఉంటూ మీకు సుఖసౌఖ్యాలను అందచేయగల్గుతుంది మీకుటుంబ వాతావరణం మీకు తప్పక ఆనందోత్సాహాలను అందచేయగలుగుతుందని చెప్పవచ్చు. మీ బంధుమిత్రులూ మీకుటుంబమందలి వ్యక్తులూ మీకు తమసహకారాన్ని తప్పక అందచేయగల్గుతారు. మీఆర్థిక పరిస్థితి ఈ వారంలో మీకు చాలాతృప్తి నీయగల్గుతుంది ఈవారపు ప్రథమార్ధభాగంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందగలుగుతుంది. అందువల్ల మీనిలువలు కూడా ఈవారంలో తగినంతగా అభివృద్ధిచెందే వీలున్నది మీవృత్తివ్యాపార ఉద్యోగాలలో త్వరితమైన అభివృద్ధి సాధింపబడగల్గుతుంది. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ మీకు నిజయాన్నే సాధించిపెట్టగల్గుతాయి.

మకరం

(ఉత్తరాషాఢ, 2, 3, 4, శ్రవణం, ధనిష్ఠ 1, 2,):-

మీ కుటుంబవాతావరణం మీకీ వారంలో ఎంతో ఆనందోత్సాహాలను అందజేయగలుగుతుందని చెప్పటంలో సందేహంలేదు కాని ఆదిసోమవారాలలో మాత్రం మీ పిల్లల ఆరోగ్యంలోలోపం కారణంగా మీరు కొంచెం అందోళన చెందటం జరగవచ్చు, వారాంతంలో మీకేవైనా శుభవార్తలందగలుగుతాయి. మీ ఆర్థిక పరిస్థితి ఈ వారంలో మీకు తప్పక సంతృప్తినీయగలుగుతుంది. మొదటి రెండు రోజులలో మీరు ఎదురుచూచిన డబ్బు మీకు లభించకపోయినా, వార మధ్యం నుండి మీ ఆదాయం చాలా బాగుండటంవల్ల మీ నిలువలు వృద్ధిచెందగల అవకాశం ఉంది. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు త్వరితగతిని అభివృద్ధి పొందిస్తాయి. కోర్టుకుసంబంధించిన విషయాలలోనూ, స్పెక్యులేషన్ లోనూ విజయమే సాధింపబడగల్గుతుంది. ఈ వారంలో మీరు తలపెట్టిన కార్యక్రమాలు తప్పక విజయవంతం కాగల్గుతాయి. మీకు ఉన్నతస్థాయిగల వ్యక్తులతో ఉన్న పరిచయంవల్ల మీకు అన్నివిధాలా అనుకూల ఫలితాలే లభించగలవు. మీ ఆరోగ్యం చాలా సంతృప్తినీయగలదిగా ఉంటుంది.

కుంభం

(ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

ఈవారపు ప్రథమార్థభాగంలో మీకు అంతగా అనుకూలమైన వాతావరణం ఏర్పడకపోవచ్చు. మీరు తలపెట్టిన కార్యకలాపాలకుకూడా ఏవో విఘ్నాలు ఏర్పడి కాలయాపనగా వాయిదా వేయబడటం జరుగవచ్చు. కానీవారాంతంలో మాత్రం మీప్రయత్నాలు విజయవంతం కాగల్గుతాయి. మీఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుందని చెప్పవచ్చు కాని మీకుటుంబమందలి వ్యక్తుల ఆరోగ్యం ఈవారపు ప్రథమార్థభాగంలో సంతృప్తికరంగా లేకపోవడంవల్ల మీరు కొంత అందోళన చెందుతారు, వారాంతం పరిస్థితులన్నీ చక్కబడి మీకుటుంబ వాతావరణం మీకు ఆనందోత్సాహాలను అందచేయగల్గుతుంది. మీ ఆర్థిక స్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది ఈవారపు ప్రథమార్థభాగంలో మీరుఎదురుచూచిన డబ్బు సకాలంలో అందకపోవటంవల్ల మీకు కొంత యిబ్బంది కలుగవచ్చు. కాని వారాంతంలో మంచి ధనలాభం కలగటంవల్ల మీయిబ్బందులు తొలగిపోతాయి. మీ వృత్తివ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ ఈవారంలో లాభదాయకం కాకపోవచ్చు.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆదిసోమవారాలు మీకుఅన్నివిధాలా అనుకూలమైనవి. ఈసమయంలో మీరు తలపెట్టిన కార్యకలాపాలు తప్పక విజయవంతం కాగలవు మీ మిత్రుల సహాయసహకారాలు మీకు ఎల్లప్పుడు లభిస్తూనే ఉంటాయి, మీ ఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుంది, ఈవారపు ప్రథమార్థభాగంలో మీచేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందగల్గుతుంది. ద్వితీయార్థంలో ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ మీరీ వారాంతానికి సరిపోయినా డబ్బు నిలువచేసుకోనగలుగుతారు మీవృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధికరంగానే సాగిపోతాయి. కోర్టుకు సంబంధించిన విషయాలూ, స్పెక్యులేషనూ. ఈవారపు ప్రథమార్థభాగంలోనే విజయవంతం కాగలుగుతాయి మీకుటుంబ వాతావరణం ఈ వారంలో మీకెంతో ఆనందోత్సాహాలను అందజేయగలదిగానే ఉంటుంది. ఈ వారారంభంలో మీ గృహానికి అతిథులు విచ్చేయుటమూ. వారిని మీరు ఎంతగానో ఆదరించి వారి మన్ననలను పొందటమూ సూచింపబడుతున్నాయి. ద్వితీయార్థంలో మాత్రం మీపిల్లల ఆరోగ్యంలో లోపం కలుగకుండా జాగ్రత్తపడటం అవసరం.

మీ ప్రశ్నకు జవాబు

1. బి. ఎస్. రాజారాం, భాసాపూర్ :- విశ్వసించదగ్గ ప్యామకాగల్గుతారు.

కూపను

పేరు	... ...
జన్మస్థలము సమయము, తేదీ	... ...
ప్రశ్న వ్రాయుచున్న సమయము, తేది	... ...
ప్రస్తుతపు వృత్తి మరియు చిరునామా	... ...
ప్రశ్న	... ...

(మీ జాతక చక్రము ఉన్న యెడల దీనితో జతపరచండి)

JUPITER



ROLLING SHUTTERS

షట్టర్ రేట్లు

ఇంగ్లీషు మిషన్ తో తయారుచేయబడినవి:

మామూలు రేటు పరిమితమైన సాధులు మా అఫీసులో పనిచేసుకోవచ్చును

1-7-878, [illegible] హైదరాబాద్-20

(ఫోన్ : 85942)

ఆధునిక విప్లవంలో యువ నాయకత్వం

నేడు ప్రపంచంలో అతిముఖ్యమైన అపూర్వమైన పోటీ ఒకటి సాగుతున్నది. యువజనుల, ముఖ్యంగా వర్ధమాన దేశాల యువజనుల హృదయాలను చూరగొనడానికి జరిగే పోటీ ఇది. స్వర్గీయ ప్రెసిడెంటు కెనెడీకి ఈ విషయంలో గొప్ప ఆసక్తి ఉండేది. ఆయన తన జీవిత కాలంలో ప్రపంచ యువజనుల ప్రతినిధి అయినాడు. అయితే ఆయన ఉంచగా ఈ సంగతి ఎవరూ గుర్తించలేదు. ఇది చాల ముఖ్యమైనది. వచ్చే 5, 10, 20 ఏళ్ళలో ప్రపంచంలో దీని ప్రభావం గొప్పగా ఉండవచ్చునని నా నమ్మకం.

నేటి ప్రపంచంలో క్రమానుగత మార్పుకి హామీలేదు. అది జరగవచ్చు. కాని, దానిమీద ఎవరూ ఆధారపడరు. ముఖ్యంగా వర్ధమాన దేశాలలో శతాబ్దాల వెనుక నుంచి ఆధునికానికి పరుగిడాలని చూస్తున్నారు.

నేటి ప్రపంచపు అనిశ్చిత వాతావరణంలో యువజనుల గుణగణాలకు విశేష ప్రాధాన్యం ఉన్నది. వారు వారిదేశాలకు, వారి భావాలకు చాలాముఖ్యం.

రాబర్ట్ ఎఫ్. కెన్నడీ

అవన్నీ అలా ఉంచి, నేటి యువజనులకు ప్రత్యేక ప్రాముఖ్యం ఉన్నది. వారి సంఖ్యనుబట్టి వారికిది వచ్చింది. ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలలో వారే అధిక సంఖ్యలో ఉన్నారు.

ఉదాహరణకు, పాకిస్తాన్ జనాభాలో 60 శాతం 25 సంవత్సరాలలోపువారు. కాంగోలో 54 శాతం 25 ఏళ్ళలోపువారు. టాంగానికాలో 62 శాతం ఈ వయసులోపువారు.

అమెరికా, కెనడా దేశాలమొత్తం జనాభాకు రెట్టింపు జనాభా సంఖ్యగల ఇండియాలో 45 కోట్ల జనాభాలో 60 శాతం 25 ఏళ్ళలోపు ప్రాయంలో ఉన్నారు. అనేక వర్ధమాన దేశాలలో ఇదేవిధంగానూ ఇంకా ఎక్కువ శాతంలోనూ ఉన్నారు.

ఈ సంఖ్యలో పిల్లలు కూడా ఉన్నారు. అయితే యూనివర్సిటీవిద్యార్థులు కూడా ఇందులో చేరఉన్నారు. నేటి ప్రపంచంలో విద్యార్థుల శక్తి ముఖ్యమైనది.

ఉదాహరణకి 1956 నాటి హంగేరి విప్లవం విద్యార్థుల నాయకత్వాన జరిగింది. సోవియట్ టాంకులువచ్చి ఆ విప్లవాన్ని అణచివేసినప్పటికీ, అది ప్రపంచ ప్రసిద్ధమైంది. అంతర్జాతీయ కమ్యూనిజాన్ని కుంగదీసేట్లు కదిలించివేసిన విప్లవమది. మళ్ళీ ఆ పాత పద్ధతి అక్కడ ఎన్నటికీ ఉండదు.

అదే సంవత్సరం పోలాండ్ విద్యార్థులు తిరుగుబాటు చేశారు హంగేరిలోకంటె తక్కువ రక్తపాతంతో ఎక్కువ విజయం సాధించారక్కడ.

తరువాత లాటిన్ అమెరికా: అప్పటి వైస్-ప్రెసిడెంట్ నిక్సన్‌ని పెరూలో విద్యార్థులు అల్లరి పెట్టినప్పుడు అమెరికన్లు ఆశ్చర్యచకితులై ఆ సంఘటనను నమ్మలేకపోయారు. వెనిజుయెలాలో కూడ కారును విద్యార్థులు బ్రద్దలు కొట్టినప్పుడు అట్లానే అనుకొన్నారు. ఆ తరువాత కొద్ది కాలానికే జపానులో విద్యార్థుల అల్లరి కారణంగా ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ ప్రయాణం మానుకోవలసివచ్చింది. ఆ పిమ్మట జపాను ప్రధాని కిషి రాజీనామా కూడా చేయవలసివచ్చింది.

అనంతరం రెండేళ్ళకు దక్షిణ కొరియా రాజధానిలో లక్షమంది విద్యార్థులు తిరుగుబాటు చేశారు ఈసంఘర్షణలో 100 మంది దాకా ప్రాణాలు కోల్పోయారు. సింగ్మన్ రీ ప్రభుత్వం పడిపోయింది.

టర్కీలో విద్యార్థులు మిలిటరీ కేడెట్లూ తిరుగుబాటు చేయగా మెండెరిస్ ప్రభుత్వం పడిపోయింది. క్రిందటి సంవత్సరం దక్షిణవియత్నాంలో డియం ప్రభుత్వం పడిపోవటానికి కారణమైన విప్లవోద్యమంలో కూడా విద్యార్థులు ప్రముఖ పాత్ర నిర్వహించారు.

ఈసంవత్సరం జనవరిలో పెనామాలో అమెరికన్ పెనామా విద్యార్థులచర్యలు సంఘర్షణలకు దారితీసి 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. అమెరికా, పెనామాల మధ్య దౌత్యసంబంధాలు తెగిపోయాయి.

ప్రపంచ రాజకీయ రంగంలో విద్యార్థుల ప్రభావం ఎటువంటిదో తెలుసుకోటానికి ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే యువకులకి ఈనాడు ప్రత్యేక ప్రాముఖ్యం ఉండటానికి మరొక కారణంకూడాఉన్నది కొన్ని దేశాలలో ముఖ్యంగా ఆఫ్రికాలో తమతమ దేశాలను నడుపుతున్నదీ యువతరంవారే. మరికొన్ని దేశాలలో కీలకమైన అధికార పదవుల్లో యువకులున్నారు. చదువు ముగించిన కొన్ని సంవత్సరాలకే నేతలుగా ఎన్నికైనవారున్నారు.

ఉదాహరణకు కెనెత్ కౌండా ఉన్నారు. ఆయన వయసు ఇప్పుడు 39 తన 21వ ఏటనుంచి ఉత్తర రొడీషియా జాతీయ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నారు. ఆ విధంగా స్వతంత్ర ఉత్తర రొడీషియాకు ప్రధాని అయ్యే అర్హతనుఆయన సంపాదించుకొన్నారు టాంగనీకా విదేశాంగమంత్రి ఆస్కార్ కంబోనా వయస్సు 32 సంవత్సరాలే అంగోలా తిరుగుబాటు నాయకుడు హోల్డెన్ రాబర్టో 30ఏళ్ళ యువకుడు. స్వతంత్ర గినీకి సెకోటూరే అధ్యక్షుడు అయినప్పుడు ఆయన కూడా దాదాపు ఇదే వయసులో ఉన్నారు

కెన్యా న్యాయశాఖ మంత్రి టామ్ మ్బోయా చాల సంవత్సరాలపాటు దేశ అగ్రనాయకులలో ఒకరుగా ఉంటున్నారు ఈయన ఇంకా 40లోపు వయస్సులోనేఉన్నారు కాంగో నాయకులు జెస్టిన్ బొంబోకో జనరల్ జోసెఫ్ మొబూటూలు కూడా ఈ వయసువారే.

ఇట్లా చాలపేర్లు చెప్పవచ్చు ఆఫ్రికాలోనే కాక ఇతర దేశాలలో కూడా ఇట్లా యువకులు నాయకత్వం ఉన్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ఫిలిప్పైన్స్ ఆర్థిక మంత్రి రూఫినో హెర్నాండోయ వయస్సు 38సంవత్సరాలే. ఫైడల్ కాస్ట్రో క్యూబా ప్రధాని పదవిని పట్టుకొన్నప్పుడు ఆయనకు 32 ఏళ్లు ఇంకా ఇట్లా చాలమంది ఉన్నారు.

నేటి ప్రపంచ నాయకత్వంలో కనపడుతున్న ధోరణులకు ఇవి ఉదాహరణలు. అయితే గతంలో అమెరికాకు కూడా ఇట్లా యువకులు నాయకత్వం వహించిన సందర్భాలున్నాయి. థామస్ జెఫర్సన్ అమెరికా స్వాతంత్ర్య ప్రకటన ముసాయిదా రచించినప్పుడుఆయన వయస్సు 33 ఏళ్ళు మాత్రమే. అలెగ్జాండర్ హామిల్టన్ తన 30వ ఏటనే ఫెడరలిస్టు పత్రాలు అనేకం వ్రాశాడు జేమ్స్ మాడిసన్ తన 36వ ఏటనే మిగతా ఫెడరలిస్టు పత్రాలు వ్రాశారు.

ప్రెసిడెంటు కెనెడీ తన ప్రభుత్వంలో అనేక ఉన్నత పదవులకు యువ నాయకులను నియమించారు. ప్రెసిడెంటు జాన్సన్ ప్రభుత్వంలో కూడా ఈ ఆచారం కొనసాగుతుండటంలో సందేహం లేదు.

నేటి ప్రపంచంలో యువకుల ప్రాముఖ్యాన్ని చెప్పటానికి ఒకఅంశంగా ఈ యువ నాయకులను పేర్కొనటం జరిగింది. ఇప్పటి చరిత్ర ధోరణిని బట్టి ప్రపంచ వర్ధమాన దేశాలలో మరికొన్ని దశాబ్దాల వరకు యువ మేధావులు, విద్యార్థులు, యువ కార్మిక నాయకులు యువ రాజకీయ నాయకులనుంచే నాయకత్వం లభిస్తుంటుందనిచెప్పవచ్చు.

స్వేచ్ఛా ప్రపంచం గురించి మాట్లాడేవారంతా ఈ యువకులను గురించి, వారేమి చేస్తున్నారు, ఎక్కడ ఉంటున్నారు, ఎట్లా ఆలోచిస్తున్నారు, ఏమి అంటున్నారు అనే విషయం గురించి ఆలోచించాలి.

ప్రపంచంలో అనేక దేశాలలో యువకులు ఈనాడు పాతయథాస్థితి తత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తున్నారు. దారిద్ర్యం, నిరక్షరాస్యత, హింసలు శతాబ్దాలుగా గూడుకట్టుకొని ఉండటానికి కారణమైన ఆచారాలమీద, వద్ధులమీద వారు తిరుగుబాటు చేస్తున్నారు

అయితే ఒక ముఖ్యాంశాన్ని గుర్తుంచుకోవాలి. యువకుల మాట చెల్లి తీరుతుంది. ఏదో ఒక పద్ధతిలో వారి ఆదర్శాల లక్ష్యాలను వారు సాధించుకొని తీరుతారు. తియ్యని కబుర్లు, సాధారణ నినాదాలు వారికి తృప్తి కల్గించవు తడబడుతున్న ప్రభుత్వాలను పడగొట్టాలను పని చేయగలరు, మరింత మంచిదీ, మరింతపరిశుద్ధమైన ప్రపంచంలో భాగస్వామ్యాన్ని వారు గెలుచుకుంటారు.

అమెరికా కూడా వారి విప్లవంలో ఒక భాగమే. అమెరికన్లు విప్లవానికి వారసులు. ఏదో ఒకమార్గంలో-మూగ్నా శతాబ్దానుంచి అమెరికన్ విప్లవంరావా అమెరికన్ ప్రజలు, వారి పూర్వీకులు ఆయా కాలాలకు అవసరమైన మార్పులను సాధించుకొన్నారు.

అంతేకాదు. మార్పులకు అనువైన తమ అవసరాలకు అనుగుణమైనప్రభుత్వ వ్యవస్థను ఏర్పరచుకొన్నారు

ఒక కెనడా రాజకీయవేత్త అన్నట్టు "ప్రజాస్వామ్యం, కొన్నిరాజకీయ ఆర్థిక వ్యవస్థలకు సహజ మూలాధార మగు ఆధ్యాత్మిక గీత వంటిది" అని అమెరికన్లు గుర్తించారు.



మాండ్యా వ్యవసాయదారులలో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ గోదాములలో ఎరువులను నిలవ చేస్తున్న దృశ్యం

రైతుకు కావలసిన వస్తువు లన్నీ సరఫరాచేసే ఈ సంఘపు దుకాణంలోని ఒక విభాగంలో వ్యవసాయపనిముట్లని అమ్ముతారు.

ఆదర్శప్రాయమైన మాండ్యా సహకార సంస్థ

మైసూరు రాష్ట్రమందలి మాండ్యా జిల్లాలో మాండ్యా తాలూకా ఉంది. 1943లో-రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత-అక్కడి రైతులకవసరమయిన విత్తులు, ఎరువులు లభించేవి కావు. బియ్యం, ఉప్పు, పంచదార మొనలయినవాటికి ధరలు హెచ్చిపోయాయి ఇట్లా రైతుల అవసరాలను పసిగట్టి ఆ వస్తువులను దాచేయడం, వాటి ధరలు పెంచడంవంటి-అన్యాయాలు చేస్తూ ముఖ్యవున్న వర్తకులను గమక తొలగించే సమస్య తీరిపోయింది- అని నిర్ణయించుకున్నారు అక్కడిరైతు శ్రీ కె. వి. శంకరగౌడు. సహకార పద్ధతి మీద వివరీతమైన నమ్మకంగల శంకరగౌడు కొందరు మిత్రులతో కలిసి 16-8-1948 నాడు "మాండ్యా సహకార సంఘాన్ని" మాండ్యా పూరిలో స్థాపించారు. ఈ 16 సంవత్సరాలలో ఆ సంఘం ఎంతో అభివృద్ధి చెందింది. రైతులకెన్నో సౌకర్యాలు కల్పించింది.

"రైతుకు కావలసినవన్నీ సరఫరా చేసి, అతడు పండించిన దానికి న్యాయ సమ్మతమైన ప్రతిఫలాన్ని ఇవ్వాలి"-అన్నదేమాండ్యాసహకారసంఘలక్ష్యము ఆమేరకు ఈ సరఫరా వ్యవసాయ పనిముట్లు, సిమెంటు, పంచదార, బట్ట మొదలుగాగల 2000 రకాల వస్తువులను తాలూకాలోని రైతులందరికీ 40 సర్వీసు కోఆపరేటివ్ సొసైటీలద్వారా సరఫరాచేస్తుంది. గత సంవత్సరం మాండ్యా సహకార సంఘం రైతుల కందచేసిన వస్తువుల విలువ 78 లక్షల రూపాయలు. కాని ఈ సంఘం చేసిన మొత్తం వ్యాపారపు విలువ రెండు కోట్ల రూపాయలకు దాటింది. దాదాపు 8,14 000 రూ॥ల విలువ మేరకు రైతులు పండించిన వస్తువులను నిలవలో వుంచుకుంది. రైతులకు, పొలంమీది వారి పైరులు తాకట్టుగా-6 లక్షల రూపాయలు ఋణాలుగా ఇచ్చింది ఈసంఘం

ఇంతటితో ఆగక ఇంకాఎన్నో విధాల ఆ ప్రాంతపు రైతులకుసాయంచేస్తుంది. ఈ సహకార సంఘం రైతులు వారి పంటలను నిలవ ఉంచడానికిసౌకర్యాలు కల్పించింది అందునిమిత్తంగోదాములు ఎనిమిది చిన్నవి. ఏడు -పెద్దవి నిర్మించింది. పోయిన యేడాది 50,000 క్వింటాలుల వడ్లూ, 25 000 క్వింటాలుల వేరుసెనగా ఈ గోదాములలో నిలవచేయబడ్డాయి. మాండ్యా సహకార సంఘం వడ్లను ఆడించే మరలను మూడె గానుగల్నూ స్థాపించింది. ఉప్పుడు బియ్యం తయారీకిసన్నాహాలు చేస్తూంది. ఇదేకాదు చెక్కపట్టీలు, గాద్రలు, కలుపుతీసే పనిముట్లను మొదలయిన వ్యవసాయపు పనిముట్లను తయారు చేసే "వర్క్‌షాప్"ని ఈ సంఘం ఏర్పాటుచేసింది. పైర్లమీద మందులు చల్లే కీటి స్ప్రేయర్లూ, విద్యుత్ శక్తిసాయంతో నడిచే స్ప్రేయర్లూ మాత్రమేగాక చిన్న ట్రాక్టర్లనుకూడా ఈ వర్క్‌షాప్ పూనుకుంటున్నది.

ప్రభుత్వ వ్యవసాయశాఖ వారి సాయంతో ఆ ప్రాంతంలోని వివిధ పైర్లకు సరిపడేట్లు-ఎరువులమిశ్రమాన్ని కూడా మాండ్యా సహకార సంఘం తయారుచేయనారంభించింది ఈ సంవత్సరం 5000 టన్నుల ఎరువుల మిశ్రమాన్ని తయారు చేయనిశ్చయించింది. ఎరువుల వాడకాన్ని గురించి ఈసంఘం రైతుల పొలాలలో ప్రదర్శనలు ఏర్పాటు చేసింది రైతుకు ధరవరలు నిమిత్తం ప్రతి దినమూ ఈ సంఘం ధరల పట్టీ తయారుచేసి సరఫరా చేస్తుంది. చిన్న రైతుల పంటలు యావత్తూ కొనివేసి వారిని ఆదుకుంటుంది. గత సంవత్సరం 28000 క్వింటాలుల వడ్లని విధంగా కొన్నది.

పొలాలనుండి పంటలను గోదాములకు చేరవేయడానికీ, సంఘపు దుకాణం నుంచి గోదాములనుండి విత్తనాలు ఎరువులు, పనిముట్లు, వగైరాలను సర్వీసు సొసైటీలకు అందజేయడానికీ ఈ సంఘానికి ఏడు బండ్లున్నాయి.

ఇన్నిరకాల సేవను తాలూకాలోని అందరి రైతులకూ అందచేస్తుంది మాండ్యా సహకారసంఘం సంఘసభ్యులయితే వస్తువులను అప్పుపెట్టి తీసుకొనవచ్చు. ఇతరులయితే డబ్బుచెల్లించిగాని కొనుక్కోలేరు. ఈ సంఘపు 16 ఏళ్ళ చరిత్రలో ఏ అప్పువిషయంలోనూ ఈ సంఘం కోర్టుకెక్కవలసి రాలేదు! సభ్యులందరితోనూ సరళంగా మాట్లాడి, వారికి సాయంచేసి, వారి నమ్మకంపొంది నెమ్మదిగాళ్ళే వ్యవహారాలన్నీ తేల్చుకున్న ఈసంఘం- మనదేశంలోని సహకార సంఘాలన్నిటికీ ఆదర్శప్రాయమైనది.

1962 లో మాండ్యా జిల్లాలో ప్యాకేజిపథకము ప్రవేశపెట్టబడినపుడు- ఆపథకానికి మాండ్యా సహకారసంఘం ఎంతో మద్దతునిచ్చింది.

ఈ సహకారసంఘంయొక్క సేవలను తెలుసుకున్నకొద్దీ ఆశ్చర్యం వేస్తుంది. కాని ఇన్ని అద్భుతఫలితాలనూ ఏ గ్రామరైతులయినా సాధించవచ్చును, అందుకు కావలసిందల్లా "చేయిచేయి కలుపుదాం" అన్న సహకార భావమే! సహకారంద్వారా సర్వరంగాలలో రైతులు సమృద్ధిని చెంది భాగ్యంపొందగలరు.

ఒక ఆధునిక కవి అన్నట్లు—
"మనమందరమొకటై చేయికలిపితే ఎదురేమున్నది? మనకు కొదవే మున్నది?"

ఏ "ప్రవరో" పాఖ్యానం

(8వ పేజీ తరువాయి)

వెళ్తున్నాను. మరోలా భావిండకండేం? ... ఈ మలుపు తిరిగితే....దగ్గరలోనే ఓ శ్వరకురి గృహముంది. (హోటల్) అని తప్పించుకోవడం నడివీధిలో కలిస్తే చూడనట్లే నందులో పడిమాయవడం పాపం!

ప్రవర్ కుమార్ వంచేస్తాడనీ.... ఇలా చుట్ట దిశం కల్పుకొంటూ వచ్చే వాళ్ళను చూసి.... తిండులాల ధ్వంసన ఎంతకని ఓర్చుకుంటాడూ....! ఇంతింతై ఇల్లంతై .... గల్లంతై ... పోతున్నాయి అప్పులు తుట్ట తుదకు తన్ను అమ్ముకున్నా ఎవడూ తీసికోడనే ధీమా ఒకటుంది. ఎందుకనుకుంటారూ.... ఈ వగ్గుడు ఎవరికొక్కావాలనిఅంటుంది. ఇక స్నేహితులైతే తప్పదు. ఆ వాజమ్మలు తనకంటే ఓ రెండాకులు ఎక్కువ చదువుకున్న వాళ్లేరి. ఇహఅది భరించక తప్పదు.

* * *

పేటి కాల్వలో మున్కలు వేసి, కుర్తంగా బట్టలు ఉతుక్కొని ఇసుక తిన్నెలపై ఆరవేసి, సమీపంలోని మామిడి తోపులోకి దారితీశారు మిత్రబృందం తోపులోకి వెళ్ళిందే తడవు ఈ కోతిమూక, కోసుకొమ్మచ్చులు మొదలెట్టింది.

ఒకాడు మామిడి పిందెల్ని పూవుల్ని కోసుకొని గాఢంగా ఆఘ్రాణిస్తూ క్రిందికి గిరాటు వేస్తున్నాడు. ఒక ప్రబుద్ధుడు అతికష్టంమీద తుమ్మెదలను పట్టుకుని రెక్కలు విరుస్తూ చిత్రహింసలు పెడుతూ వినోదిస్తున్నాడు. ఇంతలో ఎవడో పడినగా "హాచ్" మని తుమ్మాడు. ప్రవరుని మనస్సెందుకో శంకించింది. ఎడమకన్ను కొంచెం అదిరింది అంతే.... ఒకడు కొమ్మ ఇచ్చుకుని బలంగా ఊపేశాడు. దబీమని ఒకడు నేలకూలాడు "పద్దేమైనా విరిగిందర్రా!" వాన్ని పరీక్షించి, మెల్లగా నడుపుకుంటూ యేటి కొచ్చేసరికి ఎక్కడియో పాడు పశువులు నీళ్ళు త్రాగి పోతుండా తెల్లని బట్టలను పేడ కాళ్ళతో తొక్కి పాడు చేశి మరీ పోయాయి

"గతం గోష్ఠిన కర్తవ్యం" అనుకంటూ బిందెనెత్తి నెట్టుకుని వస్తూంటే ఓ "ఆస్ట్రియఫట్" ఎదురయ్యింది. అన్నీ అపశకునాలే! ఇంట్లో యివాళ్ళేదో మూడుతుందని త్వరత్వరగా వస్తూ ద్వారంలోకి ప్రవేశించే సరికి "ఠప్" మని నెత్తిమీదిబిందె ద్వారబంధానికి తగిలి బోర్లా పడ్డాడు ప్రవర్ కుమార్ బిందె లొట్టబోయి ఇల్లంతా నీటి ఏడుగైంది

మెల్లగా లేచి నీళ్ళన్నీ తుడుచుకుని మహాసనంలోకి వెళ్లేసరికి ఇంకా పొయ్యిలో పిల్లి పడుకునే ఉంది.

తుద్వాధలో ప్రకృతాన్ని మర్చిపోయిన మన సోమంజి "మేమ్" అని గట్టిగా కేకేసేసరికి పెరటిలోంచి మహాకాళి ప్రత్యక్షమై ఇంట్లోని ముడుగును చూస్తూనే మండిపోయింది.

ఇంకా. నామొహమేం చూస్తారు? పక్కింటికెళ్లి నిప్పడుక్కురండి! ఎదిరించే శక్తి సన్నగిల్లింది. చిత్తమంటూ అమ్మగారిని రామకంటూ పిడక తీసుక రావడానికి పెరట్లోకి వెళ్లాడు. అంతే మన యజ్వగారి అవస్థ వర్ణించలేం?? అయ్యో!! వారాత!!! ఉండండి... ఏం ముట్టుకోకండి! ప్రవరునికిదేం అర్థంకాక నిశ్చేష్టుడె పోయాడు. మీ కపలు బుద్దుందా! వెళ్లి స్నానంచేసిరాండి! ఎందుకూ....! కళ్ళల్లో నీళ్లు సుళ్లుతిరుగుతూంటే.... జీరపోయినగొంతుక కీచుమంది.

అయ్యో! ఈ మాత్రం మెదడు మీకసలు లేదా! లేకదానిస్తానే ఇంతమట్టి అజంధ్యంతిని.స్నానంచేసి చప్పునరాండి! అప్పుడో పన్నెండవుతోంది ఆ......... పవ్వాసం పుచ్చుకోమంటున్నావా?? అయ్యయ్యో! చెదపురుగుతొలుస్తున్నట్టె బుర్రను తొలిచివేస్తున్నారే....! ఈ మాత్రం తెల్సుకోరండి! "సేనవతల ఉన్నానని బానోటతోనే అన్పించాలా?? ఇహా.... చాలు మీలాంటి బృహస్పతులుంటే.... వాడి రాజ్యం అగ్నిలోపోసిన ఆజ్యమే!!

ప్రవర్ కుమార్ ఏటికి వెళ్లి తిరిగొచ్చి....పొయ్యిమీద పెట్టేసరికి మధ్యాహ్నం మూడు గంటలు దాటింది.

విసుక్కుంటూ.... సణుక్కుంటూ గంజివార్చేటయానికే.... ఎవడో.... సంచారం బ్రాహ్మడట! వాడు తగలబడ్డాడు. ఆలో....! లక్ష్మణా!! యని మళ్ళీ వారిపేరునో రెండు గొట్టాల బియ్యం తిరిగి పొయ్యి మీద వేసేసరికి ఆ బ్రాహ్మడు. సంపృప్తం....గవాళం పారాయణ గ్రంథాలు.... తెల్లకంబళి వగైరాలతో దర్శనమిచ్చాడు, వాన్ని వాలు తిట్టుకొనేంతలో.... బిందె కావతు బురదలో జారి.... పడబోయి, స్వశక్తిమీద నిలబడి ఇదేం "జంబాల పటలమండీ!" రాగంతీశాడు. అసలే క్రోధంతో వేగిపోతోన్న ప్రవరుడు.... దాంతో....అదంతా మీకెందుకండీ అది మకుటుంబ జంబాలం" మా అవసితో మమ్మల్ని దావనీయక మీరు కూడా ఈ రొంపిలోకే దిగబడ్డారు. ఏ మహా సాక్ష్యమనుభవిదామనీ....కాస్త వ్యంగ్యంగానే అన్నాడు.

ప్రవరుని వంట సిద్ధమైంది. కానీ.... ఇంకా ఆ భాండనుడు ముక్కు పట్టుకునే కూర్చున్నాడు. ఆకలితో నకనకలాడిపోతున్న మన కథా నాయకునికి పట్టరాని ఆవేశం, క్రోధం, వగైరా, అరిషడ్వర్గాలు ప్రాణి ధర్మాలు అన్నీ ఒక్కసారే విజృంభించాయి.

ఎంతకూ తెగి చావదు వెధవ కొంగజపం అందుకేనేమో! "బుద్ధి జాడ్యజని తొన్నాదుల్" అని కసికొద్దీ తిట్టుకున్నాడు. అయ్యా! మీ నేమం అవడమే అలస్యం! "వెక్కిరింపుగా అన్నాడు. దాంతో ఆనందార బ్రాహ్మడు కళ్ళు తెరచి నాయనా! మీరు గృహస్థులు. మీభాగ్యంబేమని వక్కాణించెద? ఇలా ఇంటికి వచ్చిన వారికి చేతిలో నీళ్ళుపోస్తే.... స్వర్గాలు మోక్షాలు.... అన్నీ కక్షాచేసుకుంటారు. మాకా యోగం లేదు, వంచేస్తాం మా అవస్థ ఇలా ఏడ్చింది దేశాలు తిరిగె ఓపికలేక ఆవేళ భోజనాలయ్యేసరికి కృంగుడు కొండమీదున్నాడు సూర్యుడు.

మీరు మహులేనా!! అయినా.... అవేం పాడు బుద్ధులు.... ఇక్కడికీ వాలుగు పదంశాలు చవిచూశారు. ఇంకా తీరలేదా తృష్ణ. ఏమిటే....? ఎందుకలా అపనిందలు వేస్తావ్? వాళ్ళు కొవ్వెక్కిందేం? అయ్యో! అయ్యో! చూశారా! నేనేనా? అపనిందలు వేసేది. ఊరంతా కోడై కూస్తుంటే మీకేలా వినపడుద్ది, ఆ వగలాడి ఒకర్తే దాపురించింది నా గండానికి మీకు సిగ్గులేకపోతేదానికై నాఉండొద్దు ఏమిటే.... ఎవర్నంటున్నావ్? అమాటా?

ఇంకెవతి....అదే.. ఆ బోగందితేదు. ఆ వరూధినీ....ఆఁ.... వంకూస్తున్నావ్ జాగ్రత్తదాని పేరెత్తావో? నీ పళ్ళురాలగొడతా! ప్రవరుడు.... ఈనాటి కొక సంపూర్ణ పుంస్త్వాన్ని చేకూర్చుకున్నాడు.

బ్రహ్మకపాలం వెళ్లాలనే గాఢ వాంఛ దానికోసం ప్లాన్ వేశాడు. డబ్బులేకుండా వెళ్లాలంటే.... సైనా భారత సమాక్రమణ.... కొంతభూమి దురాక్రమణ....దేశం మేల్కొల్పింది. వీరులు మేల్కొన్నారు. భారత సైన్య సమీకరణ.... ఇల్లాంటి వార్తలు ప్రవరుణ్ణి ఉత్తేజితం చేశాయి. వెంటనే ఆంధ్రరాజధానికి వెళ్లేడు సైన్యంలో చేరడానికి....కాని....అక్కడ కూడా అపజయమే ఎదురుతిరిగింది. పోర్డ్.... లక్....పర్సనాల్టీ చాలదు. గోఫ్యాక్ వరే అకేమిటో తేలిపోయింది. మొన్న ఓ ప్రకటన వచ్చింది. (అన్న పూర్ణ) యాత్రా స్పెషల్ "త్వరపడండి! సకల తీర్థ స్నానములు కాగలవు. హిమాలయాన్ని చూసే అవకాశం ఇహ మళ్ళీ దొరకదు. ఈ విషయం ప్రవరునిమనస్సుపూర్తిగామార్చివేసింది. అసలు ముఖ్యంగాబ్రహ్మకపాల క్షేత్రం గురించి. తరువాత ఆకాశగంగాగమన గలుతు. సరే.... ఏలాగైతేనేం? ఒక నాటి రాత్రి....భార్య సోమిదేవికి చెప్పకుండానే.... వరూధునితోసహా.... మిన్నులు పడ్డపోటికి పారిపోయిద్దాడు.

రోదసిలో మనిషి ఎక్కువ కాలం ఉండటానికి తగు పరిస్థితుల కల్పన

కృత్రిమ రోదసివాతావరణంలో ఎక్కువ కాలం ప్రయాణం చేసే ప్రయోగాలను సోవియట్ శాస్త్రజ్ఞులు జరిపారు. ఈ ప్రయోగాలలో "రోదసి యాత్రికులు" గాలి చొరబడని గదులలో 10 నుండి 120 దినాల వరకూ వున్నారు. అందులో వున్నప్పుడు వారికి కొదిగా ఐయొనైజ్డ్ రేడియేషన్, ఉష్ణోగ్రతను ఎక్కువ చేయడం, వివిధ రకాల శబ్దాలు వినబడేటట్టు చేయడం మొదలైన ప్రయోగాలు కూడా జరిగాయి. ఈ ప్రయోగాలవల్ల రోదసి నౌకలో ప్రాణులు వుండటానికి ఎంత బాగా ఏర్పాట్లు చేయగలమో మనకు ఎక్కువగా తెలిసింది.

ఈ ప్రయోగాలలో కొన్ని విషయాలు రుజువు అయ్యాయి. అవేమిటంటే కాలం గడిచినకొద్దీ మనిషి చర్మానికి సూక్ష్మ క్రిములను నిరోధించే శక్తి కొంత తగ్గిపోతుంది దానిపై మైక్రో సూక్ష్మజీవులు ఎక్కువఅయినట్లు తెలుసుకోబడింది. గాలిలోని మైక్రోబ్‌లు కూడా ఎక్కువ అయాయి. ఉదాహరణకు ఒక ప్రయోగంలో 28 రోజుల తరువాత గాలిలోని మైక్రోబ్‌ల సంఖ్య ఎన్నో రెట్లు పెరిగినట్టు తెలుసుకొనబడింది

ఆ పరీక్షలలో మొదటి దశలో చర్మపు పైపొరలో శక్తి క్షీణక్రమం ఎక్కువ అయింది. వెలుతురుపట్ల నేత్రేంద్రియ జ్ఞానం, చలనేంద్రియజ్ఞానం వేగం సన్నగిల్లాయి మొదటి 10-18 రోజులలోనూ గుండెకాయ చేసేపనిలో కూడా కొన్ని మార్పులు వచ్చాయి. నిద్ర సరిగా పట్టేదికాదు. కాని ఆ తరువాత శరీరం కొత్త పరిస్థితులకు అలవాటు పడిపోయింది. క్రమంగా అవయవాలు మామూలుగానే పనిచేయనారంభించాయి.

ఆ కల్పిత రోదసి వాతావరణం నుంచి బైటికిరాగానే శరీరంలో మరల మార్పులు సంభవించాయి. కాని నాలుగు నెలలపాటు జరిగిన పరీక్షలవల్ల తేలినదేమంటే, సూక్ష్మ క్రిముల నుండి హానికరమైన రసాయనిక మిశ్రమాల నుండి, చర్మాన్ని అల్ట్రావైలెట్ కిరణ ప్రభావం నుంచి కాపాడేటందుకుగాలిని మరింత పరిశుభ్ర పరచడం ద్వారాను, విటమినులను ఎక్కువ ఇవ్వడంద్వారను, కొన్ని రకాల మందులను వాడటం కొన్నిరకాల వ్యాయమాలు చేయడం ద్వారాను ఆ మార్పులను తగ్గించవచ్చు.

శుక్రుని ఉపరిభాగస్వరూపం

యుక్రెయిన్ రాష్ట్రంలోని ఖార్కొవ్ విశ్వ విద్యాలయానికి చెందిన ఖగోళ పరిశీలన కేంద్రం వారు శుక్రగ్రహాన్ని ఫొటోలుతీశారు. అపూర్వమైన ఆ ఫొటోలలో శుక్రుని ఉపరిభాగం మీదఒక పెద్ద నల్లనిమచ్చ ఉన్నట్టు తెలియచేస్తున్నాయి. సూర్యోదయానికి ముందు అల్ట్రావైలెట్ కిరణాలలో ఆ ఫొటో తీయబడింది.

ప్రముఖ సోవియట్ ఖగోళశాస్త్రజ్ఞుడైన ఎకడమీషియన్ నికోలాయ్ బార్బషోవ్ అభిప్రాయం ప్రకారం, శుక్రుని ఉపరిభాగంచుట్టూ ఎల్లప్పుడూ దట్టంగా కమ్మివుంటూ అది ఎలావుందో మనకు కనబడకుండా చేసే మేఘాలు ఒకచోట విడిపోవడంవల్లనే మనకా మచ్చ కనబడుతోంది

ఆ మచ్చదగ్గరే మన శుక్రగ్రహపు ఉపరిభాగంలో ఒక భాగాన్ని చూడగల్గుతాము. భూమికి అన్నిటికంటె దగ్గరలో నున్న గ్రహం శుక్రగ్రహమే.

అమెరికన్ ఖగోళ శాస్త్రజ్ఞుడు రాస్, అల్ట్రావైలెట్ కిరణాలలో తీసిన ఫొటోలలో కనబడే చిన్న చిన్న నల్లని సమూహాలను కనిపెట్టిన సంగతిని యుక్రెయినియన్ శాస్త్రజ్ఞులు గుర్తుంచుకున్నారు. రాస్ అభిప్రాయంలో ఆ నల్లని మచ్చలు, మేఘాలమధ్య ఏర్పడే ఖాళీలు, వాటిగుండా మనం వసువు వచ్చని మేఘపు పొరలను చూడవచ్చు ఆ వసువు వచ్చని పొరలు శుక్రగ్రహంమీద వుండే .... ధూళి మేఘాలని రాస్ వివరించారు.

"ఖార్కోవ్ ఖగోళ పరిశీలనకేంద్రం వారు ఇదివరలో అల్ట్రావైలెట్ కిరణాలలో తీసిన ఫొటోలలో కూడా ఆ మచ్చలు కనిపించాయి. కాని ఇప్పుడు కనబడినంత పెద్దమచ్చ ఇదివరకెన్నడూ కనబడలేదు" అని బార్బషోవ్ అన్నాడు.

ఇప్పుడు తీసిన శుక్రగ్రహ ఛాయా చిత్రాలను జాగ్రత్తగా పరిశీలిస్తే, ఆ గ్రహం చుట్టూ అలుముకుని వుంటే మేఘాలను గురించి, అక్కడి వాతావరణాన్ని గురించి, వాటి లక్షణాలను గురించి కొంత సమాచారం తెలుస్తుంది అని ఎకడమీషియన్ బార్బషోవ్ తన ఆశాభావాన్ని ప్రకటించారు.

రాజపుతానా రైఫిల్స్

రాజపుత్రుల పేరు చెప్పగానే, మాతృదేశ గౌరవాన్ని నిలబెట్టడంకోసం తళతళ మెరిసే విచ్చుకత్తులతో అశ్వారూఢులై మానవాతీతమైన సాహస కార్యాలను నిర్వహించిన వారన్న విషయం చటుక్కున జ్ఞప్తికివస్తుంది రాజస్థాన్‌లోని స్త్రీ, పురుషుల ధైర్యసాహసాలు రాజపుత్రులంటే ధైర్యసాహసాలకు ప్రతిరూపాలన్న పేరు సంపాదించారు.

భారత సైన్యానికి చెందిన మొట్టమొదటి రైఫుల్ దళమైన రాజపుటానా రైఫుల్ దళం చరిత్ర రాజస్థాన్ చరిత్ర అంతేగాక 200 సంవత్సరాల అనుభవంతో ఆ దళం గణనీయమైన అభివృద్ధిని సాధించింది.

రాజపుటానా రైఫుల్ దళం తొలిబట్టు 200 ఏళ్ళ క్రింట 1778లో నెలకొల్పబడింది. అప్పటినుంచీ తొలి ప్రపంచ యుద్ధకాలంవరకూ, రాజపుటానా రైఫుల్ దళం నిల్పంది స్వదేశంలోనూ విదేశాలలోనూ యుద్ధాలలో పాల్గొన్నారు. సింధు, ఆఫ్గనిస్థాన్ పర్షియన్ సింధుశాఖ ప్రాంతాలలో వారు ప్రదర్శించిన యుద్ధనైపుణ్యాలు ప్రశంసలు పొందారు. ద్వితీయ ప్రపంచ యుద్ధకాలంలో ఆ దళంవారు తూర్పు రంగంలోనూ, పశ్చిమ రంగంలోనూ యుద్ధాలలో పాల్గొన్నారు. బర్మా, మలయా, సింగపూర్, జావా, సుమత్రాలలోనూ, గార్సి, ట్యూనిస్, కాస్సినోలలోనూ యుద్ధాలలో పాల్గొని మంచి పేరు ప్రతిష్ఠ లార్జించారు. ఆ దళానికి చెందిన సుబేదార్ కె. కె. రిచిపాల్ రామ్, కె. కె. చెలూరామ్‌లకు విక్టోరియా క్రాస్ పతకాలు బహూకరించ బడ్డాయి.

భారత దేశానికి స్వాతంత్ర్యంవచ్చిన తర్వాతకూడ రాజపుటానా రైఫుల్ దళం గణనీయమైన సేవచేసింది. 1947 లో పాకిస్థాన్ దాడిదారులను ప్రతిఘటించటానికి శ్రీనగర్ కు పంపిన తొలి దళాలలో యీ దళం ఒకటి ఆ యుద్ధ కలాపాలలో సి. హెచ్. యం పీరూ సింగు తన ప్రాణాలను అర్పించారు. స్వతంత్ర భారతదేశపు అత్యున్నతమ సైనిక పతకం "పరమవీర చక్ర"ఆయనకు మరణానంతరం బహూకరించారు. ఆ కార్యకలాపాలలో అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించినందుకు ఆ దళం వారికి యుద్ధరికి మహావీరచక్ర పతకాలూ, 14 వీరచక్ర పతకాలు 49 యోగ్యతా పత్రాలు లభించాయి. కొరియాలోని రక్షక దళంలోనూ, కాంగోని ఐక్యరాజ్య సమితి అత్యవసర దళంలోనూ రాజపుటానా రైఫుల్ దళం పనిచేసింది. కాంగోలో కటాంగా సాయుధ పోలీసు దళాన్ని ప్రతిఘటించడంలో ఈ దళం తాలూకు ఒక బట్టు అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించిది బంగారు గనుల పట్టణమైన కోల్వేజియోలో ప్రవేశించిన మొదటి బట్టు అదే.

పద్దెనిమిదవ శతాబ్దంలో రైఫుల్ దళాలు నెలకొల్పబడినప్పుడు ఆరితేరిన సైనికులుగా వారిని తయారు చేయడమే లక్ష్యంగా వుండేది. పదాతి దళంవారికి మాత్రం మస్కెట్లు వుండేవి. ఆ దళానికి మాత్రం రైఫుల్లు యిచ్చారు పదాతి దళం వారు ఎర్రకోట్లు ధరిస్తే, రైఫుల్ దళం వారు పచ్చకోట్లు ధరించే వారు. అయితే దుస్తుల విషయంలో తేడాలు యిప్పుడు చాలవరకూ తగ్గిపోయాయి రాజపుటానా రైఫుల్ దళంలో రాజపుత్రులు జాట్లు హిందూ గూర్ఖా ముస్లిములు

కాండ్లా స్వేచ్ఛావాణిజ్యమండలం

(కాండ్ల స్వేచ్ఛావాణిజ్య మండల నిర్వహణాధికారి, గాంధీధామ్.)

స్వేచ్ఛా వాణిజ్యమండలం ఏర్పాటు కేవలం క్రొత్త కాదు. పూర్వం ఏనాడో గ్రీకులు రోమనుల నాగరికత వ్యాపించక ముందు మధ్యధరా సముద్ర తీరంలో స్వేచ్ఛా వాణిజ్య నగరాలు ఉండేవి. డిస్టి కార్డేజ వంటి పురాతన రేవు పట్టణాలలో స్వేచ్ఛా వాణిజ్యం అనుగుణించబడేది. అటు తర్వాత అది స్వేచ్ఛా వాణిజ్యం జరిగే రేవు పట్టణాలుగా బాగా అభివృద్ధి చెందాయి. రేవు సుంకాలు ఇతర పన్నులు చెల్లించకుండానే ఈ రేవులలో సరుకులు దింపుకొని వ్యాపారం చేసుకొన వచ్చును. స్వదేశంలోని పరిశ్రమలకు విదేశాల పోటీ నుంచి రక్షణ కల్పించే నిమిత్తం స్వేచ్ఛా వాణిజ్యమండలాలను ఏర్పాటు చేయ్యాలనే ఆలోచన వచ్చింది. అంతర్జాతీయ వాణిజ్యం పెంపొందింప చెయ్యడానికి గాను ఈనాడు మొత్తం ప్రపంచంలో 85 దేశాలలో దాదాపు మూరు రేవు పట్టణాలలో స్వేచ్ఛా వాణిజ్యం అనుమతింప బడుతున్నది. ఉదాహరణకు అమెరికాలో న్యూయార్క్ న్యూఆర్లియన్సు, శాన్ ఫ్రాన్సిస్కో, లాస్ ఏంజిలిస్, టొరెడో,మయాగెలా పోర్టోరికో వంటి సెర్ప్‌లలో ఆరు విదేశీ వాణిజ్య మండలాలు ఏర్పాటు అయ్యాయి. ఐరోపాలో స్టాక్‌హోమ్ గోథెన్‌బర్గ్, కోపెన్, హాంబర్గ్, ట్రీస్టి మొదలైన నగరాలలో ఇటువంటి స్వేచ్ఛా వాణిజ్య మండలాలు ఏర్పాటయ్యాయి.

ఎల్. ఎమ్. కౌల్

ఎగుమతుల అభివృద్ధి సంఘం 1957 లోనే స్వేచ్ఛా వాణిజ్య రేవుల మండలాల ప్రయోజనంపై పరిశీలన జరిపి ఎగుమతుల అభివృద్ధికి ప్రోత్సాహకరంగా ఉండేందుకుగాను స్వేచ్ఛా వాణిజ్య మండలాల ఏర్పాటు ఎంతవరకు సాధ్యమోపరిశీలించాలనిసిఫార్సు చేసింది. కాండ్లాను స్వేచ్ఛా వాణిజ్య మండలంగాఏర్పాటు చెయ్యడం గురించి ఒక దీర్ఘకాలిక పథకం గత కొన్ని సంవత్సరాలుగా భారత ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. భారతదేశ పశ్చిమ కోస్తాలో పెద్దతరహా రేవు పట్టణంగా అభివృద్ధి పరచిన కాండ్లారేవు సమీపంలో ఇటువంటి స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని ఏర్పాటు చెయ్యాలని చివరికి ప్రభుత్వం నిర్ణయించింది.

స్వేచ్ఛావాణిజ్యమండల నిర్వహణ

ఏదైనా రేవు ప్రాంతంలో కాని రేవుకు సమీప ప్రాంతంలో కాని ఇటువంటి మండలం ఏర్పాటుచేస్తారు. కస్టమ్సు సుంకాల చెల్లింపవలసిన అవసరంలేకుండా ఇక్కడకు విదేశాలనుంచి సరుకులు దిగుమతి చేసుకోవచ్చును. ఈ మండలంలో ఈ సరకులనునిలవచెయ్యవచ్చును లేదా ప్రదర్శించవచ్చునులేదా

(మిగతా 8వ పేజీలో)

సైనికుల భార్యల ఏకాంతవాసం

(8వ పేజీ తరువాయి)

దానికి మీరు సహాయపడినవారౌతారు.

మా అమ్మాయిలలో ఒకఅమ్మాయికి పెళ్ళయి అత్తవారింటికెళ్ళింది. ఒక కొడుకుఉద్యోగానికి వెళ్ళాడు.మూడవ వాడు నౌకాదళంలోఉద్యోగం చేయాలని తహతహ పడుతున్నాడు. మిగిలిన వాళ్ళు కూడా త్వరలోనే వెళ్ళడానికి సిద్ధంగా వున్నారు.

ఆర్థిక భద్రత

నా పిల్లలపట్ల నా బాధ్యతలన్నీ తీరిపోయాయి. నా భర్త రిటైరై పింఛను అనుభవిస్తున్నాడు, నా భర్త నిరంతర సాహచర్యం ఈ ముదిమి వయస్సులో చాలా అవసరంఆర్థికంగా భవిష్యత్తులో రక్షణవున్నందున ఎంతో ధైర్యం ఏర్పడుతుంది. గత మూడు నెలలనుంచీ పెన్షను మూలధనంలో నగంమొత్తం తీసుకోడానికి భర్తవెంట నేనూ వెడుతున్నప్పుడు ఎంతో ఆనందంగా వుంటుంది. మీ భర్త రిటైరు అయ్యే సమయం వచ్చేసరికి మీ తోడ్పాటుతో అభివృద్ధి చెందిన ఇంట్లో మీ భర్తతో సుఖంగా ఆనందంగా, ప్రశాంతంగా జీవితాన్ని గడిపే శుభముహూర్తం వచ్చింది కదా అని నాలాగే మీరు సంతోషిస్తారు.

ఈ తరం ప్రేమకథ

రచన:
ఎనుమామిడి అయోధ్యారెడ్డి

రవి, రాజా బస్ స్టాండులో అడుగుపెట్టేసరికి హైదరా వెళ్ళే సూపర్ ఎక్స్‌ప్రెస్ కదలడానికి సిద్ధంగా వుంది. మిత్రులిద్దరూ ఆదుర్దాగా బస్సు వేపు పరుగెత్తారు. అప్పటికే కండక్టరు బెల్ కొట్టేశాడు. మిత్రద్వయం డోర్ తెరుచుకుని లోనికి దూకటం ఆలస్యం బస్సు బయలుదేరింది.

అదృష్ట వశాత్తూ బస్సులో జనం అట్టే లేరు. రవీ, రాజా ఇద్దరూ కూర్చునే ఒక సీట్లో చతికిలబడి "హమ్మయ్య" అని నిట్టూర్చారు.

"టికెట్ ప్లీజ్!" కండక్టరు ముందుకు వచ్చి చేయి చాచాడు.

రాజా జేబులోంచి వంద రూపాయల నోటు తీసి కండక్టరు చేతిలో వుంచాడు. "హైదరాబాదు వరకు రెండు టికెట్లివ్వండి"

కండక్టరు టికెట్లు చించి, పంచ్ చేశాడు. వాటితో పాటు కొన్ని ఐదు రూపాయల నోట్లూ, కొద్ది చిల్లరా రాజా చేతికిచ్చి ముందుకు వెళ్ళిపోయాడు.

సూపర్ ఎక్స్‌ప్రెస్ చాలా దూరం వచ్చేసింది. కిటికీలోంచి గాలి విసురుగా లోపలికి దూసుకు వస్తోంది. కిటికీ ప్రక్కనే కూచున్న రవి క్రాఫింగ్ ఎప్పుడో చెదిరిపోయింది. చిందర వందరగా వెంట్రుకలన్నీ నుదుటిమీదకు వస్తున్నాయ్. కుడి చెయ్యెత్తి వాటిని వెనక్కి నెట్టేసి తలతిప్పి బస్సంతా ఓమారు కలియజూశాడు రవి.

వెనకాల మూడు నాలుగు సీట్లు ఖాళీగా వున్నాయ్ తతిమ్మా వాట్లో జనం కూర్చున్నారు. రకరకాల మనుషులు! రకరకాల మనస్తత్వాలు!!

ఒకరినొకరు పరిచయం లేకపోయినా సరే! పరిచయం కల్పించుకుని లోకాభి రామాయణం వల్లించు కుంటున్నారు.

కొందరు పేపర్లో తలదూరుస్తే, కొందరు నిద్రాదేవిని ఆహ్వానిస్తున్నారు. కొందరు కిటికీల్లోంచి తలను కొద్దిగా బయటకు దూర్చి, కదిలే ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించటంలో మునిగిపోతే, మరి కొందరు పేపరు పొట్లాల విప్పి చిన్నచిన్నగా నోటికి పని కల్పించటం ప్రారంభించారు.

బస్సులోని ప్రతిఒక్క ప్రయాణీకుడూ ఏదో వ్యాపకంలో నిమగ్నమైపోవడం, అంతా యాంత్రికంగా జరిగిపోతుండడం రవికి గమ్మత్తుగా తోచింది. 'అవును మరి! అక్కడ కావల్సింది టైమ్ పాస్ చేయటం. అదే ముఖ్యం' తనలో తాను నవ్వుకున్నాడు రవి.

'బస్సు ప్రయాణంకంటే రైలు ప్రయాణమంటేనే తనకు ఇష్టం' ఈ టైమ్ పాస్ అనేది ప్రయాణాల్లో సర్వసాధారణ విషయమే అయినప్పటికీ ట్రెయిన్‌కూ, బస్సుకూ చాలా వ్యత్యాస ముంటుంది.

ట్రెయిన్‌లో అయితే (చోటు దొరికితే) హాయిగా నిద్రపోవచ్చు. ఒకే విధమైన చప్పుడుతో, లయబద్ధంగా పరిగెత్తుతుంది, రైలు అయితే! కాని బస్సుల్లో అలా కాదు. ఇందులో చోటు చాలా తక్కువ. సిమితంగా కూచోవాలి తప్పితే నిద్రపోకూడదు. ఆ నిద్ర అయినా చాలా గమ్మత్తుగా వుంటుంది.

కిటికీమీదనో, ప్రక్క ప్రయాణీకుని భుజంమీదనో, తలను మాత్రం వాల్చేసి, నిద్రను సక్రమించాల్సి వస్తుంది. ఇది చాలా ఘోరమైన పరిస్థితి. ఇంకా దౌర్భాగ్యమైంది కూడా. అలా తలాడించిన భుజం తాలూకు మనిషి మనకు గుర్తున్నవాడై వుండాలి. లేదా పరిచయస్థుడైన కావాలి బంధువో, స్నేహితుడో ఐతే ఇంకా మంచిది. లేకపోతే (ఇందులో ఏ ఒక్కరైనా అయివుండకపోతే) ఆ వ్యక్తి నిద్రపోయేవాడ్ని లేపి, కూచోబెట్టి–

"ఏమయ్యా! ఇది పది మంది ప్రయాణం చేసే బస్సనుకున్నావా? లేక నీ ఇల్లనుకున్నావా? నా భుజం వుండాలా వద్దా? అత్తవారిచ్చిన సోఫా-కమ్-బెడ్ అనుకున్నావేమిటి నా భుజం? దర్జాగా వొరిగి నిద్రపోతున్నావ్? కాస్త కుదురుగా కూచోలేవూ!"

Use Always . . .



REGD. NO. 300188

ARE THE BEST IN THE MARKET

అంటూ వేసే చివాట్లకు నిద్ర ఎగిరిపోవడమే కాకుండా తల వాచిపోతుంది.

బస్‌లో నిద్రపోయే ప్రయాణికులంటే రవికి అత్యంత జాలి. ఎందుకంటే అది నిద్ర అనే బదులు ఓ అవస్థ అంటే బాగుంటుంది. పట్టీ పట్టని అవస్థ! విషాదకరమైన అనుభవం. ఒక వేళ డ్రైవరు సడెన్ బ్రేక్ వేశాడంటే నిద్ర సంగతి దేవుడెరుగు! తల ముందున్న తూలి ఇనుప రాడ్‌ను గుద్దుకోవడం ఖాయం. ఇక నుదుటిమీద నిమ్మకాయంత బొప్పి లేవటం మరీమరీ ఖాయం.

“ఓరేయ్ రవి! టైమెంతయిందిరా?”

ఆలోచనల్లో మునిగిపోయిన రవి ఉలిక్కిపడి తేరుకుని స్నేహితుడి వైపు చూశాడు. వాచీ చూసి టైము చెప్పాడు.

బస్సు చాలా వేగంగా ముందుకు వెళుతోంది. డ్రైవర్ ఏకాగ్రతగా డ్రైవ్ చేస్తున్నాడు. ఎప్పుడూ ఏదో వ్యాపకంలో మునిగిపోయే రవికి ఊరికే అలా సీట్లో కూచుంటే విసుగేసింది. అతని భుజంమీద తలాన్చి రాజు మెల్లగా నిద్రా ప్రయత్నంలో పడిపోయాడు.

“ఛఛ! కాస్త వీలు దొరికితే చాలు నిద్రకుపక్రమించటమే!” చిరాగ్గా రాజును తట్టి లేపాడు రవి. “ఒరేయ్! బస్సులో కూడా నిద్రేనా? స్థిమితంగా కూచుని ఏడువ్!” అన్నాడు కాస్త బిగ్గరగా.

రాజు లేచి అటూ ఇటూ చూశాడు. తర్వాత సీటులో పొజిషన్‌గా కూచుని ప్రశ్నించాడు “రవీ! మన మెంతవరకొచ్చామురా!”

“నాకేం తెల్సురా! ఈ రూటు కొత్త! బహుశా కరీం నగర్ దాటేశా మనుకుంటా” అని రవి అనడంతో రాజు మరింకేమీ ప్రశ్నించకుండా ఎయిర్ బ్యాగ్‌లోంచి న్యూస్ పేపరు తీసి అందులో తల దూర్చాడు.

రవికి న్యూస్ పేపరంటే పరమ చికాకు. సినిమా బొమ్మలు తప్పిస్తే ఎన్నడూ దేశంలో ఏం జరుగుతోందనే ఆసక్తితోనైనా వార్తలు చదివి ఎరుగడు. అందుకే రాజు న్యూస్ పేపర్లో తలదూర్చగానే రవికి ఏమీ తోచలేదు. తలతిప్పి అటువాళ్ళవైపు చూశాడు. అంతా నిశ్చింతంగా కూచుని కబుర్లలో మునిగివున్నారు. అందర్లోకి ఎదుటి సీట్లో, చివరగా కూచుని విజయచిత్ర పేజీలు తిరగేస్తున్న ఒక అమ్మాయిమీద ఆగిపోయాయి రవి చూపులు. పల్లెటూరి పిల్లలా వుంది చూడగా. రెండు జడలు వేసి మామూలు వాయిల్ చీర కట్టింది. రవి చూపుల్ని ఆ అమ్మాయి ఆకర్షించలేదు కాని, ఆమె వొడిలోవున్న రకరకాల పత్రికల దొంతర ఆకర్షించింది.

రవి ఎక్కడికి వెళ్ళినా చేతిలో పత్రికో, పుస్తకమో తప్పకుండా వుంటుంది. కాని ఈసారి అలా ఏమీ తెచ్చుకోలేదు. రాజు తొందరవల్ల ఓ నవలైనా బ్యాగ్‌లో వేసుకోడానికి వీలు లభించలేదు. బుక్ స్టాల్లో ఏదైనా పత్రిక కొనుక్కుందామనుకుంటే, వీళ్ళు బస్ స్టాప్ కొచ్చే సరికి ఎక్స్‌ప్రెస్ బయల్దేరడానికి సిద్ధంగా వుంది.

అందుకే ఆ అమ్మాయి వొడిలో వున్న పత్రికలు రవి దృష్టిని అంతగా ఆకర్షించాయి.

‘అబ్బ! అన్ని పత్రికలెందుకో! చదవడానికేనా? ఈ బస్సులో కూచుని అన్నీ చదువుతుందా? దాదాపు డజను వరకుండొచ్చు ననుకున్నాడు. ఆమె వొడిలోని పత్రికల్ని అంచనా కడుతూ రవి.

ఆ అమ్మాయి కాస్సేపు విజయచిత్రలో పేజీలు అటూ ఇటూ తిరగేసి విసుగ్గా మూసేసింది. తర్వాత

(తరువాయి 19వ పేజీలో)

(106 పేజీ తరువాయి)

తల తిప్పి బస్సంతా ఓ మాట కలియజూసింది. ఓ మూల రవి కైపు చూసి కంటి కొనలతో నవ్వినట్లు చేసి, తల తిప్పుకుని కిటికీ గుండా బయటకు చూడసాగింది.

ఆమె మొహంలోకి సూటిగా చూసిన రవి ఒక్కసారిగా ఆశ్చర్యపోయి "మై గాడ్" అప్రయత్నంగా అనుకున్నాడు మనసులో.

ముందుగా ఆ అమ్మాయిలో ఏమీ ప్రత్యేకత లేదనుకున్నా, ఇప్పుడా ఉద్దేశ్యాన్ని మార్చుకోవల్సి వచ్చిందతనికి.

ఆమె చాలా అందంగా వుంది నిజానికి. 'తనవైపు చూసి అలా కళ్ళతో నవ్వేందెందుకు??' ప్రశ్నించుకున్నాడు తన్నుతాను. అతనికేమీ అర్థం కాలేదు.

'ఓహ్! చూస్తే పల్లెటూరి యువతిలా కన్పించినా, జయభాదురి లాగా వుంది. ఆ కోల మొఖంలో చేపల్లాంటి కాటుక కళ్ళు నిండుదనం తెచ్చి పెట్టాయ్. అన్నిటికన్నా ప్రత్యేకంగా కనిపించింది ఆమె ముక్కు. పొడుగ్గా, కోటేరులా కొట్టొచ్చేలా వుంది. తాను గంటసేపుగా ప్రయాణం చేస్తూ ఆ అమ్మాయిని అప్పుడే గుర్తించనందుకు నొచ్చుకున్నాడు రవి.

"ఒరేయ్ రాజా! రాత్రి ఆ పేపర్లోంచి తల బయటకు తియ్యరా బాబూ! ఆ కథల పాత్రలు ఎలా చదవ గల్గుతున్నావురా!" రాజా చేతుల్లోంచి పేపరు లాగేశాడు రవి కొంచమాగాక.

"అబ్బ! నిద్రపోనియ్యవు! పేపరూ చదవనివ్వవు. ఏం చెయ్యమంటావురా!"

"నువ్వు పేపరు చదువుతావు. నేనేమో గోళ్ళు గిల్లుకుంటూ కూచుండాలి అవునా! అప్పుడేమో హాయిగా నిద్దర దీశావు. తీరా బస్ స్టాండుకొచ్చేసరికి బస్ బయల్దేరడానికి సిద్ధంగా వుంది! బుక్ స్టాల్ కెళ్ళడానికి టైము చిక్కి ఏడ్చిందా? ఏవో రెండు పత్రికలు కొంటే ఈ బోర్ రాకపోను"

రాజా మందహాసం చేశాడు "అదట్రా నీ ఏడుపు! దానికేం చెయ్యాలి? నువ్వు ముందే జాగ్రత్తపడి వుండకూడదూ!"

రాజా తన తప్పేమీ లేదన్నట్టుగా తేల్చి పారేయడం చూసి రవికి చిర్రెత్తుకొచ్చింది "హారి రాస్కెల్! హాయిగా ఇంట్లో కూచున్న నన్ను పెళ్ళి చూపులకు వెళ్ళొద్దాం పద పదమంటూ లేపిన నుంచున్నంత వేగంగా బయలుదేరదీసి, ముందే జాగ్రత్త పడలేదని ఇప్పుడు

అతి త్వరలో...
వెలువడుతోంది!!

భాస్కర్ గారి

కొన్ని నిజాలు

(ఒక చక్కని - చిన్న గ్రంథం)

వెల రూ. 1-25

న్యూస్ ఏజెంట్లకు 25% కమీషన్.

వివరములకు : "కథాంజలి", 6-బి. మురుగేశ ముదలివీధి, మద్రాసు-600001.

,, : ఎ. తిరపతయ్య, పాన్ షాప్, హుజూరాబాద్ (కరీంనగర్ జిల్లా)

టావా? ఇది ఏమి న్యాయమంటావురా?' గాలి విసురుకు కళ్లలో పడుతున్న క్రాఫింగును ఎడంచేత్తో వెనక్కి నెట్టేస్తూ చిరుకోపంగా అనబోయి వెంటనే నవ్వేశాడు రవి.

రాజు రెండు క్షణాలపాటు నవ్వుతున్న స్నేహితుని ముఖంకేసి చూసి ముగ్ధుడయ్యాడు. అంత చక్కటి నవ్వు నవ్వినందుకు మరో సమయంలో అయితే స్నేహితుని అభినందనలతో ముంచెత్తేవాడు రాజు.

"పోనీరా రవీ! వచ్చేవూరు సిద్దిపేట అనుకుంటాను. అక్కడ కానుక్కుంటాంలే ఏదైనా హోటల్లో! అంతదాకా ఈ పేపరు చదువు" పేపరు రవి చేతికివ్వబోతూ అన్నాడు రాజు.

"వద్దులేరా! ఈ రాజకీయాలంటే నాకు తలనొప్పి. కోతి కొరవితో తల గోక్కున్నట్టు న్యూస్ చదివి బుర్ర పాడు చేసుకోలేను గాని ఒరేయ్! ఆ అమ్మాయికేసి చూడు. ఆమె వొళ్లో చూడు ఎన్ని పత్రిక లున్నాయో! అవన్నీ ఆవిడ చదువుతుందంటావా?', ఆ యువతి కేసి చూపి కనుబొమ్మ లెగరేస్తూ అన్నాడు రవి

రాజు కుతూహలంగా చూశాడా యువతికేసి. చూసీ చూడగానే కల్లెయారు రకమని చప్పరించేశాడు, తర్వాత రవి కేసి తిరిగి మందహాసం చేస్తూ అన్నాడు "ఆవిడ అవన్నీ చదవడానికి కొనుక్కుంటుందనుకుంటున్నావా రవీ!"

రవికి అర్థంకాలేదు "మరెందుకూ?" అన్నాడు.

"నాగరికతరా బాబూ! నవనాగరికం!!" చిన్నగా నవ్వేశాడు రాజు. ఆ అమ్మాయి చురుగ్గా తిరిగి వీరికేసి చూసింది. అయినా పట్టించుకోకుండా నవ్వుతూ "ఈ మాత్రం తెలియదురా రవీ! పైగా రచయితవు. ఈ రోజుల్లో ఓ. నా. మా. ఊ రాకపోయినా అందమైన పుస్తకాలు చేతుల్లో పట్టుక తిరగడం అందరికీ, ముఖ్యంగా ఆడపిల్లలకు ఓ ఫేషనై పోయింది" అన్నాడు రాజు.

రవి కంగారుపడి పోయాడు ఆ అమ్మాయి వింటుందేమోనని. కాని ఆమె ఇటు చూడటంలేదు. 'హమ్మయ్య!' అని మనసులో తేలిగ్గా నిట్టూర్చి, రాజు తొడమీద గట్టిగా గిల్లాడు. 'అబ్బ' అనబోయి తమాయించుకున్నాడు రాజు.

"డేమ్ ఫూల్! ఇదేం కాలేజిలో ఆడపిల్లల్ని ఏడిపించటంకాదు. జాగ్రత్త! ఆ పిల్లవిని కోపంతో లేచిందంటే బస్సులోవున్న మొత్తం ప్రయాణీకులూ కల్సి మనల్ని సున్నంలోకి ఎముకైనా మిగల్చకుండా తన్నేయ



జె. జె. ఫిలిమ్స్‌వారి
"పుణ్యంకొద్దీ పురుషుడు"
చిత్రంలో జయంతి,
గోకిన రామారావు,
ఝాన్సీ.

గంట" కోపంగా అన్న రవి మాటలకు తేలిగ్గా నవ్వేశాడు రాజా "ఎవర్రా నన్ను తన్నేది? నే నన్నది అక్షరాలా నిజం" అన్నాడు ఠీవిగా.

స్నేహితుని ధీమాకు నోట్లో మాటలేని రవికి "ఇంతకీ నువ్వనేదేమిట్రా! ఆ అమ్మాయికి చదువు రాదంటావా!"

"చస్తేరాదు! రాకపోతే పందెం వేస్తాను"

"మరైతే ఆ విజయచిత్ర..... ఫిలింఫేరూ..... రీడర్స్ డైజెస్టూ, ప్రభా, జ్యోతి, మరో ఇంగ్లీషు నవలా........!"

"అంతా డాబుకోసంరా నాయనా! ఈ రోజుల్లో ఇదో ఫ్యాషన్!! వెనకటికి ఎవడో చెప్పినట్టు 'పుస్తకం హస్త భూషణమ్.....'"

"ఓ తలకాయ! నోరుముయ్యి నాయుడుగారూ!! ఎక్కువైతేనే చదువుతున్నారా, అట్టే కోయ్యక వెధవకోతలు, ఆ అమ్మాయికి అ, ఆ...రాకపోతే నూట ఇరవై రూపాయలు ఖర్చుచేసి అవన్నీ ఎందుకు కొంటుందోయ్!" కసిరాడు రవి.

రాజా వెక్కిరింతగా నవ్వాడు "రవీ! నువ్వొట్టి అమాయకుడివిరా! ప్రపంచంలో ఏం జరుగుతూంది?— నాగరికత ఎంతగా మనుషుల్లో మార్పుదిద్దుతుంది?...... అందులోనూ స్త్రీ వ్యవస్థ రోజు రోజుకీ ఎలా రంగులు మారిపోతోంది? నీకేమైనా తెల్సురా? నాకు ఆశ్చర్యమేస్తుంది. ఇంతమాత్రం లోకజ్ఞానం ఏడవని వాడివి అంత పెద్ద చదువెలా చదవగలిగావూ? ఓరేయ్! ఈట్వంటియత్ సెంచరీ మనిషి నీలా అందంగా వుండటం మంచిదే! కాని దానితోడు లోకజ్ఞానముండాలిరా. లేకపోతే ఈ సంఘం నిన్నో వెర్రివాని క్రింద జమ కట్టేస్తుంది. చూడు! ఆ అమ్మాయి నిజంగా చదువుకున్నదే అయితే ఒక్క మాటైనా ఆ పుస్తకాలు విప్పి చదివింది! అసలా అమ్మాయిని చూస్తే తెలియటంలా? "పల్లెటూరి కాలేజి" సరుకు తెచ్చుకుందా తన హైస్కూలుకి కాస్త లోకజ్ఞానాన్ని బోధించి మరీ చెప్పాడు రాజా.

రవి అంతా విన్నాడు కాని మాట్లాడలేదు. కొన్ని నిముషాలు నిశ్శబ్దంగా వుండిపోయాక మెల్లగా అన్నాడు



"సరే! ఆ అమ్మాయిని గూర్చిన చర్చ మనకెందుకు గాని, ఆ పిలిమ్ ఫేర్ అడిగద్దూ! కాస్త టైంపాస్ అవుతుంది"

రాజా తొట్రుపడ్డాడు "ఛ ఛ! నేను అడగలేనురా! వెధవ ఫిలింఫేర్ చదవకపోతే టైమ్ గడవదా చెప్పు?" అన్నాడు సమాధాయిస్తున్నట్టుగా.

రవి నవ్వాడు అందంగా కనుబొమ ఎగరేస్తూ "ఏరా! ఇంతాటి కార్యమేమైట్రా? మహా విమర్శించావుగా! పల్లెటూరి అమ్మాయిగా!! ఈ కాస్త చొరవ చెయ్యలేవూ? పైగా పెళ్ళి చూపులకు వెళుతున్నావ్!"

రవి మాటలు పూర్తి కాలేదు, సూపర్ ఎక్స్‌ప్రెస్ ఏదో బస్టాప్‌లో ఆగింది. రణగొణధ్వని, కూలీల అరుపులు. దిగేవాళ్ళు, ఎక్కేవాళ్ళ హడావిడి ప్రారంభమైంది.

రాజా సీట్లోంచి లేస్తూ "పదరా రవీ! కాస్త కాఫీ తాగొద్దాం. ఇక్కడ బస్సు మరో పావుగంటదాకా ఆగుతుందనుకుంటా" అన్నాడు.

"ఏ ఊరురా ఇది?"

"సిద్దిపేట అనుకుంటా!"

చేతిలోని డైలీ పేపరు సీటుమీద పడవేసి రాజా

లేచాడు రవి. మిత్రులిద్దరూ బస్ దిగి కాఫీ హోటల్ కు ఉత్సాహంగా నడిచారు.

★ ★ ★

కండక్టరు బెల్ కొట్టడంతో సూపర్ ఎక్స్‌ప్రెస్ తిరిగి బయలుదేరింది. ఉత్సాహంగా కిటికీ వైపుగా రాజా కూర్చున్నాడు. ప్రక్కగా రవి ఆసీనుడయ్యాడు.

రాజా సిగరెట్ వెలిగించి కిటికీగుండా బయటకు చూస్తున్నాడు. రవికి సిగరెట్ అలవాటు లేదు. మళ్ళీ ఏ మాటు అన్నంత కలియజాలాడు.

రాత్రిగా ప్రయాణీకులు ఎక్కడంతో బస్ సీట్లు పూర్తిగా నిండిపోయాయి. ఇందాకటి అమ్మాయి రవి వైపు రెప్ప వాల్చకుండా చూస్తున్నదల్లా అతను కూడా అటు వైపు చూడటంతో చటుక్కున చూపులు తిప్పుకుంది.

రవి చొరవచేసి ఆమెను ఫిలింఫేర్ అడిగాడు. ఆమె మాట్లాడకుండా తీసి రవి చేతిలో వుంచిందామె. రవి థాంక్స్ చెప్పి తీసుకుని పేజీలు తిరగేశాడు.

బస్సు చాలా స్పీడుగా పోతూంది రవి ఫిలిమ్‌ఫేర్ లోకి చూపులు మరల్చాడు. మధ్య మధ్య కళ్ళలోకి పడుతున్న క్రాఫింగును విసుగ్గా ఎడంచేత్తో వెనక్కి నెట్టేస్తూ ఏకాగ్రతలో మునిగిపోయాడు.

రాజా ఇటువైపు చూడకుండా కిటికీలోంచి బయట పరుగెత్తే ప్రకృతిని, గట్లన్నీ, కొండల్నీ, పచ్చని పొలాల్నీ తన్మయంగా చూస్తున్నాడు.

ఆ యువతి తన పెద్ద పెద్ద కళ్ళతో రవిని ఆ మూలాగ్రంగా తిలకిస్తోంది. టైము మెల్లగా గడిచిపోతోంది. సూపర్ ఎక్స్‌ప్రెస్ సిద్ధిపేట పట్టణ సరిహద్దులను దాటేసి చాలా దూరం వచ్చేసింది.

"టైమెంతరా రవీ!" అకస్మాత్తుగా ప్రశ్నించాడు రాజా.

"ఏమోరా" తల పైకెత్తకుండానే అన్నాడు రవి.

"అరె! వాచీ ఏమైపోయ్"

"నేను చెప్పను"

"ఎందుకురా?"

"ఎందుకు చెప్పాలోయ్! నీకూ ఏడ్చిందిగా కట్టు వాచ్. పైగా ఎన్నిసార్లు అడుగుతావ్? ఇప్పుడెందుకట టైము?"

"కాస్త చెప్పరా బ్రదర్! నా వాచ్ ఆగిపోయినట్టుంది"

"చిట్టి తండ్రీ! అదా సంగతి, నేనూ అనుకున్నాను. అయినా! వాచీకి ఇచ్చే ఓర్పు లేనివాడివి పెళ్ళెందుకు చేసుకుంటున్నట్టు?"

"దానికీ దీనికీ ఏమిట్రా సంబంధం?" అంటూ ఇటువైపు తిరిగిన రాజా ఆశ్చర్యపోయాడు. రవి దీక్షగా ఫిలిమ్‌ఫేర్లో తలదూర్చి మాట్లాడేస్తున్నాడు. అంత దాకా రవిని కళ్ళార్పకుండా పరికిస్తున్న ఆ అమ్మాయి రాజా ఇటు తిరగటంతో చటుక్కున చూపులు తిప్పుకుంది.

"ఒరే! ఈ ఫిలిమ్‌ఫేర్ ఎక్కడిదిరా!" అప్పుడే దాన్ని గుర్తించిన రాజా అనుమానంగా అడిగాడు.

"ఆ అమ్మాయిది" రవి ఇంకా తలెత్తలేదు.

"నీ కెప్పుడిచ్చిట్టూ!"

"ఇంత క్రితమేరా"

"నువ్వు అడిగావా? ఆవిడే ఇచ్చిందా!"

రాజా తలెత్తి నవ్వాడు 'రాజా! అడగందే ఇవ్వడానిక్కి ఆవిడకేం ఇంటరెస్టురా? నేనే అడిగాను"

"ఇదెప్పట్నించిరోయ్! పల్లెటూరు అమ్మాయిల్ని పనిగట్టుకు పత్రిక అడగటం?" రాజా తమాషాగా నవ్వాడు.

"ఛ ఛ! పిచ్చి జోకులన్నూ! ఆ అమ్మాయి వింటే కంట్రిబ్యూట్స్ అనుకుంటుంది" రవి చటుక్కున ప్రక్కసీటు వైపు చూశాడు. ఇంకేముంది ఆ అమ్మాయి విననే వింది.

కాని ఆమె వదనం ఆగ్రహంగా లేదు. కెంపులా మందహాసం చిందించి, దృష్టి మళ్ళించి అటువైపు చూడసాగింది.

రవి ఒక్కక్షణం ఆశ్చర్యపోయి అయోమయంగా స్నేహితుడి వెక్క చూశాడు.

"చూశావురా ఎలా నవ్విందో! ముందే చెప్పలా పల్లెటూరు పాపని" రాజుకూడా ఫక్కున నవ్వేశాడు.

రాజు ఇక మాట్లాడలేదు. నిశ్శబ్దంగా పత్రిక తిరగేస్తూ వుండిపోయాడు. మరోగంటదాకా రాణిగంజ్ దాటాక మరోక్కసారి తన చూపుల్ని ఆ యువతి వైపు ప్రసరింప జేశాడు రవి. ఆమెకూడా ఇటువేపే చూస్తోంది. ఇదివరకు చూపులు ఈసారి సూటిగా కలుసుకొని విడిపోయాయ్.

రవికెందుకో ఆ అమ్మాయి విపరీతంగా ఆకర్షిస్తోంది. ఆమెతో మాట్లాడాలనీ, పరిచయం కల్పించుకోవాలనీ అతని మనస్సు అవ్యక్తంగా ఆరాట పడుతోంది. కాని అది సభ్యత కాదని మిన్నకుండిపోయాడు.

సూపర్ ఎక్స్‌ప్రెస్ టాంకుబండ్ దాటి హైదరాబాదులో ప్రవేశించింది. మిత్రులిద్దరూ కోటి రాగానే దిగారు. దిగేముందు ఫిలింఫేర్ ఆ అమ్మాయికిచ్చేస్తూ "మెనీ థాంక్సండీ!" స్నేహ పూర్వకంగా వీడ్కోలు చెప్పాడు రవి.

"నమస్తే!" ఆ అమ్మాయికూడా మందహాసం చేస్తూ చేతులు జోడించింది.

రవి ముందుకు వెళ్ళిపోయాడు. పోతూ చివరి మెట్టు మీద ఆగి ఆమెవైపు చూశాడు. ఇటువైపే తనని చూస్తోంది. తల్పగా పెదిమలువిప్పి నవ్వింది. తను దిగేదాకు నవ్వుతూనె

బస్సు ముందుకు పోయింది.

★ ★ ★

రవీ, రాజూ ఆప్తమిత్రులు, ఒకే గ్రామంలో ప్రక్క ప్రక్కగా వున్నాయి ఇద్దరి గృహాలు. రవి తండ్రి వెంకటేశ్వర్లూ, రాజు తండ్రి పరంధామయ్యగారూ మంచి స్నేహితులు. ఇద్దరూ భారత స్వాతంత్ర్య మహా సంగ్రామంలో పాల్గొన్నవారె, మంచి సంస్కార హృదయులు. ఇరువురు కల్సి అభ్యుదయ మార్గంలో నడుస్తూ సమిష్టి వ్యవసాయం చేసేవారు.

అయితే రెండు సంవత్సరాలక్రితం తన తండ్రి వెంకటేశ్వర్లుగారు అకస్మాత్తుగా గుండెజబ్బుతో పోవడంతో రవి తన మెడిసన్ చదువు మూడవ సంవత్సరంతో ఆపు చేసి వ్యవసాయ రంగంలోకి దిగాల్సి వచ్చింది.

రవి చదువు ఆపుచేసి వ్యవసాయం చేయుటం పరంధామయ్యగారికి నచ్చలేదు. ఆయన రవినికూడా తన కుమారునిలానే భావించు కున్నాడు. అందుకే "ఆ వ్యవసాయం సంగతి వదిలెయ్యి రవీ! నాకు ఓపికవున్నంత వరకూ నేను చూస్తాను. నువ్వు మెడిసన్ పూర్తి చెయ్యి బాబూ!!" అని పరంధామయ్యగారెంత చెప్పినా రవి వినలేదు. "వద్దులే బాబాయ్! ఎప్పటికైనా ఈ పొలం చూడాల్సిన బాధ్యత నాదేగా. ఇప్పట్నుంచే పొలం పని నేర్చుకుంటే మంచిదేగా" అని ఇంటివద్దనే వుండిపోయాడు.

వెంకటేశ్వర్లు గారికి ఇద్దరే సంతానం. కూతురు రాధ మొదటిది. తర్వాత వాడు రవి. రాధకన్నా రెండేళ్ళు చిన్నవాడు రవి.

ఏడాదిక్రితమే రాధకు కేశవ్‌తో వివాహమయింది. వెంకటేశ్వర్లుగారు మరణించటంతో రెండు కుటుంబాలకూ పరంధామయ్యగారే పెద్ద దిక్కయ్యారు. రాధ పెళ్ళి ఆయనే దగ్గరుండి, తన చేతులమీదుగా జరిపించాడు. రవికి ఆయనంటే చాలా గౌరవం. ఏ సలహా అయినా వెళ్ళి ఆయన్నే అడిగేవాడు.

రాధ భర్త కేశవ్ హైదరాబాదు ఆంధ్రా బ్యాంక్‌లో ఉద్యోగి. అతని తల్లి, తండ్రులు అక్కడకు దగ్గరేవున్న ఏదో పల్లెటూరులో వుంటారు. అదే కేశవ్ వాళ్ళ స్వగ్రామం.

ఉద్యోగ రీత్యా కేశవ్ రాధతో హైదరాబాదులో వుంటున్నాడు.

మిత్రులిద్దరు తలుపుతట్టి ఇంట్లో ప్రవేశించేసరికి రాధ వంటగదిలో ఏదో పనిలో నిమగ్నమైవుంది.

కేశవ్ లేనట్లుంది ఇంట్లో, ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది.

"అక్కయ్యా!" అని పిలుస్తూ లోపలికి వెళ్ళాడు రవి.

"ఎవరూ?" అంటూ బయటకు వచ్చిన రాధ వదనం, రవిని చూడగానే ఆనందంతో వికసించింది.

"రవీ! "ఎప్పుడ్రా రాకటం? ఇంటివద్ద అంతా బాగున్నారా? రాజా రాలేదా? ఇంత ఆలస్యమైందేమిట్రా?" ముందుకువచ్చి తమ్ముని చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుని ఆప్యాయంగా స్పృశిస్తూ ప్రశ్నల వర్షం కురిపించింది.

"అయిపోయిందా అక్కయ్యా! నీ ప్రశ్నాపరంపర' రవి ఫక్కున నవ్వాడు.

"పోరా నీకెప్పుడూ వేళాకోళమే!" రాధ చిరునవ్వుతో తమ్మునివైపు చూసి "ఇంతకీ రాజా రాలేదేమిట్రా!" అని అనుమానంగా ప్రశ్నించింది.

"హాయ్ రాధక్కా! కులాసా? బావగారెచ్చటికి దయచేసి యుండిరి?" రాజా లోనికివస్తూ నాటక ఫక్కీలో అన్నాడు.

రాధ సంభ్రమంగా చూసిందతనివైపు. "ఏమిటి తమ్ములుంగారు! ఇంట్లోకి వచ్చికూడా ఇంతసేపూ ముఖం చాటేశా రెందుకూ?" అంది నవ్వుతూ.

రాజా అప్పటికే పాంటు మార్చి లుంగీ కట్టుకున్నాడు. "ఏది! వస్తూనే అన్నానుగా! ఇంట్లో అడుగుపెట్టీ, పెట్టడంతోనే రవిగాడు ముందు దూసుకువచ్చాడు లోపలికి. ఈలోగా నేను బట్టలు మార్చుకున్నా" స్టూలు లాక్కుని కూచున్నాడు రాజా.

"ఓహో! ఎంతయినా కాబోయే పెళ్ళికొడుకువుగా! ఇప్పట్నుంచి, యాక్టివ్‌గా వుండటం నేర్చుకుంటున్నా వన్నమాట" [సశేషం]

కథాంజలి
[కథల మాస పత్రిక]
స్థాపితం: 1938

విడి ప్రతి ... ... 0-40 పైసలు
సం॥ చందా ... ... రూ. 7-50
(రెండు ప్రత్యేక సంచికలతో సహా)
అన్ని హిగ్గిన్ బాథమ్స్ బుక్ స్టాలులలోనూ దొరుకును.



మగరాయుడు

ఆంధ్రుల అందాల నటుడుగా పేరుగాంచిన హరనాథ్ కాలం వేసిన కాటుకు గురియై కొన్నాళ్ళు మరుగున పడినా అతనిలోని మంచితనం యీనాడు మరల గుర్తింపులోకి తెచ్చింది.

ఫణి భూషణ్ మూవీస్ వారు సమర్పించు "మగరాయుడు" చిత్రంలో హీరోగా అవకాశం యిచ్చారు. ఏడుగురి అమ్మాయిల విభిన్న మనస్తత్వాలతో కూడిన ఇతివృత్తంతో చక్కటి సెంటిమెంటుతో కూడిన సమస్యాత్మక చిత్రం - "మగరాయుడు.'

బి. ఏ. సుబ్బారావు దర్శకత్వాన విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, విజయనగరం, గుంటూరు, నూజివీడు, కర్నూలు జిల్లా ఎర్రగుంట్లపాడు, నాగార్జున సాగర్ మొదలగు చోట్ల పూర్తి ఔట్ డోర్ చిత్రంగా రూపొందించబడు యీ చిత్రానికి ఛాయాగ్రాహకుడు మల్లీ ఇరాని.

ఈ చిత్రంలో ప్రముఖ తారలతో పాటు కొత్త తారలుకూడా పాల్గొంటారు.

కథ : బ్రహ్మాండం, రచన : పిని శెట్టి, సంగీతం : చలపతి రావు, పాటలు : కొసరాజు, నిర్వహణ : కె. వి. రామారావు, నిర్మాత : బి. రామారావు.

★ ★ ★

గాజుల కిష్టయ్య

రవి కళా మందిర్ పతాకం క్రింద శ్రీయుతులు ఆదుర్తి భాస్కర్, యం. యస్. ప్రసాద్ గార్లు సుప్రసిద్ధ దర్శకులు శ్రీ ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంలో

ఆంధ్రభూమి వివిధవ్యాసావళి

ఆదివారం, 24-10-1976

దశావతారాలు

(గతవారం తరువాయి)

"నమస్తే" వినయంగా గేటుముందు నిలబడి చేతులు కట్టుకున్నాడు మర్నాడు కంపౌండర్.

"పన్నెండింటికి కారు తీసుకురా అని డ్రైవర్‌తో చెప్పి "నమస్తే" అంది కాంపౌండర్ వంకచూసి.

గది మాడరన్‌గా మార్చబడింది. ఎదురెదురుగా కుర్చీలు ఇద్దరు డాక్టర్లకే సరిపడే ఎక్విప్‌మెంట్ ఉంది.

"పేషెంట్స్ వచ్చేరు పంపమంటా రమ్మా?"—

"పంపించు"— అంది.

"నమస్కారం డాక్టరమ్మా! బిడ్డకి జ్వరం పంది ఒకటే వాంతులు ఏంతింట లేదు" అంది ఒకామె.

"విరోచనాలు కూడానా?"—

"అవమ్మా!— అతి వినయంగా జవాబిచ్చింది.

"అయితే మరోవారం ఇంట్లోఉంచు కోవల్సింది. నే చేసేదేంలేదు. బిడ్డని

వసంత లక్ష్మి

దక్కించుకోవాలంటే జ్వరాల దవాఖానాకి పో. చీటీ రాసిస్తా"— కోపంగా అంది.

ఈలోగా డాక్టర్ శ్రీధర్ లోపలికి వచ్చేడు.

"ఓ అయ్యా! నా బిడ్డను దక్కించు నీ కాళ్ళకాడ పడేస్తా" నంటూ పడేయ బోయింది.

"లే ముందు! ఆడాక్టరమ్మ ఇచ్చిన చీట్టి తీసుకొనిపో దవాఖానాకి ఇదుగో నీ బస్సు డబ్బులు" అంటూ పదిరూపాయల నోటు ఆమె కందించేడు.

"దండాలు దండాలంటూ వెళ్ళిపో యిందామె.

"గుడ్ మార్నింగ్ యంగ్ లేడీ"—

"గుడ్ మార్నింగ్"—

మరోకేసు చూడమంటూ సైగ చేసేడు.

నాడి చూసి బల్లమీద పడుకోమని బి. పి. ఆపరేటస్ తీసి కదేపదే గమనించింది శ్రద్ధగా.

"చూడమ్మా! ఉప్పూ,కారం తగ్గించి ఈ మందులు కొని నాకు చూపించు" అని ప్రిస్క్రిప్షన్ రాసిచ్చింది.

ఆమె అటువెళ్ళగానే మరో యాక్సిడెంటల్ కేస్ కంపౌండర్ సహాయంతో డ్రెసింగ్ చేసింది.

కుర్చీలో పొంతం కూర్చోకుండానే మరో కేసు. శ్రీధర్ ఒకటీ చూడలేదు. సుజాత డామ్‌డిజీ అయిపోయింది.

ఆఖరికి నీరసంగా అయిపోయింది సుజాత.

"అమ్మా!మీ కారువచ్చింది.కంపౌండర్ వచ్చి చెప్పేడు.

ఏం చేయమంటారన్నట్లుగా శ్రీధర్ వంక చూసింది.

"యూ కెన్ గో! అయిదింటికల్లా వచ్చేయండి".

వస్తానంటూ హేండ్‌బేగ్ తీసుకుని బయటికి వచ్చింది.

సాయంకాలం అంత రద్దీగా లేదు. ఏవో నవల చదువుకుంటూ శ్రీధర్ కూర్చున్నాడు ఒంటరిగా.

"హలో! ఏంచేసేరు పన్నెండు" గంటలనుంచి ఇప్పటి వర కూకో అన్నాడు.

నవ్వింది బదులుగా కాని జవాబివ్వ లేదు.

హేండ్ బేగ్‌లోంచి ఏవో టాబ్‌లెట్స్ వేసుకుని కూజాలో నీళ్లు గ్లాసులో వంపుకుని తాగింది.

"తలనొప్పా"—

"యస్"— అంది సూటిగా చూడకుండా.

"అయితే ఏమాత్ర వేసుకున్నారు?" జవాబీయలేదు.

సైట్ తలిగించుకుని ఆమె దగ్గిరగా వచ్చి చెయ్యి పట్టుకుని" అరే చాలా జ్వరంగా ఉందే? డాక్టర్‌వి కదూ తెలియడంలేదా? కోపంగా ప్రశ్నించేడు.

"జ్వరముందని తెలుసు. ఇంట్లో వంటరిగా పడుకుంటే మరింత ఆలోచనలతో ఎక్కువైపోవచ్చునని భయంతో రిలీఫ్‌కోసం వచ్చేసు"—

లేచి వెళ్ళి ఇంజక్షన్ తీసుకొచ్చి ఆమెకిచ్చి మృదువుగా రబ్‌చేస్తూ. రాత్రి భోజనం మానేయండి." అన్నాడు

"ఇంతకీ, మీరిచ్చిన ఇంజక్షన్ ఏమిటీ? ఆత్రంగా అడిగింది.

"అది మీ కనవసరం! నేను చెప్పను అయినా ఎలా ఉంది నీ ట్రాంక్విలైజర్ ఎఫెక్టు"? ఎప్పటి నుంచి ఈ అల వాటు.

"జీవితం అంటే అర్థం తెలిసినప్పటి నుంచి డాక్టర్!"—

"యంగ్ లేడీ! నిజాలెవరూ అంత తేలికగా చెప్పరని నాకుతెలుసు. యూనివర్సిటీ గోల్డ్‌మెడల్ స్టూడెంటివి. డాక్టరువి. నీ తెలివి, వైద్యం అంతాగంటలో గమనించేను. నీవేమిటోకూడా అవశ్యకాలంలో జాతకంలా చెప్పేస్తాను"—

"ఇంపాజిబుల్"— అంది నిరాశగా.

సంగీత, సాహిత్యాలమీద ఇంట్రస్ట్ ఉందా?"—

"సంగీతం పాడేనంటే గాడిదలు వస్తాయి. సాహిత్యంమీద ఆసక్తి ఉన్నా రాణించగలనన్న నమ్మకం లేదు"—

పక్కుమని నవ్వేడు. తనుకూడా నవ్వింది పలువరుస.

* * *

"ఏమ్మా! ఎలా ఉంది నీ కొత్త జీవితం? కాంతినగర్‌లో సైట్ దొరికొచ్చింది. నర్సింగ్‌హోమ్ ప్లాన్ ఒకసారి చూసేవంటే రేపే ఇంజనీరుగారు వస్తారు" మనోహర్‌రావ్ గారన్నారు.

"మీ ఇష్టం నాన్నా! ప్లాన్ అంటారా నా కన్నా అమ్మకి బాగా తెలుసుగా" అంది.

"నాకేం తెలుసునమ్మా! మీ మామ్మగారో, మీ డాక్టరుగారో సలహాలివ్వగల సమర్థులు పాటించు. అయామ్‌పిట్ లాస్ట్ పర్సన్' విసురుగా వెళ్ళిపోయింది.అను పమ.

"నేకిట్ ఈజీ! మై డియర్ సుజా! డాక్టర్ శ్రీధర్‌ని కన్సల్ట్‌చేద్దాం" అనున యించేరు మనోహర్‌రావ్‌గారు.

అన్ని వింటున్న మామ్మ, "సుజా! నర్సింగ్‌హోమ్ మాట ఎలాఉన్నా, నీ పెళ్ళి గురించి ఇకనయినా ఆలోచించు అంటూ మందలించింది.

"అలాగే మామ్మా! ఆవిడ ఆనందం" కోసం వచ్చి అబద్ధం ఆడింది.

* * *

డాక్టర్! ఇవాళ మా ఇంటికోసారి రావాలి" అంది సుజాత.

"వాకెవండర్ ఏడాదిలో ఒకసారయినా రమ్మని పిలవని నువ్వు అహ్వానించడమేమిటి?—

"వస్తారా! రారా! కోపంగా అడిగింది.

"రానండీ!— కవ్వించేడు.

"రిజిగ్నేషన్" పెంకిగా జవాబిచ్చింది

అవునుమరి! ప్రాక్టీస్ నేర్పేసుకున్నావ్, నన్ను మించిపోయావ్ అంత కన్నా ఏంచేస్తావ్?" నేనేటో ఉహించి మళ్ళీ కవ్వించేడు.

"సారీ!"— అంది తలవంచుకుని.

"అయామ్ సారీ! నీ మనసు నొప్పించినందుకు. ఈవేళ అతి చనువుతో నిన్ను కవ్వించాలన్పించింది. ఈ నల్లచీర ఈ ఏడాదిలో నువ్వు కట్టుకోవడం నే గమనించలేదు. నీ కెంతో బాగుంది."—

సరిగ్గా కొత్తగా కొని కట్టుకున్న రోజున రామకృష్ణ ఇవేమాటలు, ఇలాగే అన్నాడు.

"అయితే ఒకకోరిక! ఇవాళ మువ్వు మా యింటికి రావాలి. మామ్మ రమ్మని గొడవ చేస్తోంది."—

"పదండి పోదాం!" అంటూ లేచి నిలబడింది.

డిస్పెన్సరీ వెనకాలే ఇల్లు. రంగురంగుల రంగవల్లులూ రమ్యంగా తీర్చి దిద్ది ఉన్నాయి.

బంతులూ, చేమంతులూ, డాలియాలూ గులాబీలు, క్రోటన్స్ చెట్లు పెంపెర్రిగా ఉన్నాయి. విరజాజి పందిరి నిండా పువ్వులు విరగబూసి స్వాగత మిస్తున్నాయా అన్పిస్తున్నాయి.

ఎవరో 'ఇంటి ఇల్లాలు' అనుకుంది మనసులో.

"కుజా! ఎవరొచ్చారో చూడూ!"—

ఒంటరిగా పెరిగిన కుందనంబొమ్మలాంటి యువతి ఎదురు సిగ్గుగా కన్పించింది "నమస్తే" అంది [illegible] చూస్తూ.

"[illegible] అమ్మాయి [illegible] నా దూరపు బంధువు [illegible] సరోవరి పరస" అని తెలిపి అంటూ [illegible]

"[illegible] ఉన్నాను మామయ్యా. ఆవిడలా నిలబడే ఉన్నారు. కూర్చో మను" అంటూ లోపలికి వెళ్ళిపోయింది

అత్యంత ఆధునికంగా అలంకరించబడ్డ ఇల్లు. అతి విలువఅయిన తైలవర్ణ చిత్రాలు మూలగా టేబిల్‌మీద సిరాల్. మరో టేబిల్‌మీద మనిషిని మించిన అందమయిన శ్రీధర్ ఫోటో. దేవేంద్ర నిలయంలా ఉంది ఇల్లు.

కుజ కాళ్ళకి మట్టెలూ, నల్లపూసలూ మంగళసూత్రాలలో పాటు నుదుట నిండ యిన కుంకుమా వివాహిత అని చెప్తున్నాయి.

"కుజ భర్తగారేం చేస్తుంటారు?" యథాలాపంగా అడిగింది. శ్రీధర్‌ముఖం ఎర్రగా ఆయిపోయింది.

దాని మొగుడు వాడొక రోగ్. ఇంజనీరు. వాడికన్నా పదేళ్ళు పెద్దయిన స్త్రీ వ్యామోహంలోపడి ఈ బంగారు తల్లిని వదిలేసేడు. ఆ రోగ్ పేరు రామకృష్ణ"—

రా మ కృ ష్ణ అంటూండగానే ఫెయింట్ అయిపోయింది.

"సు జా తా!" గావుకేక పెట్టేడు శ్రీధర్.

(మిగతా 4వ పేజీలో)

ఆంధ్రభూమి

1-11-76 తేదీనుండి ప్రకటనరేట్లలో మార్పు

క్లాజువల్ (249 సె. మీ వరకు)	సెంటీ మీటరు	రు.	6/-
కంట్రాక్టు (250 సె. మీ 12 నెలలు)	"	రు.	4/-
ప్రాస్పెక్టస్ కంపెనీ మీటింగ్స్, పబ్లిక్ నోటీసు, టెండర్ నోటీసులకు	"	రు.	8/-
క్లైర్మన్ స్పీచ్	"	రు.	7/-
క్లాజువల్ పానల్		రు.	40/-
కంట్రాక్టు (26 పానల్స్ $\times$ 12 నెలలు) పానల్		రు.	30/-

మొదటి పేజీ (కనీస సైజు 15 సె.$\times$2) 50% అదనం ప్రెమిసోలన్

ఇతర గ్యారంటీ పొజిషన్‌కు 25% అదనం

మొదటి పేజీ సోలస్ (కనీస సైజు 20$\times$3) 100% అదనం

జ. జ. ఎస్. ఎస్–సర్‌ఛార్జి 20%

గంగప్ప కేబుల్స్ లిమిటెడ్

హైదరాబాద్

దిగువ తెల్పిన చిరునామాలో

మా షోరూమ్–కమ్–రిటేల్ కౌంటర్‌ను

ప్రారంభిస్తున్నామని తెల్పుటకు సంతోషిస్తున్నాము

5–1–839, 3. 3. మార్కెట్.

కో. హైదరాబాద్–500001. టెలిఫోన్ నెం. 46701

మీకు కావలసిన దిగువతెల్పిన వస్తువులకు పైనపేర్కొన్న చిరునామాతో సంప్రదించండి

(1) సూపర్ ఎనామిల్డ్ కాపర్ వైండింగ్ వైర్స్!
(పాలీస్టర్/పాలీవినైల్/ప్రియన్‌ప్రూఫ్)

(2) ప్రత్యేక వైర్లు
సోల్డరబుల్/సెల్ఫ్ బాండింగ్ మొదలగునవి

(3) అల్యూమినం వైండింగ్ వైర్లు
(సూపర్ ఎనామిల్డ్/పేపర్ కవర్డ్)

(4) పేపర్ కవర్డ్ వైండింగ్ వైర్లు
(కాపర్ అండ్ అల్యూమినం)

భూగోళం కుజగ్రహంలాగే మారుతుందా!

ఆర్థర్ సి. క్లార్క్

బ్రిటిషు శాస్త్రవేత్త ఆర్థర్ ప్రసిద్ధ సైన్సు కథా రచయిత 1951 నుంచి ఈయన 50 పుస్తకాలు వ్రాశారు. సినిమా "[illegible] రామ" 2001 ఒడిస్సీ" అతి ప్రసిద్ధ గ్రంథాలు డాక్టర్ క్లార్క్ ప్రస్తుతం నివాసి. శ్రీలంక [illegible].

వైకింగ్-1 వ్యోమ [illegible] టియా ప్లైనిషియా"(బంగారుమైదానంలో)లో దిగింది. ఆ ప్రాంతానికి ఖగోళ శాస్త్రజ్ఞులు ముచ్చటగా పెట్టుకొన్న పేరు అది. అక్కడ బంగారం దొరుకుతుందని కాదు దాని అర్థం. బంగారం కంటె విలువైన విజ్ఞాన సమాచారం కోసం వైకింగ్ అక్కడ దిగింది.

ఇలాంటి నిగూఢమైన శాస్త్ర పరిశోధనలు ఒక నాటికి కోట్లాది మానవులను ఎలా రక్షించ గలవు, సరికొత్త నరిత్రమం స్థాపనకు ఎలా తోడ్పడ గలవు. అనే విషయం సామాన్యునకు బోధపడక పోవచ్చు. ఇలాంటివటకాలకు వెచ్చించే కోటానుకోట్ల డాలర్లతో గృహాలు, పాఠశాలలు, ఆస్పత్రులు, రోడ్లూ వగైరా వసతి సాయాలను ఎందుకు ఏర్పాటు చేయకూడదని సామాన్యుడు ప్రశ్నించటం సహజం.

అయితే, ఈ ప్రశ్నలకన్నిటికి సరైన జవాబులు రాబట్టాలంటే మరి కొన్ని శతాబ్దులైనా పట్టవచ్చు. వైజ్ఞానిక రంగంలో సాధించే ప్రతి విజయమూ, చివరకు సకల మానవ కోటి సౌభాగ్యం, సుఖ శాంతులకు తోడ్పడ గలదని శాస్త్రజ్ఞుల నమ్మకం. గత చరిత్రే ఇందుకు ఆధారం. ఒక్కొక్క సంవత్సరంలో ఫలితం వెంటనే దక్కుతుంది.

అయస్కాంతంలో ఫారడే జరిపిన తొలి ప్రయోగాలు అటోక్రమంగా ఫలించాయి. ఆ ప్రయోగాల నుంచి టెలిగ్రాఫ్, ఎలెక్ట్రిక్ మోటార్లు కొలది సంవత్సరాల లోనే ఉద్భవించాయి. ఒక్కొక్క సారి రవంత ఆలస్యమవుతుంది. కొలంబస్ యాత్ర మానవ జాతి చరిత్ర గతినే మార్చివేసింది. అయితే ఇది జరగటానికి కొన్ని తరాలే పట్టింది.

మూడు సంవత్సరాల క్రితం, అధునిక టెలిస్కోపు కనిపెట్టిన తరువాత శాస్త్రజ్ఞుని దృష్టి అంగారక గ్రహంపై పడింది. 1877 లో కుజగ్రహంలో 'కాలువలు' ఉన్నట్టు కనిపెట్టటంతో– కుజ గ్రహంలో నాగరికత గురించిన ఊహాగానాలతో– అసంఖ్యాకంగా పుస్తకాలు వెలువడ్డాయి. రచయితలు చెప్పుకొన్నారు; సినిమాలు తీశారు. హెచ్. జి. వెల్స్ వ్రాసిన "ది వార్ ఆఫ్ ది వరల్డ్స్"(గ్రహాంతర సంగ్రామం) అనే గ్రంథం అతి ప్రసిద్ధమైనది. ఈ నవల ఆధారంగా తీసిన సినిమా గొప్ప విజయం సాధించింది (అప్పటి కంటె విచిత్రమైనది. 1938లో ఆమెరికాలో రమగొన్న రేడియో సంకేతాలు సృష్టించిన భయ భ్రాంతులు).

వైకింగ్‌కి ముందు ప్రయోగించిన అంగారక వ్యోమనౌకలు,ముఖ్యంగా మేరినర్-9 కుజగ్రహం స్పష్టమైన ఫోటోలు తీసి పంపించింది. ఈ ఫోటోలు పరిశీలించిన అనంతరం, కుజ లోని నాగరికతలు, అక్కడి రాతుమారులు. రాకుమారైలు గురించిన ఊహాతీత విచిత్రమైన కథలకు అడ్డు పడింది. ఆ ఫోటోలలో కనపడినవి రంగురంగుల ఎడారులు. బ్రహ్మాండమైన లోయలు (ఆరిజోనా కలరాడోలలోని 'పెద్దపెద్ద లోయలు, అంగారక లోయల ముందు చిన్నచిన్న గోతులు లాగా ఉంటాయి. ఎవరెస్టు శిఖరం కంటె మూడురెట్లు ఎత్తయిన అగ్ని పర్వతాలు. కుజుని గురించి మనం వింటున్న కాల్పనిక గాథల కంటె ఈ దృశ్యాలు మహాద్భుతంగా ఉన్నాయి,

అంగారక గ్రహానికి ఎంత దగ్గరలో ఉండి పరిశీలన చేసినప్పటికీ అక్కడ ప్రాణి కోటి ఉన్నదీ లేనిదీ తెలుసుకోవటం సాధ్యం కాదు. ఆ గ్రహం మీద దిగటం ఒక్కటేమార్గం. ఇందుకే రెండు ఎలెక్ట్రానిక్ కెమెరాలతో, ఒక ఆటోమాటిక్ బయాలజీ లేబరేటరీలో వైకింగ్ నికుజ గ్రహంమీద దింపారు. ఈ బయాలజీ లేబరేటరీ ఒక బిస్కట్ డబ్బా అంత ఉంటుంది. ఇంత చిన్న పేటికలో 40,000 శాస్త్ర పరికరాలు ఉన్నాయి.

ఈ అద్భుతమైన సూక్ష్మయంత్ర పరికరాలు కొలది సంవత్సరాలలోనే భూలోకంలో వైద్య, విజ్ఞాన, పారిశ్రామిక రంగాలకు ఉపయోగపడవచ్చు. ఏ పరికరం అయినా కొన్నాళ్ళవాడుక లోకి వచ్చిన తరువాత దాని పుట్టుపూర్వోత్తరాలను సహజంగానే మరచిపోతుంటారు. నేను, మాకోసేరు. అకౌంటెంటు అ మాటకొస్తే ఒడిపిల్లవాడు, గృహిణి ఉపయోగిస్తున్న ఆశ్చర్యకరమైన చిన్న సాధనం కాల్‌క్యులేటర్, ఎంత పెద్ద లెక్కనైనా క్షణంలో చేసిపెడుతుంది ఇది. ఇప్పుడు దిన్ని ఉపయోగిస్తున్న వారు ఇది ఎలా పుట్టింది. అని అడగరు. అంతరిక్షయానంలో నేవిగేషన్ కోసం దీన్ని మొదట రూపొందించిన విషయం ఎంత మందికి తెలుసు?

అయితే, ఈ సాధనం ప్రపంచంలో పది శాతం మంది కంటె మించి ఉపయోగించుకొన లేకపోవచ్చు. కాని ఆహారం, నీరు వంటి జీవిత మౌలిక అవసరాలు అందరికి రావాలి. భూలోకంలో వీటి కోసం గాలించే రకరకాల ఆధునిక సర్వే పరికరాలు వ్యోమ పరిశోధన నుంచి అవతరించినవే. అంగారక లోకంలో ప్రాణి కోటి కోసం గాలింపటమూ, భూలోకంలో ప్రాణి మనుగడకు కావలసిన వాటి కోసం అన్వేషించటమూ రెండూ ఒకే విధమైనవి. ఈ రెండు రకాల అన్వేషణల లోనూ ఎదురయ్యే సమస్యలు ఒకే రకమైనవి.

వ్యోమ యుగారంభంలో, భూమిపై పరిశీలన చేసే కెమెరాలు, ఇతర శాస్త్ర పరికరాలు భూలోకంలో పంటలు, నీటి వనరులు, మంచు కప్పులు, సాగర గర్భ సంపదలు వగైరాలను గురించిన సమగ్ర సమాచారం తెలిపాయి, ఇంకా తెలుపుతూనే ఉన్నాయి. ఇందు కోసం అమెరికా జాతీయ వ్యోమసంస్థ (నాసా) భూ వనరుల ఉపగ్రహాలు – ల్యాండ్ శాట్స్– ప్రయోగించింది. ఇలాంటివి రెండు ఉపగ్రహాలు భూగోళంలో ఆర్థిక వనరులకు సంబంధించిన అమూల్య సమాచారాన్ని అందించగల ఫోటోలను ప్రసారం చేశాయి. ఈ సమాచారాన్ని దాకలో ఏ దేశమైనా పొందవచ్చు. ఇప్పటికే పలు వర్ధమాన దేశాలు ఈ సమాచారం సహాయంతో తమ సహజ వనరులకు సంబంధించిన మ్యాపులను తయారు చేసుకోగలిగాయి. విమానాలద్వారా ఈ పరిశీలనలు జరిపాలంటే ఎంతో ఖర్చుచేయవలసి వచ్చేది.

ఒక ముఖ్య విషయం – కుజ లోకాన్ని పరిశీలిస్తున్నామంటే మన భూలోకాన్ని పరిశీలిస్తున్నట్లే. ఈనాడు కుజ పరిశీలనలో మనం తెలుసుకొన్న రహస్యాలు ఒకనాటికి భూ లోక వాసులకు జీవన్మరణ సమస్యలు కావచ్చు, ఈ విషయం ఆశ్చర్యాన్ని కలిగించవచ్చు. ఈ క్రింది విషయాలను పరిశీలిద్దాము.

అంగారక వాతావరణం దాలా పలచని బొగ్గుపులుసు వాయువుతో కూడినట్టిది, అతి పలచనైనది. దీని పీడనం భూవాతావరణపు పీడనంతో పోల్చితే ఒక వంతు ఉంటుందని కొన్నేళ్ళుగా మనకు తెలుసు. దీని అర్థం, కుజ వాతావరణంలో కొంచెం నీటి ఉన్నా (కుజ మధ్య రేఖవద్ద మిట్ట మధ్యాహ్న సమయంలో తప్ప మరే సమయాన ఉండక పోవచ్చు) ద్రవ రూపంలో ఇక్కడ నీరు ఉండే అవకాశంలేదు. కుజ లోకంలో మేఘాలు. ఎంతో ప్రాంతాలు ఉన్నాయి. నాని నదులు. సరస్సులులేవు. సాగరాలు అంతకంటెలేవు. అయితే, శాస్త్రజ్ఞులకు ఆశ్చర్యం కలిగించిన అంశం–అంగారకుని మించివచ్చిన కారి ఫోటోలలో ఎండిపోయిన మహానదులు, అతిపాతంపల్ల కొట్టుకుపోయిన బ్రహ్మాండమైన లోయలు కనిపించాయి. ఇప్పుడు ఆ లోకం సహారా ఎడారికంటె మించిన

(మిగతా 4వ పేజీలో)

కాటు

ఎగుమావిడి అయోధ్యారెడ్డి

కాజీపేట రైల్వే స్టేషన్!

కొద్ది సేపటిలో ఏదో రైలు వస్తే సూచనగా సిగ్నల్‌రెక్క వాలివుంది. ప్లాట్‌ఫారమ్ నిండా ఇసుక వేస్తే రాలనంతగా జనం నిలబడి రాబోయే ట్రైన్ కోసం ఆత్రుతగా నిరీక్షిస్తున్నాడు.

మరో రెండు నిమిషాల్లో రైలుబండి రాక్షసుడిలా రంకె వేస్తూ దూరంగా వున్న మలుపు తిరిగి అందరి దృష్టి పథంలోకి వచ్చేసింది. చూస్తుండగానే తన భారీ శరీరాన్ని భారంగాలాక్కుంటూ వచ్చిన రైలింజను పెద్దగా నిట్టూర్చి స్టేషన్‌లోకి వచ్చి ఆగింది. ఆగీ ఆగ డంతోనే జనం ప్రవాహంలా వచ్చి రైలును ముట్టేసారు. ఒకరినొకరు తుమ్ముకుంటూ, త్రోసుకుంటూ ప్రయాణికులు రైలు పైకెగబడ్డారు.

కొంతసేపటివరకు అక్కడకూలీల అరుపులు, ప్రయాణీకుల హడావిడి తప్ప మరింకేమీ విన్పించలేదు.

మరో పదినిమిషాల్లో రైల్లోని అన్ని కంపార్టుమెంట్లూ ప్రయాణీకులతో నిండిపోయాయి. అయినా యింకా సగం పైగానే క్రింద మిగిలిపోయారు జనం.

ఇంతలో రైలు కదలడానికి గంట కొట్టాడు. మరునిమిషంలో గార్డు విజిల్ వేసి పచ్చ జండా చూపాడు. అంత వరకూ ఆయాసం తీర్చుకుంటున్నట్లుగా వుండిపోయిన రైలింజను భారంగా నిట్టూర్చి పొగలు గ్రక్కుతూ కదల డాని కుపక్రమించింది.

అదే సమయంలో చేతిలో చిన్న ట్రంకు పెట్టెతో హడావిడిగా పరిగెత్తుకొచ్చి చటుక్కున సెకెండ్ క్లాసు పెట్టెలో యెక్కాడు చంద్రం. అతనికి దాదాపుగా ఇరవై రెండు సంవత్సరాలుండవచ్చు. కాని పరిశీలనగా చూస్తే అంత వయస్సున్నట్లనిపించదు. అతి సామాన్యమైన పాంటూ, షర్టూ ధరించాడు. లేత మొహం, ఎర్రబడిన కళ్ళు చింపిరి జుట్టు గాలికి చిందర వందరగా నుదుటను కప్పేస్తోంది.

అతని ముఖం అలసినట్టుగా వాడిపోయి వుంది.

చంద్రం ఎందుకో కంగారుపడుతూ మెల్ల మెల్లగా దూరమౌతున్న స్టేషన్ లోని మనుషులవంకా, వెనక్కిపోతున్న పరిసరాల వంకా నిశితంగా చూసి తరువాత లోపలికెళ్ళి ఖాళీగా వున్న సీట్లో ఓ మూలగా. కిటికీవద్ద ఆనుకుని కూర్చున్నాడు.

క్రమంగా రైలు స్పీడందుకుంది. మరో రెండు నిమిషాల్లో స్టేషన్ వదిలి చాలా దూరం వచ్చేసింది. అంతవరకూ ఊపిరి బిగపట్టినట్లుగా వుండిపోయిన చంద్రం తేలిగ్గా నిశ్వసించి తన సీట్లో సర్దుకుని కూర్చున్నాడు. తర్వాత మెల్లగా తలయెత్తి పెట్టెలోని ప్రయాణీకులను తేరిపార జూశాడు.

ఆ కంపార్టుమెంట్లో ప్రయాణీకులు నిండుగానే వున్నా క్రిక్కిరిసి మాత్రం లేరు.

చంద్రంకు దగ్గిరగా ఎదుటి సీట్లో కూర్చుని ఒక యువతి వార పత్రిక తిరగేస్తోంది. ప్రక్కగా ఒక మూల మూడు పాతికలు దాటిన ముసలాయన దైవకీర్తనలు కాబోలు గొంతెత్తి పాడుతున్నాడు. కిటికిలోంచి వచ్చే గాలి హోరుకు అవి సరిగా విన్పించక ఏవో గొణుక్కుంటున్నట్లుగా వుంది. మరో మూలగా కూర్చున్న ముగ్గురు వ్యక్తుల నడుమ నిరుద్యోగ సమస్య శాలూకు చర్చ తీవ్రంగా కొనసాగుతోంది. వారికి ప్రక్కగా ఒక రైతు ప్రక్కతనిలో ఆ సంవత్సరం అనావృష్టివల్ల పంటలు ఎలా నాశనమయ్యాయో విచారంగా వివరించి చెబుతున్నాడు. ఇంకా అక్కడక్కడ కొందరు రాత్రి కాలూకు నిద్ర మబ్బుతో జోగుతున్నారు.

ఎదుటి సీట్లోని యువతి మాటిమాటికి చంద్రం వైపు పరిశీలనగాచూసి చిన్నగా చిరునవ్వులు చిందిస్తూ అంతలోనే చేతిలోని పత్రికలోకి చూపులు మళ్ళిస్తోంది. ఆ యువతి కట్టూ బొట్టూ నవ నాగరికంగా వుంది. ఆమె తన వైపు చూసి నవ్వినప్పుడల్లా చంద్రం తొట్రుపడుతున్నాడు.

ఆయువతిని రాసుకుంటూ ప్రక్కన కూర్చున్న ఇద్దరు కాలేజి విద్యార్థులు కాబోలు ఇదేం గమనించకుండా "షోలే" చిత్రంలో ధర్మేంద్ర నటన గురించి ఒకరూ, అమితాబ్‌బచన్ నటన గూర్చి మరొకరూ బిగ్గరగా పోట్లాడుకుంటూ మధ్య మధ్య ఆ యువతివైపు వోరచూపులు విసురుతున్నారు.

మొత్తంమీద ఆ పెట్టెలోని ప్రయాణికులందరూ ఏదో ఒక వ్యాపకంలో లీనమై కాలాన్ని దొర్లిస్తున్నారు.

చంద్రం అందర్నీ ఓమారు చూడ్డం విరమించి తలత్రిప్పి కిటికీలోంచి బయటకు దృష్టి సారించాడు. బయట ప్రకృతి చాలా అహ్లాదకరంగా వుంది. రకరకాల వృక్షాలు అతివేగంగా వెనక్కి పరుగెడుతున్నాయ్. అక్కడక్కడ పచ్చని వరిచేలు చిరుగాలికి అందంగా తలలూపుతూ నాట్యం చేస్తున్నాయి చేలలో పని చేయడానికి కూలిజనం అప్పుడే ఏవో జానపద గీతాలు ఆలాపన గావిస్తూ వస్తున్నారు.

బాల భాస్కరుని బంగారువన్నె లేత కిరణాలు పంట చేలమీద అందంగా ప్రతిబింబిస్తూ ప్రకృతి సౌందర్యానికి మరింత వన్నె చేకూరుస్తున్నాయి.

సుందరమైన ఆ ప్రకృతి సౌందర్యాన్ని తిలకించిన చంద్రం హృదయం కాస్త తేలికైంది. అయినా ఏ మూల నుంచో అతని మనసు భారంగా నిశ్వసించింది. అతని కొక్కసారిగా తన యిల్లు గుర్తుకువచ్చి కళ్ళు చెమ్మగిల్లాయి 'ఎంత పని చేసాడుతను? కేవలం తన స్వార్థం కొరకు తన వాళ్ళందర్నీ నష్టపెట్టి ముంచాడు' తను చేసిన పని

(మిగతా 4వ పేజీలో)

భారతీయ సంస్కృతి-విశ్వజనీనత

సుచంద్ర

(దీపావళిపంచికతరువాయి)

భారతీయులకు వంతము వేదమైనట్టి వ్యాసప్రణీత భారత పరమార్థమును పరిశీలించినచో భారతీయ తత్త్వల పరమలక్ష్యము సూక్ష్మరూపమున ఒకే గీతమున గోచరించి విశ్వజనీనతకు ప్రతీకమైనది. "ఒరులేయవి యొనరించిన, నరవర అప్రియము తనమనంబునకగు దానొరులకు నవి సేయకునికి పరాయణము పరమధర్మ పథముల కెల్లన్" "యతోధర్మ స్తతోజయః అన్నట్టి ధర్మప్రవృత్తి భారత పరిణామము. ఇది యావత్ప్రపంచ సంబంధి. ఉత్తమ మానవత్వ నిరూపణకు భారత నాయకుడగు ధర్మజుని పాత్ర చిత్రమున అభివ్యక్తమై భారత పరమార్థముగ భావింపబడినది.

"ధర్మోరక్షతి రక్షితః" అన్న లక్ష్యముతో ధర్మమును రక్షించి ధర్మముచేత తాను రక్షింపబడి మోక్షప్రాప్తిని అందు కొనిన ధర్మజుడు యావత్ జనులకును శిరసావహుడు. భారతీయ తత్త్వమగు ఆధ్యాత్మిక ప్రవృత్తి కూడ ధర్మజుని స్వర్గారోహణ యత్నమున జనతను విశ్వాసపాత్రమై వెంబడించుట నాధారమున నిరూపితము. జంగమాంతరమున చెప్పవలెనన్నచో మానవుడు ధర్మము నెంత నమ్ముకొని జీవించునో అది యంత విశ్వాసపాత్రము అంతమున నాతని ననుసరించు నేవించును. ఇదే భారత సంస్కృతిలోని విశ్వజనీనత.

రమణీయమైన రామాయణ కావ్యమున జీవరాసుల ప్రవృత్తి చక్కగా విశ్లేషింపబడినట్లు తోచును. నరుడైన రాముడు వానరుల తోడ్పాటున అసురుల నిర్జించుటలోని పరమార్థమును వింగడించి చూచినచో సృష్టిలోని అల్పమానుష తత్త్వము మానుషత్వపు తోడ్పాటుచే అమానుషత్వము నంతము గావించి అతిమానుషత్వమును (దివ్యత్వము) సాధించుట సహేతుకముగ గోచరించును. లోకములోని సగటు మనిషిని అల్పమానవుగ భావించినచో ఉదాత్త చరితుడు ఉత్తమ మనుష్యుడగును. ఇరువురి సంయోగమే దివ్యత్వ సాధన మగునని దర్శనము. గీతాసారమైన "మహాజనుల నడవడి మాములు జనులకు స్మరణీయ"మన్న ధ్యేయము రామాయణకావ్యమున రస వయువీతులనమై దర్శనీయమైనది.

ఇట్టి భారతీయుల మహత్తర కావ్యములు అన్నియు విశ్వజనీన సౌరభములను వ్యాప్తముచేసినట్టివి. భవభూతి ఉత్తరరామ చరిత్రమున సీతా రాముల దాంపత్య విభూతిని మనోజ్ఞముగ చిత్రించి సృష్టిలోని స్త్రీ పురుషుల పవిత్రోన్మీలనము ధర్మమార్గగామి అని నిరూపించినాడు. దాంపత్య జీవితము భారతీయుల కున్నంత పటిష్ఠతా ప్రతిపాదకముగ తక్కిన దేశములలో నిలిచియుండదని కతమున ఉత్తరరామ చరిత కావ్యసందేశము భారతేతర దేశములకు ఉన్నత గార్హస్థ్య జీవిత విధానమైనది. అవశ్య కర్తనుడగు శ్రీరాముడు ప్రజా సంక్షేమముకొరకు అర్ధాంగి వియోగముకైనను ఈయకొనుట "నా విష్ణు పృథ్వీపతిః" అన్నట్టి ఆనాటి ప్రాయశః వ్యాప్తమైన

(మిగతా 4వ పేజీలో)



కాటు

(8వ పేజీ తరువాయి)

అవిశ్రాంత శ్రమ ఫలితమైందని తెలియదా? చంద్రం మనస్సు గతస్మృతుల్లోకి పరుగులిడింది. అలాగే సీటులో జారగిలబడి గతంలోకి వెళ్ళిపోయాడు.

చంద్రం తల్లిదండ్రులు లేని అభాగ్యుడు. చిన్నతనం నుంచి అతనిఅన్నా వదినలే తల్లి దండ్రులుగా పెంచి పెద్ద చేశారు. చంద్రం చిన్నప్పటినుంచీ చాలా చురుకైనవాడు. ప్రతిక్లాసూమంచి మార్కులతో ప్యాసవుతూ చివరకు బి.ఏ. కూడా ఫస్టుక్లాసులో ఉత్తీర్ణుడయ్యాడు. చంద్రం చదువు వెనకాల అన్నగారి ప్రోత్సాహం చాలా వుంది. శేఖరం చేస్తున్నది ఒకచిన్నగుమాస్తా ఉద్యోగమైనా, అతనికి అరడజను మంది పిల్లలు. ఎలాగో కష్టపడి చంద్రంను కూడా తన స్వంత కొడుకులానే భావించి బి. ఏ. వరకు చదివించాడు.

ఆరోజు!

బి. ఏ. పరీక్షా ఫలితాలు ప్రకటించబడ్డాయి. చంద్రం ఫస్టుక్లాసులో ప్యాసయ్యాడు. ఈవిషయం ఇంట్లో అందరినీ ఆనంద సాగరంలో ముంచెత్తింది. అన్నయ్యా వదినెల ఆనందమైతే ఇక చెప్పనలవి కాదు.

ఆనాటిరాత్రి భోజనాల సమయంలో తనకు తెలిసిన ఒకఆఫీసులో గుమాస్తా ఉద్యోగం ఖాళీగావుందనీ దానికి తాను ప్రయత్నిస్తాననీ రేపే వెళ్ళి అప్లికేషన్ పెట్టుకోమనె మెల్లగాచెప్పాడు శేఖరం.

ఆమాటతో ఉలిక్కిపడ్డాడు చంద్రం. తాను కన్న కలలన్నీ భవిష్యత్తు మీద తాను పెంచుకున్న ఆశలన్నీ పటాపంచలవుతున్నందుకు అతనిహృదయం అమితంగా ఘోషించింది. అతనికి పైచదువులు చదవాలని అంతర్గతంగా కోరిక బలీయంగా వుంది. తమ కుటుంబ పరిస్థితి అందుకనుకూలమైంది కాకపోయినా తనలో అంతర్లీనమై యున్న ఆ కోరికను మనసులోంచి నెట్టివేయలేక పోయాడు చంద్రం.

"గుమాస్తా ఉద్యోగం?" ఆ మాట అతని చెవిలో గింగురుమంటోంది. ఇక అతనికి భోజనం సహించలేదు.

"మాట్లాడవేంరా! రేపు వెళ్ళి అప్లికేషన్ పెట్టుకుంటావా?" తమ్ముని మౌనం చూసి రెట్టించాడు శేఖరం.

"క్షమించన్నయ్యా నేనా ఉద్యోగం చేయలేను. నాకు ఎమ్.ఏ. చదవాలని వుంది" అతికష్టంమీద కంఠంపెకల్చుకొని అన్నాడు చంద్రం.

ఆ మాటకు శేఖరం తమ్ముని వైపు చూసి ఉదాసీనంగా నవ్వాడు. అతనికి తెలుసు ఒప్పిస్తే చంద్రం యింకా అభివృద్ధిలోకి వస్తాడని "ఎలారా! నీకు తెలియంది కాదుగా మన కుటుంబ పరిస్థితి ఎలాంటిదో!!" తమ్ముని జాలిగా చూస్తూ అన్నాడు.

"ఎంత కష్టమైనా సరే! నేను చదువుకుంటానన్నయ్యా!" చంద్రం మాటల్లో దృఢమైన పట్టుదల అగుపించింది.

శేఖరం భోజనం ముగించి లేచాడు. చేతులు కడుక్కొని తడిచేతుల్ని భుజం మీది తుండుగుడ్డతో తుడుచుకుంటూ అన్నాడు. "చూడు చంద్రం! చదువుకోవాలనే నీ అభిలాష ప్రశంసించదగ్గదే! నువ్వు చదువుకొని పైకి వస్తే చూసి ఆనందించాలని మాకూ వుంది. కాని నిన్ను ఎం. ఏ. చదివించేంత తాహతు నాకు లేదు. ఉన్న ఒక్క ఎకరం భూమి చెల్లెలు సరోజ పెళ్ళి కోసం నీ యిష్టం మీదనే అమ్మేశాను. డబ్బు మొత్తం ఐదువేలు రేపు సిల్కూ సరోజ పెళ్ళివారి కందజేయాలి. ఇటువంటి పరిస్థితిలో నువ్వు చదువుకోవడం భావ్యంకాదనినాఅభిప్రాయం. బాగా ఆలోచించు. ఆపైన నీయిష్టం!" అలా అని బయటకు వెళ్ళిపోయాడు శేఖరం.

అన్నగారి మాటల వెనకాల వున్న పరిస్థితుల్ని గ్రహించిన చంద్రం హతాసుడైపోయాడు. ఇక రాత్రంతా నిద్ర పట్టలేదు. భవిష్యత్తుపై అతడు కన్న రంగురంగుల స్వప్నాలన్నీ ఆదిలోనే కరిగిపోవడం సహించలేక పోతున్నాడు. పై చదువులు చదవాలనే కోరికను ఎంతగా అణచిపెడదామన్నా అతనికి సాధ్యం కావటంలేదు. నిస్పృహగా పక్కమీద అటూయిటూ దొర్లాడు.

"సరోజ పెళ్ళికని పొలం అమ్మి తెచ్చిన ఐదువేలు తీసుకొని పారిపోతే!! కానెక్కడైనా హాయిగా చదువుకో వచ్చు." చటుక్కున చంద్రం మదిలో ఈ యోచన మెదిలింది. మరుక్షణం అతని ఆలోచన అంతరంగంలో ఘర్షణ రేపింది.

'తానా ఐదువేలు తీసుకొని పారిపోతే ఇంకేమైనా వుందా? అన్నయ్యా వదినలు దిగులుతో కృంగిపోతారు. సరోజ తన పెళ్ళి తప్పిపోయినందుకు ఏదైనా అఘాయిత్యానికి సిద్ధపడవచ్చు' తిరిగి అతనిలో యేదోతెలియని నిర్లిప్తత ఆవహించింది. అతని మేధస్సులోకి వెను వెంటనే మరోయోచన వచ్చింది. "కానీ డబ్బుతో యూనివర్శిటీ ఫీజు చెల్లించి బట్టలవరైరాలు కుట్టించుకుంటే చాలు! ఆతర్వాత ప్రభుత్వం తనకు తప్పకుండా స్కాలర్‌షిప్ నిస్తుంది. మహా అయితే తన చదువు రెండేళ్ళు అంతేగా! ఎం.ఏ పూర్తిచేస్తే తన కెట్లాగూ ఉద్యోగం దొరుకుతుంది. ఈలోగా అన్నయ్యను దిగులుపడవద్దని ఉత్తరం రాస్తే సరిపోతుంది.'

చంద్రాన్ని ఏదో మొండి పట్టుదల వెన్నుతట్టింది. చివరకు తన భవిష్యత్తునుగూర్చినవ్యామోహంలో ఇంట్లోంచి డబ్బు తస్కరించడానికే నిశ్చయించుకున్నాడు.

ఆరోజు పొలం అమ్మిన డబ్బు అన్నయ్య తెచ్చి వదినచేతి కిచ్చాడు జాగ్రత్త చేయమని. ఆమె దాన్ని యెక్కడదాచిందో తనకి తెలుసు. దేవుని గదిలో వేంకటేశ్వరుని విగ్రహంచాటున చిన్న చెక్కపెట్టెలో వుందా డబ్బు.

కర్తవ్యం భుజంతట్టగా కార్యదీక్షతో లేచాడు చంద్రం. చప్పుడు కాకుండా గదిలో ప్రవేశించి డబ్బు తీసుకున్నాడు చంద్రం బయటకు వస్తూ ఒక్కసారి అన్నా వదినలవైపు చూశాడు.

నిత్యజీవిత పోరాటంలో అలసిపోయి గాఢనిద్రాపరవశులైన ఆ దంపతుల వదనాలు నిర్మలంగా వున్నాయి. పాప జీవితపు బంగారు కలల్లో తొంగిచూస్తోంది చెల్లెలు సరోజ. ఆ మధుర స్మృతుల తాలూకు చిరునవ్వు పెదవుల మీద మెరుస్తోంది. ఇవేవి చంద్రం పట్టుదలను ఆరికట్టలేకపోయాయి.

ఐదువేల రూపాయలతోనూ, తన బట్టలు, పుస్తకాలు, సర్టిఫికెట్లు గల పెట్టెతోనూ రాత్రికి రాత్రే బయలుదేరి రెండుమైళ్ళదూరం నడిచి స్టేషన్ చేరుకున్నాడు చంద్రం. తెల్లవారేంతవరకూ తనను ఎవ్వరూ చూడకుండా జాగ్రత్తగా స్టేషన్‌లో గడిపి ఉదయం ఏడుగంటల ట్రెయిన్ యెక్కాడతను.

* * *

గతమంతా ఒక్కసారి చంద్రం కళ్ళముందు గిఱ్ఱున తిరిగి ఒక్క క్షణం అతన్ని వివశుణ్ణి చేసింది. అతనిహృదయము మూగగా మూర్ఛిల్లింది. ఛుక్... ఛుక్ మంటూ రైలుబండి చేస్తున్న లయబద్ధమైన చప్పుడు అతన్ని జోకొట్టినట్టు అన్పించి క్రమంగా నిద్రాదేవత వాడిలో వాలిపోయాడు చంద్రం.

* * *

అలా ఎంతసేపు పడుకున్నాడో అతనికే తెలియదు. అకస్మాత్తుగా భుజం మీద చేయివేసి ఎవరోకుదిపినట్లయి చటుక్కున కళ్ళు తెరిచాడు.

"టికెట్ ప్లీజ్!"

గంభీరంగా, అధికారస్వరంతో అడుగుతూ నిలబడియున్న టికెట్ కలెక్టర్ ఎదురుగా కన్పించాడు చంద్రానికి.

పూర్తిగా మేలుకున్న చంద్రం ఆత్రంగా టికెట్ కోసం జేబులో చేయి దూర్చాడు. అంతే!

ఒక్కసారిగా అదిరిపడ్డాడు. అతని నవనాడులు కృంగి పోయాయి. ప్రపంచము అకస్మాత్తుగా తలక్రిందులై తానెక్కిన రైలు అగాథంలోకి పడిపోతున్నట్లుగా ఫీలయ్యాడు. కాస్సేపటివరకతనికి కత్తిరించబడిన తన జేబు మినహా ఏమీ అగుపించలేదు. సీటు క్రిందికి కంగారుగా తొంగిచూసాడు. అడీలేదు.

చంద్రం ముఖంలో రక్తం ఒక్కసారిగా ఇంకి తెల్లగా పాలిపోయింది.

"సార్! నాజేబు...నెవరో కత్తిరించారు. నా డబ్బు...నా పెట్టె...అన్నీ పోయాయిసార్!!" కంపిస్తున్న గొంతుకతో అరిచాడు.

ఒక్కసారిగా కంపార్టుమెంట్లో కలకలం చెలరేగింది. కంగారుగా ఎవరి సామానులు వాళ్లు జాగ్రత్తగావున్నాయో లేదో చూసుకుంటున్నారు. అంతా గందరగోళం.

టి. సి. విసుగ్గా నుదుటు చిట్లించాడు. "మిస్టర్! వేషాలు మాని ముందు టికెట్ చూపించు. టికెట్ లేకుండా ప్రయాణం చేసింది కాలక ఇదో నాటకమా."

కటువుగా అన్న టి. సి. మాటలకు దీనంగా తలెత్తి పెట్టెలోకి చూసాడు చంద్రం. కంపార్టుమెంటు మొత్తం మీద తానంతక్రితం చూసిన ఒక్క ముఖం కన్పించలేదతనికి. అంతా కొత్తవాడు. ఎవర్ని అడగటానికీ వీలు లేకపోయింది. ఏమిచెయ్యాలన్నా శక్తి లేకుండాపోయింది చంద్రంలో.

"సార్! నా మాట నమ్మండిసార్! నేను టికెట్టు కొన్నాను. నా వద్ద ఇంకా ఐదువేల రూపాయలు కూడా వుండేవి సార్!... నా డబ్బు నా పెట్టె అన్నీ పోయాయ్. జేబు నెవరో కత్తిరించారు. కావాలంటే ఇదిగో చూడండిసార్!!" ఈ మాట అతికష్టంగా అంటూ ఏడ్చేశాడు చంద్రం.

చంద్రం మాటలకు టి.సి. హేళనగా నవ్వాడు. "నీ వెధవ ముఖానికి తోడు ఐదువేల రూపాయలు కూడానా! నీలాంటి దొంగ ముఖాలను పూరికే వదలగూడదు. నడు స్టేషన్‌కి" హూంకరిస్తూ మెడపైన చెయ్యివేసి ముందుకు త్రోశాడు.

అంతలోనే రైలు యేదో స్టేషన్‌లో ఆగింది. పెట్టిలోని ప్రయాణీకుల్లో కొంతమంది గబగబా దిగిపోయారు. ఎవ్వరూ చంద్రం విషయంలో ఇదేమని ముందుకు రాలేదు.

"ఊఁ! యింకా చూస్తావేం? నడవరా ఫూల్!!" చంద్రం చెబుతున్న మాటలేవీ విన్పించుకోకుండా టి. సి. అతన్ని బయటకు లాక్కుపోయాడు.

"ఛీ...ఛీ! ఇటువంటి చీడపురుగులున్నంతకాలం మన రైల్వే డిపార్టుమెంటు బాగుపడదు. ఏకీలుకాకీలు విరిచి పారెయ్యాలి దొంగ వెధవలను" ఒక పెద్దమనిషి గాండ్రించి కిటికీగుండా ఉమ్మేస్తూ కోపంగా అన్నాడు.

"అంతా కలికాలం! ఈరోజుల్లో ఎవర్ని నమ్మాలో-ఎవర్ని నమ్మకూడదో తెలియడంలేదు." ఊడిపోతున్న జుట్టు ముడివేసుకుంటూ అన్నాడొక వేదాంతి.

"వాడి ముఖం చూసి నేను ముందే ఊహించాను. ఈ రంగంలో అందెవేసిన చెయ్యి అని. డర్టీ క్రీచర్!!" మాటల్లోనికసినంతా ముఖంలో చూపిస్తూ అసహ్యించుకున్నాడో సూట్‌వాలా.

రకరకాల వ్యాఖ్యానాలు వింటూ దైన్యానికి మారు పేరులా టి.సి. వెంట దిగాడు చంద్రం. స్టేషన్‌లో వున్న పోలీసులను పిల్చి గండార్విన్ని అప్పగించి వారితో ఏదో చెప్పి టి. సి. వెళ్ళిపోయాడు.

చంద్రం నిర్జీవంగా శూన్యంలోకి చూస్తున్నాడు. తనను ఘోరంగా కాటేసిన విధిని తలుచుకున్నాడు.

అతని జ్ఞాపకాల తెరలమీద వరుసగా అన్నయ్యా! వదిన సరోజా సాక్షాత్కరింపసాగారు.

"ఇంకా నిలబడతావేంరా గాడిద కొడకా! పద!!" అన్న పోలీసు పరుషనలోపాటు వీపులో బలంగా పడిన లాఠీ దెబ్బల కులిక్కిపడుతూ ముందుకు అడుగువేశాడు చంద్రం.

దగా పత్రాలు

(8వ పేజీ తరువాయి)

సుజాత పలకలేదు.

మెల్లిగా లేవనెత్తి రెండు చేతుల్లో పట్టుకుని, తన రూమ్‌లో తన మంచం మీద పడుకోబెట్టి దుమాలు తడిపి ముఖం అద్దసాగాడు.

శుభ వచ్చి "ఏమిటి మామయ్యా!" అంది భయంగా.

నిజం చెప్పలేక "ఏమోనమ్మా నడుగా పడిపోయిందిం రామన్నసిపంపించి మెడికల్ బెస్ట్ తెమ్మని కంపౌండర్‌తో చెప్పమను. నాడి మామూలుగా ఉంది. మనిషి ఎందుకలా అయిందీ? కంపౌండర్ రాగానే వరసగా నాలుగింజక్షన్లు చేసేడు.

"శుభా ఈవిడని చూస్తూండు వీళ్ళింటికి ఫోన్ చేస్తాను" అంటూ హాల్లోకి వచ్చేడు. నెంబర్‌చూసి డయల్ చేసేడు. అవతల మామ్మగారు వరలక్ష్మి ఫోన్ రిసీవ్ చేసింది.

వివరంగాచెప్పి తొందరగా రమ్మని ఫోన్ పెట్టేసేడు. ఏదో అనుమానం కలిగి నిస్సంకోచంగా సుజాత హేండ్ బ్యాగ్ తెరిచాడు. అందులో అందమయిన యువకుని ఫోటో దానివెనకాల "ప్రేమతో రామ్" అని రాసిఉంది.

శుభ వెనకాల నిలబడి మామయ్య, ఈయన అంటూ ఆగిపోయింది.

ఈలోగా టాక్సీ ఆగడం వరలక్ష్మి గారు రావడం జరిగాయి.

"నమస్కారం! అన్నాడు శ్రీధర్.

"అసలేమయింది బాబూ? ఏది మా సుజా?" అందామె ఆందోళనగా.

ఆగదిలోఉంది. రామకృష్ణ మా శుభ భర్త అనగానే అలా జరిగింది; అనుమానంలోంచి ఆవిడ బేగ్ చూడగానే రామకృష్ణ ఫోటో దొరికింది—" అన్నాడు శ్రీధర్.

"ఏమిటి వీడు ఈ బంగారుతల్లికి మొగడా? నా సుజాతకి అన్యాయంచేసి అవసుధని వద్దోసుకున్న కృష్ణవర మాత్మురా నాయనా?—

"ముందు నా తల్లిని చూపించుఅంది ఆత్రంగా.

"రండి! అంటూ రూమ్‌లోకి తీసికెళ్ళేడు. మగతగా నిద్రపోతోంది.

"మాఅనుపమదాకా రాసీకండిబాబూ ఏదోసాకుతో మెలకువరాగానే పంపించు అంతగా అవసరముంటే శుభని పంపించు నేనేవస్తాను" అంటూ అదే టాక్సీలో ఆమె వెళ్ళిపోయింది. సుజాత ప్రక్కనే నిస్సంకోచంగా కూర్చున్నాడు శ్రీధర్. తనగదిలో తనమంచం మీద తన అవరంజబొమ్మ సజీవంగా, శాశ్వతంగా ఉండాలని కోర్కె అంతరాంతరాల్లో!.

మగతగా చూస్తూ కళ్ళు తెరిచింది సుజాత. చుట్టూరా కలయచూసింది.

"ఎలా ఉంది?"—శ్రీధర్ అడిగేడు.

నీరసంగానవ్వి "సారీవర్‌డిస్ట్రబుల్"—అంది.

"మీరూ డాక్టర్ కదా? అంతగా చలించిపోయి పడిపోతే ఎలా? సమయానికి నేను లేకపోతే—

కళ్ళు మూసుకుంది జవాబీయలేదు.

శుభ హార్లిక్స్ తీసుకొచ్చింది: నెమ్మదిగా ఆమెని లేవనెత్తి అందించేడు శ్రీధర్. మౌనంగా తాగేసి గ్లాసందించింది.

"సారీ! శుభా! రామకృష్ణ మీ భర్త అని నాకు తెలియదు"—

"ఎందుకవన్నీ తేకెరెస్ట్" గదమాయించేడు శ్రీధర్.

"సంవత్సరాల నుంచి నేను పడే మూగవేదన ఇలానయినా శుభని విననీయండి. నన్నాపకండి డాక్టర్ చెప్పుకుంటే నాకు రిలీఫ్‌గా ఉంటుంది." అర్థించింది కన్నీటితో "తనొక ఇంజనీరునని మాదూరపు బంధువుననే వరసతో మా ఇంట్లో ప్రవేశించి నన్ను పెళ్ళి చేసుకుంటానని వెంటపడేవాడు. నా స్నేహితురాలు దేవతలా కాపాడి నా హద్దులు దాటనీయలేదు. వసుధఅనే ఆవిడతో ఈనాటికీ కనిపిస్తూఉంటాడు. నాకు జరిగిన అన్యాయానికి రివెంజి తీసుకొనే తరుణం ఈ నాటికి దొరికింది, రామకృష్ణ నెలాగయినా పట్టుకుని శుభకి సంతస్మి అప్పగించాలి అనాదే నాకు మనశ్శాంతి" అంది కన్నీటితో.

నిరుత్తరుడయి విన్నాడు శ్రీధర్.

తొణక్కుండా విన్నది శుభ.

"నీ తప్పేముంది? ఉరకలు వేసే వయసులో నిజానిజాలు తెలుసుకోకుండా మనసిచ్చేవ్! మనిషెటువంటివాడో తెలిసేక దూరంగాఉంచేవ్. ఎంతటిఉన్నతురాలివి కాకపోతే నిజాన్నింతగా నిర్భయంగా చెప్పగలవ్ సుజా! లే ఇంట్లో డ్రాప్ చేస్తా" లేచి ముఖం కడుక్కొని శుభ తెల్లటి చీరకట్టుకుంది. ఫ్రెష్‌గా ఉన్నా ముఖం వాడినటు కనిపించింది శ్రీధర్‌కి.

టాక్సీలో ఆమె పక్కనే కూర్చుని చనువుగా భుజం చుట్టూ చేతులేసి "ఒక్కమాటిస్తావా మనస్ఫూర్తిగా" అన్నాడు.

"తప్పకుండా" అంది సుజాత

"ఈ ఒక్కరోజుకి నీఆలోచనలన్నీ నాకిచ్చేసి ఈ మాత్ర వేసుకునిహాయిగా నిద్రపో! ఉదయమే హాస్పిటల్‌కి మామూలుగా రావాలి"

"అలాగే"

అమాంతం ఒక్కసారి గుండెలమీదుగా లాక్కుని "మైస్వీట్ మైసుజా" అంటూ వదిలేసేడు.

ఇంటిముందు టాక్సీ ఆగింది.

వరలక్ష్మిగారు గేటుదగ్గిరనిలబడి ఉన్నారు.

"ఇదుగోనండి! మీ సుజాత" వస్తానంటూ వెనక్కయినా తిరిగిచూడకుండా అదేటాక్సీలో వెళ్ళిపోయాడు.

"రా అమ్మా! అంటూ సుజాతని లోపలికి తీసుకుని వెళ్ళిందిమామ్మ వరలక్ష్మి.

యాంత్రికంగా ఆమెవెంట నడిచింది సుజాత. భోజనంచేసి స్లీపింగ్‌పిల్ వేసుకుని నిద్రపోవడానికి ప్రయత్నించింది. నిద్రావస్థలో శ్రీధర్ స్పర్శ కలవరపాటు కలిగిస్తోంది. అతను కనిపిస్తే బాగుండుననిపించింది. మాధవీలతలా అతన్ని అల్లుకుపోవాలనే కాంక్ష బలీయమైపోయింది. ఒకసారి అయినా ఆకుసుమం పరిమళించాలనిపించింది.

మరోక్షణంలో!

ఛీ! ఏమిటి విపరీతపు టాలోచనలు. శ్రీధర్ తనవాడవడం కలలోమాట. వాస్తవికంలో అసాధ్యం.

మెల్లిమెల్లిగా నిద్రలోకి జారిపోయింది. అనిద్రలో కల! బంగారు కల! తనూ శ్రీధర్ కాశ్మీర్. కన్యాకుమారి అందులతీరాన! అనురాగాల సంగమం!

తెల తెలవారిపోయింది.

నిద్రలేచి అద్దంలో ముఖం చూసుకుంది. వెలిగిపోతుంది. రాత్రి తీయటి కల ఇంకా వెన్నాడుతుంది!.

ఫ్రెష్‌గా ముస్తాబయి టేబిల్ ముందు కూర్చుని లెటర్‌హెడ్ పెన్ తీసుకుంది.

"డియర్ రామకృష్ణా!

నేను నీ సుజాతని! పసిడి రెక్కలు విసిరి కాలం పారిపోయింది. కాలంతో పాటు మనసూ మారింది. నిన్నొకసారి కలుసుకోవాలి. చాలా అర్జంట్! డాక్టర్ శ్రీధర్‌గారి దగ్గర అసిస్టెంటుగా ఉంటున్నాను. అతను పన్నెండుగంటల ప్రాంతాల్లో ఉండడు. నిస్సంకోచంగా నువ్వు నాదగిరికి రావచ్చు. మామూలుగా రా! నీ సుజాత కోరిక కాదనవని నాకు తెలుసు—నీ సుజా.

ఉత్తరం మడిచి హేండ్‌బేగ్‌లో వేసుకుని బయలుదేరింది. కంపౌండరుని పిలిచి ఎలక్ట్రిసిటీ ఆఫీసులో అసిస్టెంట్ ఇంజనీర్ రామకృష్ణ కివ్వమని చెప్పి శ్రీధర్ ఇంట్లోకి వెళ్ళింది.

క్లుప్తంగా వివరాలు శ్రీధర్‌తో చెప్పింది.

కంపౌండర్ గంటలోవచ్చి "అటువంటి పేరున్న ఇంజనీరు ఎవరూ లేరని క్లర్కుగా ఒకతను రామకృష్ణ ఉండేవాడని అతనూ వెళ్ళిపోయి చాలాకాలమయిందని చెప్పేరని" చెప్పేడు.

షాక్‌తగిలిందిసారి సుజాతకి చాలుగా విన్న శ్రీధర్ నిట్టూర్పువిడిచి వెళ్ళిపోయాడు. కాసేపటికి మళ్ళీవచ్చి "డాక్టర్ సుజాతా! కేవలం యాంత్రికంగా పనిచేయి. ఎవరి జీవితాలనో బాగుచేయాలని రామకృష్ణ పరమహంసలాగా ప్రవర్తించకోకు. ఇది నాఆర్డర్! శుభ అంటావా? "లలాటరేఖ" అంతే కొందరి జీవితాలు! "గో ఎహెడ్"— గదిలోంచి వెళ్ళిపోయాడు శ్రీధర్.

సుజాతా! నీ జీవితం గురించి ఏమిటాలోచించేవ్? శ్రీధర్ అడిగాడు.

"నర్సింగ్‌హోమ్ ప్లాన్ చూసేరు కదూ? త్వరలో తయారవబోతుంది.

"పెళ్ళి చేసుకోవా?"

"నన్నా పెళ్ళా? ఎవరు చేసుకుంటారు డాక్టర్?"—

పగలబడి నవ్వింది.

"నేచెప్పే మాటలు సావధానంగా విను. త్రోవంట నడిచి పోతూంటాం. కనిపించిన గులకరాయినల్లా ఏరి జాగ్రత్తగా పట్టుకోవడం మానవనైజం తీరా దాన్ని పరిశీలించిచూస్తే ఎందుకు పనికిరాని గులకరాయి మాత్రమే అవుతుంది. ఒకోసారి దానిని ఖరీదయిన మేలిమిజాతి రత్నంగా పోల్చుకుంటాం దాన్ని సానబట్టే విధానం మనకి తెలియదు. చివరికి ఏది ఏమయితేనేం? ఆ గులకరాళ్ళ రత్నాల వలన వంటరిజీవితాలకి ప్రయోజనం శూన్యం!—" "కొన్నిమాటలు కొందరి పెదవులు మాత్రమే చెప్పగలవ్!

పెయింటర్ బొమ్మలేస్తాడు. లాయర్ న్యాయం చెప్తాడంటారు. డాక్టర్లు వైద్యమేచేస్తారు. ఆడది అతదానిలా మొగవాడు మొగవాడిలా ఉండాలి. స్త్రీ ఎన్నటికీ తన స్త్రీత్వం. పోగొట్టుకోకూడదు. మైడియర్ డాక్టర్ నేను శరత్ పార్వతిని కాను మాటలలో నెమ్మదిరేపి నా కళ్ళల్లో చూసుకోండి సుజా అంటూ వెనక్కి చూడకుండా ఒక్కవరుసలో వెళ్ళిపోయింది.

పున్నమినాటి చంద్రుంలా పొంగింది శ్రీధర్ హృదయం.

తేలి డాన్స్ చేయాలనిపించింది. ఏవో, ఏవో, చేయాలనిపించింది.

(ఇంకా ఉంది)

భారతీయ సంస్కృతి-విశ్వజనీనత

(8వ పేజీ తరువాయి)

ప్రజాస్వామిక విలువల దృష్టాంతము కావచ్చును.

సంస్కృత కవితా సార్వభౌముడైన కాళిదాసు తన రఘువంశ, కుమార సంభవ కావ్యములందు ప్రత్యేకించియును భారతీయ సంస్కృతిని మేలుకట్టిన మహామహుల ప్రత్యేకము గాంచినాడు. అట్లే బాణుని కాదంబరి కావ్యములోని, కపింజలుడు, పుండరీకుడు ఇత్యాది మహామునుల పాత్ర నిర్మాణము మన నిడివిలకు మనుగడలకు ప్రతిబింబ ప్రాయమైన పరమ ప్రమాణమూర్తుల చిత్రించవలెననెడి మహాకవుల లక్ష్యము లకు, నిదర్శనము కనుకనే తత్త్వవేత్తయగు రాధాకృష్ణ పండితులు పరిపూర్ణత నందుకున్న మానవోత్తములు తక్కిన వారికి మార్గదర్శకులు కాగలరనినుడివినారు. మన కావ్యవాఙ్మయములోని శ్రీరామ, ధర్మజ, దుష్యంతాది, మహోదాత్త మనీషులు సర్వదేశ సౌభాగ్యము లకు సన్నిధులు.

సంస్కృతికి మూలకందమయినట్టిది మతము. భారతీయ హిందూమతముకూడ సంకుచితమైనట్టి కేవల మత వ్యాపకమైనట్టి సిద్ధాంతముల నెన్నడును తెలుపలేదు. మన మతములోని విశ్వజనీనతా వ్యక్తత్వమును ప్రొఫెసర్ ఆర్నాల్డ్‌వంటి పాశ్చాత్య విమర్శకవర్యులు ఇట్లు శ్లాఘించిరి "స్థిర మానవత్వ తత్త్వముగల భారతీయ మతసంబంధ భావన విశ్వైక కుటుంబము అవశ్యకమని భావించు నేటి దినములలో సర్వదా అనుసరణీయము, సంఘజీవిగా మనుగడ సాగించ నిశ్చయించు మానవునికి మోక్షమార్గము హిందూమత సంస్కృతియే".

యావత్ప్రపంచ చరిత్రను తిరుగవైచి చూచినను తక్కినమతములు వ్యాపించినంతగా మన మతము మన పొలిమేరలు దాటి ప్రాకలేదు. మత రాద్ధాంతములు పరమత ద్వేషము మచ్చునకైన కానరించని మనమత సౌమనస్యము యిందులకు కారణము పైపెచ్చు మన మతము వివిధ జాతి మతములతో పొత్తులుకలిపి విశ్వకళ్యాణమునకు ఉపకరించినట్లు చరిత్ర విదితము గావించును. గ్రీకు చరిత్రకారులుకూడ హిందువుల సహన భావనగూర్చి సత్యనిష్ఠను గూర్చి సరసముగ వ్రాసియున్నారు. ప్రాచీన కాలమున భారతీయులు సర్వసౌభ్రాతృత్వము కలిగియుండిరి. న్యాయసంబంధమైన కేసుల కతీతముగ తమ పక్షపక్షమును ప్రకటించుచుండిరి ఆ నాటి భారతీయులు తమ యిండ్లకు తాళములు వైచుపద్ధతినికూడ తెలియదని నిష్పాక్షికులైన గ్రీకు చరిత్రకారుల వ్రాతలనుబట్టి. మన మెరిగిన దానికన్న మిన్న నిత్యసత్య వచనమైన నన్నయభట్టు తన భారత గ్రంథమున నాటి సామాజిక జీవనమును తెలుపుచు పంచ భూతములు, సూర్య చంద్రులు, రాత్రింబవళ్ళు, నరుని చర్యలకు సాక్షీభూతములుగ నుండగ ఆతనాత్మ వంచన గావించుకొనలేడని చెప్పుట. మనవారి సమదర్శనమునకు తార్కాణము, కావుననే భారతీయ చక్రవర్తి యెప్పుడును విదేశ దండయాత్రలు సాగించినట్లు, యితర మత ధ్వంసము కావించినట్లు గోచరింపదు. ఈ విధముగ మనకావ్య వాఙ్మయ మతములు సంస్కృతి బీజముల స్థాపించి అందుండి ఉద్భవించిన మన సౌరభములనువిశ్వజనీనముగుబాంపజేసినవి దేవుని పుట్టినిల్లు, ధర్మమునట్టిల్లునైన భారతదేశ వాఙ్మయము సందంతటను విశ్వజనీన సంస్కృతి విశేషములు వెల్లివిరియుచునే యుండును. మానవుని బహిరంతర మార్గములను వికసింపచేయు ఆది భౌతిక జీవితార్థమును వెలిగించునట్టి విజ్ఞాన పీఠములు భారతదేశమున నాడే స్థాపింపబడి సర్వ ప్రపంచ మార్గదర్శక మయ్యెను. ఋషివాటికల గురుకులములలో, తక్షశిల, నలంద, విక్రమశిల మున్నగు విశ్వవిద్యాలయములలో లౌకిక పారలౌకిక కళాశాస్త్రములన్నియు మహావేత్తలచే ప్రవచింపబడి విజ్ఞాన మహాపదమున నాడి భారతదేశము సుదూరగామియై వత్ప్రపంచమునకును తన సహృదయ సందేశము నందించెను. 'వివిధ దేశాగతులైన విద్యార్థులు మన దేశమునందలి సుస్థిర విద్యాపీఠములను చతుర్వేదములు, షడంగములు, షడ్దర్శనములు,' చతుష్షష్టి కళలు, యుద్ధతంత్రములు యిత్యాది విద్యల నభ్యసించి భారతీయ విశ్వజనీన సంస్కృతిని పఠన పాఠనముల నుంచెడివారని చారిత్రక ప్రతీతి.

అశోకుని బౌద్ధమత ప్రచారమువలన భారతీయ సంస్కృతికూడ బర్మ, సిలోన్ థాయిలండ్, కంబోడియ, జావా మలేషియా, జపాన్ మున్నగు దేశములకు వ్యాపించి శివాలయ బౌద్ధ స్థాన రూపములతో ఆయాదేశ ప్రజల వదనములలో నేటికిని భారతీయ సంస్కృతి నిలచి యున్నది. ప్రాచీన కాలమున విజ్ఞానార్జన కొరకై భారతీయులెవ్వరును విదేశ యాత్రలు జరిపినట్లు దృష్టాంతములు గోచరింపవు. ఇదియే యావత్ ప్రపంచమున మన సంస్కృతి వ్యాపకత్వ వైశిష్ట్యతకుచక్కనినిదర్శనము.

రెనీగ్రేసెట్ అను విదేశీయుడు తన "పాశ్చాత్య నాగరికత" అను గ్రంథమున "భారత దేశము యావత్ప్రపంచ మత, కళావాఙ్మయములపై తన ఆధ్యాత్మిక సంస్కృతి చిహ్నములను గాఢముగ ముద్రించిన"దని నుడివినాడు విదేశములలోకూడ సంస్కృత విద్యాపీఠములుండుట, విదేశ ప్రభువులకు భారతీయ నామము లుండుట, ఇండోనీషియావంటి విదేశములలో భారతైతిహ్యములు మిక్కిలి వ్యాప్తిలో నుండుట విదేశములలోని భారతీయ సంస్కృతి ప్రభావమునకు ఉపలక్షము ఇంకను సుమాత్రా ద్వీపమునందలి నృత్యకళ ఫిలిప్పైన్స్ నందలి లేఖన విద్య, కంబోడియాలోని శబ్ద న్యాయశాస్త్రపు పోకడలు, అచ్చటి ఆలయ శిల్పకళా విన్యాసములు భారతీయుల మనోవాసనాసం జనితములే. మనజాతిని నిర్మాతయగు నెహ్రూజీ ఒక పాశ్చాత్యుని అభిప్రాయముగ మన సంస్కృతి శక్తిమునుగూర్చి వివరించుచు "విశ్వైక కుటుంబ నిర్మాణ స్థాపనకు భారతీయులకున్నంతఅర్హతాధికారము వేరు వారికిలేవు భంగ్యంతరముగ విశ్వ మానవ సహజ కల్యాణమునకు భారత సంస్కృతి అంకితమయినట్టిది. అన్న భావన ద్వారా కనుగు ను. ఒకేమాటలో చెప్పవలెనన్న ఉన్నత మానవత్వమే భారత తత్త్వమనిభావింపనగును" అని వక్కాణించినారు.

నాటినుండి నేటివరకు మనదేశము నపేక్షించి వచ్చిన విజాతీయులలో సంస్కృతిని కైవసముచేసుకొన్నవారు కొందరును, భౌతికైశ్వర్య సంపదల దోచుకొన్నవారు కొందరు. మరి కొందరు గ్రీకులు, అరబ్బులు, పారశీకులు, మహ్మదీయులు, ఆంగ్లేయులు మొదలగు విదేశీయులు మన సంస్కృతి సంపన్నతలను సమబుద్ధితో సాధించుకొనిరి. మరి కొందరు ప్రబుద్ధులు మన విద్యలను తమవిగా ప్రచార మొనర్చుకొనిరి. అరబిక్ అంకెలు, దశాంశ పద్ధతి, రసవాద విద్య, సమ్మోహినీ వైద్యము (హిప్నాటిజమ్) ఇత్యాది మన విద్యలను తమవిగా భావించిన విజాతీయుల సమదర్శన సహనములు మెచ్చుకొన దగినట్టివి. విల్‌డ్యురాన్టు వంటి పాశ్చాత్య ప్రాజ్ఞులే ఈ విషయము నంగీకరించిరి.

అధునాతన యుగమునకూడ వివేకానందుడు, ఠాగూర్, గాంధీ మహాత్ముడు అరవిందుడు మున్నగు మహామహుల వలన విదేశములలో మన సంస్కృతి విశిష్టత వెల్లడియై విశ్వజనీన భావనకు ప్రోది అయినది. అమెరికా దేశము నందలి భారత సంస్కృతి వారసత్వమునుగూర్చి, భిఖుచమన్‌లాల్ వంటి మనస్వులు పరిశోధనలు సల్పుట, ఎమర్సన్, విట్‌మన్‌వంటి కవుల భారతీయ వేదాంత వివేచనము మన సంస్కృతి గౌరవమే.

"రత్నముల ప్రక్కన రాళ్ళుండునట్లు మన సంస్కృతికి మన కారణమునసే అప్పుడప్పుడు కాలగతిలో క్షతి కూడ కల్పించుట నేటిరీతి. భారతీయుల కీలుల మాతృదేశద్రోహులు, మన పాశ్చాత్య మానస పుత్రుల భావదాస్యము మన సంస్కృతి ప్రవాహము ఎడనెడ అరికట్టుచున్నను, భారతవిమ్మత్ కాల సంఘర్షణలో వర్తమానము నలుగుచున్నను మన సంస్కృతీరుకి ఉత్తమ సస్యము ల పండించుచునే యుండును. మహర్షుల ధర్మబోధలు, మహాకవుల రసాభిషేకములు గత కాలపు సంపదలియ్యును అవి అక్షర ప్రాయములై యావత్ జనులకు భక్తి ముక్తులనిచ్చు ననుటలో సందియము లేదు. అత్యున్నత స్థితిలో వైజ్ఞానిక శాస్త్రాభివృద్ధి జరుగుచున్న ఈ దినములలో ప్రాచీన భారతీయ సంస్కృతి ప్రదర్శనయేల? యన్న, కుశంకలు వేయు కుజనుల మనోవికాసమునకే యిది అని ప్రత్యుత్తర మీయవలెను. తత్త్వవేత్తయగు రాధాకృష్ణన్ పండితుడు అను విభజనము ఎన్నిరీతుల జరిగినవో మానవ మస్తిష్క విశ్లేషణము అన్నిరీతుల జరిగిన కతమున శాస్త్ర విజ్ఞానము జీవభక్షణకే వినియుక్త మగుచున్నదని ఆవేదన పొందిరి. కాని నేటి శాస్త్ర విజ్ఞానము విశ్వమానవ కల్యాణ కామన లక్ష్యముగ సాగినపుడే భారతీయ సంస్కృతి సార్థకమగును. అంత వరకును పరమాణువున పరమాత్మను దర్శించిన భారతీయ సంస్కృతి విశ్వజనీనమై వ్యాప్తము కావలసిందే.

"లోకాస్సమస్తా సుఖినోభవంతు."

Indian Airlines

హైదరాబాద్

ప్రాప్‌వేలం అమ్మకం

మేనేజర్-స్టోర్స్ అండ్ పర్చేజ్, ఇండియన్ ఎయిర్‌లైన్స్, హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్, హైదరాబాద్-500016 వారు తమవద్ద "యథాస్థితి పద్ధతి" పైన దిగువతెల్పిన వస్తువులను 1976 అక్టోబర్ 28వ తేదీ గురువారం రోజు ఉదయం 10-00కు బహిరంగ వేలంలో అమ్మేదరు అప్రోమెయిస్ పీల్ అండ్ నోసపీల్ వైర్లు. కాడిమమ్ నికెల్ బ్యాటరీ సెల్స్, లెడ్‌ఏసిడ్ బ్యాటరీలు, కేబిల్ కాలర్ క్రింపింగ్ అండ్ ఫీడింగ్ మిషన్లు పెయింట్స్ అండ్ థిన్నర్స్, ఫుడెన్‌ఫర్నిచర్, ఉపయోగించిన హైడ్రాలిక్ ఆయిల్, ఖాళీ పీపాలు, డ్రమ్ములు, టిన్నులు, టిన్నులు, సీసాలు ఆఫీసుపాతరికార్డులు, వార్తాపత్రికలు.

వేలంలో పాల్గొనుటకు రుసుము రు. 100/- రొక్కం (వాపసుయివ్వబడును) పాట ఆయిపోయిన వెంటనే పాటమొత్తంలో 50 శాతం రొక్కం చెల్లించాలి. లాట్లను 27-10-76 తేదీన ఉ. 10 నుండి సా.16 గంటల వరకు తనిఖీ చేసుకోవచ్చును. అమ్మకం నియమనిబంధనలు దిగువ తెల్పిన వారి కార్యాలయం నుండి పొందవచ్చును.

మేనేజర్, స్టోర్స్ అండ్ పర్చేజ్

సి.పి. డబ్ల్యు. డి. హైదరాబాద్

హైదరాబాద్, సి. ఆర్. పి. ఎఫ్. క్యాంపస్ సింగిల్ బెటాలియన్‌కు రెసిడెన్షియల్-నాన్ రెసిడెన్షియల్ వసతిని నిర్మించుటకుగాను 4-11-76 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నెం. 11 సి. పి. డబ్ల్యు. డి. హైదరాబాద్ 3-4-550 బషీర్‌మంజిల్, నారాయణగూడ, హైదరాబాద్-500029సీల్డు ఐటమ్ రేటు టెండర్లు కోరుచున్నారు ఎస్. హెచ్. కాసిటరీ ఏర్పాట్లు, లోపలివైపు నీటి సరఫరా, డ్రైనేజీతోసహా టైప్ 5క్వార్టర్లు రెండింటిని నిర్మించుట అంచనా ఖరీదు రు. 1,15,319/- నిబంధనలు, టెండరు డాక్యుమెంట్లు 2-11-76 వరకు సేల్స్‌టాక్స్ అదనంగా రు. 30/- చెల్లించి (వాపసు ఇవ్వరు) పొందవచ్చును.

davp 635 (882) 76

మిలిటరీ ఇంజనీర్ సర్వీసులు

హైదరాబాద్ తూర్పు ప్రాంతం గోల్కొండలో ఆర్టిఫిషర్స్‌పనికి, టరమ్‌కాంట్రాక్టుకు టెండర్ ఫారాలు యిచ్చుటకుగాను కంట్రాక్టర్ల సరైన తరగతి వారినుండి 28-10-76 తేదీవరకు గ్యారిజన్ ఇంజనీర్ (ప్రాజెక్టు) గోల్కొండ, హైదరాబాద్-500008 వారు దరఖాస్తులు కోరుచున్నారు. అంచనా ఖరీదు రు. 2-50 లక్షలు. వివరాలకు 20-10-76 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడండి.

DAVP-683(814)76

పూర్తియౌవనం పొందండి

పూర్తి అత్యంతాధునిక విద్యుత్ పరికరాలతో చికిత్స చేయబడును. నరముల బలహీనతకు వెంటనే 30సం॥ల నుండి ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ చౌదరి (రిజిస్టర్డు)ను సంప్రదించి క్రొత్త జీవితాన్ని ఆరోగ్యాన్ని పొందండి. కలుసుకునే సమయము: ఉ॥ 9-00 గం॥ నుండి 1-00 వరకు. సా॥ 5-00 గం॥ నుండి 8-00 వరకు.

రాయల్ డిస్పెన్సరీ

నవరంగ్‌టాకీస్ ఎదుట. హైదరాబాదు

డిస్పెన్సరీ ఆదివారము రోజు పనిచేయును.

నెరసిన శిరోజాలకు

స్వస్తి చెప్పండి

ఆయుర్వేదిక్ మన్‌మోహినీ సువాసన తలనూనె, నెరసిన శిరోజాలను సహజమైన నలుపు రంగుకు శాశ్వతంగా మార్చును. మెదడుతో పనిచేసే వారికికూడా చాలా మంచిది.

ధర: రు. 11-50

పూర్తికోర్సు రు. 30-

SANKAT MOCHAN AUSHADHALAYA (R)
P.O. KATRI SARAI (GAYA)

(R-7051)

దక్షిణ మధ్య రైల్వే

ప్రకటన

దక్షిణ మధ్య రైల్వే సికిందరాబాద్-వాడి సెక్షన్‌లో, సనత్‌నగర్-బేగంపేట మధ్య కిలో మీటర్ 176/17-18 వద్ద వున్న నెం. 28 లెవెల్ క్రాసింగును ఓవర్‌హాల్ చేయుటకుగాను 26-10-76 తేదీన ఉ. 10-00 నుండి మధ్యాహ్నం 14 గంటలవరకు అంటే 4 గంటలు మూసివుంచబడునని ఇందుమూలమున ప్రజలకు తెల్పుజేయడమైనది.

సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (ఆర్)

సికిందరాబాద్

PUB 300 (76-77)

సికిందరాబాద్ ఐరన్ & స్టీల్ సిండికేట్

6-6-266, బస్సీలాల్‌పేట, (కవాడిగూడరోడ్)

సికిందరాబాద్-500008. ఫోను: 75351, 77232.

స్టాకిస్టులు:

టార్‌సీల్ ఎకనామిక్ 40% సీల్ సేవర్ ఎమ్. ఎస్. రౌండ్స్ స్క్వేర్స్ ప్లాట్స్ ఆంగిల్స్; బీమ్స్ ఛానల్స్ షీట్స్ జి. సి. జి. పి. అండ్ బి. పి. షీట్స్ అన్ని గేజుల్లో మరియు అన్ని సైజులు సరసమైన ధరలకు.

వినియోగదార్ల సేవే మా ధ్యేయం

(B.A.P.)

ఉల్లాసమైన పందెములు!

హైదరాబాద్ జింఖానా రేసులు-1976



నేడు 2వ రోజు

మొదటి రేసు ప్రారంభం మధ్యాహ్నం 1-45కు

4 కప్ ఈవెంట్స్

అద్భుతాకర్షణ! క్లాసిక్ సీవన్ జాక్‌పాట్

రు. 5001

3 తనలాలు

బుక్ మేకర్స్, జాక్‌పాట్, ట్రెబుల్ ఈవెంట్, తనలా, ఫోర్‌కాస్ట్, క్వినెల్లా, టోట్ అండ్ స్వీప్ మామూలుగా నిర్వహించబడును

మిగతా 4 రేసు రోజులు

3వ రోజు	బుధవారం	27-10-1976
4వ రోజు	శనివారం	30-10-1976
5వ రోజు	బుధవారం	3-11-1976
6వ రోజు	శనివారం	6-11-1976



కౌలిక

ఎగుమామిడి - అయోధ్యారెడ్డి

చుట్టూ సందడి.

రొద చేస్తూ వస్తూ, పోతున్న బస్సులు.

హడావిడిగా అటూ ఇటూ తిరుగుతున్న ప్రయాణికులు. వాళ్ళు మాట్లాడుకునే మాటల రణగొణ ధ్వనులు.

బస్టాండు పరుచుకున్న చోట డిపోలా కోలాహలంగా ఉంది. ఆ వూళ్ళోకి కొత్తగా ఎవరైనా సరి అడుగు పెడితే...మొట్టమొదటగా వారిని ఆకర్షించేది... బస్టాండే.

కొత్తగా ఆధునిక పద్ధతిలో కట్టారు దాన్ని. రోడ్డురవాణా శాఖ మంత్రిగారితో అట్టహాసంగా ఇటీవలనే ప్రారంభించబడిందది.

ఒక్కో ప్లాటు ఫారానికెదురుగా అందమైన బోర్డులు. వాటి మీద తాటికాయంత అక్షరాలతో రాసున్న నెంబర్లు. ప్రయాణికులు విశ్రాంతిగా కూర్చోడానికి వేసిన సిమెంటు సోఫాలు. ఇంకా ఏయే బస్సు ఎటు వెళ్ళేది తెలియ పరిచే అనౌన్స్ మెంట్లూ.

ఈ హంగామా అంతా మొదట్లో చాలా మందిని ఉక్కిరి బిక్కిరి చేసింది. ఎందుకంటే ఆ పట్టణానికి చుట్టుపక్కల ఉన్నవి అన్నీ పల్లెటూళ్లే. ప్రయాణికుల్లో ఎక్కువ శాతం ఆ పల్లెటూళ్ల నుండే వస్తుంటారు.

ఈ ఆధునిక పద్ధతి గల బస్టాండు మొదట్లో వారికి విచిత్రంగానూ, ఏదో కొత్త ప్రపంచంలోకి అడుగు పెట్టినట్లుగానూ అనిపించినా— తరవాత తరవాత రోజులు గడుస్తున్న కొద్దీ ఈ వాతావరణం మామూలైపోయింది.

అటువంటి సమయంలో—

అవాన్ని విపరీతంగా ఆకర్షింప చేస్తూ, మరో కొత్త వస్తువు ఆ బస్టాండ్ లోకి తీసుకురాబడింది.

అది తూకమూ, ఆ దృష్టమూ చూపించే యంత్రం.

బస్టాండు మధ్యలో రంగు రంగుల బల్బులతో కన్నులకు విందు చేస్తూ వెలిగి పోతూంది.

వారం రోజుల నుండీ ఆ యంత్రానికి విపరీతమైన గిరాకీ. ఒకరి కంటే ఎక్కువగా మరొకరు పోటీలు పడి తమ బరువు చూసుకుంటున్నారు.

బరువు చూసుకున్నందు వల్ల కలిగే ప్రయోజనమంటూ ఏదీ లేకపోయినా, అందరిలోనూ అదో విధమైన ఉత్సాహం.

బస్టాండులో ఒక మూలగా స్తంభానాను కు నిలబడి, ఆ యంత్రం కేసే చూస్తున్నాడు వెంకటి.

వాడలా చూడటం రెండ్రోజుల బట్టి జరుగుతూంది. మొదటి రోజు వాడికేమీ అర్థం కాలేదు. రాక్షసి లాగా ఉన్న ఆ యంత్రానెక్కి నిలబడి అందరూ దాంట్లోకి డబ్బు లెందుకేస్తున్నారో వాడికి తోచలేదు.

తరవాత వాడి కర్థమైంది. అది బరువు తూచుకునే యంత్రమనీ, పది పైసలు దాని కుండే కన్నం గుండా లోపలకు వేస్తే మన బరువెంతో చిటికెలో కార్డు అట్టముక్క మీద అచ్చు గుద్దిస్తుందనీ.

ఈ విషయం తెలియగానే వెంకటిలో ఉత్సాహం ఎక్కువైంది. ఎంత సేపైనా కదల కుండా నిలబడి ఆ యంత్రం కేసే చూస్తుండి పోయాడు.

చుట్టూ గుంపు.

ఎంత సేపు చూసినా ఆ గుంపు తరగటం లేదు. వెంకటి కళ్ళకి యంత్రం తాలూకు పూర్తి ఆకారం కనిపించడమే లేదు. ఏదో విమాన మెక్కినంతగా సంబరపడి పోతున్నారు దాని చుట్టూ చేరిన వాళ్ళంతా.

వెంకటి ఆశగా చూస్తున్నాడు టు వైపు వాడి వయసు పదేళ్ళు. వాడిక్కూడా తన బరువెంతో చూసుకోవాలనే ఉబలాటం మనసు నిండా అలుముకు పోయింది. కాని, వెంకటి దగ్గిర డబ్బు ల్లేవు. అవి లేకపోతే బరువు చూసుకునే అవకాశం లేదు.

పది పైస లడుక్కోవడానికి వెంకటి తండ్రి బతికి లేడు. తల్లి ఉంది కాని, ఆమె దగ్గిరుండవని.

23.5.84

వాడికి తెలుసు.

వెంకటి తల్లి దొరికిన నాడు కూలి కెళుతుంది. కొందరి ఇళ్ళలో అంట్లు తోముతుంది. బట్ట లుతుకుతుంది.

వెంకటి తల్లి రోజా వండదు. రోజా వంట చేసేటంత కూలీ ఆమె సంపాదించదు. ఒక్కొక్క రోజు తాను పనిమనిషిగా ఉన్న ఇండ్లలో దొరికిన పాచి మెతుకులే కొంగున మూట కట్టి తెస్తుంది. అదే పిల్లలకు పెడుతుంది. అదికూడా దొరకని నాడు పస్తు పడుకోవాలిసిందే.

వెంకటికి ఇద్దరు చెల్లెళ్ళూ, ఒక తమ్ము డున్నాడు.

ఆ వేళ మధ్యాహ్నం రెండు గంటలప్పుడు.

బరువు తూచుకునే యంత్రం ముందు జనం ఎక్కడి వాళ్ళక్కడ వెళ్ళి పోయాక, వెంకటి మెల్లగా యంత్రాన్ని సమీపించాడు. కాస్సేపు దాన్ని దగ్గరనుంచి చూస్తూ నిలబడ్డాడు.

ఒకసారి దాన్ని ముట్టుకున్నాడు. చేత్తో మృదువుగా తడిమి చూశాడు చాలా చోట్ల. వాడికి చాలా సంతోషం కలిగింది. ఉత్సాహం పట్టలేక దానిమీద నిలబడ్డాడు.

వాడికి ఆశా భంగమైంది.

యంత్రం పని చెయ్యలేదు. దాని ముడుపు చెల్లించనిదే అ ది పని చెయ్యదు. అట్లాగే దాని కేసి చూస్తుండి పోయాడు.

"అరేయ్ పోరడా! ఎవ్రడా నువ్?"

కింద గచ్చూడుస్తున్న స్వీపరొకడు గద్దించడంతో ఉలిక్కి పడ్డాడు వెంకటి.

"దానిమీది కెక్కిన నేంది బే!"

"వూరికనే ఎక్కిన" భయపడుతూనే జవాబిచ్చాడు వెంకటి.

"వూర్కినేఎక్కితే బరువు సూపిత్తదనుకొన్నావ్‌ర. పది పైసలు కావాలె. నీ దగ్గరున్నాయ్‌ర." కున్నావ్ ర. పది పైసలు కావాలె. నీ దగ్గరున్నాయ్‌ర."

"పైసలు నా దగ్గర్ల లెవ్వు."

"మరెందు కెక్కినవ్ రా! మిషిన్ నీ బాబుగాడి దనుకున్నావ్‌రా? దిగు. దిగు," దగ్గరగా వచ్చి వెంకటిని కిందకు గెంటేస్తూ బెదిరించు కున్నా డా స్వీపరు.

దూరంగా వెళ్ళి పోయాడు వెంకటి. వాడి మనసు నిండా దిగులు కమ్ముకుంది.

ఆ దిగులు స్థానే క్రమంగా వాడిలో పట్టుదల బయలు దేరింది. ఎట్లాగైనా సరే! పది పైసలు సంపాయించి బరువు చూచుకోవాలని నిర్ణయించుకుని, ఇంటి కేసి బయలు దేరాడు.

● ● ● ●

వెంకటికి ఆగని చీకాగ్గా ఉంది.

చంకలో తమ్ముడు అదే పనిగా గుక్క పట్టి ఏడుస్తున్నాడు. వాణ్ణి సముదాయించడానికి నానా విధాలా ప్రయత్నం చేశాడు. అయినా వాడు ఏడుపు మానలేదు.

వాడి కేదన్నా తినడానికి పెడదామన్నా. ఇంట్లో ఏమీలేదు. తల్లి కూలికి పోయింది. వచ్చే వేళకూడా అయింది. పెద్ద చెల్లెలు ఇంట్లో ఉంది. తల్లి వచ్చేలోగా పొయ్యి అంటించే ప్రయత్నంలో.



చిన్న చెల్లెలు లేదు. బయట ఎక్కడో ఆడుకోవడానికి వెళ్ళినట్లుంది. తమ్ముని అట్లాగే చంక నెట్టుకుని వీధి గుమ్మంలో కొచ్చి నిలబడ్డాడు వెంకటి.

బజారమ్మట అడపా దడపా వెళుతున్న సైకిళ్ళను, రిక్షాలనూ చూస్తూ తమ్ముడు ఏడుపు ఉధృతం తగ్గించేశాడు.

తన స్నేహితులైన హనుమంతూ, నారిగాడూ, రంగడూ ఉత్సాహంగా ఎటో వెళుతూ కనిపించారు వెంకటికి.

"అరేయ్ నారిగా! యాడికిరా పోతన్నరు?" కేక వేసి ప్రశ్నించాడు వెంకటి.

వాళ్ళంతా కేక విని ఇటు చూశారు. అందులోంచి నారిగాడు ముందు కొచ్చి—"రేయ్ ఎంకటీ! మన రంగడు బరువు సూసుకొంటడట! మేమంత బస్సుల స్టాండుకు పోతన్నం" అన్నాడు ఎంతో ఉత్సాహంగా.

"మరి పైస లున్నయా రంగని దగ్గిర?" వాళ్ళంతా వూరికే వెళ్ళి, నిన్న తనను తిట్టి గెంటేసిన స్వీపరు చేత తిట్లు తిని వస్తారే మోనన్న ఆలోచన కలిగి ప్రశ్నించాడు వెంకటి.

"ఓ! ఉన్నాయి. ఇయ్యాళ వూరి కెళ్ళి మా మామొచ్చిండు. నాకు పావుల పైస లిచ్చిండు." బరువు చూసుకోబోయే రంగడు సంతోషంగా అన్నాడు.

వెంకటికి బాధ కలిగింది. బాధ కన్నా ఎక్కువగా ఈర్ష్య పడ్డాడు మనసులో. చంకలోంచి జారి పోతున్న తమ్ముణ్ణి పైకి లాక్కుంటూ మవునంగా ఉండిపోయాడు.

"వెంకటీ! నువ్వొస్తవా?"

"నేను రాను! మా తమ్ముని ఎత్తుకు నేతందుకు ఎవ్వల్లేరు."

వాళ్ళంతా ముందు కెళ్ళి పోయారు. ఇంక అక్కడ నిలబడకుండా వెంకటి కూడా వెను దిరిగి గుడిసెలోకి నడిచాడు.

తమ్ముని కింద దించి ఆలోచనలో పడిపోయాడు. తన తోటి సోపతిగాళ్ళంత బరువు సూసుకుంటరు. తనొక్కడే మిగిలిండు! వారం దినాలుంచి ఎన్ని తిప్పలు పడ్డా. పది పైసలు దొర్కుత లెవ్వు. ఏం జెయ్యాలె? రంగనిదే అదృష్టం. వానికి మామ ఉన్నడు. పావుల పైస లిచ్చిండట.

మరి తనకో! తన కెవ్వలు లేరు.

ఏ విధంగా చూసినా తనకి పది పైసలు దొరికే అవకాశం కనిపించ లేదు వెంకట్‌కి.

వెంకటి ఆలోచనలు తెగిపోయాయి.

లోపల నుంచి ఏదో ధన్ మనే చప్పుడు వినిపించింది. ఉలిక్కి పడి తమ్ముని కోసం చూశాడు. వాడక్కడ లేడు.

ఆత్రుతగా లోపలకు పోయిన వెంకటి అక్కడి దృశ్యం చూసి భయాందోళనలతో కంపించి పోయాడు.

తను కింద దించిన తమ్ముడు పాకుతూ ఎప్పుడు లోపల కెళ్ళాడో తెలీదు కాని, మూలనున్న మట్టి కుండల దొంతరని కింద పడేశాడు.

ఉన్న మూడు కుండల్లొ బరువుగా ఉన్నవి రెండు పగిలి పోయాయి.

ఒక దాంట్లో ఉన్న కాసిని నూకలు, రెండో దాంట్లో ఉన్న ఉప్పు. నేలమీద చిందర వందరగా కలిసిపోయాయి.

తమ్ముడు అమాయకంగా నవ్వుతూ వెంకటి కేసి చూస్తున్నాడు.

వాడు సృష్టించిన బీభత్సం చూసిన వెంకటి నోట మాట లేకుండా నిలిచి పోయాడు. వాడి కళ్ళ ముందు తల్లి ఉగ్ర రూపం దర్శన మిచ్చి గుండె గుబేల్ మంది.

కోపంతో తమ్ముని రెండు చరుద్దా మనుకున్న వెంకటి ఆగిపోయాడు. వాడి కళ్ళిందుకో చురుగ్గా మెరిశాయి. రెండడుగులు ముందు కేసి, నూకల మధ్యనుంచి దొర్లిపడిన పావలా నాణెం చటుక్కున అందుకున్నాడు.

తొందర తొందరగా పడిపోయిన నూకల్ని ఒక చోట చేర్చాడు. వెంకటి మట్టి పెంకుల్ని ఏరి బయట పారేశాడు.

అప్పుడే బయటనుంచి వచ్చిన చెల్లెలికి తమ్ముని అప్పగించేసి ఉత్సాహంగా బయటకు నడిచాడు.

ఎన్ని రోజులు గానో తన మనసులో ఉన్న కోరిక ఆ సమయంలో తీరబోతున్నందుకు అమిత సంతోషంగా ఉన్నాడు వెంకటి.

తొందరగా నడిచి బస్టాండు చేరుకున్నాడు. యంత్రం దగ్గరగా నడుస్తూ అటూ ఇటూ చూశాడు. తనను ఇదివరలో కిందకు గెంటేసిన స్వీపరు కనిపిస్తాడేమోనని.

అతడి జాడ కనిపించలేదు. ఇప్పుడతను కనిపించినా పరవాలేదు. వెంకటి వద్ద పది పైసలున్నాయి. అదే వాడి ధీమా.

వెంకటి యంత్రం ముందు గద్దెమీద నిలబడ్డాడు. వాడికి ఏదో గెల్చినంత సంబరం కలిగింది. ఒకసారి గర్వంగా తల తిప్పి. బస్టాండులో అందరి కేసీ చూశాడు.

తరవాత, పది పైసల బిళ్ళ తీసి. డబ్బు లేసే కన్నంలో మెల్లగా వేశాడు.

యంత్రంలో ఒక్కసారిగా కదలిక వచ్చింది. 'బ్ర్. ర్'. న శబ్దం చేసి హఠాత్తుగా ఆగిపోయింది.

ఉత్సాహంగా చూస్తున్న వెంకటి తెల్లబోయాడు. అట్టముక్క బయటకు రాలేదు. అది వచ్చే స్థలంలో వేలు దూర్చి చూశాడు కాని, లేదు.

వెంకటి నీరుగారి పోయాడు.

జేబులోంచి మరో పది పైసల బిళ్ళ తీసి కన్నంలో వేశాడు. ఈ సారి వెంకటి ఆరాటాన్ని, ఆశనీ. మొదలంటా నరికేస్తూ అసలు యంత్రంలో కదలికే రాలేదు.

వేసిన పది పైసల బిళ్ళని మింగేసి గుట్టు చప్పుడు కాకుండా ఉండిపోయింది యంత్రం.

వెంకటికి ఏం చెయ్యాలో తోచలేదు. ఏడుపొచ్చినంత పనైంది. రాయిలా నిలబడి పోయాడట్లాగే.

"రేయ్ పోరడా! ఏమలా గాడి కెక్కి నిలబడ్డ వేందిరా! దిగు. దిగు."

చీపురు చేత బట్టుకున్న స్వీపరు గద్దిస్తూ వచ్చాడు.

వెంకటి ఉలిక్కి పడి యంత్రం మీంచి దిగాడు.

"మిషిన్ల. ఇరువై పైస లేసిన! అట్టముక్క రాలే." అన్నాడు స్వీపర్ వంక చూస్తూ.

వెంకటి వంక పిచ్చాడి కేసి చూసినట్టుగా జాలిగా చూశాడు స్వీపరు. తరవాత అన్నాడు.

"ఎవల్నడిగి ఏసినవ్ర, ఎర్రి ముండ కొడుక! కరంటు లేంది కన్పడ్త లేదుర. మిషిన్ల బుగ్గలు వెలుగునప్పుడు పైస లెందు కేసినవ్? పో. పో ఇక్కణ్ణుంచి."

వెంకటికి దిగులుతో ఏడుపు ముంచు కొచ్చింది. యంత్రం కేసి చూశాడు. నిజమే! అందులో లైట్లు వెలగటం లేదు.

తన ఇరవై పైసల్ని మింగి, ఇంకా తన కేసి నోరు తెరుచుకుని చూస్తున్న రాక్షసిలా కనిపించింది వెంకటికా యంత్రం.

దిగాలుగా కాళ్ళీడుస్తూ కొంప చేరుకున్నాడు వెంకటి

వాడు చేరేసరికి, గుడిసె లోపలనుంచి చెల్లెళ్ళు బిగ్గరగా ఏడుస్తున్న ధ్వని వినిపించింది

వెంకటి లోపలకు పోయాడు.

వెంకటిని చూసి ఇంకొంచెం బిగ్గరగా ఏడిచారు వాళ్ళు.

ఏం జరిగిందని అడగబోతూ ఆగిపోయాడు వెంకటి.

లోపలినుంచి తల్లి కోపంగా అంటున్న మాటలు వినిపించాయి—

"దొంగ ముండలు మూరెడు లేరు కొలిస్తే పావులాలకు పావులాలే మాయం చేస్తుర్రు. గింత ధయిర్నమా మీకు? జమీందారు బిడ్డలై పొయిండ్రు. వాడు. ఎంకటి గాడు, యాడ జాయిండో! మా రాత్రై పోయిండు. రానీ. మక్కె లిరుగ్గొడుతా."

వెంకటికి అంతా అర్థమైంది.

తను తీస్కపోయిన పావుల పైసల కోసరం అవ్వ చెల్లెండ్రను కొట్టి పట్టన్నది. గా పైసలు దొంగతనం జేసింది తను! పాపం. దెబ్బలు మాత్రం వాళ్ళు తిన్నరు.

వెంకటికి చెల్లెళ్ళ మీద జాలి కలిగినా, తల్లి కోపం భయం కలిగించింది. ఆ డబ్బు తానే తీశాడన్న సంగతి మాత్రం చెప్పలేక పోయాడు.

నిక్కరు జేబులో మిగిలిన ఐదు పైసల్ని తడుముతూ, చప్పుడు కాకుండా ఒక మూల కూర్చుండి పోయాడు. ❀

బాదల్ ఫ్యానులు

10 సం॥
సర్వీస్ గ్యారంటీ

మీ ఇంటి చూరునుండి చిరుగాలుల చిందులకు





ప్రముఖ ఫ్యాన్ డీలర్లందరివద్ద లభించును

Jaisons/AMA/16/84 TEL

సత్యాన్వేషణము

(8వ పేజీ తరువాయి)

సవగత మగు మ ఉపనిషత్తు "బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే" యను నధ్యాయాంత వచనములున్నవే. "బ్రహ్మవిద్య"- యోగశాస్త్ర" మనగా నేమి? "యోగఃసన్నహనో పాయః" యను నిఘంటూక్తి ననుసరించి సన్నహనోపాయమును దెల్పు గ్రంథ మది. షట్చక్రములు, కుండలిని, ఆసనములు మున్నగు శారీరకసాధనా విధానములను పేర్కొనునది యోగశాస్త్రము. యోగశాస్త్రమున వివరింపబడిన ఈ శారీరిక సాధనాభ్యాసములు, శరీరము దృఢతర ముగా నుంచుటకుపాయములుసూచించు చున్నవి. శరీరము నిట్లు దృఢమొందించుకొనుటకు చరమలక్ష్యము మృత్యుంజయమగుట సహజము. అనగా "బ్రహ్మవిద్య" యనుటచే నిటనుద్దేశింపబడిన అర్థము- మృత్యుంజయ మగుననుట నిర్వివాదము. "విభూతియోగ" మను నధ్యాయమున ("విభూతిర్భూతిరైశ్వర్యం" అను నైఘంటికోక్తి ననుసరించి) ఐశ్వర్య (ధనసాధనం) మార్గముపదేశింప నుద్దేశింపబడి యుండవలయును.

దాంభికాచారులగు "కృతకసన్న్యాసులు" ప్రవచించి ప్రచార మొనరించు చున్నట్లు గ్రంథమున-శ్రీకృష్ణు డర్జునునకు రాజ్యకాంక్ష (భోగవాంఛ) త్యజించుమని బోధించుట లేదుగాన (యుద్ధ మొనర్చి, శత్రువుల జయించి, రాజ్యము ననుభవింపుమనిగదా కృష్ణోపదేశము)

"కర్మ సన్న్యాస" మను పదమునకు "కౌపీనధారణ మొనర్చి, కర్మచ్యుతుడై, కానలకేగి మోక్షమును సంపాదింపుమనునర్థమొసరించిన"-పొసగున్యాఖ్యాలాభమొంది భోగిౖ చిరంజీవియై సుఖింపుమనిగదా వక్తనుడువుట. వాని సాధనకు మార్గమును జెప్పక యుద్ధోన్ముఖుడై రణరంగ మధ్యమున [illegible]

[illegible] కొంధములను ననవసరపదము లుదాహరించి పలని పండిత బుధులు పలుక పరిశక్తి కలమను నర్థము నింకను బోధింప నుంకించుడు!

"బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే" యను పదము లేమగును? భగవద్గీత

యందు వక్త యుద్దేశించినది వేరై యుండగా "కృతక వ్యాఖ్యాతృ వక్ర పద్ధతు" లపరమానవ్యాకరమగు వక్ర భాష్యము సీయగా, నదియే నేటికిని గీతార్థమను ప్రచారము సాగిపోవు చున్నది. ఆహో దయనీయ స్థితి యని విచారింపక చేయునదేమున్నది?

'అస్ఖలిత బ్రహ్మచారియు, యోగీశ్వరేశ్వరుండునగు" శ్రీకృష్ణుని చరిత్ర చెప్పు భాగవతమంతయు- వాస్తవార్థ వివేచన లేక- గోపికాజన విరహవర్ణనలతో వ్యాఖ్యానింప బడుచుండుట జూడగా హృదయ విదారకముగా రోదింప దలపోయుట మరొక మార్గమేమి గల్గినది.

* * *

ధర్మ, అర్థ, కామాదులకును సమ ప్రాధాన్యత నొసగి పురుషార్థప్రాప్తికి స్పష్టమగు మార్గములు నిర్దేశించిన

పెన్నుపోటు

— వరఘల శివకుమార్

నా కవనం నాక వనపు
సుమ సౌరభ మాల కాదు
వ్యథా జనం తలపులలో
శిథా కీల నా కవనం
తిమిరంలో నిదుర జోవు
శ్రమ జీవుల యెదల మత్తు
వదిలించీ అదిలించే
అరుణ కాంతి నా కవనం
మారణ హోమం చేసే
కరుణలేని స్వార్థానికి
గురి పెట్టిన గన్ను పోటు
పెన్ను పోటు నాకవనం
తూరుపు కొండన బుట్టిన
క్రాంతి కాంతి వెలుగుల్లో
కాలడవిన మేలుకొన్న
కాదుబిద్దు నా కవనం!

పూర్వగ్రంథముల నవివేకమున "తత్వ దృష్టి"తో మాత్రమే వివరించి, ముముక్షువై పఠింపుమని ప్రోత్సహించు వ్యాఖ్యాకారుల వాచాలత వలన భారత దేశమున కున్న వేదాంత వచనముల ప్రాముఖ్యత ప్రబలి, జాతి కొక విధ మగు స్తబ్ధత ఏర్పడినది. వైరాగ్య బోధకు గాక వేదాదులు నిత్యజీవిత [illegible]

[illegible]

పసిమి హృదయం

కుమారి ప్రతిమ & ఎనుమామిడి ఆయోధ్యారెడ్డి

రోడ్డుకు ఎడంవైపున టీకగా ముందుకు అడుగులేస్తున్న రాజయ్యమీద అప్పుడప్పుడూ పరిగెత్తే వాహనాలు దుమ్మును గుప్పించి పరిగెత్తుతున్నాయి.

మరో మైలు దూరం వచ్చేటప్పటికి రాజయ్య, ఎదురుగా వస్తున్న [illegible] దూసుకు వచ్చిన ఒక జీపు రాజయ్యను చూశాకో మునిగి పోయినట్లైంది.

ఆలాపరిగెత్తిన జీపును తిట్టుకుంటూ గాలిలో లేచిన దూళిలోంచి తప్పుకుని వడివడిగా అడుగులేయ్యబోయిన రాజయ్య తత్క్షణ ఆగిపోయాడు.

అతని చూపు ముందు కు వరుసగుల దూరంలో నిలిచిపోయింది. అక్కడ అందమైన నల్లని బ్రీఫ్ కేస్ ఒకటి పడుంది.

రాజయ్య ఆశ్చర్యంగా చూశాడు. దానిపైపు అడుగెయ్యబోయిన వాడల్లా ఒక్కక్షణం పాటు ఆగిపోయి అటితిట్టూ చుట్టూరా కలియజూశాడు.

చుట్టూ కనుచూపు మేరా నిర్మానుష్యంగా వుంది.

[illegible]

జీపువాళ్ళు కాబోలు వదిలిపోయారే...!"

జీపువెళ్ళిన దిశగా వెనుతిరిగి కాసేపటి దాకా చూసిన రాజయ్య తిరిగి హలంగా, క్రిందపడివున్న బ్రీఫ్ కేస్ ను అందుకుని దాన్ని తెరవాలని ప్రయత్నం చేశాడు. కాని సాధ్యంలేక పోయింది. బ్రీఫ్ కేస్ కు తాళం వేసుంది. అందుచే మూతతెరిచే ప్రయత్నం మానుకుని పట్నంకేసి తిరిగి నడక సాగించాడు.

ఆసమయంలో రాజయ్యకు బ్రీఫ్ కేస్ మూత తెరిచి అందులో ఏముందో చూడాలనే ఖచ్చితమైన పట్టుదలేం లేదు. అతని ధ్యాసల్లా ఒకటే:

తొందరగా పట్నం చేరాలి; ఎలాగో కష్టపడి ఆ పదిరూపాయలూ సంపాదించాలి. సాయంత్రం వచ్చేటప్పుడు [illegible] తెచ్చి రావుడికివ్వాలి.

కుడిచేతిలో బ్రీఫ్ కేస్ పట్టుకుని ముందుకు నడుస్తూనే వున్నాడు రాజయ్య. అలా పదినిముషాలు నడిచేసరికి వెనుకనుంచి ఏదో వాహనం వస్తున్నట్లుగా చప్పుడైంది. రాజయ్య వెనక్కి తిరిగి పరికించగా చూశాడు.

ఆ వచ్చేది జీపని గుర్తించేసరికి రాజయ్య. అది ఇందాక వెళ్ళిన జీపే అయితే చేతిలోని బ్రీఫ్ కేస్ ఇచ్చేయ్యాలను [illegible]

రాజయ్య తన చేతిలోని బ్రీఫ్ కేస్ ఆ పెద్దమనిషికి అందిస్తూ ఈ పెట్టిమీదే నేటి దాబుగోరూ! జీపులోంచి పడిపోనాదిగావాల్ను! ఇంద తీసుకోండి" అన్నాడు వినయంగా.

బ్రీఫ్ కేస్ కళ్ళబడగానే జీపులోంచి దిగిన పెద్దమనిషి మొహం సంతోషంతో వెలిగింది. [illegible] రాజయ్య వైపు చూస్తూ "నీ పేరేమి బాబూ?" అని ప్రశ్నించాడు.

"రాజయ్య బాబూ!" చెప్పాడు నమ్రతగా రాజయ్య.

"చూడు రాజయ్యా!" ఆ పెద్దమనిషి తన లాల్చీ జేబులోంచి పది రూపాయల నోటు ఒకటి తీసి రాజయ్యకి అందిస్తూ అన్నాడు. "నువ్వు చేసిన మేలు మర్చిపోలేనిది! ఈ పెట్టి నాకు మళ్ళీ దొరుకుతుందనుకోలేదు. ఈ పదిరూపాయలూ తీసుకో. నీకెంతో ఉపయోగపడుతుంది."

రాజయ్య సంతోషంగా ఆ నోటును

[illegible]

కాని అసలు యుద్ధం వేరు:

[illegible]

మనుషుల అంతర్యాలను గురించి రాజయ్యకి తెలిసింది చాలా తక్కువ. ఆదే తెలిసుంటే ఆ పెద్దమనిషి తన [illegible]

[illegible] రాజయ్యకి ఒక్కటే సంతోషం:

[illegible] అతనికొక్క పాళ్ళను తెచ్చి పోషించింది.

కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రభూమి, దక్కన్ క్రానికల్ నారి [illegible] పేజంట్లు కావలెను.

గ్రామం	జిల్లా
ఆత్మకూరు	కర్నూలు
జనగామపల్లి	"
నందికొట్కూరు	"

సేల్స్ ప్రమోషన్ మేనేజర్
దక్కన్ క్రానికల్ అండ్ ఆంధ్రభూమి

పత్రికటన

8-2-77 తేదీనాటి దిన పత్రికలో ప్రచురింపబడిన

వివరము:- టెండరు ప్రకటన నెం. 410/ఎ మరియు 407/ఎ తేది 31-1-1977.

24-4-1977 నుండి 31-3-78 తేదీవరకు గల గడువుకు కంటోన్మెంట్ ఏరియాలో ఆక్ట్రాయ్ మరియు టోల్ టాక్సు వసూలు హక్కులకు టెండర్లుతెరిచే తేదీని ముందుగా ప్రకటింపబడిన విధంగా 19-2-1977 నుండి 25-2-1977 తేదీ 12-15 గంటల వరకు పొడిగింప బడినది.

టెండర్లవెంట ఆక్ట్రాయ్ కి రు.15,000/-; టోల్ టాక్సుకు రు. 5000/-ల ధరావతు సైకాన్ని రొక్కంగా కంటోన్మెంట్ ఫండ్ ట్రెజరీలో 18-2-1977 తేదీకి బదులుగా 24-2-1977వ తేదీ 13.00గంటల్లోగాచెల్లించ వచ్చును.

ఇతర నిబంధనలలో ఎట్టి మార్పులేదు.

కంటోన్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
సికిందరాబాద్
(వీణాప్రైత్రా)

పంచాయతీసమితికార్యాలయము
కరీంనగర్
నెం. ఎ7/2268/76 తేది 8-2-1977

టెండరు ప్రకటన

షెడ్యూలులో తెల్పిన నిబంధనల ప్రకారము రు. 2,857/- విలువగల ఉకు కొయ్య వర్కిచరును సరఫరాచేయుటకు సీల్డు టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండర్లు అందచేయుటకు ఆఖరుతేదీ 21-2-1977 మధ్యాహ్నం 2-00 గంటలు. బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్ చే టెండరుదార్ల సమక్షంలో 21-2-1977 తేదీన సాయంత్రం 4 గంటలకు తెరువబడును.

టెండరు షెడ్యూళ్ళను పంచాయత్ సమితి, కరీంనగర్ నుండి పనివేళల్లో దిగువ హెడ్ ఆఫ్ ఎకౌంట్ కు రు. 5/-లు (ఐదు రూపాయలు మాత్రమే) చెల్లించి పొంద వచ్చును.

847 డిపాజిట్స్ ఆఫ్ లోకల్ ఫండ్.
(II) పంచాయత్ బాడీ ఫండ్.
(III) పంచాయత్ సమితి జనరల్ ఫండ్. కరీంనగర్.

ఎట్టి కారణం చూపకుండా ఏ టెండరు నైనా తిరస్కరించుటకు దిగువ సంతకం చేసినవారికి హక్కుగలదు.

కె. లక్ష్మారెడ్డి,
బ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్,
పి.ఎస్. కరీంనగర్.

[illegible]

హైదరాబాదు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ

పబ్లిక్ గార్డెన్స్, 2 వ అంతస్తు, హైదర్ గూడ, హైదరాబాదు-500029

మార్పు చేయబడిన ప్రకటన

వనస్థలిపురం రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లో పూర్తిగా అభివృద్ధి చేయబడిన ప్లాట్లు మరియు నిర్మిత గృహాల అమ్మకం

ది హైదరాబాద్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీవారు విజయవాడకువెళ్ళే 9 వ నెంబరు జాతీయ రహదారిపై వనస్థలిపురం రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లో పూర్తిగా అభివృద్ధిచేయబడిన నివాస ప్లాట్లు మరియు నిర్మిత గృహాలను అమ్మకానికి సిద్ధం చేస్తున్నారు.

ప్రదేశము:- విజయవాడకువెళ్ళే 9 వ నెంబరు జాతీయ రహదారిపై 12/6 కిలో మీటర్లవద్ద ఆంధ్రప్రదేశ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వారిచే నిర్మింపబడుచున్న ఆటోనగర్ కు ఎదురుగా సుమారు 160 హెక్టార్ల విస్తీర్ణంగల ప్రదేశంలో హైదరాబాదు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీచే ఒక నివాస ప్రదేశంగా నిర్మింపబడనున్నది ఈ "వనస్థలిపురం కాంప్లెక్స్". ఈ ప్రదేశం 45 ఎం. వెడల్పు లింక్ రోడ్డుచే చాంద్రాయణగుట్ట, ఉప్పల్ మరియు ఇతర పారిశ్రామిక వాడలకు కలుపబడుచున్నది. ఈ ప్రదేశానికి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు బస్సులను నడుపుచున్నారు.

సదుపాయాలు:- ఈ నివాస ప్రదేశానికి అవసరమైన ముఖ్యవసతులు, నీటి సరఫరా, డ్రైనేజి, ఎలక్ట్రిసిటీ, రోడ్లు వగైరాలవంటివి హైదరాబాదు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీచే ఏర్పాటుచేయబడును. వీటితోబాటుగా ఇక్కడ నర్సరీ, ప్రైమరీ మరియు సెకండరీ పాఠశాలలు, షాపింగ్ కేంద్రాలు, పార్కులు, ఆట స్థలాలు, సినిమా, పెట్రోల్ స్టేషన్, సర్వీస్ స్టేషన్ వగైరాలు, ఇతర వసతులుకూడా ఏర్పాటు చేయబడును. సుమారు 35,000 మంది జనాభాకు ఎంతో అనుకూలమైన నివాస ప్రదేశంగా విలసిల్లనున్నది ఈ వనస్థలిపురం. మొదటి దశలో సుమారు 40 హెక్టార్ల పై ఈ పథకం ఆరంభింపబడును. రోడ్లు వేయుట, నీటి సరఫరా, డ్రైనేజి వగైరా ఏర్పాట్లు ఇప్పటికే ప్రారంభమైనాయి. దీనిలో వివిధ వర్గాలకు చెందిన సుమారు 1000 ప్లాట్లు నిర్మింపబడును. వీటిల్లో కొన్ని ప్లాట్లు ఖాళీప్లాట్లుగా విక్రయింపబడును. మిగిలిన ప్లాట్లపై గృహ నిర్మాణం జరుగుతోంది. ఇవి నిర్మిత గృహాలుగా అమ్మబడును.

అభివృద్ధి చేయబడిన ఈ ప్లాట్లు సుమారుగా 1977 జూన్ మాసానికి మరియు హాయర్ పథకం క్రింద నిర్మింపబడుచున్న గృహాలు 1978 జూన్ మాసానికల్లా విక్రయానికి సిద్ధంగా వుంటాయి.

ప్లాటులు మరియు గృహాల వివరాలు

వరుస నెం.	కేటగిరి	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1-వ యూ. డి పథకం క్రింద పూర్తిగా అభివృద్ధి చేయబడిన ప్లాట్లు (కొలకప్ట్ అమ్మకం) (1977 జూన్ మాసానికి సిద్ధంగా వుంటాయి)							రు.				
1.	హెచ్. ఐ. జి.	ఎ	250	15.7 X 24.4	384	—	12,000	1,000	2,000	నెలసరి ఆదాయం రు. 1,301/- లకు పైగా	
2.	ఎం.ఐ.జి.	బి	150	11.5 X 18.3	210	—	6,825	500	1,100	నెలసరి ఆదాయం రు. 601 నుండి రు. 1,300 మధ్య	మిగిలిన సైకం అలాట్ మెంట్ చేసిన 90 రోజుల లోగా చెల్లించాలి
3.	ఎల్.ఐ.జి.	సి	50	9.1 X 18.7	125	—	3,000	200	550	నెలసరి ఆదాయం రు. 351 మరియు రు. 600 మధ్య	
2- హాయర్ పథకం క్రింద నిర్మిత గృహాలు (హాయర్ పర్చేజ్)											
1.	ఎం.ఐ.జి.	బి	90	11.5 X 18.3	210	74.78	46,000	500	8,700	నెలసరి ఆదాయం రు. 601 నుండి రు. 1,500 మధ్య	మిగిలిన సైకాన్ని 10 సంవత్సరాలలో చెల్లించాలి.
2.	ఎల్.ఐ.జి.	సి	300	9.1 X 18.7	125	35.56	18,000	200	3,400	నెలసరి ఆదాయం రు. 351 నుండి రు. 600/-లమధ్య	మిగిలిన సైకాన్ని 13 సంవత్సరాల లోగా చెల్లించాలి.
3.	ఇ.డబ్ల్యు.ఎస్.	డి	160	5.5 X 9.1	50	28.42	7,300	100	1,025	నెలకు రు.350/-ల లోపు ఆదాయం వున్న వారు	మిగిలిన సైకాన్ని 18 సంవత్సరాల లోగా చెల్లించాలి.

1. దరఖాస్తుఫారము మరియు దరఖాస్తుదార్లకు సూచనలను తెల్పే ప్రాస్పెక్టస్ ను హైదరాబాదు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ కార్యాలయం నుండి 12-2-1977 నుండి 28-2-1977 తేదీ వరకు పనిచేయు రోజులలో రు 5/-లు చెల్లించి పొందవచ్చును. (వాపసు ఇవ్వబడదు) దరఖాస్తు ఫారము ప్రాస్పెక్టస్ వగైరాలను రు 8/-లు (పోస్టేజితోసహా) వైస్ ఛైర్మన్, హైదరాబాదు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ పేరిట డి.డి.గా పంపి పొందవచ్చును.

2. ధరావతు సైకాన్ని వైస్ ఛైర్మన్, హైదరాబాదు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ పేరిట ఒక షెడ్యూలు బ్యాంకు డిమాండ్ డ్రాఫ్టుగా చెల్లించాలి. గెలుపొందని దరఖాస్తుదార్లకు ధరావతు సైకం ప్లాటులు/ గృహాలు అలాట్ మెంట్ ప్రకటించిన 30 రోజులలోగా వాపసు ఇవ్వబడును.

3. పూర్తి చేసిన దరఖాస్తులు, ధరావతు సైకం మరియు ఇతర సర్టిఫికేట్లతోబాటుగా స్వీకరించుటకు ఆఖరి తేదీ 28-2-1977.

4. సమయానుకూలంగా హైదరాబాదు అర్బన్ డెవలప్ మెంట్ అధికార్లచే ప్రతిపాదించబడిన నిబంధనలకు లోబడి అలాట్ మెంట్ జరుగుతుంది. మరియు అన్ని విషయాలలోనూ హైదరాబాదు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ వారి నిర్ణయం అంతిమమైనది.

సం/- వి. కె. రావు
వైస్ ఛైర్మన్

ఈ దేశంలో ఇది మామూలే!

కిరణ్మయి నడుస్తోంది.

చీకట్లో...నాంపల్లి ఫుట్‌పాత్ మీంచి—

కిరణ్మయి ఏదో ఆలోచిస్తోంది.

ఏవో గోళాలు (గందరగోళం, భూగోళం, సూర్యగోళం అని అనేక రకాల గోళాలు) ఆమె హృదయంలో పల్టీలు కొడుతున్నాయి.

ఆమె మనసంతా చీలిపోతున్నట్టు మెదడు నిండా బాధలు !!

చీర సరిచేసుకుంటూ వడివడిగా అడుగు లేసుకుంటూ నడుస్తోంది.

చీకటి పూటన్నమాటే గాని—చుట్టూ వెలుగులే !

కిరణ్మయి చూపులు తీక్షణంగా ఉన్నాయి.

'ఆలిండియా రేడియో స్టేషన్' ఎర్రబుగ్గ ఆకాశంలో మెరిసిపోతూ చూడ్డానికి చాలా ఆకర్షణీయంగా వుంది. తెల్ల దుప్పటి కప్పుకుని 'అసెంబ్లీ' హాల్ నిద్దురపోతూ ఉంది. రంగు రంగుల బల్బుల్తో, రకరకాల అలంకరణలతో రవీంద్ర భారతి ధగధగ మెరసిపోతోంది కొందరి 'ప్రత్యేకమైన' జీవితాల్లాగా.

రవీంద్ర భారతి ముందు—

కార్లు...స్కూటర్లు...వాహనాలన్నీ బారులు తీర్చినాయి.

ఆ ఆనందంలో డబ్బులేని (టికెట్టు కొనలేని) వారికి 'నో ఎంట్రెన్స్' కాబోలు ! భారతి లోపలికి వెళ్ళనివ్వకుండా బయటకు

తోసేస్తుంది.

నెక్లెస్‌లు...గులాబీలు...కోట్లు... టైలు స్వాగతాల మధ్య మురిసిపోతున్నాయి.

ఇస్త్రీలేని దుస్తులూ - తక్కువ రకం చూపులూ చీకట్లోకి తిరగొట్టేస్తున్నాయి.

కిరణ్మయి కళ్ళకి ఎదురుగా ఉన్న దృశ్యాలన్నీ పాముల్లాగా అల్లుకుపోతున్నాయి !

ఆరిపోతూ, వెలుగుతోన్న ఫుట్‌పాత్ వీధిలైటు క్రింద—

ఒక తల్లి ఆక్రోశిస్తోంది. ఆకలితో ఒర్రుతోన్న రోగిష్టి బిడ్డను చూపెడుతూ...

కిరణ్మయి గుండె బద్దలై పోయింది

అణువణువులో సూదులు గుచ్చుతున్నట్లు

ఒకటే బాధ -

కార్లు - బస్సులూ, డబుల్ డెక్కర్లూ- రకరకాల వాహనాలన్నీ దూసుకుపోతున్నాయి. కానీ- కిరణ్మయి మాత్రం నడుస్తోనే వుంది.

దూరం నుంచి వస్తున్న లైట్ల కాంతి కిరణ్మయి మీద పడింది.

కిరణ్మయి అచ్చం మెరపులా ఉంది!!

కళ్ళద్దాల లోంచి, కారు అద్దాల లోంచి కిరణ్మయి చాలా అందంగా కనిపించింది. గొప్పింటి గారాల బిడ్డ 'ప్రశాంత్ కుమార్'' కి.

స్ట్రీట్ ట్యూబ్ లైట్ కాంతి పడబట్టో, కారు లైట్ల కాంతి పడబట్టోకాని కిరణ్మయి "జిగేల్"న మెరసి పోతోంది.

ఎంత సింపుల్‌గా, నీట్‌గా ఉంది?

అబ్బ! గులాబీ పువ్వు!

ఛ ఛ, సినీతార మంజు!!

నో, అప్సర!!!

కాదు - వర్ణించ లేనంత పొందిక ఆ రూపం...

ఊహాతీతమైన ఆ అందం...

ప్రశాంత్ మనసులో ప్రశాంతత కరువైంది.

కారాగింది. కిరణ్మయి ప్రక్కనే.

తల తిప్పి చూసింది కిరణ్మయి

"ఎక్కడికి వెళ్ళాలి మేడమ్!" కారు మాట్లాడింది. కిరణ్మయిలో "భయం" మొలచింది. పలకలేదు నిశ్శబ్దంగా ఉంది

"మీరేమీ అనుకోకపోతే..." కిరణ్మయి మూగదానిలా ఉండిపోయింది.

"కారులో సీటు ఖాళీగా వుంది మీరు రావచ్చు" జీవితంలో మొదటిసారిగా కోపం ప్రదర్శించింది కళ్ళతోనే మూతి ముడుచుకుంది

కొంగు భుజాల చుట్టూ బిగ్గరగా కప్పుకుని చకచకా అడుగులేసింది.

"వెరీ బ్యూటిఫుల్!... బట్ సిల్లీ" అనుకుని కారు "బుర్రు" మంది.

కిరణ్మయి ఇంకా నడుస్తోంది.

ఆకాశవాణి పక్కకు తప్పుకుంది అసెంబ్లీ నిశ్చేష్టంగా మిగిలిపోయింది. రవీంద్ర భారతి కోలాహలం క్షణ క్షణానికి దూరమై పోతోంది.

నందిని సిధారెడ్డి

* * *

కిరణ్మయికి పదహారేళ్ళుంటాయి. ఈ పదహారేళ్ళలోని తన పదేళ్ళ స్పృహలో... కిరణ్మయి ఎప్పుడూ తండ్రిని చూళ్ళేదు. తల్లిని మాత్రం నెల క్రితం వరకూ

చూస్తూ బతికింది.

ఏడాది క్రితం వరకూ కిరణ్మయి పువ్వులా బతికింది.

తన తల్లి తనని ప్రాణంలా చూసుకొనేది. డబ్బు లిచ్చి బడికి పంపించేది. తన తల్లికి డబ్బులెలా వచ్చేవో కిరణ్మయికి తెలీదు. కిరణ్మయి మాత్రం హాయిగా ఉండేది ఉన్నట్టుండి కిరణ్మయి తల్లి రోగిష్టి అయిపోయింది.

మంచం పట్టింది. ఎనిమిది నెలలు హాస్పిటల్ బెడ్ మీద తీసుకుంది. కూడబెట్టిన కొన్ని సొమ్ములూ ఆస్పత్రి పాలైనాయి అద్దె కొంప ఖాళీ అయిపోయింది. కిరణ్మయి సైతం హాస్పిటల్ లోనే ఉండేది. డాక్టర్లు...నర్సులు... మందులు ... కంపౌండర్లు హాస్పిటల్‌నిండా ఉన్నా, తన తల్లి రోగం నయం కాలేదు.

హాస్పిటల్ మురికి గుంటలా కనిపించింది తనకి ఆ వాతావరణం విషపు గాలిలా తోచేది. ఎనిమిది నెలలయినా కిరణ్మయి తల్లి హాస్పిటల్ బెడ్ దిగలేదు. డాక్టర్ల గొప్ప తనమే అనుకొంది కిరణ్మయి! అనుకోకుండా ఓరోజు "తన తల్లి బెడ్ మీంచి దించి వేయబడింది"

మంచం మీంచి దించింది మనిషిగా కాదు 'శవంగా' అని తెల్సేక కిరణ్మయి భోరున ఏడ్చింది.

పొంగి వచ్చే దుఃఖాన్ని అంతా కక్కబోయింది హాస్పిటల్ అరుగు మీదే. ఆస్పత్రి ఖరాబవుతుందని అక్కడ ఏడ్వనివ్వ లేదు, శ్మశానంలో కూచుండి రోజుల తరబడి ఏడ్చింది కిరణ్మయి.

* * *

కిరణ్మయి చూపులు 'బస్' వైపు చూస్తున్నాయి.

ప్రశాంత్ చూపులు కిరణ్మయిని చూస్తున్నాయి.

నల్ల కోట్ల చూపులన్నీ బాంకులవైపు చూస్తున్నాయి.

ప్రశాంత్ మనసులో 'కిరణ్మయి'

కారు కదిలింది, కారులోని ప్రశాంత్ హృదయంలో 'కార్లు' పరిగెత్తుతున్నాయి

ఆ అందం... ఆ సౌందర్యం... ఆ రూపం...తన జీవిత భాగమైతే, ఓహో వాటే లక్కీ"!

నాల్రోజులు కష్టపడి ఓసారి కిరణ్మయిని పరిచయం చేసుకున్నాడు ప్రశాంత్. తన ఇరవయ్యేళ్ళ "లోకానుభవం" ప్రయోగించాడు కిరణ్మయిమీద. కిరణ్మయి హృదయం కొంచెం ఎడం అయింది.

ఓ రోజు సాయంత్రంపూట పబ్లిక్ పార్కులో కిరణ్మయి ఒంటరిగా ఉన్నప్పుడు ప్రశాంత్ కలుసుకున్నాడు

కిరణ్మయిలో ఆకలి! ప్రశాంత్‌లోనూ ఆకలే!

ఓపొట్లం పల్లీలు కొనితెచ్చి కిరణ్మయి ముందు పెట్టాడు.

"కిరణ్మయీ, నేనో మాటడగనా..."

కిరణ్మయి బదులు పలకలేదు. తలొంచుకుంది. పల్లీలు ఒక్కొక్కటే ఒలుస్తున్నాడు ప్రశాంత్.

"నేను నిన్ను ప్రేమిస్తున్నాను."

కిరణ్మయి కళ్ళెత్తి ప్రశాంత్ కళ్ళలోకి చూసి దింపేసుకుంది. కొంగును భుజం చుట్టూ బిగుతుగా కప్పుకుంది.

"మా నాన్నని ఎదిరించ గల్ను... నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను" చేతిలో పొట్టు విసిరేసి పల్లీపలుకులు కిరణ్మయి చేయి తెరిపించి అందించాడు అయినా కిరణ్మయి

పెదవులు కదపలేదు ఆ పలుకులు తినలేదు.

"కిరణ్మయీ, నీకేం? నువ్వొప్పుకుంటే రెండ్రోజుల్లో పెళ్ళి చేసుకుంటాను.అవితిను" ఆకలి కిరణ్మయిని చంపేసింది. ప్రశాంత్ ఫోర్క్‌మీద పల్లీలు నోట్లో వేసుకుంది.

ప్రశాంత్ ఏదేదో చెబుతున్నాడు చీకటి పడింది ట్యూబ్ లైట్లు వెలిగాయి పల్లీలు ఒడిసి పోయినయ్ గాలికి కాగితం రివ్వున ఎగిరి పోయింది.

పద వెళ్దాం!"

ప్రశాంత్ కుమార్ కారులో కిరణ్మయి కాలు పెట్టింది.

* * *

కిరణ్మయి రెండ్రోజుల్నుంచి ఆకలిని పూర్తిగా మరచిపోయింది. ప్రశాంత్ కట్టించిన బంగళాలో ప్రస్తుతం కిరణ్మయి నివసిస్తోంది.

సాయంత్రం పెళ్ళి! ప్రశాంత్‌కి తనకి.

ఫ్రెండ్సందర్నీ తీసుకొస్తానని వెళ్ళాడు ప్రశాంత్

ప్రశాంత్ నిజంగా సహృదయుడు. మనుషుల్ని ఇట్టే చదవగల్డు. పరిస్థితుల్ని అర్థం చేసుకోగల్డు. అంత వున్నతమైన వ్యక్తితో! పెళ్ళి !!

డబ్బున్న వాడై వుండి, డబ్బులేని నిరుపేదని, తనని పెళ్ళి చేసుకోవడమంటే నిజానికి ప్రశాంత్ మనసు ఎంత గొప్పదై ఉండాలి!"

కారు చప్పుడయింది. కిరణ్మయి ఉలిక్కిపడి చూచింది. ఫ్రెండ్సెవరూ రాలేదు. ప్రశాంత్ ఒక్కడే హడావుడిగా వున్నాడు. సిగరెట్ పొగ రింగులు రింగులుగా వదులుతున్నాడు. "కిరణ్మయీ" నిశబ్దం పెళ్ళున విరిగి పోయింది. కిరణ్మయి పెదవులు కదిపే లోపల ప్రశాంత్ గొంతు మళ్ళా...

"కిరణ్మయీ, నువ్వు... వేశ్యవి."

కిరణ్మయి గుండె ఆగిపోలేదు. డబుల్‌కి డబుల్‌గా కొట్టుకుంటుంది. కొంచెం దమించి తోసినా అంత బాధ వుండేది కాదు అతి కష్టంగా పెదవులు విప్పింది.

"కాదు".

నోట్లోంచి సిగిరెట్ తీసి, కింద పడేసి బూటు కాలితో నలిపేస్తూ అన్నాడు ప్రశాంత్

"ఇదివరకు కాదు, కావచ్చు, ఇప్పుడు ఇప్పుడు 'కా'!"

"ఎందుకా్కవాలి? అంత కంటె చస్తాను అసలేమైంది? ఎందుకిలా...ఎవరుచెప్పారు?"

కిరణ్మయి ఏ ప్రశ్న అడగాలో తోచక తోచిన వన్నీ ఏకరువు పెట్టింది భోరుమంది

"మీ తల్లి వేశ్య. అంటే నువ్వూ అంతే కదా!"

"మా తల్లి...నా తల్లిని...ఎవరన్నారు? అంతా...అంతా... అబద్ధం! మోసం!"

కిరణ్మయి ముఖంమ్మీద నెత్తుటి చుక్కలు ఇంకిపోయాయేమో? నల్లబడి కమిలిపోయింది మొఖం.

"నువ్వేమన్నా చెప్పు, నీతల్లి వేశ్య".

"మానాన్న నాకు వేరే సంబంధం చూశాడు. ఆస్తి అంతస్తు అన్నీ వున్నాయి వాళ్ళకి."

కిరణ్మయిలో కోపం బుసలు తొక్కుతుంది. అయినా బూతులు తిట్టలేకపోయింది.

"మరి... మొన్న ... అట్లెందుకు...? అంత ఇదిగా..."

"చెబుతా, జవాబా?"

జేబులోంచి రెండు పచ్చనోట్లు తీశాడు. కిరణ్మయి మనసులా రెపరెపలాడి పోతున్నాయవి.

"రెండ్రోజులకి"

కిరణ్మయి (లో) బంగళా కూలిపోయి నట్లయింది. గుండెల్లో బర్మా పెట్టి పగల గొడుతున్నట్లుంది కిరణ్మయికి.

మాట్లాడ బోయింది. తిట్ట బోయింది. కోపం పొంగి పొరలింది. పెదవులు కది లాయి. శబ్దం రాలేదు.

కళ్ళు రక్తపు గుంటల్లా ఉన్నాయి. చుర చురా చూసింది. నోట్లనూ ... ప్రశాంత్‌నీ. కళ్ళు చూసి చూసి మూసుకు పోయాయి. తెరుచుకోలేదు. నేలకేసింది తల.

క్షణాల మీంచి కాలం పరిగెత్తుతూ నే ఉంది.

కిరణ్మయి కళ్ళు తెరిచే సరికి—

కారు వెళ్ళి పోయింది. కాలం చెయిజారి పోయింది. చుట్టూ చూసింది. అంతా శూన్యంగా ఉంది, రెండు నోట్లు తప్ప—

కిరణ్మయి మళ్ళీ ఫుట్‌పాత్ మీది కొచ్చే సింది.

పగలు మధ్యాహ్నం పూట!

ఎండకి నగరం తళ తళ మెరసి పోతుంది.

కిరణ్మయికి అది పగలైనా చీకటిగానే ఉంది.

ఆమె కళ్ళ నిండా ఒకటే చీకటి.

అయినా- కార్లు మెరపుల్లా దూసుకెళ్ళ టం చూస్తోనే ఉంది. పొంగివచ్చే కసిని దిగ మింగుకుంటోంది. రవీంద్ర భారతి ముందు రాళ్ళలా పడి వున్న కార్ల వంక చూస్తూ గట్టిగా ఉమ్మేసింది.

ఆకాశవాణి ఏదో గొణుగుతూనే ఉంది. అసెంబ్లీ హాల్ నిద్రలో జోగుతూనే వుంది. కిరణ్మయి మళ్ళా నడుస్తోనే ఉందిప్పుడు *

వచ్చే వారం:

- ఆత్మహత్యలూ, ఆగిపోండి! (విశేష రచన) — శ్రీకాంత్ రెడ్డి
- ఎన్నికలు? (కథ) — సిహెచ్. మధు
- ఫ్యాక్టరీ - ఓ సంఘం (కథ) — దేవరాజు మహారాజు
- ది గైడ్ (కథ) — వమ్మి వీరభద్రరావు
- కుంభమేళా సంరంభం — కె. కె.
- శ్రీశ్రీ చైనా పర్యటన విశేషాలు, 'అనంతం'లో.
- వాసిరెడ్డి సీతాదేవి సీరియల్ 'సావేరి'
- సినీతంత్ర • బాలతంత్ర • రాజు - పేద

— ఇంకా ఇతర ఆకర్షణలు.

ఎండ . . .

రాళ్ళు పగిలే ఎండ!

అగ్గిని జ్ఞప్తికి తెచ్చే ఎండ!!

ఆ ఎండలో రంగి . . .

తలమీద కొంగు కప్పుకొంది.

ఆ చీరకు పాత చిరుగు లున్నాయేమో చిన్న చిన్న మరకుల్లా ఎండ!

తల మాడిపోయేలా ఉంది.

కింద కాళ్ళు చెప్పులు తొడుక్కొనే అదృష్టానికి నోచుకోలేదు.

కాళ్ళు చురుక్కుమంటున్నాయి!

ముఖం మీద చెమట కొంగుతో తుడుచుకుని మళ్ళీ తలకి కప్పుకుంది.

ఎండ . . .

చకచకా మెరుస్తున్న ఎండ!

భగభగా మండుతున్న ఎండ!!

ఆ ఎండకి... రంగి కడుపులో ఆకలి . . . .

బుక్కెడు తిండికి నోచుకోని పేగులు ఆ పూట అరుస్తున్నాయి.

కనీసం మంచినీళ్ళైనా.... దగ్గర్లో నల్లాయినా లేదు.

గుండె దాహంతో కొట్టుకుంటూంది.

నాలుకమీద తడి ఆరిపోయి పిడుచ కట్టుకుపోతూంది.

'దాహం. . . . దూప....'

రంగి త్వర త్వరగా ముందుకి నడుస్తూంది.

ఎండ . . . ఎండ. . .

బీటలో పెరుగుతున్న ధరల్లా ఎండ!

భయంకరమైపోతున్న ఎండ!

భరించరాని ఎండ!

గొడుగు పట్టుకుని భూషయ్య....

పంచెతో చెమటని తుడుచుకుంటున్నాడు.

"కూలీ..., కూలీ....."

అరుస్తూ చుట్టూ చూస్తున్నాడు.

పిలుపులు రంగి చెవుల్లో పడేసరికి రంగికి కడుపు నిండినట్లయింది.

భూషయ్య.... పిలుపు ....

పిలుపు దగ్గరికి త్వర త్వరగా నడిచింది.

"అయ్యా! ఎక్కడికి పోవాలె?" రంగి అడిగింది.

"ఇగో — ఈ డబ్బాలు బస్టాండుకి మోస్కరావాలె." భూషయ్య సమాధానం.

'రెండు డబ్బాలు.... నిండా నూనె!.... అబ్బో, మోయగలనా.... ఈ స్థితిలో...' అనుకోబోయిన రంగికి ఇంట్లో రెండు పూటలనుంచి తిండిలేని పిల్లలు కళ్ళ

నందిని సిధారెడ్డి

ముందు కదిలారు. అరుస్తున్నట్లు.. ఏడుస్తున్నట్లు.... ఒకటే ధ్వనులు!

అంతే! 'మోయక తప్పదు' అను కుంది.

"సరే, ఎంతిస్తావు, సేటూ?"

"రెండు పావలాలు."

"చాలదు, బాబూ! ఒక్క రూపా యైనా ఇప్పించండి, సేటూ!"

"ఒరేం ఓ.వదు. ఆరాన ఠంటేనే... రా."

"అట్లా అనకు, సేటూ! పిల్లలు గలదాన్ని. రెండు గలిసి బరువు శానా ఉన్నయ్. ఐస్టాండు మైలు దూర ముంది... ఒక్క పావలా ఎక్కువ జేసుకోండి."

"సమయం లేదు, పదిహేనిమిషాలు లేవు. ఒక్కటే మాట... వస్తే రా.... లేకపోతే....."

వాళ్ళ మధ్యకి మరో కూలి మనిషి వచ్చింది. నోరు విప్పనే విప్పింది.

"ఎంతిస్తానంటున్నారు, సేటూ?"

"రెండు పావలాలు ఇస్తానంటున్న."

"అరువైపైసలియ్యాండి, బాబూ, నే నొస్తా..." కొత్త కూలి ఒప్పిందం.

రంగికి భయమేసింది.

'ఈ బేస్తా తప్పితే... ఎలా .... పిల్లలు .... ఆకలి.'

ఆలోచిస్తూనే రంగి ఒప్పుకుంది

"రెండు పావులాలకే... నేనొస్తా... పద, సేటూ...."

రెండు డబ్బాలు రంగి తలమీద కెక్కాయి.

రంగి నడుస్తూంది.

ఆ వెనకాలే సేటు నడుస్తున్నాడు.

ఎండ... ఎండ.... బట్టకు లెండ గొట్టే ఎండ.....

రంగి కాళ్ళకి బొబ్బలెక్కుతున్నట్లున్నాయి. తలమీద మోయలేని బరువు...

చెమట కారి ఆవిరై పోతూంది.

కడుపులో ఆకలి ఒంటిని చుట్ట చుట్టేస్తూంది.

అడుగు వేయటమే కష్టంగా ఉంది.

'ఇంకా అరమైలు..... అమ్మో! నడవగలనా?

'తప్పదు. నడవాల్సిందే.' తప్పనిసరి పరిస్థితులలో నడుస్తూంది ఆయా సంగా.

ఎండ!

నిప్పులా తెల్లగా ఉన్న ఎండ...

భూషయ్య రంగి వెనకాలే నడుస్తూ ఆలోచిస్తూ పోతున్నాడు.

ఎదురీత... ఫొటో— టి. చిత్ర (మద్రాసు)

రంగి....

రంగి వెనకాలే భూషయ్య...

భూషయ్య కళ్ళలో రంగి....

చిక్కిపోయిన రంగి నడుము....

భూషయ్య కళ్ళలో నాజూగ్గా!

ఎండిపోయిన రంగి శరీరపు ముడతలు....

భూషయ్య కళ్ళలో అందమైన ఒంపులుగా!

'అబ్బ! రంగి ఒక్క క్షణం.... ఈ... ఈ కౌగిట్లో....

భార్య చనిపోయిన ఏడాదినుంచీ స్త్రీ స్పర్శే కరువు.....

అతనిలో పాపం కామసంతృప్తి ప్రాణమిచ్చినట్లు అడుగులు బిరబిరా వేశాడు

* * *

రంగి పడిపోయింది!

నేలమీద ధన్‌మని పడిపోయింది!

నడవలేక పడిపోయిందా?

పోటురాయి తగిలి పడిపోయిందా??

భూషయ్య వికృత చేష్ట ఫలితంగా పడిపోయిందా?

అన్నీ ప్రశ్నలుగానే మిగులుతున్నాయి.

రంగితల రాయికి తగలటంతో తలకి పెద్ద గాయం పడింది.

గాయంలోంచి రక్తం కారి పోతూంది.

రక్తం .. రక్తం...

ఎర్రని రంగు ... రక్తం మడుగులా తయారయింది.

చుట్టూ ఎందరో కూడుతున్నారు.

నిల్చున్నారు.

అందరి కళ్ళలో పడిపోయిన రంగి తలలోంచి కారుతున్న రక్తం...

నిండుకుపోయిన రక్తం మడుగు...

కానీ — భూషయ్య కళ్ళలో మాత్రం?...

పడిపోయిన డబ్బాలు!

కారిపోయి నేలలో ఇంకిపోతున్న నూనె!

రక్తం మీద తేలుతున్న నూనె!

భూషయ్య గుండెలో కోపం....

నూనె పోయినందుకు కోపం...!

డబుల్ లాభం సంపాదించాలని తీసు కెళుతున్న నూనె నేలపాలయినందుకు కోపం.....

కోపం ముంచు కొచ్చింది...

రంగిని చంపివేయాలనిపించింది.

రంగి చచ్చినట్లే పడి ఉంది చిన్నగా మూలుగుతూ.

'చివరకు ఆ నూనె పైసలు వసూలు చేసుకోందే రంగిని వదల కూడదు' అనే నిర్ణయానికొచ్చి లృష్టి పడ్డాడు.

గుంపు పెరిగి పోతూంది — మళ్ళా తరిగి పోతూంది —

తలా ఒ రకంగా జాలిపడి వదు ఎతూ వెళ్ళిపోతున్నారు.

ఒక రిక్షా ఒగర్చుకుంటూ వచ్చి ముందిని ఆగిపోయింది!

రిక్షా లాగలేక రిక్షా వాడు పడి పోయేలా గుర్నాడు.

రిక్షా లొక్కుంటూ బతికి ఉన్నాయి రిక్షా దిగాడు. రిక్షాలో కూచున్న బాబూ దిగాడు.

"ఏంటి? ఏమైంది...."

జనాన్ని తోసుకుంటూ ముందుకెళ్ళి చూశాడు.

"ఎవరూ పడిపోయింది... ఎట్లా పడింది?" కళ్ళు పరిశీలించాయి.

'తన రంగి....

తను సాకలేని రంగి....

తనకు తోడుగా హమాలీ పనిచేస్తున్న రంగి.....'

"రంగీ" అని పడిపోయిన శరీరం మీద పడి ఏడ్చాడు.

కాసేపట్లో తేరుకుని, రంగిని చేతుల మీద తీసుకెళ్ళి రిక్షాలో వేశాడు.

రిక్షా ఎక్కి వచ్చిన బాబు సూటు వేసుకుని చూస్తున్నాడు.

తనని ముందు గమ్యానికి చేర్చంచే వెళ్ళటానికీ వీల్లేదంటూ మొండిగా వాదించాడు.

"ఆలస్యమయితే.... నా భార్య పానాలు మట్టిలో కలిసిపోతాయి, దొరా!"

నర్సింలు ప్రాధేయపడ్డాడు.

సూటువాలా కాళ్ళమీద పడి బతిమాలి సంతృప్తి పరిచాడు.

నర్సింలు రిక్షా ఎక్కాడు.

భూషయ్య రిక్షాకి అడ్డం తిరిగాడు.

"నూనె నష్టం భరించుకోవాల్సింది మీరే."

"నూనె డబ్బు లివ్వందే వెళ్ళటానికి వీల్లేదు. ఇచ్చాకే కదులు" అంటున్నాడు. నర్సింలు భయపడ్డాడు.

"మేం భరించుకోలేం దొరా!"

నర్సింలు బతిమాలి లాభం లేక పోయింది.

నర్సింలులో తెగింపు పుట్టింది.

భూషయ్య నిర్దయగా వాగుతున్నాడు.

ఇద్దరి మధ్యా మాటా మాటా పెరిగింది.

భూషయ్య మీద నర్సింలుకు తగని కోపం పెరిగింది.

ఆవేశంతో మాటలు విడిచిపెట్టాడు.

"నీ ఇష్టం— ఏం జేస్కుంటవో చేస్కో! నా భార్య.... నా రంగి.... పానాలు కాపాడుకోవాలి..." అంటూ నర్సింలు రిక్షా లాక్కుని వెళ్ళిపోయాడు.

భూషయ్య కోపం మరింత మండుతూంది.

* * *

ఆసుపత్రి నుండి ఆదరా బాదరాగా బయటికొస్తున్న నర్సింలుకి భూషయ్య .... అతని వెనకాల సూటువాలా.... ఆ వెనకాల ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్ళమంటూ చెప్పుకునే ఎర్రటోపీలు .... ఎదురొచ్చాయి.

"స్టేషనుకి పద!

నూనె పోడగొట్టినవట బే! పోడగొట్టింది సాలక ఇష్టమున్నట్టు తిట్టినవట. క్యాబే, బలిసిపోయింది గాడ్దె కొడుకులకు. ... అవులా, నడువ్ స్టేషన్‌కి" ఒక ఎర్ర టోపి మాట్లాడింది.

మరో టోపీ నర్సింలుకి సంకెళ్ళు వేసింది.

కొంతదూరం నడిచాక నర్సింలుకి దేవుని గుడివద్ద డబ్బు లడుక్కుంటున్న తన పిల్లలు దూరంగా కనిపించారు.

రెండురోజుల తరవాత...

కటకటాల్లోంచి బయటికి చూసిన నర్సింలు లొట్టలు బోయిన కళ్ళకి శవపరీక్ష కోసం తీసుకురాబడ్డ 'రంగి' కనిపించింది.

ఇక చూడలేనన్నంత బాధగా ముఖాన్ని చేతుల్లో దాచుకుంటూ నేలకేసి చూశాడు.

ఆ చూపుల్లో....

ఒక మెతుకోసం తగవులాడుతున్న రెండు చీమలూ.... ఆ చీమల్ని నలిపేసి దోచుకుపోతున్న చేతి వేళ్ళూ కనిపించాయి—

మరో దృశ్యంలో

మెతుకును దోచుకుపోబోయిన చేతి వేళ్ళూ, ఆ వేళ్ళని కలిసికట్టుగా కుడుతూ కుడుతూ పట్టుపట్టి ఆహారాన్ని సాధించు కొంటున్నచీమలూ కనిపించాయి. వెంటనే నర్సింలు మనసులో కొత్త మెరుపు మెరిసింది. కానీ —అడ్డంగా కటకటాలు ఎదురుపడి నిలుచున్నాయి. *



మొగ్గా పువ్వూ

ఫోటో— కె. రామస్వామిన్నరావు (చిత్రరంజన్)

జ్యోతి కథల పోటీలో
ప్రత్యేక బహుమతి
పొందిన కథ

ఆట

నందిని సిద్ధారెడ్డి

నియోన్ లైట్ల తెల్లటి వెలుగులో వెన్నెల మరుగున పడిపోయింది. మిల్క్ బల్బులా కనిపించే నిండు చంద్రుడి వంక చూస్తేగానీ, అవి వెన్నెల రోజులని తెలీనట్టుంది. సిటీలో రోజూ వెన్నెలే. అయినా — బాలి లాంటి వాళ్ళకేం వెన్నెల? బాలి లేచి నాలుగు దిక్కులూ చూసి చేతులు పైకెత్తి ఆవులించి మళ్లా కూచున్నాడు.

అయోమయం 'బంగు'లా తిప్పుతుంది.

ఆలోచన్లు గుండు సూదుల్లా గుచ్చుకున్నాయి.

మిర్చీల్లేని మిర్చీ పోట్లాం కాయితం రెప రెపలాడ్తూ వొచ్చి బాలి మొహానికీ, పెదవికీ అతుక్కుపోయినట్టుపడి జారిపోయింది.

'కాయితం' పొద్దున ఆ కాగితం కోసమే, అనవసరంగా నర్సితో తగూపెట్టుకున్నాడు. బొగ్గులకుంటలో కాయితాలు వెతుకుతున్నాడు తను. దూరంగా పాత న్యూస్ పేపర్ ఫుట్ పాత్ మీద కొట్టుకుపోతుంది గాలికి. తనూ దాని వెంటే కొట్టుకుపోతున్నట్టు నడిచాడు. ఎక్కడ్నుంచో దెయ్యంలా వచ్చింది నర్సి. పెద్ద మిఠాయి దొరికినట్టు, రిలీజింగు నాడే సినిమాకు అందునా మ్యాట్నీకి టికెట్ దొరికినట్టు గభాలున పేపరు తీసేసుకుంది. అంతే తను రెచ్చిపోయి నర్సిని తోసేసి కాగితం లాగేసుకోబోతుంటే ఎవరో 'టై' కట్టుకున్నతను

'బాబూ అరే బాబూ

ఆశ్చర్యం! ఎవరో టై కట్టుకున్నతను పిలుస్తున్నాడు. అక్కడ యిక్కడా ఆఁ అత నెక్కడికెందుకో పడులే?

''బాబూ,బీరు తెచ్చిపెడతావా?' టై ఊగ్తుతూ అడిగింది.

బాలి యింక ఆలోచన్లు చుట్టచుట్టి పక్కకు పెట్టేశాడు. "ఓ యస్‌సర్"

"ఏం బీరు తెస్తావ్"

"సర్, మీరెద్దెమ్మంటె గద్దెస"

"ఈ షాప్లో ఏమేం దొరుకుతాయ్?"

"సార్

ఈసుగా చూసే జానీగాని వైపు అమాయకంగా చూస్తూ నెత్తి గోక్కుని, "కింగ్‌ఫిషర్, ఈగలూ, సిల్వరూ, టూఫూ ఆ సార్, యూబీ "

''ఇంకా పేర్లన్నీ చదువక్కర్లేదు కాని, యూబి తెస్తవా మరి''

"ఎన్ని సార్"

''ముందైతే ఓ రెండు బీర్లు పట్రా'' ఇరవై నోటు తీసిచ్చింది టై. మూలకు పడేసిన సంచిని భుజానికి తగిలించుకుని నడవబోయాడు బాలి.

"ఇదిగో, బాబూ రెండ్రూపాయలవి తినడానికేమైనా పట్రా — నేనిక్కడ ఓ కార్నర్‌కి కూచుంటా, వచ్చెయ్" టై ఊగుతూ నడిచింది.

బెల్లం ముట్టమీద పెట్టుకుని నాకుతూ పరిగెత్తేవాడిలా పరిగెత్తబోయి మెల్లగానే నడిచాడు బాలి. జానీకి వాన్ని తన్ని ఆ బేరం లాక్కోవాలన్నంత కోపం వచ్చింది కానీ, తన్నుకోని రెండ్రోజులయినా కాందే మళ్ళా

అది, చదువులకి ప్యూరిటీ యివ్వలేం కానీ, సరదాలకీ, తగాదాలకీ పుట్టినిల్లైయిన యూనివర్శిటీ కాంపస్.

మనిషికి అన్నింటికన్నా ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి—విద్యార్థులకు చదువులకన్నా ఆటలే ఆరోగ్యకరం కాబట్టి — ఆర్ట్సు కాలేజి

రచయిత గురించి

తేదీ ఎప్పుడో తెలీదు కాని, నాకు ఊపిరి పోసింది రత్నమ్మా, బాల్‌సిద్దారెడ్డీ. ఆ ఊపిరికి చూపులు ఇచ్చింది సాహిత్యమే.



ప్రస్తుతం ఉస్మానియా తెలుగుశాఖలో 'Concept of the sun in modern poetry' మీద యం. ఫిల్ చేస్తున్నా.

నా రచనకి అయిదేళ్ళు నిండినా రాసిన కథలు తక్కువ. శివారెడ్డి కవిత్వమన్నా గోర్కీ వచనమన్నా ప్రాణం. ఇరానీ హోటళ్ల సందడన్నా, మనుషుల్ని హడావుడి పెట్టే ఉదయమన్నా ఇష్టపడతాను. శీలా వీర్రాజు చిత్రాలని కూడా. శ్రీకంఠమూర్తి 'జాతర' మరువాడ 'గోడ' మోహన్ 'రాముల వారి గుడిముందు' అల్లం రాజయ్య 'చిలకా నువ్వెటు వెళ్లావ్' భైరవయ్య 'బాస్టర్డ్స్ బట్ పిఃలైడ్జ్' మంథా 'కృష్ణపక్షం' నాకు నచ్చిన కథల్లో కొన్ని. జంపన పెద్దిరాజు 'ఫౌల్ ఫౌల్'ని. మళ్లామళ్లా చదువుకోవటం చాల ఇష్టం.

శవతల ఖాళీస్థలమంతా ప్లే గ్రౌండ్స్. అంతర్జాతీయంగా మన దేశ ఖ్యాతి ఏ రంగం నిలబెట్టలేక పోయినా, కనీసం క్రికెట్టయినా నిలబెడుతుం దేమోనన్న ఆశతో, క్రికెట్ మీద కోట్లకు కోట్లు ఖర్చుపెట్టి—ఆఫీసులకు సెలవులిచ్చి, ఆకాశవాణుల్లో కామెంట్రీలు పెట్టి, జనాన్ని అలవాటు చేసి క్రికెట్ కళని ప్రోత్సహించే పవిత్ర భారత దేశంలో ఆ యూనివర్సిటీ కూడా ఒక భాగమే కనక—క్రికెట్ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేయాలి కనక — నాలుగు క్రికెట్ గ్రౌండ్స్‌ని ఏర్పాటు చేసింది. ఇంకా బాస్కెట్ బాల్‌కీ, షటిల్‌కీ, టెన్నిస్‌కీ....ఆటకో కోర్టు చొప్పున ఆ గ్రౌండ్ విలసిల్లుతోంది. పగలంతా బౌలింగ్‌లతో, రన్స్‌తో, బ్యాటింగ్స్‌తో ఆ గ్రౌండ్ అలసిపోతుంది. చీకటి పడుతూనే సేద దీర్చుకొంటుంది. మత్తుగా తాగేస్తుంది. ప్లే గ్రౌండ్ కాస్త డ్రింక్స్ కాంపౌండ్‌గా పరిణతి చెందుతుంది.

ఆ గ్రౌండ్ ముందు, పక్కకి విద్యార్థుల హాస్టల్స్ వున్నాయి, వెనకాతలే-బార్ షాప్స్, హోటల్స్, సెక్సు పుస్తకాల షాపులూ వున్నాయి.

ఆటలతో, చదువులతో యితర కలాపాలతో అలిసిపోయిన హాస్టల్ విద్యార్థులూ—పక్కనే తార్నాకలో పెళ్ళాలతో, ఆఫీసులతో యితర సమస్యలతో విసిగిపోయిన మూడంకెల గుమాస్తాలూ—బ్రాకెట్లతో, ఫైటింగులతో సర్వ రౌడీయిజాలతో పెట్రేగిపోయే గళ్ళలుంగీ విగ్రహాలూ—ఇంకా కొందరు, అన్ని రకాల చాలామంది సాయంత్రాన్ని అనుభవించటానికి అక్కడికి చేర్తారు. ఆ గ్రౌండ్ చాలా విశాలమైంది కాబట్టి ఆంధ్రదేశంలాగే అందర్నీ ఆదరించి అతిథి మర్యాదలు చేసే పానపూర్ణ. జట్లు జట్లుగా కళకళలాడుతూ పాటలతో, పద్యాలతో



చర్చలతో తిట్లతో సందడిగా వుండి జాతర్లా వుంటుంది. కానీ, బాలికే జాతర్లో గారడీ ఆటలో తీగమీద నడిచే కుర్రాడిలాగానో, బలికోసం తీసుకెళ్ళే గొర్రెపిల్లలాగానో వుంటుంది

మస్తాన్, జానీ, వాలీ వీళ్ళు ముగ్గురూ అక్కడ డ్రింక్స్ సప్లయ్ చేస్తారు. అయిదింటి నుంచి ఏటులకోసం చూసే వేళ్యల్లో ఎదురు చూస్తూనే వుంటారు. సప్లయ్ చేసినందుకు వీళ్ళేమీ డిమాండ్ చేయరు. వాళ్ళ దయా, ధర్మం. కానీ, ఖాళీ అయిన బాటిల్సే వాళ్ళకు కూలీ.

ఒక బ్యాచికి ఎవరు సప్లయ్ చేస్తే ఆ బ్యాచితాగిన ఖాళీ బాటిల్సన్నీ అతనికే చెందాలనేది అక్కడి రూల్. రూలంటే మన దేశంలోలా రాయబడి అమలు జరగనిది కాదు రాయబడకుండానే అమలు జరిగేది.

బాలికి పదేళ్ళుంటాయ్. బాలి ఎప్పుడూఅదోలాకప్పిపెట్టుకున్నట్టుకనిపిస్తాడు. ముఖంలో ఏదో ఒక రూపేణా అతని విషాదం వొలుకుతూ వుంటుంది. అందరితో చాలా సరదాగా, జాలీగా మాట్లాడుతాడు. అందర్నీ త్వరగా ఆకర్షించే గుణమేదో వాడిలో వుందని జానీగాడికి ఈసు ఆ గుణాన్ని చూసే మస్తాన్ వాలి అంటే ఇష్టపడతాడు కానీ, జానీగాడికి భయపడి వాడు చెప్పినట్టే చేస్తూ వాన్తోనే కలిసుంటాడు మస్తాన్.

కాలి నొప్పివల్ల పరిగెత్తలేకపోతున్నాడు బాలి. షాపులోంచి తిరిగివస్తున్న బాలికి పరిగెత్తుతున్న మస్తాన్ ఎదురయాడు. "సీకోస్రం సై గట్టుకున్నోవ్రా బై గాడ్దొరినట్టే వొరుతండు. జల్ది వోరబై."

"నువ్వేట్రా ఏమన్న తగిలిందా "

"గంద్కే గదబై పోతాంది. ఆ జానీగాడెమొ దొర్లాగ కూసుంటడు. నేనెమొ కుక్కోలె ఆడ్కీ ఈడ్కీ దిర్గాలె. కిస్మత్ బేకూఫ్ దడుక్కొచుకున్నం ఏం జేస్తంర బై"

పూర్తిగా చీకటిపడింది.

ఐదారు బ్యాచ్‌లు సిటింగులో వున్నట్టున్నయ్.

మాటలు మామూలుగా చిదురుముదురుగానే వున్నాయ్.

ఇంకా అందుకోలేదు.

"సార్, తీస్కొచ్చిన సార్" అంటూ బీరు సీసాలు, మిర్చిపొట్లం, ఖారపొట్లం తీసిచ్చాడు. తిడుతున్న వాడల్లా బీరుసీసా ముట్టుకుని చూశాడు. అంతే — బీర్‌సీసాలాగే తనూ 'కూల్' అయిపోయాడు. బాలిని పేరూ అదీ అడిగి ఆప్యాయంగా పలకరించాడు. బీరు సీసాని ముద్దెట్టుకున్నాడు. బాలికి సంబంధించిన ఇతర విషయాలు అడుగుతున్నాడు. వాడు ఓపెనర్‌లో బీరుసీసాలు ఓపెన్‌చేసినట్టే చాలా విషయాలు చెప్పాడు.

"బాలీ" పిలుపు గాల్లో తేలింది,

"ఇపుడే వాస్త సార్" అని గాల్లో పరిగెత్తాడు.

సాధారణంగా హాస్టల్ స్టూడెంట్సయితేనే తనని పేరుపెట్టి పిలుస్తారు. వాళ్ళే నిత్య కస్టమర్లు కాబట్టి.

ఎవరో కాదు రాజన్‌సాబ్.

బాలి దృష్టిలో అమితాబ్ బచన్ అతను. ఎప్పుడూ అతన్తోపాటు ముగ్గురో నల్గురో వస్తుంటారు. ఈ సారి ఇద్దరే వచ్చారు. వాళ్ళిద్దర్నీ అంతకు ముందెన్నడూ చూసినట్టు గుర్తులేదు.

"అచ్చా బాలీ తీన్‌బీర్ హోనా."

"క్యాసాబ్ ముగ్గురున్నారు మూడు బీర్లే మయితయి."

రాజన్ ఒక చెయ్యి జేబులోపెట్టి ఒక చెయ్యితో కళ్ళద్దాలు సవరిస్తున్నాడు.

"బాద్‌మే దేకింగే, పహెలేతో తీన్ మంగావ్ అచ్చా బాలీ మేరా బ్రాండ్ యాద్ హైనా" రెండు పదిరూపాయల నోట్లు తీసిచ్చాడు.

"అవ్ సాబ్ అంత యాదుంది. మీ అడ్డసుతం యాదుంది. గట్లమరిస్తె. ఎట్లసాబ్ మీ అసోంటాళ్ళను. నిమిషంల వొస్త" అంటూ పరిగెత్తబోయేసరికి కాలు నొప్పి ఇమ్మిడైందేమో, పరుగుని నడకలోకి మార్చేసాడు!

చింతాకుతో రెండుకట్లు కట్టినా తగ్గలేదు.

తనని అయ్య దగ్గరికి తీస్కోని కాలు నిమురుతూ కట్టు కడతావుంటే అయ్యలోనే అవ్వ కనిపించినట్లయింది. అవ్వ గుర్తుకొస్తూనే దుఃఖం కట్టలు తెంచుకుని వస్తుంది. హిమాయత్ నగర్‌లో మార్వాడీ సేఠ్ బంగ్లాకి సిమిటి టాప్ పోసిన్నాడు-నిచ్చెనమీంచి పడిన అవ్వ-ఆ తర్వాత రెండ్రోజులకి చనిపోయిన్నాడు ఎంత ఏడ్చాడో కనీసం చావుకైనా అన్నగాడూ రాలేదు. ఎంత పాకెట్ మారైనా అవ్వ గుర్తు రాదా? వాడి తాగుడు-వాడి జులాయితనం అయ్యనీ, తన్నీ, అందర్నీ మరిపించేసింది.

తను వొచ్చిన పని మరచినట్టు బార్లు దాటేసి పోయానని గుర్తొచ్చి వెనక్కి మరలాడు బాలి.

రాజన్‌సాబ్ ఎప్పటి అడ్డా మీద లేడు. అక్కడెవరో సాయిబుల్లాంటివాళ్ళు తెలుగులో తాగుతున్నారు. రాజన్ తెలుగువాడిలాగే వున్నా ఉర్దూలోనే తాగుతాడు. బాలి అంతా వెతికాడు. ఎక్కడా కనిపించట్లేదు. జాతర్లో తండ్రి దొరకని పిల్లాడిలా తిరుగుతావుంటే జానీగాడు తన్ని చూసుకుంటూ నవ్వుతాడు. టైం వేస్టయి పోతుంది. వచ్చే బేరాలన్నీ జానీగాడి పాలవుతాయి రంధ్రం దొరకని ఎలుకలా ఆలోచిస్తూ, పిలవటానికి భయపడి కాలుగాలిన పిల్లిలా తిరుగుతున్నాడు బాలి.



"అరె బే బాలీ" కేక కొట్టొచ్చినట్టుంది.

ఆ కేక రాజన్‌దే. వెళ్ళాడు. అక్కడే రోడ్డుపక్క పూల్ కింది గొందిలో కూచున్నాడు. తెచ్చినవి వాళ్ళకిచ్చేసి "జల్దినొస్త సార్" అంటూ వెదుక్కుంటూ తన అడ్డా మీది కొచ్చేశాడు.

ఎనిమిది దాటింది.

కాంపౌండంతా అసెంబ్లీ శీతకాల సమావేశాల్లా గులగుల్లాడ్తోంది.

సిటింగ్స్ కోసం జట్లు వస్తూనేవున్నాయ్.

బాలీ, మస్తాన్‌ల పుణ్యమా అని షాపుల్లోంచి సీసాలు జట్లుజట్లుగా లేచొస్తున్నాయ్.

పాపం. బాలి అందర్నీ సరిగా సముదాయించలేకపోతున్నాడు.

అందరూ పిలవటమే.

అందరూ తిట్టటమే.

ఈమధ్య ఎప్పుడూ ఈ రోజంతా హడావుడి లేదు. దానికి తోడు ఈ రోజే కాలునొప్పి మొన్న జానీగాడు తగువు పెట్టుకోకపోతే ఈ రోజింత అవస్థయేది కాదు. తనూ పరిగెత్తేవాడే మస్తాన్‌లాగా. ఆ బాడుకావ్, అనవసరంగా తనమీద పడుతున్నాడీ మధ్య. శుక్రవారంనాడు ఆ దరిద్రం గ్రూప్ వచ్చింది. వాళ్ళే సీసాలవీ తెచ్చుకున్నారు. పోయేటప్పుడు తనని పిలిచి ఆ ఖాళీ బాటిల్స్ తీసుకుపొమ్మన్నారు. వాళ్ళు పిలవకపోతే అవి జానీగాడికే వదిలేసేవాడు. పిలిచారు కదా అని తెచ్చుకుంటే వాడు తగువు కొచ్చాడు. ఎంత సర్దిచెప్పినా లాభం లేకపోయింది. చివరకు బాటిల్స్ ఇస్తానన్నా ఊరుకోక వాటిని పగలేశాడు. కొన్ని ముక్కలు తన కాలికి గుచ్చి రక్తం చిమ్మాయి. ఆవేశంతో తనూ వాడిమీద పడ్డాడు. మస్తాన్‌గాడూ, ఇంకెవరో వచ్చి ఇద్దర్నీ చల్లబరిచారు.

"అరే, ఈ సారి బీరు అప్పుడంత సల్లగ

లేదేంట్రా" మీసాలు గద్దించేయి.

తనకేం చెప్పాలో తోచలేదు.

అతనో లారీ డ్రైవర్. అంటే లారీని అమాంతం తలమీద పెట్టుకుని నడవగలిగే వాడు. అతను పట్టుపడితే వుడుంలా వదలడని చాలామంది అంటారు. నల్లగా కాలయముడు లాగే వుంటాడు కాబట్టి చాలామంది ప్రాణాలు తీసుకుని కేబిన్‌లో పెట్టుకున్నాడు. అతను లారీ నడపనప్పుడల్లా తాగుతాడు. అతన్ని చూస్తే చాలా భయం బాలికి. తంతాడేమోనని భయంగా వుంటుంది. వాడి చేతిలో తనో బంతి అయినట్టు కుంచించుకుపోతాడు.

"బాలి" తెల్లషైట మళ్ళా పిలిచింది.

సమయం, సాకూ దొరికిందని సంతోష పడ్తూ "అబ్బీ ఆతాసాబ్" అని అటువేపు నడిచాడు.

"క్వార్టర్ విస్కీ" మత్తుగా చెప్పాడు.

అప్పటికే రెండు బీరు బాటిల్స్ ఖాళీ చేశాడు.

మళ్ళా విస్కీ!

"విస్కీ ఎట్లా తాగుతరు సార్."

"అరేయ్. నీపేరేంది, బా బాలీ, కెయస్ ఐ కంపెనీ మేనేజర్ చెప్పాక నీకెందుకు పో. వాంటెడ్ క్వార్టర్ విస్కీ" ఈ సారి యాభయి నోటు తీసిచ్చాడు.

షై ముద్దుగానే వుంటుంది.

ఇదీ అంటూ ఖచ్చితంగా చెప్పలేని ఏదో భావం ఆ మొహంలో వుంటుంది. ఆ కళ్ళు ఆ ఒళ్ళు చూస్తుంటే ఎందుకో సిగ్గు పడు తున్నట్టు కుంచించుకుపోతాయి. అందుకే— బార్స్‌లో తాగలేక ఇక్కడి కొచ్చాడేమోనని అనుమానంగా వుంది బాలికి.

"పో. త్వరగా పట్రా పో" అంటూ ఖాళీ బాటిల్ తీసుకుని పదే పదే ముద్దు పెట్టు కున్నాడు.

బాలి వెళతా వెళతా రాజన్ దగ్గరకెళ్ళి "కుచ్ హోనా సాబ్" అడిగాడు.

"అచ్చా, బాలీ, నా పేర్జెప్పి మూడు బీర్లు తీస్కరా" కళ్ళద్దాల్ని తీసి తుడిచి పెట్టు కుంటూ అన్నాడు.

"ఇయ్యరు సాబ్."

"ముందు నువ్ పొయ్యదుగు."

"లేద్సార్."

పక్కతను ఇరవై నోటుతీసి "మూడు తీస్కరా వో" అన్నాడు.

"నక్కో కైలాస్ ఉనో దేతా."

ఈలోగా బాలి డబ్బులు తీసుకని వెళ్ళి పోయాడు.

వీళ్ళమధ్య మెదలడం కంటే గాల్లో గడ మీత నడవడమే హాయిగా వుంటుందనిపిస్తుంది బాలికి.

అయ్యలాగే తనూ ఓ దగ్గర చెప్పులు కుట్టు కుంటూ కూచున్నా పొయ్యేది?

పొయ్యేది ఎప్పుడో?

పొయ్యేది—పొయ్యేది

వండటానికి పొయ్యేది?

అవ్వ పోయాక పొయ్యేసుకుని వంట మొదలెట్టిన రోజున తన చెయ్యి కాల్చుకున్నాడు.

చెయ్యేకాదు ఆ నాడే అంతా కాల్చుకున్నా పొయ్యేది.

"సేర్‌జీ మూడు టాప్, క్వాటర్ విస్కీ."

మొదట్లో బీరు తాగాలనిపించే దెపుడయినా. అడుగు చుక్కలయినా వుంచరు లక్కీ డ్రాప్స్ అంటూ చివరంటా పీలుస్తారు. బీరు విస్కీ ఎలాగూ తాగలేదు తను. పొద్దుట్నుంచి సంక టయినా తాగలేదు.

తెల్ల 'షై'కి విస్కీ యిచ్చేసి రాజన్ వైపు బయల్దేరాడు.

పదకొండవుతోంది. ఎక్కడి వాళ్ళక్కడ వెళిపోతున్నారు. జనం పల్చబడింది. మొదట్లా బోసిపోయినట్టుందా గ్రౌండ్. ఇంటికెళ్ళి పోవాలి. అయ్య తాగి టాప్ గేర్‌లో వుండుం టాడు.

"అరేయ్ బేకూఫ్ ఇది 'టాపే'నా బే" రాజన్ కళ్ళద్దాల చాటునుంచి అరిచాడు. గుక్కలో బీరు నేలమీద ఊసాడు, తిడుతూ.

"టాపే సార్" బాలి జవాబు.

మళ్లా ఓ గుక్క పోసుకున్నాడు. నోట్లోంచి

టూవ్‌గుక్క కడుపులోకి వెళ్ళటం లేదు.

"ఇది వాపస్ యిచ్చి టాప్ తీస్కరా పో"

"ఓపెన్ చేసినంక వాపవ్ తీస్కోరు సార్, గమ్మత్తుగ మాట్లాడ్తండ్రు."

"మరిదేం చెయ్యమంటవ్ బే"

సరదాగా, బాలికి రాజన్ దగ్గర వుండే చనువు కొద్దీ కొంచెం సాహసించీ అన్నాడు.

"తాగేసెయండ్రి సార్ బాగనే వుంటది"

బాలి సమాధానానికి గుక్క రెచ్చిపోయింది. అది టెస్ట్ అయినట్టు కోపంగా వొచ్చి బాలి మొహమ్మీద పడింది. బాలి మొహమంతా పేరుతో తడిసిపోతుంది. బిందువులు బిందువులుగా మొహంమ్మీంచి జారుతోంది. తుడుచుకోటానికి వాడి దగ్గర చేతులుతప్ప కర్చీఫ్ లేదు. రెండు చుక్కలు నాలుకమీద కూడా పడినయ్. అసహ్యం జుగుప్సవేసింది.

రాజన్ అసహ్యంగా కనిపించాడు.

అతని కళ్ళద్దాలు, అతని బట్టలు, అతని కాలేజీ, అతని సంస్కారం అంతా అసహ్యంగా కన్పించాయి బాలికి.

పక్కన వున్న యిద్దరూ తమకేమీ పట్టనట్లు సీసాలు నోట్లో పెట్టుకొని చీకుతున్నారు.

"పో, రాస్కెల్ ఇంకెందుకు నిల్చున్నవీడ, సువ్వర్‌కె బచ్చ"

బాలికి రాజన్‌ని బూతులు తిట్టాలనిపించింది.

పట్టుకుని కుక్కకి మల్లే చియ్యలు చియ్యలు పీక్కు తినాలనిపించింది.

మెల్లగా కదిలిపోతున్న బాలికి పక్కవాడటిగిన మాట వినిపించింది.

"ఏరా రాజూ, పాపమూ పోరణ్ణి అన్యాయంగా ఇజ్జత్ సివి గద"

"నో. నీకు తెల్వది కైలాసం, ఇంతో అంతో తాగినంకద. దీనికి అర్థం వుండాల్నన్నా, కాసంత మజా చెయ్యాల్నన్నా ఇట్లాంటి ఒకటో రెండో జేస్తేగానీ, ఎంజాయ్ అవదు—బస్తె షన్నీ, సరదా—"

ఏడుస్తూ నించున్నా బాలికి పిలుపులు తప్ప లేదు. ఎందుకు తప్పుతాయి?

వాళ్ళ సుఖాలకోసం, వాళ్ళ భోగాలకోసం,

"సాంప్రదాయ సిద్ధమయిన భారతీయ ఔషధాలకి ప్రత్యేకమయిన శక్తివుంది. ఉదాహరణకి, అమృతాంజన్."



ప్రకృతిలో లభించే అత్యంత శక్తివంతమయిన పది మూల ఔషధాలతో అమృతాంజన్ తయారు చేయబడుతోంది. అంటే అమృతాంజన్ చాలా శక్తివంతమయినది.

అందుచేత అమృతాంజన్ తలనొప్పులకు, జలుబులకు, వంటినొప్పులకు, బెణుకులకు శీఘ్రంగానూ, నిశ్చయంగానూ ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాదు అమృతాంజన్ సురక్షితమయిన బాధా నివారిణి.

అమృతాంజన్ : 80 సంవత్సరాలకు పైబడిన నమ్మకమైన దివ్య ఔషధము

అమృతాంజన్
తలనొప్పులకు.
జలుబులకు.
వంటినొప్పులకు.
బెణుకులకు

AM-2148

వాళ్ళ అవసరాలు సర్దటంకోసం తను జీవిస్తున్నపుడు ఎలా తప్పుతాయి?

"బాలిగా" తెల్ల పై అరచింది.

బాలి వెళ్ళి నించున్నా కన్నీళ్ళు కప్పుకోలేకపోతున్నాడు.

తెల్ల పై విస్కీ బాటిల్ లాగే బాలీని దగ్గరకు తీసుకుంది.

అతను బాలి మొహమ్మీదంతా తన కర్చీఫ్‌తో తుడిచాడు.

బాలి బావురుమని జరిగిందంతా చెప్పుకున్నాడు.

అతను విస్కీలా నల్లబడిపోయాడు.

బాలి మొహాన్ని ఆప్యాయంగా నిమిరాడు. గుండెకు హత్తుకున్నాడు

బాలికి అవ్వ గుర్తొచ్చింది.

అయ్య గుర్తొచ్చాడు

మనసులోనే తెల్ల పైకే మొక్కుకున్నాడు.

దేవుడి పాదాలముందు కొబ్బరికాయ తల బాదుకున్నట్టు బాలి 'పై' ముందు బాదుకున్నాడు.

పై ఓదార్చింది. సానుభూతి పద్యాలు నడిచాయి.

మిర్చీ తినమని యిచ్చి బలవంతంగా తినిపించా డతను.

బాలి కొంచెం కొంచెం మామూలు స్థితికి వచ్చాడు.

"మేం పోతున్నం రా బై" మస్తాన్‌గాడు వెళ్ళిపోయాడు.

బాలి ఒక్కసారి లేచి చుట్టూ చూశాడు. రాజన్ వాళ్ళ వ్యాచి తప్ప ఎవరు లేరు.

ఆర్.ఆర్. లాడ్జ్ వెళ్ళే రోడ్డుమీదనుంచి లారీ వెడుతోంది, మత్తుగా.

గుబురుగా కమ్ముకున్న చెట్లమీంచి ఏదో కూస్తుంది, కొత్తగా.

"బాలీ కూచోరాదుర" పై సన్నగా కూస్తోంది.

"ఇపుడే వొస్తాన్ సార్" అని తన అడ్డా మీదికి వచ్చి ఖాళీ బాటిల్స్ కూడేసిన సంచి తెచ్చుకున్నాడు. మిగిలిన ఒకటే అరా ఏరుకుని- ఇట్నుంచే ఇంటికెళ్ళచ్చని?

తెల్లపై అతను ఎదురుగా కూచోపెట్టుకుని మాటలు చెబుతుంటే ఏదో ఆత్మీయత కలుక్కుమని తొంగి చూస్తుంది బాలికి.

విస్కీ బాటిల్ ఇంకా కొంచెం మిగిలింది.

అతనిక్కూడా ఇదీ అని చెప్పలేనిదేదో మిగిలినట్టుంది.

బాలి అతన్ని తండ్రిలా, తల్లిలా, దేవుడిలా యింకా యింకా దేంతో సరిపెట్టుకోవాలో తేలక ఆకాశంకేసి చూస్తున్నాడు.

చెప్పాల్సింది ఎలా మొదలెట్టాలో తెలీక అతను బాలివైపే చూస్తున్నాడు.

తెల్ల పై చేతులు బాలి మొహాన్ని దగ్గరికి తీసుకున్నాయి.

చేతులు కదలటం ప్రారంభించాయి.

బాలికి మొదటగా ఆశ్చర్యంగా వుంది. తరువాత అయోమయంగా వుంది. పిదప యింకా దశలు మారింది. భయం మొదలయింది.

చేతులు ఇనుప పట్కారు రెక్కల్లా బాలి నిక్కర్‌లోకి వెళ్ళాయి.

తొడల్ని నలిపేస్తున్నాయ్.

బాలికి చచ్చిపోతానేమోననిపించి తన్నుకోటం మొదలెట్టాడు.

పై పిచ్చిగా రక్కుతూ నిక్కర్ పీకేసింది.

రోట్లో రోకలికి మల్లే గుండె కొట్టుకోటం బాలికి.

బాలికి అర్థంకాని ఆవేశం వచ్చింది.

శవంమీదపడ్డ నక్కలా, దొంగలమీదపడ్డ పోలీసు కుక్కలా, గద్దలా రక్కాలనిపించింది. చంపాలనిపించింది. తెల్లదనాన్ని. పైని.

కానీ——

బాలి ఏం చేయగల్డు పాపం.

ఊపిరే ఆడకుండా అయింది.

కడుపు మంటను తీర్చుకోవాలంటే, అది అసలు మంటకు దారితీసింది. ఆ మంటలో కాలే గుడిసెలు, కాష్ఠంలా కనిపించే ఆ కళ్ళలో....కథ అంతటితోనే ఆగుతుందా? ఆగితే.... అది కన్ను కాదు. మరి చిత్ర కన్నే!

చిత్రకన్ను

నందిని సిధారెడ్డి

పిడకల మధ్య నుంచి సన్నగా పొగ లేస్తుంది.

నర్సయ్య వొడ్డె ముత్తడితో కలిసి బస్తీ కెళ్ళి వందుల అమ్మకానికిగాను సొహన్‌లాల్ సేట్‌జీతో బేర మాడుతున్నాడు.

వరుశ రాములు, అమ్మగా అమ్మగా మిగిలిన అర ఎకరం నేలా అమ్ముకొని



ఎక్కువే ఇవ్వాలనీ తెలిసినా నర్సయ్య పీసుగా అడిగాడు.

"గదే రెండు వన్లకి ఎనుభై రుపాయలియ్యంగ్రడి." అన్నాడు మీసాలతను. వరుశ రాములు గోడకు చేరగిలబడి నిల్చున్నాడుతప్ప ఏమీ మాట్లాడ్డం లేదు. "ఇరవై రుపాయలిత్త" అని ఓ నిమిషం గడవకముందే "ఏమంటగ్రా" అన్నాడు నరసయ్య.

"మేంజెయ్యం, మావోడింక తక్కువడిగిండు. ఎనుభైకేం తక్కువున్నా. ఊహు. మేం జెయ్యం." అన్నాడు ఎర్ర రుమాలతను.

తాగటానికి అకుమడచుకుని తాటిచెట్టెక్కిన ఎల్లగౌడు వంక చూస్తున్నాడు - నాగరాజం. పిల్లల్ని ఇళ్ళలోకి పంపించేసి స్కూల్లోనే టీచర్లంతా కలిసి వేసుకున్న సిండికేట్‌లో సిగరెట్ తాగుతూ కమ్మలు వేస్తున్నాడు–

సరిగ్గా అదే సమయాన–

ఆ ముగ్గురినీ కన్నతల్లి బాలవ్వ ఆయాన పడటం మానేసింది.

అదేం చిత్రమో కాని - లచ్చవ్వ పోసిన తులసివసరు నోట్లో పడటంతోనే బాలవ్వ ఆయాసం చల్లారింది. లచ్చవ్వ పెద్ద నోరు చేసుకుని ఏడవటం చుట్టుప్రక్కల వాళ్ళకి ఆశ్చర్యంగా అనిపించి గునగునా పరిగెత్తుకొచ్చారు.

బాలవ్వ మాత్రం యెండుగడ్లో నిర్జీవంగా పడివుంది. ఈదురుగాలికి యెండు గడ్డి కిలకిల లాడ్తుంది కానీ బాలవ్వ మాత్రం కట్టెలా వుండిపోయింది.

*   *   *

ఏడు గంటలయి చీకటి పడ్డప్పుడు ఓ నిర్ణయాని కొచ్చాడు నర్సయ్య. "తన అవ్వ యెన్నోసార్లు తనకి బతిమాలి చెప్పేది. "నేను సచ్చిపోయినంక నన్ను పాతి పెట్టకుంగ్రడి. కాలెయ్యంగ్రడిరా. ఆఖరుకు నా దగ్గిరి బంగారం పెట్టైనా సరే" అని చేతిలో చేయి కూడా వేయించుకుంది.

కట్టె కొట్టటానికి, డప్పు కొట్టడానికి మాదిగల్ని పిలిపించుక రమ్మని వొడ్డె ముత్తడ్ని పంపాడు నర్సయ్య.

అప్పుడే నలుగురు పెద్దమనుషులు శవం దగ్గరికి చేరారు. ఇద్దరు మాదిగ పెద్దలు వచ్చారు. గోచీ, రుమాళ్ళుతప్ప అంగిల్లేవా యిద్దరికీ. "ఎంత తీసుకుంటగ్రా" అడక్కూడదనీ, కొంచెం

"ఎందుకు జేత్తగ్రా: కనరెక్కిందిరా మాదుగులకు. ఇర్వయిత్తనంటె గూడ ఒల్లనని నీల్గుతాంగ్రడు. నీ యవ్వ...." నర్సయ్య మాట్లాడ్తాంటే ఆ నోట్లోంచి తుంపరపడుతోంది. పెద్దమనుషుల్లోవున్న పోలీసు పటేల్ కూడాఏమనలేదు.

"ఇర్వయా: తూ్ఫ.... తెనుగోడిచ్చిండు యాభయి అంతకంటె అద్వానమా థూ... నీ వొంశమే గంత" మీసాలతను కోపం పెచ్రేగిపోతున్నట్లన్నాడు.

"ఉంచుతావురా నేనింత అగ్గువైనానురా పోని- అయితె అయితిగని ముప్పయికి జెయింగ్రడి :"

మాదిగల్ని నర్సయ్య చావుకాడ బేర మాడుతున్నందుకు చుట్టూ గుమిగూడుతున్నవాళ్ళు ఆయన పిసినారితనాన్ని తిట్టుకొంటున్నారు.

నలుగురు పెద్దల్లో పోలీస్ పటేల్ వుండ

బట్టలేక సారా తెప్పించుకు తాగుతున్నాడు. వక్కన్నే మస్కూరీ నిలబడి గ్లాసులో వంచిస్తున్నాడు. ఇద్దరేమన్లేదు.

మిగిలిన పెద్దే సర్పంచు.

ఆయన మాదిగలని సముదాయించ బోయి "యాభై"కి వొప్పుకో మన్నాడు.

ఎర్ర రుమాలతను సర్పంచువంక తిరిగి విషయమంతా ఏకరువు పెట్టసాగాడు.

"కాదు పటేలా ఈయినె కేమయిందని ముప్పయి త్తడు. యాభయి త్తడు. కులం తక్కువోడా? లేనోడా? ఇంటినిండ పైస లెట్కోని.... పోనీ మీ అసోంటోళ్ళకు మొఖం జూసన్న యాభయికో అరవైకో జేత్తం. ఎందుకని? అందినంత మీ దగ్గర తింటనే వున్నం. ఈ పీసోని దగ్గర తుసురంతన్న దిన్నమా మమ్ముల్ని దోస్కోక పోతెజాలు. ఇన్ని లగ్గాలు జేసుకున్నరు. ఒక్క లగ్గానికన్న పిలిసింత పెట్టింర్రా. ఇన్ని వంటలు దీసుకున్నరు. ఇన్ని కల్లాలయినయి. కల్లం కాడికి పోతె ఒక్కసారన్న ఒక్క త్తన్న పెట్టిండా. మాతోని పని జేయించుకుంటె బిచ్చం పెట్టవత్తదని చెప్పులు గూడ వాళ్ళే ముడుసుకునిరి. వగ్గాలు పేనుకునిరి. మాకేం లాబపడ్డరు? తెనుగోళ్ళకక్కర కొత్తరు. కుమ్మరోళ్ళక్కరకొత్తరు.... యానె దేనికక్కర కొత్తడు??? నాల్గు బర్రెలు పాలి త్తన్న యని సల్లకువోతె పైసలి త్తెనే పోత్తనన్న దట ఈనె పెండ్లాం. పోని, పైసలు దీస్కో నన్న సల్ల పోసిందా వుత్త నీళ్ళు పోసింది. తల్చుకుంటె కండ్లకు నెత్తు రొ త్తది. మాదే ఆండ్లనో .... ఇండ్లనో....దోసుకున్నడు. ఖర్చయిద్దనేగాదు పటేలా యిన్ని సావులయితె బొంద పెట్టింర్రుగని. ఒక్కటన్న కాష్ఠం పెట్టింర్రా కనీసం. ఇసోంటోళ్ళూరిల వుండెందుకు? వుండి దండుగ మన్నులు...."

వాడి నోట్లోంచి దూకుతున్న మాటలకి ఆనకట్ట లేకుండా పోయింది. నర్సయ్య కెన్నడూ రానంతకోపం వచ్చింది. రబ్బరు బుగ్గలో గాలిలానిండి వుబ్బిపోయాడు నర్సయ్య. ధన్మని పగిలినట్లు విరుచుకపడ్డాడు మాదిగలమీద.

"లంజకొడుకులు ఏంర్రా, ఏమంటర్రూ...తన్నుంర్రి: ఎట్లంటర్ర దోసిగ్గులేదు తన్నుంర్రి. నీ యవ్వ నేనెందుకు పెత్త. నాగిగ్గ పుట్టిర్రా కొడుకులు!"

పెద్దల సమాధానపరచే మాటలు ఎవరూ చెవిన బెట్టదలచుకోలేదు.

మీసాలతను, ఎర్ర రుమాలతను విడివిడిగా నర్సయ్యను తిడుతున్నారు.

పరుశరాములు మాత్రం పాతగోడకొరిగి

కోరిక

శ్రమించిన
సూర్యుని వంటిది
కోరిక —
మళ్ళీ మర్నాడు
ఉదయిస్తుంది.

—ఉప్పద్రష్ట సాయి

కూర్చొని కునికిపాట్లు పడుతున్నాడు.

"నీకు పుట్టాలంటవ్ లే మల్లిగినంటే తంతం ఎక్కువోనివై తెనుక సీరి కొడుకా.... పైసుంటె నెత్తిల పెట్టుకోని ఊరేగుగని గంతమాట ఎట్లొచ్చింది నీనోటికి— మా కష్టం దిన్నవ్. మమ్ముల దోసుక తిన్నవ్ మిత్తీలకిచ్చి, నాగులకిచ్చి మమ్ముల ముంచి నువులేసినవ్. మాగిగ్గ పుట్టినవను కోవన్నార నిన్ను."

లచ్చవ్వ బయట కొచ్చింది శవం దగ్గర్నుంచి లేచి.

నలుగుట్లో పడి నాలుగు మాటలనాలని నోరిడిసి పెట్టింది.

లచ్చవ్వ, నర్సయ్య ఒక పక్షం —

ఎర్రరుమాలతను, మీసాలతను ఒక పక్షం—

బూతులు తిట్టుకుంటున్నారు. మధ్యస్థులు నోరుమూసుకుని చూస్తున్నారు.

నర్సయ్య తన్నటానికన్నట్లు వాళ్ళ మీదికి ఉరకబోయాడు. పెద్ద మనుషులు నర్సయ్యను ఆపి లాక్కొస్తున్నారు. పెద్ద మనుషులు దెబ్బలు పడకముందే అలా ఆగబడతారని తెలిసుండబట్టే నర్సయ్య మాటిమాటికీ ముందుకు ఉరుకుతున్నాడు.

అక్కడ అల్లరి జోరైంది.

పొయిలో వర్షం ఉప్పురాళ్ళలా చిటపట లాడ్తున్నాయి మాటలు.

అప్పుడే నాగరాజం దిగాడు.

అక్కడ వాతావరణం బాగాలేదనీ, కలిగించుకుంటే దబ్బుమీద ఒరుగుతుందేమోనని అర్థంచేసుకుని "ఓ అవ్వా, నా అవ్వా నువ్వెట్లపోతివే ఓ అవ్వా" అని పెద్దగా ఏడుస్తూ (గాడిద ఓండ్ర పెడుతున్నట్టుంది కొందరికి) శవం దగ్గరికి పరిగెత్తాడు.

శవం దగ్గరి జనమంతా గొడవ దగ్గరికి చేరారు.

పెద్ద మనుషులన్న యాభైకి పైనెక్కువియ్యననే నర్సయ్యా. ఎనుభైకి వొక్క పైస తక్కువైనా కూడ పనిజెయ్యమన్న మాదిగలూ, అసలు విషయం గంగ మధ్యలో వాదిలేసి తిట్లు చల్లు కుంటున్నారు. /

కూర్చున్న వాళ్ళంతా యెంత జోక్యం చేసుకున్నా యెవరూ తిట్లు మానలేదు.

విచిత్రమైన కేసే అది.

ఆ కేసు నెలా పరిష్కారం చెయ్యాలో ఆ నలుగురు పెద్దలకీ అర్థంకాలేదు. నలుగుర్లో సర్పంచు, పోలీస్ పటేలుకూడా వున్నారు. వాళ్ళు సీసాలోని సారా గ్లాసుల్లో వంచుకుని అంతమంది సిగ్గుపడకుండా తాగేస్తున్నారు.

పెద్దల కర్థంకానిది లచ్చవ్వ కర్థమైంది.

తన పరిష్కారం అందరికీ వినబడేటట్లు నర్సయ్యతో చెప్పేసింది.

"వాళ్ళతోనేంది? వాళ్ళ సావు వాళ్ళు పడతరు. మనకు పింతలున్నయి - దేవుడిచ్చిన సేతులున్నయి - మనమే కట్టెలు గొట్టుకోని మనమే కాష్ఠం పేర్చుకుంటె పోదా?? పా. ఎనుభై ఇచ్చి గాళ్ళతో ఉంది? మనం జేసుకుంటె జెర సేపట్లయితది. పోదాంపా." నర్సయ్యకు లచ్చవ్వ చెప్పింది. బాగా నచ్చింది. అంత గొప్ప

దేవిప్రియ రచించిన
సమాజానందస్వామి
తెలుగు పాఠకుల అభిమానాన్ని విశేషంగా చూరగొన్న సమాజానందస్వామి
కార్టూన్ కవితల సంపుటి
చంద్ర గీసిన 50 కార్టూన్లతో పుస్తకరూపంలో
వెలువడింది! (ప్రజాతంత్ర నుంచి పునర్ముద్రితం)
వెల: 5 రూపాయలు
ప్రతులకు:
దేశి బుక్ హౌస్, నారాయణగూడ, హైదరాబాదు-29

ఆలోచన తనకే రానందుకు బాధపడ్డాడు.

"ఆఁ కాపు బిడ్డ జెప్తుంది గద - గల్ల జేసుకోంఁడ్రి. శిన కదరుంటది. పైనకు పది ముళ్ళేసేటోళ్ళు మీ కెందుకి సోంటియి?" అనుకుంటూ మాదిగలిద్దరూ వెళ్ళిపోయారు.

నలుగురు పెద్దలూ, కూడిన ఆ మందీ ఆ నిర్ణయానికి చెవులు మూసుకొని వెళ్ళి పోక తప్పలేదు.

మంది మాత్రం లచ్చవ్వ పనికి తలా ఓ రకంగా తిట్టుకున్నారు.

"ఎంత పైసుంటే ఏంపలం? బుద్ధులుండాలెగని" "ఇంతకన్న పీనుగల్నయం.."

జనం శూన్యమైంది.

శవం మాత్రం మిగిలింది.

శవంమీదపడి ఏడ్చే నాగరాజం.

గోడకొరిగి నిద్రపోతున్న పరుశ రాములూ.

తల్లి పక్కన అదేపనిగ ఏడ్చే బిడ్డా, మిగిలారు.

మధ్య రాత్రి కాలేదింకా—

గొడ్డళ్ళు పట్టుకుని నర్సయ్య, లచ్చవ్వ, కొడుకు శంకర్రెడ్డి, వొడ్డె ముత్తడూ కలిసి వెళ్ళారు.

విసుగ్గా వచ్చే మాదిగ పెద్దల వంక మిగతా మాదిగలు ఎదురొచ్చేరు.

జరిగింది విని ఆలోచిస్తూ గుడిసెలవైపు నడుస్తున్నారు.

"గిదే జరిగితే, ఒకల్ని జూసొగలు, ఒగల్ని జూసొగలు, అందరూ వాళ్ళకు వాళ్ళే చావు జరుపుకుంటరు...." అన్నాడొకతను. అందరి జీవితాలకీ హెచ్చరికలా వుందా మాట.

"జరిగితే— అటెనుక మనకు దొప్ప కూడా దొరకది. ఇప్పటికే తిండికిట్ల జస్తుంటే ఇంక ఈ యింత అసరా పోతె ఏం దొరుకుతది?" మీసాలతను నిర్ణయం చెప్పేశాడు.

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

మా చికిత్సవల్ల తెల్లమచ్చలు గలవారికి పూర్తిగా నయం అవడం ద్వారా మా వైద్యం మంచి కీర్తిని పొందింది. ప్రచారం నిమిత్తం ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా ఇవ్వబడును. మొదటి కోర్సుతోనే మచ్చల రంగు మారడం ఆరంభమవుతుంది. జబ్బు వివరాలు వ్రాయండి.

GAUTAM CHIKITSALAYA
(S-DD)
P.O.) KATRI SARAI (GAYA)

గాలి వీచినపుడు కదలిపోయిన ఆకుల్లా కదిలి కదిలి వాళ్ళంతా ఎందుకో ఒకరి ముఖాలొకరు చూసుకొన్నారు.

తెల్లారే వేళకి నర్సయ్య వాళ్ళు కొష్టం పేర్చి ఇంటికొచ్చారు. పాడె కట్టి తమ్మలి డప్పుని పిలిచారు.

నలుగురు పెద్దలు రాలేదు. జనమెవరికీ రాబుద్ధేయలేదు.

పరుశ రాములు. తలకొరివి పెట్టడానికి ఏదో కుండ ఒకచేత్తో, పొగనికక్కే కొత్తాయిని ఒక చేత్తో పట్టుకుని నించున్నాడు.

సూర్యుడు మెల్లిగా తొంగి చూస్తున్నాడు.

పాడెకు మూడో పక్క శంకర్రెడ్డి, మరి నాలుగో పక్క??

ఆడవాళ్ళు పట్టకూడదు. "ఎలా?" నర్సయ్య చుట్టూ చూశాడు. కనుచూపు మేరలో ఎవరూ లేరు. ఒక్క వొడ్డె ముత్తడు తప్ప —

నాలుగో పక్క వొడ్డె ముత్తడి చేత పట్టించక తప్పలేదు!!

తమ్మలిడప్పు మోగుతోంది.

తలిపగ్గర పిడకల్లోంచి పొగ వస్తోంది.

పాడె లేచింది.

సొన్నాయిల్లేని లోటు బిడ్డ సాగించే ఏడుపు తీరుస్తుంది.

పాడెలో బాలవ్వ శవంమీదుగా తెల్లటి మబ్బులు తేలిపోతున్నాయి.

బాలవ్వ తన జీవితంలో అందరిలా కాకండా చాలా ప్రత్యేకమైన కలలు కన్నది. వింత కోరికలే కోరుకుంది. అవన్నీ కేవలం తన చావుగురించే—.

"నలుగురు కొడుకుల్ని కనాలనుకుంది కనీసం. తనపాడె నాలుగుదిక్కులూ కొడుకులే మోయాలని!" ముందు ఆడపిల్ల పుడితే ఎంతో బాధపడిపోయింది.

తర్వాత్తర్వాత "తను చచ్చిపోతే ఏడవటానికి ఆ ఒక్కత్తే పనికొస్తుందిలే" అని సరిపెట్టుకుంది.

బిడ్డతర్వాత వరుసగా ముగ్గురూ కొడుకులే పుడితే కొండను తవ్వేశానన్నంత సంతోషపడింది.

అంతలోకే పెద్ద ఘోరం జరిగిపోయింది.

మొగుడు చనిపోయాడు.

నాలుగో కొడుకు నివ్వకండానే చనిపోయినందుకు ఆ మొగుడ్ని తను చనిపోయేవరకు రోజూ తిట్టుకుంది.

నిశ్శబ్దంగా వెళుతోంది శవం.

వీధుల్లోకి వచ్చి కట్టలు కట్టలుగా గుమికూడి చూస్తున్నారు జనం.

అంతేకాని— వెనక ఎవరూ వెళ్ళటం లేదు.

శవంమీద చల్లిన పేలాలు బాలవ్వమీద పడకండానే గాలిలోకి తేలిపోతున్నాయి. కిందపడ్డ పేలాల మీంచి కొడుకులు నడచి వెళ్తున్నారు.

"బాలవ్వకి బంగారంమీద, డబ్బు మీద పెద్ద మోజుండేది. భూమ్మీది డబ్బూ, బంగారమంతా తన ఇంట్లో చేరితే బాగుండేదన్నంత పిచ్చిగా ఉండేది. తను చస్తే ఏడుపైనా ఏడుస్తుందని బిడ్డనీ తల్లికి తలకొరివి పెట్టడానికి పనికొస్తాడని చిన్న కొడుకునీ తప్ప మిగతా ఏ కొడుకునీ అంత ప్రేమగా చూల్లేదు. నిజానికి ప్రేమ వొలకబోస్తూ కూర్చుంటే డబ్బెలా కూడుతుంది? డబ్బు కూడందే తన "చావు" బాగా ఎలా జరుగుతుంది?? ఆ ఉద్దేశ్యంతోనే మొగుడ్ని కూడా ఒక్క నిమిషం కొడుకుల్ని ముద్దాడనివ్వలేదు.

బాలవ్వ కాపురాని కొచ్చేనాటికి తన మొగుడు నాగమల్లయ్యకి ఎకరం నేలా, చిన్న మిద్దే వుండేది.

(కాన్సరొచ్చి) చావుపుండు, కార్నెల్లు నిండి తన నాగమల్లయ్య చనిపోయేనాటికి బాలవ్వ చేతులో ఇరవయి తులాల బంగారము, ఎనభై ఎకరాల నేల, రెండు కూరగాయ తోటలు, ఊరి అప్పు ఖాతాల కాగితాలూ దక్కాయి.

అనవసర ఖర్చని తను మొగుడి శవాన్ని కాలేయలేదు. కొడుకుల్తో ఎత్తించి బొంద పెట్టింది. కానీ-? తను మాత్రం తన శవం మాత్రం తప్పక కాలేయించుకోవాలనుకుంది. కొష్టంలోనే తను.

అందుకే- బంగారం.... డబ్బు....

బిగకీసి కట్టిన నారపోచల మధ్యనుంచి తెల్లగుడ్డ గాలికి రెపరెపలాడుతోంది. బాలవ్వ చనిపోయిన కలలాగే—

అతి నిశ్శబ్దంగా నడుస్తోంది శవం.

ఊరు దాటిన అయిదో గజానికే బిడ్డ ఏడవటం మానేసినట్టుంది. కొష్టానికి కాస్త దూరంగా పాడె దించారు.

దింపుడు గల్లం చేశారు. తమ్మలి వాడే పూజచేసి నీళ్ళు చల్లేడు.

బాలవ్వ పెయిమీద గంటీలు తీయాలన్నారు.

బలిమిగా లాగాడు నర్సయ్య. చెవి రంధ్రాలు నిశ్శబ్దంగానే తెగిపోయాయి.

"గంటీలు నాకే రావాలె" అన్నది బిడ్డ.

"ఖర్చు మేం పెడతన్నం. మాకే చెందుతయి" అన్నది లచ్చవ్వ.

ఇద్దరి మధ్యా తిట్లూ, వాదాలూ జరిగాయి.

పరుశ రాములు, నాగరాజం అక్కవైపే వాదించడంతో నర్సయ్య చేతిలోంచి గంటీలు స్థలమార్పు జరిగి ఆడబిడ్డ చేతి

లోకి చేరకతప్పలేదు.

పాడె మళ్ళీ లేచింది.

తమ్మలి డప్పు మళ్ళీ మోగింది. శవం ముందుకుసాగింది.

అడుగులు తడబడుతున్నాయి. ఆగిపోయాయి.

పరుశ రాములు ఆశ్చర్యపోయాడు. తమ్మలి ఆశ్చర్యపోయాడు.

పాడె మోస్తున్న నలుగురూ వెనకాతల వచ్చిన ఆడవాళ్ళిద్దరూ.... ఆ కళ్ళన్నీ ఆశ్చర్యపోయాయి.

శవాన్ని మోస్తున్న నర్సయ్య తనే శవమైపోయినట్టున్నాడు.

ఆ కాష్ఠం—

కష్టపడి పేర్చిన కాష్ఠం—

రాత్రి నిద్ర లేకుండా పేర్చిన కాష్ఠం—

ఏమైందోకాని అక్కడంతా బూడిద మాత్రం వుంది.

శవంకోసం పేర్చిన కాష్ఠం శవం రాకముందే కాలిపోయినట్టు ఆ బూడిద సాక్ష్యం చెబుతోంది.

నర్సయ్యకు ఏడుపొచ్చింది లచ్చవ్వకు మల్లే—

పాడె దిగింది.

నర్సయ్యకు కోపమొచ్చింది సూర్యుడికి మల్లే—

మంటల్లాంటి గీతలు కళ్ళల్లో ఏర్పడ్డం తోటే చెట్లు విరిచేస్తున్నట్లు పళ్ళు ఫెళ ఫెళ మన్నాయి.

"లంజ కొడుకులసంగతి.... చెప్త" మనసు ఏమంటుందోకాని నర్సయ్య కాళ్ళు మాత్రం భయంకరంగా వెనుదిరిగాయి.

మాదిగిండ్ల వైపు భూకంపంలా వెళతున్నాడు నర్సయ్య.

చింతచెట్టు కింద నిలబడి చుట్టూ చూసేడు. నిశ్శబ్దంగా వుంది. దూరంగా ఓ గుడిసె దగ్గర నలుగు రయిదుగురు కూచుని వున్నారు. పేలుతున్న ఫిరంగుల్లా అడుగులేస్తూ వాళ్ళవైపుకు నడిచాడు.

"రాజాలూ" కాసేపాగి "మీరన్నంత యిత్తగని జెర జల్డి రాండ్రి" చింతచెట్టు నీడకు చల్లబడ్డట్టు చాలా చల్లగా మాట్లాడేడు.

వాళ్ళు మరో మాటనలేదు. అందర్నీ పిలుచుకుని లేచారు గొడ్డళ్ళతో సహా— నర్సయ్య లొంగిపోవడం మాదిగలకు సంతోషంగా వుంది.

చింతల్లో కట్టె కొట్టేస్తున్నారు.

చాలా హుషారుగా గాలికి ఊగే కొమ్మల్లా ఊగుతూ టకటకా పని చేస్తున్నారు. పెరిగిన కొండను ఎక్కేసినంత సంతోషం-వాళ్ళని హుషారుగా పని చేయిస్తోంది.



"తల్లి కాని తల్లి"

ఫొటో : కె. సత్యనారాయణ ప్రసాద్, నూజివీడు

ఆడాళ్ళు పాడె చుట్టూ కూర్చున్నారు.

ఆడది కాకపోయినా ఆడాళ్ళ మధ్య శవం దగ్గరే కూర్చున్నాడు నాగరాజు.

పరుశరాములు దూరంగా వెళ్ళి తాటి చెట్టుకింద కూచుని ఎటో చూస్తున్నాడు.

నర్సయ్యా, ముత్తడు మంగపొద దగ్గర మాట్లాడుకుంటున్నారు.

చూస్తున్నంత సేపట్లోనే కాష్ఠం పేర్చటం పూర్తయిపోయింది.

అందరూ కాష్ఠం వద్దకి చేరారు.

ముత్తడు మాత్రం రాలేదు. ఎటో వెళ్ళినట్టున్నాడు.

మగవాళ్ళంతా అక్కడే ఉన్నట్టుగా చాలామందున్నారు మాదిగలు.

పాడె లేచింది.

పాడెలోని బాలవ్వ లేచింది. కాట్లో పడుకోబెట్టబడింది.

బాలవ్వ మీద కట్టె పేర్చుతున్నారు అందరూ కలిసి.

పెద్ద పెద్ద మొద్దులు తెచ్చి బాలవ్వ మీద పెడుతుంటే చాన్నాళ్ళ కసినంతా తీర్చుకుంటున్నట్లు హుషారుగా అన్పించింది మాదిగవాళ్ళకు!!

పరుశరాములు చిల్లుల కుండతో కాష్ఠం చుట్టూ తిరిగి ఎడంచేత్తో కొరివిపెట్టేడు. పొగచూరుతున్న కాష్ఠం మీద మీసాలతను కిరోసిన్ వెదజల్లుతుంటే "మంట" గుప్పున లేస్తోంది.

ఎందుకో మాదిగలు చాలా సంతోషంగా కనిపిస్తున్నారు.

బాలవ్వ చాలావరకు కాలిపోయింది.

నర్సయ్య వాళ్ళు అందరూ స్నానాలు చేయడానికి బావివైపు వెళ్ళారు.

బీడీ కాల్చుతూ వచ్చిన వొడ్డె ముత్తడు నర్సయ్య కోసం వాళ్ళనడిగి బావి వైపు వెళ్ళిపోయేడు.

తృప్తిని చప్పరిస్తూ, హుషారును మింగుతూ మాదిగలు ఊరిమొఖాన నడిచారు.

వాళ్ళ పోరలు కొందరు ఏడుస్తూ,రొప్పుకుంటూ పరిగెత్తుతూ ఎదురొస్తున్నారు.

"ఏమైందిరా" అన్నాడు ఎర్ర రుమాలతను అతనితోపాటు మరో ఇద్దరూ అదే అడిగారు.

"మంట...." అని అస్పష్టంగా వెక్కిళ్ళు పడుతూ ఏడుస్తూ అంటున్నారా పోరలు. అంతకంటె ఏమీ చెప్పటంలేదు.

కాదు జరిగింది చెప్పటానికి ఆ అమాయకత్వానికి నోరు రావటంలేదు.

మీసాలతను మరికొందరు గాభరా పడుతూ పరిగెత్తారు.

ముసలాళ్ళ పరుగుతో ఊహలుపోతూ నడిచారు.

పరిగెత్తుతున్న ఆ కళ్ళు ఆత్రంగా ఉన్నాయ్.

తీరావచ్చి గుడిసెల్ని చూసిన ఆ కళ్ళు అట్టే ఆగిపోయాయి.

కళ్ళు కొయ్యబారి చూస్తున్నాయి.

వాళ్ళ ఒక్కొక్కరికీ ఒక్కొక్క కాష్ఠం ఎదురుగా రగులుతూ కన్పించింది.

శ్రీ నందిని సిధారెడ్డి

బతికిన చావు

"అయ్యా...

అయ్యా, అయ్యా...

అయ్యా, అయ్యా, అయ్యా..."

పిలుపులు !

ఆకాశం చిల్లులుపడి కురుస్తున్నట్టు — ఒకటే పిలుపులు !

ఆ పిలుపుల్లో ఆదుర్దా వుంది. తత్తరపాటు వుంది.

తమ కష్టాన్ని ఏదో మేసిపోతున్నట్టు —

నోటి దగ్గరి ముద్ద ఎవరో దోచుకుపోతున్నట్టు —

పిలుపులు! పిలుపులు! ఒకటేపిలుపులు! ప్రకృతేనోర్రైనట్టు—

నర్సింలు చెవుల్లో పిలుపుల రాళ్లవాన

కాలవ నీళ్లకు నోచుకోని ఎకరం పొలం నర్సింలుది.

'తాయ్ బంద్'లో పాలు పంచుకునేంత డబ్బుగానీ, ధైర్యంగానీ లేని నర్సింలుకు ఊరి చెరువు నీళ్లురావు. ఆ నీళ్లు (నర్సింలు వంతువి) దొర పొలాని కెళతాయ్.

మరి, నర్సింలు పొలం ?

నర్సింలు కాలవలోంచి గూడేసుకోవాలి తన పొలానికి —

తనతో గూడేసి, గూడేసి కండలన్నీ కరిగిపోయిన నర్సింలు భార్య ఓ రోజున 'పాడే'సుకుని వెళ్లిపోయింది.

ఇప్పుడు —

కూతురు లచ్మి ఒక వంక, నర్సింలు ఒక వంక తాళ్లు పట్టుకుని తట్టతో గూడేస్తున్నవేళ —

చెవుల్లో పిలుపుల రాళ్ల వాన —

నర్సింలు 'గూడ' ఆపేసి గడ్డెక్కి చూశాడు.

కొడుకు సెంద్రిగాడు అరుస్తో పరుగెత్తుకొస్తున్నాడు.

"అయ్యా . వాయ్యా... మన వొరిసేనంత పాడయిపోతంది. ఎవ్వల్దో ఎద్దొచ్చి సేను మేత్తంది... రాంద్రే..."

పరుగులోనే చెప్పేసాడు.

నర్సింలు చేతులు పిసుక్కుంటూ దుడ్డుకర్ర తీసుకుని చేను వైపు పరుగు తీశాడు.

నర్సింలు వెనకాల సెంద్రిగాడు —

సెంద్రిగాని వెనకాల లచ్మి —

పరుగు ... పరుగు ... పరుగు

బలిసిన ఎద్దే !

చేను మేసేస్తుంది. సెంద్రిగాడి మనసు రేగిపోతుంది.

నర్సింలు మాత్రం చేతులో 'కర్ర' కింద పడేసి, ఎద్దునే మాత్రం పట్టించుకో నిష్టం లేనట్టు వెనక్కి మరలాడు.

లచ్మి మరలింది అయ్య వెనకాల్నే—

సెంద్రిగాడి కిదేంటో అసలే అర్థం కాలేదు.

"ఏందే అయ్య...ఎద్దు నేమనకుంటనే వొత్తన్నవ్ ?"

"అదెవల్దో ఎర్కేనా ? దొరవార్ది"

సెంద్రిగాడి కింకా అర్థంకాక చూస్తున్నట్టుండిపోయాడు.

'అయ్య, అక్క ఇద్దరు ఎల్లిపోయారు.

హృదయంలో వరి కర్రలు—మేయబడుతున్న వరి కర్రలు—

ఆ కర్రలే చెట్లై లేస్తున్నట్లు.....'

సెంద్రిగాని పండ్లు కిర్రు మన్నాయి.

అయ్య పడేసిపోయిన దుడ్డుకర్రను సెంద్రిగాడుతీసుకున్నాడు.

కళ్లు వంట పొయ్యిలయినట్లు —

మేస్తున్న ఎద్దుమీది కురికాడు సెంద్రిగాడు.

* * *

"అయ్యా...

అయ్యా; అయ్యాయ్యా ...

అయ్యాయ్యాయ్యాయ్యాయ్యాయ్యా .."

పిలుపులు ! అవే పిలుపులు !

చెట్లన్నీ గొడ్డలి దెబ్బల కింద పడి ఏడుస్తున్నట్టు —

ఒకటే పిలుపులు !

ఆ పిలుపుల్లో ఆదుర్దా కాదు, బాధ వుంది. తత్తరపాటు కాదు, ఏడుపు వుంది.

చీమల్ని చెప్పు కాళ్లతో నలిపేస్తున్నట్లు —

పుండు జీవితాల్ని గుండుసూదులో పొడుస్తున్నట్లు —

పిలుపులు! పిలుపులు! ఒకటే పిలుపులు!

నర్సింలు చెవుల్లో రాళ్లవాన !

గూడేయటం ఆపి గడ్డెక్కి చూశాడు నర్సింలు !

'తన కొడుక్కు...తన సెంద్రిగాడు...ఏడ్పుకుంట...

ఎవరు? కొడుతున్న దెవరు ఎవరెవరెవరు?...దొర !!

తన సెంద్రిగాడ్ని దొర వారుగట్టెతో కొడుతున్నాడు.

ఊరుకుంటే సెంద్రిగాడు సచ్చిపోతాడు.'

ఏంచేయాలో అర్థం కాలేదు నర్సింలుకి —

'దొరనెదిరించటం' 'ఉహూ '

దొర ముందు ఒక్క మాటయినా మాట్లాడలేని తను 'ఉహూ, లాభం లేదు ..తనెళ్లి అడిగితే...తనని కూడా తంతాడు. అబ్బో...ఎట్ల...ఎట్లా...ఎట్లెట్లెట్లెట్లట్ల ?????

ఏంచేయాలో తోచట్లేదు నర్సింలుకింకా —

"నా తమ్మున్ని సంపేత్తాంద్రు అయ్యో రాంద్రయ్యో నా తమ్ముడు ... నా సెంద్రి డ్ని .. రాంద్రి తంద్రో .. ఉర్కి రాంద్రయ్యో" లచ్మి తనువంతా నోరైనట్లు అరుస్తుంది.

చుట్టుపక్కల వాళ్లంతా ఓ ఇరవై మంది దాకా పరిగెత్తుకొచ్చారు. చూశారు.

నర్సింలుని రెచ్చగొట్టి మనిషో కర్ర అందుకున్నారు.

పెద్దగా ఏవో కేకలేసుకుంటూ దొరమీది కురికారు.

దొర గుండుమీదకూచున్న ఇద్దరు 'రౌడీ'లకు సైగచేశాడు. ఇద్దరూ గుండుల్లాగే వున్నారు.

నర్సింలు కర్ర లేవనే లేదు.

'తన కొడుకునే కాదు, తనని కూడా కొడతారు.

దొర పగబడితే తనని ఆ ఊర్లో బతకనిస్తాడా ?

కొడుక్కోసం...దొరని ఎదిరించి ...

రెండు వంద లెకురాల పొలాన్ని ఎకురంనర పొలం ఎదిరించి బతుకుతుందా...ఆ దెబ్బలు తను భరించగలడా...అయ్యో...'

తన చిన్నప్పుడు దొర తండ్రి కొట్టిన దెబ్బలు గుర్తొచ్చాయి నర్సింలుకి.

మిగతా వాళ్ల కర్రలకి భయపడి దొర పరిగెత్తాడు.

ఆ కర్రలు- రౌడీల కత్తులకి భయపడుతున్నాయి.

ఆ కత్తులు—వాళ్ల రెచ్చిన కర్రలకి భయపడుతున్నాయి.

రెండు కత్తుల్లోంచి ఒక కత్తి నర్సింలుని కనిపెట్టింది.

చల్లారిపోయిన కర్ర లాగున్న నర్సింలుని బెదిరిస్తే మిగతా కర్రలన్నీ బెదుర్తాయని ప్లాను వేసుకుంది.

ఒక కత్తిమీద కర్రలు పడుతున్నాయి.

మరో కత్తి నర్సింలుమీద పడింది.

అప్పుడు నర్సింలు కర్ర లేవబోయింది. అప్పటికే—ఆ కత్తి నర్సింలు కర్రని లేవనీయకుండా చేసేసింది.

* * *

'అయ్యా ..

అయ్యా...అ . య్యా . అ య్ . య...ఆ'

అవే పిలుపులు !

మెల్లగా 'కట్లు' కదులుతున్నట్లు—

హాస్పిటల్ బెడ్లు మెల్లగా కిర్రుమంటున్నట్లు-

పిలుపులు స...న్న...గా !

ఆ పిలుపులు రాళ్లవానలాలేవు. కనీసం తుంపరలానూలేవు.

గ్లూకోస్ ఒక్కొక్కచుక్కే రాలుతున్నట్టు-

రోగమొచ్చి హాస్పిటల్ గడియారం మూల్గుతున్నట్టు-

పిలుపులు !

ఎవరూ పట్టించుకోలేదు.

వినడానికి అయ్యలేదు.

చెట్‌పట్‌న నర్సొచ్చి సెంద్రిగాడ్ని తిట్టుకుంటూ వెళ్లిపోయింది.

ఆ తర్వాత కళ్లు తెరచేసరికి అక్క తల నిమురుతోంది.

"ఏందిరా సెంద్రీ?"

"అయ్యేడీ"

లచ్మి నోరు మూసుకుంది.

సెంద్రిగాడు మాత్రం నోరుమూసుకోలేదు.

లచ్మే తప్పనిసరై నోరు విప్పాల్సి వచ్చింది.

''అయ్యె.. అయ్య మన కండ్లల్ల మన్నుకొట్టి పాయిండు. కత్తిదెబ్బలు శాన వడ్డయ్. దావ్‌ఖాన రాకముందే జీవిబొయింది.''

ఇద్దరూ బిగ్గరగా ఏడ్వబోయి బిగబట్టుకున్నారు.

''పంచ్‌నామా 'సేస్త'మని పోలీసోళ్లు పీన్గ తీస్కపాయింద్రు.''

ఈసారి లచ్మికి ఏడుపొగలేదు.

పైన తిరగటంకోసం పెట్టిన హాస్పిటల్ 'ఫ్యాన్' తిరగటం లేదు.

సెంద్రిగాడి కళ్లు తిరుగుతున్నాయి.

అంతకన్నా స్పీడుగా మెదడు తిరుగుతోంది.

మాట రాలేదు. లేవబోయి పడిపోయాడు.

* * *

''అయ్యా...

అయ్యలూ...అమ్మలూ...

అయ్యలమ్మలయ్యలూ...అయ్యా... అక్కలన్నలయ్యలూ ... అయ్యా''

అవే పిలుపులు!

పదహారేళ్లు నిండి పూస్తున్నట్లు—

గుండె గట్టి చేసుకుని తుపాకీ గుండ్లవుతున్నట్లు—

ఒకటే పిలుపులు! ధన్ ధన్ ధనా ధనా ధనా ధన్ ధన్ ధన్...

ఆ పిలుపుల్లో—ధైర్యముంది. ఆక్రోశముంది. తిరుగుబాటు ఉంది. సందేశం వుంది—దేశం వుంది.

సెంద్రిగాడు బుద్ధులు పుస్తకాల్లో చదవలేదు. జీవితాల్లో చదువుకున్నాడు.

సెంద్రిగాడు జనాన్ని పోగుచేసి చెపుతూ పోతున్నాడు.

దొర కళ్లకింద బతకలేక ఉరిపోసుకున్న 'బాలి'కథ చెప్పాడు.

'తాయ్‌బందీ' దొరకూ పటేలుకూ మధ్య జరిగిన కొట్లాటలో 'బలి' అయిపోయిన సాయిమల్లని కథ చెప్పాడు.

తన తండ్రి కథ చెప్పాడు. తాగించి చంపబడ్డ, అనుభవించి చంపబడ్డ...చాలామంది కథలు చెప్పకుపోతున్నాడు.

సెంద్రిగాడు చెపుతూ చెపుతూ........

ఎండకాలం!!

దొర ఉక్కపోత భరించలేక కిటికీ తెరిచాడు.

ఎండ మండిపోతుంది.

వడ పరుగెత్తికొచ్చి మీదపడింది.

జనం ఎండకన్నా తీవ్రంగా వుంది—

కేకలు వడకన్నా ఉధృతంగా పరుగెత్తుకొస్తున్నాయ్—

గుమిగూడిన జనం...

ఇళ్లు మండి పోతున్నట్టు ఎండ!

జనం మంటలై వస్తున్నట్లు ఎండ!

క్రరలు ..ఎండ...ఎండలో క్రరలు రగుల్తున్న క్రరలై... చుట్టూ చూశాడు దొర.

పిలిచాడు. పిలిచాడు. అరిచాడు. అరిచాడు. గర్జించాడు.

ఎవరూ రాలేదు.

పెళ్లాన్ని పిలిచాడు. పేర్లుపెట్టి రాడీల్నిద్దర్నీ పిలిచాడు.

ఎవరూ రాలేదు. కనీసం జవాబన్నా రాలేదు. దూరంగా గజుల చప్పుడుతప్ప — పిలిచి అరిచినా, అరిచి గర్జించినా... నిశ్శబ్దం!! జనాల అడుగులు—క్రరల అరుపులు—అడుగులు అరుపులు—బయటికిపోతే చావే ఖాయం—ఇంట్లో—ఆ ఇంట్లోనే—ఎక్కడో దాక్కోవాలి—ఎక్కడ—ఎక్కడ దాక్కునేదీ—ఎక్కడెక్కడ ..అటు—ఇటు—అటిటెటు—ఎటు—ఎటెటు—ఎక్కడెక్కడెటెటెటు ... అయ్యో...అయ్యో...అయ్యయ్యయ్యయ్యోటెటెటెటు.........

పెరట్లో చేద బావి పిలిచినట్లనిపించింది.

లేటజ్ ఫేసిట్

జ్వాలాముఖి

"నమస్కారమండీ - మీతో ... కొంచెం మాట్లాడాలి...అనుమతిస్తారా" అంటూ ఒక అమ్మాయి గులాబీ మొక్కల్ని సరిచేస్తున్న గృహిణిని ఇంటిగేటు బయటనుండే పలకరించింది. అలా డిస్టర్బ్‌చేసిన అమ్మాయి వైపు పాటించి చూచి గేటు తీసి లోనికి రమ్మని తాను ముందుకు నడుస్తూ ఆ అమ్మాయిని డ్రాయింగ్ రూమ్‌లోకి రానిచ్చింది గృహిణి. వచ్చినమ్మాయికి అలంకరణలు లేకున్నా కొట్టొచ్చినట్లువుంది. ఛాయనచాయ — తెల్లనిచీర — ఎర్ర కుంకుమ. చేతిలో పుస్తకాలు అవీ లావుపాటివి - వచ్చినమ్మాయి కళ్ళకాంతి గృహిణి గృహాలంకరణను, బయటి గులాబితోటను పేలవం చేస్తున్నది.

ఇద్దరూ ఎదురెదురుగా సోఫాలో కూచున్నారు. గృహిణి 'ఏమిటీ విషయం? అన్నట్లు ప్రశ్నార్థకంగా చూస్తూ స్టేటస్‌ను ప్రదర్శిస్తూంది. కూర్చొని చీర కుచ్చిళ్ళను జతచేసి బార్డరును సరిచేసింది. అన్నివిధాలా మ్యాచింగును చెక్‌చేసుకుంటున్న గృహిణిని ఆ అమ్మాయే విషయంలోకి దించడానికి డెలికసీ పరిధిని దాటింది.

"నా పేరు కల్యాణి. లోకో డ్రైవర్ రంగారావుగారి అమ్మాయిని. ఈ లాలాగూడ రైల్వేకాలనీలోనే వుంటున్నాం" వివరాలు వింటూన్న గృహిణి అసలు విషయమేమిటన్నట్లుగా కల్యాణి కళ్ళల్లోకి చూసి, చూపు నిలిపింది.

"వచ్చిన పనంటారా! ఈ క్వార్టర్లు దాటాక గుడిసెలున్నాయి. అవన్నీ పోర్టర్ల పాకలు. దాన్ని 'మక్దూంకాలనీ' అంటారు. రైల్వే పోర్టర్లకు ఒక రెగులర్ జీతంకాని- జీవితం కాని ఉండదని మీకు తెలిసే వుంటుంది. ఆ అనిశ్చిత జీవితాలకు వెలుగునీయాలని పాఠశాల పెట్టాం—పోర్టర్ల పిల్లలకు స్కూలు నడుపుతున్నాం. నిధులు,భవనాలు,రైల్వేవారి గుర్తింపులు లేవు. కారణం పోర్టర్లు రెగులర్ ఉద్యోగులుకారు కాబట్టి. రైల్వే స్కూల్లోకి వెళ్ళే సదుపాయం ఆ పిల్లలకు లేదు. వాళ్ళు తమ తల్లిదండ్రులతోబాటే కూలినాలి చేసుకుని బతుకుతారు. వ్యవధి తక్కువ. అలాంటి పిల్లల్ని పోగుచేసి చదువు చెబుతున్నాం. శ్రమదానంతో పాకల పాఠశాల కట్టాం. మాకు సైన్సు చెప్పేవారు లేరు. ఉదయం పిల్లల బడి, మధ్యాహ్నం స్త్రీలబడి, రాత్రికి వయోజనుల బడి నడుస్తాయి. మధ్యాహ్నం ఆడపిల్లలకు సైన్సుపాఠాలు మీరు తీరిక చేసుకొని గంటైనా చెబితే...."

"నాకలాంటివాటిమీద ఇంటరెస్టు లేదు" విసురుగా సమాధానమిచ్చి లేచి నిలుచుంది.

"సరే వస్తానండి" అని నమస్కారం చేసి కల్యాణి బయటికి నడచివెళ్ళింది. దభాలున ఇంటి తలుపులేసింది గృహిణి. కల్యాణి వెనక్కి తిరిగిచూడలేదు. గేటు తీసుకొని వెళ్ళిపోయింది. అలా వెళ్తూన్న కల్యాణిని ధిక్కారంతో చూద్దామని కిటికీలోంచి తొంగి చూసింది గృహిణి. ఎత్తైన ఆ అమ్మాయి వెనక భాగంలో పొడుగ్గా వేలాడుతూన్న జడ కల్యాణి తీవిని రెండింతలు చేసింది. ఆమె నడకలో చూపులో స్పష్టత కనిపిస్తూంది. సంస్కారం ఆమెను నడయాడే కాంతిలా చేసింది. ఇవన్నీ చూస్తున్న గృహిణి నిజంగా డిస్టర్బ్ అయింది. జడను ముందుకు పడేసుకొని ఫెమినా తిరగేస్తూ పడగ్గదిలోకి పోయింది. మంచంమీద వాలిపోయింది... కునుకు....

గులాబీలు విరబూచిన పూలమొక్కను ధిక్కరిస్తూ ఆకాశం అంత ఎత్తుగా లిల్లీ పూవు ఎదిగిపోయింది. గులాబీపూవులు గాలికి ఆడిఆడి రెక్కలై రాలిపోయాయి. లిల్లీపూవు చెక్కు చెదరలేదు. యింకా నవ్వుతూంది....కల లాంటిది చూసిన గృహిణి "ఛీ" అంటూ లేచి చేతి గడియారం చూసుకుంది. మధ్యాహ్నం మూడయింది. ఈ రోజూ గోలకొండ ఎక్స్‌ప్రెసు లేటా అనుకొని విసుక్కుంటూండగా కాలింగ్‌బెల్.... వెళ్ళి తనే తలుపు తీద్దామనుకుంది. కల్యాణి జ్ఞాపకం వచ్చి "లక్ష్మీ!" అని పిలిచి తలుపు తీయమంది. పనిపిల్ల తలుపుతీసి అయ్యగారొచ్చినట్లు చెప్పి పెరట్లోకి వెళ్ళింది.

ఎదురుగా వస్తూన్న అయ్యగారు అమ్మగార్ని పలుకరిస్తున్నారు.

"హల్లో డియర్! ఈ రోజూ బండి లేటు. అంత ముగించుకొని వచ్చేసరికి మూడయింది. సారీ."

"సారీ మామూలేకదా, సరే గుడ్డలు మార్చుకోండి. ఆకలేస్తుంది." అయ్యగారు అన్ని పనులు అయిదునిమిషాల్లో ముగించుకొచ్చి డైనింగు టేబిల్‌ముందు ఆవురావురుమంటూ వాలాడు. అన్నీ వడ్డించిన గృహిణి ఫ్రిజ్‌లోంచి పళ్ళు పెరుగు తెచ్చి పక్కన చేరింది భోజనానికి. భోజనాలుచేస్తూ మాట్లాడుతున్నారు.

"డియర్ తలుపు నీవు తీయలేదేం?"

"మీరో కాదో అనుకొని లక్ష్మిని తలుపు తీయమన్నా."

"ఈ వేళప్పుడు నేనుకాక మరెవరొస్తారు? పోస్టుమ్యాన్ తప్ప—"

"ఎందుకు రారు? జనోద్ధారకులు కదా!"

"ఎవరొచ్చారు?"

"వచ్చారులే—లేబరు బోరు."

"సుశీలా! లేబర్ని బోరు అనవచ్చా—వారు లేకుంటే రైళ్ళేవి? మనకు కూడేది? మీ నాన్నగారి కొబ్బరితోటలేవి?"

"స్వామీ చాలు. గుత్తొంకాయ కూర తినండి. ఇంకా ఆమ్లెట్లు, పాయసం, మరీ ముఖ్యంగా, మీకిష్టమైన ములక్కాడ చారూ వున్నాయి. ఇంకా ఆవకాయ అధ్యాయం దాటలేదు."

"వెరీ గుడ్! మై స్వీట్—ఏమిటి విశేషం?...."

"శ్రావణమాసం ప్రారంభం. ఎ గుడ్ స్టార్ట్ విత్ స్వీట్."

"ఓహో సోమవారాలు మంగళవారాలు శుక్రవారాలు వరలక్ష్మీవ్రతాలు—ఒకటే తిరణాల—నీ టయిటింగుకి తగిన ఉపవాసాలు-స్టేటస్ పేరంటాలు"

"ఏది చెప్పినా లెక్చరే—ఒకటే వస

పెట్ట."

"అవును కోడిపెట్టా—ఎన్ని వారాలు కాలక్రమమైనప్పుడు — ఒకదానికి ప్రాముఖ్యత, ఒకదానిపట్ల నిర్లక్ష్యం—ఎగుడు దిగుడు సమాజం అధోగతి. శాస్త్రీయ పరిజ్ఞానంవున్నవారు ప్రతిరోజూన తర్కబద్ధంగా ఆలోచించగలరు.నీవు పైమ్ప గ్రాడ్యుయేటువి కావి ఏం లాభం! పడగ్గదిలో కూడా దేవుని పటాలే! మనిషివి రేషనల్ ఏనిమల్ అన్నారు. కావి ఏనిమల్‌గానే వున్నారు స్టేటస్ మనుషులు."

"ఇక చాల్లెండి—తినండి. నాస్తికవాదం కూడు గిట్టదు. మీ గోరాపోయినా మీకు బుద్ధి రాలేదు."

"సుశీలా నీ హ్యూమన్! గోరా పేరెత్తే వైతికార్హత నీకులేదు. ఆ మహానుభావుడు మనలాగే మనకంటే బాగా స్టేటస్‌గా బతికి వుండగలిగేవాడు. నీలాంటి మూఢుల భ్రమలకు వ్యతిరేకంగా జీవితమంతా సకుటుంబంగా పోరాడాడు. తెలుగు పుత్ర రత్నాల్లో గోరా మహానుభావుడు-నాకు గోరాకు పోలికే లేదు."

''మీరూ నాస్తికులే కదా.'

''మేనరికం మెహర్బానీ కింద బతుకుతూన్న అనాధను-దేవలవారి వాసాను దాసుడను-మామగారి అగ్రహానుగ్రహ విదగ్ధుండను. దక్షిణ మధ్య రైల్వే గార్డుండను."

''అయ్యో స్వామీ బాలవ్యాకరణం బోల్తా పడుతుంది. చిన్నయసూరి సమాధుల్లోంచి పరుగెత్తుకొస్తాడు. చాలు-అయినా మీరు మా వూళ్ళో ఉండమని బతిమిలాడినా వున్నారా! మామగార్ని, పెంచి పెద్దచేసిన పెద్దను ధిక్కరించి స్వాతంత్ర్యం ప్రకటించాడు. విజిల్ ఊదుతూ 'గోల్కొండ' గోపాల కృష్ణులయ్యారు."

''ఏంలాభం సుశీలా! అగ్ర రాజ్యాల మధ్య అడుక్కుతినే బడుగుదేశంలాంటి బతుకు నాది-అటు ప్రైవేట్ సెక్టార్ కొబ్బరితోటల కోదండరామయ్యగారు సాక్షాత్తూ అమెరికా వ్యూహం-ఇటు రైల్వేవారి పబ్లిక్ సెక్టార్ పద్మవ్యూహం-మధ్య నీవు గులాబీల అందమైన దళారివి-నా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు గానుగెద్దులాంటివి.''

''మీతో వచ్చిన చిక్కేఇది-ఏం మాట్లాడినా పార్లమెంటు చర్చ కాన్లిఫ్టు-వీలమిక్కు.''

''పార్లమెంటు అనకు....సరే....అనుమీరంతా ఒకటి నేను బ్రూట్ మెజారిటీ కింద మాట్లాడడానికి సమయం దొరకని హక్కుల విచిత్ర పదార్థాన్ని-కోపంవస్తే వాకౌట్‌ను."

''తిండి వాకౌట్‌దాకా రాలేదు.కానీయండి. ఒకటే వాగుడు-ఖండనమండనలు.''

''నీవు పలాయనవాదివి సుశీలా-నిజాన్ని ఎదుర్కోలేవు" వంకాయ ముక్క కొరికాడు.''

''నేను పలాయనవాదినా .... పలాయనవాదినా" అంటూ పెరుగుగిన్నె ఆయన ప్లేట్లో గుమ్మరించింది.

''కాదు మూఢనమ్మకాల ముద్దరాలివి-బయటి వాస్తవిక సమరశీల జగత్తులోకి రాదలచని రాకుమారివి. ఒంటి స్తంభం మేడలాంటి కొబ్బరి బొండాం చెట్టువి.''

''ఏంటా యెధవ పోలికలు-ఇంత సన్నగా వుంటే కొబ్బరి బొండాం అంటారా.''

''బోండాలు పెద్దవి-చెట్టు సన్నం.''

''వేణూ నీలో ప్రబంధకవి లక్షణాలున్నాయి.''

''పారిజాతాపహరణం చేయమనకు-పారిజాతం తెమ్మంటే చస్తా-భుక్తాయాసం - పూలన్నీ నీకే కావాలంటావు-యమస్వార్థం''

''నేను స్వార్థపరురాలినా....హద్దు పద్దు లేదు నోటికి''-అంటూ పెరుగన్నం ముగించిన వేణు ప్లేట్లో పాయసంగిన్నె గుమ్మరించింది.

''సుశీలా-ఇక్కడా నీ స్వార్థమే - నీకు పెరుగు పట్టదు కాబట్టి పెరుగు గుమ్మరించావు-నీకు పాలన్నం కావాలి - పసిదానివి కదా!-అలాగే పాయసంవద్దు వళ్ళు చేస్తుంది. నేను లావవ్వాలి-నీవు సన్నబడాలి - నేను గున్నేనుగు-నీవు సన్నపీనుగు-మీ అమ్మ

లక్క_లేమంటారు!-ఈడు జోడూలేని జంట చూడండి.''

''వేణూ నిన్ను ని ...ఏంచేయాలి! ....'' అంటూ పాలన్న చేయితీసి చెంపకు రాపి లేచిపోయింది.

''ప లా య న వా దీ విషమపరిస్థితుల్ని ఎదుర్కోలేవు - వస్తున .... పెరుగన్నం చేయి-పాయసంచేయ - వకాయపేళ్లు-గుడు గుడు గుడు గుడు గుడు!

''వేణూ! మొఖం డై పోతుంది-మళ్ళీ కడుక్కోవాలి....వద్దు ...'' అంటూ వాష్‌బేసిన్ దగ్గర వెనక్కి జరుగుతూ బతిమి లాడుతూంది___

''అయితే రెండు చేతుల్తో చెవులు పట్టుకో''!-ఆత్రంగా అ గే ఎంగిలి చేతితో చెవుల్ని పట్టేసింది-''ఛీ' అంటూ వాష్ బేసిన్ దగ్గర చేయి, కడుక్కోవడం వేణు నవ్వడంతో ఒక ష్టం ముగిసింది___

ఇద్దరూ చేతులు తుడ చుకుంటూ పడగ్గది లోకి వచ్చారు....

''సుశీలా! ఇంతకూ అప్పుడు వచ్చిన వారెవరు?'' ఇద్దరూ వంచంమీద కూర్చు న్నారు.

''పడగ్గదిలో కూడా గాలిటిక్సు తప్పవా స్వామీ?''

''ఆటుపోట్లున్న సముద్రంలో బలమైన ఓడవుంది-మామూలు యాణీకులున్నారు-ఏర్‌కండిషన్డు గ దు ల్లో అదృష్టవంతు లున్నారు-కెరటాలు పెరిగా యి-ఓడమునిగింది. ఏర్‌కండిషన్డు గది కూడా మునిగింది-సంక్షోభిత సమాజంలో ఒంటి స్తంభ మేడలో వున్నా, వాతావరణం నిన్ను నిరం తరం వేధిస్తూ మన శ్శాంతిని భగ్నం చేస్తుంది' అని చెబుతూ వేణు పచార్లు చేస్తున్నాడు ___

''వేణూ విను-ఒక పె తికేళ్ళ అమ్మాయి వచ్చింది-పేరు కల్యాణి.'

''బడిపంతులు పనిచే మనుంటుంది___ నీవు గెటవుట్ అనకపో నా-వెళ్ళిరండి అని అనుంటావు.''

''నాకు మర్యాదలేదం రా?''

''కాన్వెంటు మ్యాన ం ఎందుకులేదు? సమాజం చూసే కళ్ళు త).''

''మీ కల్యాణి ఎ దుకా పనిచేయ కూడదు?''

''ఎన్నని చేస్తుంది యూనివర్సిటీలో రీసెర్చి-రాత్రి పాఠశాల- ద్యార్థి ఉద్యమం-

ల మధ్య అనవ్యకరమైన సినిమా పోస్టర్లకు వ్యతిరేకంగా ఉద్యమం నడిపి నిర్బంధం పాలైంది కూడా___''

''ఇదంతా మీ సలహాయేనన్నమాట-''

''ఎన్నోసార్లు యూనియన్ ఆఫీసులో కలిసి ఈ విషయం చెప్పింది - నీకెప్పుడూ గుండెను బలహీనంచేసే చెత్త పుస్తకాలు విషన్లు-తప్పితే నోములు వ్రతాలు - చెబితే చేస్తావో లేదో అని తాత్సారంచేశా-తననేవచ్చి అడగమన్నా - కాస్త కల్యాణికి చేదోడు వాదోడుగా వుండరాదూ - పోర్టర్ల పిల్లలకు నాల్గక్షరాలో స్తే జీవితాంతం జ్ఞాపకం చేసు కుంటారు? బీయస్సీ చదువుకు ప్రయోజన మైనా చేకూరుతుంది. శ్రమ జీవులమధ్య తిరిగితే మెదడు తుప్పైనా వదులుతుంది- లేనివాళ్ళ జీవితాలు తెలుస్తాయి!

''అయితే నన్నెళ్ళి పాకల్లో పాఠాలు చెప్పమంటావా?''

''కాదు-ఈ రాజప్రసాదంలో పిల్లల్ని కనమంటాను.''

''ఛీ! ఫిగర్ పాడై పోదూ - ఆడదానికి అందం ప్రధానం.''

''అది మూణ్నాళ్ళ ముచ్చట - ఈ చెత్త పుస్తకాలు చదివే బదులు పంతులు పని చెయ్యి.''

''లోకకల్యాణం బాధ్యత-కల్యాణిదే.''

''ఈ దేశంలో లాట్కోకాలమిన్లు-క్యాస్మెటిక్ మెరుపులు సహస్రశిరచ్ఛేద అపూర్వ చింతా మణులు, చిత్రాంగులు, మహాత్ములు, మాయల మారాఠీలు కుంభమేలాలాగా ఊరేగుతున్నారు. తోటిమానవుల కల్యాణం చూసే కల్యాణులు అరుదు. వారే దేశానికి ఉజ్వల భవిష్యత్తు.''

''వేణూ మళ్ళీ లెక్చరు-చెక్. రెస్ట్'' వేణు ముందు కుర్చీలో కూర్చొని పేపరు చూస్తూ ''పేపరు చూశావా!'' అన్నాడు.

''రాజకీయాల బోరు.''

''సమాజం కునేగా మరికొళందు కాదు కొబ్బరితోటల కల్పవల్లి.''

''పోనీ జాబిల్లీ___విశేషాలు చెప్పు మీతా కిళ్ళ.''

''జనతా సంక్షోభం ఇంకా తెమలలేదు.... పోలరైజేషన్ జరగాలి స్వామీ! ఏడుకొండల మీది కెళ్తున్నా బస్సు లోయలో పడి పోయింది....''

''డ్రైవరు నిర్లక్ష్యం!''

''డ్రైవర్ని నిర్లక్ష్యంగా ఎందుకు తోల

నిచ్చాడు వడ్డీకాసులవాడు. భక్తుల్ని కాపా లని దేవుడికి లేదా! అంతా అజ్ఞానం-చైతం మేలుకువ భౌతిక వాస్తవికత-వాణ్ణి గా పరిచేట్లు 'గోవిందాలు' కొట్టుంటారు శిఖామణులు___కథ ముగిసింది___వైకుంఠ చేరారు___''

''వేణూ నాస్తిక్యం పనికిరాదు.''

''సుశీలా-ఆత్మవిశ్వాసం లేనివాళ్ళు శక్తినిసమ్ముతారు. నాకు ఆత్మవిశ్వాసంవుంది వైరుధ్యాలమధ్య పోరాడే తర్కంవుంది. పుట్టి నాస్తికుణ్నికాను గోరా ఆగిపోయి చోటు నుండి ఇంకా ముందుకు నడిచే గతితార్కిక భౌతికవాదిని.''

''నెక్స్ట్''

''మిగతా వారితో సమానంగా రైల్వేవారికీ ఈయాలని డిమాండ్. లింగం కమిటీ సిఫారసుల్ని కార్మికస త్రోసిపేత-గుడ్‌మళ్ళీ రైలుసమ్మె తప్పదు.''

''మళ్ళీ సమ్మెచేస్తారా? ఇక మీకు పడరు. సమ్మెలెందుకండీ?''

''రావలసిన హక్కు రాకపోతే సమ్మె వేరే మార్గం లేదు కార్మికునికి.''

''ఆ తరువాయి.''

''సమ్మెనోటీసుకు చర్చలు-నేను యనాఫీసుకెళ్ళాలి.''

''చాలు స్వామీ-కొంపముంచకండి- కోండి.''

వేణు పేపరు పడేసి విశ్రమించ పడక చేరాడు-అక్కన చేరిన సుశీ నిమిరి ''సుశీలా నీ తల్లో తెల్లవెంట్రుక... హాహా.''

''ఛీ! నిజంగానా....పీకేయ్....''

''ఇదుగో చూడు-ఎన్నని పీకాలి... రెండు....మూడు....''

''చాలు...తేలుకుపెత్తనమిచ్చినట్లుంది నీవు గుండె దడ పుట్టిస్తావు.''

''మళ్ళీ అదే అవాస్తవిక దృష్టి. నిజాన్ని భరించగలగాలి. హేతుబద్ధంగా ఆలోచించు.''

''తెల్లవెంట్రుకలుఅసహ్యమండి.పిల్లలే పాతికేళ్ళు దాటలేదు. యిదేమిటని చోద్యంగా చూస్తారు!''

''ఒకరేమనకుంటారోనని భేషజంగా కొద్దు-నిజమైన జీవితాన్ని గడపాలి. తెల్ల వెంట్రుకలు కొందరికి త్వరగా వస్తాయి. శ్రావణమాసాలు, మంగళగౌరీ వ్రతాలు వాటిని అపలేవు. ఇదొరకకమైన

జారే నయావలస విధానం. శాంతియుత సహజీవనంలో సంక్షోభానికి చిహ్నం.''

''మళ్ళీ లెక్చరూ గిరీశం మీ తాతగారా!''

''మధురవాణి మీ నానమ్మా....కొబ్బరితోటల మునలిదేవత నిద్రపో''

''మునలి అంటే....చూడు''

''సుశీలమ్మ మునలి పెళ్ళికూతురాయనే''

''ఏయ్—''

''ఇంకా కాని షాంపూలు—వాసననూనెలు....''

''పగటిపూట నిన్ను దగ్గరికి రానీయడమే నా తప్పు''

''తప్పు చేయలేదు భామా! తప్పుచేయనో భామ....ఫిగర్ పోవునో లేమా! బ్రహ్మచర్యమే కామ....

''అన్నీ ఎగతాళే నీకు....'' ఎగురుతున్న వేణువైపు చూస్తుండగానే డ్రస్ చేంజ్ చేసుకున్నాడు....

''ఇప్పు డెక్కడికి!''

''యూనియన్ ఆఫీసుకి-అంతా వస్తారు - లేటెస్ట్ డెవలప్‌మెంట్స్ తెలుస్తాయి....కనుక్కొస్తాను.''

''ఇక వచ్చినట్లే....''

''రాను....నాకు మునలిపెళ్ళాం వద్దు.''

''అలా అన్నావంటే తంతా....'' అంటూ దిండ్లు విసురుతోంది. పనిపిల్లను పిలిచి టీ రెడీ చేయమంది. డ్రస్ అయ్యే లోగానే టీ-టీ తాగి వేణు పరుగెడుతుంటే-

''నాధా ఇది న్యాయమా!'' అని నాటకాభి నయం—

''ఇది శ్వేతకేశవర్ధినీ న్యాయం డియర్-వస్తా....

''వస్తే జాతర—పోతే గాభర....''

* * *

గంభీరమైన సముద్రంలో ఆటుపోట్లు తన్నుకొచ్చినట్లే వేణూ సుశీలల సుఖమయ జీవితంలో పరిస్థితులూ తన్నుకొచ్చాయి— యూనియన్ గొడవల్లో వేణూ తిరుగుతున్నాడు. రైలు సమ్మెను విచ్ఛిన్నంచేయాలని ప్రచారసాధనాలు దొంగ యూనియన్లు చివరకు కవి సమ్మేళనాలు నిత్యనిమగ్నమై వున్నాయి. సుశీల తల్లిదండ్రుల దగ్గరికి వెళ్ళే వ్యవధికూడా లేదు. రాజీ కుదురుతుందనుకున్న సమయంలో ఒక కార్మిక నాయకుణ్ని పోటీ యూనియన్ వాళ్ళు చావగొట్టేశారు. ఉద్రేకాలు పెరిగాయి. రాజీబేరానికి రావలసిన ప్రభుత్వం భీష్మించుక కూచుంది. రైల్వేలో యువక కార్మిక సంఘాలు సమ్మెకే సిద్ధపడ్డాయి. జాతి జీవితంలో సంక్షోభం పెరిగింది. ఆర్థికమాంద్యం పరిస్థితుల్ని తట్టుకోలేక పోలీసుల్ని రంగంలోకి దించింది ప్రభుత్వం. రైళ్ళు ఆగిపోతున్నాయి.

సమ్మె జోరుగా సాగుతూంది. ఎలాగైనా ఇంజన్ డ్రైవర్లను పట్టుకెళ్ళి రైళ్ల నడపాలని భీభత్సం మొదలైంది. లాలాగూడ వర్క్‌షాప్, చిలకలగూడ, సీతాఫల్‌మండి మహోద్రిక్తంగా వుంది. పోలీసులు ఇళ్ళమీద పడుతున్నారు. కాలనీలో వుండే ఉద్యోగుల్ని పనులకు లాక్కెళ్తున్నారు. రానన్న వాళ్ళను జైల్లో తోస్తున్నారు. కల్యాణి తండ్రి జైలు పాలయ్యాడు.

మల్లెపూలకన్నా మత్తెక్కించే హాయి!
మా కొత్త నవలలు చదివితే కలుగు ప్రతిరేయి

ఈ నాడు శరపరంపరగా వస్తున్న నవలలన్నీ ఒకే మోస్తరుగా వుండి విసుగు కలిగిస్తున్నాయని కొందరి కామెంట్. పాఠకలోకాన్ని విశేషంగా రవళింపచేసిన సీరియల్ నవలా సముద్రం నుంచి ఏరిన నవలా రత్నమాలను మీ అభిమాన ప్రచురణ సంస్థ సగర్వంగా సమర్పిస్తోంది.

ఈ నాటి వనితా వాణి

తిరుగుబాటు	6-00
చెలగాటం	6-00
దారితప్పిన తండ్రి	6-00

త్వరలో : డాక్టర్ ఐ లవ్‌యూ

* ఈ నాడు వెలువడుతున్న నవలలతో పోల్చిచూస్తే ... వెలకు లభించేవి నవభారత్ ప్రచురణలే! అన్ని బుక్ స్టాల్స్‌లోనూ లభించును.

అర్పణ	డాక్టర్ కె. వి. కృష్ణకుమారి	7-50
రాగమాలిక	మాధవపెద్ది పుణ్యశీలా ప్రసాద్	7-50
శాంతితీరం	చక్కిలం విజయలక్ష్మి	6-00
తండ్రులూ - తీర్పు మీదే	,, ,,	6-00
పూలనావ	గోవిందరాజు సీతాదేవి	6-00
అమృత హృదయాలు	యలమంచిలి ఝాన్సీలక్ష్మి	6-00
తల్లిచాటు బిడ్డ	కవనశర్మ	6-00

పాఠకలోకాన్ని పరవశింప చేస్తున్న

అగ్నిపూలు	యద్దనపూడి సులోచనారాణి	10-00
పారిపోయిన చిలక	పురాణం సీత	7-50
సావిత్రి	చివుకుల పురుషోత్తం	7-50
సుందరి	,, ,,	6-00

నవభారత్ బుక్ హౌస్ :: ఏలూరు రోడ్డు, విజయవాడ-2

నిర్బంధకాండకు వ్యతిరేకంగా కల్యాణి యూనివర్సిటీ విద్యార్థుల్ని, మేధావుల్ని, కార్మికుల్ని కార్మికుల పిల్లల్ని కలిపి పెద్ద ఊరేగింపు తీసింది. మధ్యలో లాఠీఛార్జి జరిగింది. రెచ్చిపోయిన జనం పోలీసుల ముక్కుబట్టి మూడు చెరువుల నీళ్ళు తాగిస్తున్నారు.

కల్యాణిని ఆమె తమ్ముణ్ణి నిర్బంధించడానికని కాలనీ అంతా వెదుకుతున్నారు పోలీసులు. రాత్రిపూట లైట్లు రావటంలేదు. కాల్పులకు నిరసనగా, సంఘీభావ ప్రదర్శనగా మిగతా కార్మికులుకూడా సానుభూతి సమ్మె చేస్తున్నారు. పోలీసులకు ప్రజలకు సందుగొందులలో పోరాటం సాగుతూంది. చచ్చిన వాడు, పట్టుబడినవారి లెక్కలు తేలటంలేదు. ప్రతిపక్షాలు వణుకుతూ ఏం చేయాలో తోచక మౌనం వహించాయి. కొందరు ఖండన మండనల్లోకి దిగారు. పత్రికలు [illegible]కులో అమ్ముడుపోతున్నాయి. కరపత్రాల వర్షానికి అంతులేదు.

ఆ రాత్రి కర్ఫ్యూ విధించారు. రైల్వే కాలనీలో జనం మూకను తరుముతూ పోలీసులు పరుగులు తీస్తున్నారు. దౌర్జన్యకాండ కొనసాగుతూంది. పోలీసులు దెబ్బతిన్న పాముల్లా పగబట్టి తిరుగుతున్నారు. దొరికిన యువకుణ్ణిలా చితకతంతున్నారు, గురిపెట్టి కాలుస్తున్నారు.

జనం గోలచేస్తూ పరిగెత్తిన చప్పుడు విన్నది సుశీల. కిటికీలుకూడా మూసివేసింది. లైట్లారిపోయినా కొవ్వొత్తులతో బిక్కు బిక్కుమంటూ పనిపిల్ల లక్ష్మితో కాలక్షేపం చేస్తూంది.

తన తండ్రిని కూడా పట్టుకెళ్ళినట్లు చెప్పి లక్ష్మి నేలమీద నిదురపోయింది. సుశీల నిద్ర రాక గడియారం చూస్తూ కూచుంది. రాత్రి రెండు కొట్టారు.

తలుపు తట్టిన చప్పుడు - లక్ష్మిని లేపి మెల్లగా వెళ్ళి తలుపుతీసింది. వచ్చిన బూట్ల భైరవుడు మీసాలున్న సాయుధ పోలీసు— లోనికి రావడంతోనే లక్ష్మిని తలమీద బాది కింద పడేశాడు. పన్నెండేళ్ళ బక్కచిక్కిన పిల్ల పెనుగులాడి స్పృహతప్పిపోయింది. తలుపేసి సుశీలమీద పడ్డాడు. ఓపికున్నంతసేపు ఇల్లంతా తిరిగింది. దొరికిన ప్రతి చిన్న దాంతో దాడిచేసింది. పూజగదిలో వున్న ప్రతి వస్తువుతో కాముకుణ్ణి కొట్టింది. దేవుని పటాలు పగిలిపోయాయి. పడగ్గదికి పరుగెత్తి గెడపెట్టింది. విరగ్గొట్టి దూరాడు పశువు— ప్రతివస్తువూ చిందరవందరచేసి ఆత్మరక్షణ కోరింది. రాధాకృష్ణుల దేవుని పటాలతోదాడి చేసింది ఏం లాభం?

కంచి కామాక్షి, మధుర మీనాక్షి, కాశీ విశాలాక్షి, కనకదుర్గ, నరసింహస్వామి, భద్రాద్రిరాముడు, కాశీ విశ్వేశ్వరుడు, శబరిమలై అయ్యప్పన్, మురుగన్, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, విఘ్నేశ్వరుడు, ఏడుకొండలవాడు, బీబీనాంచారమ్మ అన్ని దేవతలకూ పడిపడి దండాలుపెట్టింది. ముడుపులు చెల్లిస్తానంది— సాయిబాబాలు, అమ్మలు వగైరా నయాదేవుళ్ళ మహాత్మ్యాలను కోరింది....ఏం లాభం?— పశుకామం జయించింది. ముద్దకడ్డువస్తున్న మంగళసూత్రం ముక్కలై బూట్లకింద నలిగింది. ఆకలిగొన్నవాడు సంస్కారం చెప్పబడనివాడు - నాగరికత నేర్పబడనివాడు సంస్కృతి ఛాయలకు రానివాడు, కండబలంతో పెరిగి కండబలంగా వుండి కొవ్వు రాజ్యానికి పనికొచ్చే కేవలం కొవ్వుగాడు కామం తీర్చుకొని వెళ్ళిపోయాడు. రెక్కలైరాలిన గులాబి తొడిమలా ఎందుకూ పనికిరాని దేవుళ్ళ పటాలమధ్య వరలక్ష్మీ వ్రతం నిర్వీర్యతలా పడుంది శీలం చెడిన ఈ దేశం సుశీల.

కర్ఫ్యూ సడలించగానే జనం కోలాహలం మొదలైంది. ఆస్తి ప్రాణనష్టాల జాబితాలు - శీల నష్టం ఇంకా పరిగణనకు రాని పరువు ప్రతిష్ట-ఉదయం ఏడింటికి లేవగలిగిన గాయాల లక్ష్మి పరిగెత్తికెళ్ళిన కల్యాణి తమ్ముడు వైద్యవిద్యార్థి కిశోర్‌ని తీసుకొచ్చింది వెనక ద్వారంగుండా. వచ్చాడు చూశాడు-మందులు, ఇంజక్షన్లు చెప్పాల్సినవిచెప్పి వెళ్ళిపోయాడు. గుడిశలవాళ్ళొచ్చారు. ఇల్లు సర్దారు. ధైర్యం చెప్పారు.

ఉద్యమకారులకు అధికారులకు రాజీ కుదిరింది. ప్రతిపక్షాలు సంతకాలు పెట్టాయి. సమ్మె విరమణ జరిగింది. హక్కులు డిమాండ్లు శంకరుడి మాయావాదంలా మెలికలు తిరుగుతున్నాయి. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ఒక విషయమని ప్రతిపక్షాల ధీమా. వేలాది నిర్బంధితులూ విడుదలయ్యారనికూడా వారి సంతృప్తి. కాని విడుదల కాకూడని జాబితా వున్నట్లు జనానికింకా తెలియలేదు. ప్రతిపక్షాలు గప్‌చిప్. కొన్ని తెగించి నిజం చెబుతున్నాయి. కొన్ని రాజకీయ ఒప్పందాల కింద సహజీవనం కింద కుత్తుకలు పిసుక్కుంటున్నాయి.

విడుదలై వచ్చిన లక్ష్మి తండ్రి సుశీలమ్మగారికి ధైర్యం చెప్పాడు. వేణుగోపాలరావు గొప్ప మనిషన్నాడు. దేవుడనలేదు. అయినా సుశీల సగం పిచ్చిదైంది. యాంత్రికంగా వుంటున్నది. జీవితం విరిగిపోయింది.

కల్యాణి రాత్రిపూట వచ్చి తోడుగా పడుకుని వెళ్తున్నది. ఎన్నో విషయాలు చెబుతున్నది—"శీలం చెడిన స్త్రీకి బతికే హక్కులేదనడం దుర్మార్గం. స్త్రీ కేవలం అనుభవించదగిన తాజాఫలం కాదు. జీవిత భాగస్వామి - శ్రమ దోపిడి అంతర్భాగంగానే స్త్రీ అలా బానిస, అనుభవైకవేద్యం చేయబడింది. సమసమాజం ఆ బానిసభావాన్ని నిర్మూలిస్తుంది. మీ వేణూ నేను వేలాదిజనం ఆ దిశలోనే వున్నాం. ఈ సమ్మె ఆ దిశలోనే సాగింది. ద్రోహులు అన్నిట్లో వుంటారు. అక్కా భయపడకు వేణు కేవలం భర్తకాదు" అని కల్యాణి వాక్యాలు విన్నా తృప్తి కలుగలేదు. ఒక రాత్రి కల్యాణి రాలేదు. నిద్ర మాత్రలు వెంట తీసుకొని, లక్ష్మి పడుకున్నది చూసి, రైలుపట్టాలవైపు నడిచింది. మాత్రలు వేసుకొనివచ్చే రైలుకు ఎదురుగా పడుకుంది. అక్కడే దూరాన ఆగిన మరో రైలుపెట్టెలో సమావేశమైన కల్యాణి ఆ సీదను చూసి పరుగెత్తుకొని వచ్చి సుశీలను పైనవేసుకొని పడిపోయింది వెనక్కి. రైలు వెళ్ళాక చూడగా సుశీలమ్మగారు. మిగతా కార్మిక సోదరులూ వచ్చారు.అందరూ సుశీలమ్మను ఇల్లుచేర్చారు.

ఉదయం తలుపు తట్టిన చప్పుడు విని కల్యాణి తలుపు తీసింది, లక్ష్మిని వెంట తీసుకొని వెళ్ళిపోతూ "వేణూ జాగ్రత్త" అని హెచ్చరించింది. వేణు తలుపువేశాడు. వెళ్ళి చూస్తే వరండాలో పడగ్గదికి ముందున్న చాప మీద అలసి పడుకొని వుంది తన సుశీల— నిద్రాభంగం చేయొద్దని వెళ్ళి పడగ్గది మంచం మీద పడుకున్నాడు—నిద్రపట్టింది.

సుశీలకు మెలకువ వచ్చింది—రైలుపట్టాలకు బదులు ఇక్కడున్నందుకు ఆశ్చర్యపోయింది. లక్ష్మికోసం చూసింది. లేదు— కల్యాణీ లేదు—హ్యాండ్ బ్యాగ్ అలాగే చాపపక్కన వుంది. పడగ్గది చూసింది. కింద బూట్లు విడిచివున్నాయి. పైన మంచంమీద తన వేణు నిద్రపోతున్నాడు. లేచి పరుగెత్తింది దగ్గరగా — ఛీ: తాకరాదనుకొని

వెనక్కి మళ్ళింది-అదే పడగ్గది. తన శారద రాత్రుల పరిమళ స్పర్శల స్మార మందిరం-కాని దుర్గంధభూయిష్టమైంది. తా ఇక పనికి రాను అనుకొని తలుపుకు త కొట్టకొని ఏడుస్తున్నది.

తలుపు చప్పుడువిన్న వేణు ద్రలేచాడు. వెళ్ళి సుశీలచేయి పట్టుకొని ంచందాకా తీసుకవచ్చాడు-సుశీల నిలుచొని డుస్తూంది.

"నీవు విన్నా నాకు సుశీ వే నేడూ సుశీలవే. మన సంబంధం కేవ శారీరికం కాదు. అది ఒక రకమైన శరీరవ్యాపారం— చిన్ననాటినుండీ కలిపి పెరిగాం. థలు చెప్పు కున్నాం. కలలు కట్టుకున్నాం. ఒక దుర్మార్గుడు మన కలల్ని క్షణకాలం చెరబె గానే మన జీవితం భగ్నమైనట్టేనా?! — ప్పు—అది చాల పొరపాటు అంచనా — శీ ం చెడడం బాగుపడడం అనేది పరిస్థితుల ర్ణయం— సమాజదౌష్ట్యం. నీవు ఎల్లకాలం కు పవిత్ర మైన సహధర్మచారిణివే—సుశీల ! — బాధ పడకు. సంస్కృతిలేని అధికారం ంతకంటే భిన్నంగా ప్రవర్తించదు. వారినలా సంస్కార శూన్యులుగానే వుంచి రాజ్యం చేస్తంది స్వార్థ పరకూటమి. ఈ సమాజం మా ాలి—ఈ వ్యవస్థ నాశనం కావాలి. ఇలాంటి దుర్మార్గం మరెవ్వరికీ జరగరాదు — అందుకే మా పోరాటం."

ఇన్ని చెప్పినా అలాగే ఏడుస్తూ నిలుచున్న సుశీలను మళ్ళీ దగ్గరికి తీసి "సుశీలా ఇప్పటికీ నీవు నా గారాల సత్యభామవే—నేను హేతువాదిని. నాకీ సెంటిమెంట్లు లేవు. మనిషిని కేవలం రక్తమాంసాల కళేబరంగా మాత్రమే చూడను. నా సిద్ధాంతం అదికాదు. నీవే నా యజమానురాలివి." ఆ మాటలనగానే ఏడుస్తూ కౌగిలి చేరింది. వేణు కౌగిట్లో అలాగే ఆ రోజంతా వుండిపోయింది. వేణు నిజంగా కొత్తగా కనిపిస్తున్నాడు. గదులు మళ్ళీ శుభ్ర పడ్డాయి. గోడలమీద ఏ చిత్రాలూ లేవు.

సుశీల గదుల్ని ఊడ్చి చెత్తను బయట పారేసింది. కాలం మొదట మందంగా సాగినా క్రమంగా వేగంలోకి వచ్చింది. సుశీల లేబరు కాలనీలో పాఠాలు చెబుతూ వుంది. గుడిశల వాళ్ళు సుశీలమ్మను గౌరవంగా చూస్తున్నారు. జీవితం కొంత ముందుకు నడిచింది.

ఓ రోజు పాఠంచెబుతూ స్కూల్లో పడిపోయింది సుశీల. డాక్టరు కిశోరు వచ్చాడు పరీక్షించాడు-గాభరాపడవద్దన్నాడు.సుశీల తల్లి కాబోతుందన్నాడు. ఈ విషయం సుశీలడ్యూటీ నుండి వచ్చిన వేణుకు చెప్పింది—ఏడ్చింది.

"వేణూ ఆపాపపు చిహ్నానికి నేను తల్లిని కాలేను. గర్భం తీసివేయాలి—ఆ భయంకర మైన పీడకల కదలాడే బొమ్మకారాదు."

"డియర్ - అది వాస్తవం - నీ రక్త మాంసాల్ని నీవు కాదనగాదు - నేను తండ్రి నవడానికి సిద్ధంగా వున్నా - నీకెందుకు దిగులు!—దటీజ్ ది రియాలిటీ.లెటజ్ ఫేసిట్. నీవు చాల నీరసంగాకూడా వున్నావు— అబార్షన్ నిన్ను ప్రమాదంలో వేస్తే ఎట్లా?"

"వేణూనీవు...."అంటూకౌగలించుకుంది.

"దేవుణ్ణిమాత్రం .కాను. ఈ దుర్మార్గపు వ్యవస్థను మార్చడానికి ప్రయత్నం చేసే ఒక సాదా సిపాయిని - మామూలు మనిషిని."

"వేణూ కొన్నాళ్ళు శెలవుపెట్టు—ఎటైనా వెళ్దాం."

"ఎటో ఎందుకు సుశీలా?—కొబ్బరి తోటలకే - ఏమంటావ్?"

"ఛీపో!"

"సుశీలానీవెప్పుడూనాకలలోని కల్పనవే."

"నిజం కాదంటావు—అంతేనా."

"నిజంగా నిజానివి—నా సుశీలవు." ★



'కర్మ చెయ్యి, కానీ ఫలితం కావాలని అడక్కు' అన్నది గీత. సమాజాన్ని తమ గుప్పిట్లో "స్వర్గ" సుఖాల్ని తమ వొడిలో, వుంచుకోవాలనుకున్న స్వార్థపరవర్గం దాన్ని రాజ్యాంగ హక్కుగా వాడుకుంది. శతాబ్దాలుగా సాగిన దౌర్జన్యం, దోపిడీ, యింకానా?

అర్థరాత్రి, మిర్జాపల్లి స్టేషన్‌లో అజంతా ఎక్స్‌ప్రెస్ ఆగింది.

వారం రోజుల తర్వాత బండి వస్తూంది కాబట్టి జన సమ్మర్దం విపరీతంగా వుంది. ఇంజను నీళ్ళు తాగుతూ వుంది. ప్రయాణీకులంతా ఆకలి దప్పుల్ని తీర్చుకుంటున్నారు. బొలారంలో మిలిట్రీ బలగాన్ని ఎక్కించుకొని, మూడు గంటలు ఆలస్యంగా వచ్చింది మీటర్ గేజ్ అజంతా సుగాత్రి.

అంతటి జన సమ్మర్దంలోకూడా ఐదు గంటలూ భారత రాజకీయాల గురించి, ఆర్థిక సంక్షోభం గురించి, అధికార మార్పిడి గురించి, అంతర్జాతీయ పరిస్థితి గురించి తోటి మధ్య తరగతి ప్రయాణీకులతో వాదించి "దేశం ఈనాడు అంత ర్యుద్ధ పరిస్థితుల్లో వుందికాబట్టే కాల్పులు. ఆందోళనలు. కాన్పూర్ పంత్‌నగర్ రాజహారాడాలీ, రమీజాబీ, బెల్లంపల్లి, ఇప్పటి అంబేద్కర్ యూనివర్సిటీ గురించిన మరఠ్వాడా తగాదాలు— ఈ పోలీసు మిలిట్రీ బలగాలు లేందే పరిపాలన సాగని పరిస్థితి జాతి జీవితంలోకి ప్రవేశించింది" అని హెచ్చరించి సెలవు పుచ్చుకుని ముగ్గురు మిత్రులు రైలుదిగారు.

జేబులు దులుపుకొని, రూపాయి కారు పూరీలు క్యాంటీన్‌లో కొని, తినే ప్రయత్నంలో వున్నారు- పూరీలు సంపాదించడమే యుద్ధం చేసినంత పనైంది. ఆకలి కొన్న ఆచారికి. గౌడ్ ఆ సాయంత్రం కొన్న "తాకట్టులో భారతం" పుస్తకం తిరగేస్తున్నాడు దాసు మంచినీటి సౌకర్యం చూసివచ్చాడు. ముగ్గురూ యువకులు. నిరుద్యోగులు, ఇంటర్వ్యూల పీడితులు. ఆచారి బి. యే., గౌడ్ బియస్సీ, దాసు బికాం.. అందరూ ఫస్టుక్లాసువాళ్ళే అయినా ఆరోజు బ్యాంక్ 'పైవా'లో ఎవరూ నెగ్గలేదు. రాత పరీక్షలో నెగ్గారు. కాబట్టి నోటి పరీక్షపోయి. ఉత్తి చేతుల్తో తిరిగివస్తున్నారు సొంతూరు నార్సింగికి.

ఆ ప్లాటుఫారంమీద అర్ధరాత్రైనా భారతదేశం ప్రత్యక్షమైంది- ఏడుస్తూ పోతూన్న పదేళ్ళ నిండని అన్నా, చెల్లెళ్ళను పలకరిస్తే, క్యాంటీను దగ్గర అడుక్కుంటూవుంటే, లావటాయన కొట్టినట్టు చెప్పారు. దరిద్ర బాల నారాయణులు. ఆ పిల్లల తండ్రి చోరీ కేసులో ఇరుక్కుపోయి జైలుపాలయ్యాట్ట. పిల్లలు పుట్టకుండా వుండటానికి, తల్లి ఆపరేషను చేయించుకొని రోగాన పడిపోయిందట - గ్యాంగుమెన్ల దయతో బతుకుతున్నారట- అడుక్కు తింటున్నారట. రైళ్ళ రాకపోకలు నిలిచిపోవటంవల్ల సరిగ్గా తినక వారం రోజులైందట. కుక్కలతో పోట్లాడి స్టేషనులో ఎంగిళ్ళుతినే భావిపౌరుల దీనగాథను ముగ్గురూ చలించిపోయారు. లోకం బాధ వారి బాధ! పూరీలతోపాటు మిగిలిన పైసలూ ఇచ్చి, మంచి నీళ్ళు తాగి, స్టేషను బయట పడ్డారు యువకులు. ఊరి వైపు నడుస్తున్నారు. ఏషియన్ డ్రామా చర్చించుకుంటున్నారు, ఆమడ దూరం నడుస్తున్నారు.

రాత్రి రెండుగంటల ప్రాంతంలో వూరు చేరేసరికి. వేణుగోపాలస్వామి దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు జరుగుతున్నాయి. ముగ్గురూ గుడివైపే నడిచారు. అప్పటికే కృష్ణుడు పుట్టాడు. కృష్ణావతార మహాత్మ్యన్ని పూజారి పెరుమాళ్ళయ్యగారు వివరించారు. పురజనులు యింకా యేమైనా వినడానికి సిద్ధంగానే వున్నారు. ఆ సంస్థానం రాజావారు దేవాలయ వంశ పారంపర్య పు ధర్మకర్త. ఐదొందల ఎకరాల ఆసామి, యాభై మైళ్ళ వైశాల్యందాకా ఏకచ్ఛత్రాధిపత్యం చేస్తూన్న మాజీ రాజు నేటి యం. యల్యే. ఆ రాజాగార్ని అందరూ దొర అంటారు. ఎన్నికల సందర్భంలోనే దొర వారి పేరు గోపాలరెడ్డి అని తెలుస్తుంది ఊళ్లో వాళ్ళకి. దొర మీసాల్లోనే దొర దర్పం ఉట్టిపడుతుంది. కృష్ణాష్టమి వేడుకలు దొర వంశాచారం. ఊరికి ఉపహారం. దొరవారు. స్వయానా ఆలయం వెండి ఊయలను ఊపుతున్నారు. బంగారు కృష్ణుడు పూలు. పండ్లమధ్య అంబాడుతున్నాడు.

దొరవారి కోరికమీద పూజారి కృష్ణ సందేశం వినిపిస్తున్నారు- "మన దొరవారు కృష్ణ తత్వాన్ని జీర్ణించుకున్న స్థితప్రజ్ఞులు- కృష్ణావతార రహస్యమే భగవద్గీతలో భద్రమైవుంది. దాన్ని నాటి శంకర భగత్పాదులు శ్రీమద్రామానుజులు మధ్వాచార్యులవారు చాటిచెప్పారు. నేటి తిలక్, గాంధీ, వినోబాలుకూడా గీతను కొలిచారు నెహ్రూకూడా గీతను చదివేవాడు. మొరార్జీగారికి, గీత కంఠోపాఠం. దొరగారు ఈ శ్లోకాన్ని తాత్పర్యంతో సహా ఈ గుళ్లో గోడలమీద రాయించారు.

"కర్మణ్యే వాధికారస్తే మాఫలేషు

కదాచన



మా కర్మ ఫలహేతు ర్భూర్మా తేసం
గో స్త్వ కర్మణి"
భక్తులారా! ఇది సాంఖ్యయోగం గీత రెండవ అధ్యాయంలో నలభై ఏడవ శ్లోకం అనగా "నీకు కర్మముల ననుష్ఠించుటయందే అధికారముగాని, ఫలమును పొందుటయందు అధికారములేదు. అనగా నిష్కామ కర్మ చేయవలె. అప్పుడే మోక్షం—" అని పెరుమాళ్ళయ్యవారు దొరవారి వైపు చూశాడు

ఊయల పట్టుదారం పూజారి కిందించి మైకు ముందుకు సాగాడు దొర. "నా ప్రియమైన జనులారా! ఈ రోజు తపాలా శాఖవారు ఈ శ్లోకంతో వున్న గీతోపదేశ ఘట్టాన్ని ప్రత్యేక తపాలా బిళ్ళగా విడుదల చేశాయి. దాన్ని పెద చిత్రంగా

మాఫలేషు కదాచన!

జ్వాలాముఖి

మీరు ధ్వజస్తంభం వెదిక దగ్గర చూస్తున్నారు దాని భావం మీకు తెలియాలని అలా వుంచాను. తీర్థప్రసాదాలతోపాటు చిన్నచిన్న ఆ చిత్ర పటాల్ని పంచుతాం. అందరూ ఆ రా ధిం చా లి. ఇళ్ళలో. హక్కులని- సంఘాలు పెట్టి ఆందోళన చేయరాదు. మీ కర్తవ్యం మీ పనులు మీకు ప్రాప్తమున్నంత కూలీ ముట్టజెప్తాం అనవసరంగా అల్లరికిదిగరాదు. "ప్రతిఫలాన్ని ఆశించని కర్తవ్యమేముక్తి. అనిగీతాశ్లోకం చెబుతున్నది.

అని దొర కూచున్నారు. మంగళహారతిని మాణిక్యం పాడుతూంది శ్రావ్యంగా- ఆమె దేవదాసి - అలా ఎనిమిది మంది అష్టమహిషుల్లా దొర వారి ఆస్థానంలో దేవుని పేర వదిలివేయబడ్డారు. తిండికి, గుడ్డకు లోటులేదు- అందరికీ పంటల మీద ధాన్యం వస్తుంది. అందరూ గోపాలరెడ్డి గారి ఇష్ట సఖులు - మాణిక్యం మాణిక్యమే- అసలు దొరసాని పక్షవాతంతో మంచాన పడివుంది - దొరవారికృష్ణతత్వం ఊళ్లో వాళ్ళకి తెలియంది కాదు

దొర మాటలు విన్న గౌడ్ గుడి కెదురుగావున్న తీగమల్లె చెట్టుకింద ఆచారితో మాట్లాడుతున్నాడు. జనం లేచి ముందుకు నడుస్తున్నారు.

"ఆచారీ దొర యెతుగడ అర్థం అయిందా?"

"ఆర్థిక శాస్త్రం తత్వశాస్త్రం చదువుకున్నాను. ఆమాత్రం అర్థంకాదా గౌడ్!

కాని. మా నాన్నను చూస్తేనే జా[illegible] తకాలం ప్రఖ్యాతుడు"
[illegible]ంది"
"ఇ[illegible] భా[illegible]త్రము[illegible] తెలిసి
"పెరుమాళ్ళయ్యవారు ఏం చేస్తారు? తెలియకో దోపిడీ ఘాటమికి నిలం

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బి. ఎ. / బి. కాం. ఎంట్రన్స్. కరస్పాండెన్సు కోర్సులు / ఓరల్ (కాలేజి)

20 సంవత్సరములు పూర్తి చేసినవారు కోర్సులకు నేరుగా అర్హులు.

సంప్రదించండి :

డోరు నెం. 30-6-1.
ప్రేమ సమాజం దగ్గర.
విశాఖపట్నం-4.

ప్రాస్పెక్టస్ : స్వయంగా పొందితే రు. 3/- ఎం ఓ. లేదా డి డి ద్వారా అయితే రు 3-50 చెల్లించాలి.

సినిమా డైరీ

తెలుగు సినీతారల అడ్రసులేకాక, వారి పుట్టినరోజులు, తొలి చిత్రాలు, హాబీలు గల సినిమాడైరీతోపాటు ఒక అందాల సినీనటి ఫొటో కావాలంటే 3రూ॥లు. కేవలం ఒక సినిమా డైరీ మాత్రమే కావాలంటే రూపాయిన్నర. ఈ క్రింది అడ్రసుకు మనియార్డరు చేయండి.

వై. కె. మూర్తి,
దాసరివారి వీధి, విజయవాడ—2.

SUVARNA

ఉచితము ! ఉచితము !

తెల్లమచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు.

Bharat Ayurvedashram
P.O. Katri Sarai (Gaya)

తెల్ల వెంట్రుకలు

హెయిర్‌డై ద్వారాకాదు. మా పెంటెంటెడ్ ఆయుర్వేదిక్ మన్ మోహిని హెయిర్ ఆయిల్ మీ వెంట్రుకలను శాశ్వతముగా ప్రకృతి సిద్ధమైన నల్లరంగు నిస్తుంది. ఆలోచనతో పనిచేసేవారి పాలిటి వరం.

ధర రు. 12/—
ఫుల్ కోర్సు రు. 31/—

JANATA AYURVED BHAWAN
(P) P.O. Lalbigha (Gaya)

విద్వాంసుల్లా నిలుస్తారు. ఈ జనమూ వారిని నమ్ముతుంది."

"ఆచారీ పొరబడుతున్నావ్. వారికీనా డైనా తినడానికి రుచిగల పులిహోర దొరుకుతుంది. ఇది ఆర్థిక నైజం. సాంఘికంగా వారీనాడు అగౌరవంగానైనా గుర్తింపబడతారు. ఈ పాటలు, పద్యాలు, వేడుకలు మున్నగు సాంస్కృతిక హడావిడి చాల ఆకర్షణీయంగా వుండడంవల్ల వారి జీవితపు వెలితిని పూరించి తాత్కాలికంగా నిరాశను తొలగించి, మైమరిపిస్తుంది. మత విశ్వాసాలు ఆర్థిక నైజాన్ని కప్పిపుచ్చి మభ్యపెట్టే తాత్విక భ్రమలు."

"మభ్యపెడుతూన్న ఈ జనాన్ని తిరిగి జీవిత నైజంలోకి తేవడమే సమస్య."

"సమస్యకాదు తక్షణ కర్తవ్యం. ఆర్థిక పోరాటాలే ఆ నైజాన్ని ముందుకు తేగలవు. అవి పిండరూపంలో వుండే రాజకీయ పోరాటాలు."

చర్చ సాగుతూండగా మంగళహారతి ముగుస్తుంది. పూజారి దొరవారికి శఠగోపంపెట్టి హారతి అందించి, దేవుడికి మాల వేసి తీర్థప్రసాదాలుయిస్తాడు. దొర నిష్క్రమణతో ఆకలిగొన్న భక్తులు బారులుతప్పి ప్రసాదంకోసం తోసుకపోతారు. దొరవారి వేత్ర హస్తులు భక్తుల్ని అదుపుకుంటూ ప్రసాదిస్తూ వుంటారు.

దూరంనుంచే చూసిన పెదమాళ్ళయ్యవారు చిల్లులుపడ్డ శాలువా సవరించుకుంటూ కొడుకు దగ్గరికివస్తాడు. నళ్ళం పిలుస్తాడు

"నాయనా ముకుందా! వెళ్ళిన పని యేమైందిరా కాయా పండా?"

"గోపాలరెడ్డిని అవతార పురుషుణ్ణి చేసినవగద. వాళ్ళ రాజ్యంలో పిందెలు కాదు మొగ్గలు చిపుళ్ళుకూడా జీవితాలకుండవు."

"కోపతాపాలెందుకురా దొర నీడన బతుకుతున్నాం. ఆయన సిఫారసు చీటీ తీసుకెళ్ళమన్నానా. విన్నావా."

"నాయనా! ఆయనా సిఫారసు చేస్తాడా. 'పంతులూ! మీరు పట్నం చదువులు చదివితే గుడిగంట ఎవరు కొడ్తారు? గడివంట ఎవరు చేస్తార'న్నాడా! చిన్నాన్న కొడుకు గడి వంటకు బలైపోలేదు?"

"అంతే నంటావా? ఇక నిన్నో ఇంటి వాణ్ణిచేసి కళ్ళు మూసే ప్రాప్తం లేదంటావా?"

"అలా అనకండి అయ్యగారూ. మంచి రోజు లొస్తాయి. మీరే నాలు గక్షింతలు మాలాంటివారి మీద వేస్తారు- మా పిల్లల్నీ మీరే దీవిస్తారు "

"ఎవరు రామన్నగౌడేనా! ఏం రోజులొస్తాయి? మీరు పట్టాలు పుచ్చుకొని మూడేళ్ళయింది? ఎన్ని దరఖాస్తులు తగలేశారు? అవునూ దాసు ఏడీ?"

"ఇక్కడే ఎక్కడో వుంటాడు."

"ఆకలితో వున్నారు- పులిహోర మెతుకుల్ని పొట్టలో వేయండి."

"నెత్తుర కూడు తినం."

"ముకుందా! ఈ నాస్తిక్యం పనికిరాదురా! దొర మహాత్ముడే కావచ్చు- దేవుడి ప్రసాదం కాదనకురా. ఆకలిమంట చల్లార్చురా."

"అయ్యగారూ ఇంట్లోనే చల్లాకూడు పడేస్తాం."

"మీ ఖర్మ. పదండి నేను దేవాలయం తాళాలు వేసివస్తాను "

"ఖర్మ అనకు నాన్నా - ఇంతిశాపలు."

"ఏమోరా వాదించలేను. మీ రంతా కొత్త మనుషులు, కొత్త ఆదర్శాలు" అంటూ పంతులుగారు తిరిగి దేవాలయం ప్రవేశించాడు. దాసుకోసం మిగతా మిత్రులు వెదుకుతూ గుడిముందు కోనేటి అరుగు చేర్తారు. జన సంచారం పలచబడింది. దాసు పరుగెత్తుకొస్తాడు

"ఏరా దాసు ప్రసాదం కోసం పోయావా."

"ఆచారీ, బాడి ప్రసాదం నీకు తెలియనిదా?"

"అదా సంగతి. ఏమిటి తాజా వార్త?"

"మనం వచ్చింది. చూసింది దొర కూతురు శకుంతల- సైగ చేసి పిమ్మంది- ధ్వజ స్తంభంవద్ద తొక్కిసలాటలో కలుసుకున్నా- చీటీ ఇచ్చింది- చదవరా."

"దాసూ మా నాన్న నన్ను బలవంతాన దుర్మార్గం దొర కొడుకు మహీపాల్‌రెడ్డికి అంటగడుతున్నాడు. లక్ష కట్నంతో-అలా చేస్తేనే ఈసారి జిల్లా పరిషత్తు చైర్మన్ అవుతాడట మా నాన్న. ఆ పెళ్ళవుతే నేను చచ్చేది ఖాయం. రేపు సాయంత్రం ఉట్ల పండగ సాగుతూండగా నేను తప్పించుకు వస్తా- గడి వెనకతలుపు దగ్గరుండు. పట్నం పోదాం. ఆ తర్వాత ఎట్లనన్న బతుకొచ్చు. తప్పక రా. భయపడకు- ప్రేమకు పరీక్ష- అది గెలవాలి.

—నీ శకుంతల"

టార్చిలైట్ల వెలుగులో ఆ చీటీ చదివి ఆచారి, గౌడ్ ముఖం చూశాడు. గౌడ్ వాల గట్టివాడు. ఏ పనైనా పద్ధతి ప్రకారం చేయగల వ్యూహవేత్త, నిర్మాణ దక్షుడు. ఆచారి ఆలోచించగలడుగాని పథకంవేసి నిర్వహించలేడు. దాసు ధైర్యం సాటిలేనిది అంతా ఆలోచిస్తుండగా మాణిక్యం తీర్థ ప్రసాదాలతో పోతూ వుంటుంది.

"అక్కా అక్కా ఇటు రా" అంటూ గౌడ్ మాణిక్యాన్ని కోనేటి మెట్లమీదికి

దిగమని నల్లురూ ఎవరికీ కనిపించకుండా సమావేశమవుతారు. పథకాన్ని రూపొందిస్తారు. గౌడ్ విషయం చెబుతాడు.

"తమ్మీ, దొరకూతుర్ని లేవదీసుకుపోతే దొరతో గెలవగలమా. లగ్గం ఎట్ల చేస్తరు? దాసు ప్రేమ నెగ్గాలి కాని హరిజనుడు. శకుంతల రెడ్డి కూతురు.

"అక్కా నీకేం భయంలేదు. మిగతా మేం చూసుకుంటాం. యీ వూళ్ళో వంద మంది యువకుల్లేరా? వాళ్ళ సాయంతో రేపీపాటికి పెళ్ళి జరిపిస్తాం. ఆచారి పురోహితుడవుతాడు. నేను కన్యాదానం చేస్తా. కావలిసింది పుస్తె, మట్టెలు."

"వళ్ళమ్మకునే నాకీ పుస్తెలెందుకు? తీసుకోండి- మట్టెలూ తీసుకోండి. పుస్తెలకు కొత్త పసుపుతాడు కట్టిస్తా. కొత్త చీర, రవికె ఇస్తా. దాసుకు ధోతిగుడ్డ చూస్త. కమీజు లక్ష్మన్నను అడుగుతా - యెట్లనన్న చేసి నూరు రూపాయలు సవరిస్తా, మిగతాది మీరు చూసుకోండి. దొర కూతురు నాకూ కూతురు లాంటిదే దొర ఈ రాత్రి నా దగ్గరికి రాడు- సావిత్రక్క దగ్గరికి పోతడు. రేపు సీత దగ్గరికి. మళ్ళీ గురువారమే వస్తడు."

"ఆకలౌతున్నది మిగతా మీ యింటి దగ్గరే."

"అవునుగని దాసు వయసు శకుంతల వయసు సరిగ్గా వుందంటరా."

"నా వయసు ఇరవైయారు, శకుంతల ఇరవై రెండు."

"అమ్మ దొంగ— అంత చూసి పెట్టిన్నన్నమాట- సర్టిఫికెట్లు చేతుల పట్టుకోండి. పులి మీసాలు పీకుతున్నరు."

"దొర కాగితప్పులి అక్కా"

"ఆచారి తమ్మీ నేను ముందు పోతా. ఆ తర్వాత మీరు రండి. అన్నం కూర వండుత మరి తమ్ముళ్ళకు. శకుంతలకు మన సంగతి ఎవరు చెప్తరు?"

"రేపు పొద్దున్నె నీవే సందు చూసి చీటీ అందజేసిరా. అందులో పథకం రాసిపెడ్తాం."

"సరే భద్రం! నే ను పో తు న్న జాగ్రత్త. రెండో కంట పడొద్దు. మరొకడికి తెలియొద్దు. గోడున్నదుకద!" అని మాణిక్యం అభయహస్తంలా వెళ్ళిపోతుంది. మిత్రులు ఆలోచించుకొని లేస్తారు.

మిత్రులు ముగ్గురూ మెట్లెక్కి కోనేటి గట్టుమీదికి రాగానే సెపమాళ్ళయ్యవారు వెదుక్కుంటూ వస్తారు

"పిల్లలారా ఆకళ్ళు కావడంలేదా, గంట నుండీ వెదుకుతున్నా."

రంజాన్ పండుగలలో ఎన్నోరకాల సూటింగ్స్, షర్టింగ్స్ వచ్చినవి. యువతరం కోరుకునే గ్వాలియరు మిల్లువారి డార్క్ ప్యాచ్, టెరివూలు, సిల్వర్ ...చ్, T. T. F. షర్టింగులు సరికొత్త డిజైన్లలో నేడే ఎన్నిక చేసుకోండి.

గ్వాలియర్ షూటింగ్స్ షోరూం (A C.)

"శ్రీలక్ష్మి", కొత్తగూడెం.

అరబ్ దేశాలలో ఉద్యోగం

ఖచ్చితమైన పద్ధతి, ప్రభుత్వ నిబంధనలు మరియు ఖాళీలు తెలుసుకునే విధానం మీకు తెలిసినట్లయితే గల్ఫ్ దేశాలలో నేరుగా ఉద్యోగంను మీరు పొందవచ్చు స్త్రీలు / పురుషులకు స్కిల్డ్, సెమి స్కిల్డ్ మరియు అన్‌స్కిల్డ్ పనివార్లగా నెలకు మూడునుంచి పన్నెండు వేల రూపాయలవరకు జీతంపై ఉద్యోగావకాశాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇటీవల చాలామంది నేరుగా ఉద్యోగాలు పొందారు. పూర్తి సమాచారం మరియు 800 విదేశీసంస్థల యొక్క చిరునామాలు మరియు 100 మంది రిక్రూటింగ్ ఏజెంట్ల చిరునామాలు గల గైడు కొరకు ఇంగ్లీషు/హిందీలో మాత్రమే స్వంత చిరునామాగల కవరుతో మాకు వ్రాయండి.

GLOBE SERVICE INFORMATION CENTRE (REGD) (411)
WZ. H/24, New Mahabir Nagar NEW DELHI-110 018.

చిత్రకళ

స్థాపితం : 1957 ఫోన్ నెం. 846188

మీరు మీ ఇంటయుండుండే తపాల పాఠములద్వారా చిత్రకళ నేర్చుకొని రెండు సంవత్సరములలో ఉత్తమచిత్రకారులు కావచ్చును. మనదేశము నుండియు, విదేశముల నుండియు అనేకమంది మనవిద్యాలయములో విద్యార్థులుగాచేరి ఉత్సాహంతో శిక్షణ పొందుచున్నారు.

మీరు కూడా ఈ సులభపద్ధతులలో చిత్రకళ నభ్యసించుటకు సమ్మతించుచున్నారా? వివరముల కొరకు తొమ్మిది పదిపైసల స్టాంపులను పంపండి

SANTHANU'S CHITRA VIDYALAYAM. (J)
179, Singanna Chetty St, Chindedripet, MADRAS-2.

"గీతోపదేశం విన్నాక ఆకలి పోయింది."

"ముకుందా నన్ను క్షోభపెట్టకురా, ఆ తల్లి బతికుంటే నాకు తిప్పలుండేవి కావు. పుణ్యాత్మురాలు వెళ్ళిపోయింది."

"అయ్యగారు మీరంటే యెవరికీ కోపం లేదు. మీలాంటి మంచి మనిషి వూళ్లో వుండడం మా భాగ్యం."

"అయితే ఏమంటార్రా కూడు తినరా"

"అందుకే బయల్దేరుతున్నాం నాన్నా"

"అయ్యగారూ! ఈనాడు మీరు గీతా శ్లోకం వివరించారు. దొర మరీ మరీ ఆ శ్లోకార్థం నొక్కి నొక్కి చెప్పాడు. కారణం ఆలోచించారా!"

"నాకేం రాజకీయం తెలుస్తుంది ?"

"గాంధీ, తిలక్, వినోబా, నెహ్రూ, అన్నావుగా"

"ముకుందా! తోచిందిచెప్పా, తెలియంది చెప్పండి."

"అయ్యగారూ కూలీ రేట్లు పెంచమని వ్యవసాయ కూలీలు మృగశిరకార్తె నుంచి గొడవ చేస్తున్నారా? ఆ రైతు కూలీ సంఘాన్ని దొర చీలదీస్తున్నాడా. పట్నం నుంచి కూలీల్ని తెస్తున్నాడా- అలా రాకుండా పట్నంలో నాయకులకు చెప్పి కార్మిక సంఘాల్ని హెచ్చరించికూడా వచ్చాం. కల్లుగీత కార్మికుల సంగతి మీకు తెలుసుకదా- దొర పొలాల్లో ఎన్ని వేల చెట్లున్నాయో తెలుసా! గీత కార్మికులు చెట్లమీద సగం హక్కైనా ఇమ్మనిపోయిన చలికాలంలో కోరారా. వారిమీద దొర కేసులు బనాయించాడా! కూలివాళ్ళ పొట్టలు గొట్టడానికే ఈ గోకులాష్టమి తంతు. అందులో మీరు పావుకాయ లయ్యారు."

"కాదు, దుర్యోధనునికి ద్రోణాచార్యుడిలా నిలిచాడు నాన్న."

"ఎంత అర్థం లాగారు మీరు. ఈ కాలపు పిల్లల ఆత్మ చైతన్యమేవేరు. కాని దొరని మీరు యెదిరించగలరా?"

"రేపటినుండి చూడండి అయ్యగారూ యెలా ప్రతిఘటిస్తామో. వాడ వాడను మేల్కొలుపుతాం. కూలి సంఘాల్ని గట్టి చేస్తాం. దెబ్బతిన్న ప్రాణాలు సంఘటిత పడేలా చూస్తాం. మేము ఉద్యోగాలు చెయ్యం. ఈ వూరే మా నిర్మాణం. మీరూ అన్యాయానికి పాపానికి వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయండి. పురాణాల్లో కొత్త కథలు వెదకండి."

"అవును నాన్నా, అధర్మ నిధనం నేటి నినాదం. దుష్టశిక్షణ, శిష్టరక్షణ నేటి అవసరం."

"ఏమోరా! నాకు భయమేస్తుంది. ఇదివరకు తెలంగాణా రైతుల పోరాట కాలంలో ఇటు దొర, అటు సైన్యాలు ప్రజల్ని పిట్టల్లా కాల్చారు."

"పిట్టలన్నీ ఏకమవుతే కాల్పులు ఎదురు తిరుగుతాయి."

"సరే కానీండి. ఈ పళ్ళయినా తినండి" అని అరటిపళ్ళిస్తాడు.

"తప్పక తింటాం, ప్రసాదమని కాదు, ఆహారమని."

"ముకుందాచారీ; అనవసరంగా వాదించకు. మేము ఇప్పుడే వస్తాం. మీరు పదండి" అంటూ గౌడ్ ముందుకు సాగుతారు. మిత్రులు వెంబడిస్తారు. కోడి కూస్తుంది. అయ్యగారు స్నానానికి కోనేరు దిగుతుంటారు సహస్రనామాలతో- అరటి పళ్ళు వలుస్తూ మిత్రులు మాణిక్యం ఇంటిదారి పడ్తారు వేగుచుక్క కాంతిలో.

*　　*　　*

ఉట్ల పండుగ ముగిసింది. ఉట్లుకొట్టిన వారు తీర్థ ప్రసాదాలు తీసుకుంటున్నారు. గుమాస్తా ఉట్లుకొట్టిన గోపాలకులకు రెండేసి రూపాయిల కూలీ ఇస్తున్నాడు. మూడైనా ఈయమని గోపాలకులు భీష్మించుకున్నారు- గడీ గుమాస్తా అవస్థ చెప్పరానిది.

"గల్లు గల్లున గంతిడిరారా
నందకుమారా
జగదేక మోహనాకారా గోపకిశోరా"

అంటూ మాణిక్యం అభినయిస్తూ పాట పూర్తిచేసి దిక్కులు చూస్తోంది. మేళ తాళాలతో పెళ్ళి ఊరేగింపు దైవదర్శనానికి వస్తోంది. వెనక యువకుల జయ జయ ధ్వానాలు. కర్రసాములు కదిలి వస్తున్నాయి జాతరగా.

వధూవరులు దేవుని దగ్గరకు వచ్చి నమస్కరించారు. ఖంగుతిన్న పెదమాళ్ళయ్యగారు కోలుకొని ఆత్రంగా దేవుని మెళ్లోంచి పూలమాలలు తీసి వధూవరులకు వేసి ఆశీర్వదించాడు. ప్రసాదం అందించాడు. అక్షతలు వేశాడు. తడబడుతూ వుప్పొంగిపోయాడు.

వధువు దొరవారి దగ్గరికి వెళ్ళి దండం పెట్టింది. యువకుల ఆనందోత్సాహాలు మిన్ను ముట్టున్నాయి. దొర జలపాతాన్ని చూశాడు. విద్యుత్తును పిండుకో దలిచాడు.

"నా ప్రియమైన ప్రజలారా! మా అమ్మాయి శకుంతల దాసును వివాహం చేసుకో దలచినట్లు తెలియజేస్తే నేనే కన్యాదానం చేసేవాణ్ణి. ఈ రోజుల్లో వర్ణాంతర వివాహాలు జాతికి శ్రేయోదాయకాలు - నేను అభ్యుదయ కాముకుడను. మార్పును కోరే ప్రజానాయకుడను. నేను దాసును అల్లుడిగా స్వీకరిస్తున్నాను" అంటూ తన మెళ్లోని పులిగోరు బంగారు గొలుసు తీసి దాసు మెళ్లో వేసి, కౌగలించుకున్నాడు. దొర ఇద్దర్నీ గడిలోకి తీసుకెళ్తుంటే మాణిక్యం మంగళహారతి పాడుతూ ముందు నడుస్తోంది. జనం హర్షధ్వానాలు మిన్ను ముట్టాయి. పథకం పారినట్లు ఆచారి సంతృప్తిపడుతూంటే గౌడ్ "తొందర పడకు - గడిలోకి వెళ్ళేదెట్లా" అని ఆలో

మీ జేబులో డబ్బుంటె మీరు చాలా తెలివైనవాళ్ళు. అందగాళ్ళు. పాట కూడా బాగా పాడతారు.

—యూదుల సామెత

*　　*　　*

మూడు కష్టమైన పనులేమిటంటే, రహస్యాన్ని రహస్యంగా ఉంచడం. తగిలిన గాయాల్ని మరచిపోవడం, విశ్రాంతి సమయాన్ని సద్వినియోగం చెయ్యడం.

—చైలాన్

*　　*　　*

పేరు ప్రఖ్యాతులు రాగానే మీరు మీ స్నేహితుల్ని మరవకపోవచ్చు. ఒకవేళ మరచిపోవడానికి ప్రయత్నించినా వాళ్ళు మిమ్మల్ని అలా చెయ్యనివ్వరు

—రోడ్నీ డేంజర్ ఫీల్డ్

*　　*　　*

మూర్ఖుడు తప్ప యితరులు నీటి లోతుని రెండు కాళ్ళతో కొలవరు.

—ఆఫ్రికన్ సామెత

*　　*　　*

జబ్బుపడని ఏ డాక్టరు మంచి డాక్టరు కాడు.

—కన్‌ఫూసియస్

*　　*　　*

విమర్శ తర్వాత వచ్చే ప్రశంస, కుంభవృష్టి ఆగగానే వచ్చిన సూర్యుడు ఇచ్చే అనుభూతి లాంటిది కల్గిస్తుంది.

—గోయత్

*　　*　　*

గుసగుసలే ఆడవాళ్ళ వయసు సర్గిగా చెప్పడానికి సాధనాలు.

సేకరణ :

పి. శాంత, న్యూఢిల్లీ

చిస్తున్నాడు. ధ్వజస్తంభం మాటున.

* * *

గదిలో దాసు ఆ రాత్రి శకుంతలకోసం ఎదురుచూస్తున్నాడు. మాణిక్యం వేడుకలు కానిచ్చి వెళ్ళిపోయింది. జన సంచారం అంతఃపురంలాంటి పైగదిలో తగ్గింది. అది కోట. తలుపు తోసిన చప్పుడు. వచ్చింది తన ప్రేయసి- తన పాటల ప్రాణం. కాదు....గోరూడిన పులిదొర. వచ్చి తలుపేశాడు.

"అరేయ్ ....కొడుకా ....ఎంత గుండెరా నీది. నా భవిష్యత్తు మట్టిపాలు చేస్తావురా" అంటూ చేతిలోని ఇనుప కమ్మీతో చితుకబాదుతాడు. వళ్ళు తెలియని ద్వేషం. వర్గకసి.

తలుపు తోసుకవచ్చిన శకుంతల- తన ప్రియుడు పాటల గంధర్వుడు ప్రేమ పతాక రక్తసిక్తమై నేలకూలి వుంటాడు. తండ్రి ఊగిపోయే పశుత్వాన్ని ధిక్కరిస్తుంది. కసి చల్లారని తండ్రి శకుంతల గొంతు నులిమేస్తాడు. శోభనపువధూవరులు శవాలైపోతారు.

* * *

మర్నాటి ఉదయం కోడి కూయలేదు. రెండూ శవాలు గడి దిగుడుబావిలో తేలాడుతుంటాయి. శవ పంచాయితీ కొచ్చిన పోలీసులు గడివారి సాక్ష్యాలు తీసుకొని "వరుడు నపుంసకుడని తెలుసుకున్న వధువు బావిలోపడి ఆత్మహత్యచేసుకుంది. పనికిరాని జీవితాన్ని బావిపాలు చేసుకున్నాడు వరుడు." అని తేల్చి చెప్పేస్తారు. శవపరీక్ష అవసరం లేదని వెళ్ళిపోతారు.

ఊరి జన సమూహం ముందు భాగాన నడుస్తూ గౌడ్,ఆచారి, మాణిక్యం, పండు ముదుసలి పెరుమాళ్ళయ్యా వచ్చి, గడిలో జొరబడి, శవాల్ని స్వాధీనం చేసుకుంటారు. ఎదురించిన వారిని చితక తంతారు జనం. గడి తగులబడి పోతూండగా, ప్రేమ జీవుల శవాలు వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణం చేర్తాయి. శకుంతల, దాసుల శవాల్ని శృంగారించి జనం శవయాత్ర సాగిస్తారు వూరివారు.

రెండు శవాల్ని గౌడ్, ఆచారి, మాణిక్యం వారి మిత్రులూ మోస్తూ వుంటే పూజారి పెరుమాళ్ళయ్య జందెం తెంపి ధ్వజస్తంభం మీద వదేసి, శవాల ముందు నిప్పు పట్టి నడుస్తుంటాడు. శవాలు ప్రతి వాడలో ఆగగానే జనం పూలు తెచ్చి చల్లుతారు. ఆడవాళ్ళు గుండెలు బాదుకుంటున్నారు. అన్ని వీధులగుండా శవయాత్ర సాయంత్రం దాకా సాగుతుంది. పెళ్ళి జరిగిన హనుమాళ్ళ గుడి దగ్గర సభ జరుగుతుంది. గౌడ్, ఆచారి, మాణిక్యం పెరుమాళ్ళయ్య కన్నీటమున్నీరై ప్రసంగిస్తారు. ఊరు ఊరు కదిలి నడుస్తుంది, అక్కడికి. ఊళ్లో ఎవ్వరూ పొయ్యి రాజేయలేదు.

చెరపుగట్టున దహన సంస్కారం జరుగుతూండగా పోలీసులు దిగుతారు. చుట్టుముడ్తారు. ఆచారి, గౌడ్‌ల గాలింపు సాగుతుంది. పెరుమాళ్ళయ్య మాణిక్యం వందలాది జనం నిర్బంధింపబడ్తారు.

కేసు విచారణ పట్నంలో సాగుతూ వుంటుంది. పెరుమాళ్ళయ్యగారు కోర్టులో సాక్ష్యం చెబుతూ....

"నేను పురోహితుడను, పెళ్ళి చేయించేవాడిని. నా కళ్ళముందు నా పిల్లల్లాంటి దాసు, శకుంతల పెళ్ళి జరిగింది. దొర దుర్మార్గం రాక్షసుల్ని మించిపోయింది. వారిని హత్యచేసి ఆత్మహత్య అనిబుకాయించిండు. మేము గడిమీద దాడి చేసినట్లు కేసుపెట్టాడు. ఒక్కసారి ఆలోచించండి. మీ పిల్లలకూ అదే పరిస్థితివస్తే మీరేం చేస్తారు? నేనూ,మిగతావారు, అదే చేశాం. మీరేశిక్షైనా వేయండి మేం చేసిందానికి మాకు విచారం లేదు. మేము రాక్షసుణ్ణ హతమార్చలేకపోయామే అని విచారిస్తున్నాం. పాపి చిరాయువు-చూడండి. వాడి ముఖంలో మానవత్వం వుందా! కీచకుడు, నరకాసురుడు, దుర్యోధనుడు, రావణాసురుడు కలిసి ఒక రూపంలోకి వచ్చినట్లున్నాడు. ఈ దొర రాజ్యం నాశనం కావాలి. కొత్త తరం మీద ఆశలున్నాయి." అని పెరుమాళ్ళయ్య కూచున్నాడు. జనం ఇసుకవేస్తే రాలకుండా వుంది.కలకలంచెప్పనలవి కాకుండావుంది.

మాణిక్యం సాక్ష్యం చెబుతూ.......

"నన్ను తెచ్చి దేవుడికి పెళ్ళి చేసి తానుంచుకున్నాడు దొర. దేవుడిపేర కటబడిన మంగళసూత్రం విప్పి నేనేశకుంతలకు పెళ్ళి చేయించిన. ఆ కొత్త దంపతుల్ని క్రూరంగా చంపిండు దొర. మీరంతా వాడిమాటే వింటున్నరు. మాకు శిక్షలు వేయండి. మేము చేసిందిన్యాయం, ధర్మం, మానవత్వం. ధర్మాన్ని రక్షించే ప్రభుత్వం వస్తేనే ధర్మం నిలిచి వుంటుంది. మా తమ్ముళ్ళు వళ్ళమ్మల్కో వీళ్లేని నిజమైన ప్రేమల రాజ్యం తెస్తారని ఆశిస్తాను. ఆ ఆశతోనే ఉరికంబంపై వేలాడుతాం."

నేరాన్ని అంగీకరించారు కాబట్టి హైకోర్టువారు నేరస్థులందరికీ యావజ్జీవ శిక్షను ఖరారు చేశారు. హింసాహింసల్ని తాత్వికంగా వ్యాఖ్యానించారు. అదొక ప్రజాస్వామిక చర్చ-

ఊళ్లో దాని దరిదాపుల్లో చెటుగుట్ట గాలించినా ఆచారి,గౌడ్ జాడలు తెలియడం లేదు. రైతు కూలీలు పొలాలు ఆక్రమించుకుంటున్నారు.పంటలు కోసుకుంటున్నారు. గీత కార్మికులందరూ చెట్లకు అధికారులై ఈతల్ని, తాళ్ళనీ వశం చేసుకున్నారు. జాలర్లదే ఊరి చెరువు. వివిధ వృత్తుల వాళ్ళు ఏకమయ్యారు. కొత్త పిల్లల రాజ్యం కొత్త ఊపిరి పోసుకుంటున్నది. యాభై మైళ్ళ విస్తీర్ణందాకా కల్లోలిత ప్రాంతమైంది. దొర తిరిగి ఊరికిపోలేదు. ఊరు ప్రజలదైంది.

పెరుమాళ్ళయ్య జైల్లో చనిపోతే ఆ శవాన్ని ఊరికితెచ్చి ఊరేగించారు ప్రజలు. గుడిగోడలు పడిపోయినాయి. చెట్లు చీదుగుళ్లో పెరిగిపోయింది. ఆ గుడి ముందు నుండే పెద మనిషి శవయాత్ర సాగింది. సాయెబులు, కిరిస్తానీలు వరుగులు తీస్తూ శవాన్ని మోస్తున్నారు. ముందు మాలపిల్లవాడు నిప్పుపడ్తూ నడుస్తున్నాడు. గుడి చుట్టూ తిరిగి వీధిలోకి శవయాత్ర వచ్చేసరికి పడిపోయిన ధ్వజస్తంభం ముందుండే రాతి పలక మీది గీతాశ్లోకం ముక్కచెక్కలై కనబడుతూంటే, ఆచారి చిన్నాన్న కొడుకు చూసి చదివాడు. "మా ఫలేషు కదాచన"

వచ్చింది రంజాన్ పర్వదినము!

పర్వదినమున పరమానందపరుచు విమల్ వారి సరిక్రొత్త శ్రేణిలో పోలిస్టర్ సూటింగ్స్ మరియు షర్టింగులకు దయచేయండి!

VIMAL
A RELIANCE PRODUCT

ఆరాధన

సైన్యం

జ్వాలాముఖి

"ఎల్లిరాయే తల్లి ఎల్లిరా — ఎందు 'కేడు స్తావే ఎఱ్ఱి మొగవా — అత్తోరింటి కెల్తున్నావా యేటి — మా బతుకుల్ని బంగారం చేయడాని కెళ్తున్నాయే తల్లి — గుడిశల్లో గునుస్తూన్న పానాలకి సంజీవిని తేవడానికెళ్తున్నావే పిచ్చిపిల్ల. ఈ రోగాల గూడానికి అమృతం తెస్తావే."

అందరూ ఓదారుస్తున్నారు. ధైర్యం ఇస్తున్నారు. వెళ్ళిపొమ్మంటున్నారు. తనను మాత్రం గుడిశల్ని వదలి వుండ లేని మమకారం వేధిస్తూ వుంది. తను దూరమైతే ఈ దిక్కూ మొక్కూ లేని పసి వాళ్ళని కనిపెట్టేదెవరు? అవును తాను కూడా వెళ్ళడానికి సిద్ధపడింది ఎవరి కోసం? ఈ దుఃఖితులకోసమే — ఆరేడేళ్ళ ప్రవాస జీవితం — అయినా వెళ్ళక తప్పదు. చీకటి తలుపులు తెరవాలి.

"ఏందే వెఱ్ఱి మొగవా? అలా నిలబడి పోనావేంటి? పరధ్యాన్నం వస్తే బతుక్కి పెమాదం! అసలే ఆడపిల్లవి. అప్పై మొఖం చెల్లదు. దానికి తోడు జాలి గుండె. అందుకు తగ్గట్టు తెగని ఆలోశన్లు. ఇట్టాగైతే కష్టమే తల్లి. బేగు నడు బండి టైం అయింది."

పొంగివస్తూన్న దుఃఖాన్ని సముద్ర మంతటి గూడెం ప్రేమలో ఎలా తమాయించుకోవాలో తోచడం లేదు తనకు. వీళ్ళ ప్రేమలు తనని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఒకొక్కరూ ఒక్కొక్క వస్తువు చొప్పున తెచ్చిస్తున్నారు, హెచ్చరిస్తున్నారు. ఆపాద మస్తకం తాను కదిలిపోతూ వుంది. చలికాలంకోసం ఒకరు గొంగళి తెచ్చిస్తే మరొకరు చెప్పులు కుట్టుకొచ్చారు. కాదన లేని సమిష్టి కృషి — అందుకే తను వెళ్ళక తప్పదు.

"ఇంకా రంగడు రాలేదా? బండి టైం అయిపోతా వుంది. అదిగదిగో వస్తు న్నాడు — వాడికెన్ని యూనియను గొడవలు."

రిక్షాను సింగారించుకొని రంగడు రానే వచ్చాడు. రావటంతోటే పెట్టా వగైరా రిక్షా ఎక్కించేశాడు. కూచోమని సీటును చరిచాడు. తాను కూచుంది. జోగులు తాత ఆఖరి సారిగా హెచ్చరికలు చేస్తున్నాడు. గూడానికి గూడెం అభయ హస్తం ఎత్తి జేజేలు టాటాలు పలుకు తూంది.

గూడెం వారి అభయహస్తాల జ్ఞాపకాల కోసం తను భద్రపరచుకొన్న డైరీని అందులోని చిన్నారి చేతుల అద్దకాల్ని ఒక్కసారి వెదకి చూసుకొంది. తీరా

పెజీలు తిప్పేసరిక దృష్టిని ముంచళాయి పెల్లుబికిన ప్రేమ కన్నీళ్ళు. అనీ సర్దుకుంది. రిక్షా జోరుగా పోతోంది. రంగడు ఎంత హుషారుగా సాగనంపవచ్చాడు. అతనే కాకుంటే తనకీ చదువు సాధ్యమయ్యేది కాదు. ఎలా తన చదువును గూడెం ఉద్యమంగా మార్చాడు. రిక్షా యూనియన్, సోడాబండ్లు, కిల్లీకొట్లు. పల్లీకాయల వాళ్ళు తనకు చదువు చెప్పించడానికి ఎలా ముందుకొచ్చారు. రంగడే లేకుంటే గూడానికే చిరునామా వుండేది కాదు. అందరి బాధ రంగడిబాధ. ఆదర్శాల జీవి. అతనంటే తనకిష్టమే కాని అతనికి తీరికెక్కడిది? అస్తమానం లోకం మరమ్మత్తు.

"ఏం సుజాతా! మళ్ళీ కలల్లోకి వెళ్ళావా? టైం లేదు స్టేషన్ వచ్చేసింది" అనడం ఆలస్యం, సుజాత రిక్షా దూకినట్లుగా దిగేసింది. అప్పటికే రంగడివాళ్ళు రైల్లో సీటు సంపాదించి ఎదురు చూస్తున్నారు. అంతా తలా ఒక మూటా పెట్టా మోసుకెళ్ళి రైల్లో పడేశారు. క్రిక్కిరిసిన జనం నుండి ఈదుకుంటూ వెళ్ళి సీటులో కూచో గలిగింది సుజాత. రైలు కదిలింది. రంగడి ముఖాన్ని చూద్దామన్నా కిటికీదాకా వెళ్ళేట్లులేదు. ఒకటే రద్దీ. ఎలాగో రంగడందించిన కొత్తపుస్తకం 'అమ్మ' అందుకోగలిగింది. అందుకుంటూ అతని ఆకాశమంత ఆత్మను అరచేతుల్లో చూసి తట్టింది తన్మయత్వంలో. రంగడి చేయి బయటికి వెళ్ళిపోయింది. పుస్తకం తన చేతుల్లో మిగిలిపోయింది. వినిపించి వినిపించనట్లు రంగడి హెచ్చరికలు వినవస్తున్నాయి. రైలు వేగం అందుకుంది.

మళ్ళీ సుజాత తనలోకి వచ్చేసింది. గూడెంలోని గుడిశ గుడిశ, గురించి ఆలోచించసాగింది. చూలాలు లక్ష్మక్క ఎలా పురుడు పోసుకుంటోందో ఏమో! బాలెంత పద్మక్క ఆరోగ్యమేంకాను. తాను లేకుంటే జోగుల్తాత ఎలావుంటాడు. మధ్యరాత్రి కొచ్చినా రంగడి కన్నం పెట్టే దెవరు? గూడెంవారి పసివాళ్ళకు చందమామ కథలు చెప్పే దెవరు? రంగడొక్కడు ఎన్నని చూస్తాడు గూడెంలో.

గూడాన్ని తలలో మోస్తున్న సుజాతను "ఏయ్ నిన్నే —— టికెట్టు వుందా లేదా? ఏమిటూ పరాకు??" "సారీ ఇదిగో అండీ" అని అందించిన టికెట్టును తీసుకొని టీసీ చెక్కింగు గుర్తుగా గుండ్రెగుర్తు వేసి అడ్డంగా బాణం గీశాడు కొంటెగా. అది చూసుకున్న సుజాత ఏమి తోచక అలాగే వుండిపోయింది. చుట్టూ చూసింది. నిద్రిస్తున్న వాళ్ళు నిద్రను నటిస్తున్న వాళ్ళు తనని ఆపాదమస్తకం తూకం వేస్తున్న వాళ్ళు. నిల్చున్న వాడొకడు తూలి సరిగ్గా పైనే పడ్డాడు. "ఆడాళ్లున్న సంగతి తెలీదా— అలా పైబడితే ఎలా?" అని తన పక్కావిడ ముదురుగా హెచ్చరించింది. "కింద బడ్డానికి చోటేదీ! ఇంతకూ నీకేటిదమ్మా నీపైబడ్లేదుగా" అనేసరికి ఆమె రుసరుసమంటూ సుజాతను చూసింది. తనేం చెయ్యగలదు? రైల్వే వాళ్ళకు డబ్బులు కావాలి? పోరంబోకులకు కుషీ కావాలి! ఇలాంటి బాపతే తన గూడాని కొచ్చి వయసు వెళ్ళగక్కలేదు? పాపం సావి

వానొచ్చి వరదలాయె!?



త్రక్క ఏలా రోగాలతో మూల్గుతూంది? సీతక్క ఎంతగా పురుగులుపడి చచ్చింది? మళ్ళీ సుజాత తనలోకి వెళ్ళిపోయింది. జబర్దస్తీని వారించే వారే లేరే. రంగడుంటేనా? ఎక్కడెక్కడ నుంటాడు? అబల! అవును ఆడాళ్ళని అబల అని వున్న ధైర్యాన్ని కాస్తా లాగేశారు మగాళ్ళు. అబలగా అమ్మ అవును తనమ్మ 'అమ్మ' పుస్తకంతీసి చూద్దామంటే వెలుతురు సరిగాలేదు. అవును తనమ్మ గురించి జోగులు తాత చెప్పిన సంగతి జ్ఞాపకం రానే వచ్చింది.

తాను పాట్టికే పసిపిల్లగా వుండగా కరణంగారికి పిల్లాడు పుట్టాడు. కాని కరణం భార్య రోగిష్టి. పాలియడానికి అమ్మ వెళ్ళేది వారింటికి. ఓ చీకటి రాత్రి కరణం పిల్లాడికి పాలిచ్చి వస్తుండగా తుమ్మతోపుల్లో అమ్మను — అవును అమ్మను చెరిచేశాడు. పాలిచ్చిన పైటనే లాగేశాడు. అమ్మ మర్నాడుదయం చెర్లో శవమై తేలింది. విచారణ కొచ్చిన పోలీసులు శవ పరీక్ష చెయ్యకుండానే హత్యను. ఆత్మహత్యని తేల్చిపారేశారు. గూడెం గాంధీ బొమ్మ ముందు అమ్మ గొబ్బెమ్మలా పడుంది. జోగుల్తాత కాల్చేశాడు. అర్నెల్ల పసిదాన్ని. శవం రూపురేఖల్ని బట్టి జోగుత్తాత ఊహించాడు. గూడెం వాళ్ళు తిరగబడితే వినేవారులేరు. కరణం బస్తీకి ఉడాయించాడు.

కరణంకూడా రీడరే. నాన్న కాల్పుల్లో చచ్చిన సంగతికి సానుభూతి పలికిన కరణం ఇంత ఘోరం చేస్తాడని జోగుల్తాత వూహించలేదట.

'సంఘంలో హోదా ఈయడానికి

కులం అడ్డొస్తుందేకాని, కోర్కెల్ని తీర్చు కోడానికి ఈ దేశంలో కులం అడ్డురాదే' అని జోగుల్తాత చెప్పిన విషయం నిజమే నని రైల్లోని దురుసుతనాన్ని అంచనా వేసుకుంటూంది. తల్లిపాలు సరిగా నోచు కోని తాను, తల్లడిల్లిన తల్లిని చూడనైనా చూడని తనకు తల్లి జ్ఞాపకార్థంగా వేళ్ళిక డమే మిగిలింది. అది వయసొచ్చాక బాగుండదని జోగుల్తాత వారించాడు. నోట్లో వేలేసుకొని తల్లిని తలపుల్లో పల్కరిద్దా మనుకుంటే చుట్టూ జనం చూస్తారని సందేహం—ఈ సమాజాన్ని రంగడెలా మరమ్మత్తు చేస్తాడు తానతనికెలా సాయ పడగలదు?

"చూడమ్మాయ్! నీలో నీవే మాట్లాడు కుంటున్నావ్. విశాఖపట్నం వచ్చేసింది పిచ్చాసుపత్రి వుందిక్కడ—మమ్మల్నైనా దిగనీ" అని ఇందాకటి పక్కవిడ మహిళామండలి కంఠం ఖంగుమంది. మూటా ముల్లా సర్దుకొని సుజాత ప్లాట ఫారం మీదికి దిగగానే "కంట్రీ సరుకు" అని ఒకడు ఛీత్కరించాడు "ఆఫ్రికా గుఱ్ఱం మాంచి సవారీ. డీయంకే పుణ్యాన మద్రాసు రేసులు ఎట్లాగూలేవు. హైద్రా బాద్ జింఖానా రేసుల్తో మొఖం మొత్తింది. జమ్‌కజమా" అని మరొకడు సాహిత్యాన్ని ఆశ్రయించాడు "ఏం గురూ ఇంట్లో జాతి గుఱ్ఱం ఈధిలో అరేబియా గుఱ్ఱం అన్న వరంలో పొట్టి గుఱ్ఱం ఇంకా గుఱ్ఱప్పం దాల మోజుతీరలేదా?" "రౌతులెప్పుడూ

శ్రీ బాలాజీ వైద్యశాల

సెక్సు స్పెషలిస్టు డా॥పి. కుమారస్వామి దేవర

మార్వాడి గుడివద్ద; ఫోన్: 551, తెనాలి (ఎ.పి.)

బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్త ప్రయోగం, అతి సంభోగం వలన అంగము చిన్నదై సంభోగ కాలమందు అకస్మాత్తుగా అంగము కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక డోస్‌తో ఎన్నడూ కని విని ఎరుగనంత వీర్య స్తంభన కలిగి హాయి నిచ్చును. అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినది. స్వస్థులు), హెర్నియా (గిలక), కుష్టు, బొల్లి, చర్మవ్యాధులవ పోస్టుద్వారా కూడా నయం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్రవ్యాధులకు ఆపరేషన్ లేకుండా నయం చేయబడును. స్వయంగా రండి. క్షయ, ఉబ్బసమునకు ఉచితం. రండి.

బ్రాంచీలు:—తిరుపతి, నెల్లూరు, గుంటూర్లలో త్వరలో తెరవబడును.

గుర్రాలు మార్చాలి అప్పుడే యుద్ధాలు గెలుస్తాం" వెంటాడుతూన్న ఈ సాహిత్యాన్ని వింటూనే స్టేషను దాటి వచ్చేసి నేరుగా రిక్షాలో కూర్చొని పోనీమంది? సుజాత. "అదిగో గురజాడబొమ్మ దిగండి"—సుజాత దిగింది. పక్కగా వున్న గుడిశల్ని వెదుక్కుంటూపోయింది. ఇంతలో "హలో లక్ష్మీటాకీస్ సెంటర్" అని పల్కరించాడు ఒక బేవార్సినాయలు. ఇంకా సమాజం గురజాడ దగ్గరే వుందని వూహించుకుంటూండగా "ఏం సుజాతా బాగుండావా? నీ కోసమే చూస్తున్నా. రంగడి ఉత్తరం పెకారం రావల్సింది నేడే కదా!"

"యశోదక్కా నీవు బాగుండావా? అడ్రసు మార్చినట్టున్నావ్!"

"వయసున్నప్పుడే లక్ష్మీ టాకీస్ సెంటర్. అది దాటితే ఊదుల్లో పడాల్సిందే."

ఇప్పుడు తన కర్ధమైంది ఆ కుర్రాడు లక్ష్మీటాకీస్ సెంటర్ అని ఎందుకు సంబోధించాడో. వయసుదాటిన వీధి అమ్మాయిలు బతుకంతా కాందిశీకుల్లా గడపాల్సి వస్తూన్న సంగతి యశోద మాటల్ద్వారా గ్రహించి మున్సిపాల్టీ పంపురానందుకు కాలకృత్యాల్ని వాయిదా వేసి కాగితాలు డబ్బు సర్దుకొని బయల్దేరింది సుజాత—బస్సులో దారి పొడుగునా సీతక్క చావు గురించి దాని చెల్లెలు యశోదక్క దుర్భర జీవితంగురించి గురజాడ కథ 'దిద్దుబాటు' గురించి, కరణం గురించి ఆలోచిస్తూ కూచుంది సుజాత—ఉదయం పదింటి కల్లా కాలేజీ ఆవరణ చేరి ప్రిన్సిపాల్‌ను కలుసుకుంది. "చూడమ్మాయ్ వెంటనే ఫీజు కట్టు చీటీ తీసుకో. హాస్టల్లో కూడా నీ సీటు వుంది." ప్రిన్సిపాల్ మాటల ప్రకారం ఫీజు కట్టడానికి కాలేజీ కౌంటర్ దగ్గరికి పోయి చిల్లర డబ్బులు రూపాయాలు కలుసున్న మూట అందిచ్చింది—"ఎవరీ చిల్లరకొట్టు చిట్టెమ్మ" అంటూ ఫీజు మూటను అడ్మిషన్ చీటీని చూశాడు ఫీజుక్లర్కు. ఇంటర్‌లో స్టేటు ఫస్టు ఎంట్రన్సులో ఫస్టు. గోల్డ్ మెడల్ సంపాదించిన సుజాత. నాలుక్కరుచుకొని పని చెకచెకా పూర్తి చేశాడు. రసీదు పుచ్చుకున్న సుజాత హాస్టల్ గదిని స్వాధీనపరుచుకుంది. యశోదక్క దగ్గరికెళ్ళి పెట్టా మూటా తెచ్చుకుంది. స్నానం వగైరా కానిచ్చి ఓరియంటేషన్ క్లాస్ హాజరవడానికి హాలుకెళ్ళింది. అప్పటికే కాకిగోలగా వుంది హాలు. సుజాతను చూడగానే భ్రష్ట యువతరం సుళ్లు తిరగడం ఆరంభించింది. కాగితబ్బాణాలు ఛీత్కారాలు కామెంట్లు కబుర్లు గొల్లుమంటున్నాయి. హాల్లో అడుగు పెట్టగానే "బహుళ పంచమి జ్యోత్స్న భయపెట్టునన్ను" అని కవితా చమత్కారాన్ని విసిరాడో గిరీశం సంతతి. "బహుత్ యారానాలగ్తాహై" అన్నాడొక హిందీ సినిమా షోకీలా—

"చూపులు చూసి, ప్రాణంతీసే ఓలచ్చా గుమ్మడీ" అన్నాడొక బాపుస్ఫలిత శృంగారం వాపుగాడు.

అన్ని దుర్మార్గాలు సహిస్తూ సుజాత సీటు కోసం వెదకి ఓ మూలకెళ్ళికూచుంది హాలులో. ఇంతలో ప్రిన్సిపాలు వచ్చాడు స్టాపు వచ్చింది. "మనది మెడికల్ కాలేజీ

విజ్ఞానం, శాస్త్ర పరిశోధన ప్రజాసేవ మన లక్ష్యం— ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న ఈ కాలేజీలో చేరిన విద్యార్థులందరూ కాలేజీ ఖ్యాతిని ఇనుమడింప చేస్తారనే నా అచంచల విశ్వాసం. మెడికల్ కాలేజీ సీటు ఈనాడు ఒక స్వప్నం.అది భగ్నంకారాదు" అని మూడు ముక్కల్లో ముగించాడు. ఆ తర్వాత ప్రసంగం ప్రిన్సిపాల్ తన అస్తిత్వానికే ప్రమాదమని గ్రహించి జాగ్రత్తపడ్డాడు. మిగతా లెక్చరర్లు పరిచయం చేసుకున్నారు. వ్యాఖ్యానాల మధ్య గోల గాలివానగా మారుతూంది. ప్రిన్సిపాలు, అధ్యాపక వర్గం రంగం వదిలి వెళ్ళారు—సీనియర్ విద్యార్థులు ఒక్కరొక్కరూ ఒక్కొక్కర్ని బతిమిలాడి బయటికి తీసుకెళ్తున్నారు. పరుగులు కేకలు పెడబొబ్బలు వినబడుతున్నాయి. దిక్కులేనిదాన్ని మూల నక్కి కూచున్న సుజాతను

"పంచమిగారూ! మీ పేరు తెలవక ఇలా సంబోధిస్తున్నాను — క్షమించండి- మా వాడి కామెంటు నాధారం చేసుకొని అలా పిలిచాను. మీరు బయటికి నడిచి రావాలి" అని ఒక విద్యార్థినాయకుడు ల్యావిష్‌గా అడిగాడు—

"ఎందుకండీ" సుజాత—

"ఏదో లాంఛనం-కాస్త థ్రిల్—"

"నా కిష్టంలేదు."

"నో ఎక్సెప్షన్"

"దేనికి?"

"అదిగో ఆ బయటవున్న వాటర్ పూల్‌లో మునగాలి. ఆ తర్వాత ఓ స్వీటు, ఓ హాటు, ఓ కాఫీ. ఇదిక్కడి ఆచారం. ప్రతి జూనియరూ ఇలా చేయాల్సిందే— మిగతా లేడీ స్టూడెంట్సు అలాగే చేశారు. మీకు తప్పదు."

"నన్ను వదిలేయండి ప్లీజ్."

"చూస్తావేరా ఎత్తుకెళ్ళు" అని మరో కడి అర్డరు.

"ఆగరా! సామ, దాన, భేద, దండోపాయాలు వరసగా వున్నాయి."

"నేనే వస్తానండి." అంటూ సుజాత బైటికి నడిచింది. అప్పటికే నీటిగుంటలో మునిగినవాళ్లు వణుకుతూ టీలు తాగుతున్నారు. తాను చాల కష్టంగా నీట్లోకి దిగి మునిగి తేలింది. బయటికి నడిచింది. ఇంతలో ఎవరో నెట్టారు. మరొకరు పొర్లించారు. మట్టి మట్టయిన నీర జాకెట్టు తను చాల అసహ్యంగా దీనంగా,హీనంగా. చూడబడినందుకు లేచి ఏడుస్తూ నడుస్తూ వుంటే ఎవరో స్వీటు అందించారు.

"యూ అన్‌కల్చర్డ్ రోగ్స్" అని నేలకు కొట్టి పరుగెత్తింది. హాస్టలుచేరి మళ్ళీ స్నానం చేసింది. ఏడుస్తూన్న గదిలో కూచున్న సుజాతను ఎవ్వరూ పలుకరించలేదు. అంతా కబుర్లలో కేరింతల్లో వున్నారు. హాస్టలు ఊడ్చే నూకాలు వచ్చి "ఏంది రేగింగ్ జరిగిందా? దుర్మార్గం ముండాకొడుకులు ఆడ మగా చూడరు. ఇంకా నయంతల్లి. కిందటేడు ఓఅమ్మాయి కోక ఇప్పేశారు. ఈ రోజల్లా పెమాదమే. ఈళ్ళ నడుపులో పెట్టేవారే లేరు. భాస్కరావు బాబుండేవాడు. ఈ రేగింగ్ తీసెయ్యాలన్నాడు.పాపం! ఫీజుల స్ట్రెయిక్‌లో జైలుపాలయ్యాడు. ఆ బాబు ఆయన స్నేహితులుండగా ఒక్కడూ ఆడపిల్లల్ని

వానొచ్చి వరదలొచ్చాయొ!?



చూసేవాడేకాదు" అని చాల చెప్పింది. అయినా వినే ఓపిక లేదు సుజాతకు. దుఃఖానికి అవమానానికి కుంగిపోతూంది. ఇంతలో రాత్రి కావచ్చింది. భోజనాల గంట వెళ్ళొద్దనుకుంది—కాని ఆకలితో నిద్రపట్టని అనుభవం వున్నందువల్ల ఎంగిలి పడదామనే నిశ్చయించుకొని వెళ్ళింది—

అమ్మాయిలంతా పగటి దృశ్యాల్ని వర్ణించుకుంటూ తింటున్నారు. "ర్యాగింగ్ ఈజ్ సెర్టన్లీ ఏ థ్రిల్!" అని ఒకరంటూండగా సుజాత డైనింగ్ హాలులో ప్రవేశించింది.

"పూర్ గరల్ టెరుబ్లీ డిస్టర్బ్డ్" అని మరొక హేళనలాంటి సాంత్వన "ఆమెకు జరిగిన నష్టమేమిటే కాకి నల్లబడుతుందా ఏమి? అవునా పంచమీ?" అని మరొక వెక్కిరింత. సుజాత మాట్లాడకుండా ఎంగిలి పడడానికి కూచుంది ఓ మూలలో రేగిన గోలలో—

అందరూ కేరింతల్లో భోంచేస్తున్నారు. ఇంతలో ముస్తాబైన ఓ నాజూకు అమ్మాయి వచ్చి అందరికీ బందరు లడ్డూలు వడ్డించింది. మిమిక్రీ చేసింది. నటుల్ని అనుకరించింది. ద్రౌపదీ వస్త్రాపహరణం ఏకపాత్రాభినయం చేసింది. బ్లౌజిప్ప దీసింది. "దుశ్శాసనా వాజ్ నాట్ ఇంట్రెస్టెడ్ ఇన్ బ్లౌజ్" అని ఎవరో వ్యాఖ్యానించారు. "సారీ! ఇదిగో సార్" అని చీర విప్పేసింది. పరికిణీలేదు. "ఛీ స్టుపిడ్—షి నాజ్ నాట్ షి" అని అందరూ ఎంగిలి చేతుల్తో కళ్ళు మూసుకున్నారు. స్ట్రీకింగ్ చేసిన ఓ మగ విద్యార్థి పరుగులు తీశాడు. కొందరింకా నవ్వుతూనే వున్నారు. పరుగు తీసినవాడు మూలలో నక్కిన సుజాత

బుగ్గపై "పంచమీ బీ స్పోర్టివ్!" అని గిల్లి మరీ వెళ్లాడు. పగలబడి నవ్వింది డైనింగ్ హాల్ — వెంటనే లేచి గదివైపు నడిచింది, చేతులు కడుక్కున్న సుజాత. అందరూ గదులవైపు జోకులతో నడుస్తున్నారు. మొదటి గది తెరవగానే ఓ పంది బైట పడింది. హడలిపోయింది లావటమ్మాయి. ఇలా ఇన్ని పశువులూ చివరకు అస్థి పంజరమూ ఆ యా విద్యార్థుల సంకేత ప్రతీకలుగా బయటపడ్డాయి గదులతలుపులు తెరవగానే. మారుమూల గదివైపువెళ్తూన్న సుజాత భాగ్యం కోసం అందరూ చూస్తున్నారు. సుజాత భయం భయంగానే తలుపు తీసింది. "కావుకావు"మంటూ ఐదు కాకులు బయటికి పరుగు తీశాయి— "పంచమీ హౌపోయటిక్ ఇటీజ్" అని వ్యాఖ్యానం, నవ్వులు కురిశాయి. ఇంకా కుంగిపోయిన సుజాత గదిలోకి దూరి తలుపు వేసుకుంది. "మాలగది. సారీ మూలగది" అని ఇదివరకే సంబోధించిన మాటలు 'పంచమి—కాకి' వ్యాఖ్యానాలు సుజాతను మరీ మరీ వేధిస్తున్నాయి. ఈ భ్రష్ట యువలోకం జాతినేం ఉద్ధరిస్తుంది? ఏడుస్తూ ఆలోచనల్లోకి వెళ్ళిపోయింది. 'అమ్మ' పుస్తకం తెరిచింది. కొంత చదివింది. ఆందోళన ఆవేదన అవమానాలు.

ఆంగ్లేయబోధిని

చిన్నలు, పెద్దలు ఆంగ్లము రానివారు మా ఆంగ్లేయబోధిని సహాయంతో 60 దినములలో ఆంగ్లము నేర్చుకొనవచ్చును వెల: రూ. 10/-

తమిళ-తెలుగు స్వబోధిని

తమిళభాష రానివారు మా తమిళ-తెలుగు స్వబోధిని సహాయంతో 35 దినములలో తమిళం నేర్చుకొనవచ్చును. వెల: రూ. 3/-

హిందీ-తెలుగు స్వబోధిని

హిందీ భాషను అతి సులభముగా అందరు 30 దినములలో హిందీ-తెలుగు స్వబోధినిద్వారా అతి త్వరలో నేర్చుకొనవచ్చును. వెల: రూ. 4/-

పై వాటికి పోస్టేజి అదనము.

బాలసరస్వతి బుక్ డిపో (ఫోన్: 29868) :: మద్రాసు 600 001

వానొచ్చి వరదలాయె!?



అమ్మ జ్ఞాపకాలు గూడెం దృశ్యాలు మన సును మరీ వికలంచేశాయి.

తనకు ఒంటరిగా ఇచ్చిన మూలగదిని, కట్టుదిట్టంగా పథకం ప్రకారం జరుగుతూన్న అరాచకాన్ని, తనపట్ల జరిగిన అవమానాల్ని, మరీ ముఖ్యంగా తనని నీటి గుంటలో ముంచిన విద్యార్థినాయకుడు తన వూరి కరణంగారి అబ్బాయే అని తెలుసుకున్నాక మరీ ఆవేదన ఎక్కువైంది. సుజాతకు ఎటూ తోచలేదు. ఈ కాకుల మధ్య తన చదువు సాగగలదా? అనే అనుమానం పీడించసాగింది. ఉదయం మట్టిలో పొర్లించిన ఘట్టం ఊరికే జ్ఞాపకం వస్తూ ఏడిపించసాగింది. నాశనమైపోయిన ఆ చీరను బాగుచేసేదెలా? అనే బెంగ. ఉన్న రెండు చీరల్లో ఒకటి చిరిగింది. రంగడు వచ్చేదాకా వాటితో గడపాలి. రంగడు చందాలు పోగుచేసి తన నిక్కడకు పంపాడు—అలాంటి చందాల్తోనే చదువు సాగించమని బలవంతపెడ్తున్నాడు. శకుంతలక్కయ్య ఇచ్చిన చీర చిరిగిపోయింది. పావం శకుంతలక్కయ్య. ప్రేమించిన వాడి కోసం ఇల్లు వాకిలి వదిలి వచ్చేసింది. శకుంతలభర్త రహస్యజీవితంలో వున్నాట్ట—ఈ సమాజాన్ని మారుస్తాడట. శకుంతలక్క ఎంత మంచిది. ఉన్ననాలుగు చీరల్లోనే రెండు చీరలిచ్చింది. తనకు పట్టుబడని ఇంగ్లీషుని నేర్పించి తనని ప్రయోజకురాల్ని చేసింది. ట్యూషన్లు చెబుతూ బతుకుతూ వుంది. వాళ్ళ బాబెంత బాగున్నాడు. చిన్నప్పుడు అందరూ ముద్దొ

స్తారు. నేనూ చిన్నప్పుడు ముద్దొచ్చేదాన్ననుకుంటా. నల్లపిల్లలు కూడా చిన్నప్పుడు ముద్దొస్తారు. అవును జానకమ్మ పిల్ల నల్లదేకదా. ఎంత బాగుంది! నవ్వితే మల్లెలురాల్తాయి. "సుజాతా నవ్వకు చంద్రుడు సిగ్గుపడిపోతాడు" అని రంగడనేవాడు తన నవ్వు గురించి. ఎలా వున్నాడో ఏమో. అస్తమానం సంఘాలు. అలా ఒక వైపు రాత్రనక పగలనక సంఘంకోసం చచ్చి వాళ్ళుంటే ఈ బలిసిన మంద ఇలా అరాచకం చేస్తుందేమిటి? ఇలాంటి అరాచకమే మరో రూపంలో అమ్మను బలితీసుకుంది. అమ్మ అవును అమ్మను నేను చూడలేదు. అనుకోకుండా వేలు నోట్లోకి వెళ్ళింది. ఏదో ఆనందం తృప్తి. స్తన్యం నోచుకోని సుజాత తాదాత్మ్యం.

బాల్య రసాస్వాదన చేస్తూన్న సుజాతను పలకరించడానికి చంద్రుడొచ్చాడు కిటికీగుండా—సుజాతా ఉలిక్కిపడింది. మంచమీద—మంచంమీద పడుకోవడం తెలియని సుజాత తల్లిని తలపోస్తూ దిండును తీసి కిందపడుకోవడానికి ప్రయత్నించేయబోయి కేక పెట్టింది. భయంకరమైన కేక....అప్పటికే కేరింతల హాస్టల్ గాఢనిద్రలో తలుపులు బిగించి కలల్లో గిలిగింతలు పడుతూంది. మారుమూల గది ఆర్తనాదం విసరాలు మర్నాడు పదింటికి కాని బయటపడలేదు.

ఎంతకూ తలుపులు తెరుచుకోక పోయే సరికి, కిటికీనుండి విడ్డూరం చూసినవారు సుజాత గది తలుపులు బద్దలుకొట్టారు. అందులో సుజాత తల తెల్లబడి పూర్తిగా వికారంగా మారిపోయింది. ఓ మూల నక్కి రెండు చేతుల్లోకి వేరే ఒక కోసేసిన స్తనం ముద్దను తీసుకొని చీకుతూ, నములుతూ తింటూ పిచ్చిగా కనిపించింది.

ఓ పోకిరీగాడు ప్రయోగాలకు వచ్చే స్త్రీ శవం చన్నుకోసుకొని తెచ్చి సుజాత తలదిండు కిందపడేసినట్లు, తల్లి ప్రేమను చూడని సుజాత కోసివున్న స్తనాన్ని చూసి షాక్ తిని, మతిభ్రమించి పిచ్చిదైనట్లు అందువల్లే తలవెంట్రుకలు తెల్లబడి వుంటాయని మెడికల్ బోర్డువారు ప్రథమ విచారణలో తేల్చిపారేశారు. ఆ తర్వాతి సమగ్ర పరిశోధన విశాఖపట్టణం పిచ్చాసుపత్రిలో జరుగుతూంటే సుజాత వేరే తలపుల్లో తేలాడుతూంది. చూడ వచ్చిన జోగులుతాత పగిలి ఏడుస్తూంటే "దిక్కులేని జనం దిక్కుమాలిన బతుకు బతకాల్సిందేనా?" అని నూకాలు యశోదక్కతో ప్రశ్నించింది. రంగడు గుండెపగిలి గుడ్లు నిండి గేటువైపు చూస్తున్నాడు. బయట భాస్కరరావు విడుదలను కోరుతూ అగ్గిబిడ్డల సమ్మె ఊరేగింపు జోరుగా సాగుతూవుంది.

'కథకు కాళ్ళు'

జ్వాలాముఖి

కొందరు దుఃఖం ఒడిలో పుట్టి పెరిగినా ఆత్మీయతను నోచుకోక పగులబడి ఏడ్చే సౌకర్యానికికూడా దూరమై జీవితమంతా పుండు పుండుగా మిగిలిపోతారు—అది జీవితానికి గండికొట్టి బీడుచేస్తుంది—

ఈ కనిపించని దుఃఖంవల్ల మనిషి తన జీవితపు శిథిలాల్లో తానే పిడికెడు పీడకోసం బిచ్చగాడై తిరుగుతాడు. తన బతుకుముందు తానే ఆత్మీయతకోసం పడిగాపులు కాస్తూ అంగలారుస్తాడు - ఈ వెలితి జీవితాన్ని నిత్య సంక్షోభానికి గురిచేస్తుంది. బయటపడని సంక్షోభం బతుకునంతా పాడుచేస్తుంది— మూగవేదన చాలా క్రూరంగా వుంటుంది.

పుట్టగానే ఏడ్చి కొందరు లోకం సానుభూతిని సంపాదించుకుంటారు. ఆ సానుభూతి పీడల్లోనే వారి జీవిత దుఃఖం క్రమంగా దూరం అవుతుంది. నాకా సౌకర్యంకూడా దొరకలేదు.

నేను లోకానికి పరిచయం కావడమే ఒక పీడగా జరిగిపోయింది. పదినెలలు మోసినా నేను బయటపడక పోయేసరికి నా తల్లిని కోదండం వేలాడదీశారు. ఈ రాక్షస చికిత్స వల్ల నన్ను నెత్తుటి ముద్దలా బయటపడేసి కోదండంమీదే కన్నుమూసింది నాతల్లి. శవానికి నాకూ మిగిలిపోయిన బొడ్డు సంబంధాన్ని కోసేబదులు నా మెడకోసేస్తే పీడ వదలిపోతుందనుకున్నారు బంధువులు. వేలాడదీసినా చన్నీటముంచినా ఏడ్వని నా రాక్షస ప్రకృతినిచూసి ఊరికి చేటు దాపురించిందనుకున్నారు. నిట్టూర్పుల్లాంటి శ్వాసను మిటమిటచూసే కనులనుచూసి దయ్యం పోరడనుకున్నారు. కానీ నాటి నా చూపులలో తల్లికోసం వెతుకులాటవుందని ఒక్కరూ అర్థం చేసుకోలేదు. 'అయ్యో! ఆ పసివాడేం పాపం చేశాడని' గుండెలకు హత్తుకున్న మేనత్తను అందరూ ఆడిపోసుకున్నారు. ఈ లోకంలోకి నా రాక ఎవ్వరికీ ఇష్టంలేదు. అందుకే తంబాలు మోగలేదు. తినుబండారాలు గోలలేదు. నా పీడ విరగడ చేసుకునేదెలా అనే ఆక్రో[illegible]సలో పడ్డారు.

గోరుచుట్టుపై రోకటి పోటన్నట్టు [illegible] తల్లిని కాల్చబోయిన తండ్రి శ్మశానం [illegible]ండి అలాగే బైరాగులలో కలసిపోయాడు. [illegible]నుబాల తీపికి బదులు నా శైశవమంతా [illegible] కాలిన కమరు వాసన నిండిపోయింది. [illegible]గండం పిల్లవాణ్ని పైటచాటున పెంచదము మేనత్తకు గగనమైంది. తండ్రికిదూరమయినవాడు ఎంత దిక్కుమాలిన బతుకు బతకాలో అంతదిక్కుమాలిన బతుకుబతికాను.



చాల నిర్దయగా మేనత్త మీద భ ంగా నా శైశవం గడించింది-నాతోటివాడై నా మేనత్త కొడుకు రోగాన పడి నవిసి నవిసి చచ్చాడు-వాడి ఎంగిలిపాలు తాగిన నేను దున్నలా పెరిగాను. ఈ విషాదం ిగాక మేనత్త నాకండగా వుండడం అస ్యమై పోయింది. 'రాక్షసిపోరడు కావాలో భర్త కావాలో తేల్చుకో' అని మేనత్తను నిల దీశాడు పెనిమిటి -

ఆ విధంగా ఆరేళ్లు విండీ విండక ుండే దేవాలయం మంటపంలోకి విసరబడ్డా వచ్చి పోయేవారి దయాదాక్షిణ్యాల మీద ేనత్త అందజేసే చద్దన్నం చాటు మూటల మీద కాలం గడిపాను-

నా బతుకు వేమ బతుకుతుం జ్యేష్ట ముండాకొడుకా! తాపిలిపోరడా, తల్లి గండం బ్రాహ్మడా, దురదృష్ట జాతకుడా పిడ్ వినా యకా, ముద్ద పప్పు వగైరా సహ నామా లతో నా బాల్యం నిత్యం ఎగతాళికి గుర య్యేది. నేను చేసిన పాపమేమిటో నాకు బోధపడేదికాదు. తిట్లు చీవాట్లు క ్టడాలు కూలదోయడాలు ఉమ్మి వేయడాలు నాకు తప్పేవి కావు. దాక్కొని బతికేవాణ్ణి అయినా మేనత్త పిల్లలు కసితో శోధించి ాధించే వారు. తిరగబడే ధైర్యం వుండేది ాదు.

బానపొట్ట తాకుడు కాళ్ళు పెద్దగు ు పీల చేతులు గజ్జి వళ్ళు చూసి అందరు అస హ్యించుకునేవారు. పడుకున్నది చూ నల్గురు ఎత్తుకోపి వచ్చి బొందలో పడేసి ్టిపోసే వారు. ఒకసారి పూర్తిగా పూడ్చేదాగా ్చింది. దూరంనుండి చూసిన ఒక బైరాగి ్చగాడు పరుగున వచ్చి కాపాడాడు. 'నో నా లేదా ముత్తుకోడానికి!' అంటూ మీట మిట చూసే నన్ను దులిపాడు. మేనత్త పిల్లల్ని వాయించి పంపాడు.

ఇంతలో ఊళ్ళోకి పెద్ద సాములార్లువచ్చి ఆర్ష ధర్మాన్ని రక్షించడానికి బ్రాహ్మణ పిల్ల లందర్నీ పోగుచేసి సామూహిక ఉపనయ నాలు చేశారు. ఆ పుణ్యాన నా మెళ్ళో కూడా జందెంపోగు పడింది. ఆ సంతోషంతో ఎవ్వరూలేంది చూసి మంచం పట్టిన మేనత్త దగ్గరికి పోయి "భవతీ భిక్షాందేహి మాత" అంటూ తొలిభిక్ష పెట్టమని జోలె చూపాను. పలకా బలపం పెద్దబాలశిక్ష భిక్షలో పడేసి 'బాగా చదివి పురుషార్థి వనిపించుకో నలుగుర్లో పేరు సంపాదించుకో నాల్గక్షరాలు వస్తే నల్గురు గౌరవిస్తారు. నీకా వేములవాడ రాజ రాజేశ్వరస్వామే దిక్కు' అంటూ వళ్ళంతా పుణికి దీవించింది. కన్నీటితో సాగనంపింది. ఆ బాధ ఇంకా ఎదలో నాటిన ముల్లులా మిగిలే పోయింది. ఈ దేశంలో తల్లి యెంత దయ గలదైనా యెంత పరాధీనురాలు?

ఓనమాలు పెట్టించమని కనిపించిన పెద్ద మనిషినల్లా అడిగాను-అందరూ ఏదో ఒక మాట అని ఎద్దేవా చేశారేకాని ఒక్కరూ నా కుతూహలాన్ని ఆదరించలేదు. నా బాధను పసిగట్టిన ఆ నాటి బైరాగి బిచ్చగాడు దగ్గరికి పిలిచి అ ఆ లు దిద్దించాడు. రోజూ పెద్దబాల శిక్ష నేర్పాడు. ఆ విధంగా శతకపద్యాలు కథలు ఒంట్లు ఎక్కాలు నేర్చుకున్నాను.



చాతుర్మాస్యం పూర్తి చేసుకొని వెళ్తూ పెద్ద సాములార్లు సంస్కృత పాఠశాల స్థాపించారు. శివాలయ మండపంలో పాఠాలు జరిగేవి. దేవస్థానంవారు విద్యార్థులకు ఉచిత భోజన వసతులు కల్పించారు. నా మేనత్త, పెనిమిటి కాళ్ళ వేళ్ళపడి నేను సంస్కృత పాఠశాలలో చేరేటట్టు చేసింది. అక్కడా మేనబావల సాధింపులు తప్పలేదు. బైరాగి బిచ్చగాని సలహామేరకు ఆసనాలు నేర్చు కున్నాను. వ్యాయామంచేసి కండరాల్ని సమ తూకం చేశాను. నా పట్ల ఏ గురువూ శ్రద్ధ చూపకపోయినా విన్నది ఆలయ స్తంభాలకు అప్పజెప్పి పాఠాల్ని కంఠోపాఠం చేశాను.

పదేళ్లలో అమరం, శబ్దమంజరి, వ్యాక రణం, పంచకావ్యాలు వగైరా నాకు వశ మయ్యాయి. నన్నదివరకు కొట్టేవారు తిట్టి ఊరుకోసాగారు. ముభావంగా వుండే నా జోలికి చాలా తక్కువమంది వచ్చేవారు— ముఖ్యంగా గుండందగ్గర భక్తులకు మంత్రాలు చెప్పి పుణ్యస్నానం చేయించేచోట తగాదా తప్పేది కాదు. మేనబావల జబర్దస్తీ చాలా వుండేది. నాకు దక్షిణలు దొరికే అవకాశమే వుండేదికాదు. అంతా వారు మిగతా ధూర్తులు కాజేసేవారు. నాకు మంత్రాలు రావని నా దగ్గ రకు వచ్చినవారికి చెప్పి నన్ను నెట్టేసేవారు. దొంగ బ్రాహ్మడని గేలిచేసేవారు. పోనీపాప మని కొందరు అణాకాణీ, పండూ కాయా చేతుల్లో బిచ్చంగా పడేసేవారు.

ఆలయం మెట్లకు గౌరవంలేనట్లే నా బతుక్కు గౌరవంలేకుండా చాల నిరాదరంగా పెరిగాను. మనోవ్యాధితో మంచం పట్టిన మేనత్త పక్షవాతంవచ్చి చాలా బాధపడింది. సరిగ్గా శివరాత్రి మధ్యరాత్రి కన్నుమూసింది. ఇంటిచుట్టూ వందసార్లు తిరిగాను. ఇంట్లోకి పోయే ధైర్యం రాలేదు. ఉదయం శవాన్ని తీసుకుపోయేప్పుడు వాకిట్లోకి పోయాను—

దీపావళి స్పెషల్ ట్యూబ్‌లైట్



"కండ్లు చల్లబడ్డాయా దరిద్రుడా! పుట్టగానే తల్లిని మింగినవ్. ఇంటికి తెచ్చినందుకు నా తమ్ముణ్ణి మింగినవ్! పాలిచ్చినందుకు అత్తను మింగినవ్. ఇంకా చాలదా! పోరా! మూలా నక్షత్రం ముదనష్టం ముండాకొడకా!" అంటూ నా పెద్దబావ నెట్టిపారేశాడు. 'శవాన్నయినా మోయనీయమంటే 'పాపిష్టివాడివి నీవు ముట్టుకుంటే దొరికే కైలాసంకూడా దొరకదు' అని రెండోబావ చీవాట్లు పెట్టాడు.

ఆవు శవం పోతూవుంటే లేగదూడ వెంట నడిచినట్లు నడిచాను. శ్మశానం చేరాను— అంత్యక్రియలు జరిగాయి. దగ్గర వారంతా కాష్టంమీద కర్రలువేసి దండాలు పెట్టారు. దహనసంస్కారం జరిగింది. చిల్లికుండ పగుల గొట్టారు. దూరాన చెట్టెక్కి చూస్తూ వుండిపోయాను. కపాళమోక్షం జరిగాక అందరూ 'శిల'ను భద్రపరచి వెళ్ళిపోయారు. ఏటిలో స్నానాలుచేసి వారు యింటిముఖం పట్టేదాకా అలాగే వున్నాను. ఎవ్వరూ లేంది చూసి చెట్టుదూకి చితి దగ్గరకు పరుగుతీశాను.

'అత్తమ్మా!' అంటూ యెన్నో సార్లు చితిచుట్టూ తిరిగాను - ఆమె తగులబడిపోతూ చుంయ్ చుంయ్‌మని కరుగుతూ నా వేదనకు గుర్తింపు నిచ్చింది. తగులబడిపోయే శరీరాలకు రాగద్వేషాలెందుకో తెలిసిరాలేదు.

నన్ను వంటరివాణ్ని చేసి నా అత్తమ్మ వెళ్లిపోవడానికి వీలులేదన్నట్టు భీష్మించుకొని చితిముందు కూచొనిపోయాను. నాకోసం పరితపించిన ఆ మహాతల్లి కరిగి ఆవిరై పంచభూతాలలో కలసి నాకు సంక్షేమఛత్రాన్ని తెరుస్తోందని భావించాను. భౌతిక విజ్ఞానం దెబ్బతిన్నచోటే ఆధ్యాత్మిక భ్రాంతి పెరుగుతోందనే వేదాంతసారం నాకానాడు తెలిసి రాలేదు. అలాగే గంటల తరబడి పలవరిస్తూ కూచుండిపోయాను. కడుపులో చేయివేసి తిప్పినట్లుండే ఆవేదన తగ్గలేదు. అత్త అత్మ ప్రాత్మ పలుకుతుందనే భ్రాంతి పోలేదు.

అవి దుఃఖంరాని విషపు ఘడియలు— వేధించుకుతినే వేదన ఆవహించిన నిశ్శబ్దం, ఆ మానసిక స్థితిలో ప్రశ్నగా పరితపించి ఫలితంరాక క్రూరమైన ఆశ్చర్యంగా మిగిలాను. నాటి నా వేదనాపూరితమైన ఆశ్చర్యంలో కుండలీకరణలా కూలబడిపోయాను. అక్కడ తీసివేతను—ఎవరో కసిగాచేస్తూన్న భాగహారాన్ని-నిశ్శేషాన్ని-నిందుసున్నాను.

దుఃఖంరాని బాధలో రగిలే కుంపటిలా కూర్చుండిపోయిన నాకు సెలయేటి అలవచ్చినట్లయింది. కనిపించని కంఠం వినిపించింది. దుఃఖోపశమనం వెంటాడసాగింది.

"ఎంతసేపని కూచుంటావు? పిచ్చి బ్రాహ్మడివి కాని! ఏమన్నాపోయిన ప్రాణం తిరిగి వస్తదా?"

నా మౌనాన్ని చీలుస్తూ వచ్చిన మధుర వాణిని నిర్లక్ష్యంచేస్తూ నా సమాధిలో నేనే లీనమైపోయాను.

"తెల్లారేదాకా కూచుంటావా, బొక్క లేరడానికి వచ్చినవాళ్ళు చచ్చినామె సొమ్ములు దొంగతనం చేయడానికి వచ్చినవని నిన్ను చావతంతరు."

ఛెళ్ళు మనిపించే లోక నిష్ఠూరాన్ని చెప్పిన కంఠంవైపు చూశాను. మేఘాల మెరుపు-జారిన బంగారుతీగ, సెలయేటి గలగల— లోకవాడి.

"ఏం బాపనయ్యా! గుర్తు పట్టినవా? మెట్లుమీంచి నిన్ను నూకేస్తే లేపి కొంగు పట్టి కట్టినదాన్ని. మరచిపోయినవా?"

నా జీవితమే కూలదోయడాల మధ్య గేలిగా గెంతుతున్నప్పుడు ఏదని గుర్తుంటుంది?— మనిషిగా నన్ను గుర్తించినందుకు యింకా అటువైపే చూస్తూ వుండిపోయాను.

"గుడ్లు వెళ్ళబెట్టి చూసి చూసీ పిరికివాడివైనవ్! ఒక్కసారి గుడ్లురిమి చూడు. గజ గజ వణుకుతారు. గుడ్లురిమి చూడలేనివాళ్లకు పెద్ద గుడ్లుండి కూడా దండుగే" కనుగుడ్ల మీదే లోకాన్ని వెల గడుతున్నందుకు చోద్యంగా చూశాను.

"ఇంగ చాలుకొని-లే,....తెల్లారిందంటే పుణ్యానికి యిరుక్కుంటావు లేలే....ఎక్కడి పిచ్చోడివయ్యా నీవు! పోయినవాళ్ళ మంచి తనం మనసులో పెట్టుకొని నడుచుకోవాలి. ఫికరు చేస్తే ఏం లాభం చెప్పు! లే...."

నా విచిత్రపు చూపు ఆగలేదు—లాభం లేదనుకొని ప్రాణవాయువులా కదిలి రానే వచ్చింది.

"చెవుడా! చెప్పేది నీకు కాదు?"

అంటూ రెట్టబట్టి లేపింది. వీపంతా చరిచి దుమ్ము దులిపింది. నెత్తిన పారిన బూడిదనంతా ఎగుర గొట్టింది. ఆ చొరవకు నాకు రావాలనుకున్న మాట కూడా రాలేదు.

"నంది విగ్రహంలా వున్నావు. ఏం లాభం? వులుకవు పలుకవు. అందుకే అందరు అనుకుంటారు బారెడు చదివినా జానెడు బతుకు. తెలువకపోయే చాలు నడూ... ఊఁ...." అంటూ చేయి పట్టుకొని లాక్కు వెళ్ళసాగింది. లోకాభిరామాయణంలా వచ్చి లోకజ్ఞానంలోకి నెట్టింది-అద్భుతం! ....

"ఏం మనిషివయ్యా బాపనయ్యా! మొత్తుకొని నోరు నొప్పి పెట్టింది. కాని నీవు మాత్రం పలుకవు. ఏం నేను మనిషినికానా?" అప్పటికే ఏటి ఒడ్డుకు చేరి నన్ను వదిలేసి ఏట్లోకి దిగ్గి దోపిలితో నీళ్లు తీసి ముఖాన కొట్టింది. నీళ్ళు కొడుతూ స్నానం చేయించసాగింది. నీళ్ళు చల్లుతూ రాస్తూ పోయింది.

"నలుపులో నలుపు. ఏది మన్నో ఏది

నీళ్లో తెలియకుండా మట్టి దిబ్బలా యా రయినవ్. కళ్లు మాత్రం పెద్దగ మెరు య్. అవే లేకుంటే నీ దిక్కు నేను కూడా ాసే దాన్ని కాను. ఎన్నిసార్లు గుడికాడ ల్క రించినా వరాకు! ఇంత అరచినా మ గ్గాడ వేమయ్యా వేమ మనిషివి కానా!.... గో! ఇట్లనే వున్నావంటే ఏట్లోకి తోస్త. ాడు అవునూ! నీకు ఈత వస్తుందా?...." నీపు తోముతూన్న మనిషి రెట్టలు పట్టుకొ ఆగి పోయింది. వస్తదన్నట్లు తలూపగానే ట్లోకి తోసేసింది. ఈదుకుంటూ గట్టు చేరాను తల ముంచి స్నానం చేశాను. ఈలోగా పై ంచ పిండి తుడుచుకోమనిచ్చింది. అది క కొని పెద్ద పంచ పిండుకొని భుజాన వేసుకున ను. ఆ పిల్ల దారి చూపగా పెద్ద పెద్ద ాళ్ళు దాటుతూ ఆవలి గట్టుకు చేరాను. ఆ ర్వాత ఆమె చొరవతోనే పెద పంచను ండు చేతులా చెరోవైపు తెరచాపలా ప కొని ముందుకు నడుస్తూ మాట్లాడసాగాం ఆ మాటలు చల్లని గాలికన్నా ఆత్మీ ంగా తోచాయి.

"ఈత ఎట్ల నేర్చుకున్నావు బాపనయ్యా?"

"ఒకరోజు గుండం గట్టుమీద కూ కొని చెంబుతో స్నానం చేస్తూంటే చిన్న బావ వచ్చి తోసిండు. అంతే....పట్టు పట్టి ంబు విడువక కాళ్ళు చేతులు కొడ్తూ ంగం మునుగుతూ ఒడ్డు చేరిన. ఆ విధంగానే గట్టు పంటి నాలుగయిదుసార్లు తర్వాత ఈత కొట్టిన వచ్చేసింది...."

"ఇప్పుడన్న తెలిసిందా గ క్కే సంగతి! కష్టాలకు కూడా గట్లుంటయి. తల వంచితే మునుగుతవు. కాళ్ళు చేతులు ఆ స్తే ఒడ్డుకు వస్తవ్. ఈత ఎట్ల తెగించి ర్చు కున్నవో గట్లనే బతుకు నేర్చుకో. మీ పడే కష్టానికి తల వంచకు. తలదన్ని నిలు డు. అప్పుడు నీ జోలికి యెవడూరాడు. ద ాలు కూడా పెడతారు. తలవంచినవంటే ట్టి కాళ్ళలు తప్పవు.... తెలిసిందా బతుకం టే?" పంచ కావ్యాలు చదివినా పంచతంత్ర ంతో పాఠం చేసినా నాకు రాని లోకజ్ఞాన ఈ ఆడపిల్లకెలా వచ్చిందాని ఆలోచిస్తూ ద్భు తానికి పులకరించాను.

"ఏం బాపనయ్యా! చలేస్తు ్దా? లావటి వంటికి చలి వుండదుగద?..నీ ంతా తలకిందులే....సరే....ఈ పంచ ఆరిం .... కట్టుకో...."

పెద్దపంచ కట్టుకొని చిన్నపంచె నిండుగా కప్పుకున్నాను. చేతులు కట్టుకొని నడవ సాగాను.

"అయ్యో రాత! ఒకరు చెప్తేనే తెలుస్త దన్న మాట!"

"ఏం జేయమంటవు మరి! చెప్పటానికి తల్లి లేదు తండ్రిలేదు. పెంచిన మహాతల్లి పోయె. అందర్నీ మింగిన...."

"ఎవరి కాలం తీరి వారు పోయిన్రు.... అంతేగాని నీవు మింగడమేమి! అన్నీ తప్పుడు మాటలు....బతుకు సంగతి ఒకరు చెప్పేది కాదు. దానంతల అదే రావాలి...." దీర్ఘాలోచనలో పడిపోయి నడుస్తూన్న నన్ను అమాంతం ఆపి కళ్ళు చారెడు చేసి మళ్ళీ చెప్పసాగింది-

"ఏయ్ బాపనయ్యా! వెనకటికో పాముం డేది. సాధువు మాట విని జీవహింస మానిం దట. మూలకు నక్కిన ఆ పామును రాళ్ళతో కొట్టి నెత్తురు నెత్తురు చేసిన్రట. ఆ బాధ తోనేపోయి సాధువుకు చూపిందట. అందు కాయన 'ప్రాణహాని చేయవద్దన్న కానీ ఆత్మ రక్షణ చేసుకోవద్దని చెప్పలేదే!' అని చెప్పిండట. ఆ తర్వాత పడగెత్తి బుస కొట్టే దాన్ని చూసి లోకం పాలుపోసి పండుగ చేసిందట. అదే నాగులచవితి. తెలిసిందా?"

తెలిసినట్టు తలూపాను.

"ఏం తెలిసింది గంగిరెద్దూ?"

"నాగుపాము కథ."

"మొద్దురాచిప్పా! నీ తెరువు వచ్చినవారి మీద కూడా నీ తడాఖా చూపి అభిమానంతో బతుకు. కథను కథగా పూకొట్టొద్దు. నీతి తెలుసుకుని మసలుకోవాలి నీకు పాఠశాలలో ఇవన్నీ చెప్పరా?"

"అక్కడ అన్నీ నోటికి పట్టాలి. దాని తోనే కాలం సరిపోతుంది."

"అయ్యో నా తలరాత!" అంటూ గాజుల గలగలల్లో తల బాదుకుంది.

"నా తలరాతకు నీవెందుకు కొట్టు కుంటావు?"

"ఆ సంగతన్నా తెలిసిందా గణపతీ?"

"తెలిసింది."

"సంతోషం! ఇక తలవంచి గుడిశలోకి దూరు. ఇక్కడ తలెత్తావంటే సఫా...."

చెప్పినట్లు గుడిశలోకి దూరాను. విచిత్రం. జానెడు జాగాలో లోకజ్ఞానం నిండిపోయింది. గోడ తడకలమీద గీసిన బొమ్మల్ని చూప సాగింది.

"ఇది మనిషి పుట్టుకను తెలియజేసే పరి ణామ సూత్రం-ఇవి గ్రహాలు—చంద్రుడు భూమి తమచుట్టూ తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరుగుతయ్. భూమి తిరగడంవల్లనే రాత్రి పగలు ఏర్పడుతవి—ఇవి గ్రహణాలు ఇది ప్రపంచపటం. ఇది మన భారతదేశం-ఇదిగో తెలుగువారి పోతుగడ్డ-ఇవి మా నాన్న పుస్తకాలు...."

అన్నీ కొత్తలోకంలా చూడసాగాను—

"ఎప్పుడు తిన్నవో ఏమో! అంబలి ఉన్నది తాగుతావా? కులం పోతదా?"

దీపావళి స్పెషల్ ట్యూబ్‌లైట్



"కులం పోయినా బతుకు మిగులుతే పది వేలు."

"అమ్మో అమ్మో చిలక మాట్లాడు తున్నదే!"

—అవే నవ్వులమధ్య అన్న ప్రాశనం లాంటి నాలుక రుచి పండుగ జరిగింది. వుల్లి పాయ కారంఘాటు నసాళానికెక్కినా నోటికి ప్రాణం వచ్చింది. ఆ తర్వాత తన వివరాలు చెప్పసాగింది. చీకటి వెలుగుల మెరుపుల ఆకాశంలా ఆ పిల్ల మారిపోయింది. ఆ పిల్ల గతంలో నా ప్రస్తుతం వెతికాను—

"గుడి మెట్ల మీద అడుక్కునే దుర్దశకు వచ్చేసిన మా కులం పార్వతుల కులం. శివుని పేర వదిలివేయబడిన శివదాసీలం-శివుని పెళ్ళాలుగా పార్వతులని పిలువబడినా భక్తుల రాత్రుల్లో రాలిపోతూన్న బోగంవాళ్ళం. గుడిమీద వచ్చే ఆదాయంలోంచి 'పట్టీ' పేరిట కొంతభాగం మీ బాపనోళ్ళందరికీ నెలనెలా చేరుతుంది. కాని గుడి ఆచారాన్ని కాపాడే మా శివదాసీలకు మాత్రం సున్నే- దేవస్థానం దయాదాక్షిణ్యాలమీద బతకాలి. మెట్లమీద అడుక్కోవాలి. కోరినవారికి వళ్ళమ్ముకోవాలి. కమెటీ వాళ్ళు గుళ్ళో లింగాలను మింగే పెద్ద జంగాలు. ఈ దేవస్థానం మమ్మల్ని చెత్త కుండీల్ని చేసింది.

అటువంటి పార్వతుల్లో మా అమ్మ అభిమానవతి. దేవస్థానం పెద్దలకు దొరకని తులసి-అయినా పార్వతి - కన్నెపే వుంచిన. కొవ్వుగాళ్ళు మా అమ్మ తులసమ్మను ఓ రాత్రి పాడుచేయ చూసిన్రు పాడుబడ్డ పార్వతి గుళ్ళో ఆ ఘోరం జరిగేదే కాని ఒక బైరాగి బిచ్చగాడు దేవునిలా వచ్చి గండం తప్పించిండు. ఆ కొట్లాటలో దెబ్బలు తాకిన బైరాగిని ఇక్కడికి తెచ్చింది. చెట్లమందు పోసి దమ్ము దగ్గును కూడా నయంచేసింది. చేపమ్మందు తింటూ శానరోజులుండిపోయిన బైరాగి మీద మా అమ్మ మనసుపడ్డది-ఇద్దరూ ఒకటయిన్రు...."

"ఆయనపేరు."

"కొందరు బైరాగి అంటారు-కొందరు బిచ్చగాడంటారు. కాని మా అమ్మ మాత్రం భిక్షపతి అని పిలిచేది."

"ఆయనే నన్ను కాపాడి అ ఆ లు దిద్దించింది. ఆయన పేరు భిక్షపతి అనగా నేనూ విన్నాను. మీ అమ్మను కూడా చూపి వుంటాను."

"వాళ్ళెప్పుడూ గుడిమెట్లు మీదకన్నా ఎక్కువ పాత పార్వతమ్మ గుడికాడే వుండేవారు."

"మీ అమ్మ పాటలు పాడేది కదా!"

"ఔవును-అమ్మ శివరాత్రి జాగారంనాడు శివగాథలు చాల గొప్పగా పాడేది. అది విన్నాకే దేవస్థానంవారు వెంటబడ్డరు."

"తర్వాతేమైంది."

"నేనింకా అమ్మపొట్టలోనే పెరుగుతున్నానట. రాత్రి కాగానే ఈ గుడిశకు తిరిగి వచ్చే అమ్మా అయ్యను ఈ ఏటికాడే పోలీసులాపిన్రట. చెట్టుకుకట్టి కాల్చేసిన్రట. ఎంత ఏడ్చినా చివరకు శవాన్ని కూడా ఈయలేదట. పార్వతులందరూ కలిసి మా నాయన అసలు సంగతి అడుగుతె అమ్మ ... రోజుల్లో తెలంగాణాలో రైతు... కోసం తిరుగుబాట్లు చేసిన్రట. ఆ... నాయకుడే మా నాయనట - ఎంతో కాలంగా వెతుకుతూన్న పోలీసులు మా నాయన పాపాడు అట్లపట్టుకొని కాల్చేసిన్రట. ప్రాణం పోతున్నా రహస్యాలు చెప్పలేదట. చివరకు 'విప్లవం వర్ధిల్లాలి' అని అరచి ప్రాణం విడిచిండట... పుట్టెడు దుఃఖంతో మునగక అమ్మ నన్ను తొమ్మిది నెల్లూ మోసి కన్నదట....ఐదేళ్ళ దాకా పెంచిందంట. ఫికరుతో రోగానపడి నన్ను కులంపెద్దల కప్పజెప్పి కన్నుమూసిందట. పెద్దజంగం సాంబయ్య తాత నన్ను పోయిన ఏడుదాకా పెంచిండు. పెద్దరోగం పెరిగి పోయిండు.ఆయనే అమ్మానాన్నల విషయాలు చెప్పింది. సాంబయ్య తాతంటే ఈ పార్వతులమెట్ట వాళ్ళకంతా శానభక్తి. మా కులం వాళ్ళకు కొంత మాములు ఇప్పించమని దేవస్థానంవారితో కొట్లాడిండు. అట్లు కొట్లాడమని మా నాయన చెప్పిండట. ఏదీ రాకుండానే ఇద్దరూ పోయిన్రు....ఒంటికంటి రామలింగంలా మిగిలిన...."

కథకాదు నిజంచెప్పి నిలుపునా కన్నీరు మున్నీరై ఏడుస్తూన్న పార్వతిని యెలా ఓదార్చాలో తెలియలేదు-కన్నీళ్ళే నోచుకోని నేను ఎదుటివారి కన్నీళ్ళెలా తుడవాలో తెలియక తికమకపడ్డాను....గుడిశమీదికెక్కి కోడి కాలజ్ఞానిలా నిక్కి-నిక్కి కూసింది. ఇద్దరం లేచి గుడివైపు బయల్దేరాం. నేనే లేకుంటే పార్వతి అలా ఏడ్చేదికాదు. దుఃఖానికి ఆత్మీయత ఆర్ద్రమైన ఆశ్రయాన్నిస్తుంది. అది లేకే నేను దుఃఖం దరిదాపుల్లోకి రాలేక పోయాను. మోడులా పెరిగాను.

చాలా కాలం తర్వాత మళ్ళీ పెద్ద సాములార్లు వచ్చారు. మా కందరికీ పరీక్ష పెట్టారు. భారవి భర్తృహరి సుభాషితాలు భగవద్గీతల్లో నే నొక్కడ్నే మాత్రమే నెగ్గాను. ఏమాత్రం భయపడకుండా గడగడా చెప్పగలిగినందుకు అందరూ ఆశ్చర్యపోయారు. మూగవాడు మాటకారెలా అయ్యాడని చింతలో పడిపోయారు. సాములార్లు కొత్త పంచల్ని నూటపదహార్ల బహుమతిని అందజేశారు.

ఆ సంతోషంతో పార్వతి గుడిశ చేరామ ఆ రాత్రి. అప్పటికే మంగళహారతి పట్టుకొని ఎదురు చూస్తూ వుంది నూటా పదహార్ల నాణాల్ని హారతి పళ్ళెంలో పోసి "పీ కంటి

వెలుగు నీ మాట విలువ" అన్నాను. హపా యిల్ని దోసిట్లోకి తీసుకొని నా నె ుంచి పోస్తూ నన్ను కౌగలించుకుంది. నా ంచిని చూపేవారు అంత సన్నిహితంగా వచ్చి నందుకు చాల సంతోషించాను. ఆన వానికి ఆవేదనకు ఆత్మీయులు కావాలి

"ఏయ్! బెల్లం కొట్టిన రాయి హట్లా దవేం!" అంటూ చరిచింది.

"సాములార్లు శాస్త్రాలు చదివిం డానికి సెంట తీసుకెళతావన్నారు."

"అందుకు బెంగమూతెందుకు? మంగ పోయి లాభంగా రా!"

"నా సరస్వతీ పీఠం యిక్కడే.

"పిచ్చిబ్రాహ్మడా! సరస్వతి పిల ుంటే నెవకా ముందూ దేనికీ!"

"మూగవానికి మాటలు నేర్పిన నిన్ను వదిలిపెట్టి పోలేను."

"స్వామీ! పేద్ద పండితుడివై ! ఈ పార్వతుల మెట్ట బాగుచెయ్యి. దే స్థానం వారి దౌర్జన్యాల్ని ఆపుజెయ్యి...... ఇవిగో మా నాన్న పుస్తకాలు-తీసుకో మూ ...."

అంటూ ఆ రాత్రంతా ధైర్యం చెప్పి సాగ నంపింది. పుస్తకాల మూటలో 'ఓల్గానుండి గంగాతీరం' వగైరా రాహుల్జీ సాంకృత్యా యన్ పుస్తకాలు కోశాంబి భారతదేశచరిత్ర, దేశ చరిత్రలు, సామాజిక శాస్త్రాలు వున్నట్లు చాలా కాలం తర్వాత తెలుసుకున్నాను. ముందే చదివి వుంటే ప్రయాణం కట్టే వాడ్ని కాదు.

ఉదయంద్వారాలుతీయగానే మొదట పార్వ తులు దైవదర్శనం 'చేసుకోవాలి-ఆ తర్వాత మిగతా భక్తుల ధర్మదర్శనం - ఆ ఉదయం దర్శనం తర్వాత బయల్దేరాం. పార్వతులు గుడి గంటలు ఘనంగా మోగిస్తున్నారు. పార్వతి శంఖం వూదుతూనే వుంది. మంగళ కరమైన వీడ్కోళ్ళు చాలా దూరందాకా విని పించసాగాయి. సాములార్లు పల్లకీలో మేము బండిలో సాగిపోయాము. పార్వతి జేజేలు నాకు చాల బలాన్నిచ్చినా నా గుండె వెలితి గానే వుండిపోయింది. నాటి సూర్యుడు మబ్బుల మాటునవున్నా నా మనస్సును కాల్చక వదల్లేదు.

శైశవం శాపంలా గడిస్తే బాల్యం పీడ కలగా ముగిసింది. కౌమార్యం ఒంటరి తనంలో వేగిపోయింది. యవ్వనం స్థాన భ్రష్టత్వంతో ప్రారంభమయింది. ఈమధ్య దొరికిన ఆధారాలు దూరమయ్యాయి.

శాపనార్థాల్లోంచి శాస్త్రార్థాల్లో పడ్డాను. పదేళ్ళు సాంప్రదాయ గ్రంధాలు వల్లించాను. లోకానికి దూరమయ్యే మార్గాల్లో దిక్కు-తోచక తిరిగాను. జిజ్ఞాస జీవిత కర్తవ్యాన్ని వెతికితే మఠాధిపతుల శిక్షణ స్వాధిక్యతా భావాన్ని నాటింది-పంజరంలో నేర్చుకున్న పలుకుల సాయంతో స్వేచ్ఛాకాశంలోకి ఎగురలేకపోయాను. ఎక్కడ చూసినా రాబందులు కిరాతకులు చెట్ల నీడన సరీ సృపాలు.

సకల శాస్త్రాలు చదివిన శ్రోత్రియునిలా వూరు చేరేసరికి బ్రహ్మరధం పట్టింది సంప్ర దాయం. ఘనస్వాగతం లభించింది. ఆలయ ప్రాంగణంలో పీఠాధిపతుల ఆదేశం మేరకు శివక్షేత్రం సర్వాధికారి నయ్యాను. స్థానా చార్యుడిగాను వేదపాఠశాల ప్రధానాచార్యుని





గాను ఆర్షధర్మప్రచారకునిగాను చాతుర్వర్ణ్య వ్యవస్థ సంరక్షకునిగా నియమింపబడ్డాను.

నాటి నా సన్మానసభ నా అనిశ్చితత్వాన్ని ఒక నిశ్చయానికి వచ్చేట్లు చేసింది. చలి ఒక్కసారిగా పోయింది. నా వెన్నెముక నా స్వాధీనం అయింది. నా చదువు నా సంస్కారంగ్గానే పని చేసింది. నేను మనిషిగా మాట్లాడే చారిత్రక సన్నివేశం వచ్చేసింది. నా చిరునామాలో లోకం చిరునామా వెతికాను. నా ఔన్నత్యంలో సామాజిక స్థానాన్ని చూశాను. నా వికాసంలో నాగరికత స్థానం ఏమిటో తేల్చాను.

"మీరంతా నన్ను చాలా గొప్పచేసి బరువు బాధ్యతల్ని మోపుతున్నారు. ధన్యవాదాలు. దీపం వెలిగినచో చీకటిలు అలుముకుంటాయి. కాంతిదాహానికి వచ్చిన పిచ్చి శలభాల్ని క్రీనీడల్లో నక్కిన బల్లులు స్వాహా చేస్తాయి. మన తాత్విక చింతనా వికాసం కూడా అలాగే జరిగింది. గతకాలపు వైభవంతో వర్తమానాన్ని బతికించజాలం. అలా బతికిన బలహీనతకు భవిష్యత్తు వుండదు.

ఒక వర్గపు నీతి సాంఘిక న్యాయం కాజాలదు. మనధర్మం చాల పాక్షికమైనది. దాన్ని కొనసాగించడం మహత్తరమైన సామాజిక వికాసాన్ని అభివృద్ధి క్రమాన్ని కాలదన్నడమే కాగలదు. లోకవిరుద్ధంగా జనవిరోధంగాను ఏ సంస్కృతీ బతుకజాలదు.

పీఠాధిపతుల సాన్నిధ్యంలో చదువుకున్న దానికంటే ఇక్కడి జీవితంలో తెలుసుకున్నది చాల వుంది. నా ఔన్నత్యం కోసం సాంఘిక బాధ్యతను విస్మరించజాలను.

నాకు పాఠాలు నేర్పిన నా సరస్వతీ శిక్షానికి న్యాయం చేయాల్సిన నైతిక బాధ్యత నన్ను ప్రశ్నిస్తూ వుంది. నా సంస్కారం సాంఘిక ధర్మాన్ని కోరుతూంది.

"మూకం కరోతి వాచాలం
పంగుం లంఘయతేగిరిం
యత్కృపాత మహంవందే
పరమానంద మాధవం."

మూగవాణ్నయిన నన్ను పండితునిగా ...ర్చింది, నడవలేని నాకు ధైర్యసాహసాల్ని ...చ్చింది శంకరమఠం కాదు, రాజరాజేశ్వర ...్వామి దేవస్థానం కాదు. తోడి మానవుల ...ట్ల సానుభూతిని పెంచింది ఆ ఇంగిత ...నంనుండే లోక జ్ఞానాన్ని కలిగించింది ...ార్వతుల మెట్టు'. అది మన దుర్మార్గపు ...ాచారాలవల్ల శాపగ్రస్తంగా వుంది. ...న్ని సంస్కరించాలనుకుంటున్నాను. మీరు ...్వాములవారి ఆదేశం మేరకు పెట్టిన ఈ ...లకిరీటం చాల కంటకంగా వున్నది. లోక...నాన్ని కలిగించిన పార్వతులమెట్ట సర...్వతీ పీఠానికి, కృతజ్ఞతాపూర్వకంగా నన్ను ...ు అంకితం చేసుకొని తద్వారా సంస్కారసంపన్నమైన పరమానందాన్ని పొంద...చాను.

మీ పూలకిరీటం వద్దు. మీ సాంప్రదాయం ...లా బాధ్యత వద్దు. మీ దురాచారాల ...ండిత్యం వద్దు...."

అంటూ పూలకిరీటం తీసి పక్కన ...ట్టాను. జందెం తెంపి ధ్వజస్తంభం వైపు విసిరాను. ముందుకు నడిచి ఎదురు చూస్తున్న నా పార్వతి వైపు నడిచాను. ఆమె మందార మాల మెళ్ళో వేసింది.

ఊహించని ఈ సాహసానికి, అవమానానికి కందిపోయిన పెద్దలు పిడికిళ్ళతో శాపనార్థాలతో మాపైకి పురికి వచ్చారు. అప్పటికే పోగయివున్న పార్వతులు చేతుల్లోని త్రిశూలాల్ని సంధించి మాకు రక్షణగా నిలిచారు. బిచ్చగాళ్ళ శంఖధ్వానాలతో మా విజయాత్ర నడిచింది. శాపగ్రస్తుల వదనాల్లో సూర్యోదయం కనిపించింది. పతితులు, భ్రష్టులు దీనులు దుఃఖితులు నా నిర్ణయానికి గంతులు వేస్తూ పండుగ చేశారు.

పార్వతీ నేను దంపతులుగానే మిగిలిపోక కొత్తలోకం కాగడాలుగా వెలిగిపోయాం. పార్వతులమెట్టను సాగులోకి తెచ్చాం. పాఠశాల పెట్టాం. గుడికివెళ్ళే సాంప్రదాయం మాన్పించాం. ఏటి నీటిని మళ్ళించి పాడిపంటలు అభివృద్ధి చేశాం. దీనులంతా మహాశక్తి సంపన్నులయ్యారు. ఆశలు మా వశమైనాయి. విజయాలు మా ముంగిట్లో వాలాయి.

కాని స్వార్థపరుల కూటమి అంత సులభంగా సామాన్యుల విజయాన్ని అంగీకరిస్తుందా? పతితుల ఔన్నత్యాన్ని గుర్తిస్తుందా? పీడితుల భాగ్యోదయాన్ని స్వీకరిస్తుందా? ఇది చరిత్ర చెప్పే చేదు పాఠం. బలవంతులు బలహీనుల్ని కాల్చుక తినడం నడుస్తున్న చరిత్ర—

కక్ష కట్టిన పెద్దలు మొదట మా ఏటి నీళ్ళను మళ్ళించి భక్తుల సౌకర్యం కోసం స్నానగుండాన్ని విశాలం చేశారు. నీటి పారుదల సౌకర్యం కోల్పోయిన మా పొలాలకు నీరు పెట్టడానికి ఎండిపోయిన ఏటిలో చెరువును తవ్వి జలసమృద్ధిని సృష్టించాము. కన్ను కుట్టిన ఆలయ కమిటీవారు పార్వతులమెట్ట ప్రాంతం దేవస్థానానికి చెందిందని తగాదా లేవదీశారు. దిక్కులేని వాళ్ళంతా వక్కటయ్యారు. కేసులు పోలీసులు పెద్దలు ఒకివైపు, కన్నీళ్ళు కాయకష్టాలు సంఘటిత శక్తి మరోవైపు-మేమే నెగ్గుతూ పోయాం. మా సానుభూతిపరులు పెరిగారు. సహించలేని భూకామందులు దౌర్జన్యకాండకు దిగారు.

సంక్రాంతి పంట కోతల కాలం. ఇంకా వరికోత కాలేదు. అందరూ అర్ధరాత్రి నిద్రపోతున్నారు. అమాంతంగా మంటలు చుట్టు

ముట్టాయి. పొలాలు గడ్డివాములు ...ల కొట్టాలు గుడిశలు మంటల్లో నా...మై పోయాయి. దిక్కు తోచని దీనులు చె... పడి చచ్చారు. మంటల్లో మాడిచచ్చారు. ప...్వతీ నేను పొలం కాపలా దగ్గరే వున్నాం. నేను చూస్తుండగానే పిల్లల్ని కాపాడబోయి నిలువునా కాలిపోయింది - పార్వతిని ...ంచబోయిన నా కళ్ళల్లోకి మంటలు దూ... పడి పోయాయి. వళ్ళు కాళ్ళు కాలిపోయా...యి. ఎవరో వచ్చారు. సేవలు చేశారు. ...తికి బయటపడ్డాను.

చావగా మిగిలినవారు వలసపో...రు. వళ్ళు కాలి కాళ్ళు పోయి కబోది ...యిన వాళ్ళు ఇక్కడే వుండిపోయారు. అ...ంటి అదృష్టహీనే దౌర్భాగ్యుల్లో నేనూ ఒ...ణ్ణి. చావుకు ఎదురు చూస్తున్న నిరాశ...విని. అన్నీ పోగొట్టుకున్న వికలాంగుణ్ణి.

బురదలోంచి కమలాల్ని తీసి నా స్వప్నాన్ని బురదలోనే తొక్కేశా... నవలోకం వంచన వనాన్ని నిలువునా కాల్చేశారు. కపటం నా కుటుంబాన్నయినా ...గల్చలేదు.

పగలే పెగల్లో కాలి బూడిదైన నా జీవితం మిగిల్చిందేమిటి? చీకటి.... చీ...టి ... చీకటి....

కొన్ని జీవితాలు ఎందుకూ పనికి...సుండా ఎందుకు కాల్చబడతాయో ఆలోచి...ండి. మీ దయగల చూపుల్లోంచి వాడ... వెలుగులు రావాలి. పసివాడని జీవితాలు ...నైనా బాగు పడాలి. ఇలాగే అన్యాయం కొ...సాగితే ఈ సమాజానికి భవిష్యత్తు వుండదు... ఈ దారుణమైన సంక్షోభంలోకి భవి... సమాజం కూడా రాక తప్పదు. తరాలు నా...శమవుతాయి. ఈ వ్యాపించే దుఃఖాన్ని అరి...ట్టండి. పీడకుల వట్టులోంచి జీవితాల్ని ...ప్పించే విముక్తి యుద్ధం చేయండి.

బతుకంతా కాలిన కలగా మిగిలిపో...యింది- నా తుది మొదళ్ళు ఒకేరకంగా వి...తంగా వున్నాయి. ఆశలు చూసిన మధ... కాలం అరచేతిలో కదలాడి కిందపడి ముక్క చెక్కలయింది. ఆ శిథిలాల్లో నేను ...సగాడుతున్నాను. చివరి ఊపిరికి పడిగాపు ...కాస్తున్నాను. చూసిన స్వర్గం మిగిలిన ...కంలా విరుచుక పడింది.

నా కథ నడిచేదెట్లా? కాళ్ళు లే...వే....నా కథ చూసేదెట్లా? కళ్ళు లేవే....

"అలా అనకండి. మీ కథ నడిచిన గుర్తులున్నాయి. తర్వాతివారు నడుస్తారు. ఆ త్యాగాల పరిమళంతో మీ కథకు కొత్త ప్రాణం పోస్తారు. మీరు చూసిన వెలుగులింకా పరిసరాల్ని వీడిపోలేదు. ఆ వెలుగు కాగడాలతో మీ కథకు కొత్త కాంతుల్ని సమకూరుస్తారు."

"ఎవరు? ఎవరు? ఎవరు? ఎవరు మిగిలారని?"

"మీ వారసులు. మీరు నడిచిన వీథుల్లో మొలుచుకొస్తున్నారు. మీరు చూపిన వెలుగుల్లోంచి చిమ్ముకొస్తున్నారు.... మీ కథ నడుస్తుంది .... అది వీరగాథ ....దానికి చావు లేదు...."

"నాయనలారా! ఆ ఆశల మాటలు వినడానికే మిగిలి వున్నాను. దూరాన వున్న ఈ దిక్కులేని దిబ్బమీదికి నడచివచ్చి నా కథను ఇంత ఆత్మీయంగా విన్నారు. సర్వనాశనమైన పార్వతుల రాజ్యాన్ని కన్నారు. సానుభూతిని చూపించారు. కాళ్ళు లేని కథకు కళ్ళులేని వెతకు శ్రద్ధాంజలి ఘటించారు మీరు. ఎవరు నాయనా?"

"మీ వారసులు కావడానికి ఊపిరి పోసుకుంటున్నవాళ్ళం. కాళ్ళు తెగిన కథను దారికి తెస్తున్నవాళ్ళం. కబోది కథను కాంతివంతం చేసే యత్నంలో వున్నాం. మీ కథ అనంతం...."

"ఎంత చల్లని మాట! జాగ్రత్త! ఏకంగా కథ నడపండి. జ్ఞానంతో కథ చూడండి. నిన్నటికి నేటికి వంతెన వేసి రేపును కాపాడండి."

వేగుచుక్క వెలుగులో వారసులు లేచారు. వారి నడకలో కథకు కాళ్ళు వచ్చాయి. కథకుని నిశ్వాసం చల్లగాలిలా వ్యాపించింది □

ఆర్. వెంకటేశ్వర్ అండ్ కో ప్రచురణలు

ఎస్ప్లనేడ్ స్క్వయిర్ మద్రాసు 600 001

శ్రీమద్వాల్మీకి రామాయణం తెన్మఠం రంగాచార్యులు దేవరాజు సుధీమణి పీఠికతో — సుందరకాండ మూలం	....	....	10.00
తాత్పర్యం	....	....	20.00
భారతం (వచనం) — (సంపూర్ణం) నరసింహచార్యులు	....	....	12.00
భాగవతం (వచనం) 8 భాగములు ఒక్కొక్క భాగం	....	....	7.50
లలితా స్తోత్ర రత్నాకరం (తాత్పర్య సహితాం)	....	....	10.00
లలిత సహస్రనామం	....	....	2.50
విష్ణు సహస్రనామం	....	....	2.00
పంచ అష్టోత్ర శతనామావళి	....	....	1.25
అధ్యాత్మ రామాయణ కీర్తనలు	....	....	4.00
కువలయానందసారము — బులుసు వెంకటరమణయ్య	....	....	4.00
స్తోత్రార్ణవం 2 వ భాగం	....	....	4.50
నీలాసుందరి పరిణయం — కూచిమంచి తిమ్మకవి	....	....	2.00
వెంకటాద్రి స్వామి కీర్తనలు — అల్లూరి వెంకటాద్రి స్వామి	....	....	2.50
రామచంద్రుని హంపీ యాత్ర — గంటికోగి సోమయాజి	....	....	2.50
శ్రీ తారకనామ రామాయణం — తెన్మఠం రంగాచార్యులు	....	....	5.00

మీకు కావలసిన రకములకు ఆర్డర్లు వ్రాయగోరెదము

పోస్టేజి అదనం

పుస్తక విక్రేతలకు భారీగా కమిషన్ ఇవ్వబడును